ఉపోద్ఘాతము

బ్రహ్మశ్రీ చింతలపాటి రామమూర్తిశాస్త్రి కవీంద్రుఁడు తెలిఁగించిన రామాశ్వమేధమును జూచినాను.

పద్మపురాణాంతర్గత పాతాళ ఖండములోని శేషవాత్స్యాయన ముని సంవాద రూపమున నున్న రామాశ్వమేధమును భాషాంతరీకరించెను. స్వయముగా గ్రంథమును జేయుటకంటె భాషాంతరీకరణము మిక్కిలి కష్టము. విసువక శ్రమంపడి సరియైనరీతినిఁ దెనిగించి ఈ కవిచంద్రుఁడు లోకమునకు వెన్నెలఁ గావించెను. మిక్కిలి పట్టుదలతో నీ గ్రంథరాజమును సమగ్రముగా నాంధ్రీకరించి కృతకృత్యతను గాంచినందున నీ కవి రాజచంద్రుని నెంతయు శ్లాఘింప నొప్పు. మూలగ్రంథములోని యంశముల విడనాడక, లేని యంశములు పెంచక, మిక్కిలి జాగరూకతతోఁ జేసినను గొన్నిచోటులందు విడుటయుఁ, జేర్చుటయుఁ గలిగినది. ఈ మాత్రము దొరలకయుండుట దుర్లభము. పద్యరచనమునందు మిక్కిలి మనోహరముగాను, నిర్దుష్టముగాను బదము లుండుట శ్లాఘనీయము. ఈ కవిరాజునకు గ్రామ్యభాషయందును నభిమానము గలదు. గ్రాంథికభాషయందు గల యభిమానమునకు మేర లేదు. నిర్మలమనస్సు గల కవి చేసిన గ్రంథము మిక్కిలి రమణీయ మనుట నిస్సంశయము. చదివినకొలఁది నింకను జదువవలె నని బుద్ధి యుత్సాహములు కలుగుచుండును. అంత్యానియమములయందు, నీ కవి వరేణ్యున కెంతయు నిష్టము. జాతీయములు, స్వభావములు, చమత్కారములు నీ గ్రంథ రాజమునకు సొమ్ములు. ద్రాక్షాపాకము, కదళీపాకము లొకదానికంటె నొకటి యభిరుచి నింపుచుండును. చక్కని సహజమగుధార. ధారకుం దగిన పదగంభీరత. అందున కనువగు నర్థచమత్కృతి. దీనికిఁ దీసిపోని భావవైభవము, ధ్వని యనుపమానములు. కవిత్రయమువారి పోకడల నీ కవి యచ్చటచ్చట రుచి కలిగించెను. పోతనగారి భక్తి ప్రపత్తి నిందుఁ బొందుపఱచుటవల్ల నెంతయు సమంజసముగ నున్నది. అచ్చతెలుఁగు నొక్కట, నింకొక్కచోట సంస్కృతము విపులీకరించెను. పండితుఁడై, కవియై, గాయకుఁడై, భక్తుఁడై, మహామహుఁడైన యీ కవివరేణ్యుని రచన మన్నింటను వన్నె కెక్కినది. పండితులును, పామరులును, చిన్నలును, పెద్దలును నెల్లవారలును దీనిఁ బూని సుఖమందుదురుగాత. ప్రతివానిచేతను నీ గ్రంథ ముండి తీరవలయును.

ప్రథమాశ్వాసములో

౫౪-౬౦-౭౫-౯౬-౧౦౦-౧౧౬-౧౪౩-౧౪౮-౧౫౫-౧౬౦-౧౮౯-౨౦౫-

౨౦౯-౨౧౨-౨౧౩-౨౨౧-౨౨౫-౨౩౨.

ద్వితీయాశ్వాసములో

౫-౧౫-౧౮-౩౦-౭౨-౧౬౩-౧౭౫-౧౭౯-౨౩౭-౨౪.

తృతీయాశ్వాసములో

౫-౭-౭౬-౧౯౦

చతుర్థాశ్వాసములో

౧౩౦-౧౩౯-౧౪౭-౧౯౨-౧౯౫-౨౧౧-౨౧౪-౨౬౪-౩౧౨-౩౪౬.

పంచమాశ్వాసములో

౩౭-౪౧-౫౯-౬౫-౮౬-౯౪-౨౪౫.

షష్ఠాశ్వాసములో

౧౨౨-౧౨౯-౧౩౦.

సప్తమాశ్వాసములో

౯-౧౨౭.

అష్టమాశ్వాసములో

౧౨౯-౩౪౮.


మొదలగుచోట్ల నీ పై యంశములు స్ఫురించుచుండును.

ఈ గ్రంథములోని ప్రతి పద్యమును మిక్కిలి మనోహరము గనుక, మృదు మధురముగను నుండుటవల్ల గ్రంథమంతయుఁ బ్రతివ్యక్తియు తప్పక చదువు నను నుద్దేశముతో నింతతో విరమించినాను.

ఈ గ్రంథము ముద్రణమునకు నీ కవిచంద్రుఁడు మిక్కిలి తల్లడిల్లెను గాని, తుద కట్టిదికాక చక్కగ ముద్రణము నెరవేరి నందున కెంతయు ధన్యవాదము.

కాల పరిస్థితులు సరిగా నుండమిచేతను, వస్తు సామగ్రికి ధరలు మితిమీఱి యుండుటచేతను మఱికొందఱు మహామహులుకూడ సహాయము చేయవలసి వచ్చినది. వారి కందరికిని కృతజ్ఞులమై యుందుము.

విద్వాన్, ఖమిడిపాటి అయ్యప్పశాస్త్రి, శతావధాని,
ఆంధ్ర పండితుఁడు, బోర్డుహైస్కూలు.
గుడివాడ (కృష్ణా)



జనక వంశము

సుబ్బావధానులు
భార్య నరసమ్మ
|
బ్రహ్మావధానులు
భార్య బుచ్చమ్మ
|
లక్ష్మీనారాయణగారు
భార్య రామలక్ష్మమ్మ
|
- ౧ బ్రహ్మయ్య
- ౨ నరసింహం
- ౩ వెంకట సుబ్బారాయుడు
- ౪ రామమూర్తి శాస్త్రికవి

పాలక వంశము

వెంకట భట్టర్
|
మహాదేవశాస్త్రి
భార్య సుందరమ్మ
|
వెంకట పరదేశి
భార్య మహాలక్ష్మమ్మ
|
సూర్యనారాయణ
భార్య సూరమ్మ
|
రామమూర్తిశాస్త్రి కవి
గ్రంథకర్త (దత్తుడు)
భార్య అన్నపూర్ణ
|
- సూర్యప్రకాశము — రఘునాథము
- విశ్వేశ్వరుడను విశ్వనాథము — రామకృష్ణయ్య
- వెంకటకృష్ణుడు — శ్రీరామమూర్తి

రఘునాథము - రామకృష్ణయ్య - శ్రీరామమూర్తి




అంకితము




సీ॥ ఇంద్వబ్ధి రత్న తా♦రేశ్వర సంఖ్య హా
ణాబ్దంబునకు సరి♦యైన నేత్ర
శాస్త్రవసుమృగాంక ♦ శాలివాహనశక
విక్రమ సమశుద్ధ♦విష్ణు దివస
మందు ముద్రిణ పూర్తి♦యైన నీ రామాశ్వ
మేధ సద్గ్రంథంబు ♦ మేదుర మగు
భక్తిని శ్రీ నంది♦వాడఁ బ్రతిష్ఠితుఁ
డైన యానందనా♦మాప్తమూర్తి
తే॥ కర్చనలఁజేసి మ్రొక్కి స♦మర్పణంబొ
నర్చితిని దీని నా మహా♦నటుఁడు ప్రేమ
సకల భూతలమునఁ జిర♦స్థాయిగాఁగఁ
దనరఁ జేయుత నాచంద్ర♦తారకముగ.

గ్రంథకర్త.





గణాధిపతయే నమః



గ్రంథకర్త



గణాధిపతయే నమః

శ్రీరామభద్రాయ కరుణాసముద్రాయ నమః

రామాశ్వమేధము

ప్రథమాశ్వాసము



రాజజ్జనకాత్మజా తనులతా ♦ శ్లేషాభిరామంబు, ద
త్స్ఫారానూనపయోధర స్తబక వి♦భ్రాజం, బమేయస్మితా
సారం, బన్యదురాసదంబు, సుమన♦స్సంసేవ్యమై యొప్పు నా త
చ్ఛ్రీరామామరభూరుహంబు మది నే ♦ సేవింతు నశ్రాంతమున్.

చ॥ సదమలభక్తి మ్రొక్కెద, ని♦శాకరశేఖరసూతికిఁ, గజే
ద్వదనున కద్రిజావదన♦పంకజమిత్రున కర్చకేప్సిత
ప్రదునకు, నాఖుయాయికిఁ బు♦రందరముఖ్యసుపర్వసంస్తవా
స్పదునకు, విఘ్నహర్తకును ♦ భక్తమహాకలుషప్రహర్తకున్. ౨

సీ॥ సురసరిత్సిత గరు♦త్కరి విభ్రమిర హ్వా, త్స్వమగాత్రి యే కంజ♦విమలనేత్రి
విలులిత సుమరస ♦ విచికిలకలవచః, కలనచే మించు నే ♦ కలభయాన
భవరమాధవ శచీ♦ధవముఖ్య విబుధసం, స్తవనీయచరిత యే♦భువనమాత
చామరాంచత్కర ♦ సౌరనారీవార, సంసేవ్యమాన యే ♦ చంద్రవదన

తే॥ ఆపృథుశ్రోణి, కలవాణి, ♦ యజునిరాణి, అబ్దనిభవేణి నాజిహ్వ ♦ నధివసించి
ఇక్షుమాక్షిక ద్రాక్షాస♦దృశములగు, నుడులఁ బలికించుఁగాతఁ బ్రే♦ముడి దలిర్ప.

శా॥ ఏ సర్వజ్ఞుఁడు శంభు శంకరులటం ♦ చీడ్యాఖ్యల న్మీరె బల్
వాసింజెందెను సర్వమంగళయనన్ ♦ భవ్యాఖ్య నే దేవి యె
ప్డా సంక్రందన ముఖ్యమౌళిమణిదీ♦వ్యత్పాదులన్ భక్తితో
నే సేవింతుఁ బురాణదంపతుల నా ♦ యిష్టార్థసంసిద్ధికై. ౪

శా॥ నానారత్నవిచిత్రపీఠిక ననూ♦నప్రేమ నాసీనులై
ఆనందంబునఁ జొక్కు చొండొరుల న♦ర్మాలాపముల్ పల్కుచున్
ధ్యానాసక్త సమస్తభక్తవరులన్ ♦ దప్పంగ నూహించు ల
క్ష్మీనారాయణు లిచ్చుఁగాత సకల♦శ్రేయంబు లెల్లప్పుడున్. ౫

తే॥ యజ్ఞభుగ్గేష్టుఁ డఖిల వి♦ద్యాధినాథుఁ, డమల మానీశ్వరపరీతుఁ ♦ డబ్జభవుఁడు
తామరసగర్భుఁ డా శౌర♦దాసనాథుఁ, డజుఁ డొసంగుత వాక్ప్రౌఢి♦మాతిశయము.

మ॥ మతికందోఁచని గ్రంథసంతతికి స♦న్మాన్యంబుగా భాష్య మూ
ర్జితబుద్ధిం దగఁజేసి విశ్వవిజయ♦శ్రీనొంది వ్యాపించు దు
ర్మతముల్ ఖండనఁజేసినిల్పి కడుధ♦ర్మంబెందుఁ బేరొందు నా
యతివర్యుల్ నతు లేనొనర్తు విదను వి♦ద్యాశంకరుల్ శంకరుల్. ౭

తే॥ రామభక్తులు ననుఁగన్న ♦ రామలక్ష్మి, లక్ష్మినారాయణులకును ♦ లలినిఁ బెంచి
నట్టి సూరమ సూర్యనా♦రాయణులకుఁ, జేతు వందనశతములు ♦ జేతులెత్తి. ౮

సీ॥ వ్యాస వాల్మీకి వి♦శ్వామిత్ర తాపస, కవిసార్వభౌముల ♦ కరుణఁ గోరి
భారవి శ్రీహర్ష ♦ భవభూతి శంకర, కాళిదాసాది స♦త్కవుల నెన్ని
నన్నయ తిక్కన ♦ నాచనసోమభా,స్కర పోతనా ద్యాంధ్ర♦కవులఁ దలఁచి
అష్టదిగ్గజములం ♦ చభినుతిఁగాంచిన, పెద్దనాదులనెల్లఁ ♦ దద్దపొగడి

తే॥ కూచిమంచి కులాంబుధి♦కువలయాప్తుఁ, దిమ్మకవిచంద్రుఁ గవితను♦ నెమ్మిఁబొగడి
తత్కృత గ్రంథరచనావి♦ధాస్ఫురణకు, సందఱికిఁ జేతు సాష్టాంగ♦వందనములు.

ఉ॥ తప్పులుఁ గొన్నియుండెఁ గవి♦తల్లజసత్కృతులం దటంచు మున్
జెప్పరె నాప్రబంధమునఁ ♦ జెప్పఁగనేలను వేర తప్పులా
కుప్పలుగాఁగనుండు నవి ♦ కూరిమి నొప్పులుఁగా గ్రహించుటే
గొప్పతనంబునుండు మిముఁ ♦ గోఁ దులార యుపాస్తిఁ జేసెదన్. ౧౦

తే॥ మీరి కవిపుంగవులమీఁది ♦ మీఁదికేఁగి, వేచి యెప్పుడు రంధ్రముల్ ♦ వెతకునట్టి
కుకవి కాకంబులను లెక్కఁ ♦ గొనఁగనేల, దరికిఁ జేరంగనీయక ♦ తరుమ వలయు.

ఉ॥ అందఱుఁ జూచి చెందెదరు ♦ హర్షము రామచరిత్ర మాటచేఁ
గొందఱు సంతసంబుఁ బ్రతి♦కూలత నొందరు కాక లోపమే
మందఱికిన్ ముదంబు మది ♦ కందఁగఁ జేయుచునుండు దీప మే
యెందుననైనఁ బ్రీతిని జ♦నింపఁగఁ జేయునె మూషకాళికిన్. ౧౨

వ॥ ఇట్లు తాపసోత్తమ నమస్కరణంబును, సుకవి పురస్కరణంబును, కుకవి బహిష్కరణంబును, దుర్జన తిరస్కరణంబునుం గావించి రామాశ్వమేధంబను పుణ్యచరిత్రం బాంధ్రీకరింపనెంచి తొలుత మదీయోభయవంశంబుల నభివర్ణించెద. ౧౩

—♦ కవ్యుభయ వంశ వర్ణనము ♦—

తే॥ బ్రహ్మఋషులందు మేటియై ♦ పరగునట్టి, హారితమునివర్య సద్గోత్ర♦మందుఁబుట్టెఁ
బావనంబైన గొర్త్య న్వ♦వాయమందు, సాంగవేద విదుండు సు♦బ్బావధాని. ౧౪

సీ॥ సకల విద్వజ్జన ♦ సభలయం దేమేటి, యమిత సన్మానంబు ♦ లందఁ గల్గె
శిష్య ప్రశిష్యాభ్య♦సిత వేద ఘోషచే, నేయార్యునిలు మారు♦మ్రోయుచుండెఁ

దనదు సుబ్రహ్మణ్యా♦తను వెలయించి యే, ధీరుఁ డన్వర్థాభి♦ధేయుఁడయ్యె
ననవరతాభ్యాగ ♦ తాభ్యర్చన క్రియా, సక్తి నేసూరి ప్ర♦శస్తిఁ గాంచెఁ
తే॥ అట్టి పండిత మూర్ధన్యుఁ♦డమల యశుఁడు, లలితగుణజాల యుతసత్కు♦ల ప్రసూత
దివ్యచరితఁ బతివ్రతా ♦ తిలకమనఁగ, వెలయు నరసమయను కన్యఁ ♦ బెండ్లియయ్యె
క॥ ఆ సుబ్రహ్మణ్య సుధీ, వాసవ నరసాంబికలకుఁ ♦ బద్మా భుజగ
గ్రాస తురంగుల కాకమ, లాసనుఁడుం బోలె బ్రహ్మ♦యాఖ్యుఁడు పుట్టెన్. ౧౬
కం॥ బ్రహ్మయ ప్రజ్ఞా ధృతన నా, బ్రహ్మయ నిఖిలాగమైక ♦ ప్రౌఢిమచే నా
బ్రహ్మయ విబుధజ్యేష్ఠత, బ్రహ్మయ నిగమజ్ఞుఁడగుట ♦ బ్రహ్మయ భువిలోన్.
ఆ॥ అర్థిజనుల యెడ ద♦యాళులౌ నీబ్రహ్మ, యావధాని కమల♦ధీ విశార
దయగు బుచ్చమాఖ్యఁ♦దనరి పతివ్రతా, మహిమమీరు రమణి♦ గృహిణియయ్యె.
కం॥ ఆ రామామణిగర్భ, క్షీరాంబుధిఁ గౌస్తుభంబు ♦ చెలువున లక్ష్మీ
నారాయణాభిధానుఁడు, నారాయణ నిరతసేవ♦నారతుఁ డొదమెన్. ౧౯
సీ॥ ఆమ్నాయమును శ్రద్ధ ♦ నభ్యాసమొనరించి, యెనలేని సౌజన్య♦తను గడించి
భగవత్కృతులఁ గొన్ని ♦ పాడఁగాఁ దానేర్చి, పరమభాగవతుఁడన్ ♦ బ్రథవహించి
అర్థార్జనముమీఁద ♦ నాసక్తిఁ గుదియించి, ధర్మకార్యాసక్తిఁ ♦ దవిలి మించి
పితరుల నకలంక♦ప్రేమచేఁ బోషించి, పెద్దల సంగతిఁ ♦ బేరుగాంచి
తే॥ అనఘుఁడౌ వేలమూరి బ్ర♦హ్మావధాని, కన్య రామలక్ష్మియనెడి ♦ కలికి మిన్న
ధర్మపత్నిగ గ్రహియించి ♦ ధరనుమించె, నమలగుణముల లక్ష్మినా♦రాయణుండు.
కం॥ ఆ రామలక్ష్మి కెనయని, ధారాళంబుగను జెప్పఁ ♦ దగిన పడంతుల్
లే రా వశిష్ఠుసతియే, కా రామ సువంశజాత ♦ గాసిల్లు మదిన్. ౨౧
సీ॥ సతతంబు శ్రీరామ ♦ చరణసేవా సక్త, మతియై తనర్చె నే ♦ మంజువాణి
పారిజాతాది ప్ర♦బంధాళి యక్షగా, నంబుగాఁజేసె నే ♦ యంబుజాక్షి
భగవత్కథలఁ గొన్ని ♦ పాటలుగాఁజేసి, పాడఁగాఁ గల్గె నే ♦ పరమసాధ్వి
వేదాంతమున గొల్ల♦వెలఁది కలాపంబుఁ, గావించి మించె నే ♦ కలికిమిన్న
తే॥ అఘహరములగు దక్షిణా♦యాత్ర లెల్ల, భక్తిఁ సేవించి తత్తత్సు♦పర్వచరిత
ములను గృతులుగఁజేసె నే ♦ పొలతిమిన్న, అట్టి సతి కెనయనఁదగు♦ నతివ గలదె.
కం॥ ఆ రామలక్ష్మి లక్ష్మీ,నారాయణులకు ననయులు ♦ నలువురు తనయుల్
గారాబు కూఁతురొకతెయు, శ్రీరామపదార్చనా ర♦సికు లొడమిరిలన్. ౨౩
సీ॥ అం దగ్రజుఁడు బ్రహ్మ♦యాభిఖ్యఁ జెన్నొందె, నవరజుఁడు నృసింహుఁ♦డౌనృసింహుఁ
డవనిమించెను సుబ్బ♦యాఖ్యఁ దృతీయుండు, నేనందఱికిని గ♦నిష్ఠుఁడనయి
రామమూర్త్యాఖ్యచే ♦ రహిమించితిని భువి, బుచ్చమయనఁగఁ దోఁ♦బుట్టువొప్పె
సీతేశులీలలఁ ♦ జిరతరముండేలు, పితరులచేత లా♦లితులమగుచు

తే॥ ఢుండిగణపతిభక్తుల ♦ నిందు ప్రేమ, సకలవిఘ్నములందోలి ♦ సాకమదిని
నెంచి తానెందు సాక్షాత్క♦రించె నట్టి, ఢుండిపురమనునుండి మే♦ముండునంత. ౨౪

సీ॥ జ్యోతిర్విదగ్రగ♦ణ్యుఁడు వెంకటార్యుఁడు, తండ్రి తాతాయె నే ♦ ధార్మికునకు
తత్త్వవిచార త♦త్పరుఁడైన మహదేవ, శాస్త్రి తాతాయెనే ♦ సజ్జనునకు
నిఖిల కర్మ క్రియా ♦ నిపుణుఁడౌ పరదేశి, తండ్రిగారాయె నే ♦ తత్త్వవిదున
కధ్యాత్మ విద్యయం ♦ దసముఁడౌ మహదేవుఁ, డన్నగారాయెనే ♦ యమలమతికి

తే॥ వైద్యభైషజ్య విద్యాన♦వద్య గుహ్య, వేదియై యేవదాన్యుఁడు ♦ వెలసెఁ గీర్తి
నట్టి చింతలపాట్యన్వ♦యాంబునిధి సు,ధాంశుఁడనఁదగు సూర్యనా♦రాయణుండు.

మ॥ ఒకనాఁడూర్పులు పుచ్చు చొక్కయెడఁ దా♦నొక్కండ కూర్చుండి లో
నఁగడుం బొక్కుచునుండఁ జూచి మదిలో♦నక్క సంశయంబంది యే
లకో యిట్లుండి రటంచుఁ దత్సతి విలో♦లస్వాంతయై చేరఁబో
యి కటా యిట్లు విచారమూనఁగఁ గతం♦బేమో వచింపందగున్. ౨౬

వ॥ అని సవినయంబుగాఁ బ్రార్థించిన గృహిణికి గృహమేధి యిట్లనియె. ౨౭

క॥ వామాక్షి యేమి తెల్పుదు, నీమానవ దూషణములు ♦ కిరవైతి మహో
వేమాటలేల ము న్నొక, నోమే మనమిద్దరమును ♦ నోచితిమికదా. ౨౮

క॥ యతినిందఁ జేసినారము, హతమతి విప్రుల ధనంబు ♦ హరియించితిమో
కతమేమొ బాలుఁ డొక్కం, డతివా యుండంగ నోము♦నైతిని యింటన్. ౨౯

క॥ పున్నామ నరకమగునని, విన్నార మపుత్రికులగు ♦ విబుధుల కెన్నన్
గన్నారము గ్రంథంబుల, నిన్నాళ్లుం బ్రతికినందు ♦ కింతాయో గదా. ౩౦

తే॥ అనుచు వగఁగూరు పతిఁగని ♦ యనియెఁ బత్ని, దీనికై మనమింతగా ♦ దిగులువడిన
నేమి లాభము చేసిన ♦ దేరికైన, ననుభవింపక పోవునే ♦ యనవిలోన. ౩౧

ఉ॥ చెప్పెద నొక్కమాట మదిఁ♦ జేర్పుఁడు సల్వురు పుత్రికిష్టు చి
న్నప్పకడన్ గలారు మన♦మందుఁ గనిష్ఠుని నిమ్మటన్నఁ దాఁ
దప్పకనిచ్చు బావయును ♦ దానికి సమ్మతినొందుఁగాసి వే
డ్జెప్పఁడు శేష మాపా చని ♦ చెప్పెద మిద్దర మీ యుదంతమున్. ౩౨

తే॥ గోత్రమొకటియ కావునఁ ♦ గోరవచ్చు, ననిన సతితోడ సూర్యనా♦రాయణుండు
ఢుండిపురమున కేగి ని♦ర్దుష్టమైన, సుదినమున నాదు జనకునిఁ ♦ జూచి యనియె. ౩౩

ఉ॥ అన్నయ యొక్క నందనుని ♦ కైనను నోచనపోతి మే మిఁకే
మున్నను నేమి నీతనయు ♦ నొక్కనిఁ బ్రేమ నొసంగి పెద్ద తె
ప్పెన్నఁగ దీపమింట వెలిఁ♦గింపఁగఁ జేయుము పుత్రదానమే
మిన్నని యంద అందురు సు♦మీ సుత నిచ్చుటకన్న నిద్ధరన్. ౩౪

క॥ అనుటయు మందస్మితముఖ, వదనుండయి నాదు తాత ♦ పాదుఁడు పత్నిం
గన సాభిప్రాయంబుగ, ననె సోదరిఁజూచి యామె ♦ హార్దిముఁ దోఁపన్. 35

తే॥ అమ్మ సూరమ్మ యింతగా ♦ నార్తిఁగుంద, నేలనమ్మ కనిష్ఠ నీ ♦ కిత్తునమ్మ
పుట్టినప్పుడ వీఁడు నీ ♦ పట్టియంటి, మమ్మ వగవకుమమ్మ మా ♦ యమ్మ కొమ్మ.

తే॥ అనఁగ నా దంపతులు మహా ♦ హర్ష వార్ధిఁ, దోగి నా తల్లిదండ్రుల ♦ తోడ నన్నుఁ
గూరిమిం జౌటపల్లికిఁ ♦ గొంచుఁబోయిఁ, దత్తతను జేసికొనిరి య ♦ థావిధిగను. 36

క॥ క్రమమున నుపనయనవివా, హములను గావించి కొన్ని ♦ హాయనములకున్
సుమనఃపురమున కేగెను, విమలుఁడు ననుఁ బెంచినట్టి ♦ పిత సుకృతమునన్. 37

—♦ గ్రంథావిర్భావ కారణము ♦—

వ॥ అంతఁ గొంతకాలంబునకుఁ బౌత్రముఖ సందర్శనానందం బనుభవించి మజ్జననియు విభుని యంతికంబున కరుగఁ గొన్ని హాయనంబులకుఁ జౌటపల్లి గ్రామంబునకు సార్ధ క్రోశమాత్రదూరంబున నున్న గుడివాడ యను తాలూకా గ్రామంబున కేగి యందుఁ గాపురంబుండి నే నొక్కనాఁ డొక్క కార్యవశంబున లింగవరగ్రామం బునకుఁ బోవ నందు. 38

సీ॥ వివిధ విద్వజ్జన ♦ వినుతుఁడౌ మలిరెడ్డి, వేంకటస్వామి యే ♦ వెలఁది తండ్రి
కొండపల్లి కులాబ్ధి ♦ కువలయమిత్రుఁడౌ, సొబ్బనరెడ్డి యే ♦ సుదతిమామ
దేవభూదేవ సం ♦ సేవనాసక్తుఁడౌ, రాఘవరెడ్డి యే ♦ రమణిభర్త
సకలమంగళగుణ ♦ సంపూర్ణయగుటచేఁ, బూర్ణమ యనఁగ నే ♦ పొలతిపరగె

తే॥ ఎల్ల గుణముల ననసూయ ♦ యే యటంచు, సుమతియే యంచు నేసతి ♦ సొబగుఁ గాంచె
నా సతీమణి నన్గాంచి ♦ యనియె నధిక, భక్తి మొక్కుచుఁ బ్రస్తావ ♦ వశత నిట్లు.

మ॥ అతిరమ్యంబుగ నయ్యగారు మును మా ♦ యానందనామేశుపై
శతకంబొండు రచించినారుకద యా ♦ చంద్రార్కముం గీర్తి వి
స్తృతముం జేయునదే ప్రబంధ మదియున్ ♦ జేయంగ యత్నించి యా
కృతి మాధూర్జటికే యొసంగుఁడు కలం ♦ డీశుండు మీ కంతకున్. 40

తే॥ ముద్రణాదుల కగునట్టి ♦ మూల్యమెంత, యైన భరియింతునే న్గాల ♦ హరణమిపుడు
నిక్కమువలదు దేహ మ ♦ నిత్యమనుట, వినమెయనుచును మధురోక్తి ♦ విన్నవింప.

వ॥ అందులకు నేనియ్యకొని గృహంబున కరుదెంచి మనంబున నిట్లు వితర్కించితి. 43

క॥ శతకంబు లెన్ని జేసినఁ, గుతుకంబున నాటకములఁ ♦ గొన్ని నవలలన్
గతలెన్ని వ్రాయఁగల్గిన, క్షితినిఁ బ్రబంధంబకాదె ♦ చేర్చును యశమున్. 44

క॥ కావునఁ బ్రబంధ మొక్కటి, శ్రీవరుకారుణ్యమునను ♦ జేయఁగలిగినన్
గేవలమకాదు కీర్తికి, దావలము పరంబునకును ♦ దావలముఁగదా. ౪౫

తే॥ పుణ్యఖనులౌదు రా పూర్వ♦భూమిపతులు, వారి చరితంబుకన్న దే♦వతలచరిత
మెన్నఁగావలె దానికి♦ మిన్నయనుచుఁ, జెప్పఁదగు రామకథ శివ♦సేవ్యమగుట.

క॥ అట్టి రఘూద్వహు కథ కల, యట్టి ప్రబంధంబు సేయ ♦ సలవడునే యి
ప్పట్టున ననఁగూడదు తుది, ముట్టఁగ రామాశ్వమేధ♦మును జూచితి మున్. ౪౭

క॥ దీనినిఁ దెనుఁగించుటకై, పూనెదఁ గృతిపతిని రాఘ♦వుని సేయఁగనేఁ
బూనుట తగ దిది సీతా, జానిచరిత్రింబ యగుట ♦ శర్వునిజేతున్. ౪౮

వ॥ ఇట్లు కృతనిశ్చయుండనై. ౪౯

ఉ॥ జానగు రాఘవేశ్వరుని ♦ సచ్చరితంబిది సర్వమంగళా
జాని కృతీశ్వరుండు బలె ♦ జన్మము సార్థతనొందుఁగాని నే
దీని రసోచితంబుగఁ దు♦దిన్ గనఁజేతునో చేయలేనొ దు
ర్మానవకోటిచేత నవ♦మానము నొందెదనో యెఱుఁగనో. ౫౦

తే॥ అనుచుఁ జింతామహాంబుధి ♦ మునిఁగి స్వేప్న, దైవమైనట్టి జానకీ♦ధవుని భవ్య
చరితమేకద? నన్నొక ♦ దరికిఁజేర్చు, దాశరథియే కలండని ♦ ధైర్యమంది. ౫౧

వ॥ మదీయ హృదయకమల కర్ణికాపీఠంబున సీతాలక్ష్మణ సహాయుండగు శ్రీరామ భద్రుంజేర్చి నిఖిలోపచారంబులఁ బూజించి కరంబులు మోడ్చి తిరంబగు భక్తినిఁ దదేక ధ్యానపరవశుండనై శరీరంబు మఱచియుండునంత. ౫౨

మ॥ కలయో లే కదిఁ తన్మయత్వము మదిన్ ♦ ఖండించి చెప్పంగ నా
వలనన్ గాదు సపీతరక్త తరభా♦స్వద్రత్న ముమ్మందుగాఁ
దలమైతోచెను జూడ నావల సుధాం♦ధస్స్వామి సీలోపలా
మలకాంతిచ్ఛటదోచెఁ దోఁచినను సం♦భ్రాంతుండనై యుండఁగన్ ౫౩

సీ॥ ఒకచేత విల్లలాఁ♦నొకచేత బాణంబుఁ, బట్టుతవిల్లుగలాఁడు ♦ నెఱిగలాఁడు
అసురులఁదోలువాఁ♦డసదలపాలివాఁ, డిరువంకలను దొన ♦ లిడినవాఁడు
ముందుభూపుత్రి యాఁ♦ముందు సౌమిత్రిగాఁ, సలువంక లఱియుచు♦నడుచువాఁడు
కమలంబులను బోలు ♦ కన్నులుగలవాఁడు, సొగసుగారు నల్లని ♦ మేనివాఁడు

తే॥ దిట్టముగఁ దలజడలను ♦ జుట్టినాఁడు, గరగరనివాఁడు నారలు ♦ గట్టినాఁడు
ఎలమికలవాఁడు నాదు పా♦లింటివాఁడు, దశరథుని పెద్దకొడుకు ప్ర♦త్యక్షమయ్యె.

తే॥ అంతనింతంతయనరాని ♦ హర్ష తోయ,రాశిలోపలనుండి శ్రీ♦రామచంద్ర
దర్శనంబునఁ బొంగుచుఁ♦ దరలెనసఁగఁ, గనుల నానంద బాష్పముల్ ♦గారఁదొడఁగె.

క॥ తనువునఁ బులకలు ♦ పొదలఁగ,మనమున విస్మయముఁదోప♦మాఁ్రిప్పడి యెదియో
యనఁబోయి యనఁగలేకను, దను నే స్తనుఁగొనుచునుండ ♦ దాశరథి ననున్. ౫౭

శా॥ వత్సా రమ్మని చేరఁదీసి కడుఁ దా♦వామాన్య హస్తంబునన్
వాత్సల్యంబున వీపుఁదట్టుచును నీ♦వాఁడన్గదా యెందుకీ
హృత్సందేహము భేద మీశునకు నా♦కేమాత్రమున్ గంటివే
మత్సాన్నిధ్యము కల్గు శంకరున కీ♦మ్మాత్మ భక్తితో నీకృతిన్. ౫౭

క॥ ఆనందేశ్వర శతకం, బానందముఁగాఁగ నతని ♦ కర్పించితి వా
ఆనందేశ్వరునే యను,మానంబునువీడి చేయు♦మా కృతిపతిగాన్ ౫౮

వ॥ ఇట్లు కరుణారసంబొలుకు పలుకులు వలుకు నయ్యినకులతిలకుం గాఁగలింపఁగమకిం
చుచుఁ గరంబులు సాచునంతఁ దెలివొంది కనులువిచ్చి చూచి యెవరినిం గానక
వెరఁగుపడి కృపాసముద్రుండగు రామభద్రుండు ననుఁ గటాక్షించె నింక నాకు
గోరంతయుఁ గొరంతలేదను సంతసంబునం బొదలుచు. ౫౯

—♦ షష్ట్యంతంబులు ♦—

క॥ హరునకు గజదానవసం, హరునకు మునిహృదయ వనవి ♦ హారునకుఁ గరుణా
కరునకుఁ బురహరునకు శం, కరునకు నిజభక్తలోక ♦ కలుషహరునకున్. ౬౦

క॥ శూలికి శుభ్రాంశుకళా, మాళికి వేధః కపాల ♦ మాలికిని సదా
పాలిత హరిహయముఖసుర, పాళికి శ్రితభక్త జనవి♦పాటిత కలికిన్. ౬౧

క॥ కుండలికుండలునకు వృష, కాండునకు మురాసురారి ♦ కాండునకు జగ
త్కాండావన శౌండునకును, దాండవలోలునకు యమమ♦ద విఖండునకున్. ౬౨

క॥ శారద నీరద నారద, పారద హరిహారహార ♦ పాటీరకరీ
ట్సారసదర కాశనిభా, కారునకు మదాంధకాంధ♦క విదారునకున్. ౬౩

క॥ ఈశ్వరున కజున కానం, దేశ్వరునకుఁ బార్వతీ స♦తీశ్వరునకు స
ర్వేశ్వరున కనంతునకు న, నశ్వరునకు నందివాడ ♦ నగరేశునకున్. ౬౪

వ॥ సమర్పితంబుగ నా యొనర్పంబూనిన రామాశ్వమేధంబను చంపూమహాప్రబంధం
బునకుఁ గథాక్రమం బెట్టిదనిన నిఖిల భూభారభరణ నిపుణుండగు శేషునిం గని
వాత్స్యాయన మునివరుం డిట్లనియె. ౬౫

—♦ కథాప్రారంభము ♦—

క॥ నానాదేశ విచిత్రలు, భూనాయక చరితములను ♦ భూగోళాదుల్
నే నారసికులరాజ, న్యానూన కథలను వింటి♦ నయ సీ వలసన్. ౧౬

సీ॥ అం దేది స్మరియించి ♦ వింతను వినినంత, దలంచినంత మహాఘ♦దళన చతుర
మేది సంసారదుర్భ్రమణా♦భీష్టప్రదాయక, మేదిభక్తమనప్ర♦మోదకరణ
మేది రక్షోజన♦హృదయవిదారణ, మేది బృందారకా♦హ్లాదదాయి
ఏది త్రిలోకజ♦నాదరణాశ్రయ, మేది భవానీ మ♦హేశశ్లాఘ్య

తే॥ మారఘూద్వహు శ్రీ పావ♦నాశ్వమేధ, సారచరితంబు మునువింటి♦సంగ్రహముగ
దాని విశదంబుగను సవి♦స్తరముగాఁగ, నాకుఁ జెప్పంగదయ్య ప♦న్నగకులేంద్ర.

వ॥ అనిన శేషుం డిట్లనియె. ౧౮

చ॥ మునివర నీవు ధన్యుఁడవుఁ ♦ బుణ్యుఁడ వా రఘురాము దివ్యప
ద్వనజయుగార్చనేచ్ఛవిహి♦తంబగు నీదు మనంబు మేలు ధ
న్యుని ననుఁగూడఁ జేసితి ర♦ఘూత్తమునిన్ స్మరియింపఁ జేసి స
జ్జనవినుతా శుభంబులకు ♦ సజ్జన సంగతి మూలమే కదా. ౧౯

తే॥ సకల సురవర దైత్య మ♦స్తక కిరీట, రత్ననీరాజితాంఘ్రియౌ ♦ రామచంద్ర
సత్కథాక్షీరనిధికి మ♦శకనిభుండ, నైన నేనేడ నదిచెప్పఁ ♦ బూనుటేడ. ౨౦

క॥ కమలోద్భవ హరిహయముఖ, సుమనస్సులునైన నతని ♦ శుభచరితంబుం
భ్రమఁజెంది తెలియలేరన, విమలమతీ యెంతవాఁడ ♦ వివరింపంగన్. ౨౧

తే॥ అయిన నిప్పుడు దీని ని♦త్యాదరమున, నడిగితివి కానఁ జెప్పలే♦దనుట కాదు
మునుబుధాళులవలన నే♦ వినినయంతఁ, దెలిసినంతను గనినంతఁ ♦ దెలియఁబరతు.

వ॥ సావధానుండవై వినుము. ౨౩

—♦ అయోధ్యాపుర వర్ణనము ♦—

ఉ॥ శ్రీలకుఁ దానకంబగుచు ♦ శ్రీదుని యాయలకాపురంబు నే
మేలములాడు చొక్కమొగి ♦ మేదిని కబ్బురపుం విభూషణం
బై లలి గోపురాగ్ర కల♦శాయిత గోపురమై యయోధ్య నాఁ
గ్రాలు ప్రసిద్ధిఁగన్నపురరా♦జము శాత్రవరా డయోధ్యమై. ౨౪

క॥ అదిపరిఘాయిత సరయూ,నది యది రవివంశజాత ♦ నరనాథుల కా
స్పద మది సంశ్రితదుర్జన, విదళిత దురితంబు లోక ♦ విదితం బదియే. ౨౫

సీ॥ ప్రాసాదముల విప్పుఁ ♦ బ్రాకారములయొప్పుఁ, దివిరి యందునఁ జూచి♦తీరవలయు
రాజవీథులసొరు ♦ రాతిగోడలతీరుఁ, దివిరి యందునఁ జూచి ♦ తీరవలయు
గోపురంబులయెత్తు ♦ గురుజుల పెనుసత్తుఁ, దివిరి యందునఁ జూచి♦తీరవలయు
మేడలయందంబు ♦ మిద్దెలచందంబుఁ, దివిరి యందునఁ జూచి♦తీరవలయు

తే॥ తిరుకొళంబుల నటఁ జూచి♦తీరవలయు, దిగ్గియలనెల్ల నటఁజూచి ♦ తీరవలయు
దేవళంబుల నటఁ జూచి♦ తీరవలయుఁ, దీరులన్నియు నటఁజూచి ♦ తీరవలయు ౭౬

క॥ లేదాపురి కీడగుపురి, మేదిని వేరొకటి యెంత ♦ మెలపునఁగనినన్
గాదనరా దది యనిరా, యాదినిజెప్పుటకు హేతు♦వదియేమి బుధుల్. ౭౭

ఉ॥ కొండలటంచు బుద్ధి రథ♦కోటులనెంచి తదగ్రభూములం
దుండుదమంచుఁజేరి పద♦మూనఁగఁబోయినఁ దత్పతాకలన్
మెండుగఁ బుట్టుచుండెడి స♦మీరముల న్విడి పింజపింజలై
గండడఁబోవుచుండుఁ గల♦కాలము నప్పురి వారివాహముల్. ౭౮

చం॥ అమరధునీ ప్రవాహప్రరు♦హన్నవకబ్బుర పద్మముల్ గరా
గ్రములఁ బెకల్చిపట్టి నగ♦రంబుననుండు మదేభజాలముల్
తమకముతోడ నెవ్వ మెయిఁ♦దాల్చుకతంబునఁ బద్మ శబ్ద వా
చ్యములయి చెన్నుఁగాంచె ముని♦సత్తము యప్పటినుండి భూస్థలిన్. ౭౯

తే॥ మెచ్చికొన్నను నొక్కింత♦మెచ్చునేమొ, వ్యగ్రచిత్తుల మనము లా♦వంతయైనఁ
దూర్ణగమనంబునఁగురంగ♦తురగుఁగాంచి, మెచ్చికొనవెవ్వ డవ్విటి♦మేటిహారులు.

తే॥ శూరతనుమించి సింహకి♦శోరములను, బలమునను మించి వనమత్త♦కలభములను
గలిగి ధైర్యంబుఁ బురిఁబేరు♦గాంచినట్టి, పద్మశంఖాల సంఖ్యల ♦ భటులుకలరు. ౮౧

ఉ॥ నాలుగువేదము ల్మనసి ♦ నాలుగుమోములఁ జెప్పనేరికిన్
జాలఁడు చెప్ప సృష్టివివ♦శత్వమునన్ ద్రుహిణుం డిసీ యటం
చాలపనంబు సేయుదు రొ♦కాననమందునవాని జెప్పఁగా
బాలురకెల్లఁ జాలుదు ర♦వారిగ బ్రాహ్మణు లెప్పు డప్పురిన్. ౮౨

సీ॥ ఇచ్చెదనని విత్త ♦ మీలేక నిడుములఁ, బడిన హరిశ్చంద్రుఁ ♦ బరిహసించి
కంటనీర్గార్చుచుఁ ♦ గాయంబుసగమిచ్చె, ననుచు మయూర కే♦తనుని నెంచి
అతిబలుండేకాని ♦ యని నటునిటుఁజూడు, ననుచుఁ గుమారుని ♦ నపహసించి
కాండంబుమాత్రంబు ♦ గన్నంతఁ దేజంబుఁ, గోల్పోవు నాపావ♦కునిహసించి
తే॥ ఇత్తునన్నది వెంటనే ♦ యీయఁజాలి, ఇచ్చునది పూర్ణముగఁదుష్టి ♦ నీయఁజాలి
అనికిజంకక నెదురుగఁ ♦ జనఁగఁజాలి, ఎప్పుడుఁ దేజంబుఁగనఁజాలు♦నృపులుకలరు.

ఆ॥ న్యాయముగను బేర♦మాడి సంపాదించు, ధనము సద్వ్యయంబుఁ♦దనరఁజేసి
పాతరలనువేసి ♦ పాలించునట్టి కు, బేరునెంతుఁ పురిని ♦ బేరు లెలమి. ౮౪

కం॥ నాగలియుండిన దున్నుట, బాగు హలిపురమును నీటఁ♦బడఁబూనుట యే
బాగని తరిభువిదున్నుచు, బాగుగఁబండింతు రా దాన♦పరులగు శూద్రుల్. ౮౫

సీ॥ పుటముఁదీసిన స్వర్ణ ♦ పుంగణికలుకాదు, వానికి సీమరాదఁ ♦ జంబు కలదె
విరహులబాధించు ♦ మరుశరంబులుకాదు, వానికఁబూని సీ ♦ వాసి కలదె
నెఱిమించునా ఱాల ♦ కరి మొప్పులు కాదు, వానికి నిల్కడ ♦ పాటు కలదె
మెలగు వజ్రింపుఁ ♦ గీలుబొమ్మలుకాదు, వానికిఁ జేతన ♦ భావమున్నె
తే॥ అనుచు నిటు పూర్వపక్ష సి ♦ ద్ధాంతములను, జేయు యువకులఁగనికర ♦ స్మేరచంద్రి
కలను దన్నేత్రకువలయ ♦ ములకుఁగొ్రాత్త, యింపు సేతురువారపూ ♦ ర్ణేందుముఖులు.
తే॥ తాళ మొకచేత నొకచేతఁ ♦ దంబురయును, బట్టి మీటుచుఁ గాళ్ళకుఁ ♦ గట్టి గజ్జ
లత్యధికభక్తి సేయుచు ♦ నృత్యములను, బాడుచుందురు రప్పుర ♦ భక్తజనులు. ౧౭
కం॥ మేడలకెప్పుడుఁదరుగని, పాడికిఁ బంటకును గ్రాస ♦ వాసాదులకున్
పోడిగఁ దృణకాష్ఠములకుఁ, జూడఁగ నేకొఱంతలేదు ♦ సూపౌరులకున్. ౧౮
తే॥ తత్పురీజనముల లెక్క ♦ తప్పకుండఁ, జెప్పఁ జదువులసామికే ♦ చేతకాదు
అదియటుంచుము నిష్కుటు ♦ లందుఁ దనసి, రాయసీరాము నేస సం ♦ రాము నేస.

—♦ రామాయణ సంగ్రహము ♦—

కం. ఆపురిని దశరథాహ్వాయ, భూపలలాముండు ప్రజలఁ ♦ బోర్చుచు నీతిన్
గాపురముండి తనూభవ, లోపమునకుఁ జాల బుద్ధి ♦ లో వందురుచున్. ౨౦
తే॥ గురువునాజ్ఞను బుత్రేష్టిఁ ♦ గోరిచేసి, ధాత్రి కౌసల్య కైక సు ♦ మిత్రయనుచు
ఖ్యాతిఁగాంచిన సతులందు ♦ సచ్యుతాంశ, ప్రబలు పుత్రుల సల్వురఁ ♦ బడసె నంత.
వ॥ వారికి రామలక్ష్మణ భరతశత్రుఘ్నులను నామకరణంబులు సేసి యుక్తకాలంబునఁ గ్రమంబుగఁ జౌలోపనయనోద్వాహంబు లొనరించి యందుఁ గల్యాణగుణాభద్రుం డగు రామభద్రుం యౌవరాజ్య పట్టభద్రుం జేయందలంచు టెఱింగి. ౨౨
క॥ నాఁడిచ్చినయావరముల, నేఁడీయుఁడటంచుఁ గైక ♦ నిజపుత్రుం డీ
నాఁడే ప్రభువుగఁ బదునా, ల్గేడులు రాముండు నడవి ♦ కేఁగఁగఁ గోరెన్. ౨౩
ఆ॥ సత్యభంగమునకు ♦ జంకుచువందురు, జనకువిధము రామ ♦ చంద్రుఁడెఱిఁగి
తడవుసేయ కపుడు ♦ తలిదండ్రులకు మ్రొక్కి, వల్కలములుఁ గట్టి ♦ వసటఁదక్కి
సీ॥ జానకీలక్ష్మణ ♦ సహితుఁడై చని చిత్ర, కూటమందుననుండి ♦ కొన్ని దినము
లటమహీపతిమృతి ♦ నాకైకపట్టిచే, విని నివాపాంజలు ♦ లనునొసర్చి
తనపాదుకలు భర ♦ తునకిచ్చి పంపించి, పంచవటిని జేరి ♦ పర్ణశాల
యందుండ రావణుఁ ♦ డతివ హరింపఁగ, ననుజునితోడ నం ♦ దందఁగనుచు
తే॥ అరిగి సుగ్రీవుతోడ స ♦ ఖ్యంబొనర్చి, సీతజాడ హనూమంతు ♦ చే నెఱింగి
కపులతో నేగి వారిధిఁ ♦ గట్టి లంక, చుట్టుసేనల విడియించి ♦ సురలువొగడ. ౨౪

ఉ॥ రావణకుంభకర్ణముఖ ♦ రాక్షసులం దునుమాడి లంకకున్
బావనుఁడౌ విభీషణుని ♦ బాలకుఁజేసి వనాటదైత్యరా
ట్సేవితుఁడై ముదంబున వ♦సించి విమానమునం దయోధ్యకున్
బోవుచు నారఘూత్తముఁడు ♦ భూమిజతో ననియెన్ బ్రియంబునన్. ౯౬

చ॥ ఇదె రణభూమి చూడు మిది ♦ యీవువసించిన శింశుపానగం
బిది లవణాబ్ధి సేతు విది ♦ యే యిదయే మన పర్ణశాలను
మ్మదె ప్లవగాధినాథుపుర ♦ మంద వధించితినాఁడు వాలి న
ల్లదియ యయోధ్యనాగ విన♦యంబున మ్రొక్కిరి లేచి యందఱున్. ౯౭

ఆ॥ ఖరకరాన్వయుండు ♦ గాంచి నంది గ్రామ, మరరె గడువుకడచి ♦ నంతనొక్క
నిముషమైనబ్రతుక ♦ నీవురాకుండిన, ననియె భరతుఁ డవ్వ♦డనుచు వగచి. ౯౮

క॥ అంతపనిసేయునతఁ డే, నంతికమున కేఁగకున్న ♦ నది నిజమని తా
స్వాంతమునఁదలఁచుచు హనూ,మంతునితో ననియె నిఖిల♦మర్కటులువినన్. ౯౯

ఉ॥ పట్టుగ నాదుపాదుకల ♦ భావనసేయుచు నారచీరలే
కట్టుక కేశముల్ జడలు♦గట్టఁగ నెప్పుడుఁగూడు నీరునున్
ముట్టక బ్రహ్మచర్యవ్రత♦ముంగొని కుందుచుఁ గాల మెట్టులో
నెట్టుచు నాదుసోదరుఁడు ♦ నేలఁబరుండుచునుండు మారుతీ. ౧౦౦

తే॥ నిరత ముపకృతిసేయుట ♦ నీదుసొమ్ము, నందిగ్రామంబుననుండు♦నాదుతమ్మ
నెఱిఁగి నారాకనిపుడెఱిఁ♦గింపఁబొమ్ము, తడవు సేసినఁ గార్యంబు♦తప్పునుమ్మ. ౧౦౧

వ॥ అనుటయు నాజగత్ప్రాణనందనుం డమందగమనంబున నందిగ్రామంబు సేరఁజని
యందొక్కయెడ. ౧౦౨

సీ॥ హారామ హారామ ♦ హారామ యనుచెప్ప,పోడిమిఁదక్కి వా♦పోవువాని
అనవరతోపచా♦రాభావ నిరశన, త్యాతినైల్యకృశాంగ ♦ యష్టివాని
జ్యోతిర్విదులఁగాంచి ♦ సీతాధవుండెప్పు, డరుదెంచుననిప్రశ్న ♦ లడుగువాని
అగ్రజక్షేమ మ♦భ్యర్థించి గృహదేవ,తార్చనల్ భక్తినో♦నర్చువాని
తే॥ పరమపావనులైన సో♦దరుల నడవి,పాలుఁజేసిన లోభుఁడఁ ♦ బాతకుఁడను
ఏమిచేసెదొ నన్నెట్టు ♦ లేలుకొనెదొ, వేడివేలుపయని మొర ♦ పెట్టువాని.

లయగ్రాహి॥ భిల్లులును బిల్లులును ఝిల్లులును భల్లులును గొల్లుమని మ్రోయఁగను
ఝల్లుమనగుండెల్
ఎల్ల సిరిసంపదలు కొల్లలుగఁగల్గి పొదరిల్లు పడకిల్లుగను గల్లుశయనింపన్

జల్లైవని బర్బ్యగను బెల్లుగను నల్లటము తల్లియగుసీత నుగిల్లుటయుగ్గలేక
ఎల్లరికి నైతిఁను తెల్లఁసును సవ్యసని యుల్లమును డిల్లవడి తల్లడిలువానిఁ

తే॥ పాపినాతల్లి కతమున ♦ వచ్చెనింత, యేమి సేయుదు నాపాప ♦ మెట్లు తొలఁగుఁ
జెప్పుఁడీయంచు మంత్రులఁ ♦ జీరువాని, భరతుఁగని యిట్టులనియెను ♦ బవనసుతుఁడు

మ॥ అనయం బే మహనీయురాక మది స ♦ భ్యర్థనం ఘు చీప్రుంటివో
ఇనవంశాగ్రణి రామచంద్రుఁడదిగో ♦ యేతెంచుచున్నాఁడు భూ
తనయా లక్ష్మణవానరాసురవరుల్ ♦ దన్గొల్వ క్షేమాన నీ
వనుమానింపకుమన్న పల్కు భరతుం ♦ డాలించి విభ్రాంతుఁడై. ౧౦౬

మ॥ కలయా కాదది నిద్రలేక యకటా ♦ కస్పట్టునే కల్గెఁ గే
వలచిత్తభ్రమణంబు కాదదియు నె ♦ వ్వాఁడో మదీయాంబకం
బులకగ్గంబగుచున్నవాఁడు నిజమే ♦ బుద్ధిన్ విచారింప నా
యిలువేల్పౌననియెంచి యిట్లనియెఁ దా ♦ నీక్షించి వాతాత్మజున్. ౧౦౭

ఉ॥ ఈతరిఁబోవు ప్రాణముల ♦ నీయఁగవచ్చిన, సర్వమంగళా
నేతవొ నిన్ను నాకడకు ♦ నేర్పునఁబంపిన రామభూమిరా
డ్దూతవొ చెప్పుమయ్య పరి ♦ తోషముగల్గఁగఁ బుంగలింప నా
చేతముఁ గోరుచున్న దెడ ♦ సేయక రమ్మిటు వానరోత్తమా. ౧౦౮

తే॥ ఏడి మారాఘువేశ్వరుఁ ♦ డేదిలోకి, మాత మాసీత యేడి మా ♦ భ్రాతచరితుఁ
డైన లక్ష్మణుఁ డిపుడు వా ♦ రెంద తెచట, నున్నవారెట్లు వచ్చెద ♦ రోలిఁ జెపుమ.

వ॥ అనుటయు హనుమంతుం డిట్లనియె. ౧౧౦

సీ॥ శ్రీరామచంద్రుఁడు ♦ చిత్రకూటముఁ జేరు,వఱకంతయును నీవ ♦ యెఱుఁగుదుకద
అటపైన మహాదర ♦ ణ్యమునఁ బంచవటియం, దుండ రావణుఁడను ♦ దండి రాత్రి
చరుఁడు తరిఁగని ♦ జానకిఁగొనిపోయి, లంకయందుంచి ని ♦ శ్శంకనుండ
నిటరామలక్ష్మణు ♦ లేఁగి సుగ్రీవుతోఁ, స్నేహమొనర్చి వై ♦ దేహివార్త
తే॥ వినుచునావల్లఁ గపులతో ♦ వెడలి వార్ధిఁ, గట్టి రావణువధియించి ♦ కట్టిపట్ట
మతనితమ్మున కతివతో ♦ సదిగోవచ్చె, నంబరంబునఁ బుష్పకం ♦ బనుచుఁ జెప్ప.

కం॥ విని భరతుఁడపుడుఁ దాబాం, దినముదమింతంత యనుచుఁ ♦ దెలియఁబలుక నా
కనువగునె వేయినోరులు,గనినను వాగ్గోచరంబు ♦ గాదు మునీంద్రా. ౧౧౨

వ॥ ఇట్లు డెందంబునందుండి యానందపారావారంబు పవననందన సందేశ పర్వసమాగ
మంబున నెల్లివిరిసి పొంగిపొరలుచున్నదనఁ గనులవెంట నానందబాష్పంబులురుల,
నతని శీతలవాగమృతధారలం దొప్పఁదోఁగు కతంబునఁ దనువునఁ బులకలుబొడల

నేఁటికి రామభద్రు భద్రవార్త వినంగంటిననుచు మనంబున నుబ్బి తబ్బిబ్బగుచు దిగ్గునలేచి యిట్టి పరమోపకారికి నీ కింతకన్న వేరొం డేమీయఁగలనని గాఢాలింగనంబిచ్చి కరంబువట్టి కురంగటకుం దిగుచు తెరంగెఱింగి వశిష్ఠుండర్ఘ్యాదులచే యథార్హంబుగ నర్హణలొసంగుచుండ నంతట విమానంబు సమీపించుట యెఱింగి భరతుండు సామాత్యుండై వశిష్ఠాదులతో నెదురుగఁ బోవుచుండెనప్పుడు.

సీ॥ సోదరు నేఁటికిఁ ♦ జూడఁగల్గితినంచుఁ, జూచి డెందంబునఁ ♦ జొక్కువానిఁ
జేలంబు మెడఁజుట్టి ♦ చేతులు పైకెత్తి, ముందుముందుకువచ్చి ♦ మ్రొక్కువానిఁ
బండ్లైనఁబూర్తిగ ♦ భక్షణసేయమి, నడవలేకను దడఁ♦బడెడువానిఁ
బాదుకల్ దలనిడి ♦ వసుధాసుతారఘు, పతులకు జయమంచుఁ ♦ బలుకువాని
తే. క్షత్రచిహ్నంబులుడిగి ప్ర♦గ్గడలతోడ, వచ్చుభరతునిగని మది ♦ వనటఁజెంది
విభ్రమముఁజెంది వెగటొంది♦ వెరపుఁజెంది, తనమనంబునఁదలపోసెఁ♦ దరణికులుఁడు.

తే. దశరథునియంతవానికిఁ ♦ దనయుఁడగుచు, సుప్రసిద్ధార్కవంశ ప్ర♦సూతినొంది
వచ్చుచున్నాఁడువీఁ డుత్త♦పిచ్చివాఁడు, వోలెఁ గాల్నడ నేమందుఁ ♦ గాలగతికి.

శా. కంటే నీవు విభీషణా యనుజునిన్ ♦ గన్నావ సుగ్రీవ నా
కంటెన్ మిన్నగ నారగుడ్డలు జడల్ ♦ గ్రాలంగ నన్నెంచి నీ
ర్కంటంగాచుచు నేమియుందినక ♦ శీర్యద్గాత్రుఁడై యున్నవాఁ
డ్వెంటేభల్లుకనాథ యిట్టి సుజనున్ ♦ విశ్వంబునం దెయ్యెడన్. ౧౧౬

తే॥ నాదుసోదరుఁడెంతయు ♦ నావియోగ, జాతదుఃఖాగ్నిఁ గ్రాఁగుచు♦సర్వతోము
ఖంబెఱుంగని సస్యంబు♦కరణి వాడి,వత్తియైయుండెఁ గంటిరే ♦ ప్లవగులార. ౧౧౭

ఉ॥ ఈతఁడు వొందుకష్టములు ♦ నీతఁడునొందెడి దుఃఖము ల్కటా
భూతలమం దెవండయినఁ ♦ బొందెనె మున్ననినామె లక్ష్మణా
యాతనలొందినారము మ♦హాటవియం దవి యెన్నియైన హా
యీతఁడు వొందుబాములకు ♦ నీడనిచెప్పఁగ నోరువచ్చునే. ౧౧౮

మత్తకోకిల॥ మానినాయకుఁడవ్వశిష్ఠుఁడు ♦ మంత్రులుం దనతోడరా
నేను వచ్చుటెఱింగి సన్నస ♦ నేఁడువచ్చెను నాబహిః
ప్రాణ మీతఁడు లోకపూజ్యుఁడు ♦ భావనుండు మహాత్ముఁ డీ
మానుషోత్తముఁగాంచినంతన ♦ మానసంబు కలంగెడున్. ౧౧౯

క॥ ఇట్టనుచు దిగి విమానముఁ, గట్టెదుటనెలంగు భరతుఁ ♦ గన్గొని తండ్రీ
ఇట్టుంటి వేమియనుచున్, గట్టిగఁగౌఁగిటనుజేర్చెఁ ♦ గనికర మొప్పన్. ౧౨౦

తే॥ ఎట్టివో రక్తిభక్తులా♦యిద్దరకును, గౌఁగిటనెయుంచె భరతుని ♦ ఘడియవఱకు
రాముఁ డటమీఁద భరతుఁడు♦రాముపాద, కంజములనుండెఁ దా నర♦గంటవఱకు.

వ॥ అంత శ్రీరాముండు దనపదములఁ గన్నీటిచేఁ గడుగుచున్న భరతు నతిప్రియ త్నంబునఁ దనకరంబులచే నెట్టకేలకు లేవనెత్తి యుత్తరీయాంచలంబున నేత్రం బులఁదుడిచి శరీరంబు నివురుచు నక్కునంజేర్చి శిరంబాఘ్రాణించి యతనిచందం బంతయుం జూచునంతఁ దనయంతరంగమను సముద్రంబున దుఃఖంబు లను తరంగం బులు పొంగిపొరలుచుండఁ దనకుఁదాన యుపశమింపంజేసి దగ్గదస్వరుండై వత్సా యనిపిలుచు రాముంగని భరతుం డిట్లనియె. ౧౨౨

శా॥ అన్నా రాఘవభూతధాత్రితనయా ♦ హస్తాబ్జసంస్పర్శముల్
గన్నంతం గడుఁ గందు నీదుపదముల్ ♦ కాంతారసూర్ప్రదృష
చ్ఛన్నక్షాంతలి నెంత నొచ్చెనవొ దు♦శ్చారిత్రు నాకై మఱిం
కెన్నెన్నోపడి తీవు కష్టములు హా♦ యేనెంత నీచుండనో. ౧౨౩

ఆ॥ అనుచు బాష్పపూరి♦తాక్షుఁడై వందురు, భరతుఁజూచి రామ♦భద్రుఁడెలమి
మఱలఁ గౌఁగిలించి ♦ మన్నించి యతనితో, నావిమానరాజ ♦ మధివసించె. ౧౨౪

క॥ గురులకు మంత్రులకును సా,దరమునఁ జేతులనుమోడ్చి ♦ దయచేయుఁడనన్
బరమామోదంబున నం,దఱుఁ బుష్పకమెక్కి రీప్సి♦తంబు లిగుర్పన్. ౧౨౫

తే॥ అంత భరతుఁడు సర్వాంగ♦హర్షమ్మజాత, పాదపంకేరుహాములపైఁ♦బడుచు నిన్నుఁ
బెక్కువిధములఁ గష్టాలఁ ♦ బెట్టినట్టి, హీనుఁడను డెందమునఁ గటా♦క్షింపు తల్లి.

వ॥ అనుచు విలపించు మఱఁదిం గాంచి భూపతి యిట్లనియె. ౧౨౭

పంచ॥ విరించి శక్రముఖ్యులైన ♦ వేల్పులున్ దర్యజింప లే
రపూర్వకృతంబు దీనిఁదోయఁ ♦ బూన నెంతవారమో
మరంది యే మెఱుంగవన్న ♦ మాట నే నెఱుంగుదున్
దురంత కష్టముల్ దమంతఁ ♦ దోఁచుచుండు దేహికిన్. ౧౨౮

మ॥ విను మింకొక్కటి మచ్చు నవ్వనికి, నా♦పిన్నత్తగా ర్పంపె నాఁ
డనుటేకాని యదంత నిక్కముగ నా♦హా దైవకృత్యంబు చూ
చిన డెందంబున నామెచేసినది కిం♦చిత్తైన లేదయ్య లే
దనుమానంబు స్వకర్మసూత్రగ్రథితం♦బాఁగాదె యీలోకమున్. ౧౨౯

తే. వత్స యెచ్చటనైన నీ♦వంటి సుజనుఁ,గాంచ మభివృద్ధి నిన్ను నొం♦దించు నీదు
మంచియే యంచునుండ వి♦మాన ముద్గ,మించెనప్పు డయోధ్యా స♦మీపమునకు

—♦ భరతుండు పురం బలంకరించుటకు సుముఖు నంపుట ♦—

కం॥ భరతుండంతటఁ దనకున్, బరమాప్తుండైన సుముఖుఁ ♦ బలికె నిప్పుడు స
త్వరముగ నీవేగి పురం, బరుదుగఁ గైసేయఁ బంపు♦మయ యిటువినుమా. ౧౩౧

సీ॥ పదునుగా వీథులఁ ♦ బన్నీరుఁజల్లింపు, మాణెముత్తెపు ముగ్గు♦లలవరింపు
మచ్చటచ్చటఁ దోర♦ణాళిఁ గట్టింపుము, కదళులవీథులఁ ♦ బాదలఁజేయు
మింటింటికిఁ బతాక♦లేడెన్మి దెత్తింపు, భిత్తులవ్రాయింపు♦చిత్తరువులఁ
బూలదండలు వ్రేల♦మేలుకట్లలరింపు, కిలుబొమ్మలఁ గ్రిందఁ♦గలుకొల్పు
తే॥ తెలియదే నీకు వేర నేఁ ♦ దెలుపనేల, నిభముల హయంబులనలంక♦రింపఁబంపు
మెలపులంగని వాసరుల్ ♦ మెచ్చునట్లు, చేయఁదగిన యలంకృతుల్♦సేయఁబంపు.

ఉ॥ వేలకొలందికన్యకలు ♦ విప్రసువాసిను లర్ఘ్యపాత్రిలన్
బూలును దూర్వ లక్షతలు ♦ బూని రహిం గయిసేసి యందఱున్
గ్రాలు రథంబులెక్కి రఘు♦రాము నెదుర్కొని వాద్యఘోషతో
వ్రాలిసభక్తిఁ గప్రపుని♦వాళు లొసంగెడునట్లు సేయుమా. ౧౩౩

ఆ॥ కోర్కె లెదలఁ బొదలఁ ♦ గొందఱుకన్యలు,రమ్యభూషణాంబ♦రములఁ దాల్చి
మత్తగజములెక్కి ♦ మంచిముత్తెముల సీ, తేశుమీఁదఁ జల్ల♦నేర్పఱుపుము. ౧౩౪

క॥ తనయాగమన సువార్తను, విని మనకౌసల్య మోద♦వివశయగుచు రా
మునిజూచి సౌఖ్యవారిధి, మునిఁగెడుఁ గావుత వయస్య ♦ ముందుగఁజెపుమా.

ఆ॥ వారనారులెల్ల♦వార లలంకార, ధారులగుచు సపరి♦వారముగను
నంద ఱిచ్చమెచ్చ♦నాడుచుఁబాడుచు,వచ్చునట్లునేయు♦పౌరతతితో ౧౩౬

క॥ మనపౌరులకేకా దీ, మనుకులభూషణుసమాగ♦మం బీనానా
జనపదములకున్ దెలియఁగఁ, బనుపుము బల్లెలకుఁ గూడ♦ భటులను వేగన్. ౧౩౭

వ॥ సుముఖుండిట్లు భరతుఁడు సెప్పినట్లు సత్వరంబు సరిగి యయ్యోజనములకు శ్రీరామా
గమనోత్సవంబుఁ దెల్పి పురం బలంకరింపనేయునంత. ౧౩౮

క॥ రాఘవవిరహాత్యంతని, దాఘంబున వాడివన్నె ♦ దరిగినజనన
స్యోఘము తదాగమన వా,ర్తాఘనవర్షాప్తినప్డు ♦ తనిసెన్ బెలుచన్. ౧౩౯

—♦ రాముని జూచుటకుఁ బౌరు లరుదెంచుట ♦—

సీ॥ కలధౌతవస్త్రము♦లఁగట్టిఫలాల్గొని, వేదముల్జదువుచు ♦ విప్రవరులు
అతిబలు లతిశూరు ♦ లతివీరు లాఢ్యులు, జయశీలురైనట్టి ♦ క్షత్రియులును
ధనమున ధనదు స♦ధఃకరింపుచును శ్రీ,రామమూడలఁ గొంచుఁ ♦ గోమటులును
స్వాచారతత్పరు♦లగుచు ద్విజార్చనా, శోభితులైనట్టి ♦ శూద్రజనులు
తే॥ స్వర్ణకారులుఁ దక్షకుల్ ♦ సాలివాండ్రు, ముచ్చివారలు శిల్పులు♦మొదలుకాఁగ
వీటఁగలవారు జానకీ♦విభునిఁజూడ, వెడలిరప్పుడు వీథులు ♦ పిక్కటిలఁగ. ౧౪౦

సీ॥ అళికభాగములయం ♦ దరచేతిమందాన, బట్టెవర్ధనములు ♦ బరగదిద్ది
వెల్లచేసినగండ♦భేరుండధోవతుల్, బంచకచ్చలువోసి ♦ పైకిఁగట్టి
కూర్చిన కస్తూరితో ♦ గుమగుమలాడు శ్రీ,చందనంబును మేను♦లం దలంది
తామరపూసల ♦ దండలుఁ దులసిపూ,సల పేర్లు మెడనిండ ♦ సలవరించి
తే॥ వెనుక పెనుజుట్టుముడు లొరక ♦ వింతఁ జలువ పేర్లుమంచును బొట్టలుఁ♦బిసికికొనుచు
ద్రవిడ వేదముఁ జదువుచు ♦ దాశరథిని, జూడ శ్రీవైష్ణవులు గుంపు♦గూడిచనిరి.

క॥ కీలించి చెవులఁ బత్తిరి, నోలి న్మెడలింగకాయ ♦ లుయ్యాలోదం
పాలోయనియూఁగఁగ భ,స్మాలేపనదేహులగుచు ♦ సరిగిరి శైవుల్. ౧౪౨

తే॥ అటిటు చెవులను గుండలా♦లాడుచుండ, భుజములందున శాలువుల్ ♦ బొందుపఱచి
చిన్నరుద్రాక్షలు నీటితోఁ ♦ జేతఁబట్టి, సోమయాజులు వెడలిరి ♦ రాముఁ జూడ.

ఆ॥ గంధమలఁది మేన ♦ గాశ్మీరశాలువుల్, గప్పి పైనఁ బంచ్లఁ ♦ గప్పు బెండ
కాయబొట్లు శిఖలఁ♦గాలిఁ బూదండలు, గాంచఁ బోయె మధ్వ♦గణము రాము.

చ॥ ఎదురుగవచ్చువారిఁ గని ♦ యెవ్వరో వీరలటంచు నుల్కుచున్
బదములనెత్తియెత్తి తమ♦పాణములన్ బిగఁబట్టి మెట్టుచున్
జదువుచు వేదమంగుళులు ♦ సాచి మొగుడ్చుచు బిళ్ళగోచులిం
పొదవఁగ రామచంద్రుఁ గనఁ ♦ బోయిరి ఛాందసులైన వైదికుల్. ౧౪౫

ఉ॥ గోచులు శీలమండలఁద♦గుల్కొనుచుండఁగ శిల్కుకంకువాల్
వైచి భుజంబులన్ బనిమిడి ♦ పట్టెలకట్టలుఁ జేతులందునన్
వాచులు ముందు జేబులనుఁ ♦ బ్రిక్కబిడీల్ సిగిరెట్లు వాతులన్
బ్రాచిపొగాకుచుట్టలును ♦ గాలఁగ నేఁగిరి లౌక్యులందఱున్. ౧౪౬

తే॥ కాలి కొక గుడ్డపీలిక ♦ గట్టి కొంకి, కట్టలను బట్టి పైన గొం♦గళులఁ గప్పి,
ఈర! ఈ రెంక! నాగమీ♦ ఎట్టికాల,రండు పెదదొరగార్వచ్చి♦రంట సూతొ,
మంచుగొల్లలు పిల్చుచు♦సరిగిరప్పుడు. ౧౪౭

క॥ పురిఁగల వ్యాపారస్థులు, పరమామోదమున వారి♦వారికిఁగల యా
పరవస్తుసమితిఁ గైకొని, యరిగిరి భక్తిని దశాస్య♦హరు నీక్షింపన్. ౧౪౮

వ॥ అంత. ౧౪౯

—♦ శ్రీరాముఁ డయోధ్యలోఁ బ్రవేశించుట ♦—

చ॥ ద్యుమణికులావతంసుఁడగు ♦ దూషణవైరియు వెంట ఖేచరుల్
తమతమవాహనంబుల ము♦దంబున నెక్కుచు రాఁ బ్లవంగముల్
తమతనుకాంతు లంతటను ♦ దద్దయుఁ బర్వఁగఁ గుప్పిగంతు ల
బ్రముగనువైచు చభ్రమున ♦ రాఁగఁ బ్రవేశ మొనర్చె నప్పురిన్. ౧౫౦

క॥ పురవరప్రాంతస్థలిఁ దన, పరివారముతో విమాన♦వరముం దిగి వే
నరయానమెక్కి తరలెన్, దరుణియు సోదరులు భక్తిఁ ♦ దను సేవింపన్.

సీ॥ జయరఘుకులదీప ♦ జయహృతజనతాప, జయవిఖండితఫాల♦నయనచాప
జయదీనమందార ♦ జయమేరునగధీర, జయమునిహృత్కుశే♦శయవిహార
జయయజ్ఞరక్షణ ♦ జయదుష్టశిక్షణ, జయపితృవాక్యమా ♦ చరణనిపుణ
జయకాననవిహార ♦ జయవాలిసంహార, జయదశాస్యకరద్రు ♦ చయకుఠార
తే॥ అనుచు నుతియించువంది సూ♦తాదినుతులు, వినుచుఁ బట్టణశోభను ♦ గనుచు భరతు
నచ్చపుంబత్తికిని లోన ♦ మెచ్చికొనుచు, రాజవీథినిఁ జనుచుండె ♦ రాఘవుండు.

వ॥ పురస్త్రీలు సీతారామలక్ష్మణులు రాజమార్గంబున వచ్చుట విని. ౧౫౩

ఆ॥ అమ్మలార మనగృ♦హంబునఁ బనులెప్పు, డుండు వాటికేమి♦ లెండు రాముఁ
జూతమింతకు మన ♦ సుకృతంబునను బురిఁ, జొచ్చినాఁడు చేర♦వచ్చినాఁడు. ౧౫౪

తే॥ చేడియలు చెప్పుకొను చిట్లు ♦ మేడలెక్కి, సోరణంబులనివసించి ♦ సూర్యవంశ
పావనుండగు శ్రీరామ♦భద్రుఁ గాంచి, పల్కిరిట్టుల మోదబా♦ష్పంబులురుల.

సీ॥ అతిబలిశాలియౌ ♦ హరికులేశ్వరు వాలిఁ, గోలనొక్కంటను♦ గూల్చినాఁడు
ఖరదూషణాది రా♦క్షసులను బదునాల్గు, వేలనొక్కఁడ దుంపఁ♦ జాలినాఁడు
అడవిద్రిమ్మరుల సా♦యమున నూరామడ, కడలికిఁ బెనుకట్టఁ ♦ గట్టినాఁడు
క్రూరులౌ రావణ ♦ కుంభకర్ణాదుల, యమపురికిని సాగ ♦ నంపినాఁడు
తే॥ ఎందఱినొ తాపసులఁ బ్రేమ ♦ నేలినాఁడు, వింటిరే మనరాముని ♦ విధము నేఁడు
భాగ్యవశమున మనకండ్లఁ ♦ బడినవాఁడు, ఎందుకింకను మనలకీ ♦ యింటిగోడు.

చం॥ మెలమెలఁ బల్కినంత బలె♦ మేలగు, ముత్యములొల్కు నెన్నియో
కలకల నవ్వినంతటనె ♦ గల్గలరాలు వరాలు కుప్పలై
తెలతెల కాంతులుట్టిపడుఁ ♦ దేరి కనుంగొన నేటికె ఘృణీ
ట్కులతిలకుం గనంగ నొనఁ♦గూడెను గన్నులకర్వు తీరఁగన్. ౧౫౭

చం॥ వ్రతముల నెన్ని నోచిరొ త♦పంబుల నెన్ని యొనర్చినారొ యే
వెతలకు నోర్చి యెందఱికి ♦ వేల్పుల కెంతగ మ్రొక్కినారొ? మున్
సతతము భిల్లనారులు వ♦నంబుననుండియుఁ బూర్ణచంద్రబిం
బతులిత రాఘవాననముఁ ♦ బాయక వార్గనఁ గాంచిరెంతయున్. ౧౫౮

మ॥ దరహాసోజ్జ్వల మబ్జపత్రనిభ నే♦త్రభ్రాజితం బంబరాం
బరముఖ్యామరదర్శనీయము సదా ♦ బంధూకపుష్పప్రధి
క్కరణాచంద్ర దనచ్ఛదాఢ్యము జనై♦కప్రీతిపాత్రంబు నీ
కరుణాసింధుముఖంబుఁ గన్నులఁ గనం♦గాఁ గల్గె నిన్నాళ్లకున్. ౧౫౯

క॥ అనుచీరీతిని రాఘుని, గొనియాడుచు స్త్రీలు నేత్ర ♦ కువలయకాంతుల్
దనువెల్లనిండఁ బరపి య,తనిఁజేసిరి వేయికంటి ♦ దణి నిముసములోన్. ౧౬౦

తే॥ రామచంద్రుఁడు స్మేరచం♦ద్రాతపములఁ,గైరవాక్షులఁ దేర్చి కీ♦ర్తిఁ గంటఁజూచి
మెల్లమెల్లఁగఁబోయి సౌ♦మిత్రి జనక,జాత్మజులతోడ మాతృగృ♦హంబు సేరె. ౧౬౧

వ॥ అనుటయు వాత్స్యాయన మునీంద్రుండు ఫణీంద్రుంగని యిట్లనియె. ౧౬౨

మ॥ ఉరగాధీశ్వర సంశయంబు మది నా♦కొక్కండు గస్పట్టె నా
దరభావంబున దానిఁ దీర్పుము మహా♦త్మా మున్ను రాముండు భీ
కరకాంతారము సొచ్చుటాదిఁ గృశయై ♦ కౌసల్య యున్నాళ్ళఁ జె
ప్పరమా సూనుని విప్రయోగమునఁ దాఁ♦ బ్రాణంబులం దాల్చె నే. ౧౬౩

క॥ సుముఖుఁడు చెప్పిన రామా,గమనము విని లోసనెట్టి ♦ కౌతుకమొందెన్
సుముఖునితో నేమనె నా, సమయంబున నెట్లుమెలఁగె ♦ సర్వము చెప్పుమా. ౧౬౪

వ॥ అని ప్రశ్నించిన వాత్స్యాయనమునీశ్వరునకుఁ బన్నగకులేశ్వరుం డిట్లనియె.

ఆ॥ బాగుబాగు మంచి ♦ ప్రశ్నఁజేసితివయ్య, రామచరిత మఘవి♦రామ మార్య
సమ్మతంబు నేఁడు ♦ జక్కఁగఁజెప్పెద, దానివినుము సావ♦ధానమునను. ౧౬౬

తే॥ సుముఖవదనాంబుజచ్యుత ♦ క్షోణిజా ధ,వాగమవచస్సుధారస ♦ మాదరమునఁ
ద్రావితాప్రియుఁదోఁచక ♦ మ్రానువడి వి, చేష్టయైయుండెఁగౌసల్య♦చిత్తరువుగ.

వ॥ ఇట్లుండి కొంత తెలివొంది తనమనంబున. ౧౬౭

క॥ కలయో నాకిది భ్రాంతియొ, పలికెనొ నాచిత్తమితఁడు ♦ భ్రమియింపంగన్
దులలేని మందభాగ్యను, గలుగునె మారామభద్రుఁ♦గనుఁగొననాకున్. ౧౬౮

ఉ॥ ఎన్నియొనోమినోముల మ♦ఱెన్నియొచేసి జపాలు నిష్ఠనా
పన్నగరాజభూషణు కృ♦పన్ సుతునొక్కనిఁగంటి వాని రా
జ్యోన్నతిఁజూడ నే మురియు♦చుండఁగ హా విధి నేమనందు నా
కన్నులఁగప్పి మున్నుచనెఁ ♦ గాననభూముల కెంత పాపినో. ౧౭౦

వ. అని వగచుచున్ సుముఖుంజూచి. ౧౭౧

తే. మంత్రివర యిప్పుఁ డీవన్న ♦ మాటనిజమె, అంతభాగ్యంబు నాకిఁక ♦ సబ్బఁగలదె
యేడిచెప్పుము మారాముఁ♦డేది సీత,యేడి మాలక్ష్మణుం డిప్పు♦డెందుఁగలరు.

క॥ వనచారియైన రాముఁడు, ననుఁజూడఁగ నింక వచ్చు♦నా యెక్కడిమా
టని గోలు గోలు నేడ్చుచు, మునిఁగెన్ బెనుమూర్ఛఁదల్ప♦మున మానివరా. ౧౭౩

ఆ॥ అంత మంత్రి పై ప♦టాంచలమునవీచి,వీచి పెక్కు శైత్య ♦ విధులుసేయఁ
గోసలాత్మజాత ♦ కొంచెము తెలివొంది, కండ్లువిచ్చి దిశలఁ♦గాంచుచుండ. ౧౭౪

శా. అమ్మా నీదుకుమారుఁ డల్లడుగొ భా♦ర్యాసోదరుల్ గొల్వ మా
యమ్మావచ్చెను జూడు సంశయము వ♦ద్దమ్మా రవంతైన నీ
విమ్మాడ్కిన్ దురపిల్లుటొప్పునె నిజం♦బీమాట వే లేచిరా
రమ్మా దీవనలిమ్ము పుత్త్రునకు నా♦రాజాస్య రోమాంచమై. ౧౭౫

ఆ॥ అప్పు డొందునట్టి ♦ యానందమింతంత, యనుచుఁ జెప్పనాకు ♦ నలవికాదు
కనులమోద బాష్ప♦కణములఁ గౌసల్య, కురియు చరిగి కనియెఁ ♦ గొమరునంత.

వ. శ్రీరామచంద్రుండును ముందుఁ బిన్నతల్లియగు కైకగృహంబున కరిగివచ్చెదనని
తలంచి యేగి పదంబులంబడి లేచి యిట్లనియె. ౧౭౭

తే॥ తల్లి నీయాజ్ఞఁ జేర్చినయా♦దలను వనికి, నేగివచ్చితి నాకింక ♦ నేమి సెలవు
చెప్పుమాయనఁ దలవంచి ♦ సిగ్గుచేత, నేలవ్రాయుచుఁ బెనువ్రేల♦నిలచియుండ.

సుగంధి॥ అమ్మనాఁడు నాకుఁ జెప్పి♦నట్టు చేసినాఁడ నే
మమ్మనాడవేమి యించు♦కంతయైన లేదులో
పమ్మ మ్రొక్కుచున్న నన్నుఁ ♦ బారఁజూచి దీవెనల్
సమ్ముదంబుతోడనిచ్చి ♦ సాగనంపు మిమ్ముగన్. ౧౭౯

క॥ అనుటయుఁ గేకయరాట్సుత, యనియెన్ శ్రీరాముఁగాంచి ♦ యవనతముఖియై
అనుమానముడిగి నాయెడ, జననీగృహమునకు నేఁడు ♦ చనుమిఁకవత్సా. ౧౮౦

సీ॥ అనవిని రాముండు ♦ వనితాసుమిత్రకు, మారులతో భక్తి ♦ మఱల మ్రొక్కి
కదలి సుమిత్రని♦కాయంబుఁ జేరంగ, నామెవీర్వచ్చుట ♦ నరసివచ్చి
చేర్చి కౌఁగిటఁ "జిరం♦జీవ చిరంజీవ" యనుచు మూర్ధాఘ్రాణ ♦ మొనరఁజేసి
నాతండ్రి యెన్నిది♦నాలకు నాకండ్లఁ, బడితివటంచు మైఁ♦దడవితడవి
తే॥ వారుమువ్వురు నమస్కృతు♦ల్వరుసఁ జేయ, నెన్నియో పేర్మ నాశీస్సు♦లిచ్చి మోద
జలధిలో మున్గితేలెడి♦జననిఁ జూచి, యనియె శ్రీరామచంద్రుండు ♦ వినయమొప్ప.

మత్తకోకిల॥ తల్లి సీతనయుండు వేయివి♦ధాల నన్నలరించెనే
నెల్లవారలలోఁ బ్రసిద్ధిని ♦ నెంతయో ♦ కనఁగాంచితిన్
జెల్లెఁగోరిక లీతఁడుండుటఁ ♦ జేసినాకడ వింటివా
కల్లకాదిది పుత్త్రరత్నముఁ ♦ గంటివమ్మనిజంబుగన్. ౧౮౨

సీ॥ వనముగృహమ్ముగ ♦ మనఁగల్గితిన్నేఁడు,లితని సహాయంబు ♦ కతనఁగాదె
వెతలెన్నివచ్చిన ♦ వెరపింతగననైతి, నితనిసహాయంబుఁ ♦ కతనగాదె

ఖరదూషణాదుల ♦ ఖండించి తొల్లి, నితనిసహాయంబు ♦ కతనఁగాదె
ఖలులరావణకుంభ ♦ కర్ణులఁ జంపితి, నితనిసహాయంబు♦ కతనఁగాదె
తే॥ అతివఁగంటి నితనిసహా♦ యమునఁగాదె, యశముఁగంటి నితనిసహా♦యమునఁగాదె
చేసె నుపకారమని వేఱ ♦ చెప్పనేల, రత్నగర్భవు నీవు మే♦లిత్రిమిత్రుఁడు. ౧౮౩

క॥ అనురాముని గాథా లిం,గన మొనరిచి యనెనుమిత్రి ♦ గహనంబునకీ
ర్జనుటాదిగనలమఱిగెడి, జననింగన వత్స వేగఁ ♦ జనుమనినుడువన్. ౧౮౪

తే॥ సోదరులతోఁడఁ బినతల్లి♦పాదములకు, మ్రొక్కి తదనుజ్ఞ వడసి రా♦ముండు సపరి
వారుఁడై మింటవిబుధులు♦వచ్చుచుండ, నేగెఁదనతల్లిఁయింటికి♦హృదయమెరియ.

వ॥ ఇట్లరిగి గృహద్వారంబున నరయానంబుడిగి. ౧౮౬

క॥ తల్లీ తల్లీ యనుచును, బెల్లుగవాపోవుచరిగి ♦ పెనుదుఃఖమునన్
డిల్లవడి యెదురు చూచెడి, తల్లి పదాబ్జములఁగాల్లు ♦ తడబడఁ బడియెన్. ౧౮౭

సీ॥ అడుగులఁ గన్నీటఁ ♦ గడుగుచుఁబడియున్న కొమరునిఁ గౌసల్య ♦ గుబ్బిచ్చియెత్తి
పులకలుమేనునఁ ♦ బొదలహర్షాశ్రులుఁ, గార్చుచుఁ గౌగిటఁ ♦ జేర్చిచేర్చి
తద్దర్శనోత్కంఠఁ ♦ దరలితస్వాంతయై, నిస్వరపాటున ♦ నిల్పినిల్పి
హారామ యనఁబోయి ♦ యదిరాకనోటను, గద్గదకంఠయై ♦ కాంచికాంచి
తే॥ నిమిషమాత్రింబుగాత్రింబు♦నిమిరినిమిరి, మోదవారిధిలోపల ♦ మునిఁగిమునిఁగి
తేలుచుండెడితల్లిని♦ దేర్చి రాముఁ, డనియెవచ్చిన పెనుదుఃఖ ♦ మడఁచియడఁచి.

మ॥ జననీ యెంతటిభాగ్యహీనుఁడనో నే ♦ సత్పాదసేవజ నే
వనభాగ్యంబున కోపనైతి నకటా ♦ పాటించి యిన్నేడులున్
జననంబొందియుఁ దల్లిదండ్రులెడ మో♦చ్చన్ భక్తిశుశ్రూష నే
యనివార్పుతులెై శుక్లసంభవక్రియల్ ♦ హా! యెంతవారైనచో. ౧౮౯

తే॥ తల్లిరో యేమిసేయుదుఁ ♦ దండ్రియాజ్ఞ,కేనుబద్ధుండనైవని ♦ కేగినాఁడ
వనమునందున్న నీకృపా♦పాంగదృష్టి, కలన దుఃఖాబ్ధినేదాటఁ ♦ గల్గినాఁడ. ౧౯౦

తే॥ రావణుండను పెనుకూళ ♦ రక్కసుండు, సీతఁగొనిపోయి లంకలోఁ ♦ జేర్చెసంత
సపరివారంబుగాఁబోయి ♦ చంపి యతని, మఱలఁదెచ్చితి నీదగు♦కరుణచేత. ౧౯౧

తే॥ అమ్మరో కోడలిదుగో నీ♦యడుగుఁదమ్ము, లందుఁబడి సేయుచున్నది♦వందనములు
బరమసాధ్వియుఁ జకితస్వ♦భావ దీని, గౌరవింపుము దీవించి♦ కనికరమున. ౧౯౨

వ॥ అనినఁ గౌసల్య సీతఁగాంచి యిట్లనియె. ౧౯౩

శా॥ అమ్మా జానకి కాపురంబుఁ బతితో ♦ హర్షంబునన్ జాలకా
లమ్మందర్మది మెచ్చఁజేయుము కులా♦లంకారులంగాంచు మో
యమ్మా పుత్త్రులనిద్దరన్ బడయు మా♦యత్యంత భాగ్యంబు లే
లెమ్మా చేయుము మాకులంబు సుగుణా♦ళిన్ బల్పవిత్త్రంబుగన్. ౧౯౪

క॥ తల్లీ కష్టసుఖంబుల, వల్లభుతోఁబాటు మనెడి ♦ వనితలిడుముల్
చెల్లుగ నీవలెఁ బడువా, రెల్లోకములందులేరు ♦ మునుమిడికనినన్. ౧౯౫

తే॥ ఇడుములెక్కువకలవంచు♦నెఱిఁగియెఱిఁగి, మగనితోఁ బాటుచనుటయె♦మంచిదనుచుఁ
బోయి పడరానిబాములఁ♦బొందియోర్చి, వచ్చితివి నిన్నుఁబొగడంగ♦వశమె నాకు.

చ॥ ఎచట మదాంధశాత్త్రవ కు♦లేంధన వహ్నులు పూరుషుల్గలా
రెచటఁ గులద్వయంబు నెల♦యించెడి యిట్టిపతివ్రత ల్గలా
రచటఁ సమస్తభాగ్యము ల♦నంత సుఖంబు లమేయశోభ నా
లచటఁ బ్రకృష్టసమ్మదము ♦ లబ్బఁగ నబ్బురమేమి యిద్ధరన్. ౧౯౭

తే॥ ఇటులదీవించి కోడలి ♦ హృష్టచిత్త, యగుచుఁ గౌసల్యకనుచుండ♦నంత భరతుఁ
డన్నపాదంబులకు మ్రొక్కి♦యధికభక్తి, ననియె నంజలినొనరించి♦వినయమునను.

—♦ శ్రీరామ పట్టాభిషేకము ♦—

శా॥ అన్నా రాజలలామ! మత్తకరి మో♦యంజాలు భారం బహో
యెన్నండైనను లేడి మోయఁగలదే ♦ యెన్నేండ్లు యత్నించినన్
మున్నీవిచ్చిన యాజ్ఞచే నపుడెటో ♦ మోదించితే నేడ న
న్నన్నా దీనిభరించుటేడనిదె రా♦జ్యంబీవ కైకొమ్మిఁకన్. ౧౯౯

మ॥ ఇవి యేసౌధము లాలయంబు లరదా♦లేనుంగు లశ్వంబు ల
ల్లవియే సేనలు వీరవీరభటు ల♦ద్ధాగారము ల్జూడుమా
అవి యిప్పప్పటికన్న వృద్ధిని బదా♦రంతల్గనెన్ జూడు నీ
యవినే నీ పదపద్మసేవకునిగా ♦ నన్నాకటాక్షింపవే. ౨౦౦

వ॥ ఇట్లు భరతుఁడు శ్రీరాముం బ్రార్థింపుచుండ మంత్త్రులు దైవజ్ఞులం బిలిపించి ముహూర్త నిశ్చయంబుసేయించి కపులచే నానా నదీ సముద్రోదకంబులఁదెప్పించి నిఖిలోపకరణంబుల సమకూర్చియుండునంత వసిష్ఠ వామదేవాది మహామునులు వ్యాఘ్రచర్మంబున సప్తద్వీపములతో మేదినిన్ లిఖియించి యందుఁ జంద్రతారా బలయుక్తంబగు సుదినంబున సులగ్నంబున రామభద్రు రసానుతాసమేతంబుగా నాసీనుంజేసి పట్టాభిషేక ప్రక్రియంబు సక్రమంబుగనుపక్రమించి కన్యా సహస్రంబును వృద్ధదంపతులును మంత్త్రులు మొదలగువారు సువర్ణకలశంబులచే నభిషే

కింపుచుండ ననువాకంబులు చదువుచుఁ బత్నులతోడఁ దామును నభిషేకంబు లొనర్చి ఫాలంబునఁ బట్టంబుఁగట్టి ఛత్రచామర కిరీటాదులచే నలంకరింపఁజేసి యాశీర్వచనంబులు చదువుచు ముత్తైదువులచే నీరాజనంబర్పించుచుండు నవసరంబున. ౨౦౧

ఉ॥ ఆడిరిమింట నప్సరస ♦ లందఱిపైఁ బడెఁగల్పసూనముల్
పాడిరి కిన్నరుల్ మొరసె ♦ ఝాంకృతులొప్పఁగ దేవదుందుభుల్
కూడిరి పౌరులుత్సుకత ♦ గుంపులు గుంపులుగాఁగనంగమే
లాడిరనంతసౌఖ్యముఖ ♦ రారికిఁ గల్గునటంచు దేవతల్. ౨౦౨

ఉ॥ వాఁడె నరాతిలోకముఖ♦వారిరుహంబులు వెల్లవెల్లనై
వీడెఁ దపోధనప్రికర ♦ హృద్వనవీథుల సాధ్వసంబు బల్
కూడె సమస్త దుర్జనుల ♦ గుండెలలోఁ బెనురాయి వింతగాఁ
బాడెఁ బవిత్రితత్కథ శ♦బాసన గాయక బృంద ముత్తరిన్. ౨౦౩

సీ॥ అతివలు పతియాజ్ఞ ♦ కడుగైనదాటక, తగునపర్యలవారిఁ ♦ దనుపువారు
పురుషులభ్యాగత ♦ పూజలొనర్చుచు, మతధర్మములనునే♦మఱనివారు
రామ శ్రీరామ శ్రీ♦రామ రామయటంచు, నెల్లవారలు జపి♦యించువారు
కడజాతివారైనఁ ♦ గాలికిఁ్రిందనుజీమ, పడునేమొయను చుల్కఁ ♦ బడెడివారు
తే॥ యక్షరక్షస్సు రోరగా ♦ ధ్యక్షులైన, దాశరథియాజ్ఞ మెలఁగంగఁ ♦ దలఁచువారు
నైరిరాముఁడు సర్వం స♦హాధిపత్య, పట్టభద్రుండుగాఁగఁదా♦పసకులేంద్ర. ౨౦౪

తే॥ ముడియవిడుపుల సడి వేర ♦ నుడునసేలఁ, బయ్యెరయు దారినడచెడి ♦ వారిమూపు
పైనఁజీరాడు సన్నంపు ♦ వలువనైనఁ, దపసిరాయ! నిజంబు క♦దల్పఁబోడు.

వ॥ మఱియు. ౨౦౫

సీ॥ తల్లిదండ్రులుమాకు ♦ దైవంబులనివారు, చెప్పినట్టులఁ బను ♦ ల్సేయువారు
గడన చేడెలనైనఁ ♦ గనులఁజూడక యేక, పత్నీవ్రతంబుచేఁ ♦ బరగువార
లరులైనవచ్చి త♦మ్మాశ్రయించినమాత్ర, సోదరులనుబలెఁ ♦ జూచువారు
తగు "యథారాజాత ♦ థాప్రజా" యను నుడి,కనుగుణముగనుర్వి ♦ నలరువార
తే॥ లైరిజనములర్థులపాలి♦యమరతరువు, సకల నరసురమాని సం♦స్తవనుఁడగుచు
రామచంద్రుండు సోదర ♦ త్రయముతోడ, నిండువేడుక గద్దెపై ♦ నుండునపుడు.

— ♦ బ్రహ్మాదిసురలు రాముని నుతించుట ♦ —

క॥ నోరులు నాల్గయిదుంగల, వారలుఁ బదినూర్లకంళ్ల ♦ వాఁడును జేజేల్
మోరలుఁ బదికలరక్కసు, బారిసమరినట్టివాని ♦ బల్మోగడిరిటుల్. ౨౦౬

సీ॥ జయరవికులదీప ♦ జయహృతజనతాప, జయఖండితలలాట ♦ నయనచాప
జయ దశరథరామ ♦ జయదనుజవిరామ, జయవరరఘువంశ ♦ జలధిసోమ
జయభక్తమందార ♦ జయమేరునగధీర, జయమునిహృత్కుశే♦శయవిహార
జయనిజదారాంగనా ♦ సంగ్రహణవ్యగ్ర, కరదుష్టశాత్రవ ♦ గణవిదార
తే॥ జయజయాఖిల సుజనర♦క్షణవిలోల, జయజయార్ద్ర జనేప్సితా ♦ చరణశీల
జయజయోద్ధూత సురతాప♦సజనబాధ, జయజయ విదేహభూపాత్మ♦జాసనాథ.

తే॥ ఈశ జన్మ జరామృతు ♦ లెఱుఁగనట్టి, యచ్యుతుఁడవీవు చూడ య♦థార్థమిదియ
ఇట్టి నీ కివికల్గుట ♦ లెల్లమమ్ముఁ, బ్రోచుటకునైన వేడబం♦బులు మహాత్మ.

క॥ ఇనకులదీపక నీపా, వననామములన్ స్మరించు ♦ పాపులహాహా
వనులౌదురనఁగనఘులు, జనులేమగుదురో వచింపఁ ♦ జాలము దేవా! ౨౧౧

మ॥ హరపంకేరుహగర్భసన్నుతము స♦ర్వాభీష్టసంధాయకం
బురుపాపౌఘ విదారకం బమలచి♦త్తోద్యన్మునిధ్యేయమం
బురుహారిధ్వజశంఖ చిహ్నితము స♦త్పూజ్యంబునౌనీదు ప
త్సరసీజద్వయముల్ భజింపఁగఁ గటా♦క్షింబుంచుమా మాపయిన్. ౨౧౨

క॥ ఓకరుణామయ యభయం, బీకావ్యపికొసఁగి త్రుంప♦వేని దనుజులన్
మా కాపురములెటుండునో, మీకే తెలియునుమహాత్మ ♦ మేమననేలా. ౨౧౩

ఉ॥ దానవు లెప్పుడెప్డు మము ♦ దారుణబాధలఁ బెట్టుచుందురో
మానుగ నప్పుడప్పుడిటు ♦ క్ష్మాతలమందునఁ బుట్టి ప్రోచె దీ
శానున కీశ్వరుండవయి ♦ జన్మలెఱంగని నీకిదంతయున్
దీనశరణ్య చూడ భవ♦దీయ కృపారసమేకదా ప్రభూ. ౨౧౪

తే॥ మృతసుధా సదృశంబులు ♦ వృజినహరము,లైన నీదుచరిత్రము ♦ లవనియందు
నిండ వెదఁ జల్లి గుణముల♦నిరతివొగడు,విబుధతతితోడఁబొందు మా♦స్వీయపదము.

ఉ॥ హరివి యోగిమానసవి♦హారి వనాదివి క్రూరదైత్య సం
హరివి మారసన్నిభుఁడ ♦ వాద్యుఁడ వాఢ్యుఁడవున్ విభుండవ
బ్జారిశిరోవిభూషణ స♦మర్చిత పత్కమలుండవైన కా
కారి! సతంబు నీకువిజ♦యంబగుఁగాక వసుంధరాస్థలిన్. ౨౧౫

వ॥ ఇట్లు విరించన ప్రముఖనిలింపులు లోకత్రయవిద్రావణుండగు రావణుని హర
ణంబున కుప్పొంగుచుఁ బునఃపునఃప్రణామంబులనుజేసి పొగడినపలుకుల కత్యంత
సంతుష్టాంతరంగుఁడై వారలంగని రామచంద్రుం డిట్లనియె. ౨౧౬

ఆ॥ ఓ నిలింపులార ♦ మానివర్యులకైన, నేరికైనఁ బొంద ♦ నేరనట్టి
వెట్టివైన వరము ♦ లిత్తుఁగోరికొనుండు, స్వాంతమందువలదు ♦ సంశయంబు. ౨౧౮

వ॥ అనిన బృందారకు లిట్లనిరి. ౨౧౯

తే॥ డొక్కలోనుక్కమేకగు ♦ రక్కసుండు, చచ్చె విచ్చలవిడినుండ ♦ వచ్చెమాకు
నింతకన్నను వేర్వేరా ♦ లేలనయ్య, నీదుదయహాయిగానిద్రఁ ♦ బోదుమయ్య. ౨౨౦

క॥ చెడురాకాసులచే మే, మిడుమలుపడు తరిని మీర ♦ లీరీతిని నీ
పుడమిని జనియింపుచు మా, యిడుములదయగెడపుచుండు ♦ మినకులతిలకా.

చ॥ అనుటయు నట్లకాకయని ♦ యా రఘువీరుఁ డమర్త్యులార నా
గొనములెరింగి మీరిపుడు ♦ కూరిమిఁజేసిన యీ స్తవంబు నే
మనుజుఁడు రేయి వేకువను ♦ మానుగఁదాఁ బఠియించు నిస్పృదు
ర్జన పరిరుజాదిబాధల ని ♦ జంబుగ నొందఁడు వాఁడిఁకెన్నఁడున్. ౨౨౨

వ॥ ఇదియునుంగాక. ౨౨౩

క॥ మత్పదభక్తియుతుండై, సత్పథమున మెలఁగి సర్వ ♦ సముఁడై తుదిక
స్మత్పథమున వసియించు వి, యత్పథచరులారయనిన ♦ నామోదమునన్. ౨౨౪

క॥ ఆనరదేవశిఖామణి, కానతశిరులై యమర్త్య ♦ లతి వినయముతో
నానతిఁగొనియేగిరి స్వ, స్థానంబులకెదను రామ ♦ చంద్రుఁ బొగడుచున్. ౨౨౫

క॥ అంతరఘూత్తముఁ డనుజుల, సంతతమున్ బుధులఁ బ్రజల ♦ జనకుఁడువోలెన్
స్వాంతమునఁ గాంచుచున్ దయ, నెంతయుఁబ్రోచుచును రాజ్య ♦ మేలుచునుండెన్.

సీ॥ మహినెచ్చటనకాల ♦ మరణముల్గనలేవు, దండికినెట్టి తొం ♦ దరలులేవు
చూతమన్నను రోగు ♦ లేతరిలోలేరు, వైద్యులు తమయిండ్లు ♦ వాసిపోరు
చోరుఁడన్మాట నె ♦ వ్వారికి వినరాదిఁ, కేరికిఁ బైలాభ ♦ మేమిలేదు
పసస్యములకైన ♦ నీతిబాధలులేవు, హాళికులకు హాళా ♦ హాళులులేవు
తే॥ దురితకృత్యములకు నెవ ♦ ర్బొచ్చెరుటలేదు, చొచ్చువారికి స్వర్గానఁ ♦ జోటులేదు
లేమిలేదిండ్ల సిరివాసి ♦ లేచిపోదు, మానివర రామమహిమ నే ♦ మనివచింతు.

సీ॥ కూటికిరమ్మని ♦ మూటలఁదడవుచు, హేయమనాకకాఁ ♦ జేయువారు
ఏమెర్గనట్లుండి ♦ యితరుల కొంపలు, గులపువారివిధ్యైనఁ ♦ గూల్చువారు
దొంగతనాల్జేసి ♦ నంగనాచివలె ని, ల్చుచు నేలచూపులు ♦ జూచువారు
పాపమనకదొంగ ♦ పత్రాలుసృష్టించి, పరులసొత్తులకుఁ ♦ బొల్పడెడివారు
తే॥ ఒరులసంపదకు నసూయ ♦ నొందువార, లర్థముకన్నత సాక్ష్యంబు ♦ లాడువారు
వెంగలులునేడనీ యేడు ♦ ద్వీపములను, దాపనకులేందరి యెంత వె ♦ తకిన లేరు.

ఉ॥ పొంగుచు పట్టులందొడగి ♦ బోనము మెక్కెడివారు వింత కా్రి
ఫింగులవా ర్కమాన్లు తుది♦ వెట్టినక త్తెర జుట్టువార,ల
న్యాంగనఁగోరువార లన♦యంబు నబద్ధములాడువారు వే
దాంగములుఁ శ్రుతుల్ స్మృతు ల♦నర్హములేయనువారు లేరెటఁ. ౨౨౯

ఆ॥ బోడితలలవారు ♦ బోనకత్తెలతోడఁ, జేరి యిల్లు గుల్ల♦ సేయువారు
బ్రాహ్మణులను స్త్రీలఁ♦బడఁదిట్టువా ర్వ్యస, నాలఁజిక్కువడెడి ♦ నరులులేరు. ౨౩౦

సీ॥ కుటిలప్రవర్తన ♦ గూఢపాదములంద, యనయంబుఁజూడ ర♦థాళులంద
చిక్కులెల్లఁ గుచాగ్రి♦సీమహారములంద, జడతలు కాంతల ♦ నడకలంద
లేములు లేమల ♦ లేనడుములయంద, విభ్రమంబులు ధునీ♦వితతులంద
దండమ్ము ఛత్రకు♦ద్దాల వ్యజన హాల, ములయంద కఠినత ♦ శిలలయంద
తే॥ కాని విషయంబులందు భూ♦జానులందు,వ్యవహృతులయందు♦విద్యార్థులందు మాను
షాళియందున విద్వాంసు♦లందుఁగ్రోధ,మందు నారుల హృదయంబు♦నందు లేదు.

క॥ జ్వరబాధలేదు కామ,జ్వరబాధయె కాని చూడ ♦ సకలజనులకుఁ
శరమంద గుణవియోగము, నరులందున లేదు లే ద♦నారత మెచటఁ. ౨౩౧

తే॥ కలవు దృఢబంధములు పుస్త♦కములయంద,తనరుజాడ్యంబు జలప్రభం♦జనములంద
నెగడును దమం బసితపక్ష ♦ నిశలయంద, ప్రబలుఁగంపంబు సాత్విక♦భావమంద.

తే॥ నెలకుఁగురియును మూడువా♦నలు ధరిత్రిఁ, బాలముదున్న కపండును♦బూర్ణముగను
గొలుచుపోకకుఁబుట్టెడు ♦ విలుచఁజూతు, రదియుఁ గొనువార లెవ్వార♦లందు లేరు.

క॥ చెరువులు జలపూర్ణంబులు, తరువులు సుమఫలశలాట♦దళయుతములు శం
బరజాకరములు కొలనులు, పురములు ధనధాన్య రత్న♦ముక్తాకరముల్. ౨౩౪

సుగంధి॥ రామరామరామరామ ♦ రామరామరామ శ్రీ
రామరామరామరామ ♦ రామరామ యంచుఁ ద
న్నామమును బఠింపగా స ♦ నారతంబు భూజనుల్
రామశబ్ద శబ్దితంబ ♦ రామరాజ్య మంతయుఁ. ౨౩౫

క॥ దుష్టులకు దండధరుఁడై, శిష్టజనంబులకునెల్లఁ ♦ జింతామణియై
కష్టము లెడపుచు రాముఁడు, శిష్టముగను♦ పాలనంబు ♦ సేయుచునుండెఁ. ౨౩౬


వ॥ ఇట్లనుటయు వాత్స్యాయన మునీంద్రుండు ఫణీంద్రుంగని మహాత్మా రఘూ
త్తముని చరిత్రం బఖిలాఘహారం బవాఙ్మానస గోచరం బ ప్రతర్క్యం బనూపమం
బని తలంచెద నావలికథ వినుటకు నామనంబు త్వరపడుచున్నయది దాని నెరిం
గింపు డనుటయు. ౨౩౭

శా॥ వ్యాళాంచ చ్ఛ్రుతికుండలాపురహరా ♦ హారాయితోరస్సరా
ప్రాలేయాచలకన్యకారమణ తా♦రారాట్శిరోభూషణా
హేలాభక్షిత ఘోరహాలహాల స♦ధ్యేయాక్రితుధ్వంసకా
కాలాభ్రాభ శిరోధిమస్తధృతగం♦గాభద్రరథ్యామృగా. 93

మాలిని॥ ఖలదనుజవిదారీ ♦ కాలగర్వాపహారీ, విలసదమలశీలా ♦ విశ్వరక్షైకలోలా
కలుషచయవిభంగా♦కక్షుదీవ్యత్తురంగా, చలితమునిజనార్తీ♦చంద్రచంద్రాభకీర్తీ.

గద్య

ఇది శ్రీమద్గౌత్ర్యన్వయ పవిత్ర లక్ష్మీనారాయణార్యారసపుత్ర శ్రీ చింతలపాటి
వంశ క్షీరపారావారరాకాసుధాకరాయమాన సూర్యనారాయణార్య దత్త
పుత్త్ర శ్రీరామచంద్ర కరుణాకటాక్ష వీక్షాసమాసాదితానవద్యోభయ
కవిత్వ విద్యావధాన
రామమూర్తిశాస్త్రి కవ్యభిధాన ప్రణీతంబగు రామాశ్వమేధంబునందు
ప్రథమాశ్వాసము.



శ్రీ

గణాధిపతయే నమః

శ్రీరామభద్రాయ కరుణాసముద్రాయ నమః

రామాశ్వమేధము

ద్వితీయాశ్వాసము



మద్గౌరీ విలసిత
వామాంగ కృతాంతమదవి♦భంగ శుభాంగా
సోమాంచితోత్తమాంగా
కామారీ నందివాడ♦గ్రామనివాసా ! ౧

వ. అవధరింపు మనంతర కథాశ్రవణ కుతూహలుండగు వాత్స్యాయన మునివరుం గని శేషుం డిట్లనియె, నయ్యినకులతిలకుండగు రామచంద్రుండు సకల జనాను రంజకంబుగ రాజ్యంబుఁ జేయుచుండఁ బదునొకండు వేలహాయనంబులుకడ చనియె, నంత నీచుండగు రజకుని దూషణంబునకుఁ దలంకి, జానకిని వనంబున కనిచి, యందు సురక్షితంబుగ నుండుటఁ దెలిసియు నింతంత యనరాని వంతందగిలియుండ నొక్కనాఁడు ౨

—♦ శ్రీరామునికడ కగస్త్యముని వచ్చుట ♦—

క. భద్రాత్ముం డీనాల్గు సముద్రంబులఁ ద్రావిలోక♦ములనేలిన ని
ర్నిద్రయశుండగు లోపా, ముద్రానాథుం డగస్త్య ♦ ముని తో తెంచెన్. ౩

క. వచ్చినఁ గని విభుఁ డెదురుగ, వచ్చి యల వశిష్ఠమౌని ♦ వర్యునితో లో
నచ్చిన భయమున నర్ఘ్యం, బిచ్చి మునిం దెచ్చి పీఠ♦మిచ్చి నతుండై. ౪

క. విచ్చేయుమయ్య యిట కీ, వ్విచ్చేయుట గేహదేహ ♦ విభవాదులకున్
వచ్చెఁ బవిత్రత నిజముగఁ, ద్వచ్చరణాబ్జములఁ గనుట ♦ ధన్యుఁడనైతిన్. ౫

ఆ. స్వాగతంబు నీకు ♦ వాతాపిభంజన, స్వాగతంబు నీకు ♦ సంయమీంద్ర
యేగుదేరనిటకు ♦ హేతువు చరితార్థుఁ, గాఁగ నన్నుఁ జేయఁ♦గాదె తలఁప. ౬

సీ. అగములు మధురఫ♦లాదుల నిచ్చునే, యగములు సుఖగమ♦నాస్పదములె
హరిముఖ మృగబాధ ♦ నందరుకద హర, హరిముఖసురపూజ ♦ లలరుచున్నె

సవనంబులోనె కా♦సారము ల్చెరువులు, సవనముల్ నలిలేక ♦ జరుగునుగద
పుణ్యజనులవల్లఁ ♦ బొలివోకనుండునె, పుణ్యజనులమైత్రి ♦ పొసగునయ్య

ఆ॥ స్నానసంధ్యహోమ ♦ జపతపంబులుఁగాల, మందుఁజేయఁ దగున♦టయ్యపరము
సాధ్వియైనమీఁదు ♦ సహధర్మచారిణి, క్షేమమున సపర్య ♦ సేయునయ్య. ౭

కం॥ మీరునిరీహులు మీకే, కోరికలుం గల్గ వున్నఁ ♦ గోరకపరులన్
మీరే చక్కఁజేసెడి, వారైన వచింపరయ్య ♦ వచ్చినవిధమున్. ౮

వ॥ అనుటయుఁ గలశభవుం డిట్లనియె. ౯

మత్తకోకిల॥ ఓరఘూత్తమ వాసవాది సు♦రోత్తమాళులకైన నే
తేరిచూడఁగరాని నీశుభ ♦ దివ్యమూర్తి నిజంబుగాఁ
గోరి నేనిటవచ్చితిన్ నృప ♦ కోటిమస్తకకిరీట హీ
ర్వారకాంతి లసత్పదాంబుజ ♦ రాజరాజ కృపానిధీ. ౧౦

ఉ॥ రావణకుంభకర్ణముఖ ♦ రాక్షసులన్ యుధి మీర్వధింపటన్
దేవతలెల్లముద్వసథిఁ ♦ దేలఁగఁగల్గిరి యావిభీషణుం
డేవగ లేకరాజ్యము స♦హించి భవత్పద చింతనంబుచేఁ
బావనుఁడయ్యె నిన్గని వి♦షాప్పుఁడనైన ముదమందఁగల్గితిన్. ౧౧

ఉ॥ వింటి భవచ్చరిత్రమును ♦ వింటి ధరాభర మీవుతాల్చుటల్
గంటి భవన్మహామహిమఁ ♦ గంటి ధరాసుతఁ బూర్వకర్మముల్
గెంటి భవిష్యదుద్భవము ♦ గెంటి నిజంబుగ మంటినేఁడు మ
క్కంటియెఱుంగలేని నినుఁ ♦ గంటి గృతార్థుఁడనైతి రాఘవా! ౧౨

వ॥ ఇట్లు నుడువుచు దర్శనాహ్లాద పారవశ్యంబునఁజొక్కు కుంభసంభవుంగాంచి రామ
చంద్రుం డిట్లనియె. ౧౩

కం॥ లోకంబుల గలవృత్తము, లేకాలమునాంటివైన ♦ నెఱిఁగి తెలుపఁగల
మాకండజుకును దగుదువు, లోకాతీతుండవునీవు ♦ లోకస్తుత్యా! ౧౪

తే॥ నీదుకృప మున్ను నాచేత ♦ నిహతులైన, కుంభిరతనుఁడుంచు రావణ ♦ కుంభకర్ణు
లెవ్వరేజాతివా ర్ఖ్యాల♦మేదివారిఁ, దేటపడ నాకుఁ దాపస♦తిలక చెప్పుమ. ౧౫

చ॥ అనవిని కుంభసంభవుఁ డ♦హర్పతివంశ విభూషణుం గనుం
గొని యిటువల్కెనేఁడు ననుఁ ♦ గోరితెల్పు మటంచు సృష్టిలోఁ
గననిది నీవెఱుంగనిది ♦ కల్గునె! మెచ్చుటకైన గౌరవం
బునిచితి వింతెయైనను నృ♦పోత్తమ చెప్పెద నాలకింపుమా. ౧౬

—♦ అగస్త్యుఁడు రామునితో రావణాదుల వృత్తాంతం బెఱింగించుట ♦—

సీ॥ సృష్టికర్త విధాత ♦ సృజియించెను బులస్త్యుఁ,డనువాని మానస♦మందుఁ దొలుత
నాపులస్త్యుఁడుగనె ♦ నామ్నాయ రతు విశ్రవసుని నాతనికైరి ♦ పత్ను లిర్వు
రందు మందాకిని ♦ యను నగ్రపత్ని తా, ధనదుఁడన్పుత్త్రునిఁ♦గనెఁ గనిష్ఠ
కైకసియనునది ♦ కాంచె రావణ కుంభ,కర్ణ విభీషణా♦ఖ్యులఁదనర్చు

తే॥ వారి నందుఁ గనిష్ఠుఁ డా♦చారనిరతుఁ, డయ్యె నగ్రజులిర్వురు ♦ నసురసంధ్య
వేళకుఁ బుట్టుకతన దు♦ర్మార్గులగుచు, రాక్షసత్వంబునొందిరి ♦ రఘుకులేశ!

మ॥ ఒకనాఁ డైలబిలుండు తండ్రిఁ గనఁగ ♦ నోత్కంఠతన్ సన్మణి
ప్రకరస్ఫారమరీచిజాల లసద♦భ్రాభ్యంతరంబైన పు
ష్పకరాజంబును నెక్కి దామరశయల్ ♦ పద్మాస్య లిర్వంకలన్
బికచామర్లు బట్టుచుండ నెల్లఁగొని తా ♦ వెన్కన్ గనద్రత్నపా
దుకలన్ బట్టుక యోర్తు ముందు భయసం♦తోషంబునన్ గొల్వఁ గన్. ౧౮

క॥ విచ్చేసి డిగుచును వి,యచ్చరు లచ్చెరువుఁగొను మ ♦ హైశ్వర్యమునన్
వచ్చి విమానంబును దిగి,యచ్చుగఁ బితరులకు మ్రొక్కె ♦ నతివినయమునన్.

ఆ॥ తల్లిదండ్రులార ♦ దర్శనంబునఁ గృతార్థుండనైతిఁ దపము♦పండెఁ బెలుచ
నీదినంబు సుదిన ♦ మిందరిలోఁ గీర్తిఁ,గంటి మిమ్ముఁ జూడఁ♦గంటి మంటి. ౨౦

ఆ॥ అనుచు హర్షపూరి♦తాత్ముఁడై పులకలు, తనువునందుఁ బొదలఁ♦దండ్రిపాద
ములకు మఱల మ్రొక్కి♦ముమ్మారు వలగొని,భవునిసఖుఁడుచనియె♦భవనమునకు.

క॥ ఇదియంతయుఁ గని రావణుఁ,డెద నుమ్మలికంబుఁదోప ♦ నిట్లనెఁ దల్లీ
త్రిదివేశ్వరఘనవిభవా,స్పదుఁడగు వీఁ డెవఁడు నాకుఁ♦జయ్యన చెప్పుమా. ౨౨

శా॥ వచ్చెన్ స్వీయగణంబుఁ గొల్వఁగ మహా♦వైభోగసంయుక్తుఁడై
మచ్చెన్ వాని వినీతినమ్రతల మే♦ల్మేలంచు మాతండ్రియే
మచ్చెరొందుచుఁ జూచుచుండె జననీ ♦ యామేటి యెచ్చోటికో
యిచ్చెన్ దాఁ జనె నిట్టి భాగ్యనిధి ము♦న్నెందైనఁ గన్గొంటినే. ౨౩

ఆ॥ ఆవిమాన రాజ♦మందలిచిత్రంబు, లందుగదులతీవి ♦ యందుమేలు
కట్లయందమందఁ♦గల యంతరంబుల, సౌరుఁగనను వినను ♦ జగమునందు. ౨౪

క॥ ఆరామోద్యానములకు, నీరాకర పరవిలాస ♦ నిలయంబుల కా
ధారంబైనది మెట్టి యు,పారంబగు తపము పేర్మిఁ ♦ బడసెనో దీనిన్. ౨౫

వ॥ ఇట్లనుచున్న పుత్రుంగని కైకసి రోషవిక్లబయై వెచ్చనూర్చుచు నిట్లనియె. ౨౬

మ॥ తనయా యాతని జన్మకర్మశుభ వృ♦త్తాంతంబు నేనింక నే
మనుచున్ జెల్పుదు నయ్యపూజ్యతమురా♦లౌమత్సభార్యోదర
స్థనిదానంబు సుమీ స్వమాతృకుల వి♦స్ఫార ప్రదీపంబతం
డనివార్యైక తపఃప్రసాదిత విహా♦పాత్ముండుఁ దద్భృత్యుఁడున్. ౨౮

తే॥ అమితమహిమాస్పదంబగు ♦ నాదిమాన,మభవు మెప్పించి కొన్నవాఁ♦డాతఁడట్టి
సూనుఁగనెదల్లి పౌరుష♦హీనుఁడనయి, పుట్టితివినాదు కడుపునఁ♦బురుగువగుచు.

క॥ పదితలలుఁ జేతులిరువది యి,ర్వది మాయుదువయ్య యేమి ♦ నచ్చెనుదీనన్
బదిలముగ మోయఁజాలుం,గదఖరమొంగ్లైనఁ బరువుఁ♦గంటివి దానిన్. ౨౯

వ॥ ఇట్లుముట్ట నలికిన తల్లిపలుకులు చెవులకు ములుకులై సోఁక నులికిపడి నేలవెలంబోయి లోపలఁ జెయిపట్టి కలఁచినట్టులఁ గడుంగడు కుంది యున్నరని వేడి నిట్టూర్పులిచ్చుచు వేమరుఁ గొన్నవిధంబునఁ బిచ్చియెత్తినమాడ్కి గ్రహంబు సోకినవడువున నున్నమీఁగఁబడిన చందంబున నిశ్చేష్టుండై కొంతవడి మ్రానుపడిన యట్లుండి తలయూచియూచి మెల్లనఁ దల్లిఁగని యిట్లనియె. ౩౦

సీ॥ ఈలీలననుఁ దూల♦నేల నమ్మ మఱింకఁ, దల్లడిల్లఁగఁ జేయఁ♦దగునటమ్మ
రత్నంబులము మేను♦రత్నగర్భవు నీవు,గాక నన్నీశ్వరుఁ♦గారు సుమ్మ
వానితపం బెంత ♦ వానిధనం బెంత, వాఁ డొక్కపురుషుఁగా ♦ జూడుమమ్మ
ఆవిమానంబంత ♦ కధికంబు లేసెసల్, మూఁడుగ జెలఁగత్తుఁ ♦ జూడుమమ్మ
తే॥ కూడునీరును ముట్టక ♦ కొంచెమైనన, ఘోరతపమున మెప్పించి ♦ నీరజభవుఁ
బొందివరముల నీమూఁడు♦భువనములను, నెమ్మి నేలెద నామాట ♦ నమ్ముమమ్మ.

తే॥ ఇటులసేయంగ లేనైతి ♦ నేని నాదు, ప్రతిన విను పితృజనఘాతి ♦ పాతకములఁ
బొందువాఁడను సోదరుల్ ♦ ముందునడవ, వేగనేగెద నిట ఘోర ♦ విపినమునకు.

—♦ రావణుండు వరగర్వంబున నందఱ జయించి మించుట ♦—

మ॥ మునిమున్ బొందుమటంచుఁబల్కి యను జ♦న్మల్ గోడరా నాత్మనా
స్పదపద్మాసనమందు ఘోరతపమ ♦ స్వప్నంగ భయంబందగాఁ
బదివేలేడులుఁ జేసి యబ్జభవుచేఁ ♦ బాలింప ముల్లోకముల్
దిగ్దంతీంద్రాదులచేతఁ జాకునికి కో♦ల్గాంచి యత్యుగ్రుఁడై. ౩౩

శా॥ అన్నన్నందు జయించి పుష్పకముఁ దా♦నామిత్రుఁడై కొంచు నే
మన్నన్బద్దలు పాటుసేయ కది లం♦కాధ్యక్షతన్ గాంచి పల్
బన్నంబుల్వడఁ జేసి దేవమనుజ♦వ్యాళాదులన్ భీతిఁ ద
ద్దన్నారందఱుఁ బొందఁజేసెను ద్రిలో♦కా లల్లకల్లోలమున్. ౩౪

ఉ॥ మానులబాధపెట్టి ద్విజ♦మండలి గీటడగించి మానులక్ష
ణీనులఁ జేసి క్రూరతను♦ దెచ్చి నిలింప పతంగభోగిరా
ణ్మానుషకన్యలన్ జెరల ♦ మానక పెట్టి కలంచు నట్టి యా
దానవనాథుచందమును ♦ దానవవైరులు జూచి భీతులై. ౩౫

క॥ విధిపాలికిఁ జని రావణు, విధమంతయుఁ దెలుప నతఁడు ♦ వేల్పులతోడన్
విధుమౌళిఁ జేరి నానా, విధములఁ గీర్తించె నిట్లు ♦ వినయము తోడన్. ౩౬

తే॥ నీలకంఠాయ శర్వాయ ♦ నిఖిలలోక, పాలనాయ కపర్దినే ♦ భయహరాయ
శంభవే శూలినే గిరి ♦ శాయ తేన, మోనమోయనిసురలతో♦ మ్రొక్కుటయును.

క॥ గిరిజానాథుఁడు సురలన్, బరికింపుచు నిట్టులాఁగఁ♦బని యేదియొ నా
కెఱుఁగన్ దెల్పుఁడన న్వా, రెఱిఁగించిరి యా నిశాచ♦రేంద్రుని విధమున్. ౩౭

ఆ॥ అంత భవుఁడు మదినిఁ ♦ గొంతయాలోచించి, వేల్పులార రండు ♦ వెన్నుఁడే క
లండతండుఁదక్క♦నొండొగు లి కార్య, భారము న్వహించు♦వారు కలరె. ౩౮

వ॥ అనుచు నాకౌకసులతో వైకుంఠంబున కరిగె నిట్లందఱు నారాయణునిం గని.

తోటకము॥ జయ దేవ! రమాధవ! ♦ చక్రధరా
జయ సర్వసుపర్వవి ♦ చారహరా
జయతాపస హృజ్జల ♦ జాతచరా
జయదుష్టవినాశ వి♦చారపరా. ౪౧

తే॥ అనుచు నుచ్చైస్స్వరంబున ♦ వినుతిసేయు, శర్వముఖ్యులఁ గన్గొని ♦ చక్రపాణి
యిడుములెల్లను గెడపఁగ ♦ నెదఁదలంచి, జలదగంభీరనినదంబుఁ ♦ జెలఁగఁబలికె.

పంచచామరము॥ పురారిసీరజోద్భవేంద్ర ♦ ముఖ్యనిర్జరుల్ వినుం
డెఱుంగుదున్ గరంబుమీఱ ♦ నెల్లనొందుకష్టముల్
దరంబుఁబూనకుండుఁడీ ♦ ధరన్ బురంబయోధ్యనా
విరాజిలున్ దినేశవంశ ♦ వీరరాజసేవ్యమై. ౪౩

వ॥ నిఖిలభూమండల మండనాయమానంబగు నప్పుటభేదనంబై శ్వర్యవిజిత ధనేశ్వరుం డును, స్వకరస్ఫురత్కరాళ కరవాల నిర్దళితారాతి దోర్దర్పుండును జతుస్సముద్ర ముద్రిత నిఖిల రాజన్యశిరఃకిరీటాంచలోల్లసద్రత్న ప్రభా పుంజరంజిత పదారవిందుండునునగు దశరథభూమండలాధిపాఖండలుం డిపుడుఁ బాలింపుచున్న వాఁడతండు. ౪౪

సీ. అరువదివేలేఁడు ♦ లఖిలరాజన్యుల, నేలినాఁడరులను ♦ దోలినాఁడు
సంతతిలేకున్కి ♦ జాలఁగుందితపంబుఁ, జేసినాఁడిల బీతిఁ ♦ జేసినాఁడు
పుత్త్రేష్టికై యిష్ట ♦ మునిఋష్యశృంగుని, వేడినాఁడాతఁడు ♦ గూడినాఁడు
మువురుభార్యలతోడ ♦ మొనసియాసవదీక్షఁ, బూనినాఁడితరంబు ♦ మానినాఁడు
ఆ॥ అందురామలక్ష్మ ♦ ణాఖ్యల భరత శ,త్రుఘ్నునామములను ♦ రూపములట
నాల్గుఁగాఁగఁబుట్టి ♦ సయమీనురావణు, సానుచరముగాఁగఁ ♦ జంపువాఁడ. ౪౫

క॥ మీరలు మీమీ [illegible], [illegible] ♦ [illegible]
దారాంగుల [illegible] [illegible] సని యదృశ్య ♦ [illegible]. ౪౬

సీ॥ [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible], రావణుండను [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible].
తే॥ [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible], [illegible] రామ సీ♦చేతఁగూలె॥ ౪౭

త॥ [illegible] ♦ [illegible], ఆగమంబుల విభజించె♦సనుటకాని
[illegible] ♦ [illegible], కృత్యమంతయుఁగడు ఘోర♦కృత్యమయ్యె. ౪౮

తే॥ ఇప్పటికి [illegible] ♦ [illegible], నిప్పటికి [illegible] ♦ [illegible]
నిప్పటికి [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]. ౪౯

వ॥ ఇట్లు [illegible]
విని. ౫౦

—♦రాముఁడు మూర్ఛిల్లుట♦—

క౦॥ నిలువునసి [illegible] రాముఁడు, [illegible] ♦ [illegible]
[illegible] మునివర, [illegible] ♦ [illegible]. ౫౧

క౦॥ కలశోద్భవముని యంతట, [illegible] ♦ [illegible] రాం
ఘ్రుల [illegible] ♦ [illegible]. ౫౨

సీ॥ శ్రీరామ నీవిట్లు ♦ చింతనొందెదవేల, [illegible] ♦ [illegible]
జరిగినదియు నిఁక ♦ జరుగఁబోనున్నది, జరుగుచున్నది [illegible] ♦ [illegible]
రింతు నీవెఱుఁగని ♦ దేదిలే దచ్చట, [illegible] ♦ [illegible]
డవు లోకసంపూజ్య ♦ డవు మేటివి సనాథ, [illegible] ♦ [illegible]

తే॥ కెల్ల నాధారభూతుండ ♦ వీవ కాన, పాపకృత్యంబు లట్టి యనుమానుష్యుఁ ♦ బాడదవేమి
పాప మనుమాని చేయునాఁ ♦ బట్టి లేదు, కిల్బిషములఁ బాపవిద్ధి భూ ♦ కాంతుఁ డాఁడు. ౫౩

క॥ నీనుండి లోపాపము, దాశ్రీనాథుం గాంచి యనిరాముఁ ♦ డలసంచి తోసిం
హా నా చేసేతలనిటు, నీ వెరసి బ్రహ్మహత్యఁ ♦ జేసితిని గదా. ౫౪

క॥ ఎంత దురాత్ముఁడనో నే, నెంత నిరుసాహసుఁడనో యెంతో ♦ హీనుఁడనో హా
యెంతటి యజ్ఞానుఁడనో, యెంత దుష్కృతిని బ్రహ్మ♦హత్యాయజాతుఁడ. ౫౫

వ॥ అయ్యా సర్వజ్ఞులగు మీకుఁ జెప్పనోపు నదిలేదు నా విన్నపంబాలింపుఁడు. జ్ఞాతా జ్ఞాతంబులను భేదంబులచేఁ బాతకంబులు ద్వివిధంబులై యుండు. బుద్ధిపూర్వక కృతంబులు జ్ఞాతంబులు, తద్వ్యతిరిక్తంబు లజ్ఞాతంబులు. అందు మొదటివి భోగంబునం గాని నశింపవు. రెండవయవి ప్రాయశ్చిత్తాదుల నశించు నదియే శాస్త్రనిశ్చయంబు. నేను గేవల బుద్ధిపూర్వకంబుగ బ్రహ్మహత్యం జేసిన పాపుండ, వ్రతతపో దాన యజ్ఞ తీర్థార్చనాదులలో నెద్ది నా పాపంబుఁ బాపనోపు, నెద్దానిచే నిర్మల యశంబు నాకబ్బు నది నెమ్మనంబున నాలోచించి నాకెఱిఁగింపవే మహానుభావా! యని యభ్యర్థించు రామచంద్రుం గాంచి యగస్త్యుం డిట్లనియెను. ౫౬

—♦ అగస్త్యుండు రామునితో నశ్వమేధంబుఁ జేయుమని చెప్పుట ♦—

మ॥ సత దేవాసుర రాజమౌళి వరస♦న్మణ్యగ్ర్యచ్ఛ రత్నప్రభా
తతి నీరాజిత పాదపద్మ యుగళా ♦ త్రైలోక్య రక్షాదరా
మతిమంతుండవు నీ కెఱుంగని వ బ్రహ్మ♦హత్యాఘ్నసుము వోవఁగా
వితమేఁ దెల్పెద నశ్వమేధము జగ♦ద్విఖ్యాతిగాఁ జేయుమా. ౫౭

క॥ విను నీపూర్వులు మను సగ, ర సహాలమతనుభవ దిలీప ♦ రాజోత్తము లీ
ఘన సవనముఁ జేసియ పావనులై యాపరమపదముఁ ♦ బ్రాపించిరొగిన్. ౫౮

తే॥ జిష్ణుఁడిది నూరుమారులుఁ ♦ జేసి దివిష, దింద్రుఁడై కాంచెఁ బూర్వది♦గీశపదవి
దీనిఁ జేయుట కష్టంబ ♦ కాని నీకు, సులభ మతిశూరు లనుజులు ♦ గలుగు కతన.

క॥ కాకుత్థ్సకులోత్తంసుం, డా కుంభజుఁ డిటులఁ బల్కు♦నది విని తాని
ర్వ్యాకులుఁడై యనెం బ్రమదో, త్సేకంబునఁ గ్రతువు సేయ ♦ దృఢనిశ్చయుఁడై.

మత్తకోకిల॥ కుంభసంభవ యెంతవిత్తముఁ ♦ గూర్పఁగావలె దాని ప్రా
రంభమెట్లు సమాప్తమెట్లు తు♦రంగ మెట్టిది యందునన్
సంభజించెడి దైవమెవ్వఁడు ♦ చాలియింతకు నీ హాయా
లంభన క్రతు వేనొనర్పఁ గ♦లాన సర్వముఁ జెప్పుమా. ౬౧

వ॥ అనిన నగస్త్యుండిట్లనియె. ౬౨

ఆ॥ ఎరుపు మొగము [illegible] ♦ [illegible], చెవులు [illegible] ♦ [illegible]
దిటముగల్గి [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]. ౬౩

కం॥ నారాయణు [illegible] ము, [illegible] ♦ [illegible]
నీరేడు జగంబులలో, [illegible] ♦ [illegible]. ౬౪

సీ॥ గమకంబుల సురాశ్వ ♦ [illegible], [illegible] ♦ [illegible]
ముగను శ్రీ [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
తే॥ [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
ధర [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible].

చం॥ తురగము [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]. ౬౬

తే॥ ఇటులయజ్ఞ [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
గ్రతువు [illegible], [illegible], [illegible] ♦ [illegible].

వ. కావున [illegible]. [illegible]
[illegible]
టయు శ్రీరాముండను. ౬౮

కం॥ మునివర [illegible], [illegible] ♦ [illegible]
గొని తెల్పుడు [illegible] ♦ [illegible]. ౬౯

తే॥ అపుడ రఘుకులతిలక [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible] వాయు
వేగ శరవేగ [illegible] ♦ వేగములను, [illegible] ♦ [illegible].

సీ॥ అమరావతిని వీడి ♦ [illegible], [illegible] తురగసం ♦ భవము [illegible]
పాలవెల్లినిఁబుట్టి ♦ పరిపరివిధముల, [illegible] సుధా [illegible] ♦ [illegible]
అఘహార్యులైనట్టి ♦ రఘువంశరాజో[illegible]ముల [illegible] ♦ [illegible]
కలధౌతగిరి [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
తే॥ బాగు [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
కలదె [illegible] ♦ నిలనుజూడ, [illegible] ♦ [illegible]

సీ॥ శోణగాత్రంబుల•సొబగొందిమూఁగ, నొప్పెడు తత్తడు• లొక్కవంక
కస్తూరిసగ్గముల్•గప్పిసల్లని చెవు,లుకుక్కమీఁరెడి మావు• లొక్కకేవ
పుటముఁదీసిన మేని • పుత్తడిఁగని గుఱ,నక్కుమారడు తేజు• లొక్కచోట
నీలవర్గంబుల•నిగ నిగలాడెడి• యెక్కుడింపులచాలు• లొక్కచక్కి
ఆ॥ శబలవర్ణ ముస్టి•యెక్కులునొక త్రొవ, పెక్కువన్నె తురికు•లొక్కకెలన
నుండఁ గాంచి మౌని•యుపొంగు చాత్మలో,నచటు వాసికొంత•యవలికరిగి. ౭౨

మ॥ అటగాంచె సలుప్సపసకర్గములు, ర•క్తాస్యంబులు న్యాగ్రుతో
త్కటనాగంబులుఁ బీతపుచ్ఛములు రా•కాచంద్రతుల్యాంగముల్
స్ఫుటసంఘుల్ శుభలక్షణంబులునున్న • ప్రోల్పొందు దేహద్యుతి
చ్ఛటలఁ జిలిటుంకఁ హరింపఁదగు మే•ల్పాంబోధిములన్ బెక్కుటన్. ౭౩

క॥ కని పరమానందంబునఁ, దనువునఁ బులకాంకురములుఁ • దనర వివశుఁడై
వసిష్ఠశోభనముని యా,వసనిధి గర్వాపహారుని•బలికె దృఢముగన్. ౭౪

తే॥ యజ్ఞయోగ్యంబులైన యీ • హయులనెన్ని
చూచియుఁగన నేత్రములు కిను • మంతతృప్తి
కలుగలే దిట్టి సంపదఁ • గలదెయవియు
నెన్ని యో యుండె నీభాగ్య • మేమనందు. ౭౫

ఉ॥ తప్పక సర్వమేధమును•దక్షిణ మే యొనరింపఁ బూనుకో
మ్మిప్పుడ యజ్ఞశాలరచి • యింపఁగఁబంపుము శిల్పవర్యులన్
జెప్పెడిదేమి యన్నియును • జేర్పుము వే సవనార్హవస్తువుల్
చెప్పఁగఁబంపు మానులకు • సేవకులన్ నిజబంధుకోటికిన్. ౭౬

చ॥ తపనుఁడువోలె వైత్యలను • దాపమునొందఁగఁజేసి యాత్రివి
ష్టపపతిమాటిక్కిఁ బెక్కులగు • జన్నములొప్పఁగఁ జేయుచున్ భవ
త్రిపుల నడంచి జన్యముల • శ్రీమదనంత సుఖైకభోగముల్
నపరిజనుండవై కుడిచి • సద్యశ మాశలయందు నింపుమా. ౭౭

వ॥ ఇట్లు మృదుమధుర గంభీరంబులుగఁ బలుకు నయ్యగస్త్య మౌనీంద్రు వచ
నంబుల కత్యంత పరితుష్టాంతి నొంది యుండె రాముండు వసిష్ఠాది మునిగణంబులతో
సరయూనదిం జేరి తత్తీరంబునఁ జతురోజన సమచతురంబగు ప్రదేశంబున.

—• రాముని అశ్వమేధ ప్రారంభము •—

సీ॥ మంచిలగ్నంబున • మంత్రపూర్వకముగా, బంగరు నాగంట• బరగదున్ని
యందు మంటపము ల•త్యంతసుందరములు, గావసిష్ఠునియాజ్ఞఁ• గట్టఁబంచి

మూఁడుకుండంబులు ♦ మూఁడేసిమేఖల, లొప్పఁగట్టించి యథోచితముగ
స్వర్ణరంభాస్తంభ♦సరణులఁ గీలించి, ముత్యాలచందువా♦ లొప్పందుపరచి
తే॥ సర్వయజ్ఞీయవస్తువుల్ ♦ సంతరించి, యుండునంతట సన్వసి♦ష్ఠుండు శిష్య
వర్గములచేత సవనంపు♦వార్తఁ దెలియఁ, జేయవచ్చిరి మునులు స♦శిష్యులగుచు.

వ॥ వారల నెఱిఁగించెద వినుము. నారదుండును, నసితుండును, బర్వతుండును, గపిలుండును, జాతుకర్ణుండును, నాంగిరసుండును, నార్ష్టిషేణుండును, నాసురియు, నత్రియు హారీతుండును, యాజ్ఞ్యవల్క్యుండును, సంవర్తుండును శుకుండును నీ మొదలగు వారలు హయమేధదర్శనోత్సుకులై రా రామభద్రుండు వసిష్ఠాదులతో నెదురుగాఁజని యర్ఘ్యపాద్యాదులం బూజించి గోహిరణ్యంబు లొసంగి తోడ్తెచ్చి యర్హాసనాసీనులను జేసి కృతాంజలియై యిట్లనియె.

ఆ॥ తాపసేంద్రులార ♦ దయ మీఱు విచ్చేసి, సత్కృతార్థుఁ జేసి ♦ నా రొకారంత
లేక మఖము సేయఁ ♦ జేకురె నిఁక దీని, భార మీరు పూన♦వలయు నుండు. ౧౦౧

ఆ॥ అనుచుఁ బల్కెనంత ♦ వారి మౌనులతోడఁ, గొంతవడికి నిష్ట♦గోష్ఠి సలిపి
ధర్మపద్ధతులను ♦ దద్దయుఁ జెప్పుఁడనఁ, దెల్పి రరసి కొన్ని ♦ తేటపడఁగ. ౧౦౨
వ॥ అనుటయు వాత్స్యాయనమునివరుం డహీనకులేశ్వరుంగని యిట్లనియె. ౧౦౩

—♦ మునులు రామునకు ధర్మంబులు సెప్పుట ♦—

క॥ ఏయే ధర్మంబుల భూ,నాయకుఁడు వినంగఁ గోరె♦నారద ముఖ్యుల్
ప్రాయక మెవి చెప్పిరి యవి, నాయెడ దయయుంచి చెప్పుము ♦ నాగకులేంద్రా. ౧౦౪

క॥ అనుటయు శేషుం డిట్లను, జననాథుండట్లు ప్రశ్న♦సలుపఁగ మౌనుల్
వినుమయ యవధానంబుగ, ననుచున్ వచియించి రిట్లు ♦ సోదరఫణితిన్. ౧౦౫

సీ॥ అగ్రజన్ముఁడు యజ♦నాధ్యయనాదులు, సలుపుచు నెప్పుడు ♦ మెలఁగవలయు
నాగమోత్సర్జనం ♦ బనువుగ నొసరించి, పైని గార్హస్థ్యంబుఁ ♦ బూనవలయు
విప్రుఁ డెన్నఁడును శ్వ♦వృత్తియు నీచసే, వానుజీవనమును ♦ మానవలయు
నెఱిఁగిధర్మంబుల ♦ ఋతుకాలములయందు, కువలయాక్షుల గృహి♦కూడవలయు
తే॥ యువతిఁ బవలునఁగూడ నా♦యుఃక్షయంబు, శ్రాద్ధదినముల సర్వప♦ర్వంబులందు
మోహవశమున మగువలఁ♦బొందువాఁడు, ఘోరనరకంబులందునఁ♦గూలుఁజుమ్ము.

క॥ ఋతురాత్రులలోనే తన, సతిఁగూడినవాఁడు బ్రహ్మ♦చారియ నిక్కం
బతఁడు గృహాశ్రమియానో, సితకరవంశప్రదీప ♦ సిద్ధము వింటే. ౧౦౭

మ॥ ఋతురాత్రుల్పదియారు నాల్గు మొదటన్ ♦ హేయంబులౌ వాటిలో
నితరాంచత్సమ రాత్రిమూలమఖలన్ ♦ ఋక్షంబులుండక శ

స్తతరంబ [illegible] మందు [illegible] స్థానంబునం దుండఁగా
సతి [illegible] సుతుం ♦ డత్యంతపుణ్యాత్ముఁడుర్వ. ౮౭

తే॥ ఇట్టి [illegible] ♦ [illegible] జేసి, [illegible] నెల నెలనాగలను బొంది ♦ లేని శీల
[illegible] ♦ [illegible] గలుదు, కానఁ బురుషులు విధిమెలఁ ♦ గంగవలయు.

ఆ॥ అర్ఘ [illegible] ♦ [illegible] గొనుట కన్యకలకుఁ ♦ గూడదుఁగాని
య [illegible] ♦ [illegible] సునను, బడసి నరకమందుఁ ♦ బడి తపించు.

ఆ॥ బా [illegible] ♦ [illegible] వేద,విక్రియయుఁ గ్రియాన ♦ పేత మైన
[illegible] ♦ [illegible] సధః, పతన హేతువులు కృ ♦ పానముద్ర. ౯౦

క॥ అన్నము నీరము [illegible] ♦ నర్థులకిచ్చిన వా ర్వినుమా
అన్ని [illegible] ♦ కర్చనసేయుచు భక్తిగ మే
లన్నని [illegible] ♦ సందుగఁ గప్పుచు దూడలతో
నన్నఁ [illegible] ♦ నిచ్చినపుణ్యముఁగండ్రు సుమా. ౯౧

తే॥ పజ్క్తి [illegible] ♦ [illegible] నసించి, అందఱునుజూడ నన్నంబు ♦ ముందు మెక్కు
వాఁడు [illegible] ♦ [illegible], వారిపాపంబులనుదాను ♦ బడయునిజము

తే॥ మధ్యసలిలంబు [illegible] ♦ స్మంబునగ్ని, దారినిమ్న స్థలంబును ♦ స్తంభమిందు
నొక్కటుండిన [illegible] ♦ బుండదనిరి, పజ్క్తి వేరగు కతన నృ ♦ పాలతిలక! ౯౪

సీ॥ అభ్యాగతుండు ని ♦ [illegible] యుగుగు చోఁ, గులపతిపుణ్యంబుఁ ♦ గొంచుఁబోవు
పితృదేవ నరుల క ♦ [illegible] భుజించిన, శేషాన్నమమృతంబు ♦ సిద్ధమొరుల
కేరికిఁబెట్టక ♦ నెలమిఁ దాఁ దినుసది, యన్నంబుకాదది ♦ యఘము సుమ్ము
పదునాలుగారు నె ♦ న్మిది మున్పదిటిథుల, నఘముండుఁ [illegible] లంబు ♦ నందుఁగానఁ
తే॥ గూడ దభ్యంగనముఁ గాంతఁ ♦ గూడరాదు, క్షౌర మీాతిథులందుఁ ద ♦ గదుమ తెప్ప
భార్యతోఁ గూడభుజియింపఁ ♦ బాడికాదు, కూడదురజోవతులతోడఁ ♦ గూటమియును

సీ॥ ఉన్న తాసనమున ♦ నుండుచు నేకవ, స్త్రంబుతోడ భుజింప ♦ రాదు కుడుచు
తలిరుబోఁడులఁ జూడఁ ♦ దగ దనలమునోటి, గాలితోఁ జ్వాలయింపఁ ♦ గాదు చీర
గట్టక యున్నట్టి ♦ కాంతను గానరా, దరకాండ్లు గాచరా ♦ దగ్నిలోన
నెపుడుఁ [illegible] జీవ ♦ హింసన సంధ్యాద్వయి, నాహారనిద్రల ♦ త్యంతపాప
తే॥ దాయకము నింద్రచాపంబు ♦ దగదుచూప, రాత్రిఁ బెరుగుఁ బవల్ సార ♦ రహితవస్తు
సేవనంబొప్ప దన్యుల ♦ సేవ్యములగు, వస్త్రపాదుకలధరింపఁ ♦ బాడికాదు. ౯౬

క॥ తినరాదు [illegible] ♦ [illegible] నఁగూడదు భిన్నమైన ♦ తెలియం దన్నం
బసరాదు [illegible] మొదవుపాలను, ఘనముగనిచ్చునని యెప్లు ♦ కాకుత్థ్సవరా.

తే॥ కంచుపళ్లెములోఁ బద • ప్రక్షాళనంబు, నార్ద్రపదములతోఁ బీఠి • నధివసింప
నశుచివస్తువు వేయుట • యగ్నిలోనఁ, దగదు తినుచున్నమును దన • తల స్పృశింప.

తే॥ పురుషు లో రఘువరదీప • హరణమొనరు, కలువకంటులు కూష్మాండ • ఖండనంబు
సేయఁదగదవి తెలియక • చేసిరేని, శీఘ్రముగఁ గల్గు వంశవి • చ్ఛేదనంబు.

క॥ కూడదు పరుండి తినఁగాఁ, గూడదు సరసులయందు నగ్న • గతిఁ జొరఁగన్
గూడదు నిందించుకొనన్, గూడదు పరమర్మ మంట • కోపముఁ జెప్పన్.

తె॥ మ్రొక్కఁగా రాదు ప్రీతిస • ద్వ్యస్తమునకు, మ్రొక్కఁగా రాదు రాత్రుల • పక్కనముగ
మెక్కి ప్రక్షాళనము లేక • మొలఁగఁ గూర్చి, మతిగఁ దార్వతీప్రియుం • డగుటఁ దగదు.

తే॥ ఇటులఁ గార్హస్థ్యధర్మంబు • లెలమిఁ గడపి, యోగిజనులెవ్వరును లేని వాఁడ • ద్వైతమూఁడ
వాశ్రమముఁ గోరి చేరి మ • హాతపంబుఁ, బుండరీకాక్షు ధ్యానింపు • చుండవలయు.

వ॥ ఇట్లు తపోధనులవలనఁ బరమధర్మంబు లెఱుఁగుచున్న రామచంద్రుం గాంచి వసిష్ఠుఁ
డిట్లనియె.

క॥ చనుదెంచె వసంతంబిఁక, నొనరఁగ హయమేధయాత్ర • నొనరింపవలెన్
గనకమయంబగు ధరణీ, తనయాన్వితముగను దీక్షఁ దాల్పుము రామా. ౧౦౪

ఆ॥ బ్రాహ్మణోత్తములను • రావింపుమఖిలసా, మగ్రిసిద్ధపఱుప • మన సుమిత్ర
కొడుకుతోడఁ జెప్పు • కుండమంటపములఁ, గట్టుటకును శిల్పి • గణములఁబనుపు. ౧౦౫

కం॥ కడుశూరులతోఁ జన్నఁబడి, బడివాగెను దేరఁ బంపు • భటులను పలువౌ
గెడపుమఖిలభోగంబుల, గడుపుము కాలంబుఁ బుణ్య • కర్మంబులచేన్. ౧౦౬

వ॥ అనుటయు రాఘవుండు లక్ష్మణుంగని యిట్లనియె. ౧౦౭

ఉ॥ వింటివె లక్ష్మణా! తెలియ • వీరలు తెల్పిన సూక్తులెల్ల నీ
కొంటరమింటరంబు లెవి • యుండఁగనీయక నిర్వహించు మ
క్కంటల నయ్యయిక్రియలఁ • గద్దయు నిల్పు మహాధనుర్ధరుల్
వెంటను రాఁగఁ బెమ్మిటకు • ప్రీతిని వేసవచ్ఛదంబుగన్. ౧౦౮

చ॥ అనవిని లక్ష్మణుండుఁ బను • లందఱికిన్ నియమించి కాలజి
త్తను తమ సైన్యనాథుఁ దన • యంతికసీమకుఁ బిల్వఁబంచి దే
వ నరవరేణ్యమౌళిమణి • వారలసత్పుమమాపరీతప
ద్వనజుని రామునాజ్ఞ విశ • దంబుగఁ దెల్పఁగ నాతఁడయ్యెడన్ ౧౦౯

మ॥ ధ్రువకంబుల్పది కల్గి లక్షణములన్ • దీపించు సామ్రాణి సే
ల్పవడంబుల్ రతనాలు ముత్తెములచే • బాగొప్పఁగాఁ జేసి వా

సవనముల్ తేరఁగాఁ జేయుచుఁ దేవగురునకు ♦ సత్త్రంబు రాఁగాలఁజి
త్తు వరచ్ఛత్రి పతికి సామాదులతోఁ ♦ జేయుచ్చు సభ్యాళిగూడ. ౧౧౦

వ॥ అంతరామభద్రుండు గాత్రవ్యాప్త సుస్వేదుండును గుశాస్తరణాసీనుండును, మేఖలాజిన దండధారియు యయుండు సత్క్రతు బ్రాహ్మణాచారించి వల్మీకసంభవుండగ్రగణ్యులును, సగర్యులయము, గర్భులును ద్వారపాలుండును గాఁ దా నాచార్యుల్ పరిసంధింపు సుప్రసిద్ధుగ సుపక్రమించి. ౧౧౧

సీ॥ కత్తులు గలిగిన ♦ స్వర్ణరత్నంబుల దేవ, లాలితహయము సుంచి ♦ యంత్రికశ్వ
ములు దక్షిణంబున ♦ నిలిపి శాతకుంభాంతము, క్షేమముపలు ♦ గవసు నుంచి
ద్వారము నేతలు గుచ్చి ♦ సుస్తరసముహముని, మూలసిద్ధముని గ్రామ♦ మాగసముగుండు
మూలయామము సిద్ధి ♦ మాగమున క్షేమసుతులుగ వెల్వ ♦ మహాంత తురగ
తే॥ రాజమానంబది నవ్య సీ♦మా మూలముల, సిన్న శత్రుఘ్ను సేనా♦ మేతముగను
నితిలోఁ బోవసియమించి ♦ శాతకుంభ, పట్ట ముక్కుటమునుగాను ♦ బరగఁ గట్టి

మ॥ సకలోర్వీగమనప్రచండము ♦ వసిస్తో సిరాజితాం
ఘ్రికలంగోద్వృతు దార్వస్థమము ♦ సత్కీర్తిభాసిం
పాకిల్లోరుండగు రామచంద్రమఖము ♦ ధర్మస్థాన సమ
త్సుకతన్ శూరులుపట్టనెన్న ధనరా♦సుల్లోస గారంభిసన్. ౧౧౩

క॥ శత్రునృపాలవనానిల, మిత్రకులవిధాంబుధిచంద్రుడు సు♦మిత్రాసుతుండు
శత్రుఘ్నుఁడు వచ్చెడివాఁ, డత్రీంద్రసమానరాము ♦ డాశ్వము వెంటన్. ౧౧౪

వ॥ ఇట్లరుంధతీవల్లభుండు మొదలగు బ్రహ్మసత్వంబులు వారిసినవనాశ్వంబు విడిచె నంత శ్రీరాముండు శత్రుఘ్నుం గాంచి యిట్లనియె. ౧౧౫

—♦ తురగంబువెంటఁ జనుశత్రుఘ్నునితో రాముఁడు నీతులు చెప్పుట ♦—

ఉ॥ తమ్ముఁడ ! నీవు వెంటను రథద్వారదాటి చమూయుతంబుగాఁ
బొమ్ము సమస్తభద్రములఁ ♦ బొందుము మార్గమునందు చెప్పలి
ద్దమ్ములు నైరికర్షణ దృఢంబులగున్ ధనదీయబాహువుల్
క్రొమ్ముజయంబుయుద్ధమునఁ ♦ గొల్చుము యోధులఁ బెక్కుభంగులన్. ౧౧౬

ఉ॥ కాతరులన్ విపన్నులను ♦ గర్వుల సముద్రుల భ్రష్టులన్ దగన్
సేతుల దూతలన్ విరథ♦వీరుల సుప్తులఁ గావుమంచు నిన్
చేతులు మోడ్చువారి వధ ♦ సేయఁ గరాదు వధించినట్టి యా
ఘాతకులెల్ల ఘోరనర♦కంబులఁ గూలి తపించెదర్ధ్రువా. ౧౧౭

సీ॥ పూజ్యులఁ దప్పక ♦ పూజింపుచుండుము, కాముకుఁడవు నీవు ♦ గూడ నెప్పుడు
దయకల్గియుండుము ♦ తరుణీజనాంతరముల, యందున భ్రాంతిని ♦ జెందవలదు
గోవిందభక్తుల ♦ గోబ్రాహ్మణులఁ గని, యుత్సాహమున మ్రొక్కు ♦ సందు శుభము
వృద్ధుల ప్రేరణ ♦ యుద్ధమునకుఁ బోయి, కామ్యమ్ముగాఁ [illegible] ♦ గూర్పు కమ్మ
ఆ॥ విశ్వనాథు సాక్షి ♦ విశ్వంభరుని విష్ణు స్వాంతమందు [illegible] ♦ సద్గు భక్త
లచ్యుతుని స్వరూప ♦ [illegible] సరంతుడు కాన, [illegible] ♦ [illegible]మరము. ౧౧౯

తే॥ స్వీయ పరకీయ భేదంబు ♦ సేయకెపుడు, శత్రుమిత్రులఁ [illegible] ♦ సమతఁ జేసి
పద్మనాభుని భజియించు ♦ భక్తవరులు, [illegible] గల [illegible] ♦ [illegible].

ఉ॥ భాగవతోత్తములు [illegible] ♦ బ్రాహ్మ[illegible] భక్తులు [illegible]
రాగము [illegible] ♦ [illegible]
నాగశయాను [illegible] ♦ [illegible] పవిత్రము [illegible]
బాగుగఁ [illegible] ♦ [illegible]. ౧౨౦

తే॥ వనజనాభుని నామంబు ♦ వర్ణించు, [illegible] ♦ [illegible]
మదనజనకుని [illegible] ♦ [illegible] శ్రీ[illegible] ♦ [illegible]ముండు.

కం॥ మాధవ [illegible] గా, [illegible] ♦ [illegible] నా
సాధుజనుల శ్రీపదరజ, [illegible] ♦ [illegible]. ౧౨౨

కం॥ గౌరీగంగాలక్ష్ములు, [illegible] ♦ [illegible]
[illegible] పావన, [illegible] ♦ [illegible] రాజ్య! ౧౨౩

కం॥ శరణాగతరక్షకుఁడను, [illegible] ♦ [illegible]
డరవిందాక్షు [illegible] ♦ [illegible]. ౧౨౪

తే॥ కేశవ పవిత్రనామ [illegible], [illegible] ♦ [illegible]
గాఢ [illegible] ♦ [illegible]గాఢ.

కం॥ పరభామను గరవాలముఁ, [illegible] ♦ [illegible]
కరణంబులను [illegible] ♦ [illegible]. ౧౨౬

కం॥ ఈవిధమున శ్రీరాముఁడు, [illegible] ♦ [illegible] ప్రియమునన్
దీవనలిచ్చుచు వీర, [illegible] యనిచె ♦ మానిని రాజ్య! ౧౨౭

ఆ॥ శూరులార నాదు ♦ [illegible] దూరం, గంబు [illegible] ♦ గల్గు [illegible]
మొనదు [illegible] ♦ [illegible] ♦ [illegible]యు. ౧౨౮

క॥ అనుటయు వెంట నెభరతుని, తనయుండు బుద్ధి [illegible]వచ్చి ♦ తగ మ్రొక్కుచు రా
ముని కరకంజమువలనన్, గొనియెను వీటకము నృపులు ♦ కొనియాడంగన్. ౧౨౯

వ॥ ఇట్లు తాంబూలంబు గ్రహించి రామచంద్రుంగాంచి యిట్లనియె. ౧౩౦

శా॥ స్వామీ! నా [illegible] ♦ శస్త్రాస్త్రయుక్తుండనై
[illegible] గలుగఁగా ♦ నెన్నంటనే యుండి త
ద్ధామం [illegible] గఁగాఁ ♦ జేదోడువాదోడుఁగా
[illegible] ♦ నేనొక్క కన్నుంచెదన్. ౧౩౧

మ॥ [illegible] మీ ♦ సర్వంసహాచక్రముం
[illegible] గాంచు నూ ♦ [illegible]ంటకే మేము మీ
[illegible] ♦ త్యాదిత్యమర్త్యాళి నో!
[illegible] నే ♦ [illegible]టలాడింపనే. ౧౩౨

వ॥ అనుటయు రాముండు [illegible] లుంగిసి. ౧౩౩

తే॥ వత్స! [illegible] ♦ బాగు బాగు, సంతసించితి నీ స్థైర్య ♦ సంపదలకుఁ
[illegible] ♦ బొందుమనుచుఁ, బవనసంభవుఁ గన్గొని ♦ పలికె నిట్లు॥

శా॥ ఆ[illegible] నా ♦ కై దేవతల్మెచ్చఁగాఁ
దాటంగంటివి [illegible] సముద్రమును నా ♦ తంకంబు లే కందుచేఁ
దాటంగంటి [illegible] సముద్రము [illegible] ♦ త్ప్రాణాత్మజా నే నిరా
ఘాటంబొప్పఁగ రాజ్యసౌఖ్యములు నేఁ ♦ గన్నాఁడ నీయండచేన్. ౧౩౫

మ॥ నిను నిన్నంత నుతింపరా దిపుడు నే ♦ స్వీయుండవే యీట నా
యనుగుం [illegible] నొవ్వకుండఁ దరి సా ♦ హాయ్యంబుఁ గావింపుమా
నిను [illegible]యున్న [illegible] మదిలో ♦ నీ పీభరం బూనుమా
వను [illegible] గ్రితువ్రన్ ♦ సాగింపఁగాఁ జూడుమా. ౧౩౬

శా॥ ఓ సుగ్రీవ గవాక్ష నీల ద్వివిదా ♦ యో జాంబవంతా నలా!
మీ సాహాయ్యముఁ గోరినాఁడ దయతో ♦ మీ రందఱుం గూడి యీ
భూసంచారము సేయఁబోవు వారితో ♦ మోదంబునన్ బొందు సం
[illegible]సంబుఁ గలిగించి స్థైర్యులకు, మో ♦ దంబొప్ప రం [illegible]. ౧౩౭

వ॥ ఇట్లు గజ గవయ గంధమాదన పనస దధిముఖాంగదాది కీశవరులకుం జెప్పి సుమంత్రుం బిలిపించి. ౧౩౮

తే॥ మంత్రివర యిచ్చటన్గల ♦ మనుజపతుల, యందు సవనాశ్వపరిపాల ♦ నార్హు లెవరు
తెలుపుమా సిరిలో నీకుఁ ♦ దెలియునట్టి, వారు లేరుకదా? యనఁ ♦ బలికె నిట్లు. ౧౩౯

క్రొక్క ప్రోగ్రియాల్రితనాల దండకడి యా•లుంచెన్గరంబందు నిం
క్రొక్క ప్రూఁబోడి యలంకరించె నగ ల•త్యుత్కంఠ నబ్జాక్షికిన్. ౩౦౪

క॥ పూచినతంగెడు పోలపున, గాచిన మవ్వంపుమావి • కరణిఁ గనులకున్
జూచుటకు ముచ్చటగు నా, మేచకకచఁగాంచి మదిని • మెచ్చుచు యువతుల్.

ఆ॥ పసిడిపళ్లెరమున • భక్ష్యభోజ్యంబులు, మధురసాన్నముల న•మర్చికుడువఁ
బెట్టునంతఁదృప్తిఁ బెరసి సతీమణి, దయితు నాత్మలోనఁ • దలఁచుటయును. ౩౦౬

చ॥ తలఁచినయంతలో నెదుటఁ • దాపసవర్యుఁడు మోహనాంగుఁడై
నిలచి తదీయ మానసవి • నిశ్చయ మాత్మ నెఱింగి కంకణా
దులు ఘలుఘల్లనన్ మొరయఁ • దోయజనేత్రి కరంబువట్టి తా
మెలపున ముద్దియఁగ్గొలువ • మెల్లగఁజేర్చె విమానరాజమున్. ౩౦౭

వ॥ అంత నవ్విమానంబు చ్యవనమునివతంసుని యనుమతిని గగనపథంబున నడచు
చుండ. ౩౦౮

క॥ నారీజనమధ్యంబున, స్వారాడ్విభవమున నొప్పు • సంయమివరుఁ డా
తారామధ్యస్థుండగు, తారానాథుండువోలెఁ• దద్దయు మెరసెన్. ౩౦౯

సీ॥ గిరులందుఁ జరులందు • గిరికందరములందు, స్ఫటికశిలామయ • స్థలములందు
వనులందు ధునులందు • ఘననికుంజములందు, సురరాణ్ముఖదిగీశ • పురములందు
చైత్రరథమున వై•శ్రంభకమున మధువనమున నందన • వనమునందు
మానసమున సుర•మాన్యవనంబులఁ బుష్పభద్రింబునఁ • బులినములను

ఆ॥ రామఁగూడి మౌని•రాజు తా నత్యంత, సంతసమునఁగ్రీడ • సలుపుచుండ
నిశలువారికపుడు • నిమిషంబులై చనెఁ, జనెఁబగళ్లు కల్ప•సమములగుచు. ౩౧౦

తే॥ సకలభూతల రమ్యదే•శంబులందు, తపసియీరీతిశర్యాతి • తనయతోడ
సురతసౌఖ్యంబులన్ బొంది•సోలుచుండ, నరిగెనూరేడు లరుగు లే• మెఱుఁగఁడతఁడు.

వ॥ అంతటఁ గొంత కాలంబునకు నయ్యింతిమిన్న యంతర్వత్నియై పదియవదగు
మాసంబున సులగ్నంబున నొక్క కన్నెమిన్నఁగనియె. ౩౧౨

ఉ॥ పిమ్మటఁ గొన్ని రోజులకుఁ • బెక్కులుహాయనముల్ గతించుటల్
నెమ్మనమందెఱింగి తన • నెచ్చెలిపూర్ణ మనోరథాఢ్యయై
సమ్మతినుండుటల్ దెలిసి • చయ్యనఁబుష్పకమున్ మరల్చి సౌ
ఖ్యమ్ముల కాస్పదంబయిన • స్వాశ్రమమందువసించి నిష్ఠతోన్. ౩౧౩

చ॥ పరమతపంబొనర్చుచుఁ ద•పస్విశిరోమణి శిష్యకోటికిన్
గరపుచు భక్తిసేయు తన • కాంత సపర్యల కిచ్చ మెచ్చుచున్

సీ॥ ప్రొద్దుపోకకుమున్న ♦ భోజనంబులు సేయ, విచ్చేయుఁడనుచును ♦ వేఁడువారు
వచ్చినవారికి ♦ వెచ్చనినీరు స్నా,నాలు సేయఁగనీయఁ ♦ జాలువారు
స్నాతులుఁగట్టఁగ ♦ సన్నంపు తెలిపట్టు, పుట్టముల్ పీటలఁ ♦ బెట్టువారు
పఙ్తులుతీరిన ♦ వారికి నరిటాకు, విస్తళ్లు వెంటనే ♦ వేయువారు

తే॥ పప్పుఁగూరలు వడియంబు ♦ లప్పడంబు, లావడలు లడ్డులుం గారె♦ లతిరసములు
నేతులుం బెర్గు మొదలైన ♦ నిఖిలవస్తు,వులను వడ్డించువారైరి ♦ పురజనములు.

క॥ ఫలములుఁ బాయసములు మీ,ర్వాలసినయవి బుచ్చుకొనుఁడు ♦ బరితృప్తిఁగనన్
బలుకులుఁ జాల్వద్దనియెడు, పలుకులు వినఁబడుచునుండుఁ♦బగలన్ రేలన్. ౧౫౧

ఉ॥ ఎప్పుడు వంటయింట నొక ♦ యింధనముండదు నిప్పునీరు లే
దన్నపుఁ బర్వతాలుఁ బర♦మాన్నహ్రదంబులుఁ బప్పు ధప్పళాల్
గుప్పలుఁగాఁగ భక్ష్యములుఁ ♦ గూరలరాసులుఁ బ్రొద్దురాకకున్
దప్పకయుండు వాడినను ♦ దగ్గవు వేకువదాఁక నిత్యమున్. ౧౫౨

క॥ త్రిదశులగవిఁ ద్రిదశులమణిఁ, ద్రిదివేశ్వరునడిగి తెచ్చి ♦ త్రిదివనగంబున్
బదిలముగనుంచె రాముఁడు, కొదవయగునె యన్న మెన్ని♦కోటులకిడినన్. ౧౫౩

వ॥ అంత శత్రుఘ్నుండుఁ దల్లికడకుం జని సవినయంబుగ మ్రొక్కి యిట్లనియె. ౧౫౪

శా॥ అమ్మా నేఁ జనుచున్నవాఁడ నిపు డా♦యజ్ఞీయవాహంబుతో
నిమ్మా నాకు ననుజ్ఞ నీ కృప రిపూ♦ర్వీశావళిం ద్రుంతు వే
యిమ్మాశీస్సులఁ దద్బలంబునను నే♦నే తెంతు క్షేమంబునన్
దెమ్మా నా విలు నమ్ములన్ గవచముం ♦ దీవించి నాకీయుమా. ౧౫౫

కం॥ అనుటయు సుమిత్ర పుత్రుం, గని యనెఁ బుష్కలుని నెట్లు♦కనెదో తనయా
యనుపమబలుఁ డతిశూరుఁ డ,గును గాని యతండుఁ జాల ♦ కుఱ్ఱఁడు సుమ్మా.

తే॥ ఇట్టి పుష్కలునితోడ నీ ♦ వేగితేని, నాదుమానసమునకు నా♦నంద మొదవు
వత్స! కాకున్న నేదుఃఖ♦భాజనగుదు, సర్వశుభములు నీకును ♦ సంఘటించు. ౧౫౬

వ॥ అనుటయు శత్రుఘ్నుం డిట్లనియె. ౧౫౭

తే॥ తల్లి నీయాజ్ఞ నాదు నౌ♦దలధరించి, పుష్కలుని నిజధనముగాఁ ♦ బ్రోచువాఁడఁ
గరుణదీవించి ననుబంపు ♦ కొఱఁతయొకటి, కలదె పేరున కనువుగ♦ మెలఁగుదనిన.

వ॥ అప్పుడు సుమిత్ర పాదప్రక్షాళనంబుఁ జేసికొని వార్చి శుచియై వత్సా నిన్నహో
రాత్రంబులు సకలదేవతలు, గ్రహంబులు సర్వకాల సర్వావస్థలయందు రక్షించె
దరుగాక యని యాశీఃపూర్వకంబుగా రక్షయొనర్చి పంప శత్రుఘ్నుండు సకల

మునిజనసంసేవ్యమానుండై దీక్షితుండై యున్న రామభద్రుఁ జూచి నమస్కరించి హయపాలనార్థం బరుగుచున్నవాఁడ శెలవొసంగుమ యను తమ్మునింగాంచి యతం డిట్లనియె. ౧౬౦

తే॥ బాలురఁ బ్రమత్తులును శస్త్ర♦సక్తులును, నమస్కరించు స్త్రీలుఁ జంపఁగాఁ♦దగనివార లనుచుఁ జెప్పఁగ నగి విదే♦హాత్మజాతుఁ, బ్రదక్షిణంబు సేయుచు♦ననిరిట్లు

—♦ లక్ష్మనిధి రామునితో మేలమాడుట ♦—

ఆ॥ దశరథాత్మజాత ♦ ధర్మపరాయణ, యనుజ మనుజులందు ♦ నధికఁగాఁగ శిక్ష సేయు మన్న♦చేసిన నాతఁడు, జేసి పుణ్యశాలి ♦ వెలయఁగాను. ౧౬౨

మ॥ వెతలన్ బెట్టిన గూఢదంతి వికటా ♦ విప్రవరాసంబు నీ పితచంపెన్ బిత్రుసేవనానిరతు నం♦ద్విప్రుని ద్రిలోకైక గ ణ్యాతపుత్రుని స్త్రీవధఁ జేసితీవు ఘనకీ♦ర్తింగాంచితివి సోదరుఁగ నతివనజేసి విరూపిసేర్పడిర నా ♦ హా కోసి ముక్కుం జెవుల్. ౧౬౩

క॥ ఇతఁడన్యుఁడె శత్రుఘ్నుం, డతిబలుఁడును నీదుతమ్ముఁడా నీశిక్షన్ వితథంబుగఁ జేయునె చే, సి తనదుకులధర్మపాలనఁ ♦ జేయునె చెప్పుమా. ౧౬౪

ఆ॥ ఇటుల మేలమాడు ♦ నరిగిరి శ్రీరాముఁడు, ముఖమునందు నగవు ♦ మొలకలెత్త బలికె జలద నినద ♦ పటుభాషణంబుల, మరది వినగ దోగి ♦ వరుల జూచి. ౧౬౫

సీ॥ శాంతులు సుఖదుఃఖ ♦ సములు సంస్కృత్యకులు, పరసంతాపకర ♦ పాయవిదులు వినుఁడు శాస్త్రార్థకో ♦ విదులు ధనుర్ధరుల్, పిడుగువంటి వారికి ♦ విశదమగును. భండన వార్తభ ♦ వాద్భృశులకు నగో, చరముత్ప్రథ ప్రవి♦నరములఁ బ రోపతాపనులఁ బ♦రోపకారులు సృపుల్, మదియఁ జేయుటకగు ♦ నెడరుఁగాంచి

తే॥ అనుచరం దముండు లక్ష్మ♦ణాగ్రజుండు, బలుక సందరు నవ్విరి ♦ కలకలమ్ముఁ దంతసత్వంబు విడవఁగా ♦ నాడపప్పుఁ, డశ్వముఁ నుఁ జేరనిమురుచు♦ననియెనిట్లు.

క॥ తురఁగమ యాగార్థము దిన, కరకులతిలకుండు విజయ♦కాంక్ష విడిచె నిట్ ధరణీతలమంతయు వ♦త్సరము తగన్ దిరిగి మరల♦నరుగుమ గమ్యా. ౧౬౭

వ॥ అంతనాతురంగంబు సకలశస్త్రాస్త్రకోవిదులగు ధనుర్ధరులు చతురంగబలములతోఁ, వెంటనరుదేర మరుద్వేగంబునఁ దూర్పుగా నడపందొడంగె, నప్పుడు ! వాత్స్యాయన మునీంద్రా యేమి సెప్పుదు నాకీభూభారంబు భరించుటకు మిక్కిలి భరం బయ్యె నప్పుడు. ౧౬౮

క॥ విమలంబులయ్యె దిక్కులు ♦ క్షమనోభవ వహించె వీచెఁ ♦ గరుసలి యనుకూ లముఁగాఁగ దక్షిణంపు భు♦జముఁగన్నును నదరెఁ బొంపు♦శత్రుఘ్ను నకున్. ౧౬౯

తే॥ ఇట్లుజయచిహ్నములఁజూచి ◆ హృదయమందు
బొంగెలక్ష్మణునినుజుండు ◆ వోవుచుండఁ
నపుడుఁ బుష్కలుఁడాత్మ గే◆హమున కేగి
ప్రియసింజూచి పలికెనుఁ ◆ బ్రియముగదుర. ౧౭౦

తే॥ రామచంద్రునియాజ్ఞ శి◆రమునఁ దాల్చి, వీతిఁబాలనమునకునై ◆ పిన్న తండ్రి
తోడరథ మెక్కి పోవుచు◆న్నాఁడఁగాన, నుడిగి సంతాప మేఁజెప్పు ◆ నుడులవినుము.

క॥ అత్తలయానతి మీరకు, పత్తలు భుజియించు పిదప ◆ నాహారముఁ గొ
న్మత్తల పాటొందక త,చ్చిత్తముఁ గనిపెట్టి సేవ ◆ సేయుము తరుణీ. ౧౭౨

క॥ లోపాముద్రాది సతీ, శ్రీపాదంబులను భక్తి ◆ సేవింపు మొగిఁన్
గాపాడుము దీనులనెపు, డేపగిదిఁన్ జేయవలదు ◆ హేళన మెవరిఁన్. ౧౭౩

ఆ॥ ఇటులఁ బల్కుదయితు ◆ నీక్షించి తత్పత్ని. మొగమునందు నగవు◆ మొలకలెత్త
గద్గదస్వరంబు ◆ గదురఁ బేయుసి సిగ్గు, పెనగొనంగఁ బల్కె ◆వినయమునను. ౧౭౪

చ॥ పవనతురంగ మేమరక◆జాణతనానఁ జరింపుచుండు డా
హవమున శత్రుమండల జ◆యంబును బొందుడుఁ బిన్నతండ్రియా
లనణవిరోధియానతిఁ ద◆లం ధరియింపుడు నీదుదాసి నన్
బవరమునందుఁ దప్ప తమ◆స్వాంతమునందుఁ దలంచుఁడెప్పుడున్. ౧౭౫

ఉ॥ చెప్పెడిదేమి న న్మదినిఁ జేర్చితి రేని రణాంగణంబునన్
దప్పకవచ్చు నోటమి మ◆నంబున నుంచుడు నాదుమాట యిం
కెప్పుడు నాథ నాహృదయ ◆ మెందునఁజేరదు నిన్నెకాని మీ
రొప్పినరీతి నత్తలకు ◆ సేవలొనర్చెద భక్తిమీరగన్. ౧౭౬

క॥ ఏరాలులం దరిది రణ,భీరువుసతి యాతఁడొక్క ◆ వీరుఁడెయనుచున్
గేరడములు పల్కుచుననుఁ, గూరిచి చప్పటులుఁ గొట్ట◆కుండ మెలఁగుడీ. ౧౭౭

సీ॥ ఆయోధనములకు ◆ సందటికన్ననీ, వేపునముందుగ ◆ నేగవలయు
నేగిశాత్రవ సేన◆లెల్లఁ జెద్పడునట్లు, చెలఁగి జ్యాఘోషంబు ◆ సేయవలయుఁ
జేసి తీక్ష్ణశరాళిఁ ◆ జెండాడివైరులఁ, గుంభినిఁజాలఁ బే◆ర్కొనఁగవలయు
గొని నినుఁ గనువారి ◆ గుండెలలో దిగుల్, గల్గునట్టుల మెల◆గంగవలయు
తే॥ మెలఁగి రిపువిజయుండవై ◆ మెరయ వలయు,
మెరసి మీవంశనృపులను ◆ మించవలయు
మించిదిక్కుల సత్కీర్తి ◆ నించవలయు
నించిక్షేమాన గృహమరు ◆ డెంచవలయు. ౧౭౮

చ॥ మదరిపుహృద్వి భేదన స♦ముద్ధవిరావము నీశరాసనం
బిడె రిపుకంఠలుంఠన కృ ♦ దివ్యధిపూరిత బాణధి ద్వయం
బదిగొ నిజచ్ఛవిప్రమథి ♦ తాంధతమోపరిజ వజ్రసత్తను
చ్ఛదమదిగో కిరీటముల ♦ సన్మణిదీప్తమిదే ధరింపుడీ. ౧౭౯

ఆ॥ ఇటుల బల్కి నింతి ♦ నీక్షించి ప్రేమచే, మోదవార్ధిలోన ♦ మునిఁగి భండ
నప్రచండుఁ డరివి ♦ నాశనుండ తధీరుఁ, డైన భరతసూతి ♦ యసియెనిట్లు. ౧౮౦

ఆ॥ చెప్పినట్లు నీవు ♦ చేసెద సర్వంబుఁ, జెప్పఁదగిన నుడులఁ ♦ జెప్పివీర
పుత్రివైతివింకఁ ♦ బొలతిరో! వినుమీర, పత్నివగుట నిజము ♦ భయమువలదు. ౧౮౧

క॥ అన గాంతిమతియుస్మేరా, ♦ ననయై ధనురాది సాధ♦నము లందియర్
గొనిధరియింపుచునవి మో,హనగాత్రుఁడు మెఱసె శంబ ♦ రారివిధమునన్.

క॥ అంతటఁ గాంతి మతీసతి, కాంతుఁడు సను దేరఁజూచి గళదశ్రుప్రస్రా
స్వాంతంబెఱయఁగ స్వకుచో, ♦ పాంతంబునఁ జేర్చి చేసె ♦ నాలింగనమున్. ౧౮౩

వ॥ పుష్కలుఁడును గాఢాలింగనంబొనరించి యిట్లనియె. ౧౮౪

ఆ॥ వీరపుత్రివిట్టి ♦ విధమున వందుర, నగునె క్షత్రధర్మ ♦ మదియకాద
యెరుఁగవేయటంచు ♦ నెద నుమ్మలిక మాన్పి, నిల్పిచనియెఁదండ్రి♦నిలయమునకు.

వ॥ ఇట్లేగి.

తే॥ తల్లిదండ్రులపాద ప♦ద్మముల కెరఁగి, వారియాశీర్వచనముల ♦ వారియాజ్ఞ
నొంది తురగంబుతోఁ బోవు ♦ చున్నపిన్న, తండ్రిఁ జేరంగఁ జనె భర♦త ప్రసూతి.

వ॥ అంతసకలవిద్యా విశారదుండును, నన్వర్థాభిధేయుండును, రామభద్రుని ముఖ్యామాత్యుండును, మతివిజితబృహస్పతియగు సుమతియు, శత్రుఘ్నుండును, నయజితనలుండగుఁ బుష్కలుండును మొదలగు యోధాగ్రగణ్యులతో నశ్వరంగంబు క్రమంబునఁ బాంచాలకురూత్తరకురు దశార్ణ విశాలాది దేశంబులకు బోవుచుండ నక్కడక్కడ రాజన్యులు భయభక్తులు మనంబులఁ బొదల రథ గజ తురఁగాది ధన కనక వస్తువాహనంబులతో సరుదెంచి శత్రుఘ్నుం గాంచి యయ్యా త్రిలోకకంటక దశకంఠ కంఠలుంఠన దక్షుండగు రఘువీరుని యజ్ఞీయాశ్వంబిది. దీనింబట్టువారుంగలరే? యీయఖిలసంపదలు నీరాజ్యంబులు మీయవి. మేము మా రాఘవేంద్రుని దాసులమని తాము తెచ్చిన సర్వస్వంబొసంగ నవి బహుమానంబుగఁ గైకొని మీరు మా రామభద్రుని యాగంబునకు దయసేయవలయుననియు, యిది రాముని యాజ్ఞయనియు నని వారిం దోడ్కొని పోవుచుండ నశ్వరంగం బహిచ్ఛత్ర పురప్రాంతంబుఁ జేరె.

— ♦ సుమతుని చరిత్రము ♦ —

క॥ ఆపురము జయశ్రీలకుఁ, గాపుర మఖిలోప భోగ ♦ కామంబులకా
గోపురము నీతివిదులకుఁ, గాపురమన్నిటికి ద్వార ♦ కాపురము జుమా. ౧౮౯

సీ॥ వర్ణాశ్రమాచార ♦ వర్తనులు స్వధర్మ, చారులైనట్టి స♦జ్జనులుఁగల్గి
రాధేయ శిబి మయూ ♦ ర ధ్వజులకునైనఁ, దరిపనుఁ బుట్టించు దా♦తలునుఁగల్గి
ధవుని కన్నను వేరు ♦ దైవంబు లేడని, పతిని సేవించెడి ♦ సతులుఁగల్గి
గానాభినయనాట్య ♦ కళలందు రంభోర్వ, శులను మెప్పించు వే♦శ్యలునుఁగల్గి
తే॥ ఎపుడుఁ దృణజలకాష్ఠ స♦మృద్ధిగల్గి, పాడిపంటలు నఖిల సం♦పదలుగల్గి
వెండి బంగరు రాసులు ♦ నిండఁగల్గి, యొప్పు నప్పుర మొప్పుల ♦ కుప్పయగుచు.

ఉ॥ శ్రీలఁ జెలంగుచుండు పురి ♦ చెంతను నొక్కవనంబు తింత్రిణీ
సాల తమాలమాల సుర ♦ సాల విశాల రసాలతాల కు
ద్దాల పటీర నారికెడ ♦ దాడిమ మన్మథ నక్తమాల హిం
తాల జటాంశు మత్కుల వి♦దారి ముఖద్రుమ రాజితంబునై. ౧౯౦

క॥ మల్లీ ద్రాక్షైలా శ్రీ, వల్లీబంధూకనాగ ♦ వల్ల్యాది లతా
వేల్లిత తరుమండంబై, సల్లలితంబైనదాని ♦ సౌమిత్రికనెన్. ౧౯౨

ఉ॥ ఆవన మధ్యసీమ నవ ♦ నాశ్వముచేర నమిత్రహంత యా
పావని ముఖ్య సర్వ పరి ♦ వారముతోఁ జనికాంచె దంతి దం
తావళి నిర్మితారరుల ♦ కాస్పదమా విబుధాలయంబు నే
యావల కేగ ద్రొబ్బు శిఖ♦రాగ్రమునా విబుధాలయంబుఁదాన్. ౧౯౩

ఆ॥ చూచిచూచి దాని♦సొబగంతయునుఁదల, యూచియూచిమంత్రిఁ♦ జూచియనియె
నీ సురాలయంబు ♦ నెవరు నిర్మించినా, రీవనంబు నగర ♦ మెవరిదయ్య. ౧౯౪

క॥ ఈ దేవాలయపందం, బే దేశంబునను జూడ ♦ నిదిరత్నమయం
బే దేవత కలదిందు న, నాదరమగుచుండె దీని♦నంతయువినఁగన్. ౧౯౫

వ॥ అనుటయు సుమతియిట్లనియె. ౧౯౬

సీ॥ శత్రుసూదనవిను ♦ సావధానంబుగ, వినుపింతునీకు నీ♦విధము దెలియ
సుమదాభిధేయుఁడౌ ♦ క్షోణీంద్రుఁడీ యహి,చ్ఛత్రాఖ్యపురికి నీ♦శ్వరుఁడితండు
కట్టించియీగుడి ♦ కామితార్థప్రదా,యిని పాపహంత్రి భు♦వనపవిత్రిఁ
గామాక్షిఁ బ్రతిష్ఠఁ ♦ గావించెనిందు నా,శర్వాణిదర్శించి ♦ చనుమునీకుఁ
తే॥ గార్యసంసిద్ధికల్గును ♦ గల్గువిజయ, మనఁగ శత్రుఘ్నుఁడనె సుమ♦దాభిధాను
డెవ్వఁడెట్టితపంబుచే♦నిలకులోక, మాతఁడేఁ గల్గె నంతయు♦మంత్రిచెపుమ.

వ॥ అనిన నయ్యమాత్యశేఖరుం డిట్లనియె. ౧౯౮

మ॥ నతవైరిక్షితిపాల యీ సుమదభూ♦నాథుం డమితౌఘ సం
హతపుత్రానుజ భృత్యుఁడై సిరులు వా♦యన్ హేమకూటంబునం
దతిపుణ్యస్థలిఁ జేరిచేసెను స్వనా♦సాగ్రస్థదృక్కుండు శి
క్షితసర్వేంద్రియుఁడై తపంబు దృఢశ♦క్తిన్నిల్చి యొక్కంఘ్రిపై. ౧౯౯

సీ॥ ఈరీతినిష్ఠమూ♦డేండ్లు మూఁడేడు లెం,డిసయాకులే యేరి♦దినుచు మఱియుఁ
బవనజలంబులు ♦ భక్షించి మూఁడేసు,లేమియు, దినక మూ♦డేండ్లు శీత
కాలమందున నీట♦ఘనవర్ష ధారలఁ, బైటగ్రీష్మంబునఁ ♦ బంచవీతి
హోతృలమధ్యఁ దా♦రాతృలఁబవలుల, నిల్చికామాక్షిని ♦ నిల్పిమదిని
తే॥ నేరికి నలవికానట్టి ♦ ఘోరతపము, సల్పుచుండఁగనింద్రుండు సంశయించి
యఖిలపరివారయుతు మారు♦సంపె వెంటఁ,బంపె రంభోర్వశులమహా♦సాయనిదుల.

శా॥ కామాదుల్ సురకాంతలెంతయుఁ బడం ♦ గారానిపాట్లన్ని యో
సామంబొప్పగఁ బట్టుపట్టి పడి యే ♦ చందాననాగ్నిర రా
ణ్ణీమంబుం జెడఁ గొట్టలేకయికహా ♦ నింగొందు మంచేగి యో
సామీంయూర్వులఁ జేరినా మతనిచే ♦ శాపంబుల న్బొందరన్. ౨౦౧

తే॥ అనుచుఁ దెల్పినవిని త్రిది ♦ వాధినేత, మదినిభయవిస్మయంబులుఁ♦ బొదలనుండె
నంతనిక్కడ సుమదుఁడ ♦ త్యంతభక్తి, నితరమెరుఁగక దేవి ధ్యా♦నింపుచుండె.

క॥ అంత ననంతాధిపుని ని ♦ రంతరభక్తికిని శంభు ♦ రాణికడునిజ
స్వాంతమున సంతసింపుచుఁ♦ జెంతం బ్రత్యక్షమయ్యె♦ స్మితముఖియగుచున్. ౨౦౩

మత్తకోకిల॥ పావనాకృతిసారసాంకుశ ♦ పాశబాణధనుర్ధరన్
దేవరాజముఖామరార్చిత ♦ దివ్యపాద సరోరుహన్
బావితాఖిల లోకభంజిత ♦ పాపపంచముఖాధ్య నా
దేవిఁగన్గొని భూవరుండు త♦దీయపాదములన్బడెన్. ౨౦౪

క॥ పులకిత తనుఁడై కన్నుల, జలజలరా లొత్తద బాష్ప♦జలములను బడం
బులుఁగడుగుచుండ నెత్తెన్, మెలమెలగా దేవినృపుని♦మేను నిమురుచున్. ౨౦౫

వ॥ అంత సుమదుండు ముకుళిత కర కమలుండై నిల్చియిట్లని నుతియించె. ౨౦౬

సీ॥ జయదేవి! జయ విధి ♦ శంకరాది సురేంద్ర, సంసేవ్యపదసరో ♦ జాతయుగళ!
జయశ్రీమహాదేవి! ♦ జయచతుర్దశలోక, సృష్టిస్థితివినాశ ♦ హేతుభూత!
జయదుష్టభంజని! ♦ జయపదధ్యానాను, రక్తభక్తేప్సితా♦ర్థప్రదాత్రి!
జయశాంభవి భవాని ♦ జయశంభు పాదాంబు, జ మరందనా స్వాద ♦ చంచరీక

తే॥ తల్లి నీశక్తిచేఁ గదా ♦ తపనుఁడు బృథి, వీ రసంబెల్ల గ్రహియించి ♦ విడువఁగ్రాగ
వహ్ని యుష్ణత్పరితాపంబు ♦ వలననిండి, యంతటజనంబుల సుఖంబు ♦ నందఁజేసె.

తే॥ అంబ లోకైకపావని ♦ వాది విద్య, వీవు విష్ణు మహామాయ ♦ వీవు సర్వ
జగము లుదరంబులోనింపఁ ♦ జాలుదీవు, జగములం దంతటను నుండఁ♦జాలుదీవు.

శా॥ తల్లీ నీవలనన్ సరోజభవ గో♦త్రధ్వంసి ముఖ్యామరుల్
గొల్లల్గాఁగ సమస్తవైభవములన్ ♦ గొంచున్న వార్గాదె నా
యుల్లంబందలి కోర్కెఁదీర్ప సమయం♦ బో దేవి నీసత్కృపన్
వెల్లు ల్గా నిఁకనాదుపైఁ బఱపుమా ♦ భేదంబుగాఁ జూడకే. ౨౦౯

వ॥ నిరంతర నిరశన తపశ్చరణ కృశాంగుండగు నరపుంగవుండు నిటలతట ఘటిత కర
పుటుండై యిటుల నుతింపుచుండ నద్దేవి సంతసించి వత్సా! నీ యభీష్టం బడుగు
మిచ్చెద నన సుమదుం డిట్లనియె. ౨౧౦

శా॥ అమ్మా!దుర్ హృదయపరిభంజన కృద♦త్యంత పరితాపంబు నా
కిమ్మా నాదగు రాజ్యలక్ష్మి రథమ♦త్తే భాశ్వయూథంబుతో
నిమ్మా నాదు పురోపకంఠ వన మం♦దెప్డుండి త్వద్దర్శనం
బిమ్మా జన్మవినాశ ముక్తిదయ నా ♦ కిమ్మా జగత్పాలినీ! ౨౧౧

వ॥ అనిన నా కామాక్షి యిట్లనియె. ౨౧౨

సీ॥ విగతకంటకరాజ్య ♦ విభవముఁగొను మహీ, లా రత్నజుష్టప♦దారవింద
యుగళుఁడవగు మీఁక ♦ నోటమి రిపులచేఁ, గలుగ దెన్నఁడు ముందుఁ♦గలుగుయశము
వినిపింతు నొక్కటి ♦ విపులేశవినుము శ్రీ,రామచంద్రుఁడు దుష్ట♦రావణాది
సురవైరులను ద్రుంచి ♦ తురగమేధము సేయు, శత్రుఘ్నుఁడరుదెంచు♦సప్తితోడ
గీ॥ నపుడు సర్వధనంబు రా♦జ్యంబుతోడ, నతనికర్పించి చతురంగ ♦ యుతుఁడవగుచు
హాయముతో నేగి శత్రుఘ్ను ♦ ననుసరించి, తిరిగి తుదకల్ల సాకేత♦పురముఁజేరి.

ఉ॥ అందు మునీంద్రసేవితుని ♦ నధ్వరదీక్షితు రామరూప గో
విందునిఁగాంచి తత్పదర♦వింద సమర్చనఁజేసి యోగిరా
డ్బృందములందరాని పద♦వి న్గొనుమంతకు భూమినాథ! నే
నుందు భవత్పురీపరిస♦రోర్విని భక్తజనేష్టదాయినై. ౨౧౪

మ॥ ధరణీశుం జగదంబవల్కి యిటు లం♦తర్ధాన మొందన్ ధను
ర్ధరుఁడై యా సుమదుండు వైరినృపదో♦ర్దర్పంబు మాయించి యం
దఱు మేల్మేలనఁ బ్రాజ్యరాజ్యరమచే♦త న్పెంపువాటించి శ్రీ
కరుఁడై చేసెఁ బ్రతిష్ఠ మెచ్చ బుధులా ♦ కామాక్షినీ కోవెలన్. ౨౧౫

క॥ పాయక నెల్లప్డు మహా,మాయను బూజించుకతన ♦ మాఫ్రునుఁబట్టక్
రాయఁడు రాడపరులకు న,జేయుఁడు వీరాతివీర ♦ సేవితుఁ డయ్యెక్. ౨౧౬

తే॥ రామచంద్రుని మహిమ త♦త్ప్రభవంబు, విన్న వాఁడౌట నీవిప్డు ♦ వీతితోడ
వచ్చుటయు విని యెదురుగ ♦ వచ్చినతఁడు, సర్వవైభవములతోడ♦ శత్రుదమన!

క॥ అని తెలుపఁగ నోవాత్స్య, యన విని డెందమున సద్భ♦ తానందంబుల్
బెనఁగొన శత్రుఘ్నుఁడు సుమ,దుని మేల్మేలనుచుఁ బొగడెఁ ♦ దోరముగాఁగక్.

వ॥ అంత నక్కడ సుమదుండు. ౨౧౯

సీ॥ అక్కజంబుగ వేద♦ఋక్కుల నాశీస్సు, లొనరించు బాడబు ♦ లొక్కవంక
శస్త్రాస్త్రధారులై ♦ సమరంబులందుఁ బెం,పెక్కినరాజు లిం♦కొక్క చక్కి
సంచుల రత్నపు ♦ సరుకులుఁగలయట్టి, యూరుజ వితతి మ♦ఱొక్కచోట
దేవతాభక్తి భూ♦దేవతాభక్తిచే, నొప్పు పాదజులు వే♦రొక్క క్రేవ

తే॥ కొలువఁ బేరోలగంబునఁ ♦ గొలువుఁదీర్చి, యుండుతరి వచ్చి సేవకుఁ♦డొక్కఁడయ్య
వచ్చె ముందొక్కజన్నంపు ♦ వారువంబు, వచ్చెఁబతి వెంట సేనతో♦ వనికి నెవఁడొ.

వ॥ అనుటయు సుమదుండు వెరవరియగు నొక్కసేవకుంబిలచి సత్వరంబుగ నీవేగి యావృత్తాంతంబు సర్వంబును నెఱింగి రమ్మన నాతం డటేగి యంతయునుం దెలిసి వచ్చి యిట్లనియె. ౨౨౧

మ॥ మనుజాధీశ్వర! సర్వదేవనరస♦మ్మాన్యుండు శ్రీరామచం
ద్రునియజ్ఞీయహయావతంసమది శ♦త్రుఘ్నుండు వాతూల నం
దనలక్ష్మీనిధి పుష్కలాదికబలుల్ ♦ తన్గొల్వ వెన్వెంట వ
చ్చినవాఁడందఱునున్న వారు పవన ♦ శ్రీఁజూచుచో నందునక్.

వ॥ అనిన సుమదుండు మంత్రులంగని యిట్లనియె. ౨౨౩

ఉ॥ ఎన్నఁడుసేయుజన్నము ది♦నేశకులాభరణుండు రాఘవుం
డెన్నఁడువచ్చుఁదత్తురగ♦మెన్నఁడువచ్చు సుమిత్రపట్టి యిం
కెన్నఁడునాకు ముక్తి ల♦భియించు నటంచు మనంబులోన నే
నెను చునుండ నేఁటికి ల♦భించెఁ గృతార్థతనొందజన్మముక్. ౨౨౪

ఆ॥ మంత్రులార నేఁడు♦మనమందఱము సర్వ, ధనముఁ గొంచునతని♦దర్శనమున
కరుగవలయులెండు ♦ పురకన్యలటకుఁ హై, సేసి వచ్చునట్లు ♦ చెప్పవలయు. ౨౨౫

సీ॥ అనుటయువిని మంత్రు♦లావార్తఁ దెలుప సా,మంతులు పౌరులు♦నంతిపురపు
జనముఁగన్నెలు రథ♦శకటుభతురగము, లెక్కరా వెంటఁ దా♦నేగి విభుఁడు

శత్రుఘ్నుఁగని మ్రొక్కి • చాలకాలమునుంచి, నీరాకఁగోరుదు • నేటికబ్బె
జన్మసాఫల్యంబు • సమకూరె నారామ,భద్రునిఁగాంచు స • ద్భాగ్యమొదవె.

తే॥ ఇవియరథములుఁదురగంబు • లేనుఁగులును, నివియ నాయెల్లసిరులునీ • యదియరాజ్య
మంతయునునీదెయనుచు స • మర్పణంబు,సేయ శత్రుఘ్నుఁడనె నృపుఁ • జేరఁదీసి.

క॥ ధన్యుఁడవైతివి యో! రా,జన్యవరా! భక్తిఁగొల్చి • జగదంబను నే
ధన్యుఁడనైతిని గనిసా,మాన్యుఁడవా నీవుమాకు • మాన్యుఁడవనఘా! ౨౨౯

తే॥ అనుచునాలింగనముసేయ • హర్షవార్ధి, మునిఁగి సుమదుండుఁజేతులు,మోడ్చిమీర
లందఱురుదెంచి నాదుగే • హనగరములఁ, బావనంబులుసేయుఁడో • భవ్యులార.

సీ॥ అనియహిచ్ఛత్రపు • రాధినాథుఁడులక్ష్మ, ణానుజుసితకరి • నధివసింపఁ
జేసిపుష్కలముఖ్య • క్షితిపతులగ జాశ్వ, రథములనెక్క నే • ర్పాటొనర్చి
తానొక్కతురగంబు • పైనెక్కి యాశ్వీక, సమితితోముందర • జనుచునుండ
భేరికాదులుకడు • భోరుకల్గుచునుండ, నింతులుహారతు • లిచ్చుచుండ

తే॥ ఇరుకెలంకులనేన్గుల • నెక్కికన్నె, లెల్లలాజలుముత్తెముల్ • జల్లుచుండ
నెలమిమాగధులెదుర స • తింపుచుండ, సుందరులుమేడలందుండి • చూచుచుండ.

తే॥ సౌధముల తీరు గోడల • సౌరు గోపు,రంబుదిగఁద్రొక్కునాగోపు • రములశౌరుఁ
జూచితెగయూరుచునుఁదల • యూచుచరిగి,రాఘవునిసోదరుడుఁజేరె • రాజగృహము

కం॥ అంతట సుమదుండు నిజ,స్వాంతమునను బొంగుచర్ఘ్య • పాద్యాదులచే
నెంతయుభయభక్తుల లవ, ణాంతకుభూభుజులతోడ • నర్చించియొగిన్. ౨౩౧

తే॥ అందఱికి విందులొనరించి • చందనం బ,లంది విడెములొసంగియా • నందుఁడగుచు
మందిరారామ ముఖ్యసం • పదల నాజ, నందనజ్యేష్ఠునకు న • ర్పణ మొనర్చి. ౨౩౨

ఉ॥ క్షేమమెరామభద్రునకుఁ • జెప్పుమయీమహనీయులందఱా
రామునియాననాబ్జము ని • రంతరమక్షిపుటంబులన్గదుర్
చ్రేగుడిద్రావుపుణ్యుఁలిక • వీరశిరోమణి భక్తపోషునా
స్వామినిజూచుభాగ్య మరి • భంజన యెప్పుడునాకుఁగల్గెడిన్. ౨౩౩

వ॥ మున్ను కామాక్షి దయార్ద్రహృదయయై యొసంగిన ధనకనక వాహనాది వస్తుజా
తం బంతయుం గృతార్థతనొందె నాజన్మంబు పావనంబయ్యె, సకుటుంబముగావచ్చి
శ్రీరాముని దర్శించి కృతార్థతనొందఁగోరెద ననుటయు శత్రుఘ్నుండు సంత
సించి రామచంద్రుగుణాభి వర్ణనంబు సేయుచు నచ్చటఁ ద్రిరాత్రంబధివసించి
ప్రయాణోన్ముఖుండగుట యెఱింగి సుమదుండు బుత్రునియందు రాజ్యభారంబొసంగి

శత్రుఘ్నపుష్కలుల యనుమతంబున సైనికుల కెల్లరకు నమూల్యాంబరాభరణా
దులొసంగి చతురంగబలయుతుండై వెడలెనంత సవనతురంగంబు. ౨౩౪

తే॥ వాహినుల్ తత్పతుల్ వెంట • వచ్చుచుండ, నఖిలనదులఁ బురంబుల • నధిగమించి
చనిపయోష్ణీమహాపగా • సవిధభూము, లందు మెలఁగఁ గాఁగాంచుచు • నచటిమునులు.

క॥ హరి హరిమేధ హయంబిది, హరి వెంటన్వచ్చువారు • హరిభక్తులె యీ
హరిఁబట్టంగల ధీరుం, డరయఁగ నీ త్రిభువనంబు • లందునఁ గలఁడే. ౨౩౬

తే॥ అనుచునీరీతిఁ బెనుబత్తి • నచ్చటచట, నుడువుచుండెడి మానుల • నుడులవినుచు
మోదమునదాశరథి కేలు • మోడ్పులిడుచు, సవనతురగంబు వెను వెంటఁ • జనుచుముందు.

—• చ్యవనముని చరిత్రము •—

సీ॥ అవిరతశ్రుతి మహా • రవసదాశ్రవణ నిర్మథితమానుషచయా • మంగళంబు
వీతిహోత్రార్పిత • హవిర్ధూమప, విత్రీకృతాశేష • విష్ణుపదము
ప్రతిసునాసీర వి • రచితాగణిత మహా, క్రతుయూపజాలవి • భ్రాజితంబు
కుంభసమోధస్క • గోచరణోద్ధర, జఃపావనీకృత • క్ష్మాతలంబు

తే॥ ఆగమధ్వని ముఖరితా • శాంతరంబు, సర్వదాపుష్పఫల లస • చ్ఛాఖియుతము
వికచరాజీవయుత సరో • విలసితంబు, నైన పుణ్యాశ్రమముఁ గాంచి • హర్షమునను.

మ॥ సుమతీ యెవ్వరియాశ్రమంబిది కనన్ • జోద్యంబుఁదోచె న్గురం
గమ వ్యాఘ్రంబులు గూఢపాన్నకులముల్ • గంధేభసింహంబులుఁ
దమలోఁ బ్రేమ మడిమీర మార్కొనెడు రం • ధ్రాద్రివ్యాఖ్యాఘుల్ బిడా
లములన్ జేరి విహారముల్ సలుపు నీ • లాగెంతయో వింతయా. ౨౩౭

తే॥ లేళ్లునీవారముల భీతి • లేక మెసవు, చుండె మునివారములుచూచు • చుండె రాద
రంబుదళుకొత్తనివి యీయాజ • గంబునందు, నెందుఁగననిందునున్న వా • రెవరు చెపుమ.

వ॥ అనిన మంత్రి యిట్లనియె. ౨౪౦

సీ॥ ఆశ్వనేయులకునే • యమివర్యుఁడధ్వర, భాగంబుఁగల్పించి • పరగనిచ్చె
స్వాయంభువుని యజ్ఞ • సమయమందేమాని, నగవైరిదురభిమా • నంబడంచెఁ
దెలిపివేదంబులం • తేవాసులకునే త, పస్వివారిదనంత • వారిఁజేసె
సత్ప్రభావంబుచే • స్వప్రభావంబుచే, సేవ్రితియందటి • నెలమిమించె

తే॥ నట్టిపావనమూర్తి బు • ధానువర్తి, సాధునుతకీర్తి తాపస • చక్రవర్తి
యనఘుఁడు దయాళుఁ డాశ్రితా • వనుఁడు ఘనుఁడు, జ్యవనుఁ డిందఘశైలదు • శ్చ్యవనుఁ డుండు. ౨౪౧

క॥ ఈ మునివరు సామర్థ్యం, బీమునిసుతపఃప్రభావ ♦ మే లోకమునం
దే మునికైనఁ గలదే, యేమనుదుఁ వేదమూర్తి ♦ యేయతఁ డధిపా! ౨౪౩

వ॥ అనుటయు శతృఘ్నుం డమాత్యుంగని యిట్లనియె. ౨౪౪

చ॥ సవనపు భాగమీయ నెటు ♦ చాలెనుదసుర్లకెల్ల రెంచనా
చ్యవనమునీంద్రుఁడేల బల♦శాసను గర్వమడంచె నా ఘనుం
డెవని తనూభవుం డెచట ♦ నెట్టి తపంబొనరించె నంతయుఁ
వివరముఁగాఁగఁ దెల్పుమనఁ ♦ బెగ్గడ యిట్లని చెప్పె సర్వముఁ. ౨౪౫

సీ॥ బ్రహ్మవంశంబునఁ ♦ బ్రభవించె భృగుఁడను, ప్రఖ్యాతి కల ముని♦వరుఁ డొకప్పు
డతఁ డడవికి సమి♦దాహరణార్థమై, సాయంబుననుబోవ ♦ సమయమెఱిఁగి
సవనవిధ్వంసంబు ♦ సలుపంగ మదినెంచి, దముఁడను రాక్షసా♦ధముఁడు బలుఁడు
వచ్చి యెక్కడముని♦బంధుఁడాతని పత్ని, యెక్కడెక్కడయని ♦ వెక్కసముగఁ
తే॥ బలుకుచతిరోషమునమండి♦పడుచు మరల, మరల నిటువల్కఁగోపంబు♦మదినెఱింగి
భయమునొందుచునిదెముని♦పత్నియనుచు,హస్తసంజ్ఞనుఁగావించె♦హవ్యవహుఁడు.

తే॥ అంత నా రక్కసుండు దు♦రంతచింత, స్వాంతమందునఁబొందుచు ♦ నడలు దాని
వెరపునఁ గురరివడువున ♦ మొరగుదానిఁ, గావవే? నాధయని యేడ్చు♦గర్భవతిని.

క॥ తన వాక్యపరిహారంబుల, ననదయగుచుఁ బొగులుసాధ్వి♦నదలింపుచు వే
కొనిపోవుచుండ భయమున, మునిసతిగర్భస్థశిశువు ♦ భూమిఁ బడియెఁ. ౨౪౭

వ॥ ఇట్లు వడి జ్వాలనుండువోలెఁ బ్రజ్వాలన్నేత్రుండై యిట్లనియె. ౨౪౯

ఉ॥ సచ్చరితఁ మదంబను ని♦శాచర యెత్తుకపోవుచుంటివా?
చిచ్చొడిఁగట్టినాఁడవుర ♦ ఛీ! యెటుపోయెదు పోవనిత్తునే
యిచ్చటఁ జావవ్రాసె విధి ♦ యెల్లరుఁజూడఁగఁ బోకుపోకుమీ
నిచ్చలుమెచ్చ దేవతలు ♦ నిల్వునభస్మము గమ్ము దుర్మతీ. ౨౫౦

ఆ॥ బాలుఁడిట్టులనుచు ♦ బల్కఁగ దముఁడు వే,భగ్గుమనుచుమండి♦భస్మమయ్యె
నంత నెత్తుకొనుచు ♦ నాబాలుమునిపత్ని,యాశ్రమంబు సేరె ♦ హర్ష మునను. ౨౫౧

ఉ॥ అంతభృగుండువచ్చి విధ♦మంతయు శిష్యులచే నెఱింగి యీ
వంతకు నెల్లఁగారణము ♦ వహ్నియయంచుఁ గలంగి రోషయు
క్స్వాంతతసర్వభక్షకుఁడ♦వౌచుమెలంగుము వీతిహోత్ర! నీ
వింతటనుంచి దుర్మద దు♦రీక్షణసూచకయంచుఁ దిట్టినఁ. ౨౫౨

మ॥ అనలుండిట్లనె మౌళిమౌనివరపా♦దాబ్జంబులఁ జేర్చియో
యనఘా యిట్లుశపింపఁబాడియె యమ♦ర్త్యారాతిభీతిఁ న్మృషో

క్తినిబల్కఁగ జొరనైతిదీనుని గటాక్షింపందగుఁ దోఁ ప్రోహించిం
తన లేదెన్నఁడుఁ జిత్తమందునెటులైనన్ బాపుమా హైన్యముల్ ౨౫౩

తే॥ అనుచుదీనత్వమున వేఁడు హవ్యవహుని, యందుఁగనికరమునఁ బూని యనియె సర్వ
భక్షకుఁడవైనఁ బావక పావనుండ,వగుదు వెదలోన దీనికై వగవ వలదు

వ॥ ఇట్లనలు ననుగ్రహించి. ౨౫౫

క॥ రవిశతతేజుండైన శి,శువునకు మునిజాతముఖ్య శుభకర్మంబుల్
వివరముగఁ జేయఁగభృ,చ్యవనుఁడగుటననిరి మునులు చ్యవనుండనుచున్. ౨౫౬

వ॥ అంత నా బాలుండు వళక్షపక్షపాకరుండువోలె దినదినప్రవర్ధమానుండై వృద్ధి
నొందె. ౨౫౭

సీ॥ తపము సేయఁగనెంచి తలిదండ్రులాజ్ఞను, బడసి శిష్యులతోడ వనికినేగి
రేవానదీతీర పావనస్థలియందుఁ, బదివేలవత్సరాల్ పరమనిష్ఠఁ
దపమొనర్చుచునుండ దారువన్ శంకమ్ము,గాళులు కండూతి యణఁగ రాచు
కొనుటనెఱుంగఁడా తనియంసములఁ గింశు,కములు పెంపుఁ జనించి కాంచెవృద్ధి

తె॥ చుట్టుదట్టముగాఁ బెద్ద పుట్టపెరిగె,నంత నొకనాఁడ సంతసైన్యంబుతోడ
మనునృపాలుండుఁ జనుదెంచెఁ దనకుటుంబ,యుక్తుఁడై తీర్థయాత్రాప్రసక్తినటకు.

క॥ ఆవసుధేశుఁడు రేవా,పావనతీర్థములఁ గ్రుంకి పడతులతో భూ
దేవులకు దానములుఁ బితృ,దేవతులకుఁ దర్పణములుఁ దృప్తిగఁ జేసెన్.

ఉ॥ వన్యలతాసుమంబుల న వారిగఁ గోయుచు నానృపాలమూ
ర్ధన్యకుమారికామణి పవిత్రసువర్ణవిభూషణాఢ్య సౌ
జన్యనిదాన కన్యసువిచారసుకన్య సఖీజనంబుతో
వన్యతలంబులందిరిగి వచ్చి కనుంగొనె వామలూరువున్. ౨౬౦

కం॥ అందుని మేషోన్మేషము, లందని దేజంబు గాంచి యాశ్చర్యమునన్
బొందుచు గ్రుచ్చె శలాకలఁ, జిందఁగ రక్తంబు బాల్య చేష్టదెలియకన్.

కం॥ నెత్తురుఁగని తనమదిలోఁ, దత్తరపడి యెంతకూర్చి తకునొడిగడితిన్
జిత్తంబవియఁ దొడంగెను, నిత్తరువులమధ్యనుండె నే మునివరుఁడో. ౨౬౧

అంబురుహము॥ ఎందుకువచ్చితి నీవనికక్కట యింటివద్దను నుండకే
నెందఱురాఁగట వచ్చినమాత్రమె యిట్టిసేతలు సేతురే
క్రిందునుమీఁదునుఁగానక చేసిన కీడుపోవు నేయూరకే
యుండదటిల్లోఁగడుఁ బాతకినైతిని వా మొనాడునొ దైవమా. ౨౬౩

తే॥ ఇట్లుతనలోనఁదాఁగృశియింపుచుండి, తల్లిదండ్రులకదిచెప్ప ♦ నోల్లదామె
నంతనుల్కలురాలె న ♦ నంతకదిలె, ధూమములుఁగప్పెనినునకుఁ ♦ దోఁచెఁబరిధి

వ॥ ఆ మనుభూపాలుం డిట్టి యుత్పాతంబులకు మనంబునఁదలంకుచుండ.

కం॥ ఏనుఁగులుసమసె వెంటనె, సైనికులునుమడసిరశ్వ ♦ సమితియుఁజచ్చెన్
హీనంబయ్యెనువిత్తమ, హీనమణులతోడఁగలహ ♦ మెచ్చెఁబరులతోన్. ౧౬౬

శా॥ ఆరాజేంద్రుఁడుకుంది యందునకు డా♦యంబోయితాఁబెద్దలన్
ఘోరాపత్తులకేతిఁదెల్పుఁడయ నా♦గోడంతయుంచాడి యీ
నేరంబాత్మజ దింతమూడెనొకమా♦నిశ్రేష్ఠుచే నంచుఁదాఁ
బారంపర్యముగా నెఱింగి కడు దు♦ర్వారవ్యథాక్రాంతుఁడై. ౧౬౭

తే॥ సపరివారంబుగాఁబోయి♦తపసిబాద, ములకుఁగాసోహమనుచుఁదా♦మ్రొక్కికూతు
బట్టుకొని మానిపదములఁ♦బడగఁజేసి, పలికెనిట్టులగద్గద ♦ స్వరముగదుర. ౧౬౮

తే॥ అయ్యనేమనునరపతి♦నయ్యయింత, పాపమొనరించినదినాడు ♦ పట్టియయ్య
యడలుచుఁబదాలబడియుండె♦నయ్యదీని,తప్పుక్షమియింపుమయ్యయో♦తపసిరాయ.

చం॥ వెలవెలఁబోవుచుండెఁబెను ♦ భీతిని నాసుత సేనచూడఁగాఁ
బలుపలచన్నడెన్ విమల ♦ భావముఁగొండనఁదాపసుండు నీ
పలుకు లికేల నీసుతను ♦ భార్యగ ని మ్మిడుముల్దొలంగ నాఁ
డెల తెలపోయి యానృపుఁడుఁ ♦ దేకువఁదప్పదటంచు నిచ్చెఁదాన్.

ఉ॥ నాతనుజన్ శిరీషసుమ♦నవ్యశరీరను గర్కశాంగుఁడై
శీతునవెండఁగ స్త్రీవడు ♦ చీకున కిచ్చితిఁ జేతులారఁజే
చేతులఁజేయు పాతకము ♦ చెల్లునెతీర్రియఁగ నెంతవారికిన్
నాతనుజాతయెంతటిది ♦ నల్లవోయంచు బలంబుతోఁబురిన్. ౧౭౧

వ॥ దందహ్యమానమానసుండై పొగులుచుం జేరె నిక్కడ. ౧౭౨

తే॥ ఎప్డునృపుఁ డాత్మజనుమౌని♦కిచ్చె నప్డు, తాపస రుషోద్గతాఖిలో ♦ త్పాతసమితి
శాంతమొందెను దిక్కులు ♦ స్వచ్ఛతను వ, హించెజనులకు సౌఖ్యంబు♦మించెనంత

వ॥ చ్యవనమునియుఁ గాంతాద్వితీయుండై స్వాశ్రమంబుఁ జేరి సుఖంబుండె. నాసుక
న్యయును. ౧౭౪

క॥ ఇలు లేదనకను బతి ముదు, సలియనకను గుడ్డియనక ♦ సమ్మోదమునన్
మెలఁగుచు నిష్టప్రియగు, కులదేవతవోలెఁబతినిఁ ♦ గొల్చుచునుండెన్. ౧౭౫

వ॥ మఱియు. ౧౭౬

సీ॥ స్నానార్థమై యుష్ణ◆జలకలశంబులఁ, దెచ్చి తాఁ జేతి కం◆దిచ్చుచుండు
సంధ్యాతపోహోమ ◆ సామగ్రినంతయు, నింగితంబెఱిఁగి తా◆నిచ్చుచుండు
పదములఁ గడిగి యా ◆ వారిశిరంబున, ధన్యనై తినటంచుఁ ◆ దాల్చుచుండు
వన్యఫలంబు ల ◆ వ్వారిగాఁ దెచ్చి తా, వేళకునవి సమ◆ర్పించుచుండు

ఆ॥ పదములొత్తుచుండుఁ ◆ బదములకడనుండి, విసువుఁగొనక యెపుడు ◆ విసరుచుండు
రిపువినాశవింటె ◆ త్రికరణశుద్ధిగ, మెలత నిత్యమిట్లు ◆ మెలఁగుచుండు. ౨౭౭

క॥ పతినెడఁబాయదొకప్పుడు, పతితావిధియించి నట్టి◆పనులే సేయున్
క్షితి నాసతికెనయనఁదగు, సతు లత్రి వసిష్ఠమునుల ◆ సతులిద్దరుసూ. ౨౭౮

శా॥ సౌమిత్రీ విను సావధానమతితో ◆ సౌజన్యభావంబునన్
గామక్రోధమదాదులన్విడచి యా◆కంజాక్షి చిత్తేశ్వరున్
నేమంబొప్పఁగ నప్రమత్తయగుచున్ ◆ నిత్యంబుఁ బాలోమి సు
త్రాముంబోలెభజింపుచుండునెడ న◆బ్దంబుల్ చనెన్ నూర్వదుల్. ౨౭౯

క॥ సతిసేయుసపర్యలకా, వ్రతికులతిలకుండు మోద◆నార్ద్రమునుఁగుచున్
గుతుకముననుండ సుకుమా, రతనులుదస్రు లొకనాఁడు ◆ రా భక్తిమెయిన్. ౨౮౦

తే॥ ఎదురుగాఁబోయిస్వాగతం◆బిచ్చియర్ఘ్య, పాద్యములొసంగి తోడ్తెచ్చి◆పాదములను
గడిగి తడియొత్తి పెనుబత్తిఁ◆గందమూల, ఫలములనొసంగిసంతుష్టిఁ◆బరచుటయును.

క॥ శర్యాతితనయసేయు స, పర్యల కా సాధ్వి సేయు ◆ పతిసేవకు నా
శ్చర్యపడి స్వఃపురభిష, గ్వర్యులు పల్కిరిటు నగుచుఁ ◆ గరమనురక్తిన్. ౨౮౨

ఉ॥ చక్కనివారిలో మిగులఁ ◆ జక్కనిదానవు కొమ్మ నీదగున్
జక్కఁదనానకుం దగిన ◆ చక్కని పూరుషుఁ గోరుకొమ్మనన్
బక్కున నవ్వి యిట్లనుట ◆ పాడియె మీకు రతీశుఁడైన నా
కెక్కువె కూర్మియున్న హృద◆యేశ్వరుఁ గన్నులఁ జక్కఁ జేయుఁడీ. ౨౮౩

వ॥ అనిన నాశ్వినేయు లిట్లనిరి. ౨౮౪

తే॥ సవనభుక్కులతో మాకు ◆ సవనభాగ, మమ్మ నీనాథుఁడిప్పింతు◆ననిన నేఁడు
గండ్లు బాగొనరించు టొ◆క్కటియ కాదు, కనుము వరుమరుఁ జేయమే◆క్షణములో న

క॥ అనుమాటలు చ్యవనుఁడు విని, యనుమానంబేల సేతు ◆ నట్లనె యన న
శ్వినులో సాధ్వీ! నీవిభు, ననుపుము మాతోడ సిద్ధ ◆ హ్రదమునకనుడున్. ౨౮౬

ఆ॥ సంతసంబునొంది ◆ సతితనకాంతుని, సిద్ధహ్రదమునందుఁ ◆ జేర్చునంతఁ
ద్రిదశవైద్యులందు ◆ ముదుసలి తపసితో, ముగ్గురొక్కమారు ◆ మునిఁగిలేచి,

వ॥ సౌవర్ణమాల్యాంబరధారులును, దుల్యవయోరూపలావణ్యమూర్తులునై యుండుట
చేరిపాఱఁజూచి యప్పతివ్రతాతిలకంబు విస్మితాంతరంగయగుచు, ౨౮౮

మ॥ ఇతఁడేనావిభుఁ డంచు నెంచుఁ గని కాఁ♦డీతం డతండౌను నా
పతియుంచుందమిఁ జేరఁ బోవు మదిలో ♦ భావించి కాఁ డీతఁ డ
ల్లతఁడౌ నౌనని సంశయించుమఱియ♦త్యంతానుమానంబుచే
నతఁ డీతం డితఁ డాతఁ డాతఁ డితఁడే ♦నంచున్నదుర్భ్రాంతయై. ౨౮౯

ఆ॥ మగని తెలియలేక ♦ మలకలఁబడి సాధ్వి, దేవవైద్యులార ♦ దివ్యులార
దయితునిచ్చినన్ను ♦ ధన్యనుజేయరే, యనుచు వేడ దస్రు ♦ లతివఁజూచి. ౨౯౦

కం॥ అమ్మా నీపాతివ్రత్యమ్మునకెదసంతసంబు ♦ నందితి మితఁడే
నమ్మా నీపతియనివా,ర్నమ్మతిగనుదెల్పి జనిరి ♦ స్వనిలయములకున్. ౨౯౧

వ॥ అంతఁ గొంత కాలంబునకు. ౨౯౨

చ॥ అనవరత వ్రతాఢ్యఁగృశ ♦ యైనప్రియంగని మౌనివర్యుఁ డి
ట్లనుఁ దరుణీ శరీరసుఖ ♦ మాత్మఁదలంపక నానిమిత్తమై
దినదినమున్ శ్రమంపడుచుఁ ♦ దేర్చితివీవు సపర్యలన్ ననుం
దనిపెదఁ జూడుభోగములఁ ♦ దద్దయునాదగు దివ్యభావముల్. ౨౯౩

మ॥ జపవిద్యాసుసమాధియోగప్రతప♦స్సంపాద్యముల్ సర్వదా
యపశోకంబుల సాధ్వసంబులు నమే♦యంబుల్ నరాలభ్యముల్
నృపపుత్రీ భగవత్ప్రసాదములు నా♦నేర్పొప్పఁగా నిశ్చయం
బిపుడే నే బ్రసరింపఁజేసెదను నీ♦హృత్పద్మ మేపారఁగన్. ౨౯౪

తే॥ దురధిగమములు నిజధర్మ♦దోహములును, దివ్యములు రుక్ముకుశుభ♦ దేవతేశు
భ్రూవిజృంభణ మాత్రానఁ♦బొదలునట్టి, సంపదలనుభుజింపు నీ♦సాటికెవరు. ౨౯౫

వ॥ ఇట్లు నుడువుయోగ మాయా విద్యావిచక్షణ దక్షుండును తపోధనాధ్యక్షుండగు
పతిఁ గని గత వ్యథయగుచుఁ బ్రశ్రయ ప్రణయవిహ్వాల స్వరంబున నీషద్వ్రీడావి
లోక విలసితనతస్మేరాననయై సుకన్య యిట్లనియె. ౨౯౬

సీ॥ యోగివర్యయమోఘ ♦ యోగమాయాధిపు, లగుటనంతలుసేయు ♦ టరుదెనీదు
సక్కృదంగసంగంబు ♦ సతులకన్నిటికిని, గారణంబనిమున్న ♦ గంటిఁగాని
ఏమందునందుల ♦ కిప్పటికినినోమ, నైతిమన్మథపీడి ♦ తాత్మనగుచు
నిఁకభవత్సంగము ♦ మెప్పు డెప్పుడటంచుఁ, గోరుచుమీయాజ్ఞఁ ♦ గోరుచుంటి
తే॥ ఎట్లు విధియించెదరొ విధి ♦ యించునట్లు, చేసెదను గానియొక్కటి ♦ నేఁతుమనవిఁ
గలసి మనముండుటకుమంచి♦నిలయమొక్క, టిపుడనిర్మింపు మఖిలలో♦కైకవంద్య.

వ॥ అని ప్రార్థించుటయు. ౨౯౮

ఆ॥ చ్యవనమౌనియాత్మ ♦ సంతసింపుచుఁ బ్రియ, సతినిదనుపయోగ ♦ సంస్థుఁ డగుచుఁ
గనక విరచితంబుఁ ♦ గామగంబగువిమా, నముసృజించె మేల ♦ నంగసురలు. ౨౯౯

వ॥ అదియు సర్వకామదుఘంబును మనోహరంబును సర్వరత్న సమన్వితంబును మణిస్తంభోప సేవితంబును దివ్యోపస్తరణోపేతంబును సర్వకాల సుఖావహంబును విచిత్ర పతాకాభిరామంబును నమ్లాన పుష్ప మాలాలంకృతంబును క్షౌమదుకూల కౌశేయాంశుక బద్ధవితానావలంబి విద్రుమ ముక్తా మాలా విరాజమానంబును నుపర్యుపరి రచిత గృహాన్యస్త వ్యంజన పర్యంకోపధాన విలసితంబును నానాశిల్పోప శోభితంబును మరకతస్థలీ లసద్విద్రుమ వేదికాజుష్టంబును వజ్రవిద్రుమ మయద్వార కవాట దేహళీశోభితంబును నింద్ర నీలశిఖర న్యస్తసువర్ణ కలశవిభ్రాజితంబును వజ్రభిత్తిస్థగితపద్మరాగనయ నాంచితంబును మంజుగుంజితమంజీరోల్లసత్షడంఘ్రియుతంబునై సిద్ధాశ్రమంబువోలెఁ బరమహంస భాసురంబై భాగవతంబువడువున శుకాలాపమధురంబై ధృతరాష్ట్రిని సభమాదిరి గాంగేయ విలసితంబై ప్రబంధంబుచాడ్పున సుగంధి చంపకమాలోత్పలమాలాంబురుహ బంధురంబై యొప్పి యుండుటఁ గాంచి చ్యవనుండు సుకన్యం గాంచి యిట్లనియె. ౩౦౦

మ॥ లలనా చూడు సరోవరంబిదిగో లీ♦లన్ జేయుమా స్నాన మిం
దుల సద్రత్న విమానమల్లదుగో నా♦తోనం దధిష్ఠించు నీ
తలపుల్ సేకుర నేటికన్పతినుమల్ ♦ దన్వంగి యాలించి ని
ర్మలతం జేయఁగ మేనుఁ జీరెలను జే♦రం బోయెఁ గాసారమున్. ౩౦౧

ఉ॥ అందు విమానమందు లవ♦ణాంతక చిత్రమ దేమి తెల్పుదున్
సుందరులుద్భవించిరి కి♦శోరవయస్కులు వేవు రందఱీ
సుందరిఁ జూచి మ్రొక్కి దయఁ♦ జూడుము మమ్ము విధింపు కృత్య మో
యిందునిభాస్య మేలుకొను ♦ మిందఱి మిప్పుడు దాసురాండ్రఁగన్. ౩౦౨

సీ॥ అనుచు హస్తమువట్టి ♦ యతివను బంగరు, పీటపైఁ గూర్చుండఁ♦బెట్టె నొకతె
జడలుఁ గట్టినకురుల్ ♦ సవరించి గుమగుమ, లాడెడినూనెఁ ద♦లంటె నొకతె
కస్తూరినీటితోఁ ♦ గలసిననశనగల, పిండితో నలుగులు ♦ పెట్టె నొకతె
వెచ్చగాఁ గాచిన ♦ యచ్చపుఁ బన్నీటఁ గొంచక జలక మా♦డించె నొకతె
తే॥ ఒల్లెతోఁ దల తడికురు♦లొత్తె నొకతె, పట్టుసరిగంచు చీరగట్టఁ ♦ బెట్టె నొకతె
నిల్వుటద్దంబు ముందర ♦ నిల్పె నొకతె, దీటుగా ఫాలమున బొట్టు♦ దిద్దె నొకతె.

మ॥ ఒకయొయ్యారి కటిన్మణిస్థగితమౌ ♦ యొడ్డాణమున్బెట్టె వే
రొకవాల్గంటి కడాని కంటియ సరా♦లుంచెన్గళంబందు నిం

క్రొక ప్రోల్రియాలిత్రనాల దండకడి యా♦లుంచెన్గరంబందు నిం
క్రొక పూఁబోడి యలంకరించె నగ ల♦త్యుత్కంఠ నబ్జాక్షికిన్. ౩౦౪

క॥ పూచినతంగేడు పోలపున, గాచిన మవ్వంపుమావి ♦ కరణిఁ గనులకున్
జూచుటకు ముచ్చటగు నా,మేచకకచఁగాంచి మదిని ♦ మెచ్చుచు యువతుల్.

ఆ॥ పసిడిపళ్లెరమున ♦ భక్ష్యభోజ్యంబులు, మధురసాన్నముల న♦మర్చికుడువఁ
బెట్టునంతఁదృప్తిఁ బెరసి సతీమణి, దయితు నాత్మలోనఁ ♦ దలఁచుటయును. ౩౦౬

చ॥ తలఁచినయంతలో నెదుటఁ ♦ దాపసవర్యుఁడు మోహనాంగుఁడై
నిలచి తదీయ మానసవి ♦ నిశ్చయ మాత్మ నెరింగి కంకణా
దులు ఘలుఘల్లనన్ మొరయఁ ♦ దోయజనేత్రి కరంబుపట్టి తా
మెలపున ముద్దియన్గొలువ ♦ మెల్లగఁజేర్చె విమానరాజమున్. ౩౦౭

వ॥ అంత నవ్విమానంబు చ్యవనమునివతంసుని యనుమతిని గగనపథంబున నడచు
చుండ. ౩౦౮

క॥ నారీజనమధ్యంబున, స్వారాడ్విభవముననొప్పు ♦ సంయమివరుఁ డా
తారామధ్యస్థుండగు, తారానాథుండువోలెఁ♦ దద్దయుమెరసెన్. ౩౦౯

సీ॥ గిరులందుఁ జరులందు ♦ గిరికందరములందు, స్ఫటికశిలామయ ♦ స్థలములందు
వనులందు ధునులందు ♦ ఘననికుంజములందు, సురరాణ్ముఖదిగీశ ♦ పురములందు
చైత్రరథమున వై♦శ్రంభకమున మధు,వనమున నందన ♦ వనమునందు
మానసమున సుర♦మాన్యవనంబులఁ బుష్పభద్రంబునఁ ♦ బులినములను

ఆ॥ రామఁగూడి మౌని♦రాజు తా నత్యంత, సంతసమునఁగ్రీడ ♦ సలుపుచుండ
నిశలువారికపుడు ♦ నిమిషంబులై చనెఁ, జనెఁబగళ్లు కల్ప♦సమములగుచు. ౩౧౦

తే॥ సకలభూతల రమ్యదే♦శంబులందు, తపసియీరీతిశర్యాతి ♦ తనయతోడ
సురతసౌఖ్యంబులన్ బొంది♦సోలుచుండ, నరిగెనూరేడు లరుగు టే♦మెఱుఁగఁడతఁడు.

వ॥ అంతటఁ గొంత కాలంబునకు నయ్యింతిమిన్న యంతర్వత్నియై పదియవదగు
మాసంబున సులగ్నంబున నొక్క కన్నెమిన్నంగనియె. ౩౧౨

ఉ॥ పిమ్మటఁ గొన్ని రోజులకుఁ ♦ బెక్కులుహాయనముల్ గతించుటల్
నెమ్మనమందెఱింగి తన ♦ నెచ్చెలిపూర్ణ మనోరథాఢ్యయై
సమ్మతినుండుటల్ దెలిసి ♦ చయ్యనఁబుష్పకమున్ మరల్చి సౌ
ఖ్యమ్ములకాస్పదంబయిన ♦ స్వాశ్రమమందువసించి నిష్ఠతోన్. ౩౧౩

చ॥ పరమతపంబొనర్చుచుఁ ద♦పస్విశిశ్రితుల్గన శిష్యకోటికిన్
గరపుచు భక్తిసేయు తన ♦ కాంత సపర్యల కిచ్చ మెచ్చుచున్

స్థిరమతినుండు నంత జగ♦తీతల నాయకుఁడై సమాప య
ధ్వరమును జేయఁగాఁ దలఁచి ♦ పంపెను దూతల నొక్కరోజునన్. ౩౧౪

క॥ దూతాహూతుండై యా, పూతాత్ముఁడు మానితనదు ♦ పుత్రీపత్నీ
సహితుండై నృపుపురమున, కేతేరఁగఁ గాంచి నృపతి ♦ యెంతయుఁ బ్రీతిన్. ౩౧౫

తే॥ అర్ఘ్యమును గొంచు నెదురుగా♦ నరిగి సంఘ్రియంబు నొందుచునుండఁగా♦నంత వచ్చి
పాదముల మీఁదఁ బడినట్టి ♦ పట్టికిష్ట, పడఁతి నాశీస్సులిడుటకుఁ ♦ బలికె నిట్లు. ౩౧౬

తే॥ పరమదుర్మార్గురాల నీ♦భర్త గ్రుడ్డి, ముసలికదా యటంచును ♦ వదలి యతనిఁ
బడుచువానిని జూపసి ♦ పొందునొకని, గడనఁ జేసితె ఛీ నిన్నుఁ ♦ గాంచనగునె.

క॥ జనకునివంశము నీ నా,థునివంశముఁ గూడ నేఁట♦ ద్రోచితివి కదే
నినుఁ గన్నందుల కీమే,దినిఁ దల వంపులను జేసి♦తివి పదుగురిలోన్. ౩౧౮

ఆ॥ అనుచు ముట్టినాఁడు ♦ జనకుని నుడులకు, మొగమునందు నగవు ♦ మొలకలెత్తఁ
బలికె నిట్లు దస్రు♦లలరి మీ యల్లుని, నింత వానిఁ జేసి♦ రింత నిజము. ౩౧౯

మ॥ అని కంజేక్షణ మా నివృత్తమును నా♦ద్యంతంబునుం దెల్పఁగా
విని శర్యాతినృపుండు విస్మయముచే ♦ విభ్రాంతుఁడై యల్లునిన్
దనయందోడ్కొని సంతసింపుచొ కస♦ద్మంబందునన్ జేర్చి యా
ఘును నధ్వర్యునిఁ జేసి యధ్వరము సాఁ♦గన్ జేసె సోత్కంఠుఁడై ౩౨౦

శా॥ అందా నిర్జరవైద్యులన్ జ్యవనుఁ డా♦హ్వానించి హవ్యంబునా
నందంబొప్పఁ గొనుండటంచు నిడఁగా ♦ నా దస్రులద్దానిఁ జే
నందంబోవఁ బురందరుండుఁ గని యా♦హా గంటి నీ దాష్ట్యమం
చందర్పాచడఁగ లేచి పల్కె మునితో ♦ నత్యంత క్రోధాత్ముఁడై. ౩౨౧

మ॥ కపటస్వాంతుఁడ మంచి చెడ్డలరయం♦గాలేక నెడ్డో యెదో
యుపకారంబొనరించినారనుచునో ♦ హా యీ యపాత్రేయులన్
గృపగీర్వాణుల మధ్యఁ జేర్చుటకునా ♦ హింతే సహింపంజు మా
యపరాధంబు నటంచు నెత్తెఁ దన వ♦జ్రాభీల దోర్దండమున్. ౩౨౨

ఉ॥ అత్తరి మౌని హుమ్మని మ♦హాగ్రహపూరితుఁడై చుఁ జూడఁ దా
నెత్తిన బాహు వెత్తినటు ♦ లేర్పడ నుండుట కద్భుతంబులో
నుత్తలపాటు తల్లడము ♦ నొందుచు లేచి పురందరుండులో
కోత్తరుఁడౌ మునిం గని న♦యోక్తులనిట్లని పల్కె నమ్రుఁడై. ౩౨౩

ఉ॥ ఇంతటి వాఁడవంచెఱిఁగి ♦ యేజడతన్ దెలియంగ లేక నీ
స్వాంతము నొవ్వఁ జేసితిఁ గృ♦పన్ గని తప్పు క్షమింపుమయ్య నీ

రింతటనుంచి మాత్రిదశ ♦ బృందముతోఁ గ్రతుభాగ మెంతయున్
సంతసమారఁ గొందురిక ♦ సందియమేమియు లేదులోపలన్. ౩-౨౪

తే॥ అనుచుఁ బ్రార్థింపఁగతకోపుఁ♦డయ్యె మౌని, శక్రుఁడంతటఁగతభుజా♦స్తంభుఁడయ్యె
హర్ష భూయిష్ఠమానసు ♦ లై రిజనులు, నందఱఁగ్రజులబలంబ ♦ యధికమనిరి. ౩-౨౫

వ॥ అంత శర్యాతిధరాకాంతుండు ఋత్విజుల కపారధనం బొసంగి తక్కినధరణి బృందారకుల మనంబులలర మణిమయకాంచనాంబరాభరణాదులనొసంగి యవబృథస్నాతుండై యల్లునిన్ సపర్యలందనుపుచుండఁ గతిపయదినంబులకు నమ్మౌని కులతిలకుండు సుకన్యతోఁ దనయాశ్రమంబుఁ బ్రవేశించి తపంబున్న వాఁడెద్ది నీవడిగితివది విశదంబుగ వింటివికదా యిప్పుడు సేవితాఖిల జనౌఘులతాలవ నుండగు నాచ్యవనున్ దర్శించి నమస్కరించి జయాశీస్సులనొంది యా తాపసోత్త ముని యధ్వరంబున కాహూతుం జేయుమని సుమతి తెల్పుచుండ నయ్యజ్ఞాశ్వంబు తదాశ్రమంబుఁ జేరి నవీనమసృణదూర్వాంకురంబుల మెసవుచుండె నట్టియెడ శత్రుఘ్నుండు. ౩-౨౬

సీ॥ చ్యవనమునీంద్రు నా♦శ్రమమున కేగి సద్భక్తి నాతని పాద♦పంకజములఁ
బడివివస్వత్కుల ♦ పాథోధిశుభ్రాంశుఁ, డై మించు రామచం♦ద్రానుజుండ
శత్రుఘ్నుఁడనువాఁడ ♦ సవనతురంగమా,వనమునకై వెంట♦వచ్చినాఁడ
మామకాఘౌఘ శ♦మనమునకై దేవ,సన్నుత నే మ్రొక్కు♦చున్నవాఁడ

తే॥ ననుటయు మునీంద్రుఁ డామోద♦వనధి మునిఁగి, నరవరోత్తమనీకున♦నంతశుభము
లధ్వరాశ్వావనంబున ♦ నరి విజయము, ఘనతరంబైనకీర్తియుఁ ♦ గలుగుఁగాత.

వ॥ అని యాశీస్సులిడి యచ్చటనున్న బ్రాహ్మణులంగాంచి యిట్లనియె. ౩-౨౭

సీ॥ పాతకంబులు పటా♦పంచలై పోవు నే, గుణనిధి నామస్మ♦రణమువలన
నేహ్యరూపమువాసి ♦ యిటుచక్కనైతి నే,యనఘుని శ్రీపద ♦ ధ్యానమునను
భువినున్న పెనురాయి ♦ పొలఁతియై నిలచె నే, రఘువరపాద ప♦రాగమునను
జన్యమం దసురులు ♦ సారూప్యమంది రే, ధన్యముఖాబ్జసం♦దర్శనమున

తే॥ అట్టి పావనమూర్తికే ♦ యఘము నేది, యొకటికలదంట యాదుష్కృ♦తోపశాంతి
కొఱకు హయమేధ మొనరింపఁ♦గోరెనంట, వింటిరే యిట్టిచిత్రముల్ ♦ విశ్వమందు.

తే॥ యోగమార్గస్థులైనట్టి ♦ యోగివర్యు, లేమహాత్ముని హృద్గుహా♦నెలమిఁ జేర్చి
ధ్యానమొనరించి పరమప♦దంబుఁగందు, రట్టిపావనమూర్తికే ♦ యఘముకలదె.

ఉ॥ చారుసునాసికంబు సిత♦సారసపత్రనిభాక్ష మిందిరా
గారము భ్రూలతోన్నతముఁ ♦ గాంచనకుండల రాజితంబునౌ

మా రఘువర్యు నెమ్మొగము ♦ మానకఁ జూచెద నీదురంత సం
సారమహాబ్ధిదాఁటెదను ♦ జన్మము సార్థకమందఁ జేసెదన్. ౩౩౧

క॥ ఖరదైత్యాంతకు క్షేమం, కరవార్తను వింటి నాదు ♦ కర్ణములలరన్
గరుణామూర్తినిఁ గన్నుల, కరువుం దీరంగ జూడఁ ♦ గంటిన్మంటిన్. ౩౩౨

తే॥ రామనామంబుస్మరియించు ♦ రసనరసన, కానికానిరసన పూర్తి♦గా ద్విరసన
రసనయనిచెప్పవచ్చు నా♦రామనామ, మిపుడు స్మరియింపఁ జేసితి ♦ విసకులేశ. ౩౩౩

క॥ ఇప్పటికేఁబండె నాతప,మిప్పటికి మనోరథంబు ♦ లీడేరెను నే
డ్డప్పక తత్పదరజమున, నిప్పుడ పావనము సేయ ♦ నేగెదఁ దనువున్. ౩౩౪

క॥ ధన్యుఁడనయ్యెద వ్రితమూ, ర్ధన్యులపాలింటి కల్ప♦తరువగు నృపమూ
ర్ధన్యునిఁగని తద్వార్తల, ధన్యముగను జేతునిపుడు ♦ తగనారసనన్. ౩౩౫

వ॥ అనుచు శ్రీరామచంద్ర చరణస్మరణ మాత్రసంజాత ప్రేమావృత ప్రస్రుత
గద్గదవాగుదస్రుండై శరీరంబుమఱచియుండి కొంతవడికిఁ దెలసి. ౩౩౬

తే॥ శ్రీరఘూద్వహ శ్రీరామ ♦ శ్రీధరాత్మ,జామనోహార ఘోర సం♦సారజలధి
మగ్నజనయానపాత్ర ధ♦ర్మస్వరూప,"మాంసముద్ధర"యంచుఁ బ♦ల్మారు మ్రొక్కె.

వ॥ పరమానందంబునన్ జొక్కుచున్న యప్పరమభాగవతాగ్ర గణ్యుంజూచి శత్రు
ఘ్నుం డిట్లనియె. ౩౩౮

తే॥ యమివ రా రామచంద్రుని ♦ యజ్ఞశాలఁ, బావనంబుగఁ జేయవే ♦ పదరజమున
రాముఁ డత్యంత సుగుణాభి♦రాముఁడయ్యెఁ, జిత్తపంకజమునమీరు♦చేర్చుకతన.

వ॥ అను శత్రుఘ్నుని పలుకుల కలరి నిఖిలాగ్నులతో సపరివారంబుగఁ బ్రియా
ణోన్ముఖుండగు చ్యవనుంగాంచి హనుమంతుండు లవణాంతకునితో నిట్లనియె. ౩౪౦

తే॥ శలవొసంగితివేని యో♦శత్రుదమన, నిమిషమాత్రనఁ దాపసా♦నిమిషనాథు
మూపునందునఁ జేర్చి కొం♦పోయిరామ, భద్రుముందరఁ బెట్టనే ♦ భద్రముగను.

వ॥ అనుచు లక్ష్మణానుజన్మునాజ్ఞవడసి సపరివారంబుతో నవఖ్యాత్రునిఁ దన మూపున
నిడికొని పవనతనయుండు పవనవేగంబున నయోధ్యంజేరునంత రఘూత్తంసు
డెఱింగి యెదురుగాఁబోయి యఘార్ఘ్యాదులంబూజించి తోడితెచ్చి యర్హాసనంబున
నుండ నియమించి నమస్కరించి యిట్లనియె. ౩౪౨

మత్తకోకిల॥ ఓతపోధనవర్య మీర్దయ♦యుంచి నే డరుదెంచుటన్
నాతపంబు ఫలించె నీ సవ♦నంబు సార్థకమొందె నీ
భూతలంబున సద్యశంబును ♦ బొందితిన్ మనఁగల్గితిన్
పాతకంబులు నాశమొందెను ♦ పావనత్వముఁ గాంచితిన్. ౩౪౩

వ॥ అనిన మునిపుంగవుం డిట్లనియె. ౩౮౪

క॥ బ్రహ్మాదిసురనుతుండవ, జిహ్మగుఁడవ ధర్మమార్గ ♦ శిక్షకుఁడగునో
బ్రహ్మణ్యదేవమెప్పు డీ, బ్రాహ్మణపాలనమునీకు ♦ భావ్యంబకదా. ౩౮౫

క॥ ఓవాత్స్యాయన మునివర, యీవడువున నిష్టగోష్ఠి ♦ నెలయించి విభుఁ
డావరముగనుండెను ముని, పావనిచని యిది సుమిత్రి♦పట్టికిఁ దెల్పెన్. ౩౮౬

వ॥ అంత శతృఘ్నుండు మునికులాలంకారుండగుచ్యవనుని ప్రభావంబున కచ్చెరు
వందుచుఁ బయోష్ణీనదీ జలపానంబుఁజేసి తత్తరంబున విశ్రమించెనని యిట్లు
వాత్స్యాయన మునీంద్రునకు ఫణీంద్రుండుసెప్పె. ౩౮౭

శా॥ ఛిద్రాంతశ్శ్రయ భూషణాసితగరు ♦ శ్శీతాంశుకాశద్యుతీ.
క్షుద్రేభాసుర జీవనాతిబల చ♦క్షుశ్శోత్రి భేత్యేఖరా
యద్రిప్రోద్భవ విస్మయాపహతుషా♦రాద్రిప్రసూతాప్రియా
భద్రేడ్వారణ స్వర్ధునీపదకదం♦బా భక్త భద్రప్రదా. ౩౮౮

క॥ కమలారిశిరోభూషణ, కమలాది సురార్చితాంఘ్రి ♦ కమలాకలస
త్కమలా తూణీరీకృత, కమలాకర విధృతకమల ♦ కమలానాథా. ౩౮౯

మాలిని॥ అమరవరవసుగేయా! ♦ వ్యాఘ్రచర్మోత్తరీయా!
విమలతరశరీరా! ♦ వేదమార్గప్రచారా!
సమరభయదరూపా! ♦ సర్పరాట్తల్పరోపా!
శమితవిమతజాలా! ♦ శైలజా ప్రాణలోలా! ౩౯౦

గద్య

ఇది శ్రీ మద్గౌర్త్యన్వయ పవిత్ర లక్ష్మీనారాయణార్యారసపుత్ర శ్రీ చింతలపాటి
వంశ క్షీరపారావారరాకాసుధాకరాయమాణ సూర్యనారాయణార్య దత్త
పుత్ర శ్రీరామచంద్ర కరుణాకటాక్ష వీక్షాసమాసాదితానవద్యోభయ
కవిత్వ విద్యావధాన
రామమూర్తిశాస్త్రి కవ్యభిధాన ప్రణీతంబగు రామాశ్వమేధంబునందు
ద్వితీయాశ్వాసము.



శ్రీ

గణాధిపతయే నమః

శ్రీరామభద్రాయ కరుణాసముద్రాయ నమః

రామాశ్వమేధము



తృతీయాశ్వాసము

లోలాదృతశీలా
శూలాంచితహస్త తీర్థ♦జూటాకంతే
కాలా కాల స్మయహర
వ్యాళేశవిభూష యీశ ♦ యానందేశా! ౧

వ॥ అవధరింపుము వాత్స్యాయన మునీంద్రుండనంతరకథాశ్రవణ కుతూహలుండై ఫణీంద్రుంగని యిట్లనియె. ౨

క॥ అచ్ఛోటనుంచి తురగం, బెచ్చోటకుఁ జేరఁబోయె ♦ నెట్లుమెలఁగెనా
సచ్చరితము మదివినఁగా, ముచ్చటగాఁ దోఁచెఁజెపుము ♦ భుజగాధీశా! 3

వ॥ అని ప్రశ్నించిన వాత్స్యాయనునకు శేషుం డిట్లనియె.

సీ॥ అధ్వరఘోటకం ♦ బాపయోష్ణీనదీ, నీరంబులను బొట్ట♦నిండఁద్రావి
చతురంగబలముతో ♦ శత్రుఘ్నుఁడు సువర్ణ,రథమెక్కితన వెంట♦రాగ విమల
ధరణీశుఁడేలుర♦త్నాతటాఖ్యపురంబుఁ, జేరఁగ నారాజుఁ ♦ జేరిభటులు
భూపాల మనరామ♦భూపాలు సవనాశ్వ, మిటకువచ్చెనటంచు ♦ నెఱుఁగఁజేయ
తే॥ నిందునిభకాంతి కలడెబ్బ♦దేనుఁగులును, వేయిరుక్మరథా ల్పది ♦ వేలువెల్ల
గుఱ్ఱములు విత్తరాసులుఁ ♦ గొంచుఁబోయి, భూపుఁడాలవణాంతకు♦ముందుఁబెట్టి.

తే॥ పాదములమీఁదఁ బడిలేచి ♦ పరమభక్తిఁ,గడలుకొన నిట్టులనియెనా♦క్ష్మాధినాథుఁ
డనఘ నాజన్మసాఫల్య ♦ మయ్యెనేఁటి, కైతిధన్యుఁడనిజముగ ♦ ననుచుఁబలికి. ౬

ఉ॥ నేఁటికిరామభద్రుని వి♦నిర్మలవార్తనువింటి నింకనా
కేటికి నీతురంగమము ♦ లేనుఁగులీరథముల్ ధనంబు లిం
కేటికిరాజ్య మీవిభవ ♦ మేటికి నిన్నియు నర్పణంబునా
మేటికిఁ జేసియుండెదన ♦ మిత్రహితత్పదసేవఁ జేయుచున్.

క॥ తనయుండిడఁగో మీపద, వనజంబుల నాశ్రయింప ♦ వచ్చెనయా నే
నునుమీవాఁడను నీయా, జ్ఞనుగోరెద నేమిశెలవు ♦ నరవర! చెప్పుమా. ౮

ఆ॥ అనసుమిత్రిపట్టి ♦ యాలింగనముజేసి, అనఘ! విమల! భూప! ♦ యానతిచ్చు
టకును నెంతవాఁడ ♦ సకలంబు నీదిగా, నడుపువీతివెంట ♦ నడువుమయ్య. ౯

క॥ అనుటయునాభూపతి త,క్కినవారిప్పటికిజాన♦కీజానిఁగనుం
గొనఁగల్గెనంచు మోదం,బునఁ బొంగుచుఁ గదలిరమిత♦ముగఁ గొంచుసిరుల్. ౧౦

వ॥ ఇట్లు కదలితురంగంబునకు మ్రొక్కి వెంటఁజనుచుండు సమయంబునశత్రుఘ్నుండు ముందర. ౧౧

శా॥ కాంచెన్ స్ఫాటిక రౌక్మరాజిత లస♦ద్గ్రావాంచిత ప్రస్థమ
చ్ఛాంచత్పుష్కర నిర్ఝరారవము దీ♦వ్యద్ధాతు సంవీతముం
జంచద్గాంగతరంగ సమ్మిళిత శ♦శ్వత్శీతతోయాఢ్యమున్
బ్రాంచద్ధంసశుకాది విష్కిర విరా♦వావాలమున్ శైలమున్. ౧౨

ఆ॥ చూచిచూచి దాని ♦ సొబగంతయును దల, యూచియూచి మంత్రిఁ♦జూచిపల్కెఁ
నహహా కలవెయిట్టి ♦ యద్రులెందైనను, గలయ వెతకిచూడఁ ♦ గలవెముందు. ౧౩

వ॥ మఱియు నిది సిద్ధదంపతీ క్రీడావిలసితంబును, గంధర్వాప్సరో నాగకన్యాస్వైర విహారాభిరామంబును, వేణువీణాక్వణన మనోహరంబును నై నాడెందమున కతి విస్మయంబుఁ గలిగింపుచున్నయది. యీ నగాభిధానంబెద్ది దీనియందే దేవత యుండు నీ వృత్తాంతంబు సవిస్తరంబుగఁ దెలుపు మన సుమతి యిట్లనియె. ౧౪

సీ॥ శత్రుఘ్న! నీలాఖ్య ♦ శైలంబు సుమ యిది, స్ఫాటికమయశృంగ ♦ చయముఁగల్గి
చూడ నింపుగనుండు ♦ సురఁద్రావువారలు, పరదారలను రక్తిఁ ♦ బట్టువారు
గోవిందుగుణముల ♦ గుత్తెరుంగనివారు, ధర్మదూషకులు న♦ధర్మరతులు
హేతువాదముసేయు ♦ హీనులు నీలక్రి,యంబులా ద్రావిక్రి♦యమును సలుపు
తే॥ వారు బ్రాహ్మణులయ్యును ♦ బాలుఁబెరుగుఁ, జల్లనేతుల విక్రియా ♦ ల్సల్పువారు
శీలవతియగు పత్ని దూ♦షించువారు, ఘాతకులు నీ గిరీంద్రంబుఁ ♦ గానలేరు. ౧౫

క॥ కులశీలంబులు రూపముఁ, గలవానికిఁ గన్నెనీకఁ ♦ గడుమోహితుఁడై
పలుగాకి కమ్ముకొను నా,ఖలుఁడే మాత్రిమును గండ్లఁ ♦ గాంచఁడు దీనిన్. ౧౬

తే॥ శీలవతియైన భార్య దూషించువాఁడు, బంధువులకైనఁ బెట్టక ♦ పాయసాదు
లొక్కఁడే పొట్టనిండను ♦ మెక్కువాఁడుఁ, బఙ్క్తిభేదియుఁ గనలేఁడు ♦ పర్వతంబు.

తే॥ ఎండతాకునఁ బడలుచుఁ ♦ నేగుదెంచి, నట్టి యభ్యాగతునకేది ♦ యైననిడక
నాస్తినాస్త్యనువారికి ♦ నంతరిక్షు, భుజుల కగపడదయ్య యీ ♦ భూధరంబు. ౧౭

ఆ॥ మాటలేల నింక ♦ మన రామచంద్రు సే,వాపరాఙ్ముఖులగు ♦ పాతకులును
చేరినమ్మువారిఁ ♦ జెరిపెడివారలు, నీ నగోత్తమంబుఁ ♦ గానలేరు. ౧౯

ఉ॥ చూచినమాత్రమే జనుల ♦ శుద్ధులుగాఁగను జేయు భక్తితో
వేచనుమాత్రమే సిరులఁ ♦ బెల్లుగఁబైపయిఁ గుమ్మరించు నా
నాచలరాజిదీని పది♦యారవవంతున కోడు రత్న స
ద్రోచులకేమి పున్నెముల ♦ ప్రోవుసుమా? ఇది లక్ష్మణాగ్రజా! ౨౦

ఉ॥ ఈజగతీధరంబున సు♦రేంద్రశిరోమకుటస్థరత్ననీ
రాజితపాదుఁ డార్యజన ♦ రక్షకుఁడౌ పురుషోత్తముండుఁదాఁ
బూజలఁ గొంచునుం డతనిఁ ♦ బూజలఁ దన్ని నివేదితాన్నముం
భోజన మొప్పఁజేసివిను ♦ భూప! చతుర్భుజు లౌదు రెల్లరున్. ౨౧

ఆ॥ లేవులేవు శ్రుతులుఁ♦గావు కావెప్పుడుం బ్ర,మాణములు స్మృతుల్ పు♦రాణములు స
టంచునుడువు మాధు♦లైనట్టి బ్రాహ్మణుల్, తెలియఁ,జాలరెందు♦ దేవదేవు. ౨౨

భుజంగప్రయాతము॥ సరోజాసనేంద్రాది♦సర్వాదితేయుల్,
నిరాహారనిష్ఠన్ వ♦సిన్ జేరుమౌనుల్
ధరన్ గల్గు తీర్థాళి ♦ దర్శించువారెం,
దరైనన్ గనన్ లేరు♦తత్పద్రజంబున్. ౨౩

తే॥ విమలవేదాంతవాక్య సం♦వేద్యుఁడతఁడు, పరమనిశ్చలభక్తి సం♦వశ్యుఁడతఁడు
జ్ఞానమార్గైకవేత్తృ సం♦గమ్యుఁడతఁడు, కలుషనాస్తికమానుషా♦గమ్యుఁడతఁడు.

వ॥ స్మరణమాత్రంబున దురితహర సమర్థంబగు నప్పురుషోత్తమదేవు చరిత్రంబును దెల్పు నొక్క యితిహాసంబుఁగలదు దాని నెరిగింతు నవధానుండవై వినుమని సుమతి యిట్లనియె. ౨౪

సీ॥ కలధౌత మయసౌధ ♦ విలసితమంబర, చుంబిప్రాకార సం♦శోభితంబు
సమితగజస్యంద ♦ నాశ్వాదిచతురంగ, బలవాహన సమృద్ధి ♦ భాసురంబు
వర్ణాశ్రమాచార ♦ వర్తనాసక్తివి, ప్రాదివర్ణచతుష్ట ♦ యాశ్రయంబు
సకలజనారతో ♦ చ్చారితరామేతి, పూతనామాత్యంత ♦ ముఖరితంబు
తే॥ సత్యదానదయాతప ♦ శ్శాంతశమన, యాదినిఖిలామలగుణాశ్ర ♦ యాశ్రయంబు
హేయగుణజాలయుతజన ♦ హీనమగుచు, రాజిలుధరిత్రిఁ గాంచీ పు♦రంబొకండు.

శా॥ శీలాచారయుతుండు దుష్టజనతా ♦ శిక్షాప్రదక్షుండు స
త్యాలాపైకరతుండు బ్రాహ్మణప♦ర్యాసక్తచిత్తుండు ది
క్కూలాతిక్రమణ ప్రశస్తయశుఁడ♦క్రోధుండు శూరుండు నా
నీలగ్రీవనృపాలుఁ డప్పురముఁదా ♦ నేర్పొప్ప నేలుంజుమా. ౨౫

క॥ గౌరవమునఁ బెంపొందుచు, నారవభాగంబుపన్ను ♦ నందరివలనన్
నేరుపునఁ గొంచువైరుల, నారుగురఁ జయించిమించె ♦ నధిపుండవనిన్. ౨౮

వ॥ ఇట్లా నృపాలుండు ధర్మంబుఁదప్పక ప్రజాపాలనంబుసేయు చొక్కనాడు పరమ
పతివ్రతారత్నంబగు విశాలాక్షి యను పత్నింగని యిట్లనియె. ౨౯

ఉ॥ హాయనముల్ మఱెన్నియొ యహా కనుచుండఁగఁ బోయెనింక నీ
కాయముఁజూడ వార్ధకతఁ ♦ గాసిలిఁజెందుచునుండె మాయురే
హేయముఁలైన సంపదల ♦ నెక్కువగా మదినమ్మియుంటి నేఁ
జేయనుపాయమొక్కటియుఁ ♦ జెందఁగ ముక్తిఁ గురంగలోచనా! ౩౦

ఉ॥ సూనులు రాజ్యభారమును ♦ సొంపుగఁ బూనఁగనర్హులున్నవా
రేను వసుంధరాభరము ♦ నెంతయుమోసి భరంబుఁజెందితిన్
మానిని రమ్మువెంట నను♦మానములేదు పురీజనంబుతోఁ
గానఁగఁబోయెదన్ సురని♦కాయ్యములన్ గల తీర్థకోటులన్. ౩౧

క॥ గోవిందునను గ్రహమున, నేవెంటఁ గొరంతలేక ♦ నెల్లసుఖములే
నీవరకు ననుభవించితి, గోవిందుని సేవసేయఁ ♦ గోరెదనింకన్. ౩౨

తే॥ చచ్చువరకెప్పు డుదరపో♦షణముకొరకుఁ, బాటుఁబడుటయ కాని శ్రీ♦పద్మనాభు
సేవ సేయకయున్నట్టి ♦ చెడుగుపెద్ద, బరువుమోసెడియెద్దుగాఁ ♦ బలుకఁదగదె.

వ॥ ఇట్లు పలికి యారాత్రిఁ గొంతవఱకు మాధవకథాసుధన్ గ్రోలుచుండి నిద్రింపు
చుండ నిశాంతంబునఁ దపస్వియగు నొక బ్రాహ్మణుని స్వప్నంబునం గని మే
ల్కని స్నానాది నిత్యకృత్యంబులు నిర్వర్తించి కొలువుండునంత. ౩౪

గీ॥ దండ మొకచేత నొకచేఁ గ♦మండలంబుఁ, బట్టువాఁడును నారలుఁ♦గట్టువాఁడు
జడలవాఁడుఁగృశాంగుఁడుఁ♦బుడమిరేని, యక్షులకు జటి యొకఁడుఁబ్ర♦త్యక్షమయ్యె.

క॥ వచ్చిన యా విప్రునిగని, విచ్చేయుఁడటంచు భక్తి♦వినయంబులతో
నచ్చుగ నర్చనలిడితో,డ్తెచ్చి కనకపీఠినిడి య♦ధిపుఁడిట్లనియెన్. ౩౬

ఉ॥ ఎచ్చటనుంచి యెచ్చటికి ♦ నేగెదరయ్య ద్విజాగ్రగణ్య! మీ
రిచ్చటికేగుదెంచుట మ♦దీయగృహంబు ననున్ గృతార్థతన్
బుచ్చుటకే కదా జడులఁ ♦ బ్రోచుటకై యరుదెంతు రిట్టివా
రిచ్చజనించెనయ్య యొక ♦ యీ♦ప్సితమద్ది వినుండు తెల్పెదన్. ౩౭

ఉ॥ మీరు సమాధితత్పరులు ♦ మిక్కిలి శ్రేష్ఠులు సర్వతీర్థముల్
వారక దేశదేశముల♦పారములౌ విబుధాలయంబులన్

గూరిమిఁగాంచి నార్జన ని♦కుక్షినిఁజేరగనీని క్షేత్రమ
వ్వారిగము క్తినీఁగల సు♦పర్వుఁడెవండు నెరుంగఁజెప్పుడీ. ౩౯

వ॥ అనుటయు జటిలుండిట్లనియె.

క॥ భవమునుబొందఁగనీయని, దివిషద్వరుఁడట్టి పుణ్య♦తీర్థంబెదియో
వినిపించెద నిపు డది నే, నవధానంబుగనువిను మ♦యా! భూమీశా! ౪౦

క॥ ఉరుసంసారజ్వరసం, హరుఁడుండా రామచంద్రుఁ-డనుచు నెరుఁగుమా
వరమునిజనసంసేవ్యుఁడుఁ, బురుషోత్తమసంజ్ఞలోక-పూజ్యుండతఁడే॥ ౪౧

చ॥ తిరిగితి నెల్ల దేశములఁ ♦ దీర్థములన్నిటిలో మునింగితిన్
దురితమహాటవీదహన ♦ తుల్యములై చెలువొందుచున్న స
త్పురములఁజూచితిన్ సవన ♦ భుక్కులఁబూజలఁదన్పితిం క నే
నెరుఁగనివేవిలేవుధర ♦ ణీశ్వరయీధరణీతలంబునన్ ౪౨

క॥ కంటి నయోధ్యనవంతిక, గంటినివిమలాఖ్యపురము ♦ గాంచీ పురముం
గంటిని గోకర్ణంబును, గంటిహరిద్వారహాట♦కక్షేత్రములన్. ౪౩

క॥ కంటినిసరయూనది నేఁ, గంటినిదాపినిసముద్రి ♦ గామినిరేవన్
గంటినిముక్తినిజూచిన, వెంటనెయిడుమల్లికాఖ్య ♦ విపులనగంబున్. ౪౪

తే॥ పతితమానుషగాత్రసం ♦ స్పర్శముననను, నీలవర్ణోదకములువి♦నిర్మలంబు
లగుట నీ తీర్థమఘనాశ ♦ నాఖ్యతీర్థ, మనఁగఁబరగెనుగంటిఁబ్ర♦త్యక్షముగను. ౪౫

సీ॥ అమరదానవసేవి ♦ తాష్టాపదవికార, వరచతుర్ద్వారగో♦పురము లెచట
నిద్రిపోవలయంబు ♦ నిధన మొందిన మోక్ష, మనెడిశుత్యర్థమ♦స్వర్థ మెచట
బశుమృగకీటక ♦ పతగమనుష్యపా, షాణము లెవరైన ♦ జకురిలెచటఁ
బ్రహ్మహత్యాదిపా♦పములఁబోఁదోలుతి, విక్రమదేవు ని♦వేశమెచటఁ.

తే॥ గలవాపొందినదోమైరో♦కలదాయట్టి, బ్రహ్మజల శుభపూర ♦ ప్రభాసమాన
గోమతీవాహినీస్నాన ♦ కుశల సకల, పుణ్యపురుషాఢ్య ద్వారకా ♦ పురముగంటి.

వ॥ సకలహత్యాలతాలవిత్రంబగు కురుక్షేత్రంబును ననంతపాతకోపపాతక శిలోచ్చ
యాశని సదృశంబగు శమంతపంచకంబును సుకృతైకరాశియగుకాశింగంటి. ౪౬

సీ॥ అన్నపూర్ణా విశా♦లాక్షీసమేతుఁడై, యెలమి విశ్వేశ్వరుఁ♦డెచటనుండు
గంతుఁ గానెడివారి ♦ కర్ణబిలంబుల, శివుఁడు తారకమెటఁ ♦ జెప్పుచుండుఁ
చీమలెల్కల్ క్రిముల్ ♦ దోమలు మొదలుగా, నేవియైనను ముక్తి♦నెచటఁగాంచు
నివసించువారల ♦ నిఖిల దుష్కృతరాశి, పంచబంగాళమై ♦ పారిపోవు

తే॥ దండికలఁడంచు నొక్కరైనఁ♦దలఁచరెచటఁ, గర్మశేషంబుఁ బరమునఁ♦గాంచరెచటఁ
గాలభైరవదేవుఁడె ♦ ప్రేలునట్టి, వారణాశిని వర్ణింప♦వశమె నాకు. ౮౮

తే॥ విశ్వనాథాఖ్యుఁ డెన్నొందు ♦ వేటకాఁడు, కాశియనువింట నారిగా ♦ గంగఁగట్టి
కోలగా మణికర్ణికఁ ♦ గూర్చి భక్త, జనఘనాఘ మృగంబులఁ ♦ జంపుచుండు.

వ॥ నరేంద్రా యీ యానంద వనమాహాత్మ్యం బా భాగీరథీప్రభావం బా మణికర్ణికా విభవం బా విశ్వేశ్వరు మహిమం బెన్నుటకు నచ్చెలువకేనికైనం దరంబుగాదది యట్లుండనిమ్ము. ౯౦

క॥ ధరణిం గల తీర్థంబులు, నెఱిఁగాంచితిఁగాని నీల♦గిరిఁ బోలుగిరిన్
బురుషోత్తమదేవునకెన, యానిర్జరునెందు నీజ♦గానన్ గానన్. ౯౧

చ॥ ధరణిప శ్రద్ధధానులయి ♦ తన్నగముల్ భజియించు మానవుల్
పరగ సనాతనంబయిన ♦ బ్రహ్మపదంబునుగాంతు రతీర్థముల్
దిరుగుచుఁ బోయి చూచితిని ♦ దేవనదీసరితా మదీశ శం
బరవర శీకర ప్రసర ♦ ప్లావిత ప్రాంగణమా గిరీంద్రముల్. ౯౨

క॥ బొల్లను నేగిరి మహిమం, బెల్లెరుఁగ రొక్కచిత్రమేఁ గంటినట్లన్
భిల్లులు చతుర్భుజులుచే, విల్లుగలారం దరమిత ♦ వీరులు వింటే. ౯౩

తే॥ కందమూలఫలాది భ♦క్ష్యములఁదినుచుఁ, గాలమునుబుచ్చు నావిలు♦కాండ్రఁజూఁడ
నొక్క సందేహమప్డు నా ♦ కొదవెనాల్గు, చేతులుండుట కేమిరో యా ♦ హేతువనుచు.

వ॥ మఱియు. ౯౪

సీ॥ శంఖచక్రగదాబ్జ ♦ శార్ఙ్గోల్లసితపాణు, లచ్యుతలోకవా♦సాభరూపు
లయ్యారెవనమాలి ♦ కాభిరాములువిజి, తేంద్రియులీభిల్లు ♦ లెల్లవారు
బ్రహ్మాదులకునైనఁ ♦ బడయశక్యముఁగాని, వివిధీరికెట్లు సం♦భవములయ్యె
బలెవిష్ణుభక్తుల ♦ వలెనున్నవారంచు, డెందమందద్భుత ♦ మొందివారిఁ

తే॥ జేరిమీరేమి పుణ్యంబుఁ ♦ జేసిపూర్వ, మిట్టిరూపంబుఁగాంచినా ♦ రెవరుమీరు
చెప్పుఁడనన్ను హాస్యంబుఁ ♦ జేసివారు, నవ్వుకొనుచిట్లుపలికిరి ♦ నరవరేణ్యా. ౯౫

తే॥ అయ్యయోనీవువిప్రుఁడ ♦ వయ్యుఁదెలియ, వైతివే పిండమాహాత్మ్య♦మనుచుఁ గేర
డంబుఁ జేసిననేను బిం♦డంబనంగ, నేదదే దేవతకుఁదగు ♦ నిడఁగనంటి. ౯౬

వ॥ అప్పుడా కిరాతులు నన్నుగాంచి యిట్లనిరి. ౯౭

సీ॥ విప్రుఁడా మానుడుల్ ♦ వినుము మాపిల్లవాఁ, డర్భకులనుగూడి♦ యాడుకొనుచు
నేరేడుపండ్లను ♦ నిత్యంబు దినుచొక, నాఁడుఁగిరిడాతమి ♦ నగశిఖరము

బాలులతో నెక్కి ♦ ప్రవిమలగారుత్మ, తాదిరత్నాఢ్యకు♦డ్యములఁగల్గి
తనకాంతిచేనంధ ♦ తమసంబుఁబోకార్చు, చుండు దేవాలయ ♦ మొకటిఁగాంచి
ఆ॥ స్వాంతమందువిస్మ ♦ యమునొందిదే దేవ, తాలయంబొ? భళిర ♦ యరిగిచూతుఁ
గాకయనుచు మెల్లఁగా నప్డుగోహంత, పోతవితతితోడఁ ♦ బోయిపోయి. ౫౯

శా॥ కాంచెన్ గాంచన ప్రోల్లసన్మకుట స♦ద్గ్రైవేయ రత్నస్ఫుర
త్కాంచీకంకణహార నూపురమహా ♦ కల్పాభిరాముఁ బదా
బ్జాంచచ్ఛ్రీతులసీదళాభరణు దే♦వాధ్యక్షు మూర్తీభవ
చ్చంచచ్చక్రగదాబ్జశార్ఙ్గజల రు♦ట్సంసేవితాంఘ్రిద్వయున్. ౬౦

వ॥ మఱియు నక్కడ నారదాది పరమభాగవత మునిజన సేవ్యుండును దర్శనమాత్రాఖిల మానుషాపవర్గప్రదుండును నగు నప్పురుషోత్తమస్వామి కభిషేకంబు సేయువారును మనోహర సురభికుసుమంబుల నర్చనల సల్పువారును ధూపదీపంబుల నొసంగువారును నవవిధాన్నంబుల నైవేద్యంబు సేయువారును నీరాజనం బిచ్చువారును నృత్యగానంబులు సేయువారును నై కొంతవరకు సత్కథా కాలక్షేపం బొనర్చి దేవతలు వారివారి యునికిపట్లకుంబోవ నంతయుంజూచుచు. ౬౧

తే॥ బ్రహ్మముఖ్యులకందఁగ ♦ రానిదాని, భాగ్యవశమునముందరఁ ♦ బడినదాని
నారసింహాని వేదితా ♦ న్నకణమొకటి, దీసికొనితినెనమావాఁడు ♦ ద్విజవరేణ్య. ౬౨

క॥ తినునంత సరోజాక్షుని, గనునంతఁజతుర్భుజములు ♦ కలవాఁడై శ్రీ
వనజసుదర్శనముఖలాం, ఛనములచేనొప్పువాఁడు ♦ చక్రివిధమునన్. ౬౩

క॥ డెందంబున నరుదందుచ, మందగతిన్ వచ్చియచటి ♦ మహిమనతఁడుమా
కందరికిని దెలుపఁగనా, నందంబునఁబోయిచూచి ♦ నారము విష్ణున్. ౬౪

ఆ॥ భక్తిమెఱ్ఱిక్కులిడుచు ♦ భగవన్నివేదితా, న్నంబుఁదినుచునుండ ♦ నళినసయను
దాసరూపమపుడ ♦ తాల్చితిమేమింక, వేరచెప్పనేల ♦ పిండమహిమ. ౬౫

క॥ వినవలసినదీవంతయు, వినిచితిమికదా? యటంచు ♦ భిల్లులు వలుకన్
మనమునసద్భుతమొందుచుఁ, జనివిష్ణు పదీసముద్ర ♦ సంగమమందున్. ౬౬

చ॥ మునిగిపవిత్రమూర్తినయి ♦ మోదమునంజనికంటి రత్నపుం
గనులవెలుంగు శృంగమును ♦ గంటిని గంటికిఁబండువౌనటుల్
వనజభవాదిసర్వసుర ♦ వంద్యపదున్ బురుషోత్తమాభిధున్
దినుమఁ బ్రసాదమచ్యుతుని ♦ తీరుచఁగంటిఁ జతుర్భుజత్వమున్. ౬౭

వ॥ మఱియు.

తే॥ శంఖినై తినిగదినై తి ♦ శార్ఙ్గపాణి, నై తినిరథాంగపాణినే ♦ నై తిఁబద్మి
నైతిఁ గుండలినై తినే ♦ మందుఁదల్లి, పాలికెప్పుడుఁ దాఁవనివాఁడనైతి. ౬౯

తే॥ మనుజనాయకనీవు నా♦మాటవినుము, వినుచునాగిరిరాట్కూట♦మునకుఁజనుము
చనుచునాపురుషోత్తమ♦స్వామిఁగనుము, కనుచునై వేద్యమునుభక్తిఁ♦గొనుమదినుము.

క॥ తినినంతనె శంఖసుద, ర్శనముఖలాంఛనములెల్ల ♦ సంప్రాప్తములౌ
జనిలేనివాఁడ వగుదువు, పనిలేదే తీర్థములకుఁ ♦ బరుగిడనధిపా. ౭౧

వ॥ అనిన నృపుం డిట్లనియె. ౭౨

చ॥ క్షితిసురవర్య మీరిపుడుఁ ♦ జెప్పఁగ నా పురుషోత్తమాఖ్యదై
వతమహిమంబు వింటిని కృ♦పామతిఁ దీర్థములేగువారికే
వితమున సంచరింపఁగల♦భించును బూర్ణ ఫలంబు యాత్రలం
చితముగఁజేయ నెద్దివిధిఁ ♦ చెప్పఁగదే యనఁబారుఁ డిట్లనెన్. ౭౩

చ॥ చెలువుగఁ దీర్థకృత్యమును ♦ జెప్పెదనే వినుమా జరావలీ
పలితశరీరుఁడైన దృఢ♦వంతుఁ డెవండయినన్ శరీరమా
విలమపమృత్యుదూషితమ♦విశ్వసనీయమటంచు నెంచికే
వల పరమార్థచింతకల ♦ వాఁడయి శ్రీశు భజింపఁగావలెన్. ౭౪

క॥ హరినామస్మరణంబున, హరినామశ్రవణమునను ♦ హరిపదపూజన్
హరిపదవందనమునమతి, నిరతముఁ జేర్పంగవలయు ♦ నిఖిలవిరతుఁడై. ౭౫

తే॥ సర్వమతిదుఃఖదము క్షణ♦స్థాయి నశ్వ,రంబటంచు నెరింగి యా♦యంబుజాక్షు
నచ్యుతుని జన్మమృత్యుజ♦రాన పేతు, భక్తివల్లభు భజియింప♦వలయు భూప! ౭౬

వ॥ కామ క్రోధ లోభ మోహ దంభ భయ ద్వేషాసూయాదులకు దూరుండైన
నరుండెట్టి దుఃఖంబుల నొందఁ డతం డచ్యుతపముఁ డేరికి సత్సాంగత్యం బవశ్య
కర్తవ్యంబు దుష్కృతతూల శైల జ్వాలనులును లోకపవిత్రులు నగు సజ్జనుల
దర్శనంబుఁ దీర్థంబులంగాని లభింపదు; సంసార భీరువుఁ డిట్టి పుణ్యులదర్శనంబులకై
తీర్థంబులకరుఁగవలయునని చెప్పి బ్రాహ్మణుండు మఱల నిట్లనియె. ౭౭

ఉ॥ తీర్థములుఁ బవిత్ర♦తీర్థాశ్రయంబులు, తీర్థములు సుపుణ్య♦ధీమదాశ్ర
యంబులగుట దురిత ♦ హరణసమర్థంబు,లయ్యెఁ దద్విధాన ♦ మవధరింపు. ౭౮

సీ॥ తీర్థయాత్రలకేగు ♦ ధీరులన్నిఁటియందు, ముందు వైరాగ్యంబు ♦ నొందవలయు
నజినదండకమండ♦లాదులఁ గైకొని, తైర్థికవేషంబుఁ ♦ దాల్చవలయు
రామ శ్రీరామ శ్రీ♦రామయంచొగి తీర్థ,ములయందు భక్తిచే ♦ మునఁగవలయు
కేశంబులందు దు♦ష్కృతము లుండుటఁ జేవ, వన మందులనుజేసి♦కొనఁగవలయు

తే॥ క్రోసుదూరంబుకన్నను ♦ గూడదుచనఁ, దగదు లోభగుణంబెప్డు ♦ తైర్థికులకు
నగునుదుష్కృతమనియమం♦బుగఁజరింపఁ, బూర్ణఫలమబ్బు శాస్త్రోక్త♦ముగ నటింప.

ఆ॥ పాణిమానసములుఁ ♦ బాదముల్ విద్యాయ, శస్తపస్సులెటసు♦సంహితంబు
లౌనోవాఁడు భూత♦లాధిప! నిజమాఁడు, వాఁడుఁ దీర్థఫలముఁ ♦ బడయఁగలఁడు.

మ॥ "హరి! గోపింద ముకుంద దైత్యజన సం♦హారీ సరోజాక్ష శ్రీ
ధరనారాయణ పద్మనాభ నృహరే ♦ దామోదరా మాం సము
ద్ధర సంసారమహాబ్ధి మగ్న"మనుచున్ ♦ దానాల్కచేఁ బల్కుచే
సిరియింటం గలవాఁడు గాలినడచే ♦ క్షేత్రంబులన్ బోవనా. ౮౧

ఆ॥ అటులఁ బోమెనేని ♦ యందుఁ బూర్ణఫలంబు, బండ్లమీఁద సర్ధ♦ఫలమునందుఁ
బాదుకలనుబోవఁ ♦ బడయుఁ జతుర్థాంశ, మష్టభాగమబ్బు ♦ నన్యసేవ. ౮౨

క॥ పరులకు నెరిగించెడివాఁ, డెరుఁగకఁ దీర్థములఁగూర్చి ♦ యేగెడివాఁడో
నరవర తృతీయభాగం, బరభాగముఁగాంతురు వరుస ♦ నవనీ స్థలిలోన్. ౮౩

క॥ గోయానంబున యాత్రికుఁ, బోయెడివాఁ డొందుగోవుఁ ♦ బొలియించునఘం
బాయాసమహోఁ జనదా, దాయముఁగొని పరులకై వృ♦థయగుటచేతన్. ౮౪

క॥ తనకుందోచిన భంగిన్, జనువాఁ డఘచయముఁ ద్రోయఁ♦జాలును నియతిన్
జనువాని గురిచి వేరుగ, ననవేలన్ ముక్తిఁగాంచు ♦ ననఘుం డగుచున్. ౮౫

తే॥ ఇదియ తీర్థవిధానమే ♦ నింతవరకు, సంగ్రహంబుగఁ జెప్పితి ♦ సాంగముగను
నీవు నియమంబుతోడనా ♦ నీలశైల, మేగి పురుషోత్తముని భజి♦యింపుమయ్య.

మత్తకోకిల॥ అందుఁగాంచెద విందిరేశప♦దాంబు రుద్బలి సక్తులన్
గందువంతట వారుదెల్ప న♦ఖండభక్తిని శార్ఙ్గిణీ
డెందమందున నట్టిభక్తిఁ గ♦డిందిగాఁ గృపసేయునీ
కందుచేత సనందనాదుల ♦ కందరానిపదంబగున్. ౮౭

వ॥ అనిచెప్పి వెండియు నిట్లనియె. ౮౮

ఆ॥ అవనినాథతీర్థ ♦ యాత్రాఫలం బెవ్వఁ, డైన వినినయంత ♦ నఖిలదురిత
చయముఁ బారఁదోలి ♦ సంశుద్ధుఁడై సాధు, సేవఁజేసిముక్తిఁ♦జెందఁగలఁడు. ౮౯

సీ॥ సౌమిత్రివినుమిట్లు ♦ భూమిదేవుఁడుఁదెల్పఁ, బతిసంతసించియా ♦ బ్రాహ్మణుని ప
దంబులకెరఁగుచుఁ ♦ దత్తీర్థదర్శనో, త్సేకాతివిహ్వల ♦ చిత్తుఁడగుచు
వనెమంత్రితోవింకె ♦ మనపురిలోనున్న, పౌరులతోనిట్లు ♦ పరగననుము
మనరాజుపురుషోత్త ♦ మక్షేత్రయాత్రికుఁ, దనకుటుంబముతోడఁ ♦ దరలెననుము

తే॥ శీఘ్రముగమిమ్ముఁరమ్మని ♦ చెప్పెననుము, పిన్నలును బెద్దలందరు ♦ వెడలుఁడనుము
తివిరిరాకున్న శిక్షవి♦ధింతు ననుము, నీవునుంబైనముం గమ్మ ♦ నేడెచనుము.

క॥ పురుషోత్తముఁగనలేక ను, దరపూర్తికిఁబాటువడెడి ♦ తనపుత్రాదుల్
మఱిమిత్రు లమేధ్యముఁదిను, చరుదుగఁదిరుగాఁడు పందు♦లని చెప్పఁదగున్. ౯౧

తే॥ హరిముకుందజగన్నాథ! ♦ యనుచునొక్క, పరిస్మరింపఁబవిత్రులఁ ♦ బరపుహరికి
శరణనుచు భక్తినొక నమ♦స్కారమీ న,గర నివాసులు చేతురు♦గాకసచివ! ౯౨

వ॥ ఇట్లుపలుకు భగవద్గుణ గుంభితఁబులును మనోహరంబులును నగు నృపాలువచ నంబులకలరి సత్యవచనైక కృతాదరుండును సత్యానామధారియగు నాసచివుం డిట్లనియె. ౯౩

క॥ నీలగిరివసఖుండగు, నీలగిరివాచలేంద్ర ♦ నిలయు హరిఁగనన్
బోలదనువారుకలరే, నీలగిరివాచలేంద్ర ♦ నిజముగఁ జెపుమా. ౯౪

తే॥ అయ్య మీయాజ్ఞఁజేసెద ♦ నంచుమంత్రి, యేగి భటులకదంతయు ♦ నెరుకసేయ
దంతిపై నెక్కి పటహవా♦ద్యములు మొరయ, నన్నివీధులఁ దిరుగుచి♦ట్లనిరి వారు.

సీ॥ మనరాజు పురుషోత్త♦మక్షేత్రయాత్రికుఁ, జనును రేపో పుర♦జనములార
అందరమిమ్ము ర♦మ్మనుచు నాజ్ఞనొసంగి,నాడు మీ స్వజనంబు ♦ తోడరండు
అఖిలసంసారమ♦హాబ్ధి నావేల్పుగో,ష్పదముగ దాటింపఁ ♦ జాలునంట
దర్శించి తత్ప్రసా♦దముఁగొన జకార్ది, చిహ్నితభుజములు ♦ చెలఁగునంట
ఆ॥ రానివారినెల్ల ♦ రప్పించి మనరాజు, శిక్ష యముఁడువోలెఁ ♦ జేయునంట
యట్టి కష్టమేల♦నయ పోయి మీవారు, మీరు పరమపదముఁ ♦ జూరఁగొనుఁడు.

క॥ అది విని పౌరజనంబులు, ముదమునఁ బొదలుచు రమేశుః ♦ బురుషోత్తమునిన్
దిదశార్చితుఁగనఁ గుతుకము, గదురనెదలఁబదుఁడటంచుఁ ♦ గదలిరి భక్తిన్.

సీ॥ హరి దర్శనంబబ్బె ♦ నంచు శిష్యులతోడ, విభుని దీవించుచు♦విప్రవరులు
ధన్యులమని ధను♦ర్ధరులైన క్షత్రియుల్, వస్తుక్రియాంచిత ♦ వైశ్యవరులు
నిస్సారసంసార ♦ నిస్తారమునుగంటి, మని పొంగుచు విరించ ♦ నాంఘ్రిభవులు
చాకలుల్మంగలు ♦ ల్చర్మకారులు భిత్తి,కారకుల్ తైలవి♦క్రియులు చరులు
తే॥ వందిమాగధసూతులు ♦ వాద్యధరులు, బట్టలమ్మెడివారలు ♦ వంటవారు
కుట్లుపనివారు పౌరాణి♦కులు నృపాలు, నాజ్ఞ వెడలిరి పొదలప్ర♦హర్ష మెదల. ౯౭

క॥ వైద్యులు పరిహాసకు లతి,హృద్యముగన్ బాడువార ♦ లితిహాసాల్వా
రుద్యోగస్థులు గారడి,విద్యలఁ బేర్గొన్నవారు ♦ వెడలిరి వరుసన్. ౯౯

ఆ॥ క్షౌద్రవితతి కుంభ ♦ కారులు పశ్యతో, హారులు దమలపాకు ♦ లమ్మువారు
పరఁగఁ జిత్తరువులు ♦ వ్రాసెడివారును, బోయలరిగి రినుని ♦ బొగడుకొనుచు.

వ॥ అంత, ౧౦౧

క॥ శ్రీలలనాధిపుఁగన భూ, పాలుఁడుఁ బోనున్న వాఁడు ♦ పరిజనములతో
నాలస్యంబిఁక జేయుటఁ, బోలదనుచు లోకబాంధ♦వుం డుదయించెన్, ౧౦౨

ఉ॥ అంతటఁ గాల్యకృత్యముల ♦ నన్నిఁటి జక్కఁగఁదీర్చి యా ధరా
కాంతుఁడు విప్రవర్యుఁ గుతు♦కంబున వేఁ బిలిపించి యా దయా
స్వాంతుని యాజ్ఞఁ దా వెడలి ♦ పౌరతతుల్ తన వెంటరాఁ బురీ
ప్రాంతముఁ జేరి వెల్గె నుడు ♦ రాజగతుండగు చంద్రుఁడో యనన్. ౧౦౩

ఆ॥ ఇట్లు క్రోసుదూర♦మేగి క్షౌరంబు సే, యించుకొని హరిన్ స్మ♦రించుకొనుచుఁ
బుణ్యతీర్థమందు ♦ మునిగి దండకమండ, లాజినములఁ దాల్చి ♦ యంటదీక్ష. ౧౦౪

వ॥ తదనంతరంబ. ౧౦౫

మందాక్రాంతము॥ కామక్రోధాదులకు వెలియై ♦ క్రాలుహృత్పద్మమందా
శ్రీమానాథున్ సురపరివృఢుం ♦ జేర్చి భూమీంద్రుఁడేగెన్
భూమిధ్రావాస జయజయభో ♦ భోవిభో త్వంభవాబ్ధే
ర్మాముద్ధర్తుం క్షమయని జనుల్ ♦ రాఁగ భేరుల్ ధ్వనింపన్ ౧౦౬

సీ॥ ఎడనెడఁ దీర్థము♦లొప్పెడఁ గాంచి యందరీ, బ్రాహ్మణమహిమంబుఁ ♦ బరగ వినుచు
హరికీర్తనములఁ గా♦యకులఁ బాడించి త, చ్ఛ్రీకథాసందిత ♦ చిత్తులగుచుఁ
బుణ్యాస్రవంతుల ♦ మునఁగఁగంటిని నేటి, కహహా కృతార్థుండ ♦ నైతిననుచు
హీనాంగపంగ్వంధ ♦ కృపణార్తులను నన్న, దానాదికంబులఁ ♦ దన్పుకొనుచు
తే॥ విషయవిరతుండు నింద్రియ♦విజయుఁడగుచు, మధువిభంజన పురుషోత్త♦మా! రమేశ!
హరిముకుంద జనార్దన♦ యనుచుఁ బోయి, పోయి పొడఁగాంచె నృపుఁడొక్క♦ పుణ్యనదిని.

తే॥ చూచి యందలి చక్రాంక ♦ శుద్ధశిలలఁ, జూచి మానులఁ దటనివా♦సులను జూచి
చూచి కండ్లారనదియొక్క♦ సొబగును దల, యూచి యూచి ద్విజేంద్రునిఁ♦ జూచి పలికె.

క॥ ఇది యేనదినామతికతి, ముదమున్ గలిగించెఁ జెపుమ ♦ మునివర యనినన్
సదయుండై యిట్లని చె, ప్పఁదొడంగెన తండు మధుర ♦ వాగ్గుంభనలన్. ౧౦౯

సీ॥ వినుమయ్య గండకి ♦ యనుపుణ్యనదియది, దీని నెప్పుడు దేవ ♦ దితిజవరులు
సేవించెదరు పుణ్య ♦ జీవనీయప్రవా, హయగుటఁ దాపసా♦యతనమయ్యెఁ
గనునంతగా యక ♦ కలుషంబుఁ బోకార్చున్, స్పర్శమానసికంబు ♦ సంహరించు
వాచికాఘము జల ♦ పానంబుచేఁ బాపు, నీ నదీ మాహాత్మ్య♦ మెన్నఁదరమె

ఆ॥ మునువిఘాతపాపు ♦ లనుబవిత్రులఁజేయఁ, గాఁదలంచితనదు ♦ గండములను
గారుస్వేదబిందు ♦ గణముచే నీమహా, నదిని సృష్టిఁజేసె ♦ నరవరేణ్య! ౧౧౦

క॥ గండంబులఁ బుట్టుటచే, గండకియనఁ బరఁగె నెట్టి ♦ కల్మషుఁడు నృపా
ఖండల జననీగర్భగ,తుం డెప్పుడుగాఁడు దీని ♦ తోయస్పర్శన్. ౧౧౧

—♦ సాలగ్రామ మాహాత్మ్యము. ♦—

ఉ॥ ఈతటినీభవంబులగు ♦ నెల్లశిలల్ దగు చక్రచిహ్నలన్
బూతము లీశిలాతులును ♦ పుణ్యదముల్ భగవత్స్వరూపముల్
భూతలనాథ! యీశిలలఁ ♦ బూజలొనర్చెడి వారలే మహా
పాతకులైనఁదల్లి చనుఁబాలను ♦ గ్రోలరు ముం దిఁకెప్పుడున్. ౧౧౨

క॥ పరధనదారాపహరుల్, దురితాత్ములు దంభలోభ ♦ దూషితులెప్పుడున్
వరసాలగ్రామములా, దరమున్నను బూజసేయఁ ♦ దగదు నృపాలా. ౧౧౩

క॥ ద్వారవతీ భవచక్రిసు, పూరితములు గండకీ స♦ముత్పన్నములౌ
సారశిలల్ పురుషచయా, పారజని కృతాఘచయము ♦ ఁబారందోలున్. ౧౧౪

క॥ నిరతము దురితశతంబులుఁ, గరమరుదుగఁ జేసినట్టి ♦ కల్మషుఁడైనన్
వరసాలగ్రామశిలో, పరి జలపానంబుఁజేసి ♦ పరిశుద్ధుఁడగున్. ౧౧౫

సీ॥ బ్రాహ్మణ క్షత్రియ♦వైశ్య శూద్రులు వేద, మార్గానుసారులై♦ మహితభక్తి
బూజసాలగ్రామ ♦ ములకుఁజేసినయంతఁ, జెందరు భవముఁగాం ♦ చెదరుముక్తి
విధవయైన సుశీల ♦ విమలగుణాన్విత, సధవయైనను భువి♦స్వస్వహితము
లనుగోరు స్త్రీలు సా♦లగ్రామమునుచింప, ఁబోల దెప్పటికెంత ♦ మోహమున్నఁ
ఆ॥ బూజఁజేసెనేని ♦ పుణ్యంబుఁ గో♦ల్పోయి కూలునరకమందుఁ♦గువలయాక్షు
వజ్రహతికె మిన్న ♦ వనితలచేతులఁ, బూజసేయునట్టి ♦ పుష్పచయము. ౧౧౬

చ॥ అతివలచే శిలోపరిస♦మర్పిత చందన మా విషాభమా
యతివలుఁ బూజసేయు కుసు♦మావళి వజ్రసమాన తీక్ష్ణమా
యతివలుఁ బెట్టునట్టి మృదు♦లాన్నరసంబులు కాలకూటమా
యతివలుసేయనిట్లు నిర♦యంబున నుండెద రొక్కకల్పమున్. ౧౧౭

క॥ ప్రకటాఘాచారుఁడు వెర,వక బ్రాహ్మణ హత్యసేయు ♦ వాఁడుకలుష దా
హకమగు సాలగ్రామో,దక పానంబునను బొందుఁ ♦ దప్పకముక్తిన్. ౧౧౮

ఆ॥ చందనంబుఁ దులసి ♦ శంఖంబుఘంటయు, జలముఁదామ్రపాత్రి ♦ చక్రశిలలు
హరిపదామృతంబు ♦ నచ్యుతునామామృ,తంబుఁ దొమ్మిదఘవి♦దాహకములు.

తే॥ శాస్త్రవేత్తలు శాంతులౌ ♦ సర్వమునులు, వేరువేరుగఁ దద్బిందు ♦ బిందువునకు
సర్వతీర్థ పరిస్నాన ♦ సర్వక్రతుస,మర్చనలకంటె నృప ఫల ♦ మధిక మనిరి. ౧౨౦

క॥ సాలగ్రామార్చనమెట, శిలయుతులచేతఁ బూజ ♦ సేయంబడునో
నాలుగుక్రోసులవరకది, మేలగుతీర్థంబటంద్రు ♦ మేదినిలోనన్. ౧౨౧

క॥ సమములుపూజార్హములౌ, సమములలో రెంటిఁబూజ ♦ సలుపన్ దగద
ర్హములువిషమంబులెప్పుడు వి, షమములలో మూఁటిఁబూజ ♦ సలుపఁదగదుసూ.

క॥ ద్వారవతీ భవచక్రం, బౌరయగండకినిఁబుట్టు ♦ సశ్మశ్రేష్ఠం
బీరెంటికి సంగమమెట, భూరమణా! గంగయుండు ♦ బూర్తిగనచటన్. ౧౨౩

సీ॥ ఆయుర్యశశ్శ్రీబ ♦ లాదులఁబోకాచున్, సపనీశరూపము ♦ లైనశిలలు
కావునమృదువులుఁ ♦ గడురమ్యశిలలుఁబూ, జింపఁగానెంతయుఁ ♦ జేర్చుసిరులు
ఆయురర్థంబుల ♦ నందఁగోరిభజించి, యవిగ్రహాపరముల ♦ నందఁగలఁడు
హరినుతిజిహ్వానా ♦ హరిశిలహృదయమం, దంటిశము న మృతి ♦ యందుఁగల్గ
ఆ॥ భాగ్యశాలిపొందుఁ ♦ బరమపదంబు నే, యూరికైనఁ బోవు ♦ చుండి శిలను
భుజముఁజేర్చి మోయు ♦ పుణ్యుఁడగ్గడ్గన, నశ్వమేధఫలము ♦ నందుఁజుమ్ము.

ఆ॥ యతివరుండు స్నిగ్ధ ♦ మైనసాలగ్రామ, మవనిదేవుఁడీత్రయంబునే న
భేదమేమిహూకు ♦ లేదనియచ్యుతుఁ, డంబరీషుతోడ ♦ ననియెమున్న. ౧౨౫

క॥ పాపులపాపౌఘంబులఁ, బాప హరి త్రిరూపములను ♦ బడసెను వీనిన్
బాపమతిన్ దూషించిన, పాపుఁడు నిరయముననుండుఁ ♦ బ్రళయమువరకున్.

ఆ॥ పూజసేయఁబోవు ♦ పుణ్యాత్ముఁగన్గొని, కూడదనుచు మాన్పు ♦ కుత్సితుండుఁ
దల్లిదండ్రిబంధు ♦ తతితోడఁదాఁగూలు, ఘోరతీక్ష్ణనరక ♦ కోటులందు. ౧౨౭

క॥ శ్రేష్ఠంగని శిలవిధి ని, ర్దిష్టముగ భజింపుమనుచుఁ ♦ దెల్పఁగలబ్ధా
భీష్టుండై వైకుంఠం, బిష్టులుఁ బూర్వజులతోడ ♦ నేగునెవాఁడున్. ౧౨౮

సీ॥ ఇందుకుఁదెల్పెద ♦ నితిహాసమొక్కటి, వినుమయ్యకీకటం ♦ బనునధర్మ
దేశంబుకలదందుఁ ♦ దీక్ష్ణస్వభావుఁడు, శబరుఁడన్పుల్కస ♦ జాతివాఁడు
శరధనుశ్శరధులు ♦ ధరియించువాఁడెప్డు, జీవహింసలఁబెల్లు ♦ సేయువాఁడు
తీర్థయాత్రులఁగొట్టి ♦ తీసిప్రాణాల్వారి, ధనమంతయును దోచి ♦ కొనెడువాఁడు
తే॥ విషవిలిప్తశరాగ్రుఁడు ♦ వివిధజీవ, భయకరుఁడు రాగయుక్తుఁడు ♦ భయదవేషుఁ
డనవరతజంతుభయదకా ♦ ననవిహారుఁ, డొకఁడుకలఁడఖిలజనమ ♦ హోగ్రుఁడగుచు.

వ॥ ఆదుష్టుండుఁదనకు మరణంబుఁ గలదని యెఱుంగక నిరంకుశప్రభావుండై మెలంగు చుండునంత నొక్కనాఁడు. ౧౩౦

తే॥ పాశముద్గరపాణులు ♦ భయదమూ ర్తు, లసితవర్ణులులంబోష్ఠు ♦ లసితలోహ
దండహస్తులు యమభటుల్ ♦ తామ్రకేశు, లరుగుఁదెంచిరి యాయర ♦ణ్యాటుకడకు.

ఉ॥ పక్కమనంగ వీని తలఁ బ్రద్దలుఁ గొట్టుఁడు దుడ్డుకఱ్ఱలన్
జెక్కలురెండుఁ గాఁగఁగొని ♦ చీల్చుఁడు నిల్వున వీనిదేహమున్
ముక్కలుముక్కలౌ నటుల ♦ ముప్పిడిఁగోయుఁడు మేనికండలన్
గ్రిక్కున రక్తపూరములుఁ ♦ గ్రిక్కునటుల్ఁ బడఁగుద్ది తన్నుడీ. ౧౩౨

వ॥ ఇట్లక్కిరాతుంజూచి పలుకుచుండ నంతలొకండిట్లనియె. ౧౩౩

మ॥ కృపలేశంబెద లేదు వీనికహహా ♦ యేనాఁడు జీవాళికే
యుపకారంబునుజేయఁ డర్థహరణో♦ద్యోగంబుఁ బ్రాణాపహా
రపరాకాంక్షయకాని వీనిరసనన్ ♦ రాగోజ్ఝితోఁదుంతునీ
కృపణుంగొట్టెద మొట్టిమొట్టియనుచున్ ♦ గీపెట్టఁగారాతిపై. ౧౩౪

క॥ అట్టిట్లు కదలకుండఁగఁ, బట్టికనులురెండుఁ బెరక♦వలెనని యొకఁడున్
జెట్టలనరికెదనని యొకఁ, డట్టులనే చెవులఁజేతు♦నంచు మఱొకఁడున్. ౧౩౫

తే॥ వచ్చు మొరకునిగని పర♦స్వరముభటులు, పలుకుచిట్టులఁ బటపటఁ ♦ బండ్లుఁగొరుకు
చుండనంతట వారిలో♦నొకఁడు సర్వ, మగుచుఁగరచినయంత నే♦యతఁడు మడసె.

క॥ అంతటఁ బాశంబులచే, నంతకభటులంటఁగట్టి ♦ యాతనిఁగశలన్
గుంతంబులఁ బొడుచుచునుదు, రంతక్రోధముననిట్టు ♦ లనిరి నృపాలా! ౧౩౭

పంచచామరము॥ అరే! దురాత్మ! నీవుచెంద ♦ మందునైన ధర్మ మా
చరింపనెంచవైతి దుర్వి♦చార! నీ శరీర మీ
ఖరాసిచేతఁగోసి ఖండ♦ఖండముల్ దగన్ దినన్
బిడాలవాయసాళిముందుఁ ♦ బెట్టనడ్డవందురా. ౧౩౮

సీ॥ పుల్కసాధమనీవు ♦ పుట్టినదాదిగా, హరిసేవనొకక్షణ♦మైనఁజేసి
యెరుఁగుదే నీవారి ♦ నేలఁగల్గితివెల్ల, నరులకు ద్రోహ♦హంబొనర్చికాదె
పాపదాహకమైన ♦ పద్మనాభునినామ, మెప్పుడైనను స్మరియించినావె
పుణ్యపూరుషులఁజం♦పుటకాని యిసుమంత, పుణ్యకృత్యముఁదలపోసినావె.
ఆ॥ కానఁగశలఁగొట్టి ♦ కట్టికుంభీపాక, రౌరవాంధకూప ♦ క్రూరలోహ
శంకుముఖ్యనరక శతములఁ బడఁద్రోతు, మంతకాజ్ఞనో! దు♦రాత్మ! నిన్ను. ౧౩౯

వ॥ ఇట్లాశమనకింకరులు పలుకుచుఁ బాశముద్గరదండ పరశ్వధపాణులై యా కిరాతుంబొడిచి పట్టుండు కొట్టుఁడు చెక్కలుసేయుండు ముక్కలుఁ గోయుఁడు లోహదండంబులఁ బిండిపిండిగ మోదుఁడనుచు నినుపగొలుసుల బంధించి కొని

పోవు సమయంబునఁ బరమభాగవత శిఖామణియగు నొక్కపురుషుం డరుదెంచి యదంతయుం గని దయార్ద్రహృదయుండై యయ్యో? యీ పుల్కసుండిట్టి కష్టంబుల నాయెదుట నొందుచుండఁ జూడఁగలనే? యితని నీ కష్టంబులవలన విముక్తుఁ జేసెదనని తలంచి తదంతికంబున కరిగి తులసీదళమిశ్రితంబగు సాలగ్రామ శిలాపవిత్రోదకం బతని వక్త్రంబున నుంచి శిరంబునఁ దులసీదళంబును హృదయంబున సాలగ్రామంబును నిడి తత్కర్ణబిలంబున రామనామంబు జపించుచుఁ గింకరులం గని యిట్లనియె. ౧౪౦

తే॥ పొందుయమదూతలార యీ ♦ పుల్కసుండు,యాతనాసక్తుడైన మీ ♦ యాతనలను
బొందఁడు హరిశిలాసంగ ♦ మునఁ దదీయ,పుణ్యజల పానమునఁ బీడు ♦ పూతుఁడయ్యె.

క॥ ఈరీతిఁ బల్కుచుండఁగ, నారాయణభటులు శార్ఙ్గ ♦ నందకముఖ్య
స్ఫారాయుధ పాణులు శ్రీ, ధారాధర దేహులబ్జ ♦ దళ నమనేత్రుల్. ౧౪౨

ఆ॥ వచ్చి వచ్చునంతఁ ♦ బాపాత్ముఁబుల్కసు, మోచితుసిగఁజేసి ♦ చూచి కాల
కింకరులను విష్ణు ♦ కింకరుల్ పలికిరి, వారిము గ్గభీర ♦ భాషణముల. ౧౪౩

ఆ॥ పూజ్యదేహుఁడైన ♦ పుల్కసు నీరీతిఁ,గట్టఁ దెల్పుఁడేమి ♦ కారణంబొ
పంపెనెవ్వఁడెవని ♦ భటులు మీరెప్పుడు, చాలు వీనివిడిచి ♦ సాగిపొండు. ౧౪౪

వ॥ ఇటుల నడువు దైత్యాంతకకింకరులం గని యంతక కింకరు లిట్లనిరి. ౧౪౫

సీ॥ ధర్మరాజాజ్ఞనొఁ ♦ దలధరించి కిరాతుఁ, గొనిపోవవచ్చితి ♦ మనఘులార
ప్రాణిహత్యామహా ♦ పాపకారియకాని, యేరికిమేల్సేయఁ ♦ నెరుఁగఁడయ్య
యఖిల తీర్థంబుల ♦ కరుగు పుణ్యులనరి, కట్టిసొత్తులమూటఁ ♦ గట్టునయ్య
పరసతీహరణాది ♦ పాపంబులెన్ననా, నీరజాసనుఁడైన ♦ నేరఁడయ్య
తే॥ యముఁడితనిఁదెమ్మటంచు మ ♦ మ్మంపెనయ్య,పాపిదోడ్కొనిపోనున్న ♦ వారమయ్య
యీ దురాత్ముని విడిపింప ♦ నేలనయ్య, తెల్లముగ మీరలెవ్వరో ♦ తెల్పరయ్య.

వ॥ ఇట్లనిన హరికింకరు లిట్లనిరి. ౧౪౭

తే॥ బ్రహ్మహత్యాది ఘోరపా ♦ పములుజీవ,కోటిహత్యోద్భవాఘముల్ ♦ గూడవినుఁడు
పావనంబైన హరిశిలా ♦ స్పర్శనమునఁ, బారిపోకుండునే పటా ♦ పంచలగుచు. ౧౪౮

మ॥ కడుదుష్టుండగు మానవాధముని దు ♦ ష్కర్ణంబులో నెట్టులోఁ
బడుమాత్రంబున రామనామమఘముల్ ♦ పవిత్రి శుచిపక్రియఁ
గడుభస్మంబుగఁ జేయదే తులసి స ♦ ద్గ్రావంబు శ్రీనామమే
ర్పడఁగ మస్తమనశ్శ్రవంబులను జే ♦ ర్పంబోవె యేపాపముల్. ౧౪౯

తే॥ అట్టి పుణ్యంబు సమకూరె ♦ నంత్యదశను, గాననిర్దగ్ధపాపుఁడై ♦ కడువిశుద్ధ
గాత్రుఁడగుచును బాపులుఁ♦గాంచలేని, పరమపదమునుఁవీడిప్డుఁ♦ బడయఁగలఁడు.

క॥ పదివేల వత్సరంబులు, ముదమునభోగించియఖిల ♦ భోగములచటన్
బదపడి భారతభూస్థలి, నుదయించి ముకుందసేవ ♦ నొందునుముక్తిన్. ౧౫౧

చ॥ అవని నెరుంగకున్న మహి♦మాతిశయంబును గండకీసము
ద్భవశిలముట్టినన్గన స♦పర్యలొనర్చిన మానవుండు దు
ర్భవములనొందఁబోఁడు గడుఁ♦బావనుఁ డెప్పుడటంచునా రమా
ధవునిభటుల్ వచింపనది ♦ దండికిఁదెల్పిరి పోయితద్భటుల్. ౧౫౨

ఆ॥ అంతవిష్ణుభక్తుఁ ♦ డగుమహాపూరుషుఁ, డెరుకనరకబాధఁ ♦ దొరఁగెననుచు
మోదవార్ధిలోన ♦ మునుఁగుచుండగనప్డు, కానిపించెదివి వి♦మానమొకటి. ౧౫౩

వ॥ అది కింకిణీజాల మండితంబును నతిమనోహరంబును రత్నస్తంభ విరాజితంబును
దుకూలవితానావలంబిముక్తామాలా విరాజమానంబునునై దేవలోకానీతంబగు
నావిమానంబుసం దా పుళిందుండు ముకుందకింకరులతో నధిష్ఠించి మహావైభవం
బున వైకుంఠంబున కరగి యచట ననంతభోగంబు లనుభవించి పిమ్మటఁ గొంత
కాలంబునకు విశ్వేశ్వరావాసంబగు వారణాశియందుఁ గడుశుద్ధంబగు బ్రాహ్మణ
కులంబునఁబుట్టి జగదీశ్వరు నారాధించి పరమపదంబునొందెనని చెప్పి మఱియు
నిట్లనియె. ౧౫౪

ఆ॥ పరమసాధుదయను ♦ బడిసి సాలగ్రామ, సంగమమున నెరుక♦సకలమునులుఁ
బడయరానిపరమ♦పదమందెఁదచ్ఛిలా, మహిమనెన్నఁదరమె ♦ మానవేశ! ౧౫౫

క॥ వాలాయమునేఁదెల్పిన, సాలగ్రామాశ్మమహిమ♦శ్రద్ధాన్వితుఁడై
యాలించిన మానవుఁడా, శ్రీలలనానాథుపదముఁ ♦ జెందునృపాలా. ౧౫౬

వ॥ అని విప్రుండు దెల్పిన. ౧౫౭

మ॥ లవణారివరగండకీ మహిమనీ♦లగ్రీవ భూపాలకుం
డవధానంబున నాలకించి కడు ధ♦న్యత్వంబునేఁ బొందితం
చు విధిన్ స్నానముఁ దర్పణంబులను న♦ర్చోఁజేసితద్గండకీ
భవముల్గ్రావము లిర్వదుల్ మఱియునా♦పై నాల్గుఁదెప్పించితాన్. ౧౫౮

సీ॥ విప్రులుచెప్పిన ♦ విధమునఁ బూజించి, యామోదపూరిత ♦ స్వాంతుఁడగుచు
గోవిందకీర్తనల్ ♦ గావించుచతిభక్తి, దానంబులెన్నియో ♦ తనరఁజేసి
సకలసైన్యంబులతో ♦ ఁజనిచని జాహ్నవీ, సింధుసంగమమును ♦ జేరి యచట
స్నానసంధ్యాద్య ను♦ష్ఠానంబులను దీర్చి, యా తాపసునిఁజూచి ♦ యనియెనిట్లు

తే॥ అయ్య యిటకెంత దవ్వని ◆ యాఁడితియె నట, నుండుమల్పువుమనఁగ బ్రాహ్మ ◆ ణుండు పలికె
నివియ నీలశిలోచ్చయ ◆ సవిధభూము, లసగ నీలాద్రి చూడుమో ◆ యధిప! యనుచు.

క॥ అనుమాటలు విని నృపాలుఁడు, మానుగఁ బరికించియు నట ◆ మలఁగానకయో!
మానివర! యెందుఁ జూచినఁ, గానఁబడదు రారమంతయేఁ ◆ గలదో చెప్పుమా. ౧౬౦

వ॥ అనుటయు బ్రాహ్మణుం డిట్లనియె. ౧౬౧

తే॥ గట్టిగాఁ జూడుమి వె యెస్టుఁ ◆ గావునావి, వట్టిమాటలు కనుమూసి ◆ యట్టెసెట్టు
గట్టుకన్పట్టుచుండ నీ ◆ పట్టునగలె, యిట్టులాడుటఁ గనుఁగొంటి ◆ మిగి నృపాల. ౧౬౨

తే॥ అనినవిప్రుని మాటలు ◆ నాలకించి. మఱల మఱల నృపాలుఁడు బల్మారుఁ జూచి
కనకనయగారు చెప్పుడు నాఁ ◆ కర్మమేమి, యద్రిఁ గనన్నని హరిమాట ◆ లట్టియుండ.

వ॥ నీలభూధర దర్శనోత్కంఠిత మానసుండగుచు నిట్లు దురంతసంతాపంబు నొందు
చుండు నాభూకాంతుం గాంచి బ్రాహ్మణుండిట్లనియె. ౧౬౪

క॥ ఇచ్చట స్నానముఁ జేసితి, నిచ్చటనేఁ జూచినాఁడ ◆ నే భిల్లుల నాఁ
డిచ్చట నీమార్గంబున, నచ్చుగఁ జని యెక్కినాఁడ ◆ నచలేంద్రంబున్. ౧౬౫

తే॥ నాకు దర్శనమిచ్చిన ◆ నగవరంబు, నాకుదర్శనమిచ్చిన ◆ నగధరుండు
నీకు దర్శనమీవేళ ◆ నీకయుంట, కొక్కకారణ మేదియో ◆ నుండనోపు. ౧౬౬

వ॥ అయినను. ౧౬౭

మ॥ మదిలోఁ దాపము నొందకయ్యగిరిని ◆ న్నాథుదర్శింపఁగా
సదుపాయంబువచింతు యాచకజన ◆ స్వర్గద్రుమంబచ్యుతుం
డు దయాసింధువుఁ గాన భక్తతతికి ◆ స్థంబాయఁ జాతండు నీ
యెదుటన్ గన్పడునంత కాయతరతిన్ ◆ హృద్వీథి ధ్యానింపుమా. ౧౬౮

—◆ నీలగ్రీవమహారాజు ముక్తినొందుట ◆—

క॥ అని తాపసవిప్రుఁడు చెప్పిన భూపుఁడు లోనఁ బరిత ◆ పించుచు గంగా
ధునిసాగరసంగమమున, మునిఁగియనశనవ్రతంబుఁ ◆ బూనినియతుఁడై. ౧౬౯

తే॥ నిండుదయతోడఁ బురుషోత్త ◆ ముండునాడు, ముందుఁ గన్పడునంత నేఁ ◆ బూజఁ జేసి
భోజనమొనర్చెదననది ◆ పొసఁగదేని, చేతునుపవాసమును మృతిఁ ◆ జెందువరకు.

వ॥ ఇట్లు రత్నగ్రీవ రత్నగర్భేశ్వరుండు, కృతనిశ్చయుండై గంగాసాగరసంగమంబున
స్నానంబొనర్చి నిరశనవ్రతదీక్షవహించి గోవిందుని గుణగ్రామంబుఁ బాడుచు
నిట్లు వినుతింపందొడంగె. ౧౭౧

సీ॥ జయదీనమందార ♦ జయదుఃఖసంహార, జయజీవనీయము♦క్తసమశరీర
జయమౌనివరగేయ ♦ జయసజ్జనవిధేయ, జయమంగళాహ్వాయ ♦ జయముకుంద
జయరాక్షసవిరామ ♦ జయనీలగిరిధామ, జయపూరితార్త్రాఘ ♦ సకలకామ
జయపుండరీకాక్ష ♦ జయనరహర్యక్ష, జయయాతుధాన శి♦క్షాప్రదక్ష
తే॥ జయసముద్రాత్మజాంచద్వి♦శాలవక్ష, జయసురాసురపూజిత ♦ చరణయుగళ
జయతపోధన హృత్కుశే♦శయవిహార, జయసుదర్శనదరగదా ♦ శార్ఙ్గహస్త.

దండకము॥ శ్రీమానినీమానసాంభోజభృంగా గరుత్మత్తురంగా సనందాదిమౌనీశ్వర స్తోత్రపాత్రా ద్యురత్నాబ్జనేత్రా సునాశీరముఖ్యామరానీకమస్తాగ్రవిన్యస్తదివ్య కిరీటస్థరత్నప్రభాజాలనీరాజితాంఘ్రిద్వయా యద్వయా నిన్ను దర్శింపఁగా నెంచి కామాదులం ద్రుంచి నా వారినందుంచి యీ దూర మే తెంచితిన్ భక్త కల్పద్రుమా యొక్క మార్నీదు రూపంబుఁ గన్పింపఁగాఁ జేసి దేవా కృతార్థు న్పునీతాత్మునిం జేయవే నన్ను మన్నింపవే నా మొరాలింపవే ప్రేమలో నింపవే ద్రుంపవే పాపముల్ పద్మగర్భుండు రుద్రుండు దిక్పాలకుల్ సూర్యసోమాదులాయ జ్ఞభుక్కుల్ వసిష్ఠాదిబ్రహ్మర్షులున్ నారదాదుల్ సరోజాక్ష నీమాయ నిక్కంబుగా నించుకంతేన్ గనన్ జాలరే నా సిను న్గాంచువాఁడన్ దయాసాగరా నీవు నిక్కం బుగాఁ జూడ నొక్కండవై యుండియున్ రూపము ల్మాటి సృష్టింపఁగాఁ బెంపఁగా నొంపఁగాఁ దాల్చితౌ దేవదేవా యమేయప్రభావా హరీ యంబరీషుండు దూర్వాసుఁడన్మౌని శాపాగ్నికీలల్ దనుం ముట్టి బాధింపఁగాఁ గైటభారీ ముకుందా హృషీకేశ దీనార్తిసంహార యో భక్తమందార రావే యయో నాయవ స్థల్ విలోకింపవే యంచు నిన్వేడ నా రాజ సుత్రాముగర్భంబులోఁ దూరి యా మౌని శాపంబు లీగైదు నీవే కృపం దాల్చి చక్రప్రయోగంబుచే మౌనిగర్వంబు సర్వంబు మాయించి భక్తు న్గటాక్షింపవే మున్ను దైత్యుండుఁ దాఁ గన్నపట్టి హరిన్ దల్చువానిన్ దయాశూన్యుఁడై పట్టి శూలంబులన్ గ్రుచ్చి త్రాటం న్బిగన్ గట్టి నీటం బడం ద్రోచి యగ్నిం బడం జేసి యెన్నెన్నియో బాధల న్బెట్టి యో ఘోరి వాచాట నీవెప్పుడున్ శ్రీహరీ గీహరీ యంచు వాపోవుచు న్నావిసీ! మూఢ! వాఁడేడిరా చూపరా యీసభాస్తంభమం దంచుఁ బాదంబునన్ దన్నునంతన్ నృసింహుండవై స్తంభమం దుద్భవం బొంది దైత్యాధము న్గోళ్ళతోఁ జీరి మర్దించి యాబాలుఁ గాపాడవే వారణేంద్రంబు కాసారముం జేరి నీరంబులం ద్రావుచో నక్రవక్త్రంబునం జిక్కి గీపెట్టుచున్ రాగదే దేవదేవా దయాళూ కడుంగష్టము ల్పొందుచుంటిన్ విలోకింపవే యంచుఁ బాళిన్ మొర ల్పెట్ట చక్రంబుచే గ్రాహకంఠంబు వేద్రుంచి యా నాగమున్ బ్రేమ రక్షింపవే యెప్డు నీ సేవకుల్ కష్టముల్ పొందుచున్నారొ నీ వప్పుడే యీధరన్ బుట్టి నీ దివ్య నామంబులన్ నీదు దివ్యచ్చరిత్రంబులన్ భక్తులన్ బూతులుం జేయుచుందో

రమేశా శచీశాదిబృందారకానీకవంద్యా నవద్యప్రభావా భవానీశమిత్రా భవాంభోధినిస్తారకా నేను మూఢుండఁ బాపుండ దుష్టుండ నీచుండ నావంటి దీనుం గృపం బ్రోచుటే ప్రోచుటల్ పుణ్యులన్ బ్రోచుటో వింతయే నిన్ను విత్తంబులున్ రాజ్యముల్ భూములన్ గోర నేనొక్కమాఱీదు రూపంబుఁ జూపించు మంటిన్ బ్రభూ యింతకంటెన్ మఱే వేవియుం గోరనంటిన్ గృపాసార మొక్కింత పై చిల్కుమంటిన్ మదిన్ నిన్నె నే నమ్మియుంటిన్ బరాకింక వద్దంటి నో తమ్మికంటీ త్రిలోకంబులన్ జూడ నీవంటి దైవంబు లేఁడింతకుం బాలనే ముంచెదో నీటనే ముంచెదో కీర్తియున్నీవ దుష్కీర్తియున్నీవ నన్బ్రోచు భారంబు సర్వంబు నీదేసుమా దీనపోషా సుధీమానసావాస పద్మాలయేశా నమస్తే నమస్తే నమస్తే నమః.

క॥ రాత్రింబవ లీరీతిని, గోత్రాధ్యక్షుండుఁగంటిఁ ♦ గూర్కను సుఖ మే
మాత్రం బెఱుఁగక నిష్ఠన్, గోత్రోద్ధరు గుణగణంబు ♦ గొనియాడుచుఁదాన్. ౧౭౪

తే॥ నడుచునప్పుడుఁగూర్చున్న ♦ యెడనిరంత, రముభుజంగశయానుధ్యా ♦ నమునసైదు
రోజులతనిష్ఠఁగడపిన ♦ రాజుఁగూర్చి, యలరిపురుషోత్తముండిట్లు ♦ తలఁచెమదిని. ౧౭౫

క॥ ఈతఁడు ననుదలఁచుచుఁ గడుఁ, బూతుండై చెలఁగెనింకఁ ♦ బొడసూపెదరా
నేతనుగని యిష్టార్థో, పేతునిఁగాఁ జేతు నణతు ♦ బిమ్మటననుచున్. ౧౭౬

వ॥ ఇట్లు చతుర్భుజుండుఁ గృతనిశ్చయుండై సన్న్యాసివేషంబు ధరించి చనుదేర నృపుం డోం నమో విష్ణవేయనుచు నమస్కరించి యర్ఘ్యపాద్యాదులం బూజించి యిట్లనియె. ౧౭౭

తే॥ అయ్య నాభాగ్యవశమున ♦ నక్షిగోచ, రుండవైతివి తపములు ♦ పండెనేఁడు
పుండరీకాక్షుదర్శన ♦ పుణ్యమొకటి, కాదు సకలశుభంబులుఁ ♦ గందుముందు. ౧౭౮

వ॥ అంతఁ బరివ్రాజకుం డిట్లనియె. ౧౭౯

తే॥ మనుజనాయక నేజ్ఞాన ♦ మార్గమునను, జరిగినది జరుగుచున్నది ♦ జరుగనున్న
దియును సర్వంబు నెఱుఁగుదుఁ ♦ దెల్పుచుంటి, వినుమదంతయు నవధాన ♦ మునన రేంద్ర!

సీ॥ అగు రేపుమధ్యాహ్న ♦ మందు బ్రహ్మకును దు, ర్లభమైన విష్ణు ద ♦ ర్శనము నీకు –
తాపసద్విజుఁడు నీ ♦ ధర్మపత్నియును బ్రి, ధానికరంబాఖ్య ♦ తంతువాయుఁ
డీవు నీమైదుగు ♦ రేగెద రేని పి, తామహా వృషవంది ♦ తంబునిఖిల
సురపూజితంబగు ♦ వరనీలగిరి దర్శ, నముగల్గు హరిదర్శ ♦ నంబుఁగల్గుఁ
తే॥ అందుచే నందఁగలవు స ♦ నందనాది, పరమహాను లకందని ♦ పరమపదమ
టంచువచియించి యంతలో ♦ యతివరుండ, దృశ్యతంజెందముదవార్ధిఁ ♦ దేలినృపుఁడు.

వ॥ తపస్వి గని యిట్లనియె. ౧౮౨

చ॥ ఇటుల వచించి యేగినయ♦తీశ్వరుఁ డెవ్వఁడు చిత్రమాయె నె
చ్చటఁ బరికింపఁగన్పడఁడు ♦ స్వామియథార్థముఁ దెల్పవేయనన్
జటిలుఁడుఁ దెల్పెనిట్టు నృప♦సత్తమవిష్ణురుపోత్తముండు నీ
యటమటఁ జూచివచ్చి యిటు♦లంతయుఁ జెప్పిచనెన్ యతీశుఁడై. ౧౮౩

తే॥ వింటెనృప భక్తజనుల పా♦లింటివాఁడుఁ, సాధుపాపాపనోదన ♦ క్షముఁడతండుఁ
గావునను రేపుమధ్యాహ్న♦కాలమందుఁ, దప్పకుండఁగ నీకిచ్చు♦దర్శనంబు. ౧౮౪

ఉ॥ శైలవరంబు నెక్కి-ఫణి♦శాయినిఁ గాంచితరించుమాయనన్
నీలగళావనీశుఁడు వి♦నిర్మలత ద్వచనామృతౌఘసం
క్షాళితమానస జ్వరవ్ర♦కర్దముఁడై కనునట్టిసంతసం
బోలవణారి యాకమల ♦ జోదరుకైన నెరుంగశక్యమే. ౧౮౫

ఆ॥ పణవగోముఖాది ♦ వాద్యముల్ మొరసెనా, విభుని హృదిముదంబు ♦ వెల్లివిరిసె
నగుచుఁ బాడుచాడు♦చొగినృపుండు సెలంగె, హరినిఁజూతునంచు♦నాత్మఁబొంగె.

వ॥ తదనంతరంబ. ౧౮౭

తే॥ పద్మనాభునిఁ బాడుచుఁ♦బగలుఁగడిపి, రాత్రిగంగానదీ తీర♦రమ్యతలము
సందునిద్రించి నిద్రలో♦నరిగదాబ్జ, శార్ఙ్గదరధరుఁడును జతు♦శ్శయుఁడునగుచు.

క॥ హారముఖసురవరయుత కిం, కరసేవితుఁడైన తమ్మి♦కంటియెదుటఁదా
నరుదుగ నృత్యము సల్పఁగ, నరుసముఁ బడినట్టు స్వప్న♦మందునఁగాంచెన్. ౧౮౯

వ॥ మఱియు. ౧౯౦

తే॥ పద్మనాభునినీక్షిత ♦ ప్రియునిఁగాఁగ, దత్కృపాపాత్రమునుగాఁగ ♦ దననుస్వప్న
మందతానెంచిమేల్కాంచిముందువిప్రుఁ, గాంచి స్వప్నవిధంబువ♦చించుటయును

క॥ వినివిప్రుఁడబ్బురముపడి, జననాయకదర్శనంబొ♦సంగెనుహరి నీ
జనిధన్యత్వమునొందెను, దనసారూప్యంబొసంగుఁ ♦ దప్పకనేఁడే ౧౯౧

సీ॥ అని తెల్పునాభూసు♦రాగ్రణిపలుకుల,కలరిరత్నగ్రీవు ♦ ఁడఖిలదాన
ములఁజేసిదీనుల ♦ నలరించి గంగాబ్ధి,సంయోగమందున ♦ స్నాతుఁడగుచు
విధ్యుక్తముగ దేవ ♦ పితృతర్పణంబులు ♦ గావించిహరిగుణ ♦ గ్రామమొనర
గానంబుసేయుచుఁ ♦ గనుటెప్పుడాహరి,ననుచుండ మధ్యాహ్న ♦ మగుడునంతఁ
తే॥ దోరముగదివిదేవదుం ♦ దుభులుమొరసె, వసుమతీశ్వరు పైపూల ♦ వానకురిసె
విప్రుఁడిదె గిరిఁ గనుమని ♦ విభునినరసెఁ, గంటిమంటి ననిపతిమి♦న్నంటిమురిసె.

వ॥ అప్పుడు శతకోటి ప్రభాకరకరాధికప్రభాకరంబును నతిమనోహరంబును గానక
రాజిత తుంగశృంగ విరాజితంబును స్ఫురదింద్రనీల దృషద్బద్ధ సోపాన విలసి
తంబును నిందూపలలసత్సుందరకందరంబును బద్మరాగమణి ప్రభాజాలవిలసిత
కుట్టిమస్థలంబులును గల్గి కీలామాలా జాలాలవాలంబగు కీలియుఁబోలె వెలుఁగుచు
రెండవయినుండు వడువున దుష్ప్రేక్ష్యంబై నిల్కడనలవరించుకొనిన మించులపిండు
చాడ్పునఁ గన్నులకు మిఱుమిట్లుఁగొలుపుచునుండు నీలాంచలేంద్రంబతికష్టంబుగ
నెట్టకేలకుంగని యానందంబునఁబొందులుఁద్రొక్కుచు విస్మయంబు నందుచు సపరి
వారంబుగ నీపుణ్యనగంబున కెఱఁగుమని తపోధనుండెఱిఁగింప నట్లచేసి కృతార్థుండ
నైతిధన్యత్వంబు నొందితిఁబావనుండనైతిఁబరమపదంబుఁగంటి నంటిననుచుఁగళ
త్రామాత్యకరంబద్విజులతో విజయముహూర్తంబున నప్పర్వతాధిరోహణంబొన
ర్చెన్. ౧౯౪

క॥ అమరాహత దుందుభినిన, దములువినుచుఁ బోయిపోయి ♦ తచ్ఛైలవరా
గ్రిమశిఖరంబున నానా, ద్రుమరాజిపరీతవజ్ర ♦ రుచిరతలమునన్. ౧౯౫

క॥ హాటకభిత్తులవజ్రక,వాటములన్ దనరిహారిని ♦ వాసంబై బల్
దీటగు దేవాలయమున్, హాటక శిఖరప్రదీప్త ♦ మగుదానిఁ గనెన్. ౧౯౬

సీ॥ అందువిరించిసు ♦ రాధిపముఖసుర, వరులచేఁ బూజింపఁ ♦ బడెడువాని
మణివిచిత్రితరుక్మ ♦ మయదివ్యసింహాస, నమున శ్రీతోడఁగ ♦ నట్టువాని
చండప్రచండవి ♦ జయజయపుణ్యశీ, లాదికోపాసితుం ♦ డయినవాని
నాలుగుభుజముల ♦ నందకాద్యాయుధ, వరములచేఁజాల ♦ మెరయువాని.

తే॥ తనపరీవారయుతుఁడై ము ♦ దంబుమీరఁ, గాంచితులకించి పులకించి ♦ కళవళించి
"పాహిమాంపాహిమాంభక్త ♦ వరద"యనుచుఁ, బాదములమీఁదఁబడిలేచి ♦ పరమభక్తి

మ॥ అనిరుద్ధున్విధిపూర్వకంబుగను శేఁ ♦ డర్చించియావాహనా
సనపాద్యాదుల వేదమంత్రములచే ♦ స్నానంబు సేయించి చం
దన వస్త్రంబులొసంగి పుష్పములచే ♦ తన్ బూజఁగావించి ప్రీ
తినిధూపంబిడి భక్ష్యభోజ్యములతో ♦ దివ్యాన్న మర్పించుచున్. ౧౯౭

ఆ॥ విప్రవర్యతోడఁ ♦ గప్రంపుటారతు, లిచ్చివిడెమొసంగి ♦ యింతితోఁబ్ర
దక్షిణంబుఁజేసి ♦ తన రెండు కేళ్ళుజో, డించి మ్రొక్కిహారిను ♦ తించెనిట్లు. ౧౯౮

వ॥ దేవా! నీవు సాక్షాద్భగవంతుఁడవు పురుషుండవు ప్రకృతికంటెఁ బరుండవు నొక్క
రుండవు కార్యకారణంబులంబట్టి భిన్నుండవు మహత్తత్త్వాదులచేఁ బూజితుండవు
మఱియు నీబొడ్డుఁదమ్మివలన నలువన్ బుట్టించి సృష్టిక్రమంబు నడిపించుచు నేత్రంబు
వలన రుద్రుంబుట్టించి సంహారంబు సేయించుచుందువు. పురాణాదులునులోకాత్యంత

స్థితిసంచారంబులును నీ వలననగుచుండును. నీవుచేతనాశక్తిఁ బ్రవేశించి జగంబుల సచేతనంబులుగాఁ జేయుచుందువు నిజంబుగ నీకుజన్మాంతంబులును వృద్ధిక్షయ పరిణామంబులు లేకున్నను భక్తరక్షణ ధర్మసంస్థాపనంబులకై జన్మకర్మంబులుఁద దనురూపగుణంబులును దాల్చుచుందు వో! పురాణపురుషా మున్ను మత్స్యంబవై శంఖాసురుందుృంచి వేదంబుల నుద్ధరింపవేయట్టి నీమహిమంబుఁ దెలియ నాభాషా లలనా శేషులకైనను దరంబుఁగాదనిన నావంటిబుద్ధిహీనులకు శక్యంబగునే యీ వాక్పతీమనస్సునకైన నగోచరుండవగు నిన్ను నుతించుటకు నేనెంతఁయనంతా నన్నుఁ గృతార్థుఁజేయవే యనిడగ్గుత్తికతో నానందాతిరేకంబునఁబులకితగాత్రుండై పలుకుచున్న రాజోత్తముంగాంచి పురుషోత్తముండిట్లనియె -౨౦౦

ఆ॥ ఈవుచేసినట్టి ♦ యీస్తోత్రరత్నంబు, చే నెవండునాడు ♦ చిత్తమలరఁ
జేయుసతనికి దయ♦చే భక్తిముక్తుల, నిచ్చిదర్శనంబు ♦ నిత్తునేను. -౨౦౧

క॥ బలిపై త్యాంతకుఁడిట్లుల, బలికినపలుకులకు మోద♦భరితుండై భూ
పలలాముఁడు భక్తిని నా,నలుగురుతోనారగించె ♦ నైవేద్యంబుల్. -౨౦౨

సీ॥ అంతసువర్ణమ ♦ యంబఫ్సరో బృంద, సంసేవ్యమతి సౌఖ్య♦సంయుతంబుఁ
గింకిణీజాలవి ♦ కీర్ణమైయొప్పువి, మానంబురానందు ♦ మహిళతోడ
బాృహ్మణమంత్రిక♦రంబులతో మ్రొక్కి, పురుషోత్తమునకునా♦గరుడగమను
నాజ్ఞనధిష్ఠించి ♦ యందరుఁగనుచుండ, నల్లనిదేహంబు ♦ నాల్గుచేతు
తే॥ లబ్జచక్రాదులను మకు ♦ టాంగదాదు, లలరఁగనునంగనాజన ♦ మెలమిఁగొల్వ
సఖిలసుర మానులకునైన ♦ నందరాని, విష్ణులోకంబుఁజెందెఁ బృ♦ధ్వీధవుండు.

వ॥ ఇట్లైదుగురు విమానంబారోహించి పద్మనాభ నిభాకారులైపోయి పరమపదంబు నొందుటంగని పృకృతిజనులాశ్చర్యమగ్నులై యాపరమ భాగవతపంచకంబును బ్రశంసింపుచుండిరంత. -౨౦౪

క॥ దుందుభిరవములు శ్రీవణా,నందముగామ్రోసె నప్డు ♦ నరహరిభజనా
నందమునఁ జొక్కి విప్రు, రందరుఁడొకఁడఁడఁపలేక ♦ రాజవిరహముల్. -౨౦౫

క॥ హరి నైవేద్యముఁ దినుచుల్, నిరతంబానీలశైల ♦ నిలయునిసేవల్
జరుపుచుఁ జతుర్భుజుండై, స్థిరపదమునుజేరెఁ గొన్ని ♦ దినములలోనల్. -౨౦౬

ఆ॥ ఆవిచిత్రమప్పు♦డందఱు వీక్షించి, విస్మయంబునొంది ♦ విష్ణుమహిమఁ
గలసి చెప్పికొనుచు♦గంగాసరిత్సింధు, సంగమమున మునిఁగి♦చనిరి పురికి. -౨౦౭

శా॥ నీలగ్రీవ నృపాలు భాగ్యమున హా! ♦ నేనెంతవర్ణింపఁగా
నేలీలల్ మునులైనఁ గాంచని పదం ♦ బీస్థూలదేహంబుతో

వాలాయంబుగఁ గాంచఁగల్గె హరికా♦వాసంబుఁబూజ్యంబునౌ
నీలగ్రీవముఁ గాంచువారలఋుదే? ♦ నిర్వాణము న్గాంచుటల్. ౨౦౮

ఆ॥ నీలశైలమహిమ ♦ నిఖిలంబువినువాఁడు, దీనిమహిమరక్తి♦దెలుపువాఁడు
వీరలిద్ద రఘువి♦దూరులై శాశ్వత,మైన పరమపదము ♦ సందఁగలరు. ౨౦౯

తే॥ దీనిస్మరియించు నంతను♦దివిరి పినిస, యంతదుస్వప్న దోషంబు♦లడఁగుమతియుఁ
గోలదికాలంబునందు ము♦కుందుఁ డీ దు,రంతసంసార నిస్తార ♦ మనఘ! సేయు.

శా॥ సౌమిత్రీ పురుషోత్తమాఖ్యుఁడగు నీ♦శైలంబునందుండువాఁ
డాత్రిముండంబుధిజాత సీత క్రతువా♦రంభించె ముల్లోకముల్
పేర్మిన్ బావనత న్వహింప స్వకథా♦పీయూషపానంబుచే
నామోచ్చారణచే మనోవ్యథలు నా♦నాదోషముల్ పాపుచున్. ౨౧౧

క॥ ఓరఘువర మనరాముఁడుఁ, గారణకారణుఁడు భక్త ♦ గలుపాదిత్రిసునా
సీరుఁడు నీలాచల సంచారునిఁగాఁ దెలియుమయ్య ♦ స్వాంతమునందున్. ౨౧౨

తే॥ మాటలిటులాడుచుండఁగ ♦ మఖహయంబు, ఖురని పాతవి చూర్ణిత♦కుతలయగుచు
క్షిప్రగతి నీలశైలంబుఁ ♦ జేరుటయును,జూచి శత్రుఘ్నుతో సిగ్గు♦సుమతియనియె.

చ॥ ఎవనిపదప్రసాదపోతమున ♦ నెల్లరు దాటిరో మునుభవాంబుధిన్
బ్రవిమలభక్తి నాపతిత♦పావనమూర్తికి మొక్కుమయ్య దు
ర్భవములఁ దోలి పాపములఁ ♦ బాపుచుముక్తి నొసంగునాతఁడం
చువివర మొప్పఁ బల్కి రిపు♦సూదనుఁడానుడి కుబ్బియాత్మలోన్. ౨౧౪

క॥ గంగాతటినీసాగర, సంగమమున స్నాతుఁడగుచు ♦ సచివాగ్రిణితోన్
జంగునఁజని నీలాచల, శృంగాగ్రమున న్వసించు ♦ శ్రీశునిభక్తిన్. ౨౧౫

క॥ సేవించి మ్రొక్కి పూజలఁ, గావించి కృతార్థకతను ♦ గాంచితిసంచున్
భావించి మదిని సేనల, రావించి ప్రయాణమయ్యె ♦ రాజులతోడన్. ౨౧౬

—♦ సుబాహు మహారాజు చరిత్రము ♦—

సీ॥ మఖతురంగము క్షణ♦మాత్రమచ్చటఁబచ్చి, కనుమేసి నృపులతోఁ♦గదలినుదుటఁ
జామరయుతమునై ♦ చందనచర్చిత, కనకపట్టంబొందుఁ గ్రాలుచుండ
నరిఁగిసుబాహు భూ♦వరపరిపాలిత, చక్రాంకపురమున ♦ వక్రగతినిఁ
జేరనానృపుని కు♦మారుఁడు దమనుఁడు, వేటకుఁబోవుచు ♦ వీతిఁజూచి
తే॥ భటునిఁగని పల్కె నెవరిదో♦భద్రహయము, ఫాలమందునఁజూడుమా♦పట్టమొకటి
క్రాలుచున్నది పైయక్ష♦రాలుఁజదివి, తెలసికొనిరమ్మటంచును ♦ దెలుపనతఁడు.

క॥ సరగున నరిగితురంగము, శిరమునఁ గడుమెరయు జూలు ♦ జేపట్టుకనా
హరిఁదిగుచు కొనుచు రా సుం, దరవర్ణసమూహమిట్లు ♦ దమనుఁడు సదివెన్.

మ॥ సకలోర్వీరమణ ప్రకాండమకుటాం ♦ చద్రత్న నీరాజితాం
ఘ్రికబంధోద్భవుఁడార్యసత్తముఁడు వై ♦ రిక్షోణినాధేభసిం
హకిశోరుండగు రామచంద్రహయమే ♦ ధాశ్వంబు దీనిన్ సము
త్సుకతన్ శూరులుఁబట్టుఁడున్న ధన ♦ రాసుల్ దెండుకాకుండినన్. ౨౧౯

క॥ శత్రుఘ్నపాల వనానిల, మిత్రుఁడు లవణాంతకుఁడు సు ♦ మిత్రాసుతుఁడౌ
శత్రుఘ్నుఁడు వచ్చెడివాఁ, డ క్షత్రియవరులార యీమ ♦ ఖహయము వెంటన్.

క॥ శూరుల మేమేము ధను, ర్ధారుల మేమేమటంచుఁ ♦ దలఁచుచునుండే
శూరమ్మన్యులు వెరవక, పౌరుషములు నిల్పుకొనుచుఁ ♦ బట్టుఁడు హయమున్. ౨౨౧

తే॥ సకలవీరశిరోమణి ♦ సకలవైరి, మదహరుండగు లవణారి ♦ మఖహయంబుఁ
గడఁగివిడిపింపఁగలవాఁడుఁ ♦ గానసతని, పదములందున మొదట నేఁ ♦ బడుట మేలు.

వ॥ అనుచుఁ జదివి కోపోద్దీపితమానసుండై దమనుండిట్లనియె. ౨౨౩

శా॥ ఏమేమీ భళి రామభూపునకు నో ♦ రెట్లాడెఁ దా నొక్కఁడే
భూమిన్విల్లునుబట్టుశూరుఁడట భూ ♦ పుల్ శూరులే లేరుగా
యీమానోక్తులు నాదుతండ్రి సుఖియై ♦ యుండుండఁగా నేనె యా
రాముండౌంటెదుఁగాక తత్ఫలము మ ♦ త్ప్రక్షిప్తబాణంబులన్. ౨౨౪

తే॥ ఇప్డునావాడియగుకోల ♦ లేపు రేగి, పూలతోనున్న మోదుగు ♦ వోలె లక్ష్మ
ణానుజన్మని రక్తధా ♦ రావృతినిగఁ, జేయవే శాత్రవులుఁ జూడఁ ♦ జిత్రగతుల.

సీ॥ మత్తీక్ష్ణశరములు ♦ మదకలభకపోల, ములఁ జేయుఁగాక చె ♦ క్కులుగ నేఁడు
రక్తప్లుతతురంగ ♦ రాజిని రామానుజుండుఁ దాఁ గండ్లారఁ ♦ జూచుఁగాక
రథములు రిపుమనో ♦ రథములతోఁగూడఁ ♦ జిదురుప్పలై యిలఁ ♦ జెడునుగాక
తలపుర్రెలందు ర ♦ క్తముఁబట్టి యోగినుల్, కుత్తుకబంటిగాఁ ♦ గ్రోలుఁగాక
తే॥ పలలమునుదిని నక్కలుఁ ♦ జెలఁగుఁగాక, చండకోదండదండప్ర ♦ సారితాంబ
కములు రిపుసేనలను బెల్లుఁ ♦ గలఁచుచుండఁ గనులనాభుజబలమును ♦ గాంతుగాక.

క॥ దమనుండిటువల్కుచు న, శ్వముఁ దననగరమునకంపి ♦ సంతసపడుచున్
దమసేనానాయకుఁగని, సమితంబుగ సేనఁగూర్పు ♦ మనుచు వచించెన్. ౨౨౭

ఆ॥ రథగజాశ్వసుభట ♦ రాజిని సేనాని, సిద్ధపరుపఁదాను ♦ యుద్ధమునకు
సిద్ధుఁడగుచునుండఁ ♦ జేరిరచ్చోటకు నంతలోన నాహ ♦ యానుచరులు.

తే॥ వచ్చిముఖపత్రి చిహ్నిత ♦ వాజిరాజ, మెక్కడెక్కడనింతలో ♦ నెటకుఁబోయె
ననుచు నన్యోన్యమునుమాట♦లాడుచుండ, నంతలోనఁ బ్రతాపాగ్ర్యుఁ♦డరుగుఁదెంచి.

వ॥ సజ్జీభూతంబై వీరశబ్దశబ్దితంబగు కటకంబుఁగని యీ రాజపుత్రునిచేఁ దురంగంబు
గ్రహింపనోపుఁ గాకున్న బలానుగుండై యుద్ధోన్ముఖుండె ట్లగునని విచారింపుచు
గొందరివలన నిజమెరింగి రాజకుమారునికడ కొకసేవకుసంప నాతఁడరిగిదమనుం
గాంచి యిట్లనియె. ౨౩౦

ఉ॥ భూవరపుత్రిపాకహర ♦ ముఖ్యసురార్చిత పాదు లోకవి
ద్రావణరావణాంతకతు ♦ రంగముఁబట్టిన శూరుఁడెవ్వఁడా
పావనసత్తియేదికడు ♦ సాహసమీవ యొనర్చినావెచాల్
గావుమటంచు మ్రొక్కెనను ♦ గాచును నాలవణాంతకుండు నిన్. ౨౩౧

క॥ ఈరీతిఁబలుక సేవకుఁ, డారాసుతుఁడాగ్రహమున ♦ నదలింపుచ నే
వీరుండుండిన మీలో, మీరినఁ దెచ్చికొనుఁడు ♦ మీయశ్వంబున్.

ఉ॥ సేవకుఁడానుడుల్విని ♦ శేషకృథన్ గడు నవ్వి కొంచులో
నావసుధేశుఁ జేరఁజని ♦ యంతయుఁ జెప్పమహాబలుండు రో
షావిలనేత్రుఁడై శరమ♦హాస్త్రయుతంబు సువర్ణనిర్మితం
బౌవరకూబరాఢ్యచతు ♦ రశ్వనిబద్ధరథంబు నందున్. ౨౩౩

వ॥ కవచధారియైయధిష్ఠించి గజారూఢులును, దురంగారోహకులును, ఖడ్గపాణులైన
భటులు వెంటరామహావేగంబున రెండవరుద్రుండువోలె దుర్నిరీక్షుండై వచ్చు
ప్రతాపాగ్ర్యభూపవర్యునిన్ జిరకాలంబునకు సంగరంబు సమకూరెనని డెందంబునఁ
బొంగుచు నరుదెంచు నగణ్యంబగు భటసమూహముఁగాంచి, తనబలంబా
యత్తంబు సేసి దమనుండుఁగవచియు ఖడ్గియునై శరశరాసనంబులఁదాల్చిరథారూ
ఢుండై గజయూథంబుపై కురుకుసింహకిశోరంబువడువునఁ జనుసంత నిరువాగును
దలఁపడి పోరుచుండిరందు. ౨౩౪

ఆ॥ రథికవరులతోడ ♦ రథికవరుల్ హస్తి, పకులతోడ హస్తి ♦ పకులు నాశ్వి
కాళితోడ నాశ్వి♦కాళిభటుల తోడ, భటులుమారుకొనిరి♦భండనమున. ౨౩౫

ఉ॥ కట్టలుకన్ గజంబులను ♦ ఖండనచేయుచు రెండురెండుగాఁ
దట్టసమొప్పగుజ్జములఁ ♦ దద్దయుముక్కలుగానొనర్చుచున్
బొట్టలుసించి లోమెదడు ♦ పోవులువెట్టుచుఁగాల్బలంబులన్
గుట్టలుఁగాఁగఁ దేరులను ♦ గూల్చుచునుండఁగఁజూచియుగ్రుఁడై. ౨౩౬

వ॥ ప్రతాపాగ్ర్యుండు సారథింగని కంటివే దమనుఁడాకొన్నపులి విధంబున వచ్చు
చున్న వాఁడతనికెదురుగ మనరథంబుఁదోలుమనిన నాతండట్లసేయ దమనుంగాంచి
యిట్లనియె. ౨౩౭

ఉ॥ ఓరి! నృపాత్మజాత వినఁ♦వో! దశకంఠమహాప్రతాప వి
స్ఫారదవాగ్నినీరదు నృ♦పాలకసేవ్యుని రాముఁడన్మహా
వీరుని వీతిఁబిన్నవయి ♦ బేలతనంబునఁ బట్టి నీ పురిన్
జేరిచినట్లు కాదు ననుఁ ♦ జేరి జయించుట లింకఁ దెల్పెదన్. ౨౩౮

క॥ నీపాలిట యముఁడని నన్నో పాపఁడ! తెలిసికొ మ్మ♦హో! నినుఁ జూడన్
గోపావేశం బడఁగెను, నా పావలతోడఁ గూడి ♦ యాడగఁ జనుమా! ౨౩౯

ఆ॥ ఏ నృపాలసుతుఁడ? ♦ వెక్కడ నుండెడివాఁడ? వీవు పిచ్చి♦వాడ! యెఱుక
లేక పట్టినావు♦లే యిపు డైనను, విడచి పుచ్చి హయము ♦ వేగఁ జనుము. ౨౪౦

ఆ॥ ఇటులఁ బలుకు మాన♦వేశ్వరు నుడులకు, నరవరాత్మజుండు ♦ నగుచు నతని
బలము సరకుఁ గొనకఁ♦బల్కెఁ బ్రతాపాగ్ర్య! జరుపుకొనుము పేరు♦సార్థకముగ.

క॥ బాలక్రీడకుఁ బొమ్మని, మేలము లాడితివి కాదె? ♦ మీవా ర్నిపున్
బాలుఁడనో? వృద్ధుఁడనో?, యాలముననను గనుఁడు నాదు♦నాటల భూపా!. ౨౪౨

క॥ మాటలతో నేమీ యీ, ఘోటకమును విడచెద నను ♦ కొంటివె? బలె నా
యాట లటుంచుము నిన్నొ, క్కాటాడించెదను జూడు ♦ మఱపులిఁకేలా? ౨౪౩

క॥ పట్టితి నశ్వంబును నేఁ, గట్టడఁ జేసితిని దానిఁ ♦ గట్టగఁ బురి ని
ప్పట్టున విడుతునె బొందిని, బట్టుగ ప్రాణంబు లున్నవఱకు నృపాలా!. ౨౪౪

తే॥ ఇటులఁబల్కి సుబాహు భూ♦మీశసుతుఁడు, ధనువు సజ్యంబుఁ జేసి శ♦తశరములను
వింట సంధించి కాతరుల్ ♦ భీతినొంద, దరము పూరించి విడచె నా♦శరశతంబు.

క॥ తన బాణములఁ బ్రతాపా,గ్ర్యన రేశుఁడుఁ జేయ ఖండ♦ఖండంబులుగాఁ
గనలుచు దమనుఁ డమర్త్యులు, తన కరలాఘవముఁ గాంచి♦ తద్దయుఁ బొగడన్.

ఉ॥ కంకగరున్నిబద్ధ శర♦కాండము లంబరమెల్లఁ గప్పుచున్
గంకటమున్ బగిల్చి యొక ♦ కాండమునన్ హృదయంబునన్ స్వనా
మాంక శరంబు గ్రుచ్చి మఱి♦ యట్టి శరంబుల రెంట బాహువుల్
గ్రుంకఁగఁ జేసి తీక్ష్ణ మగు ♦ కోలల సేనలఁ గాల్చుచుండగన్. ౨౪౭

సీ॥ ధరణీశసుతుని బ్ర♦తాపంబునకుఁ బ్రతా,పాగ్ర్యుఁడుఁ బ్రకుపితుం ♦ డగుచు దమన!
నిలు మంచు నీరైదు ♦ ములుకుల నదలించి, నిగుడింప నవి నడు ♦ నెత్తినాట
శాఖాదశకయుక్త ♦ శాఖిచాడ్పున నుండి, యురుయష్టిఘాతంబు ♦ సరకుఁ గొనని
కలభంబు విధమునఁ ♦ జెలరేఁగి దమనుఁడు, కాలాగ్నిహోత్రి సం♦కాశ రుక్మ

తే॥ పుంఖబాణత్రిశతములఁ ♦ బూన్చి వింట, విడువ రొమ్మునఁ బగల్చుచు♦వీపు గుండ
దడిసి నెత్తుట నవి యథస్థలినిజేరఁ, బోయె రామార్చనాపరాఙ్ముఖులమాడ్కి. ౨౪౮

వ॥ అంతటఁ బ్రతాపాగ్ర్యుండు మహోగ్రుండై శరసహస్రంబులఁ బఱపుచు నాల్గింట హయంబులను రెంట ధ్వజంబును నొక్కట సారథి శిరంబును గూల్చి మఱియు నాల్గు వాఁడితూపులు రాజపుత్రు హృదయంబునం గీలించి యొక్కట గుణయుక్తం బగు చాపంబు ఖండించి సింహనాదంబు సేయ నా దమనుండు హయరత్న శోభితం బగు వే ఱొక్క రథం బధిష్ఠించి చాపంబు సజ్యంబొనర్చి ప్రతాపాగ్ర్యుం గని యిట్లనియె. ౨౪౯

తే. మానవేశ్వర! యద్భుతం ♦ బైన నీదు, విక్రమంబును గంటి నా ♦ విక్రమంబు
నస్మదురుచాపవిక్రాంతి♦నదురుఁగొనక, కనుమని దశేషువులఁగార్ముక♦మునఁ గూర్చి

ఉ॥ నాలుగు వాఁడి కోలలను ♦ నాలుగుగుఱ్ఱముల న్వధించి వే
నాలుగు నారసంబుల వి♦నాశ మొనర్చి రథంబునొక్క మే
ల్వాలుగుఁదూఁపుచే నృపుని ♦ వక్షము బ్రద్దలుగా నొనర్చుచున్
గోల నొకంట సారథిని ♦ గూర్చి చెలంగుచు నొత్తె శంఖమున్. ౨౫౧

చ॥ అదిఁగని మేలటంచుఁ గొని♦యాడుచు నుండుట కందతాత్మ లోఁ
బొదలఁగఁ గిన్క నుగ్రుఁడయి ♦ భూపతి వేఱొక తేరునెక్కి తా
నెదురుగఁబోయి యోయి కను ♦ మిప్పుడు నాదుప్రతాప మంచు వే
భిదురనిభాంబకౌఘముల ♦ బెల్లుగఁ గప్పెను నద్భుతంబుగన్. ౨౫౨

ఆ॥ స్యందనంబులందు ♦ హరులందుఁ గరులందు, సైన్యమందు నెచట ♦ సందులేక
తోఁచె బాణవితతి♦తోరంబుగాఁ బర, బ్రహ్మ మంతటను మె♦ఱయువిధమున. ౨౫౩

క॥ శితబాణకోటిచే నా, కుతలాధిపు తనయుమేన ♦ గుప్పుచుఁగాల్క
ల్వాత నాడకుండ నొనరిచి, కుతుకముఁదనవారుఁ బొందఁ♦గోయనియార్చెన్. ౨౫౪

క॥ ఇటులఁ బ్రతాపాగ్ర్యుండెదఁ, బటుతర రోషంబు గదురఁ ♦ బరహృదయము లో
క్కట భేదించుచు నెన్నియొ, దిటముగఁ బ్రాణానిలముల♦దీయుచు నుండన్. ౨౫౫

చ॥ కని తన దేహ మంబులను ♦ గప్పటఁ గన్గొని రోషయుక్తుఁడై
ధనువునఁ దీక్ష్ణబాణములఁ ♦ దద్దయుఁగూర్చి దురంతవిక్రమం
బున దమనుండు వైరిశర♦పుంజములన్ దన వాఁడికోలలన్
దునుముచు వాని ఛత్రమును ♦ దున్కలు తున్కలుఁ జేసి యిట్లనెన్. ౨౫౬

ఉ॥ వీరుఁడవైతి వేని పృథి♦వీవరనాయక! యీ ప్రహారమున్
నేరుపునన్ సహింపుమిఁక ♦ నిన్ను రథంబుననుండి యిప్పుడే
ధారుణిఁ గూలఁజేతు నది ♦ తప్పిన గర్వసముచ్చయంబునన్
గూరిన నా ప్రతిజ్ఞ విను♦కూటువ మెచ్చఁగఁజేయుచుంటి నేన్. ౨౫౭

ఆ॥ హేతువాదములను ♦ నెప్డుఁ జేసెడివారు, వేదదూషణంబు ♦ విహితముగను
జేయు పాపమతులు ♦ చెందెడి యా మహా, ఘోరనరకమందుఁ ♦ గూలువాఁడ.

క॥ ఈ లాగునఁ బల్కుచుఁ దాఁ, గాలాభముఁ దీక్ష్ణతరముఁ ♦ గడు దుస్సహమున్
జ్వాలాభీలం బగుచును, గ్రాలెడి శర మొకటిఁ గూర్చి ♦ కార్ముకమందున్. ౨౫౯

శా॥ ఆకర్ణాంతము లాగి వక్షమున ల♦క్ష్యంబుంచి వీడంగ నా
లీకంబుల్ విభుఁ డెన్నియో వఱప నో♦లి న్వాని ఖండింపుచున్
వీఁక న్బోయి తదీయవక్షమును వే♦భేదించి లోదూర ఘో
రాకారంబున నేలఁ గూలెను బ్రతా♦పాగ్ర్యుండుఁ బెన్మూర్ఛచేన్. ౨౬౦

వ॥ ఇట్లు చేష్టలుఁ దక్కి పడియున్న ప్రతాపాగ్ర్యభూపాలుని సారథి దూరంబునకుం గొంపోవ బలంబు భగ్నంబై పిరాగ్రేసరవేష్టితుం డగు శత్రుఘ్ను మఱుంగు సొచ్చుటయు దమనుండు విజయంబునొంది శత్రుఘ్నురాక కెదురు సూచుచుండె నంత. ౨౬౧

—♦ శపథంబుఁ జేసి పుష్కలుఁడు సంగరంబున కరుగుట ♦—

సీ॥ శత్రుఘ్నుఁ డతిక్రుధా♦సహితుఁడై పండులు, పటపటఁ గొఱుకుచుఁ♦గటములదర
ఎవఁడురా నా భయ♦మిసుమంత లేక మ,దశ్వంబు బంధించి ♦ యతిబలాఢ్యుఁ
డైన మన ప్రతా♦పాగ్ర్యుని నిర్జించి♦నట్టివాఁడన భటు♦లనిరి భూప
వినుము, సుబాహు పృ♦థ్వీపాల తనయుండు, దమనుఁ డన్వీరుఁ డిం♦తయు నొనర్చె

తే॥ ననుఁడు కదనస్థలికి శత్రు♦హంతవచ్చి, గండములెగ కొండల ♦ పిండుకరణి
నల్లమఱువులం బడియున్న♦నాగములను, నాశ్వికులతోడఁ జచ్చిన♦యశ్వములను.

క. విఱిగిన రథజాలంబులఁ, దొఱఁగెడు రక్తంబుఝరుల♦దొర్లెడు నరులన్
బరికించి రోషవశ దుర్భరుఁడై కనుపట్టెఁ బ్రళయ♦వారిధి వోలెన్. ౨౬౩

తే॥ వితతభయదపరాక్రమో♦పేతుఁ డగుచు, నెదుటఁ గన్పట్టు రాసుతు♦ నెలమిఁ గాంచి
యధికకోపాకులేక్షణుఁ♦డై స్వయూథ, వరులఁ గన్గొని యిటుల దా♦శరథి పలికె.

చ॥ మనమొన నస్త్రశస్త్రముల ♦ మర్మము లెల్ల నెఱింగి ధైర్యమున్
గొని చని శూరవర్యు రణ ♦ కోవిదు రాజతనూజు నేఁడు మా
ర్కొనఁగ సమర్థుఁడైన నర♦ కుంజరుఁ డుండిన వాఁడు వచ్చుఁగా
కన విని లేచి పుష్కలుఁడు ♦ హర్షము నందగ నంద ఱిట్లనెన్. ౨౬౪

ఆ॥ నిఖిలమును జయించు ♦ నీ మహాబల మేడ! దమనుఁ డేడ? ధనువు ♦ దాల్చినాఁడ
నీ ప్రతాపమహిమ♦ నే జయించెడివాఁడ, నానతీయుఁ డించుకంత జేఁడ. ౨౬౫

క॥ అని కీ సేవకుఁ డుండఁగ, మన హయము హరించి యెవఁడు ♦ మను నా రఘురా
ముని ఘనప్రతాపమే యా, పనులన్నియుఁ జక్కఁబెట్టుఁ ♦ బావనచరితా. ౨౬౭

ఉ॥ ఏను బ్రతిజ్ఞ సేతు విను ♦ మెప్పుడు రామపదాంబురుట్సుధా
పానపరాఙ్ముఖుల్ కనెడు ♦ పాపముఁ దల్లి పదాల కన్న నీ
భూనదు లెక్కఁడంచుఁ దల♦ వోయుచుఁ దల్లులఁ దూరు పుత్రికల్
పూను నఘంబుఁ గాంతు నృప ♦ పుత్త్రి జయింపక యుంటి నేని నేఁ. ౨౬౮

తే॥ ఇపుడు మద్బాణనిర్భిన్న♦హృదయుఁడగుచుఁ, గ్రిందఁబడి భూతలమలంక♦రించుగాక
యనెడు నుడువుల కాలవ♦ణాంతకుండు, మెచ్చి కదనంబునకు సెల♦విచ్చుటయును.

వ॥ ఇట్లు శత్రుఘ్ను ననుమతి వడసి, పుష్కలుండు సకలసైన్యంబులతో రథారూఢుండై వచ్చుటం గని దమనుండును రథారోహణం బొనర్చి చతురంగబలముల తో నెదుర్కొనై నప్పుడు భూతలంబున రణంబు సేయు తలంపున వచ్చిన శక్రదైత్యుల వడువునఁ జూపఱులకుఁ గనుపట్టి రప్పుడు పుష్కలుండు దమనుం గని యిట్లనియె.

ఉ॥ భూమిప నందనా! దమన! ♦ పుష్కలనాముఁడ నన్నెఱుంగు దే
రామపదాంబుజామలని♦రంతర సేవనమత్పుఁడుండ నా
రాముని తమ్ముఁడౌ భరత ♦ రాట్తనయుండఁ బ్రతిజ్ఞఁ జేసి ని
న్నీ మహదస్త్రపంక్తుల జ♦యింపగ వచ్చితి రమ్ము పోరికిఁ. ౨౭౧

క॥ అను మాటలు విని నవ్వుచు, ఘనబలుఁడగు రాసుతుండు ♦ కడునిర్భయుఁడై
యనెఁ బుష్కల నా విధమును, వినిపించెద నించుకంత ♦ విను విశదముగఁ. ౨౭౨

సీ॥ శూరుఁడైన సుబాహు♦సూనుండ దమనుండ♦జనకభక్తి ప్రతాపు♦చయుఁడ వింటె
శత్రుఘ్న భూపాలు ♦ సప్తిని గట్టిన ♦ దిట్టను నేనని ♦ తెలియుమింక
నరయ జయంబు దై♦వాధీనమగుఁగాదె ♦ యనినట్ల క్రియసేయ ♦ నగును చెపుమ
బలముగలాఁడెపో ♦ వడయును జయము బ♦లము లేక భూమి నలంకరించుఁ
తే॥ గాన నాబలమును జూడు ♦ కదనమందు, ననుచు నిశితంబు లరిజీవ♦హారములైన
శరముల శరాసనంబున ♦ సంఘటించి, నిండు తెగఁదీసి విడువ నా♦కాండసమితి. ౨౭౩

ఉ॥ గుంపులు గుంపులై చని య♦కుంఠిత వేగమునఁ నభంబునఁ
బొంపిరి వోయి భానుఘృణి ♦ పుంజములఁ నెఱిఁగప్పి తేరులఁ
దుంపులొనర్చి కుంతముల ♦ దున్కలుఁ జేసి గజాళిఁ జేరి బల్
చెంపల గోడలఁ దవిలి ♦ జేగురుపూసినయట్లు సేయఁగఁ. ౨౭౪

తే॥ దమను పౌరుషమంతయుఁ♦దనరఁ జూచి, పటుశరచ్ఛాయఁ బొడముచీఁ♦కటులఁ జూచి
హస్తపాదంబులను గడ్గి ♦ యాచమించి, పావకాస్త్రంబు విడిచె నా♦భరతసుతుఁడు.

చ॥ అది పరికించి యాగ్నిచాపమున మ♦హార్చుల నంబర మెల్లఁ గప్పి త
త్ప్రదరములెల్లఁ ద్రుంచి కల♦భంబుల నా శలభంబులట్లుగాఁ
బడఁగఁజేసి తేరులను ♦ భస్మమొనర్చి యరాతిసేనలన్
జెదరఁగఁజేసి బూదిగను ♦ జేసెఁ దురంగములన్ క్షణంబునన్. ౧౭౬

ఆ॥ చంద్రనిభము లగుచుఁ ♦ జంద్రకాంతుల మించు, నెల్లి గముల నెల్ల ♦ దుల్లఁజేసి
మన్ను మిన్ను దిక్కు ♦ లన్నియుఁ దానయై, పేర్చి సైన్యమంత ♦ నేర్చుచుండ. ౧౭౭

సీ॥ ఒకచోట సెకల కో♦ర్వక పాఱు మణిరత్న♦కనకంబులను మోయు ♦ కలభవితతి
యొక కేళివ వహ్ని దగ్ధ♦కళేబరంబయి సాదులతోఁ గూలు ♦ సప్తిజాల
మొకవంక శుచిశిఖా♦ప్రకరంబు లలమిన ♦ నారోహకులతోడ ♦ నడఁగు రథము
లొకచక్కి మంటల♦కోర్వక పఱఁగిడఁ ♦ గాళ్లు రాకను గాలు ♦ కాల్బలంబు
తే॥ నగుచు సమయించుచున్నట్టి♦యఖిలసేన, నిఖిలశస్త్రాస్త్రవేదియా♦నృపసుతుండు
గని మహోగ్రవహ్నుఁడై పెల్లుకలఁగి వింట, వారుణాస్త్రంబు సంధించి ♦ వదలుటయును.

క॥ ఆ వారుణ మనివారణ, మై వాజి రథేభభట స♦మాకులమా సే
నావారము జలధారల, నా వారిదముల విధాన ♦ నలముచు ముంచెన్. ౧౭౯

ఉ॥ తేరులు నీటివెల్లువలఁ ♦ దేలఁ దొడంగెను దొప్పఁదోగుటన్
వారణముల్ స్వశాంత మగ♦సర్వహరుల్ నడవంగలేక యా
పూరములోనఁ గొట్టుకొని ♦ పోవుచునుండె భటావళుల్ కడున్
నీరములో వడంకుచును ♦ నిల్చెనెటో వలిగాలి పెంపునన్. ౧౮౦

ఆ॥ రాలు గురియుచుండె ♦ రాపిడిఁ బడలేక, బలములోనఁ గొంత ♦ పాఱుచుండెఁ
గాలుఁ జేతులాడ♦కయుఁ గొంత నిలుచుండెఁ, బఱగఁ గేక లలమిఁ♦ బయలు నిండె. ౧౮౧

క॥ అదిగని భారతి రోషా, స్పదుఁడై కనులెఱ్ఱచేసి ♦ వాయవ్యాస్త్రం
బదరుచు నరివోసి తెగన్, వదల నట మహాప్రచండ♦వాతము వొడమెన్. ౧౮౨

క॥ ఆ కరువలి తాకున కును, దేఁకువ సెడి కరులు హయులుఁ ♦ దేరులు వడిఁ గొ
ట్టుకపోయి యొకటితో వే, ఱొకటి లడీకొనుచుఁ గూలు♦చుండె మునీంద్రా. ౧౮౩

క॥ ముదరఁగ హారు లంతంతకు, ముదిరపటల మెల్ల మూల♦మూలల దూరెన్
జెదరి శిరోజము లాడఁగ, గుదులుగ బేతాళు లట్లు ♦ కూలిరి భటులున్. ౧౮౪

ఆ॥ వాయుహతినిఁ దనదు ♦ బలము లడంగుట, కల్గి యతఁడు బర్వ♦తాస్త్ర మంప
గాలిఁ జొఱఁగనీక ♦ గ్రావంబు లెన్నియో, వెడలి రిపుల తలలఁ ♦ బడుచునుండె.

క॥ తనబలములు నగముల క్రిం,దను బడి పోవుటకు భరత ♦ తనయుఁడుఁ గిన్కన్
గొని వజ్రాస్త్రము విధి నేర్పునను బ్రయోగించి గిరుల ♦ రూపఱఁ జేసెన్. ౧౮౬

—♦ దమనుఁడు మూర్ఛనొందుట ♦—

తే॥ బాణమంత్రితమైన యా ♦ వజ్రి మప్పు, డతని వక్షస్థలిని మోఁపియు♦చరిగి గాఁడ
నంత వివశాత్ముఁడై దమ♦నాభిధుండు, బాధచేఁబడె శరవిద్ధ♦వక్షుఁడగుచు. ౨౮౭

సీ॥ అంతట నయవిదుం♦డైన సారథిబాధఁ, గుందు నా దమనుని ♦ గొంపుసుదూర
మునకుఁ దాఁగొనిపోవఁ♦గని యోధు లతిభీతిఁ, బరుగిడి రదియంతఁ ♦ బతికిఁదెల్ప
రామాజ్ఞను దలంచి♦రణనయ విదుఁడైన, పుష్కలుఁడేరినిఁ ♦ బొలియఁజేయఁ
జాలక జయ మొంది♦చనె జయజయశబ్దములతోడ సురదుందు♦భులును మొఱసె

తే॥ సాధువాక్యంబులు సెలంగె♦సకలజనులు, హర్ష మొందిరి యా లక్ష్మ♦ణానుజుండు
సుమతి మొదలగు మంత్రులుఁ♦జూచి యతని, వేవిధంబులఁ♦బొగడిరి విమలచరిత.

వ॥ అని తెల్పి శేషుండు వెండియు వాత్స్యాయనున కిట్లనియె. ౨౮౯

క॥ విను మునివర యా నరపతి, ఘనభీతిని రక్తసిక్త ♦ గాత్రాంబరుఁడై
తన భటులు సుతునిచందంబును దెలుపఁగ దుఃఖవశతఁ♦బొగులుచు ననియెన్.

చ॥ భటవరులార తెల్పుఁడెటు ♦ బట్టెఁదురంగము నా సుతుండుఁ దా
నెటుల మెలంగె నాలమున ♦ కెందరు వచ్చిరి సేన యెంత పి
మ్మటఁ గదనోన్ముఖుం డగుచు ♦ మత్సుతుఁడెట్లు రణంబొనర్చె ను
ద్భటబలుఁడైన వీనిఁగల♦పన్ దగినట్టి బలుం డెవండొకో. ౨౯౧

వ॥ అనుటయు సేవకు లిట్లనిరి. ౨౯౨

ఆ॥ పుడమిరాయ! నీదు ♦ పుత్రుఁడు జన్నంపు, మావుఁజూచి పిదప ♦ మావునుదుటఁ
గట్టినట్టి బిరుదు ♦ పట్టమొక్కటిఁజూచి, యూఁచియూఁచితలమ♦హోగ్రుఁడగుచు.

క॥ నరకుఁగొనక రఘువర్యుని, గరువంపుతనానఁ దానిఁ ♦ గట్టినయంతన్
దురగానుచరుం డనదగు, పరివారముతోడ రాఁగఁ ♦ బ్రిథనోన్ముఖుఁడై. ౨౯౪

తే॥ అతనితోఁబోరి పెనుమూర్ఛ♦నందఁజేసి, జయముఁగొని నీ తనూజుఁడు♦సంతసమునఁ
జొక్కుచుండఁగ నంతలో శూరుఁడైన, భరతపుత్రుఁడు చనుదెంచె ♦బవరమునకు.

ఉ॥ అప్పుడు గొప్పయుద్ధము మ♦హాస్త్ర పరంపరఁ గల్గె నందునన్
జెప్పెడిదేమి నీ కొడుకు ♦ చెందుచునుండె జయంబుఁగాని యొ
క్కప్పుడుఁ బుష్కలుండు భిదు♦రాస్త్రము వైవఁగ దానిచేతఁ దా
నొప్పఱి మూర్ఛఁజెందెను ర♦ణోర్విఁదొలంగఁగఁ జేసె యంతయున్. ౨౯౬

క॥ భటు లిటు లనుటయు నత్యుత్కటశోకామర్షములను ♦ గలఁగి నృపుండు
ద్భటుఁడై మెఱసెను బర్వపు, తటినీనాయకుఁడువోలె ♦ స్థగితాంగుండై. ౨౯౭

వ॥ ఇట్లుండి సేనానాయకుం గాంచి యిట్లనియె. ౨౯౮

— ♦ సుబాహుండు సకలసైన్యంబుతో కదనంబున కరుదెంచుట ♦ —

శా॥ సేనానీ! మనసేన యుద్ధమునకున్ ♦ సిద్ధంబు సేయింపుమా
సూనుం గొట్టిన క్రూరునిం గెడపి నా ♦ సూడిప్డు తీర్తుం జుమా
యా నాగాసుర వైరి వచ్చినను డా ♦ యన్ నేను వీడంజుమా
నానాస్త్రంబుల నుగ్గుసేతు రిపులన్ ♦ నా శౌర్యముం జూడుమా. ౨౯౮

వ॥ అనుటయుఁ జమూనాయకుండు సత్వరంబునఁ గాలబలప్రఖ్యంబును హతదుర్జన కోటియు నగు చతురంగబలం బాయత్తంబు సేసి తానును సజ్జుండై యెఱింగింప నా సుబాహు భూపాలుండు కనకమయరథారూఢుండై గదాయుద్ధవిశారదుండగు సుకేతుం డను సోదరుండును సకలయుద్ధవిచక్షణుండగు చిత్రాంగుండను కుమారుండును విచిత్రరణవిశారదుండగు విచిత్రుండను తదనుజుండును మఱియు సకలశస్త్రాస్త్రకోవిదులును మహాధనుర్ధరులగు శూరులు తమ తమ రథంబులెక్కి యసంఖ్యాంబగు చతురంగబలంబులతోఁ దన వెంటఁ జనుదేరఁ దత్పదన్యాసంబునఁ బుడమి గ్రక్కదల మహాటోపంబున బయలుదేరఁ దత్సేనాకలకలం బాకర్ణించి శత్రుఘ్న బలం బాయోధనోన్ముఖంబై నడచె నప్పుడు సుబాహుండు సమరాంగణ సమీపంబున శరపీడితుండై రథంబునఁ జేష్టలు దక్కి మూర్ఛ మునింగియున్న దమనుం గని దుఃఖితుం డగుచుఁ బల్లవంబుల వీఁచుచుం దన కోమలహస్తంబున నీటిచే నతని గాత్రంబు మెల్లన నిమురుచుండఁ గొంతవడికిఁ దెలివొంది మెల్లనఁ గన్నువిచ్చి చూచి దిగ్గనలేచి. ౩౦౦

మ॥ అరరే నా ధను వెక్కడెక్కడ కనుం ♦ డా ఘాతకుం డెందు డా
గె రణంబందున మత్కరాహతుఁడచే ♦ గీడ్పాటుఁ దాఁ జెందెనే
పరసేనల్ గనరా వవేవి యను నా ♦ వాక్యంబు లాలించి యా
ధరణీశుండుఁ గవుఁగిలించెను బ్రమో ♦ దస్వాంతుఁడై పుత్త్రకున్. ౩౦౧

క॥ క్షతదేహుండగు దమనుం, డతిభక్తిని నిజజనకప ♦ దాంబుజముల కా
నతకంధరుఁడై మ్రొక్కినఁ, బతి కుతుకముఁ బొందుచు దల ♦ వాయిం బలికెన్.

సీ॥ నీనేర్పు పెంపున ♦ నిఖిలారులకు నభే ♦ ద్యంబయి మనయభి ♦ యాతివితతిఁ
బోరఁ గొనుటకు మంచి ♦ వెరవగు క్రౌంచ మ ♦ నం దగువ్యూహంబొ ♦ నర్పుమనఁగ
నతఁడట్ల విరచించి ♦ యగ్రంబున సుకేతుఁ ♦ డుండునట్లుగఁ జేసి యుభయపార్శ్వ
ములయందు రాజపు ♦ త్రుల నుండ నియమించి ♦ చిత్రాంగునిం గంఠసీమ నిల్పి,

తే॥ పుచ్ఛమందున సుభుజభూ ♦ భుజుని జేర్చి, నడుమఁ జతురంగబలముకు విడిదిఁ జేసి
యిట్లు సజ్జంబొనర్చుట ♦ నినుఁడుఁ గాంచి, మించియుద్ధంబునకు నుద్య ♦ మించెనపుడు

—♦ శత్రుఘ్నుండు సుబాహు వృత్తాంతంబు సుమతి నడుగుట ♦—

తే॥ వాగ్విచారజ్ఞులౌ బుధ♦వరులగోష్ఠి, నెఱపు శత్రుఘ్నుఁ డతి భయం♦కరముగాఁగ
గారుమబ్బులకరణిని ♦ గ్రమ్మివచ్చు, బలములఁ గని సుమతితోఁ ♦ బలికె నిట్లు.

మ॥ సుమతీ! నేడు తురంగ మే పురమునం ♦ జొచ్చెన్ సరిదుత్తరం
గములట్టుల్ గడు మ్రోయుచుం దరలి వీఁ♦కన్ యుద్ధ సన్నద్ధతన్
గుములై వచ్చెడిసేన లెవ్వరివి నా♦కుం దెల్పుమా తెల్పినన్
సమరోత్సాహకులైన మద్భటుల కా♦జ్ఞాపించెదన్ బోరికిన్. ౩౦౫

వ॥ ఇట్లు మిత్రతాపననిపుణుం డగు శత్రుఘ్నుండు నుడువ విని సుమతి యగు సుమతి
యిట్లనియె. ౩౦౬

సీ॥ వినుమయ్య శత్రుఘ్న♦వివరింతుఁ జక్రాంక, యను పేరఁ దనరెడి♦యనుపమాన
పురమిదియ సమీప♦మునసున్న దిందున్న, జనులు మాధవకథా♦సక్తమతులు
దురితవిదూరు లీ పురి నేలువాఁడు సు,బాహుభూపాలుండు ♦ పరమధర్మ
విదుఁ డన్యసుందరీ ♦ విరతుఁ డాత్మీయదా,రాభిరతుఁ డచ్యుతార్చనాప్ర
తే॥ సక్తచిత్తుం డనన్యవి♦చారుఁ డెపుడు విష్ణుభావంబుచే భక్తి ♦ విప్రవరుల
శ్రీలఁ దన్పెడి మేటి గో♦నాలపేటి, యసమశూరుఁడతండు ద♦యాకరుండు.

క॥ అరిఁ గొను షష్ఠాంశమునే, పఱిఁగొను దుష్టులను సుతుల ♦ వడువునఁ బ్రజలన్
నెఱిఁగొని ప్రోచును విద్యల, నెఱుఁగును బూజ్యులను గనిన ♦ నెఱఁగు మహీశా!

ఆ॥ సుతపరాభవంబుఁ ♦ జూచి సహింపక, సుతులతోడఁ బౌత్ర ♦ వితతితోడ
వచ్చుచున్నవాఁడు ♦ బవరాన కమితవా, బలముతోడ నస్త్ర♦బలముతోడ.

క॥ మనదెస లక్ష్మీనిధిముఖ, మనుజేశులు గలరు శూర♦మాన్యులు వీరిన్
బనుపుము పోరాటంబున, కను నుడులకు శత్రుహంత♦యనియె భటులతోన్. ౩౧౦

మ॥ జతనం బొప్ప సుబాహుసైనికులు క్రౌం♦చవ్యూహముం బన్ని నా
రు తగన్ బక్షముఖాదులం గలరు వీ♦రు ల్వారి భేదించు నా
యతశౌర్యుం డిట నెవ్వఁడట్టి ఘనబా♦హాశక్తిచే మించు వాఁ
డెతఁడో వాఁడు గ్రహించుగాక యిదిగో ♦ నే నిచ్చు తాంబూలమున్. ౩౧౧

వ॥ అనిన విని మహావీరుండును నఖిలశస్త్రాస్త్రవిద్వీరపరివృతుండు నగు లక్ష్మీనిధి
యిట్లనియె. ౩౧౨

శా॥ సౌమిత్రీ! విను భార్గవుండు మును క్రౌం♦చం బెట్లు భేదించెనో
యా మాద్రిం బొనరింతు నేఁడిది నిజం ♦ బంచేఁగి యా వీటకం
బామోదంబున నంద సీతనికి సా♦హాయ్యంబుఁ బోగల్గువాఁ
డే మాన్యుం డనఁ బుష్కలుండు నతుఁడై ♦ యే నంచు లేచె న్మతిన్. ౩౧౩

క॥ అంతట రిపుతాపుండు న,నంత బలులు నీలరత్న • నరపతి ముఖ్యుల్
స్వాంతమున బొంగు చాలవ, నెంతకు ననుమతినిఁ బడసి • రరుగుట కనఘా. ౩౧౪

ఆ॥ శత్రుసూదనుండు • సర్వాయుధంబులుఁ, దాల్చి రథము నెక్కి • ధాత్రికదలఁ
జాతురంగబలము • చనుదేరఁ దనవెంటఁ, దరలె వారివెన్కఁ • దపసిరాయ. ౩౧౫

వ॥ ఇట్లుభయసేనలుఁ దలకొనునపుడు మహాప్రళయంబునఁ దరంగపరంపరలచే జగంబుల ముంచి విలయంబొనర్ప నుద్యమించు రెండు సముద్రంబుల వడువునఁ జూపఱులకుం గనుపట్టుచుండె నట్టియెడ. ౩౧౬

శా॥ ధంకాధాంకృతు లశ్వహేషలు ధను•ష్టంకారముల్ దంతిరా
డ్ఘీంకారంబులు హేతిఘట్టనభవ•త్క్రేంకారముల్ భేరికా
భాంకారంబులు ఘోరశంఖభవబం•భారావముల్ శూరరా
డ్ఘాంకారంబులు రెండు సైన్యముల నో•జన్ మ్రోసె మిన్నంటుచున్. ౩౧౭

తే॥ సుభుజబలదర్పితాశేష•శూరులచట, నరులఁ బొడువుఁడుఁ జీల్చుఁడు•నఱకుఁడనెడు
నుడులుఁ గడుఁ బెడఁగై వినఁ•బడుచునుండెఁ, బుఱ్ఱలాదులకెదసూడుఁ•బొదలుచుండె.

— • సుకేతు లక్ష్మీనిధుల యుద్ధము • —

వ॥ అప్పుడు వ్యూహాముఖంబున నున్న సుకేతుంజూచి ప్రతాపనిధి యగు లక్ష్మీనిధి యిట్లనియె. ౩౧౯

ఉ॥ ఏను విదేహసూనుఁడ న•హీనపరాక్రమశోభితుండ ల
క్ష్మీనిధినామధేయుఁడ న•శేషకళాఢ్యుఁడ నం చెఱుంగుమా
దానవహారియౌ ఖలవి•దారుని రాముని వారువంబు నూ
దాని నొసంగు మిప్పుడటు • తక్కిన నంతకుఁజూడ నంపెదన్. ౩౨౦

క॥ ఆ నుడువులఁ జెవిఁబెట్టక, పూని ధనువు, దాని సజ్య•ముగ నొనరిచి జాం
బూనదమయపుంఖశితా, న్యూన శరము లేసె సుభుజ•సోదరుఁ డవియున్

తే॥ గగన భూమధ్యదేశంబుఁ గప్పి యెచట, సందులేకుండనుండ దు•స్సహములగుచుఁ
గాంచి లక్ష్మీనిధియును ద•త్కాండములను, దిపిరి తనశరములఁగొట్టి తెఱపిచేసి.

చ॥ అతిశితపర్వశోభిత ఖ•రాంబక షట్కము నేయఁగా నదిన్
క్షితిపతి భ్రాతృవక్షమును • జీల్చుచు వీపును దూఁటిపోయి శో
ణితమునఁదోఁగి క్రిందఁబడ • నిశ్చలుఁడై యతఁ డాగ్రహించి విం
శతిశితమార్గణంబులను • జానకివక్షము గ్రుచ్చెఁదూంట్లుగాన్. ౩౨౧

ఉ॥ ఇద్దరు బాణభిన్నతను ♦ లిద్దరు రక్తపరిప్లుతాంగులే
యద్దిర కుండలీకృత శ♦రాసను లిద్దరు వాసవాజ్ఞచేఁ
దద్దయుఁ జేరి మబ్బుల వి♦ధంబున మార్గణధారలన్ సదా
యిద్దరు వృష్టి ముంచు ఘను ♦ లిద్దరుఁ బుష్పితకింశుకాభులే. ౩౨౪

వ॥ ఇట్లు సుకేతు లక్ష్మీనిధు లిర్వురుం దరకసంబులనుండి శరంబులఁ దిగుచుటయుఁ గొనయంబునం జేర్చుటయు విడుచుటయు నేరికిం గానరాకుండఁ దమ తమ కరకౌశలంబు లేర్పడఁ బోరుచుండఁ దద్బాణంబులచేఁ దలలు తెగి కూలు ద్విరదంబులును బరులు దెగిపడు హరులును శకలంబులై వికలంబులగు రథంబులును దెగి క్రిందఁ బడియును రోషంబున నొఁడులు గఱచుచుండు కిరీట కుండలాలంకృతంబులగు భటుల శిరంబులును గల్గి భూచరులకు దురవగాహంబై ఖేచరుల కద్భుతావహంబై పిశాచముల కానందదాయకంబై రణాంగణం బొప్పియుండె నప్పుడు.

సీ॥ అరిమర్దనుఁడు వీరుఁ♦డైన లక్ష్మీనిధి, జ్యాలత శితశరా♦ష్టకముఁ జేర్చి
మావుల నాల్గిఁట ♦ మడియంగఁ జేసి యు,త్తున్నతంబగు ధ్వజ♦ మొకటఁ గూల్చి
నగుచుఁ జాపంబుఁ దు♦న్కలుఁ జేసి యొక్కఁట, మించి సారథి తల♦ద్రుంచి యొకట
నది గనుంగొని వీరు ♦ లాశ్చర్యమొంద నొ,క్కట సుకేతుని రొమ్ము♦గాఁడ నేయ
తే॥ హతరథుండును హతయంత ♦ హతహయుండు,నై మహాగదనాతఁడు♦హస్తమందు
దాల్చి వచ్చుటకు విదేహ ♦ తనయుఁ డల్గి, బెగ్గడిల నైరు లరదంబు♦డిగ్గనుఱికి.

క॥ సకలాయసనిర్మితమున్, సకల రుచిపురస్కృతము ర♦జత చిత్రిత పా
వక వజ్రతుల్యగదచేఁ, బ్రకటబలుం డగు సుకేతు ♦ వక్షము నేసెన్. ౩౨౭

ఆ॥ ఆ ప్రహారమతని ♦ కర్భకుఁడుఁ బ్రసూన,దామమునను మత్త ♦ దంతిఁగొట్టి
నట్టుఁగాగ నవ్వ♦ చా సుకేతుఁడు నృపుఁ,బల్కె ఘన గభీర♦భాషణముల. ౩౨౮

ఆ॥ ఏను నీబలంబు ♦ నెఱిఁగితి దీనిచే, నాబలంబుఁ జూడు ♦ నరవరేణ్యా
శూరవరుఁడవైన♦చో గదాహతికిని, నిలుమటంచుఁ గొట్టె నిటలమందు. ౩౨౯

వ॥ అంత లక్ష్మీనిధియును. ౩౩౦

మ॥ లపనాగ్రంబుననుండి వెల్లువగఁ గీ♦లాలంబుఁ గ్రమ్మన్ గడున్
గుపితుండై తన కాలరూపగదఁ జే♦కొంచేఁగి తన్మూర్ధమున్
జపలంబొందఁగ నేయ నాతఁడుఁ గ్రుధన్ ♦ స్కంధంబు నేసె న్గదన్
నృపు లిద్ద ర్జయకాంక్ష నిట్టు కదనో♦ర్విం బోరి రత్యుగ్రులై. ౩౩౧

ఉ॥ ఈవిధమొప్పఁ బోరుచు జ♦యైషులు సర్వరణంబులందున
న్గోవిదులు న్బరస్పర మ♦నూనపరాక్రములన్ సుశోణిత

సాత్రివిగదాశయుల్ రుధిర ♦ సంప్లుత సర్వమలీమసాంగులై
వావిరి నొక్కచందమున ♦ భండనమందునఁ బోల్చి రెంతయున్. ౩౩౨

తే॥ అపుడు లక్ష్మీనిధి మహోగ్ర♦హమున గదను,గొని సుకేతునిఁ బ్రహరింప♦జనుచునుండ
నతఁడు తన గదతో నెదు♦రరుగుదెంచు, నంతలో వైచె గద విదే♦హాత్మజుండు.

క॥ అది యొడిసిపట్టి యాతం, డదియే వక్షమున వైచె నతిముతి నాతం
డది తప్పించుక నేర్పునఁ, బొదలుచు భుజయుద్ధమునకుఁ ♦ బూనె మునీంద్రా.

పంచచామరము॥ నృపోద్యమంబుఁజూచి గహ్వా♦రీధవానుజుండుఁ గ్రో
ధపూరితాత్ముఁడౌచుఁబోయి ♦ తద్దయుం భుజంబులన్
ద్విపంబుతో ద్విపంబుఁబోరు ♦ తీరున న్వెనంగఁ నా
నృపాలుఁ డట్లు పోరుచుండె ♦ నిశ్చలత్వమొప్పఁగన్. ౩౩౫

వ॥ ఇట్లు పోరుచుండ. ౩౩౬

క॥ పిడికిట లక్ష్మీనిధి తనుఁ, బొడువఁగ రొమ్మునను గనలి ♦ భూపత్యనుజుం
డుడుఁగక తలఁ దన బలిమిన్, బిడికిటఁ బొడిచెను నతండు♦ బిమ్మటఁబోవన్. ౩౩౭

వ॥ ఇట్టిరువు రవష్టంభ పరాక్రమ విజృంభమాణులై విక్రమించి పెల్లురేఁగి యొకరి నొకరు సరకుఁగొనక మల్లఁజఱచి యాఁడులుఁ గొలుకుకొనుచు రెండు బెబ్బులుల చందంబున రెండు సింగంబుల విధమున రెండేనుఁగుల చాడ్పునఁ బెనంగుచు వజ్రనీకాశంబులగు పిడికిండ్లఁబొడుచుకొనుచు దారుణంబులగు తల స్పర్శనంబులఁ జఱచుకొనుచుఁ జపేటంబులఁ గలంచుచుఁ గాలఁదాఁచుచు శ్రమంబులరోఁజుచు ముష్టాముష్టి దంతాదంతి నఖానఖిఁ గచాకచిం దుములంబుగఁ బోరుచుండు నప్పుడు. ౩౩౮

క॥ తటిఁగని సుకేతుఁ డా నృపు, చరణంబులు వట్టి తిగిచి ♦ చయ్యన బలిమిన్
గిరగిరఁద్రిప్పుచు జను ల, చ్చెరువొందగ విసరివైచెఁ ♦ క్షితిఁగుతిలపడన్. ౩౩౯

ఆ॥ కెరలి యట్ల యా సు♦కేతునిపదములు, జనకసుతుఁడు సురలు♦జయయనంగఁ
బట్టి పడఁగద్రొబ్బెఁ బది పది మారులుఁ, ద్రిప్పి త్రిప్పి దంతి♦పృష్ఠమునను. ౩౪౦

ఆ॥ అతఁడు పుడమిఁగూలి♦యంతలోఁ దెలివొంది, యటుల జనకసుతుని♦యంఘ్రులొడిసి
పట్టి త్రిప్పి త్రిప్పి ♦ వైచె నాకసమునఁ, జూచు సురలు భీతి ♦ సుడివడంగ. ౩౪౧

చ॥ కొదుకక కొంత సేపిటుల ♦ గోలుమసంగి పరస్పరంబు వా
ర్పదము పదంబున న్మఱియుఁ ♦ బాణిని బాణిని మోము మోమునన్
హృదిహృదిఁ జేర్చి పెన్గొని వ♦ధేచ్ఛల నిద్దరు పోరి పోరిలో
ముదమరి నేలఁగూలి పెను ♦ మూర్ఛ మునింగిరి మానిచంద్రమా. ౩౪౨

క॥ ధన్యుఁడు లక్ష్మీనిధి బల్, ధన్యుఁడు రాజానుజుండు ♦ ధరలోఁ గన నెం
దన్యులు వీరికి నృపమూ, ర్ధన్యులు సములే యటంచుఁ ♦ దలచిరి యోధుల్. ౩౮౩

వ॥ అంత, ౩౮౪

సీ॥ క్రౌంచకంఠస్థుఁడై ♦ క్రాలు చిత్రాంగుండు, సకలాస్త్రములఁదాల్చి స్యందనంబ
ధిష్ఠించి కోలమ♦ద్రిసిబోలెఁ దత్సైన్య,మునుజొచ్చి మేఘగ♦ర్జనముమాడ్కి
శింజిని మ్రోయించి ♦ శితబాణకోటులఁ బఱపుచు సకిరీట ♦ భటశిరంబు
లెన్నియో కూల్చుచు ♦ నెదురులేని పరాక్రమ, క్రమంబునఁబొల్చు♦మనుజవిభుని
తే॥ పుత్రునీక్షించి రోషించి♦ పుష్కలుండు, మణివిచిత్రిత మరికోటి ♦ మథనదక్ష
మైనచాపంబు మ్రోయించు♦చరిగి యతని,కభిముఖుండయినిల్చెన♦య్యవసరమున.

క॥ మును తారక యుద్ధంబున, ఘన బాహాబలులు శక్తి♦కరతారకులే
యనువునఁ దోఁచిరో యిపుడా, యనువునఁ గనుపట్టి రిద్ద ♦ రఖిలజనులకున్. ౩౮౬

క॥ కరములరెంటను శరములఁ, బరగించెడి నేర్పుకల్గు ♦ భరతసుతుఁడు స
త్వరముగఁ జిత్రాంగుని శిత, శరముల గిరి నంబుదంబు ♦ చాడ్పున ముంచెన్. ౩౮౭

ఆ॥ అందు కాగ్రహంబు ♦ నంది చిత్రాంగుఁడు, చాపమునకు నారి ♦ సంఘటించి
తెలిపిలేకయుండఁ ♦ దీక్ష్ణశరంబులఁ, గరములాడకుండఁ ♦ గప్పె నతని. ౩౮౮

ఆ॥ తివిరి శరధినుండి ♦ తిగుచుటఁగోల నా, కోలఁగార్ముకమునఁ ♦ గూర్చుటయును
దాని విడుచుటయును ♦ గానరాకుండఁగ ♦ నుక్కుమిగిలిపోరి♦రొక్క మొగిని. ౩౮౯

తే॥ కుండలీకృతచాపులు♦ద్దండమూర్తు, లిద్దరును వారిసేనల ♦ నుద్దవిడినిఁ
బడుభటాళులఁ దక్క క♦న్పడ దిఁకేమి, చాగురే వారిహస్తకౌ♦శలమదేమొ.

సీ॥ అప్పుడు పుష్కలుం ♦ డతిక్రుద్ధుఁడై బాణ ♦ శతముల విపుల వ♦క్షంబు గురిగ
నేయఁగఁ జిత్రాంగుఁ♦ డెలమి నా ముల్కుల క్షణములోఁ దిల లంత♦శకలములుగ
ఖండించి పుష్కలాం♦గంబులఁజొఱ శాత, సాయకంబులను బె♦ల్లేయుచుండ
భారతి కోపించి ♦ భామకాస్త్రంబేయ, నాతఁడు రథముతో ♦ నభ్రమందు
తే॥ సుడిని యవసంబు కడుఁదిరి♦గెడు విధానఁనుండె గిరగిరఁదిరుగుచు♦నొకముహూర్త
మద్భుతంబయ్యె నందఱ ♦ కది యతండు, స్వస్థతను జెందఁగల్గెఁ గ♦ష్టమున భువిని.

ఉ॥ సంగరశూరుఁ బుష్కలుని ♦ శస్త్రవిదుత్తముఁ డాఢ్యుడైన చి
త్రాంగుఁడుఁజూచి కోపవివ♦శాంగుఁడునై యిటుపల్కె నిప్పుడీ
సంగరమందు శూరులు మ♦జా యన మద్రథ మంబరంబునన్
బొంగరమట్లు త్రిప్పితివి ♦ పో నిను మెచ్చఁగవచ్చుఁ బుష్కలా. ౩౯౨

ఆ॥ ఇంచుకంత నిల్చి ♦ యోర్మింపు మన్నత్తు, రాక్రమంబుఁగూడ ♦ నాకచరుల
పూజలం గ్రహించి ♦ పుష్కరచారివై, యుండఁగలవు సుమ్ము ♦ నిందుభీతి.

క॥ మనుజాధిపతనయుం డిట్లనుచుఁ బఱపఁ బరమ దారు♦ణాస్త్రంబులు నా
ఘనశస్త్రగ్రథితుండై, ఘనపథమున నతఁడుఁ దిరిగెఁ ♦ గడుఁ బక్షిక్రియన్. ౩౫౪

క॥ సరథుఁడు సహాయుఁడు సధ్వజుఁ డరుదుగను ససారథియును♦నై భారతితో
బిఱబిఱ గిరగిరఁ దిరుగుచు, స్థిరతను గను తఱి మఱొక్క ♦ చిల్కును విడిచెన్. ౩౫౫

తే॥ మఱలనట్లనెయాతఁడుఁ ♦ దిరుగుచుండె, భూపుఁడాత్మజు పని కెదఁ♦బొంగుచుండె
సుభుజసేనలఁ గేకలు ♦ నభమునిండె, నంతఁబుష్కలుఁడని స్థిరుం♦డగుచునుండె.

వ॥ ఇట్టు పుష్కలుం డెట్టకేలకు స్వస్థతం జెంది సునిశితాంబకంబుల సూతాశ్వధ్వజం
బులతోఁ జిత్రాంగుని శతాంగంబు నుఱుముఁ జేసె నాతండు మఱల మఱొక్క
రథం బాయత్తంబుఁ జేసిరా నదియుం బొడిసేసె వేఱొక్క స్యందనంబుతో
నరుగ దానిం దుత్తుములు సేసె, నిట్లు పదియరదంబులు నుగ్గుసేయ నా చిత్రాం
గుండు రత్నచిత్రితంబును దృఢాంగంబును నగు శతాంగం బధిష్ఠించి వచ్చి
సత్వరంబున. ౩౫౭

ఉ॥ భారతివక్షమందుఁ గడు ♦ వాఁడిశరంబులు గాఁడనేయ దు
ర్వార క్రుధంబుచే నతఁడు ♦ బంచినకోలలు వాని రొమ్మునన్
దూరుచుఁ దాఁవిశోణితము ♦ దూఁటుచు వీపు నధస్థలంబునన్
జేరెను గూటసాక్ష్యములు ♦ సెప్పెడి దుష్టుల పూర్వులట్టులన్. ౩౫౮

తే॥ అపుడు జిత్రాంగుఁడతి క్రుద్ధుఁ♦డగుచు బాణ, పంచకంబునఁబుష్కలు♦ఫాలమదర
నేయ నందుల కతఁ డాగ్ర♦హించి యొక్క, శితపృషత్కముధనువునఁ ♦ జేర్చిపలికె.

చ॥ తెగలుగఁ బుచ్చనేల రణ♦ధీర ! శరంబులఁ దద్వ్రథాశ్రమం
బగు శపథంబొనర్తు విని ♦ యంతటఁ బోరున శుద్యమింపు మా
శుగమిదె దీన నీశిరము ♦ క్షోణినిఁ గూల్పకపోతినే న్నతిన్
సుగుణవతిన్ వృథా విడుచు ♦ శుంఠకునౌ నరకంబు నాకగున్. ౩౬౦

వ॥ ఇట్లు పుష్కలుండు వలుక విని మతిమంతుండగు చిత్రాంగుం డిట్లనియె. ౩౬౧

ఉ॥ ఈ నిఖిల ప్రపంచమున ♦ నెక్కడఁ జూచినఁ బుట్టినట్టి యీ
ప్రాణులకెప్డు మృత్యువు ని♦రంబగుట న్మదిఁ జచ్చిపోదు నం
చేను భయంపడన్ భవదు♦దీరితమౌ శపథంబు సత్యమే
మానుగ నౌనుగాక విను♦మత్సముదీరిత వాక్య మొక్కటిన్. ౩౬౨

సీ॥ నావధకై వచ్చు ♦ నీవిశిఖము మధ్య, మందున ఖండింప ♦ నైతినేని
నిఖిలవీరాభిమా♦నిని నగు నేఁ జేయు, పరమప్రతిజ్ఞను ♦ బరఁగ వినుము
తీర్థయాత్రలకేఁగఁ ♦ దివురుపుణ్యులబుద్ధి,ని మఱల్చిపోకుండ ♦ నిల్చువాఁడు
వసుధ నేకాదశీ ♦ వ్రతము కన్నను మిన్న,యగు వ్రతంబులు కల♦వనెడువాఁడు
తే॥ పొందు పాపంబు ననువచ్చి♦పొందుగాక, యనుచు నతఁడూరకుండెఁ జే♦ధనువువట్టి
యంతధనువునఁ జేర్చి శి♦తాంబకంబు,ననియెఁ బుష్కలుఁ డా రాజ♦తనయుఁజూచి

ఉ॥ రాముని పద్ద్వయం బెదఁది♦రంబుగ నిష్కపటత్వబుద్ధిచే
నేమమునన్ భజింపఁగను ♦ నేర్చితినేని స్వభార్యఁ దక్క నే
భామలనైనఁ దల్లులుగ ♦ స్వాంతమునందుఁ దలంతునేని యి
ష్టా మహనీయ సత్యమున ♦ నయ్యెడు మద్వచనంబు సత్యమే. ౩౬౫

క॥ ఈలాగుఁబలికి భారతి, కాలానలతుల్యమైన ♦ కాండము విడఁగా
నాలోన రాజసుతుఁ డా,భీలంబగు బాణమొండు ♦ విడిచె మురీందా. ౩౬౬

ఆ॥ భూపసుతునిశరము ♦ పుష్కలుశరమును, సరిగఁజేసె రెండు ♦ శకలములుగ
నంత నుభయసేన ♦ లందు హాహారావ, ములు చెలంగె మిన్ను♦ముట్టనపుడు.

ఆ॥ పడియె భూతలమున ♦ బాణపరార్ధంబు, పుణ్యసహితమగుచుఁ ♦ బూర్వఖండ
మరిగి తమ్మితూఁడు ♦ తెఱఁగునఁ జిత్రాంగు, కంధరంబు వేగఁ♦గత్తిరించె. ౩౬౭

మ॥ సకిరీటంబు సకుండలంబగుచు శీ♦ర్షంబొప్పె నీ ధాత్రిఁ దా
రకనాథుండు పగల్ వెలుంగునటు వీ♦రవ్రాత మార్తి న్వికా
వికలై పాఱిరి పుష్కలుండును మహా ♦ వీరాధ్యమా వ్యూహమం
దు కడంకన్ జొచ్చె స్వారిభీకర మహా ♦ దోర్వీర్యముం జూపుచున్. ౩౬౮

—♦ సుబాహుండు పుత్రుం గాంచి విలపించుట ♦—

వ॥ తదనంతరంబున సుబాహుం డరుదెంచి చంద్రబింబంబుమాడ్కి మనోహరంబును కుండల శోభితంబును బుష్కలేషు క్షతసవిదప్తంబును నగు పుత్రుని మొగంబు గాంచి కంపమాన హృదయుండై కన్నీరుఁ గార్చుచు శిరస్తాడనంబుఁ జేసికొనుచు సందష్టాధర పల్లవంబును గుటిల భ్రూయుగయుతంబును నగు తన్మస్తకంబు ముద్దుఁగొనుచు దుఃఖభారంబున నోడ లెఱుంగక క్రిందఁబడి దొరలుచు లేచుచు గూర్చొనుచు నిట్లు విలపించె. ౩౬౯

ఉ॥ హా రణశూర ధీరవర ♦ హా తనయా సుకుమారగాత్ర యీ
తీరున ధూళిధూసరిత ♦ దేహుఁడవై పడియుండి యెంత నేఁ
జీరినఁ బల్కవేమి సర♦సీజముఖన్ హసియించుఁ గన్నులన్
గూరిమిఁ జూడవేమి నను ♦ కోపమ నాయెడ,నాదు పాపమా. ౩౭౦

క. మధురాలాపంబుల బహు, విధముల నలరింపుచుండు ♦ వే మున్నిట్టా
విధమున స్మేరాస్యుఁడవై, కథలను నలరింపవేమి ♦ కారణము? సుతా. ౩౨౧

తే॥ శుభ్రవర్ణంబు చామర ♦ శోభితంబు, భర్మమయపత్రరాజిత ♦ ఫాలయుతము
నైన శత్రుఘ్నుయజ్ఞాశ్వ ♦ మదిగొ దాని, గొనుముతడయక నిద్రమేల్కొనుముపుత్ర!

మ॥ అడుగో చూడు పరితాపవంతుఁడు బరి ♦ తా పాగ్ర్యాచలానాథుఁ డ
ల్లడుగో శాత్రవహంత పుష్కలుఁడు వ్యూ ♦ హం బల్లకల్లోల ము
క్కడ సేయంగఁ దొడంగె వీని శరవే ♦ గం బాపఁగా రాదె నే
ర్పడగన్ నీ శరపఙ్క్తి నిట్టి తఱి న ♦ ర్హంబె యుపేక్షింపగన్. ౩౨౩

క॥ చతురంగబలంబు భయా, న్వితమై రక్షకుఁడవైనఁ ♦ నినుఁ జేరెడుఁ జూ
చితివే యా శత్రుఘ్నుని, శితశరముల కీవు లేక ♦ చిక్కులువడనే. ౩౨౪

తే॥ ఇప్డు కాపాడఁదగు దక్షుఁ ♦ డెవఁడు నన్ను? నీవు కాకున్న వైశంప ♦ నిద్రవీడి
నిల్వఁబడితేని పుత్రక ♦ నిక్కువముగ, జయరమావాప్తి కింక నే ♦ క్షముఁడఁగానె?

సీ॥ ఉర్వీశుఁ డీ రీతి ♦ నొడలెఱుంగక పుత్ర ♦ వాత్సల్యమునఁ బెల్లు ♦ పనవి పనవి
యేడ్చుచుఁ గరముల ♦ హృదయంబు భేదించు ♦ కొనుచుండ నపుడు ద ♦ మనవిచిత్రు
లరదంబు లెక్కి యు ♦ ద్ధరుఁ దండ్రిపదముల ♦ కెఱఁగి యిట్లని రను ♦ వెఱఁగి జనక!
బ్రతికియుండఁగ మేము ♦ బహువిధంబుల నిట్లు ♦ విలపించు టేలనో ♦ తెలుపుమయ్య

తే॥ నీ సుతుండొండె మరణం బ ♦ నీకమందు, నిట్టి మృతిఁ గోరెదరు కాదె ♦ యెల్ల శూరు
లితఁడు ధన్యుఁడు గీర్తివ ♦ హించె నంప, శయ్యఁ బన్నుండె యుద్ధభూ ♦ స్థలినిఁ జూడు.

క॥ అదరును బెదరును నెఱుఁగక, నదమదమును జేసి రిపుల ♦ సందష్టరద
చ్ఛదుఁడును సకిరీటుండయి, పొదలుచు నున్నాఁడు వీనిఁ ♦ బోలుదురె యొరుల్.

వ॥ అని పలికి మఱియు నిట్లనిరి. ౩౨౫

సీ॥ తండ్రి మే మొనరింపఁ ♦ దగినకార్య మదేదొ, తెల్పుఁడు మీకోర్కెఁ ♦ దేటపడఁగ
నా యనాయకలవ ♦ ణాంతక సైన్యంబు, నంతయుఁ దునిమెద ♦ మనఘ యిపుడ
యనుజుఁ జంపిన పుష్క ♦ లుని గిరీటలసచ్ఛి, రంబును ద్రెంచి ర ♦ థంబు నుండి
పడఁద్రోయఁగలమిట్లు ♦ పరితపింపఁగ నేల, నిసుమంత యనుమతి ♦ నీయుమనిన

తే॥ వీరమాన్యులునైన కు ♦ మారవరుల, నుడుల కెడలోని దుఃఖంబు ♦ విడిచి నృపుఁడు
పరిధనదుర్మదులైనట్టి ♦ వారితోడఁ, గనకచిత్రితరథ మెక్కె ♦ కదలెనంత. ౩౩౦

క॥ రిపుతాపుండగు దమనుఁడు, రిపుతాపుని, నీలరత్న ♦ పృథ్వీశుని ద్వి
ట్తపనుఁడు విచిత్రుఁ డెదురై, రి పయోదములట్లు లోహ ♦ రిన్ వానతతిన్. ౩౩౧

వ॥ మహాబలుండగు సుబాహు భూపాలుండును జాపధరుండై ధనుర్విద్యా విశారదు

లగు వీరశిరోమణుల లెక్కఁగొనక శూరకోటిసేవితుం డగు శత్రుఘ్ను నెదు
ర్కొనె నప్పుడు. ౩౮౧

మ॥ ప్రతిభాపూరితుఁ డాత్మసైన్యహనన ♦ వ్యాపారహేతుండు స
త్సుతనాశంకరుఁడౌ సుబాహునృపు సం♦స్ఫోటోద్యమం బెల్ల మా
రుతి వీక్షించి వలాహకం బుఱుము తీ♦రుగా బెల్లు గర్జింపుచున్
బతి శత్రుఘ్నున కడ్డమై నిలచె దీ♦వ్యత్కాలరుద్రుండునాన్. ౩౮౨

—♦ హనుమంతునిచే సుబాహుండు మూర్ఛనొందుట ♦—

క॥ ఈ తీరున గర్జింపుచు, వాతూలాత్మజుఁడు రా, సు♦బాహునృపుఁడు ప్ర
స్ఫీతరుషావిలనేత్రా, న్వితుండై పలికె నిట్లు ♦ పెల్లుగ నగుచున్. ౩౮౩

ఉ॥ సుక్కి కజన్యమందు రణ♦శూరుని మత్సుతుఁ జంపి పుష్కలుం
డెక్కడ నున్నవాఁడు పథి♦యింతు సకుండలమౌ శిరంబు ని
ప్డెక్కడ వాహపాలకు డ♦హీనబలుండగు లక్ష్మణానుజుం
డెక్కడ! రాముఁ డెక్కడ? వ♦చింపు త్వరన్ బవమానసందనా!. ౩౮౪

తే॥ సమరమందున వీరి ప్రాణ♦ములఁ దీయు,నరుగు దెంచితి నంచు స♦న్నాత్మఁదెలియు
మనెడునుడి విని హనుమంతుఁ♦డనియె ఘనగభీరనినదాభ వాక్కుల♦విభునిఁ గాంచి.

మ॥ అవనీశా! లవణాసువాతపవనా♦హారుండు శత్రుఘ్నుఁ డా
హవరంగంబున నున్నవాఁడు పని నీ ♦ కా వీరుతో నేమి? యు
త్ప్రవణుం డౌ రఘువీరుసేవకుఁడ న ♦ న్భంజించినస్డేఁగుమా
బవరంబందున నిల్చితేని విను నీ ♦ ప్రాణాల కేఁ జాలనే. ౩౮౬

సీ॥ ఈరీతిఁబల్కి మ♦హీధరశిఖరంబు, వడువున నున్నట్టి ♦ వానరేంద్రు
నెదఁ బదిశరములఁ ♦ నేయభూపాలకుఁ,డొకచేతఁ గపి యవి ♦ యొడిసిపట్టి
నలుపుచుఁ దిలబీజ♦ముల మాడ్కినొనరించి, తోఁకఁ దదథ్రమును ♦ వీకజుట్టి
గగనస్థలిని జేర్పఁ♦గడు భీతి భూపతి, ఖరశరంబులఁ బెకు♦పఱపి పఱపి

గీ॥ పట్టుఁదప్పింప రథమిలఁ♦బడిమెనంత, నూల్గొనుచుఁ గొంతవడికి మ♦హోగ్రవృత్తి
వాఁడిముల్కులఁగపిఱొమ్ముఁ♦గాఁడనేయ నాశుగక్షత క్షతజాప్లు♦తాంగుఁడగుచు.

చ॥ పవనజుఁ డాగ్రహించి నర♦పాలశతాంగము కేతుయంత్రసైం
ధవ సహితంబుగాఁ దనదు ♦ దంష్ట్రల గట్టిగఁబట్టి యప్పుడం
బువలెఁ బెటుక్కున న్విఱచి ♦ ముక్కలుసేయఁగఁ జూచునంత మా
నవ గగనేచరాళుల మ♦నంబుల కద్భుత మయ్యెఁ దాపసా. ౩౮౮

తే॥ నరపతి యంతకుమున్నె, యరదంబున నుండి యుఱికి ♦ యతివేగమునన్
మఱియొక యరదంబున సుస్థిరుఁడై కూర్చుండి వింటఁ ♦ జేర్చి శరములన్. ౩౮౯

తే॥ పుచ్ఛమందును ముఖమందు ♦ భుజములందు, నూరువులయందుఁ బదముల ♦ నురమునందు
గుదులుగుదులుగ నంతటఁ ♦ గ్రుచ్చె మేన, బాణసంధానవిదుఁడు సు ♦ బాహునప్పుఁడు.

ఉ॥ ఏనువిధాన భాసిలి క ♦ పీంద్రుఁడు మేను విదిర్చి కొంచు నీ
మేదిని కుర్గఁ బాదముల ♦ మెట్టుచుఁ బోయి మహోగ్రమూర్తియై
పాదముచేతఁ బెల్లగసి ♦ వక్షముఁ దన్నిన ఱేఁడు మంత్రి పుం
బూదిని జల్లినట్టు పడె ♦ ముక్కున నోటను నల్లఁగ్రక్కుచున్. ౩౯౧

ఉ॥ అప్పుడు వానరేంద్రుఁడు మ ♦ హాగ్రహపూరితుఁడై రణంబునన్
గుప్పుచు రాలు వృక్షములుఁ ♦ గోయని యార్చుచు గంతుగొంచు బల్
కుప్పలుఁగాగ భూస్థలినిఁ ♦ గూల్చుచునుండ గజాశ్వవీరులన్
జొప్పఱి రాజవీరు లది ♦ చూచుచు నుండిరి భీతచిత్తులై. ౩౯౨

క॥ అంత సుకేతుఁడు జనకా, నంతాధీశాత్మజుం డ ♦ నంతక్రోధ
స్వాంతులు శరసంపూర్ణా, శాంతములుఁగఁ బోరఁదొడఁగి ♦ రాశ్చర్యముగన్. ౩౯౩

ఉ॥ ఒప్పఱి మూర్ఛమున్గి క్షితి ♦ నున్న నృపాలునిఁ జూచి యంతలోఁ
గుప్పుచు ముల్కులన్ భటులఁ ♦ గూల్చెడి పుష్కలుఁ జూచి భీతులై
యెప్పుడెఱుంగ మింతవఱ ♦ కిట్టి సమీకము లయ్యొ నేఁటి కీ
తిప్పలు వచ్చెనంచు నలు ♦ దిక్కులఁ బాఱిరి రాజసైనికుల్. ౩౯౪

—♦ సుబాహుండు స్వప్నంబున రామాదులఁ జూచుట ♦—

తే॥ పాఱిపోవుచు నున్నట్టి ♦ బలముఁ గాంచి, దర్పమునఁ దంబుధి సేతు వి ♦ ధముననాపె
నంతఁ బెనుమూర్ఛలోనున్న ♦ యవనిపతియు స్వప్న మొక్కటిఁ గాంచెనా ♦ స్వప్నమందు.

క॥ రాముని మేచకజలద, శ్యామునిఁ గమలాయతాక్షుఁ ♦ జతురాననము
ఖ్యామర బ్రహ్మాండశత, స్తోమవినుతు సకలభోగ ♦ సుఖచయవిరతున్. ౩౯౫

క॥ భాసుర సరయూతీరని, వాసుని హరిణాజినైక ♦ వాసుని నిగమా
భ్యాసుని మునివర విప్రవి, భాసుని ఘను హరిణశృంగ ♦ భాసునిఁ గాంచెన్. ౩౯౬

ఉ॥ తీరుగ నారదుండు బృహతిన్ ♦ మెలయింపుచుఁ బాడుచున్నటుల్
చారుతరంబుగా నచట ♦ సౌరవధూజన మాడుచున్నటుల్
చేరి శ్రుతుల్ ప్రమూర్తులయి ♦ చెల్మిని రామునిఁ గొల్చుచున్నటుల్
కోరినవెల్ల భక్తులకుఁ ♦ గూర్చుచు రాముఁడు దీక్ష నున్నటుల్. ౩౯౭

చ॥ కని తెలివొంది భూవిభుఁడు ♦ కన్నది నిక్కమయౌనుగాక నే
మునివరు శాపమూలమున ♦ బుద్ధినిఁ బాసితి లక్ష్మణానుజ
న్మని చరణాంతికంబునకుఁ ♦ బోయెదఁగాల్నడ నిప్పుడైన నం
చనుజుని బుత్రులన్ భటుల ♦ నందఱినిన్ బిలిపించి యిట్లనెన్. ౩౯౯

సీ॥ సోదర సుతులార ♦ సొరిది వినుం డెల్ల, ♦ వారలు శ్రీరాము వాహరత్న
మును దెచ్చె దమనుఁడు ♦ మొదటితప్పదినేను, రామాశ్వమని విని ♦ రణముసేసి
తదియ రెండవతప్పు ♦ కోదమసింగముఁబోలు, పుత్రుని గోల్పోతి ♦ బుద్ధిలేక
రామచంద్రుఁడు పరం♦ధాముఁడు కార్యకా, రణములకు బరుండు ♦ప్రభువు సర్వ
తే॥ జంగమ స్థావరాత్మక ♦ జగములకును, మానుషాకృతి నున్నాఁడు ♦ మహిని నాత
డింతకసితాంగ మునిశాప♦మింతఁజేసెఁ, జ్ఞానధనశూన్యత ముఁడదు♦ర్నయుఁడనైతి

ఉ॥ ఏనొక పుణ్యతీర్థమున♦ కేగితిఁ దత్త్వమెఱుంగ మున్నటన్
మౌనుల ధర్మవేత్తలను ♦ మాన్యులఁ జూచితి నందులో హరి
ధ్యానపరున్ దపస్వి నసి♦తాంగుని జూచి నమస్కరించి నా
కానతి యిమ్ము మానస్యుని మ♦హాత్ముని దేవునటంచు వేడితిన్ ౪౦౧

వ॥ ఇట్లు ప్రార్థింప నాయం దనుగ్రహించి యా తపోధనుం డిట్లనియె. ౪౦౨

తే॥ రాము సాకేతపతిఁ బర ♦ బ్రహ్మముగను, జిన్మయునిగాగ నెఱుఁగుము♦సీతనఁతని
నియతిసేవించి యోగులు ♦ నిస్తరింత్రు, దుస్తరాపార సంసార ♦ తోయనిధిని.

క॥ స్మరియించునంత నెంతటి, దురితంబులనైన నడఁచుఁ ♦ దొలగక మదిలో
నిరతము నిల్పినమాత్రమె, సరగున సాకేతవిభుఁడు ♦ సంసృతి వాపున్. ౪౦౪

వ॥ అని సెలవీయఁ బరిహాసంబును జేయుచు నే నిట్లంటి. ౪౦౫

మ॥ ఎవఁడా రాముఁడు మర్త్యమాత్రుఁడ♦కదా యీధాత్రి నా సీతయున్
ధవుతో నెప్పుడు హర్షదుఃఖముల నొం♦దం జూచి నామేకదా
భవకృత్యంబులు చెందునే యభవు ని♦ప్పాటా యకర్త న్సదా
భవదుఃఖాదులు లేని దైవమునుఁ జె♦ప్పనాఁడె మౌనీశ్వరా! ౪౦౬

వ॥ ఇటుల నుడువు నన్నుంగాంచి మునివర్యుం డిట్లనియె. ౪౦౭

శా॥ శ్రీరాముల్ సుగుణాభిరాముని మదిన్ ♦ జింతింప కిట్లాడుదే?
యా రాముండు మనుష్యుఁడే? తెలిపినన్ ♦ హా యిట్టులే పల్కుటల్
క్రూరా! తత్త్వ విమూఢతన్ మెలఁగుమా ♦ కోల్పోయి జ్ఞానంబుఁ బో
పోరా యంచు శపింప భీతిని క్షమిం♦పుం డంచుఁ బాదాలపై. ౪౦౮

తే॥ పడిన నాయందు దయయుంచి • పలికె నిట్లు, రాఘవుని యజ్ఞమున కంత • రాయ మీవు
పన్న హనుమంతుఁ డరుదెంచి • నిన్నుఁ గాలఁ, దన్ని నప్పుడు రామత • త్త్వంబుఁ గనుము.

ఉ॥ అంతియ కాని రాముని మ • హాత్మ్యముని బ్రహ్మను గా స్వబుద్ధిచే
నెంతయుఁ గాంచ లేవని ము • నీంద్రుఁడు సెప్పెను గానఁ బోయి నే
మంతువు చేసినాడ నిదె • మావు ధనంబిదె నీదె రాజ్య మం
చెంతయు భక్తి మ్రొక్కులిడి • యిచ్చెద నన్నియు శత్రుఘాతికిన్. ౮౧౦

వ॥ ఇట్లొనర్చి యతని యనుగ్రహంబు వడసి సవనహయంబుతో నయోధ్యకుం జని యాగదీక్షనున్న శ్రీరామచంద్రపాదార్చనం బొనర్చి కృతార్థుండ నయ్యెద నిదియ నా తలంపనిన నామాటల కలరి దమనాదులు శ్రీరామభద్ర దర్శనలాలసుండగు తండ్రిం గని యిట్లనిరి. ౮౧౧

— • సుబాహుఁడు సవనాశ్వము శత్రుఘ్నునకు సమర్పించుట • —

మ॥ అనఘా! నీపదపంకజార్చనల క • న్యం బేమియుం జూడ మీ
వనినట్లే యగుఁగాక తక్షణమె మీ • యాజ్ఞన్ మణిస్తోమచం
దన ముక్తాఫలచారు చామరలస • ద్గంధర్వ రాజంబు దం
తినరస్యందన వాహవిత్తములతోఁ • దెప్పింతు మర్పింపుమా. ౮౧౨

క॥ ఇవి యవి యననేలను మన, భవనంబునఁ గల సమస్త • వస్తువులను మే
ల్పవడంబుల మమ్ముల నా, లవణారి కొసంగుమా వి • లంబం బేలా? ౮౧౩

తే॥ వెనుక ముందును జూడకో • జనక! యీనృ, పాసనంబును గూడ స • మర్పణంబు
సేయుమా యన మోదంబుఁ • జెంది మదిని, మఱల నెనందనులతోడ • మనుజవిభుఁడు.

క॥ నానాశతాంగపరివా, రానూన బలంబుతోడ • నఖిలాస్త్రధరుల్
మానుగ రం డిప్పుడ రా, మానుజ దర్శనము సేతు • నందఱతోడన్. ౮౧౪

సీ॥ అని సుబాహుఁడు వల్క • విని శూరులౌ దమనుఁడు, సుచిత్రుఁడును కే • తుఁడు బురంబుఁ
జేరి సువర్ణవి • చిత్రపత్రోల్లసన్, ద్యుతినిఁ గొని ముందు • వెనక భటులు
చామరంబు లసిత • చ్ఛత్రంబులు ధరించి, నడువఁగాఁ బోయి యా • నరవరునకు
నెఱిగింప సంతోష • భరితాంతరంగుఁడై, తనుజాత పౌత్ర సో • దరులతోడఁ

తే॥ గాలినడఁ బోయి యందు న • ఖండవైభ, వమునఁ గొల్వుండు శత్రుఘ్ను • పాదములకు
మ్రొక్కి తెచ్చిన సర్వంబు • మ్రోలనునిచి, నరవరుం డిట్టులనియె వి • నమ్రుఁ డగుచు.

ఆ॥ నిఖిలదుఃఖములకు • నిలయమౌ ధనమందు; నిరతమతుల కిదియ • నిరయ మనుచు
నస్థిరంబులైన • యర్థముల్ రామున; కిచ్చి నేఁ దరింప • నెంచినాఁడ. ౮౧౫

వ॥ ఇట్లు సవినయంబుగఁ బల్కు కువలయేశుం గాంచి సకల వానరవీరసేవితుండును భయలేశ విరహితుండును జామరవీజితుండును నగు శత్రుఘ్నుండు సింహాసనంబున నుండి దిగ్గున లేచి యాలింగనం బొనర్చె, సుబాహుం డతని దృఢంబుగఁ గౌఁగిలించుకొని పరిహర్షాతిశయంబున గద్గదస్వరుండై యిట్లనియె. ౪౧౮

ఉ॥ భూవరకోటిచే వినతిఁ ♦ బొందఁగ నర్హములై తనర్చు నీ
పావన పాదపద్మముల ♦ భాగ్యవశంబునఁ గంటి నేఁటికిన్
దావలమైతి నీ కృపకు ♦ ధన్యుఁడనైతి సుతానుజాళితోఁ
దావకసప్తిఁ బట్టుట కెదన్ క్షమియింపఁగదే దయానిధీ! ౪౧౯

చ॥ ఎఱుఁగ సమస్తదేవతల ♦ కీశ్వరుఁ డా రఘురాముఁ డంచు మ
న్నెఱుఁగ జగత్స్థితిప్రళయ♦సృష్టులకుం బ్రభువుండటంచు ని
ష్టెఱిఁగితి వీరె మత్సుతులు ♦ నెల్ల ధనంబు లివే గ్రహింపుమీ
స్థిరముగ నీవు రాముఁడును ♦ జెప్పినయట్టుల నేను జేసెదన్. ౪౨౦

తే॥ రఘుకులోత్తమపాదసా♦రసమిళిందుఁ,డైన హనుమంతుఁ డేఁడీ యా♦యనఘు కృపను
జూడఁగల్గితి శ్రీరాము♦సుగుణధాము; సకలముకు హేతువగు సాధు♦సంగమంబు.

క॥ మారుతి యనుగ్రహంబునఁ, బౌఱునిశాపంబు గంటి ♦ పద్మాక్షుండౌ
శ్రీరఘువరుఁ గనఁగంటి న,పారంబగు ఫలము జనికిఁ ♦ బడసెద నింకన్. ౪౨౨

ఉ॥ ఆ రఘురాముఁ గాంచక మ♦దాయువు మిక్కిలి సెల్లెఁ గాలమా
చేరువయయ్యె నింక నృప♦శేఖరు నెన్నఁడుఁ జూచువాఁడ నో
శూరవరేణ్య యెక్కుపరి ♦ చూపుము తచ్చరణారవిందముల్
నేరము లెంచకయ్య యిక ♦ నీ స్వజనంబునఁ జేర్పుమయ్య నన్. ౪౨౩

సీ॥ రాయిమై యుండి శ్రీ♦రాముని పదరజ, స్పర్శ నహల్య పా♦వనతఁ జెందె
జానకీపతి బాణ♦సంస్పర్శనమున వా,యస మున్నతపదంబు ♦ నందగల్గెఁ
నని ననేకులు రాఘ♦వానన కమలంబుఁ, జూచి తత్పదమును ♦ జూఱఁగొనిరి
రామనామధ్యాన♦రతు లెల్లరును యోగి, గమ్యమౌ పదమునుఁ ♦ గాంచి రెలమి
తే॥ దాశరథి యుండుట నయో♦ధ్య ధన్యయయ్యె,
నందుఁగలవారు రామచం♦ద్రాననామృ
తజము నెప్పుడుఁ గనికని ♦ తనివిదీర,
నమితసౌఖ్యంబు లందిరి ♦ యట్ల నన్ను
ధన్యతను నీవు బొందింపఁ ♦ దలఁచు టెపుడొ. ౪౨౪

వ॥ ఇట్లు సుబాహు భూపాలుండు సవినయంబుగఁ బల్కుచు సవనవాహంబుతోఁ బూజ్యంబగు రాజ్యంబును ధనకనక వస్తువాహనంబుల నొసంగి మీ కింకరుండ నింకేమి సెల వన శత్రుఘ్నుం డిట్లనియె. ౪౨౫

ఆ॥ పిన్నవాని నిట్లు ♦ పెద్దలు వల్కుట, తగునె నాకుఁ బూజ్యు♦తముఁడ వీవు
నీదె రాజ్యమింక ♦ నీనందనుండైన, దమనుఁ డేలుఁగాక ♦ ధర్మమిదియ. ౪౨౬

క॥ నరపతులకు నెప్పుడు సం,గరమొనరించుట విధాయ♦కముఁ గాదె యిఁకన్
మఱలింపుము సర్వంబును, మఱుమాటాడకు మదాజ్ఞ ♦ మన్నింపవలెన్. ౪౨౭

సుగంధి॥ ఓజ రామభద్రుఁ డెప్పు ♦ డోలి వాఙ్మనస్సులన్
బూజనీయుఁ డెట్లొ యట్ల ♦ పూజితుండ వైతి వో
రాజవర్య ప్రీతి వెంట ♦ రమ్ము లెమ్ము వేగ నీ
రాజసంబు మీర సప్తి♦రాజముఖ్యసేనతో. ౪౨౮

మ॥ అని శత్రుఘ్నుఁడు వల్క భూమివిభుఁ డ♦త్యంతప్రమోదంబునన్
దన సద్మంబున కేఁగి పుష్కలుఁడు యు♦ద్ధం బందునన్ మిత్తి నా
తను బొందించిన యాత్మసూతికిని కృ♦త్యంబు ల్విధిన్ సర్వముం
జనఁగాఁ జేసి సువేత్త యయ్యును జనా♦చారంబుచే నేడ్చెఁదాన్. ౪౨౯

వ॥ ఇట్లు క్షణమాత్రంబు దుఃఖించి శ్రీరామచంద్రపాదారవిందంబుల ధ్యానింపుచు జ్ఞానంబుచే శోకం బపనయించి ఖడ్గకవచాదినృపపరికరంబులన్ దాల్చి సన్నద్ధుండై రథారోహణం బొనరించి చతురంగంబులతో నరుదెంచు సుబాహుభూపాలుం జూచి శత్రుఘ్నుండు ప్రియాణోన్ముఖుండై ఫాలపత్రచిహ్నితంబగు నశ్వంబు విడిచెనని శేషుండు వాత్స్యాయనమునీంద్రునకుం జెప్పె. ౪౩౦

శా॥ కుంభీంద్రాద్రిసుపాటనైకచతురా ♦ కుంభీనసేట్కుండలా
జంభద్వేషణకుంభికుంభిరిపుకా♦శప్రోల్లసద్గాత్ర! ని
ర్దంభోపాసకకృత్స్నసజ్జనమనం♦దారాగమావ్యాస దో
స్తంభప్రక్రమవిక్రమక్రమచణా ♦ తారేట్శిరోభూషణా. ౪౩౧

(నిరోష్ఠ్యకందము)♦—

ఖరకరకృశానురాత్రిం, చర నయనా! క్రూరరాత్రి♦చరహరణా శ్రీ
ధరసఖ గజకృత్తిధరా, సరసిజజని హరిహయాది ♦ సన్నుతచరణా. ౪౩౨

(కవిరాజవిరాజితము)♦—

హర! సితశైలవి ♦ హార! బిలేశయ ♦ హార! యహార్య♦శరాసన! మహే
శ్వర! కరుణాకర! ♦ శత్రువిభీకర! ♦ సాధుజనాదర! ♦ భక్తవశం

కర! విబుధావన! ♦ కష్టవిమోచన! ♦ కారణ కారణ! ♦ కాలభయం
కర! వృషకేతన! ♦ కర్బురసూదన! ♦ కాలవిషాదన! ♦ కామహరా!. ౯౩

—♦(గద్య)♦—

ఇది శ్రీమద్గౌతమాన్వయపవిత్ర లక్ష్మీనారాయణార్యారసపుత్రి శ్రీచింతలపాటి
వంశక్షీరపారావార రాకాసుధాకరాయమాన శ్రీసూర్యనారాయణార్య
దత్తపుత్ర శ్రీరామచంద్రకరుణాకటాక్షవీక్షాసమాసాదితానవ
వద్యోభయకవిత్వవిద్యావధాన
రామమూర్తిశాస్త్రికవ్యభిధానప్రణీతంబైన రామాశ్వమేధంబునందు,
తృతీయాశ్వాసము.



శ్రీ

గణాధిపతయే నమః.

శ్రీరామభద్రాయ కరుణాసముద్రాయ నమః.

రామాశ్వమేధము

చతుర్థాశ్వాసము



కం॥ కాశ హరిదర
నీకాశ సమానదేహ ! ♦ నిఖిలావన వ
ల్మీకాశ్రయహర! బుధా
నీక స్తుత! నందివాడ ♦ నిలయ! మహేశా! ౧

వ॥ అవధరింపు మనంతర వృత్తాంత శ్రవణ తత్పరుండగు వాత్స్యాయన మునీంద్రుండు ఫణీంద్రుం గాంచి యయ్యశ్వం బెటు వోయె? నెయ్యెయెడలఁ దిరిగె నని యడుగుటయు నాతం డిట్లనియె.

తే॥ వినుము మునివర పత్రిశో♦భితలలాట, మగుచుఁ దేజఃపురంబున ♦ కశ్వ మరుగ
నరిగి వెంటను లవణాభి♦యాతి మదిని, బురమహావైభవమున క♦బ్బురముఁ జెంది ౩

వ॥ మంత్రిం గాంచి యిట్లనియె. ౪

క॥ సుమతీ! యీ పురరాజం, బమితానందంబుఁ గూర్చె ♦ నహా! యీ ప్రా
రమహాగోపుర ప్రాసా, దము లీ గృహసౌధసంప♦దలు శ్లాఘ్యంబుల్. ౫

సీ॥ బ్రాహ్మణగృహములఁ ♦ బావనపావక, భవధూమజాలంబు ♦ పఱగుచుండె
యతిపూరితంబు లా♦యతములౌ మఠములు, నెన్నియో కన్పట్టు ♦ చున్నవవిగొ
కాంచననిర్మిత ♦ కలశశతంబులు, గోపురాగ్రంబులఁ ♦ గొమరు మిగిలె
భాగీరథీదేవి ♦ పరమర్షి సేవిత, యగుచు నిచ్చటఁ బొలు♦పాఱుచుండె.
గీ॥ నేమహీపాలవర్యుని ♦ దీపురంబు, ధర్మపరిపాలనాసక్తిఁ ♦ దనరు నతని
పుణ్యచరితంబు నిపుడాను♦పూర్వముగను, దెల్పుమా తెల్లముగ ననఁ♦ దెల్పె నతఁడు.

క॥ ఆహితమతివై విను మో, లవణాంతక పరమమంగ♦ళకరంబులు వై
ష్ణవచరితంబులు మఱియును, నవి విన నెటువంటి బ్రహ్మ♦హత్య లడంగున్. ౭

ఉ॥ శ్రీరఘురామపాదసర•సీరుహషట్పదుఁ డధ్వరక్రియా
పారగుఁ డధ్వరావభృథ•వార్యవగాహపవిత్రగాత్రుఁడుర్
వారితదుర్మదుండు పరి•వస్సితుఁ డార్తజనాప్తుఁ డుర్ శుభా
చారుఁడు సత్యవంతుఁ డను • సార్థకనాముఁ డతండు భూవరా!. ౮

—• సత్యవంతుని చరిత్ర •—

పంచచామరము॥ ఋతంభరాఖ్య ధారుణీశ•లేంద్రవర్యుఁ డెన్నియో
వ్రతోపవాస చర్యల న్స•భక్తి గోసపర్యలన్
సతంబుఁ జేసిచేసి గోప్ర•సాద మంది యప్పు డీ
సుతున్ నృపాలశేఖరున్ వి•శుద్ధచిత్తుని న్గనెన్. ౯

వ॥ అనిన శత్రుఘ్నుం డిట్లనియె.

చ॥ క్షితితలనాథుఁ డెవ్వఁ డెటు • చేసెను గోపరిచర్య నిష్ఠతో
సుతు నెటుఁ గాంచఁగల్గె మధు•సూదన సేవకుఁడంటి వట్టిసూ
నృతమతి సచ్చరిత్రము నె•ఱిఁగ్ వివరింపుము విందునెందునన్
శ్రితము హరించుఁగాదె జన•రాక్షసమహాఘశిలోచ్చయంబులన్. ౧౧

వ॥ ఇట్లు నుడువు శత్రుఘ్నుంజూచి మతిమంతుం డగు సుమతి తదుత్పత్తిక్రమం బిట్లు
సెప్పం దొడంగె. ౧౨

సీ॥ వినుమా ఋతంభర•విశ్వంభరుఁడు గళత్రంబులు పెక్కులు •తనకు నున్న
నొక కళత్రంబున • నొందక సంతతి, వందురుచుండ జా•బాలి యనెడు
తాపసశ్రేష్ఠుఁడు • దైవయోగంబున, రా మొ్రక్కి యతని న,ర్చనలఁదన్ని
యనె వినయంబున • మునినాథ వంధ్యుఁడ, జానతీర్థతపోవ్ర•తముల నేది

తే॥ సేయఁగా వంశధరుఁ బుత్రు•జెందవచ్చు, నెనరుచే నన్నుఁదిలకించి • నిర్ణయించి
నొకఁ సేయఁగదే యిద•మిత్థ మనుచు, నను నృపాలుని గన్గొని•యనెనతండు. ౧౩

తే॥ మూఁడు పుత్రార్థికినుపాయ•ములుధరిత్రి, నవిష్ణుభూగోశివానుగ్ర•హములుసూవె
కావునను దేవతనువగు • గవినిబూజఁ,దనిపిపడయుము సంతాన•మునునృపాల ౧౪

వ॥ మఱియు నాగోపృచ్ఛ ముఖశృంగపృష్ఠంబుల ముప్పది మూఁడుకోట్ల దేవతలుండు
రది తెలిసి తృణదానాది సపర్యల దానిం దనుప దేవ పితృదేవతలు తృప్తినొందెద
రందుచే సకలేప్సితంబులు సిద్ధించుఁగావున శ్రద్ధాభక్తులతో నిత్యం బాధేనువు
నర్చింపు మంతియకాదది బాలతృణంబులు మేసవుచుండ నావలకుఁ దోలు
వాఁడును గట్టుచే గొట్టువాఁడును నీఁగలఁ దోలనివాఁడును దనపూర్వులతో హస్త
శూన్యుండై ఘోరనరకంబునన్ గూలు, మఱియు వినుము. ౧౫

తే॥ కట్టఁబడి యింటఁ దప్పిచేఁ ♦ గందు గోవు, పుష్పవతియై గృహంబునఁ ♦ బొదలు కన్య
దేవతాశనని ర్మాల్య ♦ మో వసుంధ, రాధిపా! పూర్వపుణ్యము ♦ నడఁచు నిజము. ౧౬

ఉ॥ పచ్చికమేయు ధేనువును ♦ బాఱఁగఁదోలినవాని పూర్వులు
త్యుచ్చపదస్థులయ్యుఁ దప ♦ నోన్ముఖులై తపియింతు రియ్యిచే
నుచ్చుచు గోవు నోవ్వఁగను ♦ నూకువఁ గొట్టినవాఁ డబాహుఁడై
చొచ్చి పరేతరాట్పురము ♦ సొంపఱి సమ్మెట దెబ్బల న్బడున్. ౧౭

తే॥ ఆల ముసరిన యీఁగలఁ ♦ దోలు నెవ్వఁ, డతనిపితరు లధోగతు ♦ లయ్యుఁ బెలుచ
సంతసంబున నృత్యంబు ♦ సల్పుచుంద్రు, కొంచకసుతుండు మమ్ముద్ధ ♦ రించు ననుచు

—♦ జనకుండు నారకుల ముక్తి నొందించుట ♦—

వ॥ అందు కత్యద్భుతంబును బురాతనంబును నగు నొక యితిహాసంబు గల దది విను మొకప్పుడు బ్రహ్మజ్ఞుండగు జనకభూపాలుండు యోగమార్గంబునఁ బ్రాణంబుల వాయునంతఁ గింకిణీ జాలశోభితంబును సువర్ణమయంబును నగు నొక దివ్యవిమానం బరుదేర నందధిష్ఠించి సేవకులచే నూహ్యమానుండై చనిచని మధ్యమార్గంబున సంయమినీనగర ప్రాంతంబుఁ జేరె. నందు నిరయకోటుల బాధింపంబడు మహాపాపులు జనకాంగపవనస్పర్శంబున నిరయాగ్నిదాహజంబగు పీడ శమించి తమ దేహంబులకు సౌఖ్యంబులు గలుగుచుండ సంతసింపుచు నా జనకుండు సనుటఁజూచి తద్వియోగంబు సహింపక కరుణ పుట్ట నిట్లాక్రోశింపం దొడంగి రెట్లనిన, ౧౮

శా॥ ఓ పుణ్యాత్ముఁడ! పోకుపోకు మిటు ర ♦ మ్మో మహాత్మా! తనూదాహ కృ
త్తాపంబంతయుఁ బాసె నీదు శుభగా ♦ త్రస్పర్శవాతంబుచే
నీ పాపాత్ములఁ బ్రోవవే కన వె యం ♦ చిట్లాడు నా నారకా
లాపంబు ల్విని ప్రేమ లో నిగుడఁ దే ♦ ల్లంబోయి యుండె న్గడున్. ౨౦

సీ॥ అంత నారకుల న ♦ త్యంతంబు బాధింపఁ, గట్టడిసేయుచుఁ ♦ గాలుఁ డచటి
కరుదెంచి జనకధ ♦ రాధీశుఁ గరుణాబ్ధిఁ; బుణ్యు విమానస్థు ♦ బోలఁజూచి
నవ్వు చిట్లనియె నో ♦ నరవర యెందుండి, వచ్చెద వీవు పా ♦ వనుఁడ వఖిల
ధార్మికోత్తముఁడవు ♦ తగదయ్య నీవంటి, వారు వచ్చుట కతి ♦ పాతకులకు
తే॥ ప్రాణఘాతుకులైన దు ♦ ర్మార్గులకును, నెలవు సుమ్మిది మఱియు దు ♦ ర్నీతిపరులు
పరులకెప్పుడు ద్రోహంబు ♦ నెఱపువారుఁ, బరధనాపహారుల్ వచ్చి ♦ పడుదు రిటకు.

క॥ నిరతముఁ దను భజియించెడి, వరపత్నిని ధర్మనిరతఁ ♦ బాపములేకన్
నిరసించి విడుచు జడుఁ డీ, నిరయంబునఁ గూలు మేది ♦ నీతలనాథా. ౨౧

క॥ ధనలోభలోభితుండై, తనమిత్రుని ద్రోహబుద్ధిఁ ♦ దనరఁగ వంచిం
చిన నీచుఁడు మల్లోకం,బున నాచే నమితకష్ట♦ములఁ బడుచుండున్. ౨౩

తే॥ వాఙ్మనఃకర్మములను దం♦భమున బలిమి,నైన ద్వేషంబుచేఁ బరి♦హాసవశత
నైన రాముని స్మరియింప♦నట్టి మూఢుఁ, బొదివి బంధించి నీటిలో ♦ముంపఁజేతు.

సీ॥ నారకక్లేశ ని♦వారకుండగు నింది, రేశుని స్మరియింపఁ ♦ డెంతవరకు
భవదూరుఁడౌ రాము♦పావన శ్రీనామ, మెలమి జిహ్వా నటింప ♦ దెంతవరకు
మానవాంగంబుల ♦ మానవనాథ స,ర్వాఘంబు లుండు పో♦యంతవరకు
మది నది తెలియని ♦ మాధవదూరులౌ, పాపులఁ దెత్త్రు మ♦ద్భటులు చెలఁగి
తే॥ కనరు మీవంటి పుణ్యులఁ♦గండ్లనైన, వింటివా కావునను పెక్కు♦విభవములను
స్వర్గము ననుభవింపుము ♦ త్వరగఁదరలు,మీ విమాన మధిష్ఠించి ♦ యెల్లగతుల.

ఆ॥ ఇటులఁ బల్కువిని మ♦హీంతలనాథుండు, సదయహృదయుఁడగుచు♦నెదుట శ్యామ
లాధినాథుఁగాంచి ♦ యనె దుఃఖులను గాంచు, చెట్లు వోదుఁ జెపుమ♦యిచటు వాసి.

వ॥ మఱియు మదంగవాయు స్పర్శంబున శీతలదేహుల మైతి మని యాక్రోశింపుచున్న వారిట్టివారి నెట్లు విడచిపోనేర్తు నీ వనుకంపాయుతుండవై యీ సకల నిరయ వాసుల విడచెదవేని వీరితోఁ బుణ్యపురుషుల• కాలయం బగు స్వర్గంబున కేగద నను జనకాలాపంబుల కులికి వేఱువేఱుగ నారకుల పాపంబులు వినిపింపు తలంపున సమవర్తి యిట్లనియె. ౨౭

సీ॥ వీఁడు మిత్రునిభార్య ♦ విధవను బొందిన, ద్రోహి వీనిని దప్త♦లోహశంకు
వందునఁ బదివేల ♦ హాయనంబులు బాధ,నొందింపవలె మీఁదఁ ♦ బందిఁగాఁగఁ
బుట్టించి యటమీఁదఁ♦బుట్టింతుఁ గుంటి మా,నవునిఁగా వీఁడు భూ♦నాథ పరుల
దారలఁగని బలా♦త్కారముగాఁబట్టి, యాలింగన మొనర్చి♦నట్టి జడుఁడు
తే॥ కాన నూర్వత్సరములు బల్♦కష్టములను, ననుభవించుఁ బరద్రవ్య♦మపహరించి
పొట్టనించెను వీనినిఁ ♦ బూయశోణి, తంబునను నుంతుఁ జేతులఁ♦దఱిగి పెలుచ.

తే. అతిథి క్షుత్తున రాత్రి రా♦నతని వాక్కు, చేతనైనను మర్యాద ♦ సేయఁ డితఁడు
భ్రమర పీడితుఁడగుచు నూ♦ర్వత్సరంబు, లంధతామిస్రమునఁబొందు♦నధిక బాధ.

ఉ॥ ఈతఁడునూ పరోన్నతి స♦హింపక నింద లొనర్చె సిగ్గు లే
కాతఁడు దానిఁబ్రీతిఁ జెవు♦లారగ మిక్కిలి నాలకించె నీ
పాతకు లంధకూపమున ♦ బాధల నొందుచు నేడ్చుచుండు ర
ల్లాతఁడుఁ గూలు రౌరవము ♦ నందున మిత్రుని బాడుసేయుటన్. ౩౦

తే॥ కావునను మున్ను చేసిన ♦ కలుష ఫలము, లానఁగాఁజేసి నే వీరి♦ననుపువాఁడ
రాజశార్దూల కడుఁ బుణ్య♦రాశివీవిఁ, కిచ్చటఁజరింపఁదగదయ్య♦యేగుమయ్య. ౩౧

వ॥ ఇట్లు పాపాత్ములగు జీవుల వేర్వేర నిర్దేశించి యూరకొనిన దండధరునిం జూచి రామభక్తుండును గరుణాపూరితేక్షణుండును నగు జనకుం డిట్లనియె. ౩౨

తే॥ నిరయదుఃఖవిముక్తి యీ♦నరులకెట్లుఁ, గలుగు నేపుణ్యమునను సౌ♦ఖ్యంబుఁ గాంతు
రెఱుఁగఁజేయవె వేఁగ ది♦నేంద్రతనయ, యనుచు వేడు నృపాలుతో♦ నసియె నిట్లు. ౩౩

ఉ॥ ఏ రొకమారు విష్ణుఁ బ్రభ♦విష్ణునిఁ బూజలఁ దన్పినట్టి వా
ర్గా రొకనాడుఁ గేశవుని ♦ గాథల వీనుల విన్నవారునుం
గా రిపు డిట్టి నీచకలి♦కారుల కెట్లు విముక్తి కల్గు నీ
నారకమోచనంబు జన♦నాయక యిష్టమయేని తెల్పెదన్ ౩౪

తే॥ బ్రహ్మహత్యాది ఘోరపా♦పముల నడఁచు, రామచంద్రుని నామంబు♦ రామరామ
రామయంచునొకప్డు ని♦ర్వ్యాజఫణితిఁ, బ్రొద్దున స్మరించినా వట్టి♦పుణ్యమిప్డు. ౩౫

ఉ॥ వీరి కొసంగితేని పృథి♦వీవర! ముక్తిని జెందు టబ్రమే
నారకు లందరంచు దిన♦నాయకసూనుఁడు వల్క నంత నా
భూరమణుండు మున్ను కడుఁ ♦ బుట్టినదాదిగ భక్తిచేత నా
శ్రీరఘురామనామఫల♦సిద్ధి నొసంగితి నిప్డె డే ననన్. ౩౬

పంచచామరము॥
ఋతంభరావనీశ నీ కి♦కేమి చెప్పవాఁడ నా
క్షితీశుఁ డిట్టు వల్కునంతఁ ♦ జిత్రమొప్ప నారకుల్
గతాఘులై పవిత్రదివ్య♦గాత్రముల్ ధరించి సం
స్తుతింపుచున్ నృపావతంసుఁ♦జూచి పల్కి రందరున్. ౩౭

క॥ అయ్యా! నీ పుణ్యంబున, నియ్యెడ దుఃఖముల కెల్ల♦ నిరవగు నిరయం
బొయ్యన వెడలఁగ నేర్చితి, మయ్యా శ్రీపరమపదము ♦ నందెద మింకన్. ౩౮

వ॥ ఇట్టు దయాసముద్రుండగు నా జనకభూపాలునిం బ్రశంసింపుచు సూర్యసంకాశదేహులగు నారకులు సకల బృందారకాలంకృతంబగు నాకంబున కరిగి రని ఋతంభరుం గూర్చి తెలిపి జాబాలి తిరిగి యిట్లనియె. ౩౯

—♦ జనకుని పూర్వవృత్తాంతము ♦—

చ॥ నృపవర! ధర్మవిద్వరు ది♦నేంద్రసుతుం జనకుండు వల్కె నీ
వెపు డఘకారులైన నరు♦లీపురిఁ జేరుదు రంతె కాని పు
ణ్య పరిచితుల్ నరోత్తములు ♦ నక్షుల నైనను గానరంటి వే
నెపమున వచ్చితిచ్చటకు ♦ నిక్కము నా కెఱిగింపవే యనన్. ౪౦

వ॥ యముం డిట్లనియె. ౪౧

సీ॥ భూనాథ నీవంటి ♦ పుణ్యాత్ముఁ డెందైన, వెదకినఁ గలఁడె యీ♦విశ్వమందు
రఘునాథపద్ద్వయ ♦ రాజీవమధుమధు, వ్రతుఁడవు పరమపా♦వనుఁడ వీవు
దుష్టభేదినియు సం♦తోషకారిణియైన, త్వత్కీర్తిజాహ్నవి ♦ పావనరుల
మలయుతులను బవి♦త్రులఁ జేసెనైన దు,ష్కృతము నీ యందున♦ నించుకంత
తే॥ యయ్యె వినిపింతు విను నీవొ♦కప్పుడావు, పసిరికను మేయుచుండ నా♦వలకుఁ దోలి
నాఁడ వా కారణమున నీ♦నరకములను, జూడనైతివి నీ వింత♦వాఁడవయ్య. ౪౨

ఉ॥ పొమ్ము నృపాలవర్య నిజ♦పుణ్యసమార్జిత సర్వభోగముల్
సమ్మతి నొందుమయ్య ♦ చని స్వర్గమునందున నాదుపో్రలు మా
ర్గమ్మునరాక తక్కినను ♦ గస్తులు వీరల కెట్లడంగు దుః
ఖమ్ముల నొందు నన్యులను ♦ గాంచి సహింపరు కాదె సజ్జనుల్. ౪౩

ఆ॥ ఇటులనుడువుచుండు ♦ నినజున కతిభక్తి, వందనము లొనర్చి ♦ పడసి యాజ్ఞ
నప్సరః పరిదీప్త ♦ మైనవిమానంబు, నెక్కిచనియె జనకుఁ♦డింద్రపురికి. ౪౪

కం॥ భూవర యెవ్వారలకును, గోవులు పూజ్యంబు లట్టి ♦ గోమాతృకలన్
గావరమునఁ దెగడెడి దు,ర్భావుఁడు నిరయంబు నందుఁ ♦ బడుఁ గల్పంబుల్. ౪౫

తే॥ కావునను ధేనుపూజను ♦ గడకఁ గడు వి,శుద్ధచిత్తుఁడ వగుచు నో ♦ క్షోణినాథ
చేయుమా యది పరితుష్టిఁ ♦ జెందెనేని, పుణ్య ధర్మపరాయణుఁ♦బుత్రు నొసఁగు.

వ॥ అనుటయు నా ఋతంభరభూపాలుం డో మునీంద్రా! యే నియమంబున నేవిధిని నా గోవు నర్చింపవలె సమగ్రింబుగ నాకెఱింగింప వే యన జాబాలి యిట్లనియె.

క॥ ప్రతియగు పురుషుఁడు నియతిన్, బ్రతిరోజును గోవు వెంట ♦ వనికిం జని జా
గ్రతతోఁ గాపాడుచు నా,యతనమునకుఁ జేరుచుండ ♦ నగు సాయమునన్. ౪౭

ఆ॥ మఱియు సుతునిగోరు ♦ పసనుజుఁడు యవలను, ధేనువునకు మేపి ♦ దాని పేడ
లోని యవలఁ గడిగి ♦ పూని పక్వమొనర్చి, భక్షణంబు సేయ♦వలయు నెప్డు. ౪౮

తే॥ ఆవుపానీయ మెప్పుడుఁ ♦ ద్రావుచుండుఁ, దాను బానీయ మప్పుడ ♦ త్రావవలయు
నున్నతస్థితి నదియెప్పు ♦ డుండునప్డు, తడయు కతఁ డుండ నగు నీచ♦తలమునందు.

ఉ॥ ఈఁగలఁ బారఁదోలు చొగి ♦ నెప్పుడు బాలతృణంబు మేపుచో
నీగతి గోవు తుష్టి మది ♦ నెంతయుఁ బొందఁగఁ జేయఁ దా మహా
భాగుని ధర్మతత్పరు నృ♦పాల కుమారు నొసంగునంచు నా
జోగి వచింప నా క్షితిభు♦జుండును నంతట గోవ్రతస్థుఁడై. ౫౦

వ॥ ప్రత్యహంబును దృణాద్యర్పణంబున నా ధేనువుం బరితుష్టి నొందింపుచుఁ దత్క్షీరస్థ యవాన్నంబుఁ దినుచు సపర్యలన్ దనుపుచుండ బహుదినంబులు గడచె నంత నా మొద వొక్కనాడు. ౫౨

— ♦ ఋతంభరునకు గోహత్యాదోషము వచ్చుట ♦ —

సీ॥ శత్రుఘ్న వినుము ఘూ♦సము వని నిర్భయ,ముగ మేయుచుండ నా♦భూమిపాలుఁ
డా వనసంపద ♦ నతికుతూహలమున, నొగిఁ గాంచు చేమఱి♦యుండు నంతఁ
బంచాస్యమొక్కటి ♦ పఱతెంచి యంభా య, టంచు నార్చెడి శన♦ యంబఁబట్టి
చంపుటఁగని గుండె ♦ ఝల్లుమనగ భువిఁ,బడి యేడ్చి యేడ్చి జా♦బాలి కడకుఁ
తే॥ జని పదంబులఁబడుచు నో♦సంయమీంద్ర,మీ యనుజ్ఞను మొదవును♦ మేఁపుచుండ
నెట్టువచ్చెనో సింహ మే♦నెఱుఁగ దాని,మడియఁజేసెను నాదుక♦ర్మంబదేమొ. ౫౩

ఆ. ఏమిసేతు నయ్య ♦ యీపాప మెటుఁబాపి, కొందునయ్య సుతుని ♦ జెందఁగల్గు
వ్రతసమాప్తి యెట్టు♦జతపడునయ్య యం,చడలు నృపతిఁ గూర్చి♦యనియెమౌని.

క॥ రోయక బ్రాహ్మణజీవము, వాయఁగ నొనరించునట్టి ♦ పాపికి స్వర్ణ
స్తేయికిఁ గృతఘ్నుకైనను, ప్రాయశ్చిత్తములు కలవు ♦ పార్థివ వింటే. ౫౫

క॥ వ్రతదానంబుల నియతుల, నతులిత కృచ్ఛ్రాదికముల ♦ యమనియమముల
గ్రతువుల మఱి సత్క్రియలను, హితమతిఁజేయంగ నడఁగు ♦ నే పాపంబుల్. ౫౬

ఆ॥ గోవుఁజంపినట్టి ♦ క్రూరమానవునకుఁ, బద్మనాభు దూరు ♦ పాపునకును
వీరలిద్దరికిని ♦ వెదకిన నెందైన, లేవు పాపసమితి ♦ పోవు విధులు. ౫౭

వ॥ బుద్ధిపూర్వకంబుగ గోవులకు దుఃఖంబుఁ గలిగించు నీచుండు బదు
నలుగు రింద్రుల కాలంబు నరకంబున నుండు నొక్కమారైనను హరినింద
నలుపు దౌర్భాగ్యుండు పుత్రపౌత్ర పరివృతుండై నిరయంబునఁ గూలుం గావునఁ
దెలిసి యీ రెంటినిం జేయఁదగ దవి చేసెనేని యెన్నటికిని నరక విముక్తి నొందఁ
డజ్ఞానంబున నీకు గోహత్యాదోషంబు సంభవించెఁగావున దానికిఁ బ్రాయ
శ్చిత్తంబుఁ గల దందు కొక యుపాయంబుఁ దెల్పెద విను మని జాబాలి
యిట్లనియె. ౫౮

తే॥ రామభక్తుఁడు సుగుణ వి♦రాజితుండు,శత్రుమిత్రుల యందున ♦ సమధిషణుఁడుఁ
బూజ్యుఁడై నట్టి ఋతుపర్ణ♦భూమిపాలు,నాశ్రయింపుము నిష్కృతి♦నతఁడు దెల్పు.

ఉ॥ మున్ను నృపాల నీ వతని ♦ భూముల నాక్రమణంబు సేయఁగాఁ
గ్రన్ననఁ బాఱిఁదోలెను బ♦రాజితుఁ జేయుచు ని న్నదెంచుచున్
గన్నడ సేయువాఁడతఁడు ♦ గాఁడు సుమీ రిపుభావ మూన కీ
వ న్నరనాథుఁజేరి విధ♦మంతయుఁ దెల్పుము పొమ్ము భూవరా! ౬౦

ఆ॥ అతఁడెట్లుఁ దెల్పు♦నట్లొనర్పు మటంచు, భూసురుండుఁ దెలుప♦భూతలేంద్రుఁ
డేగి రామభక్తుఁ ♦ ఋతుపర్ణునిం గని, పల్కెనిట్లు దీన♦వదనుఁ డగుచు. ౬౧

వ॥ నరేంద్రా యెఱుంగమి నాకు గోహననజనితం బగు నఘంబు సంక్రమించె నదెట్లడంగు జాబాలి యను తపోధనుని యాజ్ఞచే నీకడ కరుగుదెంచితి నన ఋతుపర్ణుం డిట్లనియె. ౬౨

భుజంగప్రయాతము.

ధరానాథ సచ్ఛాస్త్ర ♦ తత్త్వజ్ఞులం దెం,దరో యుండఁగా నే వి♦ధానన్ సరింగా
ని రాజాధము న్మాఘు♦నిన్ జేరితో యు,ర్వరానాయకా నాత♦రంబౌనె తెల్పన్. ౬౩

ఉ॥ ఐనను దీనమానసుఁడ♦వై యిటు వల్కితి వీవు కావునన్
నే నెటులో వచించెదను ♦ నేర్చిన భంగిని నించుకంత నీ
కా నుడులందు శ్రద్ధకల♦దా విను మాదర భావమూని యో
మానవనాథయంచు బుధ♦మాన్యుఁడు తా ఋతుపర్ణుఁ డిట్లనెన్. ౬౪

క॥ త్రికరణశుద్ధిగ రాఘవు, నకళంకస్వాంతయుతుఁడ ♦ వై యర్చనలన్
వికసన హృదయునిఁగా ద♦ప్పక సేయుము నామమెపుడుఁ ♦ బఠియింపు మెదన్.

సీ॥ సంతుష్టుఁడగుచు నీ♦స్వాంతమందలి కోర్కె, లన్నిటి నిచ్చు ధ♦రాధినాధ
యజ్ఞసకృత ధేను♦మాహాత్మ్యము మడఁచు నా,తని పూతనామంబుఁ♦దలఁచు చెపుడు
ధేనుపాలనమును ♦ మానుగఁ జేయుము, బంగార మొసఁగుము ♦ బ్రాహ్మణులకుఁ
బాపంబునశియించు ♦ భద్రంబు లొనఁగూడు, నంచాతఁడు వచింప♦హర్ష మంది,
తే॥ యా ఋతంభరుఁడఖిలాఘ♦హరణనిపుణ, మైన శ్రీరామనామ మ♦త్యంతభక్తిఁ
బఠనఁజేసి పవిత్రుఁడై ♦ వ్రతము మఱలఁ, జేయఁదొడఁగెను రాముని♦ జేర్చి మదిని.

క॥ భూతహితైకరతుండగు, భూతలనాథుండు విపిన♦భూమి మొదవుఁదా
నేతఱి నేమఱక భయో, పేతుండై మేపుచర్యా♦విధుల భజించెన్. ౬౭

వ॥ ఆగోవు సంతసించి యిట్లనియె. ౬౮

ఆ॥ పుడమితేడ నీదు♦పూజలకెనఁ గడు, సంతసంబుఁగల్గె ♦ స్వాంతమందు
నున్నకోర్కెఁ దెల్పు ♦ మన్న సత్పుత్రుని, రామభక్తు సుగుణ♦ధాము నొకని. ౬౯

క॥ ఇమ్మా నా మనవిని గై♦కొమ్మా మా యమ్మ యంచు ♦ గోర నృపతి తా
సమ్మతిఁ బితృపూజారతుఁ, ♦ బొమ్మిచ్చితినంచుఁ బల్కె♦పోయె సురభియున్. ౭౦

వ॥ అంత నిలాకాంతుండు దన కాంతయందు సకాలంబునఁ బుత్రుంగాంచి సత్యవంతుండను నామం బొనర్చి క్రమంబునఁ జౌలోపనయనాదులను జేసి పరమానందంబు నొందుచుఁ బితృభక్తి పరాయణుండును శక్రతుల్యపరాక్రముండును నగు నా పుత్రునియందు రాజ్యభారం బంతయునుంచి తపోవనంబున కరిగి యందు భక్తియుక్తుండై హృషీకేశు నారాధించి నిర్ధూతాఘుండై పరమపదంబు నొందెనని చెప్పి సుమతి మఱియు నిట్లనియె. ౭౧

—♦ సత్యవంతుఁ డశ్వమును శత్రుఘ్నున కర్పించుట ♦—

సీ॥ శత్రుఘ్న! వినుమయ్య! ♦ సత్యవంతుం డని, ఖ్యాతిఁగాంచిన యీ ధ♦రాధినేత
తన ధర్మమెప్పుడుఁ ♦ దప్పక పూజల, విశ్వనాథుని రఘు♦వీరుఁ దనుపఁ
బరితుష్టుఁడై రమా♦పతినిజపాదాంబు జార్చనాచంచల ♦ మధికతరముఁ
బుణ్యకోటులచేతఁ ♦ బొందని సద్భక్తి ♦ నొసఁగె నంతట నృకు♦లోత్తముండు
తే॥ దాశరథి సచ్చరిత్ర మీ ♦ధరణియందుఁ ♦ బ్రచురముగఁజేసి జనులను బావనులుగఁ
జేసె శ్రీశుని రాము భ♦జింపనట్టి, పాపులను బట్టి శిక్షించె♦ భయదముగను ౨౨

క॥ ఎనుబదివత్సరములపై, ♦ నెనిమిది సంవత్సరంబు ♦ లేకాదశి భూ
జనములచేఁ జేయించెను, తననామము సార్థకముగఁ ♦ దగఁజేసికొనన్. ౨౩

తే॥ అనఘ శత్రుఘ్న! చూడ నెం♦దైనసాటి, కలరె యీ సత్యవంతున♦కిలను విను క
మలదళాక్షపదాంబుజ ♦ తులసిమాల; విడువదెన్నఁడు వసుమతీ♦విభుని గళము.

చ. ఇతరులఁజెప్పనేలను ము♦నీంద్రుల కెల్లను బూజ్యుఁడార్యుఁడం
చితమతి రామనామజప♦శీలుఁడు వింటె హతాశుభుండు ని
ష్కృతదురితుం డతం డెఱిగి ♦ శీఘ్రముగా ధనరాశిఁగొంచుఁదా
హితమతిఁదెచ్చి పీతి నిపుఁ♦డిచ్చును రాజ్యముతోడ భూవరా. ౨౫

వ॥ అనుచిట్లు సుమతి శత్రుఘ్నునితోఁ బలుకుచుండ సకలాలంకారశోభితం బగు సవనాశ్వంబు పురీమధ్యంబుఁజేరె నంత పురజనము సత్యవంతుంగాంచి యిట్లనియె.

తే. ఎవరిదోకాని సవనాశ్వ♦ మవనినాథ, గాంగజలతుల్య వర్ణంబుఁ♦గల్గి ఫాల
భాగమందున సౌవర్ణ ♦ పట్టమొకటి, గ్రాల మన పురిమధ్యను ♦ గానఁబడియె.

క॥ అనవిని ధరణీశుం డిట్లనె నగుచో జనములార ♦ యశ్వమెవరిదో
కనిరండ టంచుఁ బలుకఁగ, జని యెఱిగి వచించి రిట్లు ♦ జననాథునితోన్. ౨౮

తే॥ అయ్య! యది మనరాముని ♦ యజ్ఞహయము, పీతితోవచ్చె నాతని♦పిన్నతమ్ముఁ
డాతనికి బాసటగవచ్చె ♦ నంబురాశి,నొక్కయడుగుగఁదాటిన ♦ మొక్కలుండు.

తే॥ అక్షరద్వయపరిమిత♦మై మనోజ్ఞ, రామమై యొప్పు శ్రీరామ♦నామము విని
హర్ష వారిధిలో నోల♦లాడి నృపుడుఁ, బల్కెనిట్టుల గద్గద♦స్వరము గదుర. ౩౦

శా॥ ఏ సాకేతపురీశు రామునెపుడే ♦ హృద్వీథిఁ జింతింతునో
యా సాకేతపురీశు రాఘవుని య♦జ్ఞాశ్వంబు శత్రుఘ్నుతో
శ్రీసామీరి నృపాది భక్తతతితోఁ ♦ జేరంగ విచ్చేసె నా
యాసం బించుక లేక దర్శనము నా ♦ కబ్బెన్ గృతార్థుండ నేన్. ౩౧

వ॥ ఇట్లు నుడువుచు నమాత్యుంగాంచి యిట్లనియె. ౩౨

ఆ॥ మంత్రివర్య రమ్ము మన సర్వధనములఁ, గొంచు రఘుకులాబ్ధి కుముదమిత్రు
నర్థి పాలనంబు సలుపుచు శ్రీరామ, చంద్రు సేవఁ జేయ జనెను వాఁడ. ౮౩

తే॥ పలుకు చిట్టుల సైనిక ప్రతతితోడ, సత్యవంతుఁడు నెడలె నా సమయమందు
జయజయధ్వని వాద్యని స్వనము లలరఁ, జేరె నాపురి సౌమిత్రి సేనతోడ. ౮౪

ఉ॥ అంతట సత్యవంతుఁ డరి హంతపదంబులఁ బుత్రమంత్రిసా
మంతులతోడ వ్రాలి హను మంతుని గౌగిటఁ జన్చి పొంగుచున్
స్వాంతమునందు విత్తమును సర్వముఁ బంక్తిరథావనీట్సుతో
పాంతమునందుఁ బెట్టి వినయంబున నర్పణఁ జేసె రాజ్యమున్. ౮౫

తే॥ అంతలనఘాంతకుం డనంతాధినాథు, జానకీనాథు భక్తునిఁ గా నెఱింగి
రక్తిఁ గౌఁగిటఁ జేర్చి తద్రాజ్యమతని, పుత్రుఁడగు రుక్మికొసగె నో మునివరేణ్య.

వ॥ సత్యవంతుండును సుబాహుఁడు మొదలగు రాజన్యుల నాలింగనం బొనర్చి మా
శ్రీరామచంద్ర చరణార్చనారతులఁ బొడఁగంటి సకలాఘంబుల గెంటి కృతార్థతఁ
గంటి మంటినని యుప్పొంగుచుండ నంతఁ దురంగంబు వీరభట పరివృతమై దూరం
బుగాఁ జనుటయు శత్రుఘ్నుండును సత్యవంతునితో వీతి ననుగమించె నప్పుడు రథ
గజాశ్వ చతురంగబలంబులతోఁ బుష్కలాది యోధవర్గంబును నడుచుచుండె
నంత. ౮౭

—♦ విద్యున్మాలి యను రక్కసుఁడు సవనాశ్వం బపహరించుట ♦—

క॥ స్వీయుఁడు వీఁ డాతఁడుఁ బర, కీయుఁడు నా భేదమేమి గేల్కొనని తమం
బేమెడఁ దోచె రజంబు వి,హాయసమును గప్పె రసిత హ్రాదిను లొప్పెన్. ౮౮

తే॥ మదికి భయమగునట్టి సమ్మర్దమునన, మేధ్యపూయాదికంబు లమేయరక్త
వర్షముగురియుచుండె సభ్రములు దివిని, భీతిచే వ్యాకులముఁ జెందె వీరగణము.

సీ॥ కనులకుఁ జీఁకట్లు గ్రమ్మె నింతటిలోని, దేమి చిత్రమటంచు నెంచువారు
నెదియో తురంగమం బెదియో మతంగజం, బెదియో రథంబంచు నీఁగువారు
నశ్వారతురగ మే మైనదియో యింత, కని యెటు చనలేక యడలువారు
దుర్గంధమున కెడ తొలగుద మనిపోయి యొకరిపై నొకరుఁగా నొఱగువారు

ఆ॥ నగుచునుండ రావణాసురునిసఖుండుఁ, బాప జగమునందు వఱలువాఁడుఁ
బొలసుదిండ్లతోడఁ గలసి విద్యున్మాలి, యనెడు దైత్యుఁ డశ్వమపహరించె. ౯౦

క॥ వీరాళులు భయమందఁగ, నారూఢుండై విమానమందు దా దైత్యుం
డీ రీతి వీతిఁ గొని చనెఁ, బాఱెన్ జీఁకటులు తెల్లవాఱెన్ దిక్కుల్. ౯౧

క॥ వీరులు శత్రుఘ్నాదులు, వారువ మేదేది కానఁ బడ దేట ననుచున్
జీరు చొకరొకరి నాహా, కారముల నొనర్చి రపుడు గలగన్ బడుచున్. ౯౨

ఆ॥ క్రూరదనుజుఁ డెవఁడో ♦ ఘోటకహరణంబుఁ, జేసె నిప్పు డేమి ♦ సేతు మనుచు
గాఢచింత నుండఁ♦గామగమగు విమానంబుతోడఁ దోఁచె ♦ నాకవైరి. ౯౩

వ॥ దుర్ముఖులుఁ గరాళాస్యులు లంబదంష్ట్రులు భయానకు లగు రక్కసులు పెక్కండ్రు రథవిమానారూఢులై సైన్యహరణోత్సుకులై కనుపట్ట నపుడు యోధులు శత్రుఘ్నుం గాంచి యిట్లనిరి. ౯౪

క॥ నాకవిమానం బందున, నాకరిపుం డెపుడు వచ్చి♦నాఁడో నృప పెం
జీఁకటులలోన మముఁ జీ,కాకుఁ బఱచి సవనసప్తి ♦ గైకొని చనియెన్. ౯౫

తే॥ రాజశార్దూల యిపుడు తు♦రంగమంబు, నొందుమార్గంబుఁ గనుము యు♦క్తోచితముగ
ననుచుఁ దెల్పిన శత్రుఘ్నుఁ♦డాగ్రహమునఁ బండ్లఁ గొఱుకుచు మునిరాయ♦ పలికె నిట్లు.

తే॥ అస్మదీయాశ్వమును బట్టి ♦ నట్టికూళ, రక్కసుం డెవ్వఁడో సుఖ♦రంబులైన
మత్సరంబుల నతని వి♦మాన మిపుడ, పరియలై తునకలై నేలఁ♦బడెడుఁగాక.

ఉ॥ సైనికులార నా శితపృ♦షత్కములన్ బలలాశి శీర్షమీ
రౌననఁ దాటిపండువలె ♦ నాహవభూస్థలిఁ గూలుఁగాక మీ
సేనల నన్నిటిన్ ద్వరగ ♦ సిద్ధము సేయుఁడు సాధనంబులన్
బూనుఁడు రండురండనుచుఁ ♦ బుద్ధిమదగ్రజుఁడైన మంత్రితోన్. ౯౮

క॥ రక్కసుఁ డతిబలవంతుం,డొక్కఁడు గాఁడతఁడు పెక్కు♦లుండిరి వారిన్
జక్కడఁచునట్టి శూరుల, నిక్కడఁ గలవారిలోన ♦ నెఱిఁగింపు మొగిన్. ౯౯

వ॥ అనుటయు సుమతి యిట్లనియె. ౧౦౦

సీ॥ అరితాపనుండు శ♦స్త్రాస్త్రసంయుక్తుండు, మనపుష్కలుఁడు మందుఁ♦జనునుగాక
తన తీక్ష్ణశరములఁ ♦ దద్యానభంగం బొనర్చు లక్ష్మీనిధి ♦ నడుచుఁగాక
పావనిఁగూర్చి చె♦ప్పఁగనేల వేఱుగఁ, రక్కసులను దోఁక ♦ నొక్క మొగిని
జుట్టి నేలను బెట్టి♦కొట్టఁగలఁడు ము,ఖ్యముగ నాతఁడు ముందుఁ ♦ గదలుఁగాక
తే॥ వీరులును యుద్ధకర్మ వి♦శారదు లగు వానరుల్ రిపుతాపను♦బాహునృపులు
నాప్రతాపాగ్ర్యుఁడును యుష్మ♦దాజ్ఞఁ బూని, యేఁగెదరుగాక దనుజుల♦ యేపుమాప.

ఆ॥ నీవు నస్త్రశస్త్ర ♦ నిఖిలాయుధములతో, స్యందనంబు నెక్కి ♦ సకలరాక్ష
సాధములజయింప ♦ నరిగి జయంబు నొం,దెదవుఁగాక నేఁడు♦ దితిజమథన. ౧౦౨

క॥ రక్కసులను బిరుతివియక, పెక్కండ్రు నడంచువారి ♦ వే పనుపు మిఁకన్
దక్కినవారల ననదల, నెక్కువగాఁ బంపునంత ♦ నేమి ఫలంబో. ౧౦౩

సీ॥ అను మంత్రిపలుకుల ♦ కలరి శత్రుఘ్నుండు, యుద్ధకోవిదులైన ♦ యోధులెవరొ
వారలా రాక్షస ♦ వీరుల వధియింప, బ్రీతిన సేయుఁడు మీఁదు ♦ బలముకొల్లఁది

జన్యంబుసేయ వే ♦ జనుఁడని నుడువంగ, సరగున లేచి పు♦ష్కలుఁడు ముందు
పలికె నిట్టుల భూమి♦పాలకశార్దూల, వినుఁడు యూథపులార ♦ వినుఁడు మీరు

తే॥ మత్కరాసన నిర్గత ♦ మార్గణములఁ, బొలసుదిండిని బెనుమూర్ఛఁ ♦ బుచ్చి కీర్ణ
భ్రమరకాకులముఖునిగాఁ ♦ బఱపకున్న, జేయుచున్నాఁడ శపథంబు♦ వేయునేల.

క॥ క్రతుభుక్కులఁ దిట్టిన దు, ర్మతులకుఁ గన్యాస్వమునను ♦ బ్రతుకు జడులకున్
యతినింద సలుప నే దు, ష్కృతమగునో యగును నాకు ♦ సిద్ధం బదియే. ౧౦౫

వ॥ నా శరవిసరంబుల నాశరవిసరంబు లసువులఁ బాయరేని నా వచనం బనృతం బయ్యెనేని మఱియు నా శపథంబు వినుఁడు శివకేశవులకును శివాశక్తులకును భేదంబుఁ గలుగజేయువాని పాపంబు నాకగుఁగాక నా యీ శపథంబుల శ్రీరామచంద్రుని పాదారవిందముల యందలి భక్తియే సత్యంబుఁ గావించుఁగాక యనుచుండ లక్ష్మీనిధి యిట్లనియె. ౧౦౬

సీ॥ వినుఁడు శాత్రవులకు ♦ విముఖుఁడ నైతినేన్ శ్రుతినిందకు నుపేక్షఁ♦జూచువాని,
దానంబుఁ గొనిన మో♦దవునప్డు మూఢుడై, యర్థలోభంబున ♦ నమ్మువాని
మ్లేచ్ఛకూపస్థ స♦లిలముఁ గ్రోలి తదఘ, హననవిధిని జేసి♦కొననివాని
బ్రాహ్మణుఁడై దుష్ప్ర♦వర్తన కల్గి ప,యస్తక్రలాక్షాదు ♦ లమ్మువాని

తే॥ పాపముల నొందువాఁడ నా♦ప్రతిన యిది య
టంచు నుడువఁగ హనుమంతుఁ ♦ డనియె రామ
పదసరోజంబులను మదిఁ ♦ గుదురుపఱచి
కడు స్మరింపుచు శుభవచః♦కలనఁ బెరసి. ౧౦౭

ఉ॥ ఏ రఘువీరు యోగు లెద ♦ నెప్పుడు ధ్యానము సేయుచుందురో
యే రఘువీరు పాదముల ♦ కెప్పుడు మర్త్యులు మ్రొక్కుచుందురో
యే రఘువీరుఁ డార్యనుతుఁ ♦ డెప్పుడు సర్వదిగీశ పూజ్యుఁడో
యా రఘువీరుఁజేర్చి మది ♦ నన్నది సత్యముఁగాక తప్పునే. ౧౦౮

ఉ॥ ఒక్కఁడు వీఁడు దుర్బలుఁడు ♦ వ్యోమవిమానచరుండు నాకు నీ
రక్కసుఁ డొక్కలెక్కయె పు♦రందరుతో విబుధాలయంబు పెం
పెక్కఁగఁ దోఁకఁజుట్టి యది ♦ యెక్కడనో పడ వేయలేనె మీ
రక్కజ మందిచూడఁ బ్రళ♦యాబ్ధుల నాల్గిటి సింకఁ జేయనే. ౧౦౯

తే॥ ఇంతియేకాదు సుండు మా♦యినకులావ, తంసుఁడౌ రామభద్రుని♦దయయు నాదు
తల్లి శ్రీజానకీదేవి ♦ దయయె యున్న, లెక్కయే సేయు నా కెంత♦లేసిపనులు.

ఆ॥ అస్మదుక్త మనృత ♦ మగునేని రాముని, పాదములకు దూర♦మౌదుఁ బాలు
ద్రావుబుద్ధిఁ గపిల ♦ గోవును గాపాడు, చుండు శూద్రు దురిత మొందువాఁడ.

క॥ ముట్టిన వాసనఁజూచినఁ, బట్టుగ నరకమున నేది ♦ పడఁద్రోయునొ పల్
గట్టఁగ లేకను నాలుక, నట్టి సురన్ ద్రావువాని ♦ యఘ మగు నాకున్. ౧౧౨

ఆ॥ ఇటులఁబల్కు వీరు♦లెఱిఁగి యోధులు తమ, బలముకొలది శపథ♦ములను జేయ
వినుఁడు నా ప్రతిజ్ఞ ♦ వీరులార యటంచు, నంత శత్రుహంత ♦ యనియె నిట్లు.

అంబురుహము॥ రక్కసు పుత్త్రి విమానము నుంచి శ♦రంబులన్ ధరణీస్థలిన్
జెక్కలుముక్కలు జీలికలై పడఁ ♦ జేయ నేరక యుంటినేన్
రొక్కముఁ గోరి యబద్ధపుసాక్ష్యము ♦ రోయక వ్చియింప నే
యెక్కుడు పాపమువచ్చునొ నా కది♦యే యగున్ నిజ మంటినేన్. ౧౧౪

ఆ॥ స్వర్ణహారణమునను ♦ నచ్చెడు పాపంబు, బ్రహ్మ నిందవలనఁ ♦ బడయు దురిత
మాడి తప్పువాని ♦ యఘ మంతయును నన్ను, జెందుఁ బలికి నట్లు ♦ సేయకున్న.

వ॥ ఇట్లు శపథంబులుసేయు శత్రుఘ్నుం గని యోధు లిట్లనిరి. ౧౧౬

క॥ ధన్యుఁడ వో రామానుజ, యన్యుఁడు నీ కన్నఁ గలఁడె ♦ యధికుఁడు భువిలో
మాన్యుఁడ వౌదువు రాణ్మా, ర్ధన్యుఁడ వీ వన్నమాట ♦ దబ్బఱ యౌనే. ౧౧౭

ఉ॥ మున్ను మధుక్షపాచరుని ♦ పుత్త్రకుఁ డా లవణుండు శౌర్య సం
పన్నుఁ డమర్త్యమర్త్య సుర♦వైరివిపత్ప్రదుఁ డట్టి వాని నీ
వెన్నక త్రుంచినాఁడ వితఁ♦డెంత తలంపఁగ నీదు ముందరన్
గ్రన్ననఁ జంపి రక్కసుని ♦ గాంచుము సద్యశ మో నృపోత్తమా. ౧౧౮

వ॥ అని వీరయోధులు తమ తమ సేనల నాయత్తంబు సేసి సాయుధులై చేసిన శప
థంబులు సత్యంబులు సేయ రాక్షసుల కెదురుగాఁ జని రని వాత్స్యాయనమునితో
శేషుండు వెండియు నిట్లనియె. ౧౧౯

—♦ శత్రుఘ్నునిచే విద్యున్మాల్యుగ్రదంష్ట్రులు మడియుట ♦—

తే॥ నిఖిల రత్నపరిభాసమ♦న్వితము లస్త్ర,శస్త్ర సంపూరితములు బ్ర♦శస్తతురగ
భాసురము లగురథముల ♦ భటులఁ జూచి, కామయానస్థితుండు ర♦క్కసులఱేఁడు.

వ॥ మేఘ గంభీర భాషణంబులఁ దర్జింపుచు నిట్లనియె. ౧౨౧

చ॥ భటవరులార రావలదు ♦ భండనమందున నన్ను గెల్తురే
యటమట లేలఁ బొందు స్వగృ♦హంబుల కెందుకుఁ జచ్చెద రృహా
నటుఁ డిపు డేగుదెంచి మది ♦ నాటఁగఁ జెప్పిన వీతి నిత్తునే
పొటపొట రాల్తుఁగాక శిర♦ము ల్వరపఙ్క్తులచే ధరాస్థలిన్. ౧౨౨

క॥ మును మీ రామునిచేఁ జచ్చినరావణ సఖుఁడ వీర♦శిక్షకుఁడను నా
తని బుణ మీఁగుటకై నే, వినుఁ డందరు వచ్చినాఁడ ♦ విద్యున్మాలిన్. ౧౨౩

తే॥ రాముఁ డెక్కడ నతని గా♦రాబుతమ్ముఁ,డైన శత్రుఘ్నుఁ డెక్కడ♦నహహా యాతఁ
డఖిలశూరశిరోమణి ♦ యట గళంబుఁ, దఱిగి రక్తంబు నురుగుతో ♦ ద్రావు దిపుడు.

వ॥ ఇట్లు పలుకు విద్యున్మాలి పలుకులు విని యోధాగ్రేసరుం డగు పుష్కలుం
డిట్లనియె. ౧౨౬

తే॥ ఓరి రాత్రించ♦రాధమ యుద్ధమందు, వీరభటుఁ డెన్నఁడైన నీ ♦ విధముగా వి
కత్థనంబులు పలుకునే ♦ కాండవృష్టిఁ, బఱపి తన బలశౌర్యముల్ ♦ నెఱపుఁగాక.

ఉ. రావణు పుత్రమిత్రముఖ ♦ రాక్షసవర్గముతోడఁ జంపి యీ
భూవలయంబునందు యశ♦ముం గడియించిన రాము జన్నపు
మ్మావు హరించి యేగ వశ♦మా దనుజాధమ నీ శిరంబు ర
మ్మాత్ర వసుధన్ బడం గలదు ♦ మా లవణాంతకు వాడి కోలలన్. ౧౨౭

ఆ॥ అవని జీవశూన్య♦మై పడియున్న నీ, మేను నక్క లలమి ♦ మిడిసి పడుచుఁ
దినెడుఁగాక యేలఁ♦దిండ్రించెదవు రామ,భక్తు నెదుటఁ బ్రేల♦వలదు దుష్ట. ౧౨౮

క॥ నిర్జించి రిపుల యోధులు, గర్జింతురుగాని మున్న♦గర్జింప రిటుల్
గర్జించు నతని గన్గొన, వర్జింతురు శూరవరులు ♦ వసుధాస్థలిలో. ౧౨౯

వ॥ ఇట్లు పలుకు రణదుర్మదుం డగు పుష్కలుం గని రక్కసుఁ డిట్లనియె. ౧౩౦

మ॥ అటులా డింభక చూడు నా బలము నీ♦వంచు న్మహాశక్తినిన్
బటు బాహాబల మొప్పఁ దా విసరివై♦వన్ బద్ధఘంటారవా
ర్భటితో మీదకు వచ్చు దానిఁ గని మా♦ర్గంబందు నేసె న్మహా
త్కట బాణంబులు మూఁడు చాలుఁ, దది ము♦క్క ల్మూఁడై పడన్. ౧౩౧

సీ॥ విష్ణుశక్తిత్రయి ♦ విధమున మెఱయుచు, శకలములై యున్న ♦ శక్తిఁ జూచి
పరతాపనుం డగు ♦ పలలాశి లోహ ని,ర్మితముఁ దీక్ష్ణాగ్రముఁ ♦ దిశిఖ లొప్ప
జ్వలనసమానమై ♦ వఱలు త్రిశూలము, వైవ మండుచుఁ బైకి ♦ వచ్చుదాని
శరములఁ దిలలంత ♦ శకలంబులుగఁ జేసి, మఱల భారతి శిత♦శరము లేయ

ఆ॥ నవి పలాశిహృదయ♦మందున రాగముఁ, గలుగఁ జేసి చొచ్చెఁ ♦ గమలనయన
భక్తజనుల హృదయ♦పంకజముల మనో, హరములైన హరిగు♦ణాళి మాడ్కి.

క॥ ఆశరవీరుఁడు పెల్లుగ, నా శరవేధకు శుగార్తుఁ♦డై యధిక క్రుధా
వేశంబున ముద్గరమును, దాశరథితనూజుఁ జంపు♦తలఁపున వైచెన్. ౧౩౩

ఉ॥ వైచిన ముద్గరాయుధము ♦ వ్రచ్చి యురంబునుగాడఁ బుష్కలుం
డేచిన బాధచేఁ జలన ♦ మెంతయు నొందు చొకింత మూర్ఛయుం
దోచినఁ దేరుమీఁదఁ బడి ♦ తోడన లేచి నిశాచరేశ్వరా
చూచితి నీ పరాక్రమము ♦ శూరుఁడ వౌదువు రాక్షసాళిలోన్. ౧౩౪

తే॥ నీ ప్రతాపంబు మెచ్చితి ♦ నేడు దనుజ, నా ప్రతిజ్ఞను జూడుము ♦ నారసముల
వక్షమును గాడనేసి పుష్పకమునుండి, పుడమిపైఁ దలక్రిందుగఁ ♦ బడఁగఁజేతు.

ఆ॥ అనుచు నిట్లు నిశిత♦మగ్ని తేజస్కంబు, నరిదురాసదంబు ♦ నగుచు మండు
చుండు దండిబాణ ♦ మొండు కోదండంబు, నందుఁ దొడిగి విడుచు♦ నప్పు డతఁడు.

తే॥ దీనికిఁ బ్రతిక్రియను సేయ ♦ దివురునంత, లోనమోఘశరం బెద ♦ లోన దూరి
దూటిచనఁ బెనుమూర్ఛచే♦దూలి దైత్యుఁ, డావిమానంబునందుండి♦యవనిఁబడియె.

వ॥ ఇంతకుమున్న వీరభట ప్రాణహరణ నిపుణంబు లగు శస్త్రాస్త్రంబులచే నొప్పు ధనుర్ధరశ్రేష్ఠుం డగు లక్ష్మీనిధితోఁ బోరాడుచున్న యుగ్రదంష్ట్రుండు పుడమిం బడియున్న యన్నంజూచి శాత్రవులవలని భయంబున వేఱొక విమానమునందుఁ జేర్చి యరయుచు బలవదగ్రగణ్యుం డగు పుష్కలుం గాంచి యిట్లనియె. ౧౩౮

ఉ॥ ఎన్నఁగవచ్చుఁ గాని నిను ♦ నేమరుపాటున నుండ నేను మా
యన్నను నిట్లు చేసితి వ♦హా యెటకేగెద వీవు దుర్మతీ
నన్ను జయించి వీఁకఁ గద♦నంబున నొందుము సజ్జయంబు నీ
వెన్నడుఁ గోరఁబోకుము జ♦యేచ్ఛ మనంబున నుండ నే నిటన్. ౧౩౯

ఆ॥ ఇటులఁ బల్కుచుండఁ ♦ బటురోషభీషణ, నయనుఁడగుచు భరత♦నందనుండు
దశశితాంబకముల ♦ దనుజుని వక్షంబు, వగులనేసె నతఁడు ♦ బమ్మరిలఁగ. ౧౪౦

తే॥ అందు కత్యుగ్రహము నొంది♦యాశరుండు, బండ్లు పటపటఁ గొఱుకుచు♦భరతుపట్టి
పేరురంబునఁ బిడికిట ♦ బిట్టు పొడిచె, వజ్రనిర్ఘాతపాతరా♦వంబుఁ దోప. ౧౪౧

సీ॥ పరమాస్త్రవిదుఁ డగు ♦ భారతి యా ప్రహా, రమునకుఁ దలకక♦రామచంద్రు
స్వాంత మందుంచి తీ♦క్ష్ణములైన వత్సదం, తశిలీముఖంబుల ♦ దైత్యునొంప
వ్యథనొంది యతఁడు జ్వా♦లాభీల మతిదారు,ణంబు జాజ్వల్యమా♦నంబు నగు త్రి
శూలంబువైవఁ ద♦చ్ఛూలఘాతంబునఁ, గశ్మలమును బొంది ♦ కఠినమూర్ఛ

తే॥ మునిఁగి రథమందు నొఱిగిన♦పుష్కలుఁగని, యనిలనందనుఁడాగ్రహ♦వ్యగ్రుఁడగుచు
నుడియవశమానె నాబారిఁ♦బడితివొక్క, తన్నులోఁ జంపెదను జూడు♦తడయకసుర.

వ॥ ఇట్లుగ్రదంష్ట్రుం గూర్చి పలికి తన కెదురుగా మూగుచున్న రాక్షసబలంబుల కొక్క గంతుఁ గొని. ౧౪౩

క॥ కొందఱి నఖములఁ జీల్చును, గొందఱఁ జెంపలను వాయఁ♦గొట్టును బండ్లన్
గొందఱఁ గొఱుకును దోఁకన్, గొందర బిగఁజుట్టి నేలఁ♦గొట్టు న్మొట్టున్. ౧౪౪

తే॥ బయలునకునేగి కరువలి♦పట్టి యపుడు, పొలసుదిండులతోఁడ నా ♦ పుష్పకములఁ
గరములను బట్టి తాళాలు♦గాగఁ బెట్టి, దముగ వాయించి నుగ్గుగా♦ ధరణిఁగూల్చు.

సీ॥ అవనీతలంబున ♦ నడగియుండఁగఁ జూచిన, నచ్చటనుండు వా♦తాత్మజుండు
ఆకాశమున కేగి ♦ యందుండఁజూచిన, నచ్చటనుండు వా♦తాత్మజుండు
ఏమూలకైనను ♦ నెగిరిపోఁజూచిన, నచ్చటనుండు వా♦తాత్మజుండు
పదచారు లగుచును ♦ బాఱిపోఁజూచిన, నడ్డమై చను నని♦లాత్మజుండు

తే॥ ముందుఁజూచిన మారుతి ముందయుండు, వెన్కఁజూచిన మారుతి ♦ వెన్కనుండు
బ్రక్కఁజూచిన మారుతి♦ప్రక్కనుండు, నెందుఁజూచిన మారుతి♦యందయుండు.

వ॥ ఇట్లందఱ కన్నిరూపులై రక్కసులఁ జీరికిఁగొనక యుక్కుమిగిలి కరంబుల గళంబుల నొక్కుచుఁ బదంబుల వదనంబులఁ ద్రొక్కుచు నఖంబుల వక్షంబుల వ్రచ్చుచు నగచేతులఁ బక్షంబులఁద్రెంచుచు మోకాళ్లఁ గెడపుచు మోచేతులఁ బొడుచుచు మడమల నడచుచుఁ బదుగుర నూర్గుర నల్లద్రావుఁడుల బాహుమధ్యంబున జిక్కంబట్టి చిదుముచుఁ జపేటంబులఁ బండ్లురాల్చుచు వాలంబునం జుట్టి గిరగిరంద్రిప్పి నేలంబెట్టి కొట్టుచుఁ దన యిరుచేతుల రక్కసుల తలలువట్టి యొండొంటం బగులఁ గొట్టుచుఁ బారావారంబు బాడబంబు చందంబునఁ గమలాకరంబు మదగజంబు మాడ్కి శుష్కకాననంబు దావానలంబువిధంబున మారిమసంగిన వడువున దహింపుచుఁ గలంపుచు నేర్చుచు రూపుమాపుచుండఁ జూచి యుగ్రదంష్ట్రుండు నిష్పిష్యమానోగ్రదంష్ట్రుండై పావనిం గని యిట్లనియె. ౧౮౭

మత్త॥ సేనలం బొలియించి వానర♦జేసి తౌ ఘనకార్యముం
బ్రాణముల్ క్షణముంటివే నిటఁ ♦ బాయఁజేసెదఁ జూడుమా
హీన దానవకోటులన్ మడి♦యించిన ట్లనుకొంటివో
పూనినాఁడ ద్రిశూల మీ వెటఁ♦బోకు శూరుఁడ వైతివేన్. ౧౮౯

తే॥ అనుచు శూలంబు వేవైవ♦నది మహోగ్రవహ్ని కీలలఁగ్రక్కుచుఁ ♦ బైకిరాఁగ
లోహమయమైనదాని న♦లోలుఁడగుచు, నోటితోఁబట్టి పొడిసేసెఁ బాటవమున.

వ॥ ఇట్లు శూలంబు నుగ్గుఁజేసి హనుమంతుండు వెండియు. ౧౯౦

క॥ కొంచకఁ జని రక్కసు మెడ, వంచుచు మోకాళ్ళఁ గుమ్మి ♦ వడిచెంపలు వా
యించిన వ్యధితుండై గా,వించె నతఁడు మాయ లోక♦భీకరముగ దాన్. ౧౯౧

క॥ ఎవరో తనవా రెవ్వఱవా,రెవరో తెలియంగరాని ♦ దేర్పడెఁ దమ మ
ప్పవనీధరశిఖర సమా,నవిషమ శిల లెలమిఁ బడియె ♦ నరభటులపయిన్. ౧౯౨

క॥ ఉఱుములు మెఱుపులతో జల,ధరము లసృక్పూయమలయు♦తజలంబుల బల్
గురిసెను విషమంబుగఁ బ,య్యెర వీవఁదొడంగె యోధు♦లిటునటుఁదూలన్. ౧౯౩

ఆ॥ శిలలచేతఁ దలలు ♦ శిథిలంబులై కొంద,రధిక తమము దృష్టి ♦ నాపఁ గొంద
రమితరజము కండ్ల ♦ నలమఁగఁ గొందఱు, తెఱపిఁగనక భటులు♦సొరిగిరపుడు.

క॥ మొండుగ మొండెంబులు బహు,చుండెను నాకసమునుండి ♦ యుడుగక తోఁచెన్
గుండలయుత శీర్షంబులు, నుండి రెదుటఁ గీర్ణకేశు ♦ లొక్కట నగ్నుల్. ౧౫౫

వ॥ మఱియు విరూపు లతిదారుణు లతిభయంకరాకారులు నగు రక్కసులు పెక్కండ్రు ముందుఁ గనుపట్టుచుండ మహోత్పాతంబు సంభవించె నని తలంకుచు సైనికులు వ్యాకులచిత్తులై పలాయనం బొనర్చుచుండి రది గని శత్రుఘ్నుం డరుదెంచి రథంబున నుండి. ౧౫౬

శా॥ స్వాంతం బందున రాఘవున్ నిలిపి తా ♦ సమ్మోహనాస్త్రంబుచే
భ్రాంతిం బొందఁగఁజేసి రక్కసుల సు♦స్ఫారోగ్రబాణాళిచే
ధ్వాంతంబు న్నిలలున్ గబంధము లసృ♦గ్ధారల్ నిమేషంబులో
నంతంబొందఁగఁజేసి ముంచె శితబా♦ణాసారమం దస్రిపున్. ౧౫౭

క॥ మెఱసెను దిశ లమలములై, పరివేష విహీనుఁడయ్యెఁ ♦ బద్మాప్తుండున్
విరిసెను మెఱుపులు ధారా,ధరములు బలువిడి యథాగ♦తంబుగఁ దొలఁగెన్. ౧౫౮

క॥ నఱుకుఁడు బ్రద్దలుసేయుఁడు, పరుల ననెడు నుడులచేత ♦ వ్యాకులమౌ నా
శరభరితవిమానం బు,ప్పరమున సౌమిత్రిగాంచి ♦ పటురోషమునన్. ౧౫౯

ఆ॥ శాతకుంభపుంఖ ♦ శరములు నూరులు, వేలుఁ బఱపి దాని ♦ భిన్నముగ నొ
నర్చ భగ్నమైన ♦ నాకపురీఖండ, మనఁగ నా విమాన ♦ మవనిఁబడియె. ౧౬౦

ఉ॥ అప్పుడు యాతుధానుఁడు మ♦హాగ్రహ మూని శరాళి విల్లునన్
జొప్పడఁ గూర్చి వే విడువఁ ♦ జొచ్చి యురంబును దూటి రక్తమున్
జిప్పిలఁజేసి తద్రుధిర ♦ సిక్తమునౌచు రణాంగణంబునం
దొప్పఁ గడుం బలాశి ముద ♦ మొందుచుఁ గో యని యార్చుచుండఁగన్. ౧౬౧

ఉ॥ ఆ లవణాభియాతి పవ♦నాస్త్రము నేయఁ దదస్త్రజాతవా
తూలముచేత దానవులు ♦ దూలి విమానమునుండి భూత భే
తాళము లట్ల కూలు చొగి ♦ తద్దయుఁదోఁచిరి కీర్ణకేశులై
వేలుపుసూడు దానిఁగని ♦ వెంటనె పాశుపతంబు వైవఁగన్. ౧౬౨

క॥ భూతప్రేతపిశాచ, వ్రాతము భేతాళచయముఁ ♦ బ్రభవించి క్రుధన్
జేతులఁ బుఱ్ఱెలఁ గత్తెర, లాతురత ధరించి యట్ట♦హాసం బొప్పన్. ౧౬౩

ఆ॥ బ్రతికియున్నవారిఁ ♦ బట్టి కంఠంబులఁ, గత్తరించి నల్లఁ ♦ గడుపునిండఁ
ద్రావుచుండఁజూచి ♦ రాముని తమ్ముఁడు, తద్భయంబువాపఁ ♦ దలచి మదిని.

సీ॥ నారాయణాస్త్రము ♦ నారియందున గూర్చి, విడుచునంతటఁబోయి ♦ వివిధభూత
ప్రేతదైత్యపిశాచ ♦ భేతాళులను రూపు, మాపఁగఁ గని త్రియా♦మాచరేంద్రుఁ

డరివిదారణచణ ♦ మగు త్రిశూలముఁ గేలఁ, గొనివడిఁ దనుఁ జంపఁ ♦ గోరి రాఁగ
నంత నా శత్రుఘ్నుఁ ♦ డర్ధచంద్రశిలీము, ఖములచే బాహువుల్ ♦ గత్తరింప

ఆ॥ ఛిన్నహస్తుఁడగుచు ♦ శిరముచేఁ జంపెదఁ, జూడు చచ్చినా వె ♦ వాఁడుగాచు
ననుచు నెదురువచ్చు ♦ నసురుని తల శిత, కాండమునఁ దరిగె స ♦ కుండలముగ.

క॥ అదిగాంచి యుగ్రదంష్ట్రుఁడు, మదిఁ గినియుచు ముష్టిచేత ♦ మడియించెద నం
చెదురుగ రా రాఘవుఁడొక, ప్రదరంబున నతనిశిరముఁ ♦ బడవైచె ధరన్. ౧౬౬

వ. అంత హతశేషులగు దానవు లనాథులై భయంబున శత్రుఘ్నుంగూర్చి నమస్క
రించి పవనహయంబు సమర్పించి చని రంతట మనోహరంబులగు శూరవీరనాదంబు
లతో వీణానినాదంబులును శంఖారావంబులు నంతటఁ జెలంగె నని తెల్పి వెండియు
శేషుం డిట్లనియె. ౧౬౭

—♦ శత్రుఘ్నుం డారణ్యకమునిని దర్శించుట. ♦—

తే॥ మానవాదహృతంబగు ♦ మఖహయంబు, మానవాదు లొసంగిన ♦ మఱలఁ బడసి
మానవాగ్రుఁడు భరతసం ♦ భవునితోడ, మానవాధిపుఁ డానంద ♦ మగ్నుఁ డయ్యె.

క॥ నెత్తుటఁ జొత్తిల్లిన భటు, లత్తఱిగునఁ గనుపడు జన ♦ కాత్మభవుండున్
దత్తబడలు లవణాంతకు, నత్తఱి గొనియాడి రాహ ♦ వామితమోదున్. ౧౬౯

క॥ చదిసిన విద్యున్మాలి, ప్రమదవార్ధిని దేలి రా య ♦ మర్త్యులు భయముల్
వదలి మదిని, విమలుండై, పొదలెరవి, యమలము లగుచుఁ ♦ బొల్పొందె నదుల్.

స్వాగతము॥ వాతముల్ సురభి ♦ వంతము లౌచున్
జేతముల్ ముదముఁ ♦ జెందఁగ వీచెన్
నేత లెల్లరు న ♦ నిర్ జయలక్ష్మీ
స్వీతులైరి కడు ♦ వెల్గెఁ గకుప్పుల్. ౧౭౧

వ॥ అంతట నఖిలయోధులు రథారూఢులై సన్నద్ధు లగుచు శత్రుఘ్నుం గాంచి
యిట్లనిరి. ౧౭౨

సీ॥ స్వర్గమందుండుట ♦ సంభవింపకపోయె, విబుధుల కెవ్వాని ♦ భీతివలన
నట్టి విద్యున్మాలి ♦ యనుజునితో విధి, బలమున నీచేతఁ ♦ బొలిసె నేడు
విధివశంబున రామ ♦ విభుని యజ్ఞాశ్వంబుఁ బడయఁగంటివి నిరు ♦ పద్రవముగ
దైవబలంబున ♦ ధరణి నంతట జయలక్ష్మిని బొందెదో ♦ లవణమథన

ఆ॥ జరుపఁగూడ దిచట ♦ సమయవిలంబంబు, విడువు మో మహాత్మ ♦ వీతి ననుచు
సకల యోధవరులు ♦ సమయోచితంబుగ, నుడువ బాగటంచు ♦ విడిచె హయము,

వ॥ అంత హయంబును సకల శస్త్రాస్త్ర కోవిదు లగు రాజులు చతురంగంబులతో వెంట రా నుదీచీదిఙ్ముఖంబై చనియె, నో వాత్స్యాయన మునివర్యా! మనోహరంబును బాపరాశిప్రదాహకంబును నైన శత్రుఘ్నచరితం బింక నెఱింగించెద సావధానుండవై వినుమని శేషుం డిట్లనియె. ౧౨౪

క॥ వారువము వెంట రఘుకుల, వీరుఁడు చను చచటి మాని♦విసరంబులకున్
గూరిమి మ్రొక్కుచు రేవా,తీరంబున నుటజ మొకటి ♦ తిన్నఁగఁ గాంచెన్. ౧౨౫

తే॥ అది పలాశపలాశ బ♦ద్ధాభిరామ, మమలతాపసలోకస♦మాశ్రియంబు
శీతకరజాంబు కల్లోల ♦ సిక్తమగుచు, నొప్పుచుండుట కబ్బుర♦మొంది మదిని.

వ॥ మంత్రిం గాంచి యిట్లనియె. ౧౨౭

తే॥ ఓ విచార చతురవర♦యో ప్రధాని, పుణ్యదర్శనమై కడుఁ♦బొల్చునట్టి
యాశ్రమం బే తపస్వికి♦ నాశ్రయంబు, దీని వివరింపుమయ నాకుఁ♦దెలియునటుల.

క॥ అన విని ప్రగ్గడ నృపతిం, గని విశదస్మేరగీః ప్ర♦కలనఁ బెరయుచున్
విన నందరు వినయంబునఁ, దన సౌహృద మెఱుకపడఁగఁ♦ దగనిట్లనియెన్. ౧౨౯

శా॥ నానాశాస్త్రపరాయణుండయి మహా♦నందంబునం జొక్కు నీ
మౌనిశ్రేష్ఠుని దర్శనంబు నొనరిం♦పన్ బంచబంగాళమై
యేనఃపుంజ మడంగుఁ బోయి కని మా♦నీంద్రాంఘ్రి పద్మంబులం
దానం జేసి శిరంబుఁ జెప్పు మన నా♦ద్యంతం బెఱింగించుఁ దాన్. ౧౩౦

సీ॥ అతఁడు శ్రీరామ ప♦దాంభోజ మధుమధు, వ్రతుఁడు శ్రీరామసే♦వారతుండు
వేదవేదార్థైక ♦ వేత్త యత్యుగ్రత, పఃపరిపూర్ణుఁడుఁ ♦ బావనతముఁ
డారణ్యకాభిఖ్యుఁ ♦ డా మునిదర్శన, మొనరించి ధన్యత♦నొందు మనిన
సంతసంబును జెంది ♦ సౌమిత్రి సుమద సు,బాహుపుష్కల ప్రతా♦పాగ్ర్యసుమతి

తే॥ జనకపుత్రులు వెంటరాఁ♦జని తదీయ, పాదములమీఁదఁ బడి మది♦పరమభక్తి
నివ్వటిల మోడ్పుఁ జేతుల♦నిలచియున్న, వారి నర్ఘ్యాదులను దన్పి♦ ఫలము లొసఁగి.

ఉ॥ క్ష్మాపతులార మీర లెట ♦ సంగతులై రిట కేల వచ్చినా
రే పనిమీఁద వేగ వచి♦యింపుఁడనన్ విని మంత్రిపల్కె నో
తాపసవర్య రామవిభు ♦ తమ్ముఁ డితం డతఁ డధ్వరక్రియా
ప్రాపకుఁడై హయంబు విడు♦వన్ జనుదెంచితి మేము దానితోన్. ౧౩౨

వ॥ అనుటయు నారణ్యకుం డిట్లనియె. ౧౩౩

శా॥ ఔరా మానవు లెంత మూఢులో రమా♦ధ్యక్షున్ స్థిరైశ్వర్యదున్
శ్రీరామున్ భజియింప కన్యసురలన్ ♦ సేవించెదర్ సర్వసం

భారంబు ల్గొని యల్పపుణ్యములు నీ♦మ న్క్లేశముల్ నశ్వరం
బై రాణించు పదంబు లిచ్చు క్రతువుల్ ♦ హా సేయుదుర్ బేలలై. ౧౮౪

క॥ స్మరియించు మాత్రమునసే, దురితమహాపర్వతములఁ ♦ ద్రొల్చు మహాత్మున్
నెఱి వదలి యోగసువ్రతా, ధ్వరనీమంబులను గష్ట♦పడెదరు పందల్. ౧౮౫

తే॥ మాయురే చూడు డీ భువి ♦ మనుజతతుల, మతివివంచితమైన మూ♦ఢతను సులభ
సాధ్యమైనట్టి రామభ♦జనముమాని, యాచరింతురు దుర్లభ♦మైన క్రియల. ౧౮౬

ఆ॥ తలఁచినంత ఘోర♦కలుషంబుల నడంచి, ముక్తి నొసగు రామ♦మూర్తి భక్త
నిఖిలదుఁడు సకామ ♦ నిష్కాము లగు యోగి, వరులచే యజింపఁ♦బడునుగాదె.

సీ॥ మున్ను నే నాసాయ♦మును దత్త్వవేత్త వి,జ్ఞులలో నెవండని ♦ తెలియఁగోరి
బహుతీర్థముల కేగి ♦ పలువురఁ బ్రార్థింప, నెఱిగింపఁడయ్యె నా♦కెవఁడు దాని
యపు డదృష్టాతిశ♦యంబున దివినుండి, తీర్థయాత్రల కరు♦దెంచువాని
యోగిసేవిత పాద♦యుగళు దీర్ఘాయువు, నైన లోమశమహా♦మౌనిఁ గాంచి

తే॥ భక్తి వందన మొనరించి ♦ స్వామి దుర్ల,భంబు నద్భుతమగు మాన♦వత్వ మబ్బె
ఘోరసంసార వారిధి ♦ తీరభూమిఁ, జేరుటకు మార్గ మెద్దియో ♦ చెప్పుమయ్య.

క॥ క్రతుదాన హోమజప స,ద్వ్రతముల నెద్దాన ముక్తిఁ ♦ బడయఁగ నగు సం
సృతి వారిధి సంతారకుఁ, డెవఁ డమరులలోన నాకు ♦ నేర్పడఁ జెపుమా. ౧౮౯

తే॥ సర్వశాస్త్రార్థపారగ ♦ సంయమీంద్ర, త్వత్కృపాతిశయంబున ♦ దాని నెఱిఁగి
యీమహాఘోరసంసార♦మేఁ దరింతుఁ, దెల్పవే యని మిగులఁ♦బ్రార్థించుటయును.

వ॥ అంత నా లోమశుండు మద్వాక్యంబులు విని దయాళుం డగుచు నేకాగ్రమనస్కుం
డవై పరమశ్రద్ధతో విను మని యిట్లనియె. ౧౯౧

మ॥ వ్రతముల్ దానము లధ్వర క్రియలుఁ దీ♦ర్థంబుల్ యమంబు ల్స్మృతిన్
గుతలం బందున నెన్నియో కల విఁకన్ ♦ గూర్చు న్సురావాసమున్
క్షతపాపౌఘు మభీప్సితప్రదము సం♦సారాబ్ధి సంతారకం
బతిగుహ్యం బెఱిఁగింతు నింకొకటి నీ♦ వాలింపుమా శ్రద్ధతోన్. ౧౯౨

ఆ॥ నాస్తికునకు శఠున ♦ కశ్రద్ధ గలిగిన, మానవునకు భక్తి♦హీనునకును
నిందకునకు బుద్ధి♦నిల్కడ లేనట్టి, వారలకును జెప్ప♦వలదు సుమ్ము. ౧౯౩

క॥ కామక్రోధ రహితునకు, రాముని భక్తునకు శమవి♦రాజితునకు దుః
ఖామయ నాశన కారక, మై మను నేఁ జెప్పు దాని ♦ ననువుగఁ జెపుమా. ౧౯౪

ఉ॥ రామునికన్నఁ జూడఁ గన♦రా డితరుం డగు దేవుఁ డెందు శ్రీ
రాముని కన్న లేదు వ్రత♦రాజము భూతలమందు జానకీ

రామునికన్న లేదు సుక•రం బగు యోగము భక్తమానసా
రాముని కన్న లేదు ముని•రాయ మఖంబు నిజంబు వింటివే. ౧౯౫

తే॥ సర్వకాముఁడగు రాము • సంస్మరించి, యతనిమంత్రింబు జపియించి•యర్చనలను
జేసి సంపత్సమృద్ధులఁ•జెంది మించి, ఐహికాముష్మికంబుల • నందు జనుఁడు. ౧౯౬

క॥ శ్రీరాముఁడు సంసారో, త్తారం బగు భక్తినిచ్చు • ధ్యాతలకు దయఁ
గోరి జపించిన శ్వపచుఁడు, చేరును దత్పదము, బుధులఁ • జెప్పఁగనేలా. ౧౯౭

తే॥ అఖిలశ్రుతిశాస్త్రముల రహ•స్యంబు నీకు, నెఱుకపఱచితి నిష్ఠాను•సరణి మెలఁగు
మొకడ దేవుఁడు శ్రీరాముఁ•డొకటియే వ్రతము తదర్చనమిదియె త•థ్యంబుసుమ్ము.

వ॥ మఱియు నా రామచంద్రుని పావననామస్మరణం బొకటియే శాస్త్రస్తుతు లని యెఱింగి సర్వవిఘంబుల నతని భజియించితివేని తుచ్ఛం బగు సంసారసాగరంబు నీకు గోష్పదం బగు ననిన శ్రోత్రానందంబుగఁ దద్వాక్యంబు విని మఱల నిట్లంటి.

—• లోమశుం డారణ్యకునకు శ్రీరామమానసపూజావిధానంబుఁ జెల్పుట •—

తే॥ ధ్యాన మెటుసేయవలెను రా•మార్చనంబు, సేయు టెట్లది సర్వజ్ఞ •చెప్పుమయ్య
విని కృతార్థతనొందెద • ననిన లోమ,శుఁడు విచారించి నాతోడ•నుడివెనిట్లు. ౨౦౦

మ॥ ఘనసంసారమహాజ్వరాపహృతియా•క్ష్మాజాధిపుం డెట్లుతు
ష్టిని జెందంగల వాఁడటంచుఁ గద నీ•చేఁ బ్రశ్న చేయంబడెఁ
వినుమా మిక్కిలి సావధానముగ నో • విప్రేంద్ర శ్రీరాము ప
ద్మసజంబు ల్మది నిల్పి తేటపడ స•ర్వం బె నెఱింగించెదఁ. ౨౦౧

సీ॥ శ్రీమదయోధ్యాపు•రీ మధ్యసర్వకా, మప్రదంబై చిత్ర • మంటపములఁ
దనరారు కల్పసా•దపమూలమునఁ దమో, హరణ ప్రవీణశో•భాంచితంబు
మరకతాంబుజ రాగ•వరనీలఘట్టితే, విలసదష్టాపద • పీఠమందు
పురుహూతముఖ సుర•పూజితుండును బూర్ణి,మారజనీశధి•క్కారవక్త్రుఁ

తే॥ డష్టమీచంద్ర సదృశ ఫా•లాంచితుండు, భర్మమకరాభకుండల • భ్రాజితుండు
విద్రుమసమరదనచ్ఛవి• విలసితుండు, సోమకరనిభద్విజరాజి•శోభితుండు. ౨౦౨

వ॥ మఱియు ఋగాదిసకలనిగమ శాస్త్రాలవాలజపాకుసుమసంకాశరసనావిలసితుండును గంబుగ్రీవుండును సింహసమానోన్నత మాంసలస్కంధుండును హీరమయముద్రికా కేయూరకటకాంకితాజానులంబదీర్ఘ బాహుండునులక్ష్మీనివాసశోభితవిశాలవక్షుస్థ లుండును శ్రీవత్సాదివిచిత్రాంకిత మనోహరోదరనాభియుతుండును మణిమయ కాంచీ విశేష శోభాయమాన శుభకటీవిరాజితుండును విమలోరుజాను శోభి తుండును హలకులిశాంకుశ వజ్రపద్మ యవరేఖాంకిత యోగిధ్యేయ కోమలచరణ

విభ్రాజమానుండును నవదూర్వాదళ శ్యామసుందర దేహుండును నగు శ్రీరామచంద్రు నాసీనుం గావించి మనఃకల్పిత చందనాదులచేఁ జలింపని నియమంబునఁ బూజించి తన్నామంబు స్మరించుచుంటి వేని సంసారమహాసాగరంబుఁ దరింతువెద సంశయం బించుకంత వల దైహికాముష్మికంబుల సంవెద వని తెలుప విని నే నిట్లంటి. ౨౦౩

—♦ రామాయణ సంగ్రహము ♦—

తే॥ యోగివర్య మునీంద్ర యిం♦కొకటిఁ దెలియఁ, గోరుచుంటిని దెల్పుఁడు♦గురువులెందు
సేవకుల కఖిలంబును ♦ జెప్పువారు, గాదె మిక్కిలి దాక్షిణ్య ♦ కలితు లగుట. ౨౦౪

ఉ॥ ఎవ్వఁడు రాముఁ డీ వెపుడు ♦ నెవ్వని ధ్యాన మొనర్తు వట్టివాఁ
డెవ్వనియింట మర్త్యుఁడయి ♦ యెందులకై జనియించె నాతఁడే
పెవ్విధి సంచరించె భువి ♦ నెట్టిది వానిచరిత్ర మయ్య నా
కవ్విధమంతఁ దెల్పి మది♦యందలి సంశయమెల్లఁ బాపవే. ౨౦౫

వ॥ అనుటయు. ౨౦౬

తే॥ పరమశోభన మగు నాదు♦వాక్యము విని, చిత్రమగు రఘువరుని చ♦రిత్ర మఖిల
లోకపూజితుఁడైన యా♦లోమశుండు, దెలిపె నిట్టుల విను మని♦ తేటపడఁగ. ౨౦౭

ఆ॥ ఎఱిఁగి లోకతతులు ♦ నిరయమగ్నములౌట, యశము నింప లోక♦మందుఁగోరి
యుద్ధరించుమార్గ ♦ మూహించి యోగీశ్వ, రేశ్వరుండు భార్గ♦వీశ్వరుండు. ౨౦౮

క॥ నాలుగువిధములుగా వస, నాలి జనించెను మరీచి♦మాలికులమునన్
దాలిచె రాముం డందునఁ, బోలఁగ లక్ష్మీకళతుఁ ♦ పూర్ణాంశంబున్. ౨౦౯

క॥ ఆ రాముఁడు సజ్జనహృద, యారాముఁడు సుగుణసంప♦దభిరాముఁడు శ్రీ
మీరన్ లక్ష్మణసఖుఁడై, తేరెన్ సకలాగమముల ♦ ధీకుశలతచేన్. ౨౧౦

ఆ॥ కోపియైన కౌశి♦కునియాజ్ఞ మీఱంగ, లేక దశరథుండుఁ♦గాకపక్ష
ధరులు బాలురైన♦తనయుల నంపె న,ధ్వరముఁగాయ మౌని♦వరునితోడ. ౨౧౧

సీ॥ అంత ధనుర్ధరు ♦ లతిధీరులును దాంతు,లగు రామలక్ష్మణు♦లా మహర్షి
వెంటఁబోవుచు లోక♦కంటకయగు తాట,కసతని యనుమతి ♦ నినజపురికిఁ
బంపి మారీచ సు♦బాహుల నధ్వర,విఘ్నకారులఁ గ్రూర ♦ విశిఖములను
దూలించి జన్నంబుఁ ♦ బాలించి పదతల, స్పర్శచే రాతిని ♦ బడఁతిఁ జేసి
తే॥ గట్టువిల్తునివిల్లు భ♦గ్నంబొనర్చి, తన పదాబ్జవ యేట సీ♦తను నయోని
జాత నాజేండ్లదానిదా♦శరథిపెండ్లి,యాడి కృతకృత్యుఁడై మించె నతఁడు మఱియు,

చ॥ జనకజతోడ నిచ్చటను ♦ సౌఖ్యమహాంబుధిఁ దేలుచుండ హా
యనము లిరాఱు నిండె విభుఁ ♦ డాతనిఁ దా యువరాజ్య పట్టభ
ద్రునిగ నొనర్పఁబూన మది♦రోసి విదేహసుతాధవుండుఁ గా
ననమున కేగఁ గైక తన♦నందనుఁ డీ భువి నేలఁ గోరఁగాఁ. ౨౧౩

ఆ॥ సత్యభంగమునకు ♦ జంకుచు దశరథుఁ, డెట్టుఁ బలుక లేక ♦ నెఱయుచుండు
వెఱిగి రాముఁ డిరువ♦ దేడవ యేట ల,క్ష్మణుఁడు సీత రాగఁ♦జనియె వనికి. ౨౧౪

సీ॥ మూఁణ్ణాళ్ళు జలపాన♦మును జేసి నాల్గవ, దినమున నాకులఁ ♦దిని వసించి
చిత్రకూటంబును ♦ జేరి యైదవదిన,మం దందుఁ గొన్నినా♦ళ్ళధివసించి
యచ్చ టచ్చటఁ గొన్ని♦యబ్దము ల్గడుపుచుఁ, జని పదుమూఁడవ ♦ సమమునందుఁ
బంచవటిని నివ♦సించి శూర్పణఖ ము,క్కుఁ జెవులుఁగోసి నృ♦కుంజరుండు

తే॥ జానకీయుతుఁడై వని ♦ సంచరించు,చుండ రావణుఁ డను రాక్ష♦సుండు రామ
లక్ష్మణులు శాల లేని కా♦లమున వచ్చి, యవనిజ హరింప గమకించు♦నవసరమున.

ఉ॥ ఓ కరుణామహోదధి ర♦ఘూత్తమ రమ్ము సురారి నన్నుఁ గొం
చేకత మేగె నంచును మ♦హీజ యలందుర రావణుండుఁ బే
రాకట సృక్కు శ్యేనము భ♦యంబున వండురు బట్టి కన్వలెఁ
బీక నడల్చి పట్టి విను♦వీథిని బోవ జటాయు వడ్డమై. ౨౧౬

ఆ॥ పోరిపోరి ఖడ్గ♦ధార తెక్కలుఁ దెగి, పడియె నంత మరలఁ ♦ బఙ్క్తి ముఖుఁడు
భూమిజాతఁ గొంచుఁ♦బోయి లంక నశోక,వనమునందు నునిచెఁ♦బ్రమద మెసఁగ.

వ॥ అంతఁ బదియవ మాసంబున మార్గశిరశుద్ధ దశమినాఁడు సీతా వృత్తాంతంబు సంపాతి యంగదాదులకుఁ దెలుప హనుమంతుండు మహేంద్రాద్రినుండి శత యోజన పరిమితం బగు సముద్రం బేకాదశినాఁడు దాఁటి యా రాత్రి సీతా న్వేషణంబు సేయుచు వేకువ సీతాదర్శనం బొనర్చి ద్వాదశియందు శింశుపా వృక్షంబున నుండి యా రాత్రి సీతతో సంభాషించి త్రయోదశి వనభంగము నక్షాదివధయును గావించి చతుర్దశినాఁ డింద్రజిత్ప్రేషితబ్రహ్మాస్త్రబద్ధుఁడై పూర్ణిమయందుఁ బుచ్ఛలగ్నాగ్నిచే లంక న్దహించి మఱల మహేంద్రాద్రిం బ్రవేశించె మఱియు. ౨౧౮

సీ॥ మునివర్య విను సర్వ♦వనచరు ల్మార్గశీ,ర్షాసిత ప్రతిపత్తు♦నందు బయలు
దేరి మధువనంబుఁ ♦ జేరి యా షష్ఠి నా, డది పాడుఁ జేసి మ♦ఱుదినమందు
జానకీవృత్తంబు ♦ సర్వంబుఁ బ్రత్యభి,జ్ఞాన పూర్వంబుగా ♦ నరవిఁ దెలుప
రాముఁ డష్టమ్యుత్త♦రాఫల్గుని తార,నర్కుఁ డంబరమధ్య♦మందు నుండ.

తే॥ నప్పుడు విజయాఖ్యసుముహూర్త ♦ మందుజలధిఁ, దాటి దైత్యునిఁ జంపి నేఁ ♦ దరలువాఁడ
ననుచుఁ బ్రతినయొనర్చుచు ♦ యామ్యదిశను, దరలె సుగ్రీవముఖసఖుల్ ♦ తన్నుఁ గొల్వ.

వ॥ ఇట్లు వెడలి యేడురోజులకు సాగరప్రాంతంబుఁ జేరి యందు సకలసేనల విడియించి పౌష శుక్ల పాడ్యమి మొదలు తదియవఱకు సేనలఁ గాపాడుచుండు నంత.

తే॥ తైషమాసచతుర్థి వి ♦ భీషణుండు, రామచంద్రునిఁ జేరె నా ♦ రాముఁ డబ్ధిఁ
దాటఁ బంచమినాడు మం ♦ త్రిం బొనర్చి, జరిపెఁ బ్రాయోపవేశుఁడై ♦ పరమదీక్ష.

వ॥ ఇట్లు నాల్గుదినంబు లుపవసించి సముద్రదర్శనంబునఁ దద్బంధన క్రమం బెఱింగి దశమి మొదలు త్రయోదశి వరకు సేతుబంధనంబుఁ గావించి చతుర్దశినాడు సువేలాద్రియందు సైన్యంబు నిల్పి పూర్ణిమాది తృతీయాంతము మూఁడహంబులు సకల సైన్యంబులతో సాగరం బుత్తరించి లంక నరికట్టెనంత. ౨౨౩

క॥ తదియతిథి మొదలుగా నెనిమిది దినములు ప్లవగసేన ♦ మిహిరజు నాజ్ఞన్
వదలక పురి నలువంకలఁ, బొదివి విడిసి యుండె నరులు ♦ పొగులఁగ మదిలోన్.

సీ॥ ఋషివర్య పుష్యకృ ♦ ష్ణైకాదశీ దినం, బందున శుకసార ♦ ణాగమనము
సైన్యసంఖ్యానంబు ♦ శార్దూలకృత కపి, సారవర్ణనము నా ♦ బారసితగ
నమవసవరకు మూ ♦ డహములంతన సైన్య, సంఖ్యానమును రణో ♦ త్సాహ మమరఁ
జేసె రావణుఁడంత ♦ జిష్ణుపౌత్రుని దౌత్య, మెనసెను మాఘాద్య ♦ దినము నందు

ఆ॥ జనకజాతవిభుని ♦ శాంబరీమూర్ధాద్యు, లందఁ జూచె నేడ ♦ హంబు లుభయ
సైనికులకు రణము ♦ సంకులంబుగ సాగె, నాగబంధనంబు ♦ నవమిజరిగె. ౨౨౪

క॥ హరిపాశమోక్షణమునకు, హరులు నిరుత్సాహు లగుచు ♦ నడలుచు నుండన్
హరివసి రాముని చెవిలో, గరుడాగమనంబుఁ దెల్పి ♦ కరువలి చనియెన్.

వ॥ ఏకాదశీ ద్వాదశుల ధూమ్రాక్షువధయు, త్రయోదశినా డకంపనుని నిధనంబును, శుక్ల చతుర్దశి మొదలు కృష్ణపాడ్యమి వరకు మూడు రోజులు నీలునితోఁ బోరి ప్రహస్తుండు మడియుటయు, నీ విదియ మొదలు చతుర్థి వఱకు రామునితో సంగరం బొనర్చి రావణుండు పలాయితుఁ డగుటయు, బంచమి మొదలష్టమి వఱకుఁ గుంభకర్ణ బోధనంబును, నతఁడు మూఁడహంబులుఁ గుడిచి నవమి మొదలు చతుర్దశివఱకు నాఱు ఘస్రంబులు రామునితోఁ బోరి పెక్కు వానరుల మ్రింగి చచ్చుటయు నమవస దుఃఖంబువలన రణాభావంబును ఫాల్గుణ శుద్ధ పాడ్యమి మొదలు చతుర్థివఱకు నాల్గురోజు లింద్రజిన్ముఖు లగు నైదుగురు రక్కసులు బోరి జర్ఝరితాంగులై పలాయితు లగుటయుఁ, బంచమి మొదలు సప్తమివఱకు నతికాయుం డాయోధనం బొనర్చి లక్ష్మణునిచేఁ గూలుటయు, నష్టమి మొదలు ద్వాదశివఱకు నైదహంబులు బవరంబుఁ జేసి కుంభనికుంభులు గూలుటయు, మీఁద

మూఁడుదినంబులకు మకరాక్షుండు సమయుటయు, ఫాల్గుణ కృష్ణవిదియ యందింద్ర జిద్విజయంబును, దదియ మొదలు సప్తమివఱకు నోషధ్యానయనవ్యగ్రతచే యుద్ధశూన్యంబునుం జరిగె. మఱియుఁ బ్రఖ్యాతబల పౌరుషుం డగు నింద్రజిత్తు త్రయోదశివఱకుఁ బోరి లక్ష్మణునిచే మృతి నొందుటయుఁ,జతుర్దశినాఁడు రావణుండు హోమదీక్షనందుటయు,నమావాస్యనాఁడు యుద్ధంబునకు వెడలుటయు, చైత్రశుద్ధ పాడ్యమి మొదలు పంచమివఱ కైదు దినములు రావణుండు రణంబొనర్చుచుండఁ బ్రసిద్ధు లగు ననేక రక్కసులు బొలియుటయు షష్ఠి మొద లష్టమివఱకు దురం బొనర్చి మహాపార్శ్వుఁడు మడియుటయుఁ, జైత్రశుక్ల నవమినాఁడు రావణ ప్రేరితశక్తిచే లక్ష్మణుండు మూర్ఛ నొందుటయుఁ గోపావిష్టుం డగు రాఘవునిచే రావణుండు పలాయితుం డగుటయు లక్ష్మణునికై హనుమంతుండు ద్రోణాద్రిం దెచ్చుటయు దశమినాఁడు పగలు రణవిరామంబును, రాత్రి యుద్ధంబున బహురాక్షస మరణంబును నేకాదశినాఁ డింద్రప్రేరితుండై మాతలి రథంబుఁ దెచ్చి శ్రీరామునకు సమర్పించుటయు, ద్వాదశి మొదలు కృష్ణచతుర్దశి వఱకుఁ బదునెనిమిది దినంబులు రాముండు గోపావిష్టుండై రావణునితో దురం బొనర్చి బ్రహ్మాస్త్రంబున నతనిఁ గూల్చుటయు, విజయప్రాప్తియుం గలిగె నిట్లు మాఘశుద్ధ ద్వితీయ మొదలు చైత్ర కృష్ణచతుర్దశివఱకు నెనుబదియేడు దినంబులతో రణంబు ముగిసె నిందు డెబ్బదిరెండహంబులు యుద్ధంబు జరిగెఁ బదియేనుదినంబులు సంగ్రామంబులేని యూఱట రోజులుగా నెఱుంగుము. మఱియు వినుము.

సీ॥ అమవస నా రావ♦ణాదుల కగ్నిసం, స్కారముల్ విధ్యుక్త♦సరణి జరిగె
మాధవమాసాది♦మదినంబునను రాముఁ,డాయోధనస్థలు ♦ లంద యుండె
నయ్యె లంకారాజ్య ♦ మం దభిషిక్తుఁడు, విదియయందునను వి♦భీషణుండు
తదియరోజునను సీ♦తాశుద్ధియును నాక,వాసులచే వర♦ప్రాప్తిఁ గలిగె
తే॥ నిట్లు చిరకాలమునకు లం♦కేశుఁ దునిమి, నిరపరాధను బుణ్యను ♦ నిఖిలలోక
వంద్య దుఃఖిత యగు సీతఁ ♦ బడసి రాముఁ, డా చతుర్థిని బుష్పకం బధివసించె.

క॥ పరమ ప్రీతిని సీతకు, జరిగినకథ నుడువు చాక♦సంబునఁ జనివ
త్సరములుఁ బదునాలుగు చను, మరుసటి పంచమిని జేరె♦ మఱల మునీంద్రా. ౨౨౯

క॥ ఆదినము భరద్వాజుని, యాదరమును బడసియుండి ♦ యనుజుని భరతున్
సాదరముగఁ గని షష్ఠిని, మోదమున నయోధ్యఁ జేరెఁ ♦ బురజను లలరన్. ౨౩౦

తే॥ వసుమతీదేవ విను జటా♦వల్కలాభి, రాముఁడయ్యును నవి మాని ♦ రాజసమున
జనకసుత తోడ నా సప్త♦మిని దశరథ, రాముఁ డరిదిగఁ బట్టాభి♦రాముఁడయ్యె.

క॥ పదునాలుగు నెలలును బైఁ, బదిదినములు పంక్తిముఖుని ♦ భవనమునందున్
ముదమరి గడపెను మైథిలి, పదునాల్గు యుగంబులట్లు ♦ పతివిరహితయై. ౨౩౨

క॥ నలువది రెండవయేటన్, దలకొనియెన్ రాజ్యభరముఁ ♦ దాల్పఁగ రాముం
డలనాటికి నాగటిచాల్, పొలతికి ముప్పదులమీద ♦ మూడేండ్లు సుమా. ౨౩౩

చ॥ అనుజులతోడ రాముఁడు న♦యంబున రాజ్యము సేయుచో నగ
స్త్యుని నుడి నశ్వమేధమును ♦ జొప్పడ సేయఁ దదశ్వ మాశ్రమ
మ్మునకును వచ్చు యోధులు ప్ర♦మోదముతోఁ జనుదెంతు రీ గృహం
బునకుఁ దదీయ సత్కథను, బోలఁగఁ దెల్పెదవయ్య వారితోన్. ౨౩౪

తే॥ వారితోడ నయోధ్యను ♦ జేరఁగలవు, చేరి కని రాము మదిలోనఁ ♦ జేర్పఁ గలవు
చేర్చి తరియింతు వపుడ సం♦సృతి మహాబ్ధి,నంచు లోమశమౌని నా♦కానతిచ్చె.

వ॥ మఱియు, ౨౩౬

తే॥ అడుగఁ దగినది నీకిఁ కే♦మైనఁ గలదె,యన భవత్కృప నద్భుతం♦బైన రామ
చరితమంతయుఁ దెలిసె ద♦చ్చరణసార,సముల సేవింతు నీ ప్రసా♦దమునఁ జేసి.

మ॥ అని నే మ్రొక్కఁగ సంతసించి చనె రా ♦ మానుగ్రహ ప్రాప్తిచే
తను దత్పాద సపర్యఁజేసి కడునే ♦ ధన్యత్వము న్గంటి నా
యన పాదంబు లనారతంబు మదిలో ♦ ధ్యానింపఁగాఁ గంటి నా
తని చారిత్రముఁ బాడఁగంటిని యథా♦ర్థం బింతయు న్గంటి నేన్. ౨౩౭

క॥ పరులను నాకెందరినో, పరమపవిత్రులుగఁ జేయు ♦ భాగ్య మొదవె నీ
వరగానంబున ముని నుడి, స్మరియించి తదీక్ష నెపుడు ♦ సంతసపడెదన్. ౨౩౮

సీ॥ రామచంద్రుని పాద ♦ రాజీవములఁ జూడ, నిచ్ఛకల్గుటను నే♦నీ ధరిత్రి
ధన్యుఁడ విప్రమూ♦ర్ధన్యుఁడఁ గృతకృత్యుఁ,డను సభాగ్యుఁడను భా♦వనుఁడనైతి
గాన సంసారసా♦గర తితీర్షులకెల్ల, విధముల సేవ్యుఁడీ ♦ విశ్వమందు
వందనీయుఁడు రామ♦భద్రుఁ డొక్కఁడసుండు, మీరలెందుకు వచ్చి♦నారు తురగ

తే॥ మేధ మొనరించునట్టి యా♦మేటి యెవ్వఁ,డట్టి ధర్మస్వరూపుని ♦ యమలచరిత
మంతయును దెల్పి పొందుమహా♦యంబు వెంట, నెద స్మరింపుడు రాముని♦పదము లెపుడు.

క॥ అను మునితిలకుని నుడువులు, విని శత్రుఘ్నాదు లపుడు ♦ విస్మితులగుచున్
మనమున రఘువీరుని పద,వనజముల స్మరింపు చనిరి ♦ బాడబవరుతోన్. ౨౪౧

— ♦ ఆరణ్యక ముని విష్ణులోకంబున కేగుట ♦ —

ఆ॥ తపసిరాయ నీదు ♦ దర్శనంబున నే ప,విత్రితులము రామ♦విభుకథా సు
ధారసంబు నీవు ♦ ద్రావఁగాఁ జేయఁ బ,విత్రితముల మింక ♦ విమలచరిత. ౨౪౨

సీ॥ సర్వంబు బ్రహ్మర్షి♦సత్తమ విను మమ్ముఁ, దెలుపుమన్నది మీకుఁ ♦ దెలుపువార
మఖిల సంభారంబు ♦ లలవరించి యగస్త్యు, వాక్యంబున సవంబు ♦ బ్రహ్మహత్య

పోవుటకై సేయఁ♦బూనె శ్రీరాముఁడు, హయముతో మేము మీ♦యాశ్రమంబుఁ
జేరితి మను మనో♦హారియు సురసాయ,నాభ మా నుడి విని ♦ యమివరుండు

ఆ॥ సంతసించి రామ♦చంద్రుని పాదార,విందములను జూచు ♦ విధము దొరికె
నిట్టి నన్నుఁగనుట ♦ నెంతయు నా తల్లి, ధన్యయయ్యె ధన్య♦తముఁడనైతి. ౨౮౩

క॥ ఇప్పుడు నిష్కంటకమై, యెప్పుడు రాజ్యంబుఁ గలిగె ♦ నోదవెను విత్తం
బిప్పుడు ముద మొందిరి సుర, లిప్పుడు హుతవహుఁడు దృప్తి ♦ నెంతయుఁ జెందెన్.

తే॥ ఎప్పుడే రామచంద్రుని♦హృదయమందు,ధ్యానమొనరింపుచుంటినో♦యట్టిప్రభు వ
యారె మన్నేత్రగోచరుం ♦డహహ కాఁగ, లందు నావంటి సుకృతిక♦లండె భువిని.

ఆ॥ కాంచి నాదు భక్తిఁ ♦గరము సంతోషించి, నన్నుఁ గౌఁగలించి ♦ నాదు కుశల
మడుగు రామవిభు ప♦దార్చనారతుఁడౌ ప్రి,భంజనాత్మజునకు ♦ భద్ర మగునె.

క॥ అను మాటలు హనుమంతుఁడు, విని మునిపదయుగళి వ్రాలి♦ వినయముతో నేన్
హనుమంతుఁడఁ గల నంతిక,మున భక్తపదార్చకుఁడను ♦ బుధసేవకుఁడన్.

ఆ॥ పవనసూతి యిట్లు ♦ పలుకుచునుండఁగ, మోదభరితుఁడగుచు♦మునివరుండు
పరమరామభక్తిఁ♦ బరవశుఁ డగు వాయు, తనయుఁగౌఁగలించు♦కొనియెఁ బ్రేమ.

ఆ॥ ఏమ నందు వారు ♦ ప్రేమ వినిర్భిన్న, లిరువురును మహామృ♦తరససిక్త
లుభయు లైరి యొక్క ♦ మొగిని వార్ స్థగితులు, చిత్రలిఖితు లట్లు♦చిత్రమేమొ.

వ॥ ఇట్లుండి కొంతవడికిఁ దెలిసి సుఖోపవిష్టులై చిత్రకథలచేఁ గొంత ప్రొద్దుఁ బుచ్చు
చుండు నంత హనుమంతుండు శ్రీరామపాదారవిందధ్యానపరవశుం డగు
నారణ్యకమునిం గాంచి యి ట్లనియె. ౨౯౦

క॥ చలదభియాతుఁడు దశరథ, కులదీపాంకుర మితండు ♦ గూరిమి తమ్ముం
డల ఖరవైరికి నీపద,ములకును శత్రుఘ్నుఁడిదిగో ♦ మ్రొక్కెడుఁ గంటే. ౨౯౧

తే॥ అఖిలలోక భయంకరుఁ♦డైన లవణ, దనుజుఁ బరిమార్చి తపసులఁ♦దన్పె నితఁడు
సమరమున వీరులజయించి♦చాలయశముఁ, గనినపుష్కలుఁడితఁడువం♦దన మొనర్చె

సీ॥ బహుగుణాఢ్యుఁడుమహా♦బలుఁడు రాఘవునకు,ప్రాణప్రియుఁడితండు♦రాముమంత్రి
సకలధర్మవిదుండు ♦ సర్వజ్ఞుఁడైనట్టి, సుమతిగా మది నెఱుం♦గుము మునీంద్ర
అరివంశవిపినదా♦వానలుఁడును రామ, పాదాంబుజాతష♦ట్పదుఁడు నీదు
పాదపద్మంబులఁ♦బడె సుబాహుఁడు మహా, యశుఁడుదారుఁడితండు♦యమివరేణ్య

తే॥ ఇతఁడు సుమదుండు వింటె మ♦హేశ్వరీ ప్రి,సాదలబ్ధుఁడు ఘోర సం♦సారవార్ధి
తరణుఁడౌ రాము సేవింపఁ♦దరలె నిదిగొ, సత్యవంతుఁడు రిపులక♦సాధ్యుఁడితఁడు

క॥ పావనతురగముఁ బట్టియు, సేవకుచేఁ దెలిసివచ్చి ♦ శీఘ్రమె రాజ్య,
శ్రీవిభవంబుల నర్పణఁ, గావించెను మొన్న నిన్నఁ ♦ గని కేలోడ్చెన్. ౨౫౪

క॥ అన విని మారుతి నాలిం,గన మొనరిచి యాదరమునఁ ♦ గమ్రఫలాదుల్
గొనివచ్చి యిచ్చి స్వాగత,ము నొసంగి తపస్వి మునిఁగె ♦ మోదాంబుధిలోన్.

వ॥ అప్పుడు, ౨౫౬

మ॥ అరుసంబొప్పఁ దదాశ్రమంబున సమా♦త్యాదుల్ నివాసంబుఁ జే
సి రహిన్ సర్మదఁ గల్యకృత్యములు వా♦సిన్ జేసి హృద్వీథిఁ ద
చ్చరితంబున్ గొనియాడుచుండుతరి నా ♦ శత్రుఘ్నుఁ డారణ్యకున్
నరయానంబునఁ బంపె నొంటరులు వెం♦టనాగ్ర సాకేతమున్. ౨౫౭

ఆ॥ భానువంశభూమి♦పత్యుషితం బగు, నా యయోధ్య దూర ♦ మందుఁ గాంచి
దాశరథిని జూచు ♦ తమకంబునను వే ప,దాతియగుచుఁ బోయెఁ ♦ దాపసుండు.

వ॥ ఇట్లు చని సకలసుజనశోభితంబును నతిరమణీయంబును నగు నయోధ్యం బ్రవే
శించి నే నిన్ని దినంబులకు మా శ్రీరామచంద్రుని పదారవిందంబులఁ జూడఁ
గంటి, మంటి, నావంటి పుణ్యుం డీ పంటవెలందియం దెందైనన్ గలండే యని
యుబ్బి తబ్బిబ్బై చనిచని ముందు, ౨౫౯

సీ. సరయూనదీతీర ♦ వర మంటపంబునఁ, గృష్ణాజినమున వ ♦ సించువానిఁ
గటి మృగశృంగంబుఁ ♦ గలవాని మృదులదూ, ర్వాదళ శ్యామగా♦త్రంబువానిఁ
బుండరీకచ్ఛవిఁ ♦ బొల్చు లోచనములు, కలవాని దీక్షచే ♦ మెలఁగువాని
వ్యాసాది మునిబృంద ♦ పరివృతుం డగువాని, వీరసేవితుఁ డౌచు ♦ వెలయువాని
తే॥ భరతలక్ష్మణులకు మధ్యఁ ♦ బరగువాని, నీప్సితార్థంబు లెల్లర ♦ కిచ్చువానిఁ
బలుకు పలుకున కమృతంబు♦లొలుకువాని, రామభద్రునిఁ జూచె నా♦రణ్యకుండు.

తే॥ చూచితలయూచిరోమాంచ♦శోభితాంగుఁ, డగుచు నేటికిబలెమదీ♦యాంబకములు
సఫలతను బొందె శాస్త్ర సం♦జ్ఞాతృతయును, సార్థకత్వంబునొందెని♦స్సంశయముగ.

క॥ శత్రుఘ్నుఁడు నన్నంపి ప, విత్రునిగాఁ జేసె నట్టి ♦ విమలుఁడుఁ గలఁడే
ధాత్రిని నైతిని మప్య♦ద్గాత్రుఁడ శ్రీరామపాద♦దర్శన గరిమన్. ౨౬౧

క॥ ధర మత్సముఁ డెకఁ గలఁడే, పరుల కగమ్యము విచార♦పరు లగు యోగీ
శ్వరులకు దూరం బగు రఘు, వరుని సమీపంబు నాకుఁ ♦ బరగ లభించెన్. ౨౬౩

క॥ ఇనవంశజు చరణము లొ, య్యన మద్దృగ్గోచరంబు ♦ లగునట్టులఁ జే
తు నటంచు బొంగి నుడువుచు, మునికులతిలకుండు రామ♦మూర్తినిఁ గాంచెన్

వ॥ అంత. ౨౬౫

తే॥ స్వీయ తేజంబుచేఁ బ్రకా♦శించు భూమి, సురవరేణ్యుఁదపోమూ_ర్తి♦ధరుని గాంచి
రామచంద్రుఁడు భ_క్తిసం♦భ్రమము లెదను, బొదల దిగ్గునలేచి వే♦పోయియపుడు

మ॥ పరమాహ్లాదము గల్గె నా మదికి నో ♦ బ్రహ్మణ్యదేవా సమా
దరభావంబున మీరు వచ్చుటఁబవి♦త్రం బయ్యె నా గాత్ర మీ
హరిమేధంబు ఫలించెనం చెరగెఁ బా♦దాబ్జంబులన్ దేవక
ర్బుర మౌళిస్థమణి ప్రదీపిత పదాంభోజద్వయుం డాయ్యనన్. ౨౬౯

ఆ॥ ప్రణతుఁడై పదాలఁ ♦ బడియున్నరాము భు, జాంతరంబు పట్టి ♦ యవనిదేవుఁ
డెట్టకేల కతని ♦ నెత్తుచుఁ దాఁగుచ్చి, కౌఁగిలించుకొనియెఁ♦ గడుముదమున.

ఉ॥ ఆ మునినాథుఁబట్టి వినయంబునఁ గర్బురరత్న సుప్రభా
శ్రీమహితాసనంబునను ♦ జేర్చి నీటను దత్పదంబులన్
రామవిభుండుఁ గడ్గి యను♦రాగముతోఁ దలదాల్చెఁ దీర్థ మే
నీ మహనైతిఁ బావనుఁడ ♦ నెల్లర తోడ నటంచుఁ బల్కుచున్. ౨౭౦

తే॥ చందన మలంది క్షీరముల్ ♦ చాల నిచ్చు, ధేనువు నొసంగి యా దేవ♦దేవసేవి
తాంఘ్రిఁడిట్లని పలికెన♦య్యా! మదీయ, వాజిమేధంబు సంపూ_ర్తి♦వడయఁగలదు.

ఉ॥ ఇప్పుడు బ్రహ్మహత్యఁ జని♦యించిన పాప మడంగు నంతయున్
దప్పక నశ్వమేధ మిఁకఁ♦ ద్వచ్చరణంబునఁ బూతమై చనున్
జెప్పెడిదేమి ధన్యతను ♦ జెందితి నే నను రామునిన్ స్మితం
బొప్ప ముఖంబునందు మధు♦రో_క్తి వచించె మునీంద్రుఁ డిట్టులన్. ౨౭౧

ఆ॥ పరమ సాత్త్వికుఁడవు ♦ బ్రహ్మణ్యుఁడవు నీదు, వంటి నృపతి యిట్లు♦పలుకుటరుదె
వేదవే_త్త లైన♦ విప్రులు నీ మూర్తు, లనుట నిజము భూత♦లాధినాథ. ౨౭౨

చ॥ మనుకులదీప నీ వెపుడు ♦ మంగళ దాయకమై తనర్చు బ్రా
హ్మణ యజనాదికంబు నన♦యం బొనరింపుచు నుంటివో మహిన్
జనపతు లష్ట పూజలను ♦ సల్పఁగలా ద్విజహత్య పోవఁగా
ననెదు సవం బొనర్చుటలు ♦ హాస్యముగా నది తోచె నా మదిన్. ౨౭౩

తే॥ శాస్త్రములలోన నొకటియుఁ♦జదువనట్టి, శుంఠ నీ నామమును మన♦శ్శుద్ధి నుడువఁ
గల్గినంతనె తరియించి♦కలుష జలధిఁ, బడయు మునులకు గమ్యమౌ♦పరమపదము.

క. దురితహారంబగు శ్రీ రఘు, వరు నామము నెంతవఱకుఁ ♦ బఠియింపఁడో భూ
సురహత్యాసమదురితము, లరచుచుఁ దామంత వరకు♦ నచ్చట నుండున్. ౨౭౪

తే॥ కలుషగజములు నీ నామ♦గర్జనంబు, విని గతేమి నివాసంబు♦మనకిఁ కెక్క
డని పలాయనమొనరించు ♦ నధిక భీతి, సకల వేదేతిహాసాల ♦ సార మిదియ.

తే॥ తలఁచినంతనె కలుషముల్ ♦ దొలఁగు నిన్ను, గనినయంతనె పుణ్యముల్ ♦ గల్గు కథలు
వినిన యంతనె యపుడు ప♦ విత్రుఁడగును, బ్రహ్మహత్యాఘ మెటునీకు ♦ వచ్చు రామ.

పంచపది

తే॥ మధురమైనట్టి రామనా♦మంబు వాక్కు
చేతఁ దానెంతవఱకు వ♦చింప లేఁడొ
యంతవరకుండుఁ బాపుల ♦ కఘభయంబు
త్రిపథగాతీరమున నున్న ♦ ఋషుల ముఖము
వలన నిది వింటి మున్ను నే ♦ ద్వాపరయుగమున. ౨౭౮

చం॥ ఇలఁగలవారిలోన నిపు ♦ డెంతయు ధన్యుడఁ నైతి రామ నిన్
సులభముఁగాఁగ నా కనులఁ ♦ జూచితి సంసృతి భీతివాసె నం
చలఘుఁడు మౌని పల్క విని♦యచ్చటి తాపసులప్డు సాధువా
క్కులను వచింపు చొక్కమెుగిఁ ♦ గూరిమితోఁ గొనియాడి రమ్మునిన్. ౨౭౯

క॥ అత్యాదరమున ద్విజ విను, మత్యాశ్చర్యంబు జరిగె ♦ నటఁ గౌసల్యా
పత్యముఁగని యారణ్యకుఁ, డత్యానందంబు దోప ♦ ననె మౌనులతోన్. ౨౮౦

ఆ॥ మౌనివర్యులార ♦ మానసహర మగు, మద్వచస్సు వినుఁడు ♦ మాదృశుండు
భాగ్యవంతుఁ డెవఁడు♦వసుధఁగలం డిప్డు, పుట్టలేదు ముందుఁ♦బుట్ట బోడు. ౨౮౧

సీ॥ ఏరఘువరుపద♦సారసస్థపరాగ, మామ్నాయమృగ్యమై ♦ యలరునెపుడు
నే రాముఁ డమరన♦రేంద్రాదిమకుట ర,త్నప్రభాపూరమా♦ద్యత్పదుండొ
యా రామచంద్రుఁ డ♦త్యంతహర్షంబున, నతుఁడౌచు నాకు స్వా♦గత మొసంగె
నాపాదసలిలపా♦నముఁ జేసి నేఁ బవి, త్రతను జెందితి నంచు♦దలఁచినాఁ డ

తే॥ టంచుఁబరవశుఁడై పల్క ♦ నంతలోన, బ్రహ్మరంధ్రంబు వగిలి వి♦వరమునుండి
వెలుగు వెలువడి రాముని♦గలసెనపుడు, మునికులోత్తము యత డెంత♦పుణ్యుడొక్కొ.

క॥ సరయూతీరమున మనో, హరమగు మంటపమునందు ♦ నఖిలజనంబుల్
పరికింపుచుండ మౌనీ,శ్వరుఁ డొందె నగమ్య మైన ♦ సాయుజ్యంబున్. ౨౮౩

మ॥ జను లీ చిత్రముఁ గాంచుచుండ దివి నో♦జన్ మ్రోసె వీణాధ్వనుల్
ఘనతూర్యధ్వను లొప్పెఁ బెల్లు గురిసెన్ ♦ గల్పప్రసూనంబు లీ
ముని ధన్యాత్ముఁడుఁ జూచుచుండ రఘురా♦మున్ జెందె నంచందరా
మునినాథుల్ గొనియాడుచుండిరి మదిన్ ♦ మోదంబు సంధిల్లగన్. ౨౮౪

క॥ విని యీ చరితము వాత్స్య, యనముని భోగీంద్రుతోడ ♦ హర్షాత్ముండై
యనె నిట్టుల కౌసల్యా, తనయకథాశ్రవణగాఢ ♦ తత్పరమతియై. ౨౮౫

చ॥ జనకసుతామనోహరుని ♦ సచ్చరితామృత మెంత ద్రావినన్
దనివి జనింప దించుక పృ♦దాకుకులేశ్వర నా మనంబునన్
గనుచు రఘూద్వహుం డ్విడచె ♦ గాత్రి మయూరె తగ్రియీవిదగుగ్ని డౌ
మునివరుఁడప్డు చిత్రముగ ♦ మోక్షమునుం గన నెంత ధన్యుఁడో. ౨౮౬

ఆ॥ ఎచటికేగెఁ దురగ ♦ మెచ్చట నెట్లెట్లు, మెలఁగె నెచ్చటెట్లు ♦ వెలిగె రామ
చంద్రయశము నాకు ♦ సర్వంబు నెరిగింపు, మఖిల ధర్మవిదుఁడ ♦ వగుదు వీవు.

వ॥ అనుటయుఁ బ్రహృష్టాంతరంగుండై ఫణీశ్వరుండు దత్సద్గుణకథోదయంబగు రామ
చరితంబు సర్వంబుఁ జెప్పం దొడంగె నెట్లనిన, ౨౮౭

ఆ॥ బాగుబాగు మంచి ♦ ప్రశ్నఁ జేసితి రామ, విభుని గుణములెంత ♦ వినిన నింక
వినని వాఁడువోలె ♦ వినఁగోరుచుండును, విసువుపుట్ట దెట్టి ♦ వెఱ్ఱికైన. ౨౮౯

సీ॥ సైనికవరులతో ♦ సవనాశ్వరాజంబు, పోవుచు మునిబృంద ♦ సేవితములు
హృదయరంజకములౌ ♦ రేవాసరిత్తీర, భూములఁ దిరుగుచుఁ ♦ బోయి పోయి
ఆ ధునీమధ్య న♦గాధజలంబున, మునిగిన శూరులు ♦ కని మహాద్భు
తము నొంది పడయు మా ♦ ర్గ మదే దెవం డీ జ, లంబులో దిగి తేగ♦లండు దీని

తే॥ అని సముద్విగ్నమానసు ♦ లగుచు వార, లంద రాలోచనము సేయు ♦ నంతలోన
వీరశతములతో రఘు♦వీరుఁ డచటి,కరిగి హయరక్షకులఁ గాంచి ♦ యనియె నిట్లు.

ఉ॥ అందరు గుంపులై యిట♦భయంపడు చేదియొ పల్కుచున్న వా
రెందరిగెన్ రఘుక్షితిత♦లేశ్వరు కర్బురపత్రిపోల్లన
త్సుందరసప్తి తోయమునఁ ♦ జొచ్చి మునింగెనొ మానికొంచు వే
యెందులకైనఁ బోయెనొ వ♦చింపుడు తత్క్షణమే యుదంతమున్. ౨౯౧

క. అని శత్రుఘ్నుఁడు పలుక౯, విని వీరులు నుడివి రిట్లు ♦ వినయముదోపన్
మన వీతి మునిగె నీ నది, వినుము ముహూర్తంబు గడచె ♦ వెలువడ దింకన్.

తే॥ వచ్చెదము మేము మీతోడ ♦ వసుమతీశ, వేగఁ జనితెందు మీర లా ♦ వీతినసుచు
నంబుసంతరణోద్యతు ♦ లైన వారిఁ, గాంచి దుఃఖించి మంత్రిని ♦ గాంచి యనియె.

మ॥ వినుమో మంత్రి యెవం డగాధజల మ♦న్వేషింప దక్షుండు సా
వనవాహం బెటు లభ్యమౌ నెవఁడు వా ♦ ర్యం బే యుపాయంబునన్
గను యజ్ఞంబు సమాప్తి నెట్లు గను వీఁ♦కన్ నాకు సర్వంబు నో
యనఘా తెల్పుము సేయఁగాఁ దగిన కా♦ర్యంబు న్వచింపం దగున్. ౨౯౪

చ॥ అన విని మంత్రి పల్కె సమ♦యానుగుణంబుగ హర్ష మొంద నో
మనుకులదీప వింటె జల♦మధ్యమునుండి రసాతలంబుఁ జే

ర నతులితాత్మశక్తి యలరా♦ర్మిన భారతికిన్ సమీరనం
దనునకు నీకుఁగావున జ♦నందగు ముప్వురు మీరు సప్తికై. ౨౯౫

క. మనరాముని హయమేధం, బనువగు మీ ముపురివలన ♦ నను మంత్రి సుడుల్
విని వెంటనె శత్రుఘ్నుఁడు,హనుమత్పుష్కలురులతో మ♦హానది మునిగెన్. ౨౯౬

ఆ॥ మునిగినంతలోన ♦ ముందరఁగనె నసే, కోపవనవిరాజి♦తోర్వి యగుచు
మెరయుపురముఁగనియె♦వరమణి స్తంభంబు, నందుబద్ధమగు హ♦యంబుఁగనియె.

ఉ. చూచె మఱిన్ గడానిపనిఁ ♦ జొక్కటమా మగరాలమేడలోఁ
బూచిన తంగెడట్ల వర♦భూషణకాంతుల నొప్పు దానినల్
దాచును బోలు కలు జడ♦దానిజొకాటపు కత్తెలిమ్ముగన్
వీచఁగ నుండుదాని బల♦భిన్మణిశయ్యఁ బరున్న బిత్తరిన్. ౨౯౮

వ॥ ఆ సమయంబున. ౨౯౯

తే॥ రాణి గన్గొని కొందరు♦రామ లిట్టు, లనిరి యమ్మరొయతి సూక్ష్మ♦తనులుముపురు
మాంసపుష్ట కళేబరుల్♦మనుజులిపుడు,చేటుమూడెను గాఁబోలు♦చేరి రిటకు. 300

తే॥ చేకురెను మంచి మాంసంబు ♦ నీకుఁదినఁగ, వీరినెత్తురు నీకు ల♦భించెఁదాగ్రవ
ననెడు చేటుల నుడువుల♦కతివనవ్వెఁ, దనదుముఖమున బొమలున♦ర్తనము సలుప

సీ॥ అంతలో శౌర్య వీ♦ర్యసమన్వితులు శిర,స్త్రాణసంశోభి మ♦స్తకులు సకల
సన్నాహసహితు లీ ♦ శత్రుఘ్నముఖులు రా, నిదియేమివింత వీ♦రెటుల నిటకు
రాఁగల్గిరని యెల♦నాగలు తమలోన ♦ నొకరితో నొకరు చె♦ప్పికొనుచుండ
విని వారి విభవము ♦ ల్గని మదియబ్బుర, పాటొందుచును బోయి ♦ పాదములకు

తే॥ మ్రొక్కి స్వకిరీట మాణిక్య♦రుచిరసత్వ, దాంబుజను జేయఁగా రాణి♦యనియెనిట్టు
లెవరయా మీ ర్ధనుర్ధరు ♦ లెట్టులిటకు, వచ్చినారంతయును భయం♦పడక చెపుడి.

క॥ సురవరులైనను మత్పురిఁ జొరలేరెటొ వచ్చిరా యు♦సురులుండంగన్
మఱిలరు వచింపుడీ చా, మరశోభిత తురగ మే క్షు♦మానాథునిదో॥ 303

తే॥ స్వర్ణపట్టం బొకటి దీని♦ఫాలమందుఁ, గ్రాలు నను నట్టి నాయకు♦రాలి మోహ
నాక్షరాన్విత వాక్కుల♦కాంజనేయుఁ,డనియె నిట్టుల నిర్భయుం♦డగుచు నగుచు.

తే॥ సకల దేవశిఖామణి ♦ సకలలోక, భూషణుఁడు సర్వలోక సం♦పూజ్యుఁ డెవ్వఁ
డా మహాధ్వరకర్త శ్రీ♦రామ విభుని,కింకరుల మంచుఁ దెలియుమో♦పంకజాక్షి.

చ॥ అఖ కిసుమంత లేక సవ♦నాశ్వముఁ గట్టితి రేల సర్వ వి
ద్యలఁ బరిపూర్తిఁ గంటె మరు♦దారగ మే మఖలాస్త్ర శస్త్రవి

ద్యలఁ గడ తేరినా మిపుడ♦తత్ప్రతిరోధకుఁ బట్టికొట్టి మీ
రలు కనుచుండఁ గొందుము తు♦రంగముఁ జూడు బలాత్కరంబుగన్. ౩౦౬

వ॥ ఇట్లను ప్లవంగోత్తముని వచనంబులు విని వివరస్థయు వాక్యరచనావిశారదయు
నగు నయ్యింతుల మిన్న యిట్లనియె. ౩౦౭

చ॥ పదివేలేడులు మంచిపట్టుఁదలతో♦ బల్వాడి వాలమ్ములన్
గదనంబుం బొనరించి నేఁ గొనిన యీ ♦ గంధర్వ మీ ధాత్రిలోఁ
గదలింపన్ గలవాఁడెవండు హరి నే ♦ గైకొందునే రామ స
త్పద సేవాపరురాలఁ గింకరిని ద♦ద్రాజాధిరాణ్మౌళికిన్. ౩౦౮

మత్తకోకిల॥ యజ్ఞవాహముఁ బట్టి నేడు మ♦హాపరాధ మొనర్చితే
నజ్ఞురాల క్షమింపుఁడీ తెలి♦యంగ నైతిని నాకు స
ర్వజ్ఞుఁ డార్తజనావనుం డగు ♦ రాఘవుండు శరణ్యుఁడో
ప్రాజ్ఞులార భరించినా ర్గద ♦ బన్నముల్ దురగార్థమై. ౩౦౯

పంచచామరము॥ ధరాసుతాధవుండు నాడు ♦ తప్పులన్ క్షమించి యా
దరంబునన్ గనన్ సుపర్వ ♦ దైత్యు లెవ్వరేని పొం
దరాని మేల్వరంబు నిచ్చె♦దన్ బిరాన సత్తముల్
వరింపుఁ డయ్యలార వ్రీడ♦బాసి సంతసంబునన్. ౩౧౦

వ॥ అనిన హనుమంతుం డిట్లనియె. ౩౧౧

క॥ శ్రీ రఘువరుకృపచే నో, సారసముఖి మాకుఁ గలదు♦సర్వంబైనన్
వరమొక్కటిఁ గోరెద మెదఁ,గరమిష్టంబదియ మాకుఁ♦గాదనకిమ్మా. ౩౧౨

తే॥ ప్రతిభవంబునఁ బతి రామ♦భద్రుఁడుగను, మేము తత్పదసేవచే♦మెలఁగునటులఁ
జేయుమనవినియనియెస♦స్మితముఖాబ్జ,యగుచుమధురంపునుడులన♦య్యన్నుమిన్న

చ॥ పరమ ప్రియము మీరు కోరినది యా♦బ్రహ్మోర్ముఖశ్రేణికిన్
ఖరదైత్యాంతకు భక్తు లీప్సితము కా♦కన్యమ్మనునే యైన నా
వరమొక్కండుఁ గొనుండు మీకుఁ గడులా♦భప్రాప్తియా నెంత మీ
ర్వరిహాసం బొనరించినన్ రఘువర♦స్వాంతప్రమోదంబుగన్. ౩౧౩

సీ॥ వీరమణిన్నృపుండు ♦ వీరమణి పరీతుఁ డుగ్రరక్షితుఁడు ముం♦దున్నవాఁడు
బట్టునాతండు మీ ♦ వారువంబును దజ్జ, యోర్థము మీరీమ♦హాస్త్రరాజ
మును గొనుఁడాన్నృపా♦లునితోడ శత్రుఘ్ను, పోరి జయంబును ♦ బొందు మీవు
నస్త్రసంస్పర్శచే ♦ నతఁడుఁ బవిత్రుఁడై యెదరామచంద్రుని♦నెఱుఁగఁగలఁడు

తే॥ ఎరిగి హరి నిచ్చి పదముల ♦ కెఱఁగఁగలఁడు, కాన మద్రిపుభంజన ♦ మైనయస్త్ర
వరముఁ గొనుఁడనరాఘవా♦వరజుఁడుత్త, రాముఖంబునవిధి దాని♦గ్రహణ మొందె.

వ॥ ఇట్లద్భుతంబగు నయ్యస్త్రంబుఁ బరిగ్రహించి శత్రుకర్శనుండునుదుష్ప్రధర్షుండును వైరివారణాంకుశంబును నగు శత్రుఘ్నుండు యోగినికి నమస్కరించి తురంగ సహితుండై పుష్కర హనుమంతులతో జలంబున మునిఁగి రేవాతీరంబున సుఖంబుగ వసించెను దత్సైనికులు హయాన్వితులగు వారిం జూచి ప్రహృష్టాంతరంగులై సాధువాక్యంబులఁబ్రశంసింపుచుండ హనుమంతుండు వరప్రాప్తి మొదలుగాఁగల వృత్తాంతంబంతయు వినిపింప విని యందరమితానందంబు నొందుచుండి రనుటయు.

చ॥ మనసిజదర్పభంగ ముని ♦ మానససారసభృంగ సజ్జనా
వనకరుణాంతరంగ ఘన♦పాపతమిస్రపతంగ భేట్కర
ధ్వన మృగరాణ్మరాళదర♦కాశనిభాంగ వృషేట్తురంగ జీ
వనధినిషంగ పాణితల ♦ బాలకురంగ కృతాంతకాంతకా. ౩౧౭

క॥ భవహర పాదార్చారత, భవహర శరణాగతార్తి ♦ భయహర రిపువై
భవహర దైత్యారితనూ, భవ హర గిరిరాట్తనూభ♦వాహృదయేశా. ౩౧౮

మాలిని॥ హృతజన పరితాపా ♦ యీడితోద్యత్ప్రతాపా
నతవిమతకలాపా ♦ నాగరాట్తల్పరోపా
హృతసనదవలేపా♦హృద్య శుభ్రస్వరూపా
హతమునిజనపాపా♦నాకకుత్కీలచాపా. ౩౧౯

గద్యము

ఇది శ్రీమద్గోత్ర్యన్వయ పవిత్ర లక్ష్మీనారాయణార్యారసపుత్ర శ్రీ చింతలపాటి
వంశ క్షీరపారావారరాకాసుధాకరాయమాణ సూర్యనారాయణార్య దత్త
పుత్ర శ్రీరామచంద్ర కరుణాకటాక్ష వీక్షాసమాసాదితానవద్యోభయ
కవిత్వ విద్యావధాన రామమూర్తిశాస్త్రి కవ్యభిధాన ప్రణీతంబైన
రామాశ్వమేధంబునందు
చతుర్థాశ్వాసము.



శ్రీ

గణాధిపతయే నమః

శ్రీరామభద్రాయ కరుణాసముద్రాయ నమః

రామాశ్వమేధము

పంచమాశ్వాసము



రాజీవజని సునా
సీరాది సుర మకుటవిరచిత మణి గణ రు
గ్నీరాజితపదయుగ ఫణి
హారా ! శ్రీ నందివాడ యానందేశా. ౧

వ॥ అవధరింపు మంత వాత్స్యాయనుండు శేషునిం గని యయ్యా! యనంతరం బెట్టు జరిగెఁ దద్వృత్తంబు సర్వం బెరింగింపు మన నాతం డిట్లనియె. ౨

— వీరమణి మహారాజు చరిత్రము —

క. పావనసప్తియు వీణా, రావములు మృదంగతూర్యరవములు సెలఁగన్
దేవ వినిర్మితమై తగు, దేవపురముఁ జేరె ద్రుతగతిన్ ముక్తంబై. ౩

వ॥ ఆ పట్టణంబు నందలి గృహంబులు స్వభావంబుచే రజతమయ కుడ్యరచనా విశేషంబుల విమలంబులై నాగసేవితం బగు వింధ్యాద్రిని హసింపుచుండు. విచిత్రమణిస్థగితంబులై మాణిక్య గోపురంబు లలరారుచుండుఁ బ్రతిగేహంబునను మనోహర లగు పద్మినులు ముఖపద్మదళేక్షితలై మనుజులచిత్తంబు లపహరింపుచుందురు. ప్రతి నికేతననిబద్ధప్రసిద్ధపద్మరాగంబు లంగనాజనాధరోష్ఠస్పర్ధచేఁ గట్టంబడినవా యనునట్టు కనుపట్టుచుండు. సకలాగారంబులఁ బంజరనియంత్రితంబులై హంసలు మేఘంబుల వలని భయంబులుఁ దొలఁగి మానససరోవరంబును మానసంబునఁ దలంపకుండు. నిరంతరంబుఁ జంద్రశేఖరుం డచ్చట నివసించు కతంబునఁ జంద్రికానిరస్తధ్వాంతం బగుచు నచ్చటివారికి శుక్లకృష్ణ పక్షభేదంబులేక నొక్కరీతి నుండు, నట్టి సకలవైభవాస్పదంబగు నప్పత్తనలలామంబున కధీశ్వరుండై వీరమణి నృపాలశేఖరుండు రాజ్యంబు సేయుచుండు, నతనికి మహాబలయుతుండగు రుక్మాంగదుండను కుమారుండుఁ గలఁడతం డొక్కనాఁడు మహిళా

జనంబులతో వనవిహారంబు సల్పుచుండ నవ్వనంబునకు రాజన్య శిఖామణి యగు రామచంద్రుని సవనతురంగం బరుదేరఁజూచి పరమాశ్చర్య మగ్నులై పల్లవాధరలు వల్లభుం గాంచి యిట్లనిరి. ౪

తే॥ నేలఁగల క్షత్రియులలోన ♦ లీలఁ దీని, నేలఁ గలవాఁడ మూఁడులో♦కాల వీఁక
నేలఁగలవాఁడు వార్ధులు ♦ వేలగాగ, నేల నేలంగఁ గలిగిన ♦ నేలఁ గనుము. ౫

క॥ ఇది మన సాహిణమున నున్నదియా చెప్పంగ నేల ♦ నానార్థంబుల్
బొదలును మనపట్టణమునఁ గొదువ యొకటి గలదె చూడఁ♦గుతుకం బయ్యెన్.

ఉ॥ ఈ మహిలోన నెందయిన ♦ నిట్టి తురంగముఁ గాంచినామె గం
గామలదేహమున్ ముఖము ♦ నందున బంగరు రేకు పట్టుఁబోల్
కోమలపుచ్ఛమున్ ఘుసృణ♦కుంకుమకాంతిని మీరు జూలునున్
వ్యోమభవంబు మించు గమ♦నోద్ధతి కల్గి వెలింగెఁ జూచితే. ౭

క॥ క్రన్ననఁ జని పట్టుఁడు మా, కన్నుల కుత్సవము నేడుఁ ♦ గలిగించె నటం
చన్నులమిన్నలు వలుకఁగ, బన్నుగ నతఁ డొక్క కేలఁ♦బట్టె హయంబున్. ౮

తే॥ ఆ హయోత్తమ ముఖబద్ధ♦ మగుచు సంస్ఫుటాక్షర శ్రేణిచేఁ దన♦రారు కనక
పత్రి మా రాజతనయుండుఁ♦బారఁజదివి, నవ్వు చిట్లనె మహిళాజ♦నంబు వినఁగ.

సీ॥ శౌర్యసంపదల మ♦జ్జనకునితో సముం, డీ క్ష్మాతలంబున, ♦ నెవఁడుఁ గలఁడు
మఖభుగ్దనుజయక్ష♦మణిమాళివిలసత్ప, దాంబుజుండుఁ బినాక♦హస్తుఁ డెపుడు
ద్వారమందుండి మా♦తండ్రి నేమరకఁ గాపాడుచుండుట రామ♦భద్రనృపతి
యెరుఁగఁడుఁ గాబోలు ♦ నెరిగిన నీ క్రతు,వొనరింప నతఁ డేల ♦ నుత్సహించు

తే॥ భళిర కానిమ్ము పిత మహా♦బలయుతుండు, వాజిమేధం బొనర్చు నీ♦వాజిత్రోడఁ
గట్టుఁడో భటులార త♦త్క్షణమ దీని, ననుచుఁబల్కెడి పలుకుల♦కబ్జముఖులు. ౧౦

క॥ పరమానందంబున ముఖ, సరసిజములు బొదలఁ జేరి ♦ సరసత మెరయన్
బరిరంభణ సౌఖ్యంబులఁ, గరిగించిరి విభుని మనసు ♦ గ్రిమమున నంతన్. ౧౧

వ॥ రుక్మాంగదుం డశ్వంబుతో మృదంగాది సకలవాద్యంబులు మొరయ వందిమాగధులు నుతింప మహోత్సాహంబునఁ బత్నీసహితుండై కదలి యంతఃపురంబున వారల డించి జనకుని యంతికంబున కరిగి యిట్లనియె. ౧౨

మ॥ జనకా పుష్కలుఁ డిద్ధబాహుబలుఁడో ♦ శత్రుఘ్నుఁడు న్వెంటరా
మన యారామసమీపభూములకు రా♦మక్ష్మాతలాధీశసా
వనగంధర్వము రాగఁ దానిఁగని నే ♦ బంధించితిన్ శాలలో
ననుమాటల్ మది కింపుఁగాఁగ హరుతో ♦ నా రాజవర్యుం డనెన్. ౧౩

క॥ అల్లుఁడవై యిట నుండుటఁ, జెల్లెఁ బరితాపంబు సుఖముఁ ♦ జేకుఱె నా కి
న్నాళ్ళు తనూజుం డిప్పుడు, బల్లిదుఁడై పడుచుఁదనపుఁ♦పనిఁ గావించెన్. ౧౪

గీ॥ అర్ధనారీశ్వర మహేశ ♦ యజ్ఞజూట, యీ యయోధ్యాపురీనాథుఁ♦ డైన రామ
భద్రుమఖవాజి యిటకురాఁ♦బట్టికట్టె, నరయు కెదముందు వెన్క రు♦క్మాంగదుండు.

వ॥ అనిన శివుం డిట్లనియె. ౧౬

సీ॥ ఓ వీరమణి భూభు♦జోత్తమ నీపుత్రుఁ డా, రామచంద్రు హ♦యంబు వట్టు
టెంతటి యద్భుత♦మేమందు నిపుడు సు, రాసుర మోహనం♦బైన యుద్ధ
మగు వీరకోటిచే ♦ ననయంబు రక్షితుఁ, డైన శత్రుఘ్నుతో ♦ ననఘ నిజము
స్వాంతమం దెవ్వాని ♦ ధ్యానింతు నెవ్వాని, నామ మొప్పునో నాదు♦నాల్కయందు

గీ॥ అట్టి రాముని యజ్ఞాంగ ♦ మపహరించి, నందనుఁడు గొప్పలోపంబు ♦ నందఁజేసె
నైన మదినెప్డు సేవిత ♦ మైన రామ, చరణకమలంబుఁ గనఁగల్గు ♦ సమరమందు. ౧౭

క॥ వచ్చెడివాఁ డరిమర్దనుఁ, డిచ్చటఁ గాపున్న నన్ను ♦ నెంచక ప్రీతిన్
మచ్చరమునఁ గొంచెగును, జెచ్చెర హయరక్షణంబు ♦ సేయఁగ వలయున్. ౧౮

క॥ ఖాదం బిడు మశ్వమునకు, మోదంబును గొనుము జన్య♦మున రాముని స
త్పాదంబులఁ గను మతని ప్ర,సాదంబును గోరుమంచు ♦ సర్వజ్ఞుఁ డనన్. ౧౯

వ॥ వీరమణి నృపాలుం డిట్లనియె. ౨౦

ఉ॥ మారమదాపహార శత♦మన్యుముఖార్చితపాదపంకజా
వారక స్వపరితాపమును ♦ బాలన సేయుట క్షత్రియాళికిన్
దీరమియేకదా రఘుప♦తిక్షితినేత హయాధ్వరంబుచే
మీరఁగ నెంచె నందరిని ♦ మే మదిఁ జూచి సహింప నేర్తుమే. ౨౧

గీ॥ శక్తియున్నంతవరకును ♦ స్వపరితాప, రక్షణము సేయుచుండుట ♦ రాజధర్మ
మిప్పుడో రేపొ యీగాత్ర ♦ మేగునదియ, కానియుండదు సత్కీర్తి♦ గాంచవలయు.

గీ॥ శౌర్యఘనుఁడైన పుత్రుఁడు ♦ సర్వమెఱిఁగి, చేసె విడువఁ దురంగంబుఁ ♦ జేతనైన
వరకుఁ బెనఁగెద రామభూ♦పతికి నాగ్ర, హంబొదవినఁ గనుముసమ♦యార్హముగను.

క॥ పట్టిన హయమును గొనిచని, పట్టిన రిపుపాదములను ♦ బదులందరు న
న్నొట్టలవియ నగరే చెడఁ, దిట్టరె కాతరుఁడు ఖలుఁడు ♦ దీనుఁడటంచున్. ౨౪

తే॥ ప్రాకృతజనుండువోలె నా♦పనికిఁ జొరఁగ, నొల్ల రామునితోడ నా♦యోధనంబు
గూడెనేనియు సమయాను♦గుణ్యముగను, జేయఁదగిన దదేదియో ♦ చేయుమయ్య.

వ॥ ఇట్లు పలికిన వీరమణి నృపాలశేఖరుని పలుకుల కలరి క్షపాకరశేఖరుం డతని
ఘనం బలర మేఘగంభీర భాషణంబుల నిట్లనియె. ౨౬

శా॥ రాజా ముప్పది మూఁడుకోట్ల సురలే ♦ రానిమ్ము నే నుండ నీ
వాజిన్ విప్రుఁగఁ జాలువాఁడు భువి నె♦వ్వాఁడిప్డు శ్రీరాముఁడే
యాజి న్బోరఁగవచ్చి దర్శనము నీ♦యన్ గంటినేన్ భక్తిఁ బ
దాబ్జీవంబులఁ గూర్చి మ్రొక్కెదను బో♦రంజాల నా స్వామితోన్. ౨౮

క॥ అనయం బాతని రూపము, మనమున ధ్యానించు నేను ♦ మతి హీనుఁడనై
యనయంబుఁగాదె పోరఁగ, వినయంబున మ్రొక్కువాఁడ ♦ వేమేల నృపా. ౨౯

తే॥ పరులు నాకెవ్వరును దృణప్రాయు లరయ, లేశమైనను జేయఁగా♦లే రపకృతి
యుద్ధమొనరింపు రక్షకుం♦డుండ నేను, కలఁడె హరిఁబట్ట మూఁడు లో♦కాలయందు.

క॥ ఓ వాత్స్యాయన మునివర, యీ వాక్యంబులను నా మ♦హేశుఁడు వలుకన్
భూవర్యుం డాలించి ము,దావేశంబునఁ జెలంగె ♦ నాహవకాంక్షన్. ౩౦

—♦ వీరమణినృపతి ససైన్యంబుగ రణంబున కరుదెంచుట ♦—

వ॥ అంత నతిబలాన్వితులు హయానుచరులును నగు రామభూవిభుని సేనాచరులు హయంబుఁ గానక. ౩౧

ఉ॥ వారువమే దెసం జనె నె♦వండు హరించె హరించి కాలునిన్
జేరఁదలంచె నెవ్వఁడిఁక ♦ శీఘ్రమ రండు చనుండు తత్పథం
బారయుఁడంచుఁ బల్కుతరి ♦ నా లవణారి బలాన్వితంబుగాఁ
జేరి తురంగమం బెది వ♦చింపుఁడు సైనికులార వేగనన్. ౩౨

ఆ॥ వాజి వెంట వచ్చు ♦ వారిట్లనిరి రాజ, యెందుఁజనెనొ యడవి ♦ నెవఁడు దీని
నాహరించినాఁడొ♦యరయంగఁ దగు ప్రయ,త్నంబు సేయవలయుఁ♦దడయ కిపుడు.

క॥ అనుమాటలు శత్రుఘ్నుఁడు, విని సుమతిం బల్కె సప్తి♦విధమే మను దే
జనపాలుఁ డుండు నిట యీ, తని బలమే మాత్ర మెవఁడు ♦ దాని హరించెన్.

వ॥ అనుటయు సుమతి యిట్లనియె. ౩౫

సీ॥ దేవనిర్మిత మగు ♦ దేవపురం బిది, వైరులకెవ్వా డె♦వ్వారికైనఁ
గైలాసమువలె దు♦ర్గమ్యంబు శత్రుఘ్న, యిందుండి యీ రాజ్య♦మేలువాఁడు
వీరకోటికిరీట ♦ వివిధరత్నప్రభా, జాలలసత్పాద♦సరసిజుండు
వీరమణి క్షమా♦విభుఁ డతిశూరుఁ డ,త్యంత తేజః ప్రభా♦వాఢ్యుఁడతఁడు.

తే॥ శివుని సద్భక్తి వశునిఁగాఁ ♦ జేసినాఁడు, చేసి వాకిట నాతనిఁ ♦ జేర్చినాఁడు
చేసి నాకెవ్వఁడీడని ♦ చెలఁగినాఁడు, చెలఁగి నయవిదుఁ డను ఖ్యాతి ♦ చెందినాఁడు.

మ॥ ఇతఁడే వీఁతిని బట్టెనేని కదనం బి♦ద్దే తటస్థించు స
త్పతిజూటుండును భక్తపక్షమునఁ దా ♦ వచ్చున్ రణక్రీడకు

న్మతిమంతుల్ మనసైనికు ల్కటకము ♦ న్రక్షింప యత్నింప నా
నతి నిమ్మించును మంత్రిదెల్ప ననె సే♦నానాథులన్ గాంచి తాన్. ౩౮

ఉ॥ వింటిరె సైనికు ల్దెలియఁ ♦ బెగ్గడ వల్కిన పల్కులెల్ల మీ
దంటతనంబు లొప్ప రిపు♦తండ విభీకరమైన వ్యూహమున్
గంటను బన్నుఁడంచుఁ గడ♦క న్వచియించి రఘూద్వహుండు ని
ష్కంటకవృత్తి మంత్రి తను, ♦ జక్కఁగ మంత్రి మొనర్చునంతలోన్. ౩౯

తే॥ వారిజాక్షు జనార్దన ♦ శౌరియంచుఁ, దోఁచె రణమును జూచు కౌ♦తుకముఁ బొదల
ఘోరసంసారదావాగ్ని ♦ నారదుండు, నారదుఁడు గానవిద్యావి♦శారదుండు.

క॥ వచ్చిన ముని కెదురుఁగఁజని, యచ్చుగ నర్ఘ్యాదివిధుల ♦ నర్చనలిడి తో
డ్తెచ్చి తగు పీఠ మొసఁగి వి,యచ్చరమునితోడ లక్ష్మ♦ణానుజుఁ డనియెన్. ౪౦

క॥ మునిరాయ మామకీయస, వనతురగంబెందుఁజనెనొ ♦ పరిపరిగతులన్
గనుపింపదాయె వెతకిన, ఘనమాని యెవండు దీనిఁ ♦ గట్టెనొ చెపుమా. ౪౧

వ॥ అనుటయు నారదుం డిట్లనియె. ౪౨

సీ॥ ఇది దేవపురము న♦రేంద్ర యీ నగరాధి,పతి వీరమణి యను ♦ ప్రథితబాహు
బలయుతుం డీతని ♦ పట్టి రుక్మాంగదుఁ, డనుహుఁడుఁ బట్టె నీ ♦ యశ్వరాజ
మతిదారుణంబౌ మ♦హాయుద్ధమిఁక నీకు, వారితో జరుగు న♦వార్యముగను
బలశౌర్య వీర్యసం♦పన్నులు వీరలుఁ, బడఁగలరయ్య నీ ♦ బలమునందు

తే॥ అందుచే శత్రునిర్భేద♦మైన వ్యూహ, మొందురచియించి జాగ్రత♦నుండు జయము
నొందెదవు చాల కష్టంబు♦నొంది మీద, రాము నెవఁడు జయించు నీ♦భూమిలోన.

వ॥ ఇట్లు తెలియం బలికి తదనుమతిం జని మున్ను దేవదానవయుద్ధంబు వోలె నతిదారు
ణం బగు రణంబుఁగాంచు తలంపున గగనంబున నుండె నంత నక్కడ. ౪౪

తే॥ శూరలోకశిరోమణి ♦ వీరమణియు, శూరు సేనాధిపుని రిపు♦వీరుఁ బిలువఁ
బంచి వచ్చిన యతనితోఁ ♦ బల్కె నిట్టు, వారిదారావగంభీర♦భాషణముల. ౪౫

శా॥ సేనానీ! పటహాదిరావములు ని♦స్సీమోద్ధతిన్ మ్రోయ నా
స్థానీయంబున నెల్లరు న్వినఁగ వే ♦ సాటింపఁగాఁ బంపుమా
ధ్వానంబు ల్విని లక్ష్మణానుజు జయిం♦పన్ బోవు వార్గాక యం
చా నాగాభరణార్చనారతుఁడు జ♦న్యాకాంక్షతోఁ బల్కఁగాన్. ౪౬

మ॥ పతిమాటల్ విని సైన్యనేత పటహా♦ధ్వానంబు లొప్పన్ గడున్
బ్రతివీథిన్ బ్రతియింట సాటె వినుఁడో ♦ రాజాజ్ఞ నుండో మహో
ద్ధత శత్రుఘ్ననితోడఁబోరఁగను నం♦దర్ రండు రాకుండినన్
సుతుఁడంచున్ హితుఁడంచు భ్రాతయనుచున్ ♦ జూడండు శిక్షించెడున్. ౪౮

తే॥ పటహరవములు చెవిలోనఁ ♦ బడినయంత, సమరసంతోష మెదలోన♦సందడింపఁ
గనక కవచవిభూషిత♦ గాత్రు లగుచు, వెడలి రథిపునిఁ గన నృప♦వీరవరులు. ౪౮

మ॥ తలపాగ ల్ధరియించి మేనునఁ దను♦త్రాణంబు లొప్ప న్విని
ర్మలగాంగేయ లసచ్ఛతాంగములతో ♦ మార్లేరు మా కా హారుఁ
గలనం బందుఁ గలంగఁ జేతు మనుచుఁ ♦ గర్వంబునఁ మన్ను రే
డులు రాఁజొచ్చిరి రాడ్గృహంబునకుఁ గో♦టులో్కటు లత్యుగ్రతఁ. ౪౯

క॥ స్యందనములఁ గొంద ర్మతిఁ, గొందరు గుఱ్ఱముల నెక్కి ♦ కుతలముఁ గదురఁ
గొందఱు కాల్నడ నేగి ర,మందగతిఁ వసుమతీశ ♦ మందిరమునకుఁ. ౫౦

సీ॥ కార్తస్వరాంచిత ♦ కవచశిరస్త్రాణ, హారశోభితుఁడు రు♦క్మాంగదుండు
కనకమయోష్ణీష ♦ కవచము ల్దాల్చె త,దనుజుఁడు మేటి శు♦భాంగదుండు
వివిధశస్త్రాస్త్ర కో♦విదుఁడైన వీరసిం,హాఖ్యుఁడు భూమిపా♦లానుజుండు
బాహుబలాఢ్యుఁడు ♦ బలమిత్రుఁ డను భూమి, నేత జామాత వి♦ఖ్యాతయశుఁడు

తే॥ ప్రథనమందున వీ ర్వహో♦నిధి శరధులు, బాహుబలమందు వీరు సు♦పర్ణరథులు
రాజవీరులలో మహా♦రథులు వీరు, రథులు విలునేర్పునను దాశ♦రథులు వీరు. ౫౧

వ॥ ఇ ట్లీ నలువురు ఖడ్గాదిసకలాయుధంబులు ధరియించి రాజమందిరంబున కరిగిరి సేనానియగు రిపువీరుండును జతురంగంబుల సజ్జంబుఁ జేసి నృపాలున కెరింగించె నంత వీరమణియు సర్వశస్త్రాస్త్రపూరితంబును మణిస్థగితంబును దృఢోచ్చరథాంగం బగు శతాంగం బధిష్ఠించె నప్పుడు. ౫౨

క॥ వీరమహార్ణవమున శం,ఖారవము వినంగఁబడియెఁ ♦ గాతరజనులఁ
బేర్రిణ నేయు విధంబున, భేరీధ్వని సెలఁగె శుభని♦వేదనకరమై. ౫౩

క॥ అందరు గృతస్వస్త్యయనులు, నందరు భూషణవిభూషి♦తావయవులు వా
రందరు శస్త్రాస్త్రాన్వితు, లందరు విభునాజ్ఞనేగి ♦ రరిభీకరులై. ౫౪

తే॥ శంఖభేరీనినాదముల్ ♦ శైలగుహలఁ, జేరి దిక్కుల నిండి యీ ♦ ఘోరరణముఁ
జూడఁగా రండు రండని ♦ సురలఁజీరఁ, బోయెనో యనునట్లుఁ ♦ బోయెదివికి. ౫౫

క॥ సేనాకోలాహల మా, ప్రాణనాథుండైన వీర♦మణి గన్గొని యు
న్మానాసికోత్సాహతఁ, దా నేగి సమీకభూమి♦తలమున నిల్చెఁ. ౫౬

తే॥ అంత రథపత్తి సంకుల♦మైన సైన్య,మబ్ధి వడువున సేనల ♦ నాక్రమించి
ముంపఁదొడఁగినఁగాంచియ♦ద్భుతమునొంది,యనియెసుమతినిగనిలక్ష్మ♦ణానుజుండు.

ఉ॥ వచ్చినవాఁడు వీరమణి ♦ వాజి హరించిన మేటి కంటివే
యచ్చెరువంద వ్యోమచరు ♦ లశ్వరథాదిబలంబుతోడ నన్

జెచ్చెర గెల్తునంచు నెటు♦ సేయుటకర్జము వైరిసేనలోఁ
జొచ్చి కలంపఁగాఁ దగిన ♦ జోదు లిట న్వచియింపు మెవ్వరో? ౫౮

వ॥ అనిన సుమతి యిట్లనియె. ౫౯

సీ॥ అనఘ యీతండు మ♦హాసైన్యపరివృతుఁ, డబ్జశేఖరసప♦ర్యారతుండు
బోరఁగా వచ్చె నీ♦ భూపాలుతోఁబోర, సకలాస్త్రవిదుఁడుఁ♦బుష్కలుఁడుమఱియు
యుద్ధకోవిదులు బ్రి♦సిద్ధబలాధికు,లన్యులు నీలర♦త్నాది నృపులు
తగుదు రీవు శశాంక♦ధరునితో,నృపునితో, ద్వంద్వయుద్ధంబునఁ ♦ దగనుబోర,

గీ॥ ననఘ యిటుసేయ నీకు జ♦యంబుఁగల్గు, నైన నెటుసేయవలయునో♦యట్లసేయు
మయ్య యన విని లవణాభి♦యాతి వీర, భటులఁ గన్గొని రణకాంక్షుఁ♦ బలికె నిట్లు.

చ॥ భటవరులార ఘోరరణ♦పండితులార వినుండు నాకు నే
డెటుల జయంబుగల్గుఁ బృథి♦వీశుని యధ్వర మెట్టు సాగునో
యటుల మెలంగఁగా వలయు ♦ నందరు మీర లటన్న వారు లో
నటమట మింతలేకఁ జని ♦ రప్పుడు సంతస మొప్పఁబోరికిన్. ౬౧

ఆ॥ శౌర్యవంతులైన ♦ శత్రుఘ్నుసైనికుల్, వైరిసేనతోడఁ ♦ బోరునపుడు
ఋషివరేణ్య తోఁచి♦రెలమి మధ్యాహ్నమి,హిరులమాడ్కి దుర్ని♦రీక్ష్యు లగుచు.

ఆ॥ తివిరి వింట శరముఁ ♦ దిగుచుట విడుచుట, లేరుపడక వారి ♦ నేరుపేమొ
భటుల హరులకరులఁ ♦ బరులశిరంబులు, దెగుట పడుట యొకటి ♦ తెలియనయ్యె.

వ॥ ఇట్లు రథికసారథులతో రత్నమయస్యందనంబులును, నారోహకులతో హయగజం
బులును మ్రిగ్గుట విని రుక్మాంగదుండు మహాకోపంబున నత్యంతరూక్షకషాయితా
క్షుండై మణిమయంబును సకలాయుధసన్నద్ధంబును నగు రథంబెక్కి ప్రావృడ్ఘనంబు
వోలె శరవర్షంబుఁ గురియింపుచు నదల్చుచు వీరుల శరభిన్నగాత్రులఁ జేయుచు
నందరి హాహాకారంబులచేఁ బరుగిడఁజేయుచు బలయశశ్శ్రీలఁ దనతో సములగు
శత్రుఘ్నపుష్కలులం గని యిట్లనియె. ౬౪

—♦ రుక్మాంగదుఁడు మూర్ఛనొందుట. ♦—

ఉ॥ రమ్మిటకో మహాబలప♦రాక్రమ పుష్కల ! లక్ష్మణానుజా !
రమ్ము బలాధికుండ సమ♦రంబునకున్ నృపనందనుండ ధై
ర్యమ్ముఁ దొలంగ పారెడి భ♦యార్తులకోటులతోఁ బనేమి వై
శమ్ము జయమ్ముఁ గాంచుడు బ♦లంబును జూపుడు నాకుఁ బోరిలోన్. ౬౫

క॥ అనుటయు రుక్మాంగదుఁ గన్గొని నవ్వుచుఁ బుష్కలుండుఁ♦గొని శితశరముల్
గనుమా నా బల మని రో,మ్మునఁ గాడఁగనేసెఁ జూచి ♦ పొగడఁగ దివిజుల్. ౬౬

తే॥ అది గణింపక వేగ రు♦క్మాంగదుండు, వాడిములుకులు పదివింటఁ♦బరగఁగూర్చి
భరతపుత్రుని నడిరొమ్ముఁ ♦ బగల బిట్టు, విడిచెఁగని వైరివీరులు♦వెఱపుఁజెంద.

క॥ ఇద్దరు రణసంరబ్ధకు, లిద్దరు విజయాభిలాషు ♦ లిద్ధాంహులు వా
రిద్దరు సమశౌర్యులునై, తద్దయు నొప్పిరి కుమార♦తారకు లనఁగన్. ౧౮

సీ॥ పదిబాణములు వింట ♦ భారతి సంధించి, యందు నాల్గింట వా♦హములఁ గెడపి
రెంట సారథిని నొ♦క్కంటధ్వజంబును, గూల్చి తదగ్రిరక్షు♦కులను రెంటఁ
బరిమార్చి యొకతీక్ష్ణ ♦ బాణంబునను రాజ,సూనుని యురమునఁ♦జొన్ప నతఁడు
విరథుఁడై యధ్వర♦విధ్వంసి వసువున, నుగ్రుఁడై మఱల వే ♦ రొక శతాంగ

గీ॥ మందధిష్ఠించి సుదృఢ గు♦ణాంచితంబు, స్వర్ణచిత్రితమా శరా♦సనముఁ దాల్చి
సకలశూరాగ్రగణ్యుఁ బు♦ష్కలునిగాంచి, యనియెదృఢముగనిట్లురు♦క్మాంగదుండు.

ఉ॥ ఎక్కడ కింక నేగఁగల ♦ వింత పరాక్రమ మీవుఁజేసి పెం
పెక్కిన నా పరాక్రమము ♦ నించుకఁ జూడుము నిల్వు మాజిలోన్
నిక్కము సుమ్మి నమ్ము నిను ♦ నింగిని జేర్చెద నీదుచుట్టముల్
వెక్కసపాటుఁజెందఁ గడు ♦ భీతిని నీవు కలంగఁ బుష్కలా! ౨౦

తే॥ అనుచుఁదపనీయ రత్నపుం♦ఖాంచితంబు,భ్రామకం బను నత్యుగ్ర♦బాణ మొకటి
మంత్రపూర్వముగాగ న♦మర్చివింట, విడచెఁ బుష్కలు రథముపై♦ వీరులలర.౨౧

క. శరవాతంబున భారతి, యరదం బెంతయును నెంత♦యాపిన నది వే
యరిగి యొకామడదూరము, గిరగిరగిర బొంగరంబు ♦ క్రియఁ దిరిగె ధరన్. ౨౨

తే॥ ఎట్టకేలకు స్వస్థాన ♦ మేగుదెంచి ♦ పూన్కినొకముల్కి వింటను ♦ బొందుపరచి
కదియరమ్మని కాంచనాం♦గదుని బిల్చి♦పల్కె భారతి మది నీసుఁ♦బదిలపరచి. ౨౩

శా॥ వీరాగ్రేసర సర్వదేవతలు సే♦వింపంగఁజెన్నొందు నా
స్వారాట్పట్టణ మింద్రతుల్యు లగు మీ♦ర్వాసంబు సేయన్ దగున్
గారెప్డు న్నివసింప యోగ్యులు మహిన్ ♦ గారుణ్య మేపార నా
సౌరావాసముఁ జేర్తు నిన్నుఁ జనుమా ♦ క్ష్మానాయకుల్ జూడఁగన్. ౨౪

క॥ అని గగనప్రాపకమై, తనరు మహాస్త్రంబు విడువ ♦ దచ్ఛరవేగం
బున ననులోమంబుగ రథ, ము నభస్థలికేగి యంత ♦ ముల్లోకములన్. ౨౫

తే॥ దాటి యినమండలముఁ♦జేరఁ,దదగ్రిథంబ, హస్కరకరార్చులనుసూత♦హరులతోడ
నవ్యోదగ్ధము దగ్ధదే♦హంబుతోడ,భగ్నునెదనిల్పి పొగులుచుఁ ♦ బడియెనతఁడు.

చ॥ ఖరకరతప్తమై కరము ♦ కాయము గాయము నొంద మూర్ఛచే
ధరఁబడియుండఁజూచి పవి♦దారణభూరి మహారవంబులన్

బరఁగెఁ సురంగరక్షకులుఁ, ♦ బారిరి పొంది జయంబు రాజు లం
దరు భరతాత్మజుండుఁ బ్రమ♦దంబును గాంచిరి మానిసత్తమా. ౭౭

ఆ॥ మూర్ఛమునిఁగియున్న ♦ పుత్రుని వీక్షించి, వీరమణి నృపుండు ♦ తేరుమీద
నున్న రిపుని జూచి ♦ యుగ్రుఁడై యెదురేగ, విపినగిరులతోడ ♦ విపుల వడఁకె. ౭౮

క॥ శూరులు హర్షము నొందిరి, భీరువులు గలంగి రపుడు ♦ భీతిని నృపుఁడున్.
సారము లగు నక్షయ తూ, ణీరంబుల రెంటి వింటి♦నిన్ ధరియించెన్! ౭౯

వ॥ ఇట్లు సమస్తాయుధోపేతుండై చని తోకఁద్రొక్కిన త్రాఁచువలె నిశ్వాసంబులుఁ
బుచ్చుచుఁ బుష్కలుం జేరి యిట్లనియె. ౮౦

—♦ హనుమంతుఁడు వీరమణితోఁ బోరవల దని పుష్కలుతోఁ జెప్పుట ♦—

తే॥ రమ్ము పుష్కల నిల్వు దు♦రమ్మునందు, నీదు ప్రాణంబుల హరింతు♦నిశ్చయముగ
ననుచు వచ్చుచునున్న ధ♦రాధినాథుఁ, గాంచి హనుమంతుఁ డెద మహా♦గ్రహము గదుర

ఆ॥ మేనుఁ బెంచి తోక ♦ మెలయింపుచును ఘన, స్తనిత విధముగా న♦దల్చి వీఁక
సరకుఁగొనఁకఁ బగఱ♦నరపతి కెదురుఁగఁ, బోవుచుండు నంతఁ♦బుష్కలుండు. ౮౨

శా॥ వైరిక్రోధనుశోణదృష్టిని జగ♦త్ప్రాణాత్మజుం జూచి మే
ఘారావాభగభీరవాక్కులను జ♦న్యక్షోణి మ్రోయింపుచున్
ధీరత్వంబునఁ బల్కెనిట్లు వినుమో ♦ ధీరాగ్రణీ! యాగుమా
యీ రాజన్యుఁడనంగ నెంత బల మూ♦హింపన్ గదున్ స్వల్పమా. ౮౩

ఉ॥ పోరఁగ వచ్చినావె బలె ♦ మూఁడుజగంబులు గూడి మొత్తమై
చేరఁగలేదు రక్కసుఁడుఁ ♦ జీరఁగనైన నొకండు లేఁడు నీ
బీరముఁ జూపఁగాఁ దగిన ♦ వీరుఁడెవండు గలండు వీట నీ
వీరమణిక్షితీశ్వరుని ♦ వీచ మడంపఁగ నేను జాలనే. ౮౪

తే॥ అనఘ నీరాక యిపుడు భా♦వ్యంబుఁ గాదు, కనుము రామకృపాపాంగ♦కలన నెంత
దుస్తరంబైనఁగాని నే♦నిస్తరించి, వత్తు సంగరమున బుద్ధి♦వలదు నీకు. ౮౫

క॥ దాశరథి కృపాప్లవమున, నాశర పాథోధి దాట♦నైతివొ యట్లా
దాశరథి కృపన్ నేన, క్లేశమునఁ దరింతు నెంత ♦ క్లిష్టంబైనన్. ౮౬

తే॥ దుస్తరంబైన కార్యంబుఁ♦దోచునపుడు, హృదయమున రాఘవుని సంస్మ♦రించునట్టి
వారి దుఃఖమహాంబుధి ♦ వట్టిపోవు, నంజనీప్రియసుత సంశ♦యంబు లేదు. ౮౭

క॥ కనుకను బొమ్మా శత్రుఘ్నుని సవిధంబునకు మదిని♦గూరిమి నిడి నే
నును వీరమణి క్షితినాథుని నిప్డు జయించి వత్తుఁ♦దురమునఁ దృటిలోన్ ౮౮

వ. ఇట్లు పుష్కలుండు నుడువు వీరాలాపంబులు విని శాత్రవవీతిహోత్రప్రమాపణ నిపుణుండగు జగత్ప్రాణనందనుం డిట్లనియె. ౮౯

సీ॥ వత్స వీరమణి భూ♦పాలుని విషయమై సాహసమును జేయఁ ♦ జనదు వినుము
దాత శరణ్యుండు ♦ ధైర్య శౌర్యబలాన్వితుండు ఫాలాక్షభ♦క్తుండు సుమ్ము
బాలుఁడ వీ వాతఁ♦డాలము నందు ముక్కాకలఁ దేరిన ♦ కడిఁదిజోదు
అఖిల శస్త్రాస్త్ర వి♦ద్యాదక్షుఁడాఢ్యుండు, భక్తప్రియుండగు♦పరమశివుఁడు.

తే॥ భక్తులు వసించు కైలాస♦పత్తనంబు, వదలి యీతని బురికిఁదా♦వచ్చినాఁడు
వచ్చుటయకాదుపూజల♦మెచ్చినాఁడు, మెచ్చుటయకాదభయదాన♦మిచ్చినాఁడు.

తే॥ అట్లుకావున నో భర♦తాత్మజాత, యీ రసాధిపుతో నేను ♦ బోరువాఁడ
నితర శూరుల నెల్ల జ♦యించి మించి, మంచి కీర్తిని గణియింపు♦మా ధరిత్రి.

వ॥ అనినఁ బుష్కలుం డిట్లనియె. ౯౨

చ॥ శివు వశుఁ జేసి వీటను వ♦సింపఁగఁ జేసెను గాని యాతఁ డా
శివుని మనోంబుజాతమునఁ ♦ జేర్పఁగ నేరఁ డెవాని సేవచే
శివుఁడు మహత్పదంబునను ♦ జెందఁగఁ గల్గెనో యెప్పు డట్టి రా
ఘవుఁడు మదీయ హృత్కమల ♦ కర్ణికఁ బాసి చనండు మారుతీ. ౯౩

తే॥ జంగమస్థావరాత్మక ♦ సర్వవిశ్వ, మెచ్చట రఘూద్వహుండుండు ♦ నెలమి నచట
నుండు గావున భూపాలు♦నోర్చి జయముఁ, గొందు నెదసంశయంబును♦గొనకచనుము.

ఆ॥ వీరసింహ ముఖ్య ♦ వీరులు పెక్కండ్రు, కలరు వారితోడఁ♦ గదనమునకు
నరుగు మనెడి మాట ♦ లాలించి వానర, సింహుఁడేగె వీర♦సింహుకడకు. ౯౪

—♦ పుష్కలుఁడు వీరమణిని మూర్ఛ నొందించుట. ♦—

వ॥ అప్పుడు, ౯౫

సీ॥ లక్ష్మీనిధి మహాస్త్ర♦లక్షణ సంవేది, కదన దక్షుఁడు శుభాం♦గదునితోడ
స్వప్రతాప బలాతి♦శయుఁడగు సుమదుండు, బలనందనునితోడ, ♦ బవరమునకుఁ
దొడఁగి రప్పుడు బుష్క♦లుఁడు రుక్మఖచితమై, యమరు శతాంగమం♦దధివసించి
వీరమణి నృపాల ♦ వీరున కెదురుగ, నరుగ నాతం డిట్టు ♦ లనుచుఁ బలికె

తే॥ బాలకా రాకు రాకుము ♦ బవరమందుఁ, గూర్ర కోపనుఁడను నన్నుఁ♦ జేరవశమె
పొమ్ము ప్రాణంబులను గాచి♦కొమ్ము ముందు, నిల్చిసమరంబు సేయఁగా♦నీ తరంబె.

క॥ నీవంటి పిల్లవాండ్రను, నావంటి ధరాధిపతులు ♦ నలచరు ప్రేమం
గావం జూతురు తప్పక, నే వంకకు నైనఁగాని ♦ యేగుము వత్సా. ౯౬

క॥ కంటివెదుట నుండకు మి, ట్లంటి నటంచనక వేగ ♦ మరుగుము సుతునిన్
గంటిడి మూర్ఛిలఁజేసితి, *వొంటమియే యున్నఁ జిత్త ♦ మొల్లదు కొట్టన్. ౯౯

క॥ అనుమాటలు విని పుష్కలుఁ, డనె నే బాలుండనే మ♦హావృద్ధుఁడవే
ఘనుఁడవు విలునేర్పున నై,నను క్షాత్రము విడువ మనకు ♦ న్యాయమె చెపుమా.

చ॥ ఎవరు బలాధికు ల్గలరొ ♦ వృద్ధులు వారలె సుమ్ము వింటివా
యెవరు విహీన సత్త్వకులొ ♦ వృద్ధులె యైనను బాలురే వయో
వివరణమేల నీ సుతుఁడు ♦ వీరుఁడు సత్త్వఘనుండు మూర్ఛిలెన్
బవరమునందు నిన్ను శిత♦బాణపరంపర నట్లు చేసెదన్. ౧౦౧

తే॥ కావునఁ బ్రియత్నపూర్వము♦గా మెలంగు, మాజిలో రామభక్తుఁడ♦నైన నన్ను
నింద్రపదమున నున్నవాఁ ♦ డెవ్వఁడైన, సాంపరాయికమందున ♦ నోంపఁగలఁడె

వ॥ ఇట్లు నుడువు పుష్కలు నుడువులు విని నృపాలాగ్రణి మందహాసం బొనర్చుచు మఱలఁ గోపంబునఁ జాపంబుఁగొని సజ్యంబు సేయుట న్గాంచి యున్మదుండగు పుష్కలుండు. ౧౦౩

క॥ ఇరువది శితశరముల నా, నరపతి పేరురము నట్ట♦నడుము పగులఁగాఁ
బరపిన నది గని యాతఁడు, పరమక్రోధాతిరేక♦పరవశుఁడయ్యెన్. ౧౦౪

ఆ॥ మఱల మూఁడు వాడి ♦ శరముల నా భూమి,విభుని ఫాలమందు ♦ బిట్టు జొన్పఁ
జెలఁగె నవి త్రికూట♦శిఖరంబులో యన, వ్యథను గృథను భూపుఁ♦ డవశుఁడగుచు.

క॥ భరతాత్మజు హృదయంబును, సరిగాఁ గని వత్సదంత♦శరనవకంబున్
బరపిన రుధిరముఁ గ్రోలుచు, మెరసె న్విషధరములట్ల ♦ మేన మునీంద్రా. ౧౦౬

మ॥ అతికోపుండయి పంచెఁ బుష్కలుఁడు నూ♦ రత్యంతతీక్ష్ణంబులై
నతపర్వంబులునై వెలింగెడు మహా♦నారాచముల్ రాజుపై
క్షితిపైఁ గూలె ధనుఃకిరీటరథముల్ ♦ భిన్నంబులై జోడునుం
గతమయ్యెన్ దెగి రక్తప్లుష్టతనుఁడై ♦ గాసి న్బడె న్భూపుఁడున్. ౧౦౭

వ॥ ఇట్లు శరభిన్నకళేబరుండై వీరమణిక్షితీశ్వరుండు వేరొక రథంబెక్కి పుష్కలుం గదిసి యిట్లనియె. ౧౦౮

ఉ॥ వీరవరేణ్య ధీర రఘు♦వీరపదాబ్జమధువ్రతుండ వీ
వారయ ధన్యమూర్తివి మ♦హత్తర కార్యమొనర్చినావు నా
తేరును విల్లు జోడుఁ గడ♦తేర్చితి విప్పుడుఁ జూడు నేనిదే
పోరుచునుంటిఁ బ్రాణములఁ ♦ బోషణసేయుము మాట లేటికిన్. ౧౦౯

---

* ఒంటమి=విరోధంబు,

ఉ॥ కాలుఁడ సుమ్ము ప్రాణములుఁ ♦ గష్టము కాచుకొనంగ నంచు నా
భీలములైన బాణములు ♦ వేలకొలందిగఁ గుప్పి కుప్పి యే
మూలను భూమియందు ములు♦మోప నెడంబును లేక చేసి యా
కాలుఁడువోలె హస్తిరథ♦కాండపదాతుల రూపడంపుచున్. ౧౧౦

వ॥ మఱియు రథికులతో రథములను హస్తిపకులతో హస్తులను నాశ్వికులతో నశ్వంబులను వేలకొలంది నురుమాడుచుఁ గాల్బలంబుల కంఠంబులఁ ద్రుంచుచు నిట్లు సేనామహారణ్యంబు దావానలంబు వడువున నేర్చుచుండునప్పుడు మాతంగ శైల శృంగంబులుఁ గేశశైవలంబును జందనచర్చాకలితముద్రికావిరాజత్పాణి పన్నగంబులును భటశిరఃకచ్ఛపంబులును గరవాలశకలమత్స్యంబులును గరి ఘటాగ్రాహంబులును మేదఃపంకంబును గల్గి రుధిరమహానది ప్రవహింపం దొడంగె నప్పుడు యోగినీగణం బరుదెంచి దురవగాహం బగు నెత్తురు టేరుం గని యాంత్రరజ్జువుల రథశకలంబు లుడుపంబులుగఁ గట్టి ధ్వజపటంబులఁ దెరచాప లుగఁ జేసి తద్ధ్వజంబు లూతకట్టలుగఁ గొని పాటలఁ బాడుచు ప్లవంబుల నడి పించుచు మధ్యమధ్య భూతప్రేత పిశాచంబుల నెక్కించుకొనుచు నిట్టు విహ రించి కొంతవడికి విరమించి పుఱ్ఱెలనిండ నెత్తురుంబట్టి పొట్టనిండఁ ద్రావుచు మాంసంబుల మెసవుచు మస్తిష్కంబు లానుచుఁ గౌతుకంబున నృత్యంబులు సేయుచు నుచ్చైస్స్వరంబునఁ బాడుచుండఁ బిశాచంబులు దదనుగుణంబుగఁ బ్రాణుల మస్తంబులు మద్దెలలుగఁ జేసి వాయింపన్ దొడంగె రంత నక్కలు పెక్కులు గుంపులుగ వచ్చి పలలంబుఁ గుత్తుకబంటిగ మెక్కి సంతోషంబునఁ గాతరులు భయంపడునట్లుఁ గూయుచుండె. భీరువులాపన్నులై మృతకుంజరోదర కోటరంబుల దాగియుండ యోగినులు వారిం బట్టి భక్షింపందొడంగి రో వాత్స్యా యన మునివరా పాపులగతి యట్టిదయకదా యిట్లు రణాంగణంబు ప్రళయ కాలరుద్రావాసంబువోలెఁ గనుపట్టె, నంతటఁ దన సైన్య పరాభవంబు వీక్షించి పుష్కలుండు ప్రళయకాలమార్తండుండువోలె దుర్నిరీక్ష్యుండై రిపుసైన్యంబుం గదిసి, ౧౧౧

తే॥ కరుల కుంభస్థలంబుల ♦ నరుకుచుండ, ముత్తియంబులతోఁగూడి ♦ నెత్తురెలమి
బారఁదొడఁగెను జూచెడి♦వారల కది, తామ్రపర్ణి విధంబునఁ♦దనరుచుండె. ౧౧౨

ఆ॥ భారతీప్రయుక్త ♦ బాణంబు లరివీర, గాత్రములను ఖండ♦ఖండములుగఁ
జేయ వారు కీలు♦ చెడిన బొమ్మలమాడ్కి, గుదులుగుదులుగాఁగ,♦ గూలిరపుడు. ౧౧౩

క॥ అందరు భిన్ననిజాంగకు, లందరు రుధిరాక్తదేహు♦లై కడుబాధన్
జెందుచుఁ బూచిన మోదుగ, చందంబున నుండిరపుడు ♦ సమరతలమునన్. ౧౧౪

ఉ॥ అప్పుడు పుష్కలుండు విప్ర♦లాధిపుఁ బిల్చి మహాగ్రహంబునన్
గుప్పలుగా శరంబులను ♦ గుప్పుచునుండ విభిన్న దేహుఁడై
యొప్పరి వీడుఁజూడఁ ♦ గడు నూర్జితుఁ డంచుఁ దలంచి చేతి నే
ర్పొప్పఁగ బాణకోటుల మ♦హోద్ధతుఁడై వెసఁ గుప్పెఁబుష్కలున్. ౧౧౫

తే॥ చిక్కి శరపంజరంబున ♦ స్రుక్కి నెత్తు, రొక్కమొగి మేనఁ గారఁగ♦నోపికచెడి
యెక్కువెట్టను బాణంబు ♦ నెలమి విడువఁ, గక్కసంబయి భారతి కదలకుండె. ౧౧౬

వ॥ ఇట్లు ముహూర్తమాత్రం బుండి ధైర్యం బవలంబించి ౧౧౭

ఉ॥ శ్రీరఘువీరు భక్తిఁ దన ♦ చిత్తమునన్ స్మరియించి గట్టిగా
నారి బిగించి తీక్ష్ణతర ♦ నారసముల్ పరగించి తచ్ఛరా
సారము వాపి మబ్బు విడ ♦ జానగు భానుని రీతి వెల్గుచున్
ఘోరున శంఖ మొత్తి యనె ♦ భూపతితో భయహీనచిత్తుఁడై. ౧౧౮

సుగంధి॥ చిన్నవానిబోలె నీవు ♦ వీరతాపనుండనా
నన్ను బాణపంజరంబు♦న న్వసింపఁ జేసితౌ
నెన్నవచ్చు నీదుశక్తి ♦ వృద్ధువాట మాన్యతన్
గొన్నవాఁడ వైతి జన్య♦కుంభినీతలంబునన్. ౧౧౯

క॥ కనుమా నాదు పరాక్రమ, మును మూర్ఛిలఁజేతు నిన్ను ♦ మూఁడంబులచే
ననుమాన మేలఁ దప్పిన, వినుమా నా ప్రతిన నేఁడు ♦ విప్రులానాథా. ౧౨౦

తే॥ కలుషసంహారి యని విని ♦ గంగ కరిగి, మూఢమానసుఁడై యందు ♦ మునుగనట్టి
పాపకర్మునిపాపంబు ♦ వడయువాఁడ, నింక సన్నద్ధుఁడవుకమ్ము♦ శంక లేక ౧౨౧

వ॥ అనుటయు వీరమణిన్నృపాగ్రుఁడు మహోగ్రుండై, ౧౨౨

తే॥ ఖరశరంబులఁ బరప నా♦శరము లతని, వక్షమును వ్రచ్చికొనుచు నా♦వలకుదూసి
మఱి యధఃపతితంబులై ♦ సురిగె రామ, చంద్రభక్తిపరాఙ్ముఖ ♦ జనుల మాడ్కి.

ఉ॥ అంతటఁ బుష్కలుండు దహ♦నాభముఁ దీక్ష్ణమునౌ శరంబు భూ
కాంతుని పేరురంబు గురి♦గా విడువన్ గని రెండు తున్కలన్
వింతగఁ జేయ రెండవియు ♦ భీషణలీల శతాంగమధ్యమం
దెంతయు మ్రోయుచు న్బడియె ♦ నెల్లరు నచ్చెరువందుచుండగన్. ౧౨౪

క॥ మఱియొక శరమును వింటన్, భరతసుతుఁ డమర్చి మాతృ♦భక్తిని నా భీ
కరశరమున నిడి విడువఁగ, నరనాథుఁడు దాని ద్రుంచె ♦ నడుమ నడిమికిన్. ౧౨౫

ఉ॥ ఏ విధి నోంతు నీ నృపుని ♦ నే నెటుతీర్తుఁ బ్రతిజ్ఞనంచు దుః
ఖావిలచిత్తుఁడై మది ని♦జార్తిహరున్ రఘురాముఁజేర్చి యా

శీవిష ఘోరబాణమును ♦ జిమ్మఁగ నేగి యురంబు గాడఁగా
నా వసుధేశుఁ డస్వవశు♦డై పడె మూర్ఛమునింగి తేరిపైన్. ౧౨౬

—♦ పుష్కలునిచే రుక్మాంగద శుభాంగదులు మూర్ఛిల్లుట ♦—

క॥ ఆహాకారము లొప్పెను, బాహాబలశాలియైన ♦ భారతి సేనన్
హాహాకారము లెసఁగెను, దేహం బెరుఁగని నృపాల♦తిలకుని సేనన్. ౧౨౭

వ॥ మఱియు సైన్యంబు పలాయనపరాయణం బగుచుండె నంతకుమున్న హను
మంతుండు వీరసింహుం గాంచి యిట్లనియె. ౧౨౮

చ॥ కదలక యుండుమా రణము♦ఖంబున వీరవరేణ్య యెందుఁ బో
యెద విఁక నీ క్షణంబున జ♦యించెదఁ జూడుమటంచుఁ బల్కినన్
మదిని గలంగి యంబుదము ♦ మాదిరి విల్మ్రోయింపుచున్ శుచిన్
ముదిరసుధారలట్ల శర♦పూగములన్ గురియించె నుగ్రుఁడై. ౧౨౯

క. ఆ నిశితశరంబులుఁ దన, మేనునఁ గాడంగఁ జూచి ♦ మేదురరోషం
బూని మది నృవనాత్మజుఁ, డా నరపతి రొమ్ముపగుల ♦ నడచెఁ బిడికిటన్. ౧౩౦

ఆ॥ అట్టి వజ్రతుల్య♦మైనట్టి ముష్టిఘాతంబుచేత మూర్ఛ♦ధరణిఁబడిన
పిన్నతండ్రిఁ జూచి ♦ వేగ శుభాంగదుఁ, డపుమూర్ఛఁ దెలిసి ♦ యతని యన్న. ౧౩౧

ఉ॥ దారుణ మూర్తులౌచుఁ బ్రివి♦దారణ మండలమందుఁ జొచ్చి వా
ర్వారిధరంబులట్ల శర♦వర్షముచే భటకోటి ముంచుచున్
భోరున నార్చుచు న్గదన♦భూమిఁ జికాకొనరించి మీరి సా
మీరినిఁ జేరఁగా నతఁడు ♦ మేనును బెంచుచుఁ బోయి నవ్వుచున్. ౧౩౨

ఆ॥ స్యందనములతోడఁ ♦ జాపధారకులైన, సోదరులను దోకఁ, ♦జుట్టి గిట్టి
నేలఁబెట్టి కొట్ట ♦ నెత్తుటఁ దోగి వా, ర్చేష్ట లుడిగి మూర్ఛఁ ♦ జెందిరపుడు. ౧౩౩

క॥ బలమిత్రుఁడు సుమదునితోఁ, గలనం బొనరించి చాల♦కాలము క్రుధచేఁ
నలయింప నతనిఁ గని పుష్కలుఁ డతి వేగమున వచ్చి ♦ సక్రోధుండై. ౧౩౪

తే॥ నిశితపర్వంబులగు శర ♦ నివహముల న,తండు క్షణమాత్రమునను జై♦తన్యరహిత
మైన పెనుమూర్ఛఁ గొని పడు♦నట్లు జేసెఁ, గాంచె విజయంబు శత్రుఘ్ను♦కటకమపుడు

సీ॥ చంద్రరేఖావతం♦సకుఁడైన రుద్రుండు, వ్యాళహారము లుర♦మందు గ్రాల
స్యందనారూఢుఁడై ♦ యజగవంబును బెల్లు, మొరయింపుచు ధరిత్రి♦మూర్ఛవడిన
స్వజనంబుఁ గన్గొని ♦ ప్రళయకారకుఁ డట్లు, మును త్రిపురంబులఁ♦జనెడు మాడ్కి
సపరివారుండును ♦ సగణుండునై చూచు, వారికి భయకరా♦కారుఁ డగుచు

తే॥ నెదను శత్రుఘ్న భటుల జ◆యింపనెంచి, కోపరక్తాక్షువులను గ◆న్గొనుచు వారి
భక్తరక్షణ దీక్షచేఁ ◆ బరగుఁగాన, వచ్చె భూతేశ మదుద్రివంగ ◆ బవరమునకు.

వ॥ అంత రామానుజుండు దన కభిముఖంబుగ నరుదెంచు సర్వదేవ శిరోమణి యగు నీశానుం గాంచి సన్నద్ధుండై యెదుర్కొనె నప్పుడు పినాకపాణి ధనుష్టంకృతిం గావించి మహాకోపంబున రామానుజుం గాంచి యిట్లనియె. ౧౩౭

ఉ॥ అక్కట యెంతఁజేసెఁ బర◆మాస్త్ర విదుండగు పుష్కలుండు వాఁ
డెక్కడ కేగె భక్తులను ◆ నెక్కటికయ్యమునందుఁ మూర్ఛలోఁ
జిక్కఁగఁజేసె రామపద◆సేవకు నాతని నీవు చూడ లో
నక్కటికంబు మాని జను ◆ నంపెద నొందెద సౌఖ్య మీ యుధిన్. ౧౩౮

వ॥ ఇట్లు నుడువుచు వీరభద్రుం గాంచి యిట్లనియె. ౧౩౯

క॥ మనభక్తుల హింసించిన, ఘనుఁడడుగో పుష్కలుండు ◆ గనుమా, జనుమా
తునుమాడి రమ్మలంతిగఁ, గనకు మతం డన్నిటను న,◆ఖండుడు సుమ్మా. ౧౪౦

వ॥ అనుచు నందిం గని నీవు మహాబలసంపన్నుం డగు ప్రభంజననందనుని జయింపుమని పంచి వారికి సహాయంబుగఁ గుశధ్వజ ప్రచండ భృంగి సుబాహు దమన చండాది ప్రమథగణంబుల నంపునంతఁ బుష్కలుండును మహాగణ పరివృతుండై వచ్చు వీరభద్రుంగాంచి సక్రోధుండై, ౧౪౧

తే॥ వీరభద్రుని హృది పంచ◆క్రూరభీష, ణాశుగంబులఁ బ్రహరింప◆నతఁడు భిన్న
వక్షుఁడగుచుఁద్రిశూలంబు◆వైవ దాని,మించిశరములక్షణములోఁ,◆ద్రుంచెనితఁడు.

ఆ॥ శూలమట్టులగుటఁ◆జూచి ఖట్వాంగంబుఁ, గొనుచుఁ గొనును నసువు◆లనుచు వీర
భద్రుఁ డాగ్రహమున◆భరతాత్మజుని తలఁ, బగులవైవ మూర్ఛఁ◆బడియెనతఁడు.

సీ॥ పరమాస్త్రవిదుఁడగు◆భారతి మూర్ఛను, దేరి తత్క్షణమున◆వీరభద్రు
కరసంస్థితంబైన◆ఖట్వాంగమును ఖర, శరములఁ దునుమాడఁ ◆ జాలఁగినిసి
భారతిరథమును ◆ బగులంగ నడఁచి ప, దాతినిజేయఁగా ◆ నాతఁ డలిగి
పిడికిటిచే బిట్టుఁ ◆ బొడువ నాతం డట్టు, చేసె నిట్టిరువురు ◆ చేవచెడక

తే॥ బూన్కి మోకాళ్ళచే నూరు◆వులను గ్రుమ్మ,
కొనుచు నన్యోన్యజయవధల్ ◆ గోరుకొనుచు
చలమునను బాహుయుద్ధంబు ◆ సలుపుచుండ
నాల్గురాత్రిందివమ్ములు ◆ నడచె నందు. ౧౪౪

క॥ ఒకరైనఁ దగ్గ రెప్పుడు, నొకరైన జయంబుగాంచ ◆ రోపికతో వా
రొకరీతిఁ బోరిరి పురాం, తక పుత్రుఁడు బుష్కలుండు◆దక్షత మెరయన్. ౧౪౫

వ॥ అంత మహాబలుం డగు వీరభద్రుండు వీరాగ్రణి యగు పుష్కలుం గొని యాక సంబున కేగె నక్కడ వారిద్దరు ముష్టాముష్టి బాహాబాహిం గచాకచి నఖానఖిం బోరుచుండు నంతఁ బుష్కలుండు మహాగ్రహంబున. ౧౪౬

తే॥ వీరభద్రునిబాహువుల్ ♦ బిగ్గఁబట్టి, తనరి గళమున నొకతన్నుఁ ♦ దన్నుఁ గ్రింద బడియుసురుపోకటను బడు ♦ బాధనొంది, లేచి పుష్కలునిం గాలఁ ♦ దాచి తాచి.

క॥ కాలానల సన్నిభమగు, శూలాయుధమునను భరత♦సుతకుం డల దు గ్జాలాంచిత మస్తక మవ, లీల న్బడ నేసె భూస్థ♦లి న్మునివర్యా. ౧౪౭

తే॥ భారతినిబట్టి యీ రీతి ♦ వధ నొనర్చి వీరభద్రుఁడు చెలరేగి ♦ వీరభటులు పాఱ సింహధ్వనిని మహా♦ర్భటిని జేసెఁ బోరుటలు మాని కొందఱు ♦ పుల్లవడిరి.

క॥ కొందఱు చని డెందంబునఁ, గుందుచు నుడివిరి సుమిత్రి ♦ కొడుకుం గని మీ నందను బుష్కలుఁ బశుపతి, నందనుఁడు వధించె భండ♦నంబున ననుచున్. ౧౫౦

క॥ ఆ పల్కులు ములుకులు క్రియఁ, దోపఁగఁ జెవులకు దురంత♦దుఃఖంబునకున్ దాపురమగు శత్రుఘ్నుని, నా పశుపతి చూచి యిట్టు♦లనియె మునీంద్రా. ౧౫౧

శా॥ ఓ రామానుజ యో మహాబలుఁడ యో♦హో యేద్వఁగాఁ బాడియే శూరు ల్భండనమందు నిల్గుట భువిన్ ♦ జూడన్ యశంబే కదా హారా హారిఁ బెనంగఁడే త్రిభువనా ♦ లుద్భూత లూగించు మా శూరాగ్ర్యుండగు వీరభద్రకునితో ♦ సూనుండు సామాన్యుఁడే. ౧౫౨

క॥ ఆహా యన జనులందరు, బాహాబలశాలి వీర♦భద్రునితోనే సాహాయ్యముఁ గోరకఁ బం,చాహంబులు పోరె నాతఁ♦డల్పుఁడె చెప్పుమా. ౧౫౩

తే॥ వీరభద్రుని చరితంబు ♦ వినుము మదప, కారి దక్షుని తలద్రుంచె♦క్షణములోనఁద్రిపురదానవ సైనిక♦తతులనెల్ల, నిమిషమాత్రంబునను మున్ను ♦ నిహతిఁజేసె.

క॥ అట్టి బలాధికు భరతుని♦పట్టి మదేభంబు గిన్కఁ ♦ బదపమును వలెన్ బట్టికరంబున నిట్టిటు, నుట్టినిడిన కరణి నొక్క ♦ యూపూగించెన్. ౧౫౫

క॥ కావున నో లవణాంతక ♦ భావంబున వగపువలదు ♦ భరతసుతుని కై నీ వీఁక రమ్మా పోరికిఁ ♦ దావక శూరతనుజూపు ♦ తగ నా యెదుటన్. ౧౫౬

—♦ శివునిచే శత్రుఘ్నుఁడు మూర్ఛనొందుట ♦—

వ॥ అనుటయు శత్రుఘ్నుండు శోకం బుడిగి కార్ముకంబు సజ్యంబుఁ గావించి కోపో ద్రేకంబునఁ బురహరుని శరపరంపరలఁ గప్పె నందు గొన్ని శరంబులు భక్తరక్ష ణార్థ మరుదెంచిన యా విరూపాక్షుని శరీరంబు భేదించి రక్తంబుఁ బ్రవహింపం జేసె, మఱికొన్ని యాకసంబంతయుఁ గప్పుచుండె నంత నుగ్రుండు మహోగ్రుండై

యట్లు సేయ నా యిద్దఱి విశిఖంబులు నీ విశ్వం బంతయు సూదిమోపు నెడంబు లేకుండ నీరంధ్రింబుగఁ గప్పుచుఁ జిత్రకారకులకును జిత్రింబుఁ గొల్పుచుండె మఱియు నా శరంబు లొండొంటిక్ దాకుచుఁ బోరుటఁ జూచి సర్వమోహా నంబును, లోకసంహారకారకంబును నగు మహాప్రళయం బాసన్నంబైన దని చూపరులు భయంబు నొందుచుండిరి. కదనవీక్షాసక్తిచే విమానారూఢులై యరుదెంచిన ఖేచరు లుండుటకు సందులేక తొలంగి ఖపురప్రాంతంబున నుండి చూచుచు. ౧౫౭

ఉ॥ ఈతఁడు మూఁడులోకములు ♦ నేర్చి సృజింపఁగఁ బ్రోవఁజాలు వాఁ
డీతఁడు రామచంద్ర పర♦మేశ్వరనాయక సోదరుం డహో
యీతరి వీరిలో విజయ♦ మెవ్వఁడు బొందుఁ బరాజయం బప
ఖ్యాతిఁ దలిర్ప నేఁడుఁ బడ♦యంగల వాఁడెవఁడో ధరాస్థలిక్. ౧౫౮

వ॥ ఇట్లు ప్రశంసింపుచుండిరి. ౧౫౯

తే॥ ఇట్టు లేకాదశాహంబు ♦ లిద్ద ఱొక్క, వడువునను బోరి రంతట ♦ ద్వాదశాహ
మందు లవణారి సవనారి♦నడప నెంచి,విడిచె బ్రహ్మాస్త్రమును గ్రోధ♦వివశుఁ డగుచు.

మ॥ అతఁ డా యస్త్రమెఱింగి సవ్యోనుచుర్ ♦ స్వాంతంబునక్ బల్ కుబ్ధా
న్వితుఁడై బ్రహ్మశిరోభిధానశరమున్ ♦ వే పంపఁగాఁ బోయి ప
ద్ధతి మధ్యంబున దాని మ్రింగుట సుమి♦త్రాపుత్రుఁ డీక్షించి వి
స్మితిచే నే నిఁక నేమిసేయు దనుచుక్ ♦ జింతాబ్ధిలో నుండగక్. ౧౬౧

క॥ హరుఁ డనలాభం బగు శిత, శరమొక్కటి బిట్టు విడువ ♦ శత్రుఘ్నుని పే
రుర మది పగల్చ నాతం, డరదంబునఁగూలె మూర్ఛ ♦ నంది మునీంద్రా. ౧౬౨

తే॥ భటయుతంబుగ నా మహా♦కటక మప్పు, డటమటంబును జెందె నా ♦ యభవునాజ్ఞ
దండిమగలగు చండప్ర♦చండముఖులు, బడఁగఁ జేసిరి శత్రుఘ్న♦భటులనంత. ౧౬౩

ఆ॥ మూర్ఛ మునిగియున్న ♦ పుష్కలు శత్రుఘ్ను, స్యందనంబునందు ♦ సరగఁజేర్చి
సైనికుల్ కరంబు ♦ సంరక్షణముసేయు, చుండి రదియు వాయు♦సూతి చూచి.

సీ॥ ప్రళయకారకుఁడైన ♦ పరశివుని జయింప, నెంచి రాముని మది♦నుంచి మించి
స్వీయయోధులచేత ♦ శ్రీరామనామంబు, స్మరియింపఁజేసి తా♦స్మరణఁజేసి
తీవ్రింబుగాఁ దోఁక♦ద్రిప్పుచు రుద్రున, కభిముఖంబుగఁబోయి ♦ యనియె నిట్లు
శ్రీరామభక్తు హిం♦సించి ధర్మమునకు, బ్రతికూలమైన ప్ర♦వర్తనంబు

గీ॥ జేసినాడవు నిన్ను శి♦క్షించువాఁడ, నెప్డు రాముని పాదము ♦ లెద స్మరించు
భర్గుఁడంచును,మునుమునుల్ ♦బలుకవింటి,నహహాయిపుడంతయునబద్ధ♦మగుటఁగంటి

—♦ హనుమంతుం డీశ్వరుని పరాజయంబు నొందించి యతనిచే వరంబులఁ బడయుట ♦—

క॥ సురమానవ సంపూజ్యుఁడు, స్మరియించిన మాత్రమునను ♦ సకలాఘంబుల్
బరిమార్పఁదగిన యా రఘువరు సేవాపరుల మూర్ఛఁ ♦ బరపితివిక దా ౧౬౬

వ॥ కావున. ౧౬౭

తే॥ రామభక్తి పరాఙ్ముఖ♦రాజమాళి, మూడులోకాలు వనధిలో ♦ ముంపఁజాలు
నిన్నుఁగని గగనచరులు ♦నివ్వెరపడఁ, బదిలముగ నుండు రణమునఁ♦బడఁగఁజేతు.

వ॥ ఇట్లు నుడువు హనుమంతుం గాంచి శివుం డిట్లనియె. ౧౬౮

ఉ॥ మానవదేవరాక్షస న♦మస్కృతుఁడౌ రఘురాముఁడౌఘ నా
మానసమందుఁ బాయఁడను♦మాట నిజంబు నిజంబుఁ బల్కితో
వానరసింహ నా కతఁడు ♦ స్వామియ యైనను భక్తుఁగావఁగాఁ
బూనిక నింతచేసితిని ♦ బుద్ధి నెరుంగక కాదు పావనీ. ౧౭౦

ఉ॥ రాముని జన్న మంచు రఘు♦రాముని యశ్వమటంచు మిమ్ము (శ్రీ)
రాముఁడుఁ బంపెనంచు మది ♦ రంజిల వింటిని గాని చేసితిన్
నీమము రాజుఁబోలి వ నిది ♦ నిక్కము భక్తుని నిస్త్రపుల్ ననున్
రాముఁడె ప్రోచుఁగాక యప♦రాధములన్ క్షమియించి మారుతీ. ౧౭౧

క॥ తన భక్తుల బాధించితి, నని మనమున రాముఁ డించు♦కంత క్రుధంబున్
గొనుఁ గాని నిజముఁ గని యై, ననుఁ గనఁడె దయార్ద్రదృష్టి ♦ నన్ను నరపతిన్.

క॥ ఈ విధమునఁ బల్కఁగ విని, పావనికోపమునఁ బెద్ద♦బండను వైవన్
మావులతో సారథితో, వావిరిఁ దదథము భూమిఁ♦బడె శకలములై. ౧౭౩

వ॥ అప్పుడు ఖేచరులు ప్రభంజననందనుం గాంచి యో యాంజనేయ విశ్వంభరా
రథుని రథం బీ రీతిని జూర్ణంబుఁజేసిన వారెవరును లేరు, నీవు మహావీరుండ వని
యగ్గింపుచుండి రా సమయంబున. ౧౭౪

క. విరథుఁడగు శరధిశరధిన్, బరుగునఁ జనుదెంచి నంది♦పల్కెను నా మూ
పురమునఁ గూర్చొని పోరుము, హర యనుచున్ బ్రీతి నాతఁ♦డట్లొనరించెన్. ౧౭౫

క. వృషభస్థితుఁడై వచ్చెడి, విషమాక్షుని జూచి కీశ♦వీరుఁడుఁ గ్రుధచే
విషమం బగు శిల నక్కును, విషధరములు చెదరిపార ♦ భేదించె వడిన్. ౧౭౬

తే॥ ప్రస్తరవిపీడితుం డగు ♦ భర్గుఁడలిగి, తీక్ష్ణ మగ్నిప్రభాభంబుఁ ♦ ద్రిశిఖమైన
శూలమును వైవ నేర్పునఁ ♦ గేలఁబట్టి, పెల్లుచిదురుపలుగఁ దాని ♦ విరిచె నతఁడు.

మత్తకోకిల॥ వానరోత్తముచేత శూలము ♦ భగ్నమై చనఁజూచి యా
శానుఁ డద్భుతమొంది వెంటనె ♦ సర్వలోక వినిర్మితం

బైన శక్తిని వైవఁగా నది ♦ యక్కునుఁ బగిలింపఁ గా
లూనలేకను బిమ్మిటి న్నడి ♦ యుండె యొక్క_క్షణంబులోన్. ౧౭౮

మత్తకోకిల॥ లేచి బాధ గణింప కష్టు వలీముఖేందు్రడు భూరుహం
బేచి తెచ్చి కపాలధారి ఫణీశభూషిత వక్షమున్
జూచి సూటిగ వైవ నాహతిఁ ♦ జూక నుండగ లేక నా
తా్రిచులన్నియుఁ గ్రిందిలోకము ♦ దాగఁబోయెను భీతిచేన్. ౧౭౯

ఉ॥ విచ్చి యురంబు నెత్తురు స్రవింపఁగ నా హనుమంతుఁ జూచి లో
హెచ్చగు కోపమూని ప్రమథేశుఁడు వల్కె వనేచరాధమా
యిచ్చట నున్నఁజచ్చెద వికెయ్యెడకైనను బారిపో మ్మిదే
వచ్చె నటంచు రోకలిని ♦ బట్టి కరంబుల బిట్టువైవఁగాన్. ౧౮౦

క. శ్వసనతనూజుం డా ది,గ్వసనవినిర్ముక్త మగుచు ♦ వచ్చెడి ముసలం
బసమప్రక్రియఁ గని వే,ద్రెసకు న్వంచించి తొలఁగె ♦ ధీరత మెరయన్. ౧౮౧

వ॥ ఇట్లంజనీనందనుఁడు రామస్మరణంబు సేయుచు ముసలంబును దప్పించుకొన నది భూతలంబు భేదించి రసాతలంబునకు దూటిచనియె. ౧౮౨

ఉ॥ రోకలితీరుఁజూచి మది♦రోషము నూని మరుత్సుతుండుఁ దా
వీఁకఁ బెకల్చి తెచ్చి పృథి♦వీధర మా హరుమీద వైవ నా
శీకముచేత దాని విద♦లింపఁగఁ జూచుతరిన్ ద్రుమంబుఁ జీ
కాకువడంగవైచె నది ♦ ఖండముఁ జేయఁగఁ జూచునంతలోన్. ౧౮౩

ఆ॥ పవనసూతి పెద్ద ♦ బండవైచిన దాని, హరుఁడు ద్రుంపఁదలఁచు ♦ నంతలోనఁ
బ్లవగుఁ డశ్మవృక్ష♦వర్షంబుఁ గురియించె, శివుఁడుఁ గరము లాడ♦కవశుఁడయ్యె.

ఉ॥ అంతటఁ బోకఁబావని పు♦రాంతకుఁ దోకను జుట్టి మోది కా
సంతభయంబు లేక ద్రుమ♦శైలములన్ గురియింప నందియున్
స్వాంతమునందుఁబొందె భయ♦మందెఁ బురారి రుషంబుఁగాంచె లో
నెంతయు విహ్వలత్వము ప♦యిన్ శకలీకృతుఁడయ్యెఁ జంద్రుఁడున్. ౧౮౪

చ॥ మఱల సదా సదాగతికు♦మారుఁడు విహ్వలుఁ జేయ నిల్వ దు
ర్భరమయి యా సదాశివుఁడుఁ ♦ బల్కెను నిట్లు రఘూత్తమానుగా
యఱిముఱిఁ జూడ నింతటి మ♦హత్తరమౌ పనిఁ జేయగల్గి నా
పరయఁగ నీవ ధన్యుఁడ వ♦హా నినుఁబోలెడివార లుండిరే. ౧౮౫

క॥ దానతపోయజ్ఞంబులఁ, గాను సుమా నేను సులభ♦గమ్యుఁడ నిను నా
మానసమున మెచ్చితి నను,మానముతే దొకవరంబుఁ ♦ మానుగఁగొనుమా. ౧౮౬

వ॥ సంతోషితస్వాంతుండై యిట్లు పలుకుచున్న శంకరుఁగని శ్రీరామకింకరుండు మందహాసంబు సేయుచు నిర్భయంబుగ నిట్లనియె. ౧౮౮

క॥ రాముని సత్కృప విను లో, లేమియు లేదయ్య నాక • హీశాభరణా
కామితఫలదా యైనను, గామితమా వరమొకండు • గల దిమ్ము శివా. ౧౮౯

ఉ॥ పోరున నీ సుతుండుఁ బోరి • పోవునటుల్ పొనరించెఁ బుష్కలుఁ
వీరుఁడు లక్ష్మణానుజుఁ బ • వితుని మూర్ఛను ముంచి తీవు నీ
వారలు మా భటాళి భువి • పైఁ బెనుమూర్ఛను ముంచినారు మా
వారిని దేర్ప ద్రోణగిరి • వైశముగాఁ జని తెత్తు నోషధుల్. ౧౯౦

ఉ॥ అచ్చటఁ బాకశాసన భ • టావళితో బవరంబుఁ గల్గునేఁ
జెచ్చెరవత్తునంచు నిఁకఁ • జెప్పఁగఁజాలను దేవదేవ నే
వచ్చెడు దాక వీరి నిట • శ్వాపద భూతపిశాచ ఢాకినుల్
చొచ్చి కలంచి వ్రచ్చి తినఁ • జొప్పడకుండఁగఁ గావఁగా వలెన్. ౧౯౧

వ॥ అనుటయు సర్వజ్ఞుండు నట్లకాక యని తన ప్రమథగణంబులతో నా మహాశ్మశానంబునఁ గాపుండి యోధుల కాయంబుల కపాయంబు రాకుండఁ జూచుచుండె నంత హనుమంతు డీశ్వరాజ్ఞ వడసి.

—• హనుమంతుండు ద్రోణాద్రియం దుండు దేవతలఁ బరాభవించుట •—

క॥ ద్వీపముల ననేకము లగు, ద్వీపవతుల నగరములను • వివిధాటవులన్
ద్వీపవతీనాథులఁ దా, నే పఱకఁ దరించి మింట • నేగఁ దొడంగెన్. ౧౯౩

వ॥ ఇట్లు పోయిపోయి పాలేరు నతిక్రమించి ద్రోణాద్రిం జేరి దానిఁ దోఁకం జుట్టి పెల్లగించి శిరంబున నిడికొని రణ ప్రదేశంబునకు రాఁబోవుతరి. ౧౯౪

ఆ॥ పర్వతంబు కదలఁ • బారుట వీక్షించి, పాలకుల్ కరంబు • భయముఁజెంది
యంద రాగులాడి • యాహారవంబులఁ, జేసిరపు డిదేమి • చిత్ర మనుచు. ౧౯౫

ఆ॥ ఎవ్వఁడీ నగేంద్ర • మెత్తఁగాఁ దగె మన,మీ యపాయ మడఁప • నే యుపాయ
మనుచుఁ గూడివచ్చి • హనుమంతుఁ గని దీని, విడువు మిప్డు కీశ • విడువవేని. ౧౯౬

క॥ చిచ్చులు గ్రక్కెడి శరములఁ, జచ్చితి వని పఱప నతఁడు. • చాలఁ గుపితుడై
చెచ్చెరఁ బదముల నడఁచె వి,యచ్చరనాథుండు రాక్షు • సావళిఁబోలెన్. ౧౯౭

క॥ కొందఱఁ బాదతలంబులఁ, గొందఱఁ బెడచేత బిట్టు • కొందఱఁ దోఁకన్
గొందఱ శృంగంబునఁ దాఁ, గొందల మొందంగఁగొట్టి కూల్చె ధరిత్రిన్. ౧౯౮

క॥ కొందఱు నెత్తుటఁ దోగిరి, కొందఱు సాధ్వసముఁజెంది • కుందిరి యిటు వా
రందఱుఁ గూలిన మిగిలిన, కొందఱు పురుహూతుఁగూడు • కొనిరి మునీంద్రా. ౧౯౯

సీ॥ క్షతజపరిప్లుత ♦ గాత్రులై వచ్చిన, స్వభటవర్గము సుర♦స్వామిచూచి
యేల నీరీతి మీ♦రందఱు భీతిచేఁ, బదములుఁ దొట్రిల ♦ వచ్చినారు
మిమ్మిట్లు నెత్తురు♦గ్రమ్మఁగొట్టినవాఁడు, దైత్యుఁడో రాక్షసా♦ధముఁడొ తెల్పుఁ
డంత నే నేగి యా♦యధముని బంధించి, వచ్చెద నిజమును ♦ బల్కుఁడనిన

తే॥ భటులు విని దీనవాక్కులఁ♦బల్కిరిటుల, నయ్య యేమని చెప్పుదు♦మాతఁడెవఁడొ
మర్కటాకృతి నున్నాఁడు ♦ మహితబలుఁడు, ద్రోణగిరిఁ దోకతోఁజుట్టి♦త్రోవఁబట్టె.

క॥ పోఁజూడఁగ మే మాతఁడు, బోఁజూడఁగలేక జముని, ♦ బోఁజూడు మటం
చోజన్ శస్త్రాస్త్రంబుల, బేజా ఱేసితిమి చాలఁ ♦ బిఱుసన కతనన్. ౨౦౧

వ॥ అంత నా వానరుండు మహోగ్రుండై మన వారల మోకాళ్ళఁ గ్రుమ్మి మోచేఁ
తులం బొడిచి కాల నార్చి నేలన్ ద్రోచి చపేటంబుల నడఁచి యి ట్లనేకులఁ
గతాసులన్ జేయ మే మతని పదప్రహారంబుల భిన్నగాత్రులమై కాయంబుల
నుండి శోణితంబులుఁ గార మా పూర్వపుణ్యంబున బ్రతికి యీ వర్తమానంబు
మీకుఁ జెప్పుటకై వచ్చితిమని తెలుప నగారి పురారి వడువున రోషంబు వహించి
మహాబల సమన్వితు లగు సురలం గాంచి యిట్లనియె. ౨౦౨

ఉ॥ రండు నిలింపు లిప్పుడు స♦రాసరి ద్రోణనగంబుఁ జేరఁగాఁ
బొండు కపీంద్రు నుద్దవిడి ♦ పొట్టవియన్ బడఁదన్ని కట్టి వే
తెండు మదీయ సన్నిధికిఁ ♦ దేకువ నందరఁ జంపె నా మహా
ఘుండు వినుండుఁ బట్టఁ బ్రతి♦కూలత నుండినఁ జంపుఁడందరున్. ౨౦౩

తే॥ అనుచు నుడివిన పతినుడు♦లాలకించి, సురలు ద్రుతగతిఁ జని కపిఁ ♦ జూచి యస్త్ర
శస్త్ర తోమర ముద్గర ♦ శక్తి ఖడ్గ, పరశు ముఖ్యాయుధంబులఁ ♦ బరపునంత.

మ॥ హనుమంతుం డవి లెక్కసేయక మహో♦గ్రాకారుఁడై హస్తతా
డన పాదాహతి ముష్టిఘాతములఁ గ్రో♦డంబుల్ విభిన్నంబులై
చనఁగాఁ జేసి చపేటజానుహతులన్ ♦ సర్వాంగముల్ పిండిగా
నొనరింపంగ గతాసులై పడిరి జ♦న్యోర్వీస్థలిన్ నిర్జరుల్. ౨౦౪

క॥ హతశేషు లరిగి వాస్తో, ష్పతి కీ వృత్తంబుఁ దెలుపఁ ♦ బరమ క్రోధా
న్వితుఁడై సర్వ సుపర్వుల, నతనిం బోరిఁగొనుఁ డటంచు ♦ నంపె మునీంద్రా.

ఉ॥ వచ్చెడివారిఁ జూచి యనె ♦ పావని యో సురలార రాకుడీ
వచ్చినవార లే మయిరొ ♦ వారి యవస్థలఁ జూచినారె మీ
రిచ్చట కేలవచ్చెద రిఁ♦కేగుడుఁ గాదని వచ్చినన్ గటా
చచ్చెద రెంతయు న్నిజము ♦ చక్కఁగఁ జెప్పితి జాలిచేత నేన్. ౨౦౫

ఆ॥ అనుచు నెంతఁ జెప్పి♦నను వారు వినక వై, శ్వానరోగ్రకీలఁ ♦ బడఁగఁబోవు
మిడుత లట్ల యతని ♦ మీదిమీదికిఁ బోయి, పఱపి రొక్క మొగిని ♦ బాణతతుల.

వ॥ ఇట్లుండ రొక్కసారి పరశు పట్టిస కరవాల శూల ముద్గర తోమర భిండివాల గదా కుంతాద్యఖిలాయుధంబుల నొప్పింప నతండుఁ బ్రళయకాలాభీల మహానలంబు చందంబున మండిపడి దుర్నిరీక్ష్యుండై యందఱ శిలాపాతంబున రూపుమాప హత శేషుం డొక్కం డిందు కింజేరి యిట్లనియె. ౨౦౯

క॥ ఆ కపిబల మేమో గిరిఁ, దోఁక న్బెకలించి వైవఁ ♦ దున్గిరి మన వా
రీ కబురు మీకుఁ జెప్పఁగఁ, బాకహరణ నే నొకండ ♦ బ్రతికితిని జుమా. ౨౧౦

క॥ ఆ నుడులకు వాస్తోష్పతి, మానసమునఁ దలఁకి దురభి♦మాన ముడిగి వే
దీనతఁ జని వాచస్పతి, కానతుఁడై యిట్టులనియె ♦ నతివినయమునన్. ౨౧౧

తే॥ ఎవఁడయా వాఁడుజూడఁగఁ♦బ్లవగుఁడగును, ద్రోణశైలంబుఁగొనిపోవఁ♦దొడఁగినాఁడు
వీఁక నే నతిబలుల న♦నేక సురల, శస్త్రపాణుల నంపినఁ ♦ జంపినాఁడు. ౨౧౨

వ॥ అనిన బృహస్పతి యిట్లనియె. ౨౧౩

సీ॥ రావణ కుంభక♦ర్ణ ముఖాదిదైత్యుల, విగ్రహంబునను జం♦పించె నెవఁడు
జంబుమాలిని మహా♦శౌర్యధుర్యుం డగు, నక్షుని జంపిన ♦ దక్షుఁడెవఁడు
భుజబలంబునఁ బేరుఁ♦బొందిన రాక్షస, కోటులఁ దున్మిన ♦ మేటి యెవఁడు
లాంగూలవహ్నిచే ♦ లంకాపురము బూది, యానట్టు చేసిన ♦ యలఘుఁ డెవ్వఁ

తే॥ డాతఁ డీతఁడ హనుమంతుఁ ♦ డనుచు నెఱుఁగు
మమరనాయక రాఘవుఁ ♦ డశ్వమేధ
యాగమును జేయుచున్నవాఁ ♦ డతని వీతి
మారహరుభక్తుఁ డగు వీర♦మణి హరించె. ౨౧౪

క॥ ఆరామచంద్ర యోధులు, గారీశునిచేతఁ బొలియఁ♦గా నోషధులన్
వారిన్ బ్రతికింపఁగ నీ, ధీరుం డీ గిరికి నేగు♦దెంచె సురేంద్రా. ౨౧౫

తే॥ అమితవీరులతోఁ బోర♦నరిగి నీవు, వర్షశతములకైన నా ♦ వాయుసుతునిఁ
గలహ మందు జయించుట ♦ కల్లయితఁడుఁ, గోరిన వొసంగి కరుణను♦గోరుకొనుము

—♦ దేవతలు హనుమంతునకు సంజీవి నిచ్చుట ♦—

తే॥ దేవగురుభాషితము విని ♦ త్రిదశనాథుఁ, డాంజనేయుండు రామకా♦ర్యార్థమిటకు
వచ్చెననుచు నెఱింగి లో♦భయమువాసి, సంతసింపుచు ననె బృహ♦స్పతినిజూచి.

ఉ॥ పావని ద్రోణశైలమును ♦ బట్టుకపోయిన దేవతాళికిన్
జీవనమార్గ మెట్లులో వ♦చింపుము నీ వికనో గురూత్తమా

కావున నట్టులైనఁ గపి ♦ కారుణికుండుగఁ జేసితేని యీ
దేవతలెల్ల సౌఖ్యమునఁ ♦ దేరుదు రొందు ముదంబు రాముఁడున్. ౨౧౯

(భుజంగ ప్రయాతము.)

సునాశీరుపల్కుల్ ♦ సురాచార్యుఁ డాలించి, నాకేశునింద్రున్ ♦ శ్రితామర్త్యుఁ గొంచున్
హనూమత్ప్రరుంధ ♦ న్మహాగంబుఁ జేరన్, జనె న్గాంచె ధీరున్ ♦ క్షమ న్గ్రాలువానిన్.

వ॥ ఇట్లు బృహస్పతి ప్రముఖులగు సర్వసుపర్వులు మరున్నందనునకు నమస్కరించి రంత నింద్రప్రేరణంబున వక్తయగు వాచస్పతి యిట్లనియె. ౨౨౦

చ॥ తెలియక నీ పరాక్రమము ♦ దేవత లిట్టు లొనర్చినారు కో
సలపతి రామమూర్తి పద♦సారససేవ నొనర్చు మేటి వీ
వలకడ కేల వచ్చితివి ♦ మారుతనందన యింత కృత్యమెం
దుల కొనరించి తీవు ఘన♦దోర్బల మర్దితదేవ తెల్పుమా. ౨౨౧

క॥ చేతులు మోడ్చుచు నా పనిఁ, జేతోమోదమున మేముఁ ♦ జేతుము నీ వీ
రీతిని భయదాకారస, మేతుఁడు గావలదు చూడు ♦ మింద్రుని దయచేన్. ౨౨౨

ఆ॥ ఇటుల నుడువునట్టి ♦ బృందారకాచార్యు, వచనములకు గంధ♦వహునిసూనుఁ
డలరి పలికె నమరు♦లార సురాచార్య వినుఁడు వచ్చినట్టి ♦ పనిని జెపుదు. ౨౨౩

ఆ॥ వీరమణి నృపాల ♦ వీరుని రణమందు నీలగళుని చేత ♦ నిహతులైన
యోధవరుల జీవ♦యుతుల సేయఁగ ద్రోణ, పర్వతము హరింప ♦ వచ్చినాఁడ.

క॥ బలదర్పితు లెవరైనను, జలమున నా పనికి నడ్డు ♦ సలిపిన నే వా
రలనందర నిపు డంతకు, నిలయమునకు నంపువాఁడ ♦ నిజమిదిసుండీ. ౨౨౪

తే॥ బవరమందునఁ బొలిసిన ♦ భటుల జీవ,యుతుల సేయున దీ ద్రోణ♦మో తదౌష
ధములొ యెరిగింపుఁడయ్య మీ♦ర్దానిననిన,నమరులానతులై యౌష♦ధములనొసఁగి.

క॥ పురుహూతుని ముందిడుకొని, పరమానందంబుతోడ ♦ భయవిరహితులై
సురలోకముఁ జేరిరి యా, కరువలిపట్టియును నేగెఁ ♦ గదనస్థలికిన్. ౨౨౫

సీ॥ సకలామర మనుష్య ♦ సంస్తూయమానుఁడై, సాధువాదము లాక♦సమున నిండ
నింతయద్భుతకార్య♦మెవఁడు సేయసమర్థుఁ, డనుచుఁ గొందఱు తన్ను ♦ గనుచునుండఁ
జని సదాశివుచేత ♦ సంరక్షితుండైన, పుష్కలు మృతుఁ జేరఁ ♦ బోయి మంత్రి
సుమతిని రావించి ♦ చూడు వీరందరఁ, బ్రతికింతు నిపుడంచుఁ ♦ బలికి భరతు

తే॥ కొడుకు శిరమును దనువుతో ♦ గూర్చి చిత్త, వాక్ఛరీరంబులను రామ♦భజనకాని
యన్య మెఱుఁగనివాఁడ నే♦నైతినేని, బ్రతుకునని భేషజం బుంచె ♦ వక్షమందు.

క॥ ఉంచినమాత్రంబుననే, యించుక బాధైన నాత ♦ డెఱుఁగక బల్ ని
దిరించిన చందంబున జృం, భించి కనుల్ విచ్చిచూచి ♦ భీకరతనుఁడై. ౨౨౯

ఆ॥ ఏడి వీరభద్రుఁ ♦ డేది నా చేధను, వేది శరధి యనుచు ♦ నెదుటఁజూచి
మూర్ఛనొందఁజేసి ♦ పోయె నిష్టాతని, బట్టి యముని జూఁడ ♦ బంపువాఁడ. ౨౩౦

క॥ ఈ రీతిఁబల్కఁగా విని, వీరుం డక్షాంతకుండు ♦ వీరవరా నీ
వారయఁ గడు ధన్యుండవు, శూరుఁడవు భవాదృశులను ♦జూడ జగమునన్. ౨౩౧

తే॥ భండనంబున నా వీర♦భద్రుచేత, హతుఁడవై రాముని యనుగ్ర♦హమునఁజేసి
బ్రతికితివి రమ్ము పెనుమూర్ఛ♦వడసినట్టి,నీదు పినతండ్రిఁజూడనో♦నిఖిలవినుత. ౨౩౨

క॥ అనుచుం జని జన్యాంగణ, మునఁ బురహరశరవిపీడఁ ♦ బుచ్చుచు మూర్ఛల్
దను వెఱుఁగకున్న శత్రు, ఘ్నునిఁ జేరఁగ బోయి గాలి ♦ కొడు కిట్లనియెన్. ౨౩౩

ఉ॥ రాజవరా ! మహాబల ప♦రాక్రమ ! జన్యధరాతలంబునన్
దేజము వాసి మూర్ఛవడి♦తే యిఁక లెమ్ము బిరాన నంచు నా
యాజితనూజు వక్షమున ♦ నౌషధముంచి వచించె నిట్టు నే
నాజనిబ్రహ్మచర్య సుమ♦హావ్రత మూనితినేని తప్పకన్. ౨౩౪

తే॥ బ్రతుకుఁగా కీతఁ డనుచును ♦ బల్కునంత, నెక్కడెక్కడ శితికంఠుఁ♦డేడి వాటి
పోయెరా వీడి యీరణ♦భూమి ననుచు, నొడుఁగఱచుచు నా శత్రు♦హంత లేచె.

క॥ అంతటఁ గాలాంతకుచే, నంతము నొందిన భటాళి ♦ హనుమంతునిచే
వింతను గొన జనులందఱు, వంత లుడిగి యొక్కసారి ♦ పడసె నసువులన్. ౨౩౬

వ॥ అప్పు డందఱు రోషపూరితస్వాంతులై యుద్ధోన్ముఖులగుచు దమతమ రథంబులం దధిష్ఠించి గాత్రంబుల రక్తంబులు గారుచుండ శాత్రవాభిముఖులై పోవుచుండి రట్టియెడ వీరభద్రుని బుష్కలుండును, నందీశ్వరు వాయునందనుండును, దిగ్పు రఘ్నుని శత్రుఘ్నుండును, జండీశ్వరుని గపిధ్వజుండును దలపడి రందు. ౨౩౭

ఆ॥ కార్ముకంబు మ్రోయఁ♦గాఁ జేయు చీశ్వరు, నాలమునకు రమ్మ♦టంచుఁ బోవు
శత్రుమథను జూచి ♦ సమరశూరుం డగు, వీరమణి నృపాల♦వీరుఁ డలిగి. ౨౩౮

క॥ ఎడసొచ్చి రాజ నీవెక్కడ కేగెద విపుడు శివుని ♦ కడకా నిలు నీ
కడఁకంతయు వే చూపుము, కడచనగన్ జేతుఁ బిదప ♦ ఖరశరములచేన్. ౨౩౯

వ॥ ఇట్లు పల్కుచుఁ దలపడియె, నంత నయ్యిరువు రన్యోన్య ప్రహారణంబుల ముని విస్మయకారకం బగు బవరంబు సేయునప్పుడు. ౨౪౦

ఉ॥ వీరమణిప్రభుండు రఘు♦వీరు శతాధికముల్ శతాంగముల్
భ్రోరన నూవులంతలుగ ♦ ముక్కలుసేయఁగఁ గోపభీకరా

కారముచే నితం డనల♦కాండము నేయఁగ బోయి సైన్యముల్
నీరుగఁ జేయుచుండ నవ♦నీపతి కోపపరీతచిత్తుఁడై. ౨౪౧

సీ॥ వారుణాస్త్రంబున ♦ వారించుటయు దానిఁ, దనవారు శీతార్తిఁ♦ బొనుగువడుట
వీక్షించి లవణారి ♦ యా క్షణంబున మారు, తాస్త్రంబువైచె నా ♦ యస్త్రజనిత
వాతంబునను వారి♦వాహము ల్చెదరి ది,గంతంబులను జేరె ♦ నఖిలబలము
స్థ్నాస్థలిఁగాలూనఁ♦గా లేక నిటునటుఁ, బోసాగె నది చూచి ♦ భూమినాథుఁ
తే॥ డలిగి శైలాస్త్రమునువింటి♦యందుఁగూర్చి, వైవరణభూమిమ్రోయుచు♦వాయువడఁగె
నది గనుంగొని సౌమిత్రి ♦ భిదురశరము విడుచునంతనె తుముర్రైరి ♦ వీరభటులు.

క॥ నెత్తుటఁ గొందఱు యోధులు, జొత్తిలి యవశత్వము♦నను జొక్కుచు నుండన్
జిత్తరమై తోచెను రణ, మత్తరిఁ గనువారి కో మ♦హామునివర్యా. ౨౪౩

శా॥ ఆరే డాగ్రహమంది వైరిజన సం♦హారం బొనర్పంగఁ బ్రా
పై రాజిల్లి మహాద్భుతం బయిన బ్ర♦హ్మాస్త్రంబు సంధింపఁగా
వీరుం డా లవణాంతకుండు మును శ్రీ♦విశ్వామిత్రుండొసఁగిన దత్త వి
స్తారోదగ్రరిపుప్రమోహన మహా♦స్త్రంబుల్ బ్రయోగించినన్. ౨౪౪

తే॥ వీరమణిభూమిపతిచేత ♦ విడువఁబడిన, బ్రహ్మ దైవత శరమును ♦ బథ్య రెండు
ముక్కలుగఁజేసిపోయియా♦పుడమి తేని,వక్షమునఁగాడఁగామూర్ఛ♦వడియెనతఁడు.

సీ॥ ఆ మోహనాస్త్ర జ♦న్యములైన శరములు, వేలకొలందిగా ♦ వెడలి ప్రమథ
గణముల నృపు వీర♦గణములఁ బెనుమూర్ఛ, నందింపఁ గొందఱు♦హరునిపాద
ముల మీఁదఁ బడిరి యం♦దులకు ధూర్జటి యల్గి, స్యందనారూఢుఁడై ♦శత్రుమథను
నెదిరింపఁగా నాతఁ ♦ డిష్వధి సజ్జంబుఁ, గావించి రణభూమిఁ ♦ గడఁక నిల్చెఁ
తే॥ నంత నిద్దఱుఁ దీక్ష్ణత♦రాంబకముల, నస్త్రప్రత్యస్త్రముల నిశా♦తాయుధములఁ
బ్రథనమాదీపిత దిగంత♦రాళమైఘ, నారినాశనముగఁ జేసి ♦ రమలయశులు.

క॥ ఆయోధన మీరీతిగ, నే యోధులు మున్నుఁ జేసి ♦ యెరుఁగరు సూడై
తేయామరవర్గములో, వేయేలను వారిసే ప్ర♦భీతులఁజేసెన్. ౨౪౭

క॥ ఆ కదనమందు మిక్కిలి, వ్యాకులితుం డగుచుఁ గరము ♦ లాడకఁ గడుఁ జీ
కాకును బడు శత్రుఘ్ను న,నోకహచరవర్యుఁ డిట్లు ♦ నుడివె మునీంద్రా.

—♦ శ్రీరాముఁడు ప్రత్యక్షంబగుట ♦—

తే॥ స్వాంతమందున భక్తార్తి♦హరుని రామ,భద్రుని దలంచుమాయంచుఁ♦బలుకనతఁడు
ప్రాణహరణంబు సేయఁబో♦ల్పడియెశూలి, యన్నహానాథవచ్చిన♦న్నరయుమయ్యా.

మ॥ మును నీ సత్కృపఁ దాటగల్గిరి కదా ♦ మోపాది * లేకుండ శు
గ్వనధిన్ భక్తు లనేకు లవ్యయకృపా♦వార్ధీ రణక్షోణిఁ దీ
రని కష్టంబుల నొందు నన్ను మనుపన్ ♦ రావా పరంధామ పా
వననామా యిఁక జాగు వల్దనుచు లోఁ ♦ బ్రార్థింపఁగా నంతలో. ౨౫౦

క॥ ఇందీవరదళతను నర, విందాక్షుని నైణశృంగ ♦ విలసితకటు సా
నందాత్ముని దీక్షితు జన, మందారుని విస్మయంబు ♦ మదిదోఁపఁగనెన్. ౨౫౧

క॥ ప్రణతార్తిహరుని శ్రీరా,ముని గాంచిన యంత దుఃఖ♦ముక్తుం డయ్యెన్
మునినాథ తదనుజన్ముఁడు, హనుమంతుఁడు మ్రొక్కెఁ దత్ప♦దాంబుజములకున్.

తే॥ ఇట్లునతుఁడౌచుఁ బల్కెనో♦యినకులేశ, భక్తపరిపాలనము నీకు♦యుక్తమకద
యిష్టు హరశరబాధల♦ నేపుదరిగి, యుండు మముఁగాచు టొక వింత♦యో మహాత్మ!

ఆ॥ స్వామి నీదు పాద♦పద్మ దర్శనమున, దలఁప నిపుడు ధన్యు♦తముఁడ నైతి
నీక్షణము భవత్క♦టాక్ష వీక్షణమున, శిక్ష సేతుమే వి♦పక్షతతుల. ౨౫౪

వ॥ అంత. ౨౫౫

సీ॥ అభవుఁడుఁ బ్రణతాభ♦యదుఁడు యోగిధ్యాన,గోచరుం డగు రఘు♦కులపయోధి
రాకాశశాంకు శ్రీ♦రాముని పదముల, కెఱగి వినమ్రుఁడై ♦యిట్టు లనియె
నో మహాపురుష నీ ♦ వొక్కండ వయ్యును, బ్రకృతికిఁబరుఁడవై ♦ స్వాంశవలన
విధి హరి శర్వాఖ్య ♦ భేదంబులను బొంది, విశ్వంబుఁ బుట్టింపఁ ♦ బెంపఁ దుంపఁ

తే॥ జాలితి వరూపుఁడ వశేష ♦ జగమునకును, బరమకారణ మైతివి ♦ ప్రకృతినాశ్ర
యించుటను జేసి సకలము♦నీందు హృదభి,రామ గుణధామ శ్రీరామ♦రామరామ.

మ॥ పరమేశా యిటు బ్రహ్మహత్య హరియిం♦పన్ జన్నము ల్సేయుటే
పరమాశ్చర్యము, గంగయున్ బ్రథిత మా♦త్వత్పాద శౌచంబు నా
దురితంబుల్ హరియించు నంచు శిరమం♦దుం దాల్చితి న్నీకునున్
దురితంబం చొకటున్నదే తలపఁగాఁ♦దోఁచె న్విలాసంబుగన్. ౨౫౭

ఆ॥ అనఘ నీకు గొప్ప♦యపకృతిఁ జేసితి, నిపుడు దాని దయ క్ష♦మింపవలయు
నేమి సేయువాఁడ ♦ నే సత్యపరిపాల, నంబు సేయ నిది యొ♦నర్చినాఁడ. ౨౫౮

సీ॥ నీదు ప్రభావంబు ♦ నేనెఱింగియు భక్త,సంరక్షకై యింత♦సాహసంబుఁ
జేయఁగా వలసె నీ ♦ క్షితినేత పూర్వ, ముజ్జయనీ మహాకాళ ♦ సదనమందుఁ
గడఁగి క్షిప్రాఖ్యాప♦గాజలంబునఁ దోగి ♦ బహునిష్ఠ ఘోరత♦పంబుఁజేసె
నందుకు నే మెచ్చి ♦ యవనీశ నీ కోర్కె, నెరిగింపు మిత్తునే♦నేదియైన

తే॥ విస్మయకరంబు రిపుల క♦భేద్యమైన, రాజ్యమును గోర దేవపు♦రంబు నీకు
రాజ్యమా రామయజ్ఞతు♦రంగమిటకు, వచ్చువరకేను నిన్నుగా♦పాడుచుందు.

* మోపాది = అపాయము.

క॥ అని యీ వరము నొసంగితి, ననఘా సత్యంబు విడువ ♦ నగునే హరితో
మనుజేశుఁ డఖిలసంపద, ల నొసంగి భవత్పదార్చ♦లను జేయుసుమా. ౨౬౦

వ॥ ఇట్లు నుడువు మఖధ్వంసి భాషణంబులకు దశముఖధ్వంసి కృపాపరిపూర్ణలోచ
నుండై మేఘగంభీరభాషణంబుల నిట్లనియె. ౨౬౧

తే॥ భక్తపాలన మనునది ♦ పరమ ధర్మ, మది యొనర్చితి వయ్య బా♦గాయె నెపుడు
విబుధవరులకుఁ బరికింప ♦ విహిత మిదియ, కాదె యెఱుఁగవె నీవు దా♦క్షాయణీశ!

క॥ నీ మానస మేను శివా, నా మానసమీవు నీకు ♦ నాకును భేదం
బేమాత్రమైన లే దని, ధీమంతులు తెలియఁగలరు ♦ తెలియరు మూఢుల్. ౨౬౩

క॥ ఏకాకృతి నుండెడి మన, మో కాలస్మయవిదారి ♦ యొరుల మటంచుర్
వాకాడు నతఁడు కుంభీ, పాకంబునఁ బడి తపించు ♦ బహుకల్పంబుల్. ౨౬౪

తే॥ నీదు భక్తులలో ధర్మ♦నిరతు లెవరొ, వారు నాకును భక్తులో ♦ పార్వతీశ
నాకు భక్తులు భక్తిచే ♦ నీకు నతులు, సేయువారలె సుమ్ము సునా♦శీరవంద్య.

సీ॥ ఆ మాట లాలించి ♦ యభవుండుఁ బెనుమూర్ఛ,మునిగిన యా వీర♦మణి నృపాలు
నాతని సూనుల ♦ నంబక పీడితు,లైన సైనికుల న♦నూన ప్రేమఁ
దన కరసంస్పర్శ♦మునఁ దేర్చి సుతపౌత్రి, పరివారయుతు నా నృ♦పాలు రామ
భద్రుని పదములఁ♦బడునట్టు చేసె వా,త్స్యాయన యతఁడెంత♦ధన్యతముఁడొ

ఆ॥ యోగనిష్ఠులైన ♦ యోగుల కేరికిఁ, జూడరాని రాముఁ♦జూచినాఁడు
మ్రొక్కినాఁడు పాద♦ములకుఁ గృతార్థి కృ,తాంగుఁడగుచు ఘనతఁ♦గాంచినాఁడు.

వ॥ ఇట్లు బ్రహ్మాది సురపూజ్యుం డగు వీరమణి నృపాలశేఖరుండు బురహరప్రేరణ
ముచే శత్రుఘ్న హనుమత్పుష్కలాది వీర సేవితుం డగు రాఘవేశ్వరునకుఁ బుత్ర
పౌత్రపశుబాంధవసహితం బగు రాజ్యంబుతోఁ బూజ్యంబగు తురంగంబు
సమర్పించె నంత రాముం డత్యంతోత్సుకు లగు శత్రుఘ్నాదులచే నభినందితుండై
సుహృద్వర్గసన్నుతుం డగుచు మణిమయస్యందనారూఢుండై యందఱుఁ గను
చుండఁ దిరోహితుం డయ్యె నట్టియెడ. ౨౬౭

ఉ॥ ఎక్కడ కేగె రామ విభుఁ♦డే డిపుడేకద చూచినార మ
మ్మక్క యితండుఁ గన్గొనఁగ ♦ మానవ మాత్రుఁడుఁగాడు నిశ్చయం
బెక్క డయోధ్య జన్యతల ♦ మెక్కడ యెప్పుడు వచ్చె నీశుచే
మ్రొక్కులుఁ గొన్న వాఁడనుచు ♦ మోదము విస్మితి నొంది రందఱుర్. ౨౬౮

తే॥ జలములందున మెట్టల ♦ శైలములను, వనములందున నెందైన ♦ వరలువాఁడు
వచ్చె నిట కంచు వేరుగఁ♦బల్కనేల, నంతటను నిండియున్నాఁ డ♦నంతుఁడతఁడు.

వ॥ అనుచు ననోన్యాలింగనంబుల నత్యంతహృష్టాంతరంగు లగుచు నుండి రప్పుడు.

తే॥ మురజతూర్య రవంబులు ♦ మొరయుచుండె, ముక్తమై వీతి స్వేచ్ఛగ ♦ బోవుచుండె
సప్తి వెంటను వీరాళి ♦ చనుచునుండె, గగనచరజాలమంతయుఁ ♦ గనుచునుండె.

తే॥ మున్ను నుడివిన నుడి సత్య ♦ ముగనుజేసి, సేవకుం డగు రాజుతోఁ ♦ జెప్పి రామ
చంద్రమూర్తిని మదిలోన ♦ సంస్మరించి, చనియె గైలాసమునకు నా ♦ చంద్రమౌళి.

క॥ వీరమణి క్షితినాథుం, డా రఘుకుల తిలకు పావ ♦ నాంఘ్రిజలజముల్
చేరిచి చిత్తమునందున, వీరుఁడు శతృఘ్నుతోడ ♦ వెడలె మునీంద్రా. ౨౭౩

క॥ ఈ రాముని చరితము విను, వా రాపత్తుల నఘాళిఁ ♦ బాయుదురొగి సం
సారానూనార్తిని బడ, రా రాముని దయకుఁ బాత్రు ♦ లయ్యెద రెపుడున్. ౨౭౪

వ॥ అని శేషుండు వాత్స్యాయన మునీంద్రునకుఁ జెప్పె. ౨౭౫

శా॥ నీరాటధ్వజ దాహకక్షమజ్వల ♦ న్నేత్రా భగాక్ష్ణ్యఖరా
ఘోరేభాస్రపరూక్షకృత్తివసనా ♦ కుక్షిలరాడ్జాధవా
నూరాత్మప్రభవస్మయాపహరణా ♦ సూర్యాగ్ని భేదోలోచనా
తారగావనివాస పాపలతికా ♦ దాత్రా స్రవంతీధరా. ౨౭౬

క॥ అజముఖ్యార్చితచరణా, గజదనుజ మదాపహరణ ♦ గజముఖచరణా
రజనీచరోత్తమాంగా, వృజినాంధతమఃపతంగ ♦ వృషభతురంగా! ౨౭౭

తరళ॥ ఉరగభూషణ భక్తపోషణ ♦ యోగిలోక సుపాలనా
గరళకంఠ సురారిభంజన ♦ కాలగర్వ వినాశనా
చరణపంకజసేవనారత ♦ సాధులోకసదావనా
తరణిదంత విపాటనక్షమ ♦ తారకాసురభంజనా. ౨౭౮

గ ద్య ము

ఇది శ్రీమద్గౌతమాన్వయ పవిత్ర లక్ష్మీనారాయణార్యౌరసపుత్ర శ్రీ చింతలపాటి వంశ క్షీరపారావారరాకాసుధాకరాయమాణ సూర్యనారాయణార్య దత్త పుత్త్ర శ్రీరామచంద్ర కరుణాకటాక్ష వీక్షాసమాసాదితానవద్యోభయ కవిత్వ విద్యావధాన రామమూర్తిశాస్త్రి కవ్యభిధాన ప్రణీతంబైన రామాశ్వమేధంబునందుఁ

బంచమాశ్వాసము.



శ్రీ

గణాధిపతయే నమః

శ్రీరామభద్రాయ కరుణాసముద్రాయ నమః

రామాశ్వమేధము

షష్ఠాశ్వాసము





గిరిజాప్రాణేశ్వర
భాగవతజనాదితేయ♦పాదపవరదా
యోగిధ్యేయ పదాంబుజ
యాగమనుత నందివాడ ♦ యానందేశా. ౧

వ॥ అవధరింపు మనంతర కథాశ్రవణ తత్పరుం డగు వాత్స్యాయనమునీంద్రునకుఁ బన్నగకులేంద్రుం డిట్లనియె. ౨

—♦ యజ్ఞాశ్వస్తంభనము ♦—

క. వ్రతివర విను చనెఁ దురగం, బతిబలు లగు భటు లనేకు ♦ లరయుచురా భా
రత ఖండమునకు నావల, కతిదుర్గమముగ హేమకూట ♦ మను గిరిఁ జేరన్. ౩

వ॥ అది దైర్ఘ్య విస్తారంబుల నంతటఁ బదివేల యోజనంబులు గల్గి రాజత కాంచనాది శిఖరంబులచే నొప్పారుచుండు నందు సాలతాల హింతాల కృతమాల తమాల మాల సురసాల రసాల సాల తక్కోల కర్ణికార కోవిదార బీజపూర ఖర్జూర మందార నాగ పున్నాగ బిల్వ దాడిమ చంపకాశ్వత్థ వకుల కుటజ శతప్రముఖద్రు విరాజితంబును, జాతికాయూథికా ద్రాక్షైలా లానికా లవంగాదిలతా శోభితంబును మయూర కేకారావితంబును భ్రమరనికరనినదీకృతంబును, సర్వర్తు సుఖదంబును సకలజననయనానందకరం బైన యొక్క యుద్యానంబు గను పట్టు నందుఁ జామరాద్యలంకృతం బగు సవనతురంగంబుఁ బ్రవేశించె. వెంట ససైన్యుండై శత్రుఘ్నుండుఁ జనుచుండె నప్పు డకస్మాత్తుగ నొక చిత్రంబు జరిగె దానిఁ జెప్పెద వినుమని యిట్లనియె. ४

ఆ॥ హయవతంస మప్పు♦డంగ సంస్తంభంబు, వలన హేమకూట♦పర్వతంబు
మాద్రి దారినెంత ♦ మాత్రంబుఁ గదలక, నిలచియున్నఁ జూచి♦నిఖిలభటులు,

క॥ చెలఁగి కశాఘాతంబులఁ, బలువిధములఁ దిప్పలెన్ని ♦ పడినను బాబా
చలియింపకయుండఁగ జని, తెలతెలఁ బోవుచును నిట్లు ♦ తెలిపిరి విభుతోన్. ౬

తే॥ ఏమి మాయయొ శత్రుఘ్న ♦ యెఱుఁగమయ్య, పోవుచుండ మనోవేగ ♦ మునను సప్తి
యంగసంస్తంభనంబున ♦ నాగిపోయెఁ, గశలచే నెన్నిగొట్టినఁ ♦ గదలదాయె. ౭

ఆ॥ చేయఁదగినదెదియొ ♦ చేయుము యోచించి, వీరవర్య యనిన ♦ విస్మయాంత
రంగుఁ డగుచుఁబోయె ♦ రామానుజుఁడు వేగ, సైనికాళితోడ ♦ సప్తికడకు. ౮

క॥ అంతట భారతి తనబల, మంతయుఁ గనపరచి దాని ♦ యంజలు క్షితిపై
నెంతఁ బెకల్చినఁ గడకన్, సుంతయుఁ జలియింపదాయెఁ ♦ జోద్యమదేమో. ౯

తే॥ బలవదగ్రేసరుం డగు ♦ పవనసుతుఁడు, వీఁకసైంధవపాదముల్ ♦ దోఁకజుట్టి
భూమిఁ దనరెండు చేతులు ♦ మోపి యెత్త, నెంతఁబెనఁగిన గదల ద ♦ దేమొకాని.

ఉ॥ అందుకు వాతసూతి హృద ♦ యంబున విస్మయమొంది పల్కెనే
మందులకేగి ద్రోణగిరి ♦ మానుగఁ దోఁకను జుట్టి యెత్తి తే
మందును నాదు బాహుబల ♦ మంతయుఁ జూపితి హా ప్రయాస మే
నందుట కాని లాభ మిసు ♦ మంతఁ గనంబడదో నృపాలకా. ౧౧

ఆ॥ హయముఁ జూడఁ గొద్ది, దాయాస మధికంబ,యైన లాభ మించు ♦ కంతయైనఁ
గాంచ మిందు కొక్క ♦ కారణ ముండక, పోదు భటులు వెదుకఁ ♦ బోవ వలయు. ౧౨

క॥ అను హనుమంతుని మాటలు, విని శత్రుఘ్నుండు చాల ♦ విస్మితుఁడై మం
త్రిని గాంచి యనియె నశ్వం,బునకుఁ దను స్తంభ మెట్లు ♦ పొసఁగె నడవిలోన్.

తే॥ ఏ యుపాయంబుచే వాహ ♦ మేగఁగలదు, చేయఁదగిన దదెద్దియో ♦ చెప్పు మనిన
మంత్రియనె రాజవర్య యే ♦ మాత్ర మిచటి,పరిగతుల నే నవేవియు ♦ నెఱుఁగనైన.

క॥ సకలజ్ఞాన విచక్షణుఁ, డకలంకు మునీంద్రు నిందు ♦ నరయఁగవలె నో
పికతోడ సర్వదిశలను, సకలం బెరిగించు నతఁడు ♦ శాత్రవమథనా. ౧౫

వ॥ అనుటయు శత్రుఘ్నుండు దాపసాన్వేషణంబునకై భటుల నలుదిక్కులకుం బంచె,
వారును. ౧౬

ఉ॥ దిక్కుల నన్నిఁటన్ దిరిగి ♦ దీవరమొప్పఁగఁ జూచి వచ్చి మే
మెక్కడఁ గాన మెక్కని ము ♦ నీశ్వరు నంచును దెల్పి రందులో
నొక్కఁ డొకామ డేగి పురు ♦ హూతుని దిక్కన జాతివైరముల్
దక్కి మెలంగు జంతువులఁ దద్దఁ ♦ జెలంగు మహాశ్రమంబుఁ దాన్. ౧౭

వ॥ సమీపించి పోయి చూచి. ౧౮

సీ॥ అది జాహ్నవీస్నాన♦హతసకలాఘ జ,నావళులకు సంత♦తాలవాల
మది పంచవహ్ని మ♦ధ్యంబున ఘోరమౌ, తప మొనర్పఁగఁ దపో♦ధనులకు నెల
వది యధోముఖు లౌచు ♦ ననిలధూమంబుల,గుక్షి నింపుకొను యో♦గులకు టెంకి
యది ముక్తపత్రిల♦తాంతము నివృష్ట,దమునైన హోమధూ♦మమున కిక్క
తే॥ అది యమర్త్యమనుష్య మ♦హామునీంద్ర, సకల విస్మయకృత్తప♦శ్చర్యకలన
మెరయు శౌనకుఁడను ముని♦శ్వరున కాట,పట్టనుచెరింగి వే పోయి♦పతికిఁ దెల్పె. ౧౯

చ॥ విని లవణారి మోదమున ♦ వెంటనె వెంటను సైనికుల్ పృథం
జనసుతపుష్కలాదిబల♦శాలురు రాఁగఁ దదాశ్రమస్థలిన్
జని యనలు న్భజించు ఘను ♦ శౌనకు సంయమినాథుఁ బూతప
ద్వనజములందుఁ జేర్చి తల, ♦ భక్తిఁ గృతాంజలి యౌచు నిల్చినన్. ౨౦

ఉ॥ వచ్చినవాఁడు చాల బల♦వంతుఁడు రాముని తమ్ముఁ డంచు లో
నచ్చుగఁ దా నెరింగి విధి♦నర్ఘ్యముఁ బాద్యము నిచ్చి దర్శనం
బిచ్చుటచేతఁ బ్రీతి జని♦యించెను నాకు బ్రసి న్వసింపుమో
సచ్చరితా యటంచు నరు♦సంబున శౌనకమౌని పల్కఁగాన్. ౨౧

క॥ అనఘా విను త్వాదృశు లగు, జనపాలురు భూతధాత్రి ♦ సంచారముఁ జే
మను జేయకున్నతరి స,జ్జనులను దుర్జనులు బాధ♦సల్పుదురుకదా. ౨౨

తే॥ అన్నివిధముల నీదు ప♦ర్యటన మిప్డు, సర్వమంగళములకు నా♦స్పదము సూవె
ధీర శత్రుఘ్న వచ్చిన ♦ కారణంబు, విశదముగఁ దెల్పుమయ్య నా ♦ వీను లలర.

వ॥ అనిన శౌనకుం గాంచి హర్షితగాత్రుండై గద్గదస్వరంబున శత్రుఘ్నుం డిట్లనియె.

సీ॥ విను మునివర మనో♦వేగంబునను రామ, సర్వంసహానేత ♦ సవనసప్తి
మిా వాసమునకు స♦మిాపంబునను సుశో, భాకరంబైన యు♦ద్యానభూమి
స్వేచ్ఛగాఁబోవుచుఁ ♦ జేర నకస్మాత్తు, గను జిత్రమొక్కటి ♦ కలిగె నప్డు
క్షణమాత్రమునను ద♦ద్గాత్రసంస్తంభన, మయ్యె భటుల్ బుష్క♦లాదులెంత
తే॥ బలిమి చేఁబట్టి పెకలింపఁ♦బాదమించు, కంతయైనను జలియింప♦దాయె మా య
దృష్టమున ఘోరదుఃఖాంబు♦ధిని మునింగి, నట్టి మాకెల్లరకుఁ దరి ♦ వైతి వనఘ.

క॥ తురగస్తంభనహేతువుఁ, ద్వరలో విడివడు విధంబు ♦ దయతోఁ జెపుడో
పరమతపోధన యన నా, దరమున నతఁ డొక్కక్షణము ♦ ధ్యానించి మదిన్. ౨౫

తే॥ దాని విధమంతయు నెరింగి ♦ శౌనకుండు, విస్మయోత్ఫుల్లనేత్రుఁడై ♦ పెల్లు వంతఁ
గుందుచుండెడి శత్రుఘ్నుఁ♦గూర్చి వినిచెఁ, జిత్రమైనట్టి పూర్వచ♦రిత్ర మొకటి.

సీ॥ శత్రుఘ్న గౌడదే♦శంబునఁ గావేరి, దరి మహారణ్య మ♦ధ్యమున మున్ను
సాత్వకుండను విప్ర♦సత్తముఁ డొకరోజు, క్షీరపానంబును ♦ జేయుచొక్క

దినమున మారుత♦మును భక్షణముఁజేయు, చొకనాఁడు దిన కేమి♦యును మహోగ్ర
మైనతపంబుఁ బ♦ర్యాయక్రమంబున, సలుపు చిట్లు వ్రతంబు ♦ సలుపుచుండ

తే॥ మిత్త్రివాతను జేరుచు ♦ మృతిని జెందె, నంతలో సర్వసౌభాగ్య ♦ మగుచు నఖిల
మణివిచిత్రిత దివ్యవి♦మాన మొకటి, యప్సరోజనపూరిత ♦ మగుచు వచ్చె.

వ॥ అంత నా బ్రాహ్మణుండా విమానం బధిష్ఠించి మహావైభవంబునఁ జని మేరున
గోత్తరభాగంబున బహుతపఃపుణ్యపరిపాకంబునం జేసి సకలసౌఖ్యంబులఁ
దేలుచు మునుల కాలవాలంబై జంబూపలాశపక్వఫలద్రవత్సారసౌవర్ణీకృత
సికతాస్థలం బగు జాంబవతీ నదీ తీరంబున స్వేచ్ఛ నప్సరోగణంబులతోఁ గ్రీడలఁ
దేలుచుండి స్వాభిమాన మదోద్ధతుండై యచ్చటి మునుల కవమానంబు సేయ
వా రందుల కలిగి యిట్లనిరి. ౨౯

క॥ ఎక్కువ సౌఖ్యంబుల మదిఁ, జొక్కుచు హేళనము సేయఁ ♦ జొచ్చితివి మముఁ
దిక్కరి వన మధ్యంబున, రక్కసుఁడవు గమ్ము నిల్వ♦రా దిచట ననన్. ౩౦

తే॥ అంత విప్రుండు దుఃఖితుఁ♦డగుచు నా తపస్విజన పాదములమీదఁ♦బడి మహోగ్ర
పాప మొనరించినాడఁ గృ♦పాళులార, తప్పు సైరించి కావరో ♦ ధన్యులార. ౩౧

క॥ అని మొరలిడు విప్రునితో, ననిరి మునుల్ వనిని రాఘ♦వాశ్వతను స్తం
భన మీవుచేసి యా రా,ముని కథ వినునంత శాప♦ముక్తి ఘటించున్. ౩౨

క॥ అప్పుడు తప్పక మునుపటి, యొప్పగు నీదైన రూప♦ మొందెద వనుచున్
జెప్పిరి వింటివ యాతం, డిప్పుడు స్తంభనము జేసె ♦ నీ మఖసప్తిన్. ౩౩

తే॥ దురితహర మగు రామసం♦స్మరణమునను,శాప మోక్షంబుఁగాంచు నీ♦సాత్వకుండు
గాన మీరట్లు చేయుడు♦తత్క్షణమున, ననిన శత్రుఘ్నుఁడనె విస్మ♦యంబుఁజెంది.

—♦ శౌనకుండు శత్రుఘ్నునకుఁ గర్మగతుల నెఱిఁగించుట ♦—

క॥ మునివర కర్మల వార్త గ,హానముగదా యతఁడు స్వర్గ♦మం దుండియుఁ దా
నొనరించిన కర్మంబునఁ, బెను రక్కసుఁ డగుచుఁ గూలె ♦ విపినమునందున్. ౩౫

క॥ కర్మలగతు లెట్టివి యే, కర్మవిపాకమున నరక♦కష్టముఁ జెందున్
గర్మముల మర్మమెల్లను, నిర్మలహృదయా మహాత్మ ♦ నిజముఁ దెలుపుమా. ౩౬

వ॥ అనిన శౌనకుం డిట్లనియె. ౩౭

క॥ ధన్యుండవు రఘుకుల మూ,ర్ధన్య భవన్మతి శుభాస్ప♦దం బగుట ననా
మాన్యుఁడ వన్నియుఁ దెలిసియు, నన్యహితముఁ గోరి యిట్టు♦లడిగితి కాదే. ౩౮

చ॥ అరయఁగఁ గర్మకాండ గతు♦లన్నియుఁ జిత్రము లయ్యు వాటి నీ
కెరుక పడంగఁ జేయ విను ♦ మేవి విన న్నమకూరు మోక్షముం

బరధనసంతతుల్, బసుల ♦ భార్యల పొంగిలి వే తమిస్రమన్
నరకమునందుఁ గూలు రవి♦నందనదుర్భరపాశబద్ధుఁడై. ౩౯

వ॥ ఇట్లంధతామిస్రం బను మహానరకంబున న్బడి శమనకింకరులు గశలచేఁ గొట్టుచు నాకసంబున కెగురవైచి క్రిందఁబడఁజేయుచు ననేకవిధంబుల ననేకసహస్ర వత్సరంబులు గారింపఁ బాపం బనుభవించి, పాపశేషంబున భూలోకంబున వారాహయోనిం బుట్టి, యందలి దుఃఖంబు లనుభవించి, చచ్చి మఱలదుర్యశోజ్జాప కంబై రోగాది చిహ్నితంబగు శరీరంబు ధరించి పెక్కు కష్టంబు లనుభవింపు చుందురు, మఱియు. ౪౦

సీ॥ శత్రుఘ్న కేవల ♦ స్వకుటుంబపోషణ, మునకు భూతద్రోహ ♦ మునఁ జరించు
నీచుఁడు దామిస్ర ♦ నిరయంబున న్గూలు, వ్యర్థముగా జంతు♦హనన మిలను
నొగి, సేసి, దా రురు♦మృగములు భక్షించు, రౌరవంబున జెందుఁ ♦ గ్రూరబాధఁ
దనపొట్టకొరకు భూ♦తములఁ జంపెడి పాపి, కారియఁబడు మహా♦రౌరవమున

తే॥ ద్విజునితోఁ దండ్రితోడను ♦ ద్వేషమొందు
నతఁడు బదివేలయోజనా ♦ లాయతంబు
నంత విస్తృతి గల్గి బ♦ల్వంతఁగూర్చు
కాలసూత్రంబునన్ బడి ♦ కందుచుండు. ౪౧

తే॥ ఎన్నికకు నావురోమంబు ♦ లెన్నికలవొ, కాలసూత్రంబునను నన్ని ♦ వేలసమము
లెలమి గింకర బాధఁద♦పించుచుండు,గోవుతో ద్వేషభావంబుఁ♦గొన్న వాఁడు. ౪౨

చ॥ ధరణిపులై జనించి ధర ♦ దండన కర్హత లేనివారి భూ
సురుల దయార్ద్రదృక్కులను ♦ జూడక దండన సేయువారి సూ
కరముఖదుష్ట భీతికర♦కాలభటుల్ బెనుబాధఁ గుందసే
తురు దురితాపనుత్తికయి ♦ దూషితయోనుల యందుఁ బుట్టెదర్. ౪౩

శా॥ గోవిప్రాఘుల వృత్తులన్ ధనములన్ ♦ గోరంతమైనన్ బ్రిమో
హావేశంబున నాహరించు నరు ల♦త్యంతంబు నా ప్రేతరా
డావాసంబున నంధకూపనిరయం♦బం దుండి తత్కింకరుల్
గ్రావంబుల్ పలురొప్పఁ గుందెదరు సం♦రావంబులన్ జేయుచున్. ౪౪

క॥ వరమధురాన్నము రసనా, పరుఁడై తనమిత్రులకు సు♦పర్వుల కిడఁడే
నరుఁ డాతఁడు కృమిభోజన, నరకంబునఁ గూలుఁజుమ్మ ♦ నరవర వింటే. ౪౫

తే॥ ఆపదలులేని సమయంబు♦నందుఁ బ్రేమ, స్వర్ణరజతాదులహరించు♦వాఁడు మఱియు
బ్రాహ్మణద్రవ్యము హరించు♦పాపి పడును, ఘోరనరకంబునందు నో♦కువలయేశ,

ఆ॥ గాత్రపోషణంబ ♦ కాని యే యితరంబుఁ, గాననట్టి మూఢ ♦ కలుష మతిని
దైలతప్తమగుచుఁ ♦ దనరు కుంభీపాక, మందుఁ ద్రోయుదురు కృ ♦ తాంతభటులు.

తే॥ పొందఁదగనట్టి సుందరి ♦ పొందుఁగోరి, పడతిఁగాఁ జేసికొనినట్టి ♦ పాపరతునిఁ
గాలకింకరు లెఱ్ఱగాఁ ♦ గాలినట్టి, యుక్కు కంబంబులను గట్టి ♦ యుక్కడంతురు.

తే॥ స్వాభిమాన మదోద్ధతుఁ ♦ డగుచు వీఁక, వేదమర్యాద నెవ్వాఁడు ♦ వీటఁబుచ్చు
వాఁడు వైతరణీనదీ ♦ పతితుఁడగుచుఁ, బూయశోణితములు త్రావి ♦ పొక్కుచుండు.

క॥ పడఁతిగ నెప్పుడు వృషలిని, బడయుచు గార్హస్థ్యధర్మ ♦ పరుఁడయి తా చే
డ్పడి పడి పూయోదంబునఁ, గడుదుఃఖము నొందుచుండుఁ ♦ గారుణ్యనిధీ. ౫౦

సీ॥ లోకుల వంచింప ♦ లోనెంచి పరమడాంబికవృత్తిచే విఱ్ఱ ♦ వీగువాఁడు
శితకరాత్మజభటుల్ ♦ చెక్కలుఁగాఁ గోయ, వైససియందునఁ ♦ బడి తపించు
మూఢులై తమశుక్ల ♦ మును సతీ మణులచేఁ, బానంబు సేయించు ♦ పాపనిరతు
లమిత రేతఃకుల్య ♦ లందులఁ బడుచు రే,తఃపాన తత్పర ♦ తఁ జరింతురు

తే॥ దొంగతనముల నొనరించు ♦ దుష్టులిండ్లు, దగులఁబెట్టెడి వార్విష ♦ దాత లెలమి
గ్రామములుఁ బాడొనర్చెడి ♦ కలుష మతులు, సారమేయాదనంబునఁ ♦ జేరఁగలరు.

ఆ॥ ధనము మీఁది యాశఁ ♦ దప్పుడు సాక్ష్యంబుఁ, జెప్పువాఁడు బరుల ♦ సిరుల బలిమిఁ
బుచ్చుకొనెడు వాఁడుఁ ♦ జచ్చి యధోముఖుం,డగుచు వీచినరక ♦ మందుఁగూలు.

క॥ అందున బహుదుఃఖంబులఁ, బొంది మఱల దుష్టయోనిఁ ♦ బుట్టి రుజలచేఁ
బొందును బహు కష్టంబుల, నెందునఁ గృతకర్మవిధము ♦ లిట్టుండుఁ జుమా. ౫౩

వ॥ రసనా చాపల్యంబునఁ గల్లుఁ ద్రావిన మూఢునిచేఁ బ్రేతనేతదూతలు సలసలఁ గ్రాగిన లోహరసంబులఁ ద్రావింతురు. మఱియు వినుము, స్వవిద్యాచార దర్పితుండై గురువుల కవమానం బొనర్చిన ద్రోహి చచ్చి ఘోరనరకంబున నధోముఖుండై పడు. ధర్మ నిష్కృతులై విశ్వాసఘాతంబు సేయువారు శూలప్రోత నరకంబునఁ గూలి బహుయాతనల నొందుదురు. పరుషవాక్కులచేఁ బరులకు మనోవ్యథఁ గలుగఁజేయు పిశునులు దందశూకం బను క్రూరనరకంబునఁ బడి యాశీవిషంబులచేఁ గరువంబడి వ్యథ నొందుచుందురో రామానుజ యిట్టి పాపాత్ములకుఁ దమ పాపంబులం బట్టి నరకంబు లనేకంబు లనుభవనీయంబులై యుండు, వినుము. ౫౪

ఉ॥ రామకథాసుధారసముఁ ♦ ద్రావనివారు, పరోపకారముల్
శేముషియందుఁ జేయఁగ రు♦చింపని నీచులుఁ జచ్చి ప్రేతరా
డ్ధామమునందు నెంతయు వెతల్పడి పుట్టి భరింపరాని పె
న్బాముల నొందఁగాఁ గలరు ♦ పాపపు చిహ్నలతోడ భూవరా. ౫౫

క॥ ఇచ్చట సుఖపడువారు వి,యచ్చరపురినుండి వచ్చి♦నట్టి సుజనులే
యిచ్చట దుఃఖించెడివా, ర్వచ్చిన వా ర్నేరౌరవ ♦రమునుండి నృపా. ౧౬.

వ॥ ఇట్లు నుడువు శౌనకు వచనంబుల కత్యంత కంపమాన హృదయుండై మఱల ధైర్యం బవలంబించి సకల సంశయ నివృత్తికై శతుఘ్నుం డిట్లనియె. ౧౭

క॥ మునివర యే పాపంబులఁ,గను నే చిహ్నముల నరుఁడు ♦ గాశ్యపిఁ ద త్త
ద్ఘన దురితంబుల చిహ్నము, లనువుగ నా కెఱుఁగఁ దెల్పు ♦ మనఘ చరిత్రా.

వ॥ అనిన శౌనకుం డిట్లనియె, ౧౯

సీ॥ వినుము శతుఘ్న నే ♦ వివరింతుఁ బాపుల, చిత్రంబులైనట్టి ♦ చిహ్నములను
గల్లుఁద్రావినవాఁడు ♦ నల్లని దంతముల్, బొంది దుర్గత్యంత ♦ మందుఁ బుట్టుఁ
దినరాని వస్తువుల్ ♦ దినువాఁడు గుల్మ కో, దర రోగవంతుఁడై ♦ ధరణిబుట్టుఁ
బుష్పవతి గనంగ ♦ భుజియించు నాతఁడు, కృమిలోదరంబుచే ♦ శ్రమ వహించు
తే॥ పిల్లిచేఁ గుక్కచేతను ♦ స్పృష్టమైన, కూడుఁ దినువాఁడు గ్రంథులఁ♦గూడియుండు
దేవతాదులకును నివే♦దింపనట్టి, యన్నమును దిని పొట్టివాఁ ♦ డగుచు మఱియు.

ఆ॥ ఉదరరోగదుఃఖ ♦ మొందును నన్నంబుఁ, బెట్టువారిఁజూచి ♦ పెట్టవల ద
టంచుఁ జెప్పి విఘ్న ♦ మాచరించెడి నీచ, జనుఁ డజీర్ణరోగ ♦ జడతఁ గుందు.

సీ॥ మందోదరాగ్నియై ♦ మహిఁ బుట్టు సంపద, లెల్లఁ గల్గి కదన్న ♦ మిడెడివాఁడు
విషదుండు ఛర్ది రుఙ్క్రీడితు డగుఁ బాద,రుగ్వంతుఁడౌ మార్గ ♦ రోధకుండు
శ్వాసకాసల నల♦జడి నొందుఁ బిశునుండు, గను నపస్మార రో♦గమును ధూర్తుఁ
డగ్నిదుం డగును ♦ ర,క్తాతిసారామయుఁ, డన్యపరితాపకుం ♦ డగును శూలి
తే॥ అప్పులందున దేవతా♦యతనములను, జెలఁగి విణ్మూత్రముల విస♦ర్జించు పరమ
పాతకుఁడు మూలశంకచే♦బాధ నొందు, దుష్టవాది యగుఁ ఖండి♦తుండు భువిని.

క॥ ధరణిని క్షయ మేహ జలో,దరములు గలవారిఁ దెలియఁ ♦ దగు మ న్వసుధా
వర గర్భపాతనంబును, జరిపించి రటంచుఁ దాము ♦ జరిపి రటంచున్. ౨౩

సీ॥ అపరిత్యాగవంతుఁ ♦ డగుఁ బ్రీతిమాభంగ, మొనరించునట్టి మ♦హోద్ధతుండు
పక్షపాతము సభఁ ♦ బల్కు నాతఁడుఁ బక్ష,ఘాతరోగంబునఁ ♦ గడుఁ గృశించు
నన్యవినిందకుఁ,డగు ♦ బట్టతలఁవాఁడు, నగుఁ గాణుఁడు బరోక్త♦హాస్యకారి
యగ్రివర్ణుల హేమ ♦ మపహరించిన పాపి, కుందుచుండును బిప్పి♦గోళ్లు గల్గి
తే॥ యుర్వి రాగి హరించువాఁ♦ డూదపొట్ట, కల్గి చరియించుఁ దామర♦కలుగువాఁడు
మున్ను గంచు హరించిన♦ మూఢజనుఁడు, శీర్షరుగ్బాధఁ దపియించు♦ సీసహర్త.

వ॥ మఱియుఁ దగరంబు హరించిన జనుండుఁ బచ్చని శిరోజంబులుఁ గలవాఁ డగు

నాజ్యహర్త నేత్రరోగంబుఁ గలిగి యుండు, లోహహారి యగు నరుండు బర్బ
రాంగుండై జన్మించుఁ, జర్మతస్కరుండు మేదఃపరీవృతుం డగు, మధువు హరించిన
పురుషుండు మేషగంధవహుండై యుండు, తైలహారి కండ్వాది పీడితుండై కష్టించు
మఱియు. ౬౬

తే॥ వెరవ కామాన్నము హరించు♦వెంగలీఁడు, పండ్లులేకను బహుబాధఁ♦బడుచునుండుఁ
గోరి పక్వాన్నము హరించు♦కుమతి భువిని, బుట్టి రసనామయంబుచేఁ♦బొందు కస్తిఁ.

క. కుడువఁగ రమ్మని విందుల, ముడి మెల్లగ విప్పి విత్త♦ము హరించిన నీ
చుఁడు దుర్గత్యంతంబునఁ, బుడమి నమేధ్యంబులోనఁ ♦ బురుగై పుట్టున్. ౬౭

సీ॥ మేనత్తఁబొందిన ♦ హీనుఁడు దక్షిణాం, గవ్రణంబులచేతఁ ♦ గడుఁ గృశించు
మాతులానిని బొందు♦మనుజుండు వామాంగ,వ్రణములచేఁ గడు♦వగచుచుండుఁ
బెదతండ్రి పినతండ్రి ♦ సుదతులఁబొందిన, కలుషుండు గటికుష్ఠు ♦ గలిగియుండు
మిత్రుని భార్య గా♦మించిన చపలుఁడు, మృతభార్యుఁడై చాల ♦ వెతల డిందు

తే॥ క్షమ స్వగోత్రాంగనాసంగ♦మమును జేసి,నట్టి జడుఁడొందును భగంధ♦రామయంబు
శ్రోత్రియుని భార్యఁబొందిన ♦ సూనరి భువి, నాసికావ్రణియై జన♦నంబు నొందు.

వ॥ మఱియుఁ దపస్వినీ సంగమంబునఁ బ్రమేహవంతుం డగు, దీక్షితస్త్రీభోగంబున
దుష్టరక్తసృజుండగు, స్వజాతి నారీసంగమంబున హృదయవ్రణి యగు, జాత్యున్నత
స్త్రీ గమనంబున మస్తకవ్రణియగుఁ, బశుయోని గమనంబున మూత్రఘాతంబు
సంభవించు నీదోష చిహ్నంబులు మనుజులకు నరకాంతంబున నగ్గుచుండు, సంది
యంబు వలదు. స్త్రీలకును దత్తత్పురుష సంగంబున నయ్యై చిహ్నంబులు గల్గు
చుండు నని శత్రుఘ్నునకు శౌనకుం డెఱింగించి వెండియు నిట్లనియె. ౬౯

గీ॥ దానపుణ్య ప్రసక్తిచేఁ ♦ దపముచేత, వ్రతముచే మఱిఁ దీర్థసే♦వనల చేత
రామచరితంబు వినుటచే ♦ రాజవర్య, తత్క్షణం బగు నిఖిలపా♦తకహరంబు. ౭౦

ఆ॥ పంచజనుల సర్వ♦పాప పంకము లడఁ, గింపఁజాలు రామ♦కీర్తి తటిని
రామవిముఖు నధ్వ♦రశ్రుత తీర్థాదు, లేవిచేయ లేవు ♦ పావనునిగ. ౭౧

క॥ కొనియాడఁ బడెడి హరి పా,వన చరితము మూఢుఁడగుచుఁ ♦ బరిహాసంబుం
బొనరించు నీచుఁడే వడు, వున నరకమునుండి ముక్తిఁ బొందఁడు భూపా. ౭౨

ఉ॥ పొమ్ము రఘూద్వహా తురగ♦మోక్షము సేయఁగ సేవకాళితోఁ
గ్రమ్మర నా వనంబునకు ♦ రాముకథల్ వినుపింపు మంతలోఁ
గ్రమ్మరు వీతి యంచు ముని♦కుంజరుఁ డిట్లు వచింపఁ దత్పదా
బ్జమ్ముల భక్తి మ్రొక్కి నర♦పాలుఁడు సంతస మొందుచున్ జనెన్. ౭౩

క॥ చనునంతట హనుమంతుఁడు, ఘనదుర్గతి బాపుటకును ♦ క్షమ మగు రఘురా
మునిచరితముఁ దురగాంతిక, మునఁ బెలుచ పచించి కనుము ♦ ముక్తియటన్నన్.

ఆ॥ అంతలో విమాన ♦ మంతరిక్షమునందుఁ, దోచె నతఁడు గేలుఁ♦దోయి మోడ్చి
పల్కె రామభద్ర♦పావనచరితంబుఁ, జెవిని బడుట ముక్తిఁ ♦ జెంది తనుచు.

వ॥ ఇట్లు పల్కి యా సాత్వికుండు. ౮౬

ఉ॥ ఏగెద స్వస్థలంబు సెల♦వీయు మటంచును మ్రొక్కి సర్వసద్
భోగములన్ మనంబునకు ♦ మోదముఁ గొల్పు విమానమందునన్
రాగమున న్వసించి చనె ♦ రాముని తమ్ముఁడుఁ బుష్కలాదులున్
జాగురె యంచు నాతనిఁ బ్ర♦శంస లొనర్చుచు నుండునంతలోన్. ౮౭

క॥ తురగము గాత్రస్తంభముఁ, దొఱఁగి మహీతలమునుండి ♦ తొలఁగుచు విసము
త్కరములచే నాకులమై, పరగు నరణ్యంబుదాటి ♦ పటుగతిఁజనియెన్. ౮౮

—♦ సురఘుని చరిత్రము ♦—

వ॥ అని చెప్పి శేషుండు వాత్స్యాయన మునీంద్రుం గాంచి యిట్లనియె. ౮౯

క॥ పరమతపోధన విను నృప, వరపూరితమైన భరత♦వర్షమునందున్
బరువడిఁ దిరుగుచు నుండఁగ, నరిగె న్మాసంబు లేదు ♦ హయవరమునకున్. ౯౦

ఉ॥ భారత వర్షమందు హిమ♦వంతము మేరగ శత్రుఘాతియున్
భారతికీశముఖ్యు బల♦వంతులు వెంటనురాఁ జరింపఁగాఁ
జేరి నృపుల్ నమస్కృతులుఁ ♦ జేయుచునుండిరి రామచంద్రదో
స్సారము సంస్మరింపు చెద ♦ సప్తిని బట్టఁగ నేర రొక్కరున్. ౯౧

తే॥ అంగవంగ కళింగ దే♦శాధినాథ, సంస్తుతులఁ బెల్లు గాంచుచుఁ, జనుచు నదితి
కుండలంబులు వడుటచేఁ♦గుండలాఖ్య, నొప్పు పురమును జేరె హ♦యోత్తమంబు.

సీ॥ ఆ పురంబున నెప్పు♦డైన ధర్మవ్యతి, క్రాంతిఁ జేసెడివాఁ డొ♦కండు దొరకఁ
డా నగరిని నన్వ♦హంబు శ్రీరామసం, స్మరణంబు సేయని ♦ జనుఁడు నాస్తి
యా పురిఁ బ్రత్యహం ♦ బశ్వత్థతులసీస,పర్య సేయనివాఁడె♦వఁడు వల్కి
యా పట్టణమున రా♦మార్చనల్, గాలంబు,నందుఁ జేయని మందుఁ♦డెందుసున్న

తే॥ కాపురం బెల్ల సిరులకు ♦ నా పురంబు, కాపుర మమలమతులకు ♦ నా పురంబు
కాపురము సత్యవంతుల♦కా పురంబు, కాపురము భక్తవరులకు♦నా పురంబు. ౯౩

ఆ॥ అందు జనుల నాల్క ♦ హరినామమే కాని, కలహ మనెడి మాట ♦ కలను లేదు
ధ్యాన మెపుడు మదిని ♦ హరియందునే కాని, కామఫలములందుఁ ♦ గలను లేదు.

చ॥ పరమధనైకదక్షుఁడు గృ♦హామతి శ్రీరఘురామపాదసం
స్మరణపరిహృష్టమానసుఁడు ♦ సత్యరతుండు మహాబలాఢ్యుఁడౌ
సురథసమాఖ్యుఁ జెన్నలరు ♦ క్షోణివిభుండు ప్రసిద్ధిఁగాంచు నీ
పురవర మేలుచుండు ముని♦పుంగవ ధర్మముఁ దప్పకుండగన్. ౮౫

ఆ॥ పరగ రామచంద్ర ♦ పావనవార్తలఁ, బూతదేహులైన ♦ పుర జనులకు
సత్యమందకాని ♦ నిత్యము వ్యసనంబు, జూదమందు నెప్డు ♦ లేదు లేదు. ౮౬

క॥ ఏమనివర్ణించెద నే, నామహనీయునిగుణంబు ♦ లడకువ నొకమా
ర్శ్రేముడి స్మరించునంతన, భూమిఁ బటాపంచ లగుచుఁ ♦ బోవు నఘంబుల్. ౮౭

వ॥ ఆ వసుమతీధవుని సేవకు లా పురంబునఁ దిరుగుచుఁ జందనచర్చితంబును లలాట బద్ధలిఖిత స్పష్టాక్షరాష్టాపదపత్రశోభితంబును నగు సవనవాహంబుఁ బొడ గాంచి విస్మయంబు నొంది యందలి వర్ణంబులఁ జదివి శ్రీరామచంద్రముక్తం బుగా నెరింగి సంతసింపుచుం జని తమ యేలికం గాంచి యిట్లనిరి. ౮౮

సీ॥ అవనీశ విను మయో♦ధ్యాధీశుఁడగు రామ, మేదినీపతి హయ♦మేధయాగ
మాచరింపుచు దీక్ష ♦ హయమును విడువఁగ, నందందుఁ దిరుగుచు♦నరుగుదెంచి
భటులతో మనపుర ♦ ప్రాంతంబునను మనో, హరమూర్తితో దిరు♦గాఁడుచుండె
వాజిశాలను దాని ♦ బంధింపుఁడన విని, హర్ష పరిప్లుతుఁ♦డగుచు నృపతి

తే॥ ఘనగభీరోక్తి వారి♦తో ననియె నిట్లు, మనము ధన్యుల మా రాముఁ♦గనగవచ్చు
బట్టుదము రండు భటకోటి♦పరివృతాశ్వ, వరము విడచెద రాముఁడు ♦ వచ్చినపుడు

క॥ చిరకాలమునుండియు రఘు, వరుపదముల హృదయమందు ♦ భరియించెడి నా
కిరవు లభించెను నిష్ఠ,ధ్వరహరిమూలమున నాదు ♦ దైవముఁ గనఁగాన్. ౯౦

తే॥ అహహనాపూర్వపుణ్యమే ♦మనఁగవచ్చు,హరచతుర్ముఖ వాసవా♦ద్యమరవరులుఁ
జూడలేనట్టి రాముని ♦ జూడఁగంటిఁ, బెద్దలాభంబుఁ గొనఁగంటిఁ♦ బేరుఁగంటి. ౯౧

ఆ॥ రామదర్శనంబు ♦ ప్రాప్తించు నెవనిచే, స్వజనుఁడైనవాఁడు ♦ బంధువైన
వాహనంబయినఁ ♦ బశువైన సుతుఁడైన, వాఁడె ధన్యతముఁడు ♦ వసుధలోన.

ఉ॥ కావునఁ గామయానమును ♦ గాంచన పత్రి లసత్ప్రభాయుతం
బై విలసిల్లి హృద్య మగు ♦ నశ్వముఁ బట్టుఁడు గట్టుఁడంచు నా
భూవిభుఁ డాజ్ఞ సేయ వెసఁ♦బోయి భటుల్ శుభలక్షణాఢ్యమా
మావును బట్టి కట్టి రల♦మందుర నాతఁడు సంతసింపఁగాన్. ౯౩

వ॥ ఇట్లు ధర్మకృత్య విచక్షణుం డగు నరపాలుండు దనుజమర్దనుం డగు రఘువీరుని యశ్వంబు బంధించి రామాగమనంబుఁ గోరుచుండి భటులను గాంచి యిట్లనియె.

సీ. మన విషయంబు నం♦దునఁ బర దార ని, రతులుఁ బరద్రవ్య♦రతులుఁగారు
లంపటు లతిథిని♦లింపపూజాదూరు, లుండ రెచ్చట నొక్క♦డున్న నతని
దండింపుఁ డీరు స♦దా రామకీర్తన, మొనరింపు చుండుఁడీ ♦ యొరులచేతఁ
జేయింపుఁ డట్లు వా♦ర్సేయని నా డేను, శిక్షింతు నని మీరు♦ సెప్పఁడరసి
తే॥ పరవిసిందకు లాగమ ♦ పథవిదూరు, లాతతాయులు నీ రాష్ట్ర♦మందునుండఁ
దగరు కావునఁ బురినుండి♦తరలఁ జేతు,నుండు భయభక్తుల మెలంగు♦చుండు డెపుడు.

వ॥ ఇట్లా రాజు శాసింపుచుండు, విను మతని దేశంబున ననవరతరామస్మరణంబున నిరస్త సమస్తాఘులైన పవిత్రమూర్తుల కాని కలనైనఁ బాపకృత్యంబులు సేయువారలు లే రద్దేశంబున మృతినొందిన జను లంతకకింకరభయంబుఁ దక్కి-పుణ్యలోకంబుల సౌఖ్యంబు లనుభవించు చుండఁ గాంచి శమనుం డత్యాశ్చర్యంబు నొంది యతని మనోనిశ్చయం బెరుంగఁ దలంచి జటావల్కలధారియై ముని వేషంబుఁ దాల్చి కుండల నగరంబుఁ బ్రవేశించి యందలి రాజసభా మందిరంబుఁ జేరం జని సభామధ్యంబునఁ బేరోలగంబున నుండి మస్తంబునఁ దులసియు రసన హరినామంబునుం గలిగి సేవకులచే ధర్మరతుల వార్తలు వినుచుండు పరమపావనుం డగు సురథుం గాంచి సమీపించు నెడ నృపాలుండు. ౯౬

క॥ పరమతపోమూర్తివలెఁ, మెరయుచుఁ జనుదెంచు సంయ♦మిపదంబులఁ దా
నెరగుచు నర్ఘ్యాదుల నా, దరమునఁ బూజించి యిట్లు ♦ ధరణిపుఁ డనియెన్.

క॥ ధన్యంబయ్యెను జన్మము, ధన్యంబయ్యెను గృహంబు ♦ దయచే జటిమూ
ర్ధన్యుల రగు మీర్వచ్చుట, ధన్యుఁడ నన్నింటనైతి ♦ ధరణీశులలోన్. ౯౭

తే॥ వినినమాత్రముననె పాప ♦ వితతి విడచి,ప్రతిపదంబునఁ బావన♦త్వము ఘటించు
చారుతర మైన రాముని♦చరిత మింకఁ, దెలుపుమయ్య మునీశ్వర♦ తేటపడఁగ. ౯౮

తే॥ అట్లు వల్కెడి నృపు నుడు ♦ లాలకించి, పండ్లు ముప్పదిరెండుఁగ♦న్పడగ బెల్లు
తాలువులయందుఁ బాణిని♦దవులఁజేసి, పక్కునను నవ్వెఁ గృతకతా♦పసుఁడు మీరి.

క॥ కేరెడి మునిఁగని యిందుకుఁ, గారణముం దెల్పు మదినిఁ♦గల సందియ ముం
దీరఁగ నను నృపు నుడులకుఁ, బాఱుఁడు స్మితకారణంబు ♦ వచియించె నిటుల్.

క॥ నరవర యేదెది నా ముం, దర శ్రీహరి కీర్తి మఱలఁ ♦ దగ నింకొకమా
ఱెరిగింపుము హరియెవ్వఁడు, హరికీర్తియనంగ నెంత ♦ యతిగఁ బొగడెదే? ౧౦౧

ఉ॥ అందఱుఁ జూడఁ గర్మవశు ♦ లందఱుఁగర్మముచేత స్వర్గముల్
గందురు పొందుదు ర్నరక ♦ కష్టముఁ గర్మముచేత నందఱున్
గందురు పుత్రపౌత్రులను ♦ గర్మముచేతను సర్వసౌఖ్యముల్
చెందెద రెట్లుఁ గర్మమునఁ ♦ జేయున దేదియు లేదు భూవరా. ౧౦౨

మ॥ శతమన్యుండు శతాధ్వరంబులను ని♦ష్ఠంజేసి యయ్యెం దివ
స్పతి, లోకేశుఁడు మించెఁ గర్మమునఁ బ్రాం♦చత్సత్యలోకేశుఁడై
కుతలంబందు మరున్మఖాధిపు లనే♦కు ల్చేసి సత్కర్మ మూ
ర్జితులై పొందరి కాదె మున్ను విబుధ♦స్త్రీ భోగ సౌఖ్యంబులన్. ౧౦౩

క॥ కావున యజ్ఞము లొనరిచి, దేవతల యజింప నీవు ♦ తివురుము నిక్కం
బీ వసుమతి నంతట నో, భూవర నీ కీర్తి వెలయుఁ ♦ బొల్పుగ ననినన్. ౧౦౪

ఆ॥ కువలయాధినేత ♦ క్రోధక్షుభితచిత్తుఁ, డగుచుఁ జెడుఫలంబు ♦ నందఁజేయు
కర్మ వార్తఁ దెల్పఁ♦గా రాకు, పురినుండి,యరుగు ముండఁ దగ ద♦టంచుఁ బల్కె.

వ॥ మఱియు నిట్లనియె.

క॥ శతమన్యుఁడు క్షయమొందును, శతధృతి క్షయమొందు నెప్డు ♦ క్షయమొందరుసూ
సతతము రామస్మరణముఁ, గుతుకంబునఁ జేయువారు ♦ కుతలమునందున్.

క॥ చూడుము బలిఁ బ్రహ్లాదుని, జూడు విభీషణుని ధ్రువుని ♦ జూడుము దాల్భ్యుం
జూడుము రుక్మాంగదనృపు, బాడబ పీ రెట్టి పదవిఁ ♦ బడసిరొ కంటే.

తే॥ రామదూషకు యమభటుల్ ♦ ద్రాళ్ళఁగట్టి, కొట్టుదురు తలపై నిన్ప♦గుదెలచేత
బ్రాహ్మణుఁడ వాట చేత నో♦పరమ నీచ, గాత్ర దండన మొనరింపఁ♦గడగనైతి.

ఉ॥ ఇచ్చట నుండఁగా దగ విఁ♦కేగుము బాపడ యుంటివేని మే
న్పెచ్చులు నూడఁగొట్టెదను ♦ నిక్కమటంచును బల్కుచుండఁగాఁ
జెచ్చెర రాజ సేవకులు ♦ చేతుల గెంటఁగఁ బోవునంతలో
నచ్చటివార లద్భుతము ♦ నందఁగ విప్రుఁడు పొల్చెఁ గాలుడై. ౧౧౦

వ॥ ఇట్లు లోకైకవందితుం డగు తపననందనుండు నిజాకారంబుఁ దాల్చి యిట్లనియె.

సీ॥ సురథక్షితీశ శ్రీ♦హరిమీది నీ దృఢ,భక్తిని దెలియంగ ♦ వచ్చినాఁడ
నెటులైన నిన్ జలి♦యింపఁ జేయఁగ నెంచి, పరుషంబుగా నిట్లు ♦ పల్కినాఁడ
నిశ్చల మైన నీ ♦ నిజభక్తికిన్ జాల, మెచ్చినాఁడ వరంబు ♦ లిచ్చువాఁడ
నిట్లంటి నని మది ♦ నేవగింపక వరం,బులఁ గోరుకొనుమయ్య ♦ పుడమిరేడ

తే॥ అనుచు సంతోషిత స్వాంతుఁ♦డగుచుఁ బల్కె,దండితో ననె దయ శమ♦కుండెనేని
యనఘ శ్రీరామదర్శనం♦ బబ్బువరకుఁ జావకుండఁగ వరమిమ్ము ♦ శమన నేడు.

వ॥ ఇట్లు నుడువు సురథుం గని సమవర్తి యిట్లనియె. ౧౧౩

క॥ కోరినయట్ల యగున్ రఘు, వీరుఁడు దర్శన మొసంగి ♦ వివిధేప్సితముల్
గూరిమి నొసఁగు నటంచా, వారిజబాంధవసుతుండు ♦ స్వపురికి నరిగెన్. ౧౧౪

మ॥ హరిభక్తుండును ధర్మమూర్తియగు నా • జ్యానాయకుం డిట్లనెన్
హరిసేవారతులైన సేవకులతో • నా రామచంద్రీయమౌ
హరి బంధించితిఁ గానఁ బోరిత మవ•శ్యం బయ్యెడున్ మీరలున్
హరి మాతంగ రథాదిసేన నిపు డా•యత్తంబుఁ గావింపుడీ. ౧౧౭

తే॥ యుద్ధకర్మవిశారదుల్ • యోధవర్యు, లిట్లు భూపాలుచే నియ•మింపఁబడుచు
సకల సేనల నపుడ స•జ్జంబుఁజేసి, యెదురుఁ జూచుచు నుండిరి • కదనమునకు.

వ॥ మహావీరు లగు రాజపుత్రులు, చంపకుండును, మోహకుండును, రిపుంజయుండును, దుర్వారుండును, ప్రతాపియు, బలమోదకుండును, హర్యక్షుండును, సహదేవుండును, భూరిదేవుండును, సుతాపనుండును నను వారలు పదుగురు మహోత్సాహవంతులై తమ తమ వాహనంబులతో యుద్ధసన్నద్ధులై యుండిరి. సురథుండును, హేమమయంబును, రత్నచిత్రితంబును మహాబలవేగ హయబద్ధం బగు శతాంగం బధిష్ఠించి సకలసైన్య పరివృతుండై రణోత్సాహంబునఁ బొదలుచుండె నంత శత్రుఘ్నుం డరుదెంచి సేవకులఁ గాంచి మన యజ్ఞాశ్వం బెచ్చట కరిగె ననిన వార లతనిం జూచి యిట్లనిరి. ౧౧౮

చ॥ నరవర యజ్ఞవాహము న•నల్పబలుల్ భటు లెవ్వరో మముం
దరికిఁ జొరంగనీయక న•దల్చుచు నిప్పుడ కొంచుఁ బోయి రీ
పురమున కింకముందుఁ బనిఁ • బూనఁగ మీర కలా రటంచు నం
దఱుఁ బలుకంగ లక్ష్మణుని • తమ్ముఁడు గోపపరీతచిత్తుఁడై. ౧౧౯

తే॥ పండ్లు పటపటఁ గొరుకుచుఁ•బల్కె నిట్లు, నాదువాహము హరియించి•నావె రాజ
యెచ్చటికిఁ బోయెదవుచూడు • మీనిశాత,బాణముల నీదుపురిసేతు•భస్మముగను

వ. అని పల్కి మంత్రింగాంచి యిట్లనియె. ౧౨౦

క॥ ఎవనిది యీ పుటభేదన, మెవఁ డీ పురమునకు నేత • యీ మనతురగం
బెవఁడు హరించెను బెదరక, వివరింపుమనంగ సుమతి • వినిచె దృఢముగాన్. ౧౨౧

క॥ కుండలనగరం బిది యిం, దుండినవాఁ డతి ప్రతాపుఁ•డూర్జితబలుఁ డు
ద్దండుఁడు భండనమునఁ గో, దండధరుని సేవకుండు • ధర్మరతుండున్. ౧౨౨

క. విరథుఁడు రిపుహరణంబునఁ, గురథుండు ప్రతాపమునను • గురువిద్యల హం
సరథుం డతిరథవర్యుఁడు, సురథుం డభిధేయమునను • శూరవరేణ్యా. ౧౨౩

తే॥ వాఙ్మనఃకర్మములను బా•వనవిధమునఁ,జేయుచుండును శ్రీరామ• సేవ యెపుడు
ధర్మ కారణమునను సీ•తని చరిత్ర,లెన్నియో కలవవియు నా•కెన్న వశమె. ౧౨౪

ఆ॥ అతనితో సమానుల•తిబలాఢ్యులు భటుల్, గల రనేకు లతఁడుఁ • గత్తలానిఁ
బట్టినాడయేని • భండన మగు నందు, నమిత వీరతతికి • హానికల్గు. ౧౨౫

వ॥ ఇట్లు పలుకుచున్న సచివుం గాంచి శత్రుఘ్నుం డిట్లనియె. ౧౨౬

తే॥ రామచంద్రుని మఖవాజి ♦ రాజుపట్టె, నేనిమన మేమిసేయంగ ♦ నౌనొ చెప్పుము
కడిఁది జోదులు గల కట ♦ కము జయింప, వచ్చు నతఁడన విని మంత్రి ♦ పలికె నిట్లు.

—♦ అంగదుని రాయబారము ♦—

చ॥ నరవర దూత నొక్కని మ ♦ నఃప్రియు వక్తను బంపుమయ్య యా
ధరణిపుఁజేర నాతఁడు ర ♦ థద్విరదావళితోడఁ బోరఁగాఁ
దరలెడుఁగాక, లేక మన ♦ దార్ఢ్య మెరుంగని మాని యెవ్వఁడేన్
హరి హరియించుటల్ దెలిసి ♦ యశ్వము రాజ్యముతోడ నిచ్చెదున్. ౧౨౮

వ॥ ఇట్లు నుడువు సుమతి నుడులు విని బుద్ధిమదగ్రగణ్యుండును బలవంతుఁడగు శత్రుఘ్నుండు వినయవినమితోత్తమాంగుం డగు నంగదుంగాంచి యిట్లనియె. ౧౨౯

క॥ లెమ్మా నీవిట కంగద, రమ్మా సురథావనీట్పు ♦ రవరంబునకున్
బొమ్మా నేఁ జెప్పిన నుడు, లమ్మానవనాథు తోడ ♦ ననువుగఁ జెపుమా. ౧౩౦

సీ॥ రావణు లోకవి ♦ ద్రావణుశిరముల, రాల్చినవాఁడు మా ♦ రాముఁ డనుము
బేలవై యాతని ♦ వీతిఁ బట్టితి నీకు, రూఢిగ నికఁ జేటు ♦ మూడె ననుము
తెలిసియో నీమతి ♦ తెలియకయో చేసి, తివిప్పుడైనను నీవు ♦ దెలియు మనుము
సకలరాజ్యంబుతో ♦ సప్తిని వేగఁ దె, ప్పించి భక్తిని సమ ♦ ర్పింపు మనుము

తే॥ కొన్ని ప్రొద్దులు మనఁ గోరు ♦ కొనుమ యనుము
భక్తుఁడ వటంచు నిటు చెప్ప ♦ వలసె ననుము
తెలివిచే మంచి చెడ్డలఁ ♦ దెలియు మనుము
వీర వాలితనూజ వే ♦ వేగఁ జనుము. ౧౩౧

క॥ ఆనాఁడు రాఘవేశ్వర, భూనాయకు దౌత్యమునను ♦ బొందితివి యశం
బీనాఁడు చేసి దౌత్యం, బో నాకేప్సాత్రి కీర్తి ♦ నొందుము మఱలన్. ౧౩౨

వ॥ అనుటయు నంగదుండు వల్లెయని తదాజ్ఞను బడసి వీరసేవితం బగు సభామధ్యంబునఁ దులసీదళాభిరాముండును ననవరత రసనాగ్రనర్తిత రామ నాముండును నగు సురథుఁ జేరం జనునంత నాతండును మనోహరాకారుం డగు వానరుం గాంచి శత్రుఘ్నుని దూతగా నెఱింగి యిట్లనియె. ౧౩౩

ఉ॥ వానరపుంగవా యిటకు ♦ వచ్చిన కారణ మిప్పు డంతయున్
మానుగఁ దెల్పు నాకు నను ♦ మానము లేదది చక్కఁ జేతు నం
చా నరనాయకుం డనఁగ ♦ నంగదుఁ డద్భుతమొంది రామసే
వానిరతున్ బవిత్రుని గృ ♦ హామతి భూపుని జూచి యిట్లనెన్. ౧౩౪

స్రగ్విణి॥ వానరాధీశుఁడన్ ♦ వాలిపుత్రుండ నేన్
మానవాధీశ స♦మ్మాననీయుండు రా
మానుజన్ముండు న♦న్నంపఁగా నీ సమీ
పానకు న్వచ్చితో ♦ పార్థివాగ్రేసరా. ౧౩౫

ఉ॥ ఓ వసుధేశ నీదు భటుఁ ♦ డొక్కఁడు గొందఱిఁ గూడి జన్నపు
మ్మావు హరించె జేలయయి ♦ మమ్ము నెరుంగమిఁ బుత్రరాజ్య స
చ్ఛ్రీవిభవంబుతో హయము ♦ శీఘ్రము దెచ్చి సుమిత్రి పట్టికిన్
గావుమటంచు మ్రొక్కి కుతు♦కంబున నర్పణ మీవు సేయుమా. ౧౩౬

తే॥ అట్లుకాదేని శత్రుఘ్ను♦ నంపగములు, చెక్కలుగఁ జేయ నీ మేను ♦ శిరములేక
క్ష్మాతలంబున కొక యలం♦కారమగుచు,నీవు శయనించెదవుసుమ్ము♦నిక్కమిదియ.

ఆ॥ ఎప్పుడైన భూప ♦ యెఱిగితివే రామ, చంద్ర బాహుబలము ♦ క్షణములోన
రావణాది క్రూర♦రాక్షసులను జంపె,నతని హయముఁగొంచు ♦ బ్రతుకఁగలవె.

క॥ అన విని యనె సురథుఁడు నీ, వనినది నిక్కంబకాని ♦ యనృతముఁగా దో
వనచర శేఖర మైనను, వినుమా! నా నుడువొకండు ♦ విశదముఁగాఁగన్. ౧౩౭

సీ॥ ముందుగా మీరామ♦మూర్తి హయంబు నే, బంధించినాఁడ ని♦ర్భయుఁడ నగుచుఁ
బిదపను శత్రుఘ్ను ♦ భీతిచే దాని స, మర్పించఁ నెట్లోర్తు ♦ నయ్య చెపుమ
రాముఁడు వచ్చి ద♦ర్శన మిచ్చెనేని నా, కప్పుడు యజ్ఞవా♦హంబకాదు
ధనధాన్య వస్తు వా♦హన పుత్ర మిత్ర బ, లాదులతో రాజ్య ♦ మర్పణంబు

తే॥ సేతు క్షత్రియులకు నని♦ సేయ ధర్మ, మగును దన స్వామితోడను ♦ బగ వహించి
కాన శ్రీరామదర్శనా♦కాంక్షఁజేతు, యుద్ధ మే నోపు కొలదిని ♦ సిద్ధ మిదియ.

తే॥ రాముఁడే దర్శనం బీయ ♦ రాకయున్న, శత్రుసూదనుఁ డాదిగా ♦ సకల యోధ
వీరవరుల జయించి నా ♦ వీర్యమెసఁగ, మద్గృహంబున బంధింతు ♦ మర్కటేంద్ర.

వ॥ ఇట్లు పలుకుచున్న సురథుం గని పక్కన నవ్వి యంగదుండు మహాధైర్యంబున
నిట్లనియె. ౧౪౨

సీ॥ వృద్ధుఁడ వగుటచే ♦ బుద్ధిహీనుండవై, శత్రుఘ్ను నీ లీలఁ ♦ జాలఁదూల
నాడితి వక్కటా ♦ యాతని బల మిసు,మంతయైన నెరుంగ♦వైతి వహహా
మాంధాతృభూమిపు♦మడియఁ జేసిన లవ,ణాసురు నవలీల♦నడఁచె మఱియుఁ
దునిమె విద్యున్మాలి♦యనుఁ గామచరదైత్యు, జంపె సంఖ్యమున న♦సంఖ్యరిపుల

తే॥ రుద్రగణముల నా వీర♦భద్రు నొక్క, కడకుఁ దెచ్చిన మేటి పు♦ష్కలుఁడెవండొ
యరసినాఁడవె యాతని ♦ యన్నకొడుకు, నఖిల శస్త్రాస్త్రవిదుఁ డతఁ♦డతిబలుండు.

క॥ ఖ్యాతిని బలమున సిరిచే, నాతని కీడైన వాని ♦ నరసి యొకని నీ
భూతలమునఁ జూపించెదె, వాతికి వచ్చినటులెల్లఁ ♦ బలుకఁగ వచ్చున్. ౧౪౪

అంబురుహము॥ రావణ నందను నక్షుని దున్మించెను ♦ రక్కసుల్ భయమొంద నా
రావణు లంకను బూదిగఁ జేసె సు ♦ రప్రమోదము నొందగాన్
భూవర యింక ననేకముఁ జేసెను ♦ బుద్ధి నీవ యెరుంగు దా
పావని మా లవణాంతకు చెంతను ♦ బంట టంచు నెరుంగుదే. ౧౪౫

ఆ॥ సురలతోడ ద్రోణ♦గిరిఁ దోఁకతోఁ జుట్టి, తెచ్చి మృతుల భటులఁ ♦ దేర్చినట్టి
యాంజనేయ చరిత ♦ మఖిలంబు శ్రీరాముఁ,డే యెరుంగు మూర్ఖుఁ♦డే యెరుంగు.

క॥ ఖ్యాతిని వినియును మును నీ, వాతని మరచితివి భాను♦జాదులు గడకన్
భూతలమును మిఱ్ఱింగెడి వా, రేతన్మాత్రులుగ వారి ♦ నెంచితె భూపా. ౧౪౭

వ॥ మఱియు వినుము కుశధ్వజుండును సమదాఖిలారితాపుండగు రిపుతాపుండును బ్రితాపవదగ్రిగణ్యుం డగు ప్రితాపాగ్ర్యుండును బాహుబలాధఃకృత బాహులే యుండగు సుబాహుండును పరిహృతశాత్రివమదుండగు సుమదుండును నతిబలుం డగు విమలుండును శ్రీరామసేవనారతుం డగు సత్యవంతుండును నిఖిలవీరముకుట మణిరుగ్నిరాజితపదకమలుం డగు వీరమణి నృపాలుండును మొదలగు ననేకయోధులు శత్రుఘ్నుని సేవింపుచున్నవారలు, నృపవీరపయః పారావారంబున మశకతుల్యుండ వగు నీవా శత్రుఘ్నను బంధించుట నోటఁ బల్క వచ్చుఁగాని పల్కినట్లు సేయుట దుర్ఘటం బిదంతయు బుద్ధిం బరికించి పుత్రి మిత్రి బలసంపన్నం బగు రాజ్యంబుతో నశ్వంబు సమర్పించి శత్రుఘ్ను మైత్రివడసి యార్త్రతాణపరాయణుం డగు శ్రీరాముని దర్శించి కృతార్థుండ వగుమని యనేక విధంబులఁ బలుకుచున్న యంగదుంగాంచి సురథుం డిట్లనియె. ౧౪౮

తే॥ నీవు దెల్పినయట్టి యీ ♦ నిఖిలయోధు, లెవ్వరును నా మనస్సున ♦ కెక్క రంజ
నీకుమారుండు బలముచే ♦ నాకు జోడు, గాఁడు, దెల్పెద నందుకుఁ♦గారణంబు.

క॥ హనుమంతుఁడు శ్రీరాముని, వెనుకనిడుక యాగసప్తి ♦ వెంటను వచ్చెన్
మనమున వాక్కునఁ గర్మం, బున ననవరతంబు రాముఁ♦బూజింతుఁగదున్. ౧౫౦

ఆ॥ అందువలన రాముఁ ♦ డనయంబు శుభదర్శ, నం బొసంగుచుండు ♦ నాకు మీరు
భక్తులైన నన్ను ♦బంధించి విజయంబు, గొందుఱిఁ గాక హరిని ♦ గొందుఱిఁగాక.

క॥ చనుమా యంగద నే జె,ప్పినదంతయు నృపునితోడ ♦ వినిపింపుచు నా
తని దోడితెమ్ము కార్యం, బనువెరిఁగి యొనర్చు నీ ర♦ణాంగణ మందున్. ౧౫౨

క॥ అనుమాటలు విని నవ్వుచుఁ, జని వీరుం డంగదుండు ♦ శత్రుఘ్ను నకున్
వినిపించె సురథభూపతి, తనతో ననినట్టి నుడులు ♦ తప్పక వరుసన్. ౧౫౩

—♦ పుష్కలాదులు చంపకాదులతో ద్వంద్వయుద్ధం బొనర్చుట. ♦—

క॥ సురథోక్తములగు నుడువులు, భరతాత్మభవాదివీర♦భటు లంగదుచే
నరుదుగ విని రథ,వారణ హరుల నధిష్ఠించి సిద్ధు♦లై రని కనఘా. ౧౫౪

తే॥ భేరికానాదములు పట♦హారవములు, వీరగర్జనములు గరి♦బృంహితములు
స్యందనధ్వానములు బ్రపం♦చంబు నిండి, తివిరి పట్టక భేదించి ♦ దివము సొచ్చె.

క॥ ఆయోధన కోవిదు లగు, నా యోధుల సింహనాద ♦ మలముచు భీతిఁ
జేయఁ గాతరులకు నృపు, డాయోధనమునకు నడచె ♦ నాత్మజతతితోఁ. ౧౫౬

వ॥ ఇట్లు సురథుండు రథ గజ హయ పదాతిసైన్యంబుతోఁ బుడమి పిక్కటిల నడుచుచు సాగరంబు తరంగంబులచే ద్వీపంబు ముంచువిధంబున స్వసైన్యంబు దఱియం జూచి శత్రుఘ్నుండు మంత్రిం గాంచి యిట్లనియె. ౧౫౭

మ॥ కనుఁగొంటే సుమతీ జయధ్వనులు శం♦ఖారావము ల్మీరఁగాఁ
జనుదెంచెఁ సురథక్షితీశుఁడు మహా♦సైన్యంబుతోఁ బోరఁగా
మనమి ప్డేమి యొనర్పఁగా వలయు ధీ♦మంతుండ వీ వన్నిటఁ
వినిపింపందగు నంచుఁ బల్కు నృపతి ♦ స్వీక్షించి తా నిట్లనెఁ. ౧౫౮

సీ॥ వివిధ శస్త్రాస్త్రకో♦విదులు యుద్ధవిశార,దులు నైన పుష్కలా♦దులను బోరఁ
బంపుము సురథుతో ♦ బవరం బొనర్చు న,త్యంతశౌర్యుఁడు హను♦మంతుఁ డెలమి
నంచు మంత్రి వచించు♦నంతలో నృపతనూ, జాతులు పదుగురు ♦ చంపకాదు
లమితబలుల్ ధను♦ర్జ్యావల్లి మోయించు, చాయోధనస్థలి ♦ కరుగుదెంచు

తే॥ వారిఁగన్గొని తీక్ష్ణకృ♦పాణ బాణ,పాణులై రిపుతాపను♦బాహుపుష్క
లాదియోధులు రథములం ♦ దధివసించి, యేగి రోహరిసాహరి ♦ నెదురుగాఁగ.

వ॥ అందుఁ బరమాస్త్రవిదుండగు పుష్కలుండు ద్వైరథుండును మహావీరుండగు చంపకునితోడను జనకరాజపుత్రుం డగు కుశధ్వజుండు మోహకునితోడను రిపుంజయుండు విమలుతోడను సుబాహుండు దుర్వారునితోడను బ్రతాపితోఁ బ్రతాపాగ్ర్యుండును బలమోదనుతో నంగదుండును హర్యక్షునితోడ నీలమణియు సహదేవునితో సత్యవంతుండును భూరిదేవునితో వీరమణి క్షితీశుండును బోరుచుండిరి.

క॥ అందఱు కదనవిశారదు, లందఱు శస్త్రాస్త్రకుశలు ♦ లందఱు బాహా
స్పందబలాఢ్యులు వీ ర్వా, రందఱు తీక్ష్ణముగఁ బోరి ♦ రన్నిఁట సములై. ౧౬౧

వ॥ అందుఁ బుష్కలుండు చంపకునితో నిట్లనియె. ౧౬౨

చ॥ నరవర పుత్త్రి నీదు శుభ♦నామ మెఱుంగఁగఁ దెల్పుమయ్య సం
గరమును జేయ వచ్చితివి♦గా కడు ధన్యుఁడవైతి విప్పు డెం
దరిగెద వింక నీ ధరణి♦యందున నెట్టు మనంగలాడ వే
భరతసుతుండ రమ్ము బహు♦బాహుబలాఢ్యుఁడ వంచు వింటినేన్. ౧౬౩

వ॥ ఇట్లు పల్కుచున్న పుష్కలుం గాంచి బలశాలి యగు నృపాలాత్మజుం డిట్లనియె.

తే॥ కదనమును జేయఁగావలెఁ ♦ గాని నాదు, కులముతోడను బేరుతో ♦ గలుగు లాభ
మేమి కలదైనఁ జెప్పెద ♦ నెఱుక పడఁగ, నడిగితివి కాన నేఁ జెప్ప ♦ ననుట తగవె.

తే॥ తల్లి రాముఁడు, రాముఁడే♦ తండ్రి నాకు, రాముఁడే మేటి చుట్టంబు ♦ రాఘవుండు
స్వజన మా రామచంద్ర సే♦వకుఁడ నెపుడు, రామదాసుడె నా పేరు ♦ రాజతనయ.

క॥ రాముఁడు భక్తకృపాళుఁడు, రాముడె జయమిచ్చు నాకు ♦ రణమందున నీ
పామర జనములు నుడివెడి, నామము వినిపింతు వినుము ♦ నరనాథసుతా. ౧౬౭

సీ॥ సురథభూపాలుని ♦ సుతుఁడను నారీమ, తల్లి వీరవతియే ♦ తల్లి నాకు
శోభావహావసంత ♦ శుభకాలమున మీకుఁ, బేర్చి శోభనములఁ ♦ గూర్చు నెద్ది
మధువిమోహితులైన ♦ మధుపాయు లెప్పుడుఁ, గడు భీతిచే దేని ♦ గంటఁ గనరు
మేల్కడానిని జిగి ♦ మేలమాడుచు లింగ, ధారణం బొనరించి ♦ తనరు నెద్ది,

తే॥ అదియ నానామమఖిలమో♦హనము సూవె, కలహ మొనరింపు మోపిన♦కొలది బవర
మందు నన్ను జయించువాఁ♦డవనిఁ గలఁడె, కాంచు మద్భుతమగు పరా♦క్రమము నేడు.

క॥ అన విని పుష్కలుఁ డెంతయు, మనమున సంతసమునంది ♦ మాయురె యీ రా
ట్తనయుఁడు దుర్జయుఁ డనుచును, ననల సదృశతీక్ష్ణశరము♦ లతిముఱిఁ గప్పెన్.

వ॥ అంత. ౧౭౦

క॥ సారథపార్థివృష్మేఘము, భారతి ఘన పర్వతంబు ♦ పై నెడ తెగకన్
భోరున వర్షించె శరా, సారము తరుచుగను దరులు ♦ జడత వహింపన్. ౧౭౧

వ॥ ఇట్లు స్వనామ చిహ్నితంబులును స్వర్ణమయ పుంఖ విరాజితంబులును నగు నిశిత
శరంబులన్ జిక్కువఱుపఁ బుష్కలుం డత్యంత క్రోధంబునం దచ్ఛరంబులం
దునిమి తెరపిసేయుటం గని సహింపక చంపకుండు. ౧౭౨

చ॥ మది భయమొంది పారెదు సు♦మా భరతాత్మజ యంచుఁ బూన్కిచేఁ
బది బలు వాడి తూపులను ♦ వక్షముఁ గాడఁగ నేయ వేగ నా
ప్రిదరము లేగి రొమ్మున జొ♦రంబడి తద్రుధిరంబుఁ ద్రావె భా
స్వదతిఖరోస్రతప్తులగు ♦ వారలు నీరము ద్రావు చాడ్పునన్. ౧౭౩

క॥ ఆ శిత శిలీముఖంబుల, గాసిని బడి పుష్కలుండు ♦ గనలుచు నెద నా
వాసవు వజ్రము కెన యగు, భాసుర శరపంచకమును ♦ బరపె నతనిపై. ౧౭౪

క॥ చంపకుఁ డది గని మెరుగా, రంపగముల వానిఁ దునిమి ♦ యాతఁడు మఱి నూ
రంపఱ లంపిన వానిని, బొంపిరి సురథాత్మజుండుఁ ♦ బొడిపొడిఁ జేసెన్. ౧౭౫

వ॥ అంత సౌరథక్షిప్త శర పరంపరలఁ బుష్కలుం డట్లనేయ నుభయ వీర శిలీముఖ
శకలంబులచే నాకాశంబు నిరవకాశంబై యుండె నప్పుడు. ౧౭౬

మ॥ సురథక్ష్మాపతి పుత్రుఁ డాతని మహా♦త్ముఁ దద్రిప్రభావంబు గాం
చి రహింజెంది సహస్రబాణముల వే ♦ భేదింపఁ దద్వక్షముం
బరపెన్ బుష్కలుఁ డా పృషత్కములఁ దా ♦ వమ్మై చనన్ జేయఁగా
ఖరబాణాయుత మా నృపాత్మజుఁడు వీఁ♦క న్వింట సంధింపఁగాన్. ౧౭౭

సీ॥ ఆ శరంబులఁ బర♦మాస్త్ర విదుండగు, భారతి తునకలై ♦ పడఁగఁజేసి
మిక్కిలి కుపితుఁడై ♦ యొక్కమొగిం బాణ, వృష్టిని గురిపింప ♦ నృపసుతుండు
పొగడి మేల్మేలని ♦ పుష్కలు బలువాఁడి, కోలలచేఁ బిట్టు ♦ డీలువరుప
నితఁడు మహావీర్య♦యుతుఁడని యెంచి బ్రహ్మాస్త్రంబు నారియం♦దమరఁగూర్చి

తే॥ పరప భూమ్యంతరిక్షవి♦వరము దిక్కు, లెల్ల మంటలచేఁ గప్పి ♦ యెలమి విశ్వ
మును లయంబొనరింపఁగ♦ఁబోలయుఁదాని,నడఁపనయ్యస్త్ర మేసె నృ♦పాత్మజుండు.

క॥ ఆరెంటి తేజముల్ గని, నీ రా లోకంబులనుచు ♦ నెఱిఁదలఁప జనుల్
పోరన్ క్షణమాత్రము చ, ల్లారెన్ రెండొక్కరూప ♦ మందె మునీంద్రా. ౧౭౯

తే॥ అట్టి చిత్రంబుఁ గని భర♦తాత్మజుండు, భూపసుత నిల్వుమంచు న♦మోఘశాత
బాణములుచంపకుని మీఁదఁ♦బఱప నాతఁ,డా శరంబుల గణియింప♦కాగ్రహమున.

క॥ దారుణమగు రామాస్త్రము, భారతిపైఁ బరప నతఁడు ♦ బరికించి వెసన్
ఘోరశరంబునఁ దత్పరి, హారముఁ గను నంత దచ్ఛ♦రాహతుఁ డయ్యెన్. ౧౮౧

ఆ॥ మూర్ఛమునిగియున్న ♦ పుష్కలు బంధించి, స్యందనంబునందు ♦ సరగఁజేర్చి
చంపకుండు తనదు ♦ స్థానీయమున కేఁగ, స్వాంతమందుఁ దలఁచు ♦ నంతలోన.

క॥ హాహాకారము లెసఁగెను, మోహంబునఁ బరువు లిడఁగ ♦ మొదలిడిరి భటుల్
వ్యూహంబుచెడుటఁ గని యనె, బాహాబలశాలి నృపుఁడు♦ పావనితోడన్. ౧౮౩

ఉ॥ చాలినవాఁ డెవండు మన ♦ చండబలాధిక శూరసైన్యముల్
గూలఁగఁ జేయ నేడు రణ♦కోవిద తెల్పుమటన్నఁ బల్కె వా
తూలసుతుండు భూపతిసు♦తుండు బలాఢ్యుఁడు చంపకుండునే
డాలమునందుఁ గట్టె లవ♦ణాంతక పుష్కలుఁగొంచుఁ బోయెడిన్. ౧౮౪

క॥ అని యెరిగించిన యాప్తా, వనిమాటల కాగ్రహమున ♦ వరలుచును మరు
త్తనయునితో ననెరిపుసూ, దనుఁ డరి కడనుంచి తెమ్ము♦తనయు నటంచున్.

సీ॥ అనుమాటలకుఁ బవ♦నాత్మజు డంగీక, రించి పుష్కలుఁ గొన♦నెంచి మదిని
వచ్చుచుండెడివానిఁ ♦ బరికించి చంపకుఁ,డతిశిత బాణ స♦హస్రములను
బఱప నా శరముల ♦ నురుము సేయుటఁగాంచి, చంపకుఁ డెదలోనఁ♦జాలఁగినిసి
మఱియు నన్నియు దీక్ష్ణ ♦ శరముల వర్షింపఁ, బావనికరములఁ♦ బట్టి వానిఁ

తే॥ బొడి పొడిగఁ జేసి సాలంబుఁ♦గడిమి మెరయఁ, బెల్లగించి నృపాత్మజు♦విసరివైవ
నాతఁ డదిగని నువుగింజ ♦ లంతలేసి, ముక్కలుగఁ జేయఁ బావని♦యుక్కుమిగిలి.

క॥ కరినొక్కటి యా చంపకు, శిరమునఁ బడనేయ నొక్క ♦ చిలుకున దానిన్
ధరణిం బడనేసిన నది, గిరగిరఁ దిరుగుచును దెళ్ళి ♦ గీపెట్టుచొగిన్. ౧౮౭

మ॥ శిలలన్ బెల్లుగ వాయుజుం డతనిపైఁ ♦ జిమ్మంగ రాట్నానుఁ డా
శిలలన్ జేసెను బాణయంత్రిక మహా♦చిత్రింబుగాఁ జూర్ణ మా
శిల లన్నాటను గాంచి పావని కుత్రిధా ♦ చిత్తాబ్జుఁడై చంపకున్
బలుఁడీతం డని మీఁది కేగి బలిమిన్ ♦ బట్టె న్భటుల్ బెళ్కురన్. ౧౮౮

వ॥ ఇట్లు కరంబులం బట్టి గగనంబున కేగునంత నా పుడమిరేని పట్టి యిట్టటు పెనఁగి యప్పట్టుఁ దప్పించుకొని బిట్టెగసి చదలు పట్టున న్గాడ్పు పట్టిం బట్టి యూచియూచి యక్కున న్బిడికిటం బిట్టు వొడిచిన హనుమంతుండు గినిసి. ౧౮౯

తే॥ రెండుచేతుల నాతని♦ రెండుఁగాళ్ళు, నిండు బలిమిని బట్టి తా♦నింగి కెగసి
దివిజులెల్లరు మార్పడఁ ♦ ద్రిప్పి త్రిప్పి, బెండువడి నేలఁబడునట్టు ♦ విసరివైచె.

క॥ నేలం బడ కాతం డవ,లీలన్ గగనమున కెగసి ♦ లీల నతని లాం
గూలంబు వట్టి త్రిప్పఁగ, గాలి కొడుకు విస్మయంబుఁ ♦ గడుఁజెంది మదిన్. ౧౯౧

తే. మఱలఁ గడకాళ్ళఁబట్టి ప♦ల్మారు త్రిప్పి,త్రిప్పియేనుంగుమీఁదను ♦ దివిరివైవఁ
బుడమిరేని సుతుండుఁ బె♦న్మూర్ఛ మునిఁగి, లావుసెడి జన్యభూమి న♦లంకరించె.

వ॥ అప్పుడు. ౧౯౩

తే. దాశరథిసేన సింహనా♦దములు మీఱె, వారి సైన్యంబు హాహార♦వములఁబారె
నమరులమనంబులనువిస్మ♦యంబుఁగూరెఁ,గపియుఁబుష్కలుఁగొంచురా♦ఘవునిఁజేరె.

—♦ హనుమంతుడు సురథునితోఁబోరి రామాస్త్రబద్ధుండగుట. ♦—

సీ॥ మూర్ఛనొందిన తన ♦ పుత్రుని జంపకు, సురథక్షితీశుండు ♦ జూచి పెలుచ
దుఃఖభారమునఁ గుం♦దుచు రథారూఢుఁడై, కరముల శరకార్ము♦కములు బొదల

క్రోధ సంరక్తాంబ♦కుం డౌచు. నూర్పులఁ, బుచ్చుచుఁ బిలిచెడి ♦ పుడమి రేనిఁ
గని మహావీరులఁ ♦ గణియింప కెదురుగఁ, బావనిరా నిట్టు♦పలికె నృపుఁడు

తే॥ రక్కసుని వీట మున్న శ్రీ♦రాఘవునకు, గొప్ప యుపకృతిఁజేసి పే♦రొ్కన్న వాఁడ
వతిబలుండవు రామపా♦దాబ్జసేవ, నారతుండవు నీవు స♦మీరతనయ. ౧౯౫

క॥ ధన్యుండవు వానర ము, ర్ధన్యుండవు జనకరాజ♦తనయూవరస
మ్మాన్యుండవు చేసితి సా, మాన్యుండవె మత్సుతుండు ♦ మయిమఱపుఁగొనక్.

తే॥ నా ప్రతాపంబుఁ గనుము వా♦నరవరేణ్య, యిప్పుడెల్లరుఁ గనుచుండ♦నెలమిఁబట్టి
కట్టి నిను గొంచుఁబోదు న♦గరమునకిఁక, జాగ్రతగ నుండు మిదియని♦జమ్ముసుమ్ము.

వ. అని పల్కు సురథక్షితీశ్వరుని మాటలు విని ధీరుండగు హనుమంతుండు మేఘ
గంభీర భాషణంబుల నిట్లనియె. ౧౯౮

ఉ॥ ఎప్పుడు రామనామము స్మ♦రించెడి భక్తుఁడ వౌదు వీవు మే
మెప్పుడు రాఘవేశ్వరు భ♦జించెడి వారల మౌదు మీవు నన్
జెప్పినరీతి బద్ధునిగఁ♦జేయుము చేసితి వేని మత్ప్రభుం
డప్పుడ వచ్చి చూడుము ద♦యన్ గని బంధవిముక్తుఁ జేయఁడే. ౧౯౯

తే॥ స్వాంతమునఁ దలచినయది ♦ సత్యముగను, జేయు మో వీర రామునిఁ♦జిత్తమందు
భక్తితోడను స్మరియించు♦వారు నిఖల, దుఃఖములఁబాయఁగలరనె♦దొల్లిశ్రుతులు.

ఆ॥ పవనతనయుఁ డిట్లు ♦ పలుకుట కెంతయు, భూమినాథుఁ డతనిఁ ♦ బొగడి పదును
వెట్టినట్టి నిశిత♦విశిఖము లెక్కిటిఁ, బఱపి చాల బాధ♦పడఁగఁ జేసె. ౨౦౧

సీ॥ నెత్తురుమేనున ♦ నెగడంగఁజేయు నా, శరములఁ బావని ♦ సరకుఁ గొనక
సజ్జమై శితబాణ♦సంయుతమై యొప్పు, నుర్వీశు విల్లుఁజే నొడిసిపట్టి
ఫెల్లున విరచి యా♦వీరుల నఖములఁ, జీల్చుచుఁ జీత్కృతిఁ ♦ జెదరఁజేయ
నదిచూచి సురథుఁడి♦ష్వాసంబు నొక్కటిఁ, బూని గుణంబునఁ ♦ బూన్చునంత

తే॥ నదియు ఖండించె హనుమంతుఁ♦ డాగ్రహమున
సురథుఁ డింకొక ధనువున ♦ శరముఁగూర్ప
దాని విరచెను బావని ♦ తక్షణమున
నిట్లు కపి తుంచె విండ్లుఁ దా ♦ నెనుబదింటి. ౨౦౨

వ॥ ఇట్లు కరువలిపట్టి పెచ్చురేగి విచ్చలవిడి విండ్లు దునుకలు సేయుచు భటుల గుండె
లదరఁ బెడబొబ్బ లిడుచుఁ దను లెక్కసేయకఁ దిరుగుటకుఁ గుతలనేత యతికుపి
తుండై. ౨౦౩

క॥ ఓగి వనేచర యిదె నీ, బీరమడఁతు నంచు శక్తి♦విడువ నతఁడు దో
స్సార మెడలి యా హతిచే, ధారుణిఁబడి యప్పుడలేచి ♦ తద్దయుఁ గడఁకన్. ౨౦౪

క. బిర బిర రథమున్ గొని యం,బరమునకును వాతసూతి ♦ పరవగఁ గని యా
సురథక్షితిపతి కు్రధచేఁ, బరిఘంబుల నెంత రొమ్ముఁ ♦ బగల నడిచినన్. ౨౦౫

ఆ॥ వాని సరకుఁగొనక ♦ పవమాన తనయుండు, తేరు పెక్కుసార్లు ♦ త్రిప్పి త్రిప్పి
పారవైవ విసరి ♦ పడి నుగ్గు నుగ్గయ్యెఁ, దప్ప నరికె మున్ను ♦ ధరణివిభుఁడు.

ఉ॥ వేరొక తేరు నెక్కి నృప♦వీరుఁడుఁ దాఁ గపివీరుఁజేర సా
మీరియు వాహసారథి స♦మేతముగాగ రథంబుఁ దోకచే
నేరుపుమీరఁ జుట్టి వడి ♦ నేలపయిం బడఁగొట్టి రూపరన్
గేరుచుఁ జేయ రేఁడు బరి♦కించి మఱొక్క రథంబుఁ గూర్చుచున్. ౨౦౭

ఆ. వచ్చునంతఁ జూచి ♦పావని యా తేరుఁ, గరయుగంబుచేతఁ ♦ గడగిపట్టి
నురిమివేయఁజూచి ♦ సురథుఁడు వేరొక్క, యరదమెక్కి రాగ ♦ నడఁచె దాని.

వ॥ ఇట్లంజనీసుతుండు తురంగ ధ్వజ పతాక సారథులతో నేకోత్తర శతశతాంగంబుల
రూపఱంజేయఁజూచి సురథుండు విస్మయ క్రోధంబులు మనంబునం బొదలఁ
బ్రభంజన నందను నీక్షించి యిట్లనియె. ౨౦౯

చ. హరికులవర్య యీ విధి మ♦హత్తర కృత్యము సేయు నేటి యొ
క్కరుఁ డిల లేఁడు ధన్యుఁడవుఁ ♦ గాని మదీయ శరాసనంబునన్
శరమునుఁ గూర్చునంతకును ♦ సైపు మొక క్షణమాత్రి మాత్రత
త్పరవరరామచంద్రపద♦పంకజ షట్పదుఁ గాఁగఁజేతు నిన్. ౨౧౦

తే॥ ఇట్లనుచు వింటనారి బి♦గించి కట్టి, బిట్టు పాశుపతాస్త్రంబు ♦ విడువ భూత
ప్రేత భేతాళ యోగినుల్♦వెడలి పెలుచ, భీతిఁగొల్పుచు బంధించె ♦ వాతసూతి.

తే॥ బద్ధుఁడైనట్టి పవనసం♦భవుని జూచి, జనము హాహారవంబులు ♦ సలుపుచుండ
నంతలో రామునిస్మరించి♦స్వాంతమందుఁ, ద్రెంచెఁగపిబంధములఁబటా♦పంచలుగను.

సీ॥ బంధవిముక్తుఁడై ♦ బవరంబు సేయఁగ, నరుదెంచు వీరుని ♦ నతుహంత్రు
వీక్షించి పరమాస్త్ర♦విదుఁడగు సురథుండు, వేనిచే వధ్యుఁడు వీఁడుగాఁడ
టంచు బ్రహ్మాస్త్రంబు ♦ ననుప నవ్వుచు నాతఁ,డా యస్త్రమును జేత♦నడఁచిపట్టి
విరుచుటఁ గని రేఁడు ♦ విస్మయంబును జెంది, దశరథరాముని ♦ దలచి మదిని

తే॥ వింట రామాస్త్రమును జేర్చి ♦ పేర్చి నీవు, గట్టిగా దీనిచేతను ♦ గట్టువడుదు
వడచి పడకు మటంచది♦విడుచునంతఁ, గూలె శ్రీరామ యంచు నా♦గాలికొడుకు.

వ॥ ఇట్లు వివశుండై పుడమిం బడి సురథుం గాంచి యిట్లనియె. ౨౧౪

మ॥ వసుధానాయక యేమి సేయుదును నా♦స్వామ్యస్త్రపాతంబునన్
వసుధన్ గూల్చితి వన్యశస్త్రములు న♦న్బాధించునే నీదుకై
వసమైతిన్ ననుఁగాంచుఁ బ్రొమ్ము రఘుభూ♦పాలుండు వే వచ్చియా
రసి యీ బంధములన్ గృపారసము మీ♦రన్ బుచ్చి కాపాడడే. ౨౧౫

—♦ పుష్కలు శత్రుఘ్నులు మూర్ఛనొందుట. ♦—

క॥ ఈ రీతి బద్ధుఁడగు స్వామీరింగని పుష్కలుండు ♦ మీరిన క్రుద్ధచే
ధారుణిపతి కెదురై చన, ఘోరశరము లెనిమిదింటఁ ♦ గూర్చి ధనువునన్. ౨౧౬

క॥ సురథుఁడు భరతాత్మజు పేరురము నగులఁ బరప వాని ♦ నోరిచి యాతం
డురు శరసాహస్రింబులుఁ, బరపి మనుజపతిని బడలు♦వడఁగాఁజేసెన్. ౨౧౭

క॥ సురథుని శరముల భారతి, భరతాత్మజు బాణములను ♦ వసుధాపతియున్
నుఱుమాడుచు నొక మూర్తముఁ, బురుడుగ వారేపు మిగిలి ♦ పోరి రిపువురున్.

తే॥ ఇరువురి పృషత్కముల జగం ♦ బించుకంత
సందులేకుండ నిండె నో ♦ సంయమీంద్ర
యిరువురి రణోద్యమముఁగాంచి ♦ యిందునందుఁ
గలుగు యోధాళి మోహానఁ ♦ గదలకుండె. ౨౧౯

వ॥ ఇట్లు వీరరోమహర్షణం బగు తుములాయోధనంబున సురథుండు మహోగ్రుండై.

ఆ॥ వాడి కల్గు ముల్కి ♦ వడి నొక్క యేయఁగ, వాడి కల్గు ముల్కిఁ ♦ బరపి దాని
నడఁపఁదలఁచునంత ♦ నదిరొమ్మునను గాడఁ, బుష్కలుండు గూలె♦మూర్ఛనొంది.

క॥ భారతివడుటకు మదిరు, డ్భారము వహియించి లవణ♦వైరి బిత్తాన్
తేరుపయి నెక్కి చని యా, జ్యారమణుని జేరి యిట్టు♦లనియె మునీంద్రా. ౨౨౨

శా॥ వీరాగ్రేసరుఁడౌ ప్రభంజనసుతున్ ♦ విశ్వంభరాధీశ నీ
వీ రీతిన్ గడుబద్ధుఁ జేసితివి మే♦లీ శూరుఁడౌ పుష్కలున్
బోర న్మూర్ఛ మునుంగఁ జేసితి బలే ♦ పోకార్చి తీ బంట్ల మ
జ్జారే గొప్పపనుల్ బొనర్చితివి మ♦త్సామర్థ్యముం జూడుమా. ౨౨౩

చ॥ కదనమునందు మద్భటులఁ ♦ గారియవెట్టితి వెందుఁ బోయెదో
కదలక యుండు మస్మదురు♦కాండములన్ సహియింపు మంచు బల్
పదరుచుఁ బల్కునట్టి రిపు♦భంజనుఁ గన్గొని రామచంద్ర స
త్పదవనజంబుల న్మదినిఁ ♦ దాల్చి యనెన్ సురథుండు గిన్కతోన్. ౨౨౪

క॥ రామానుజ చూచితివే, యీ మారుతి ముఖ్యవీరు ♦ లేమయిరో కటా
సామాన్యుఁడ ననుకొంటివో, యీ మాదిరి నిన్ను నిప్పు ♦ డనిఁబడఁజేతున్.

తే॥ శత్రుతాపన రాముని ♦ సంస్మరింపు
మాతఁ డరుదెంచి రక్షించు ♦ నట్లు సేయ
కున్న నా మోల బ్రతుకుట ♦ సున్నయనుచు
బాణ సాహస్రి మతనిపైఁ♦బరపె నృపుఁడు. ౨౨౮

సీ॥ శత్రుఘ్నుఁ డా శర♦సంఘాతపంజరం, బునఁ జిక్కువడియు నా ♦ భూమినాథు
బాణ జాలంబుల ♦ భస్మంబు సేయఁగ, వీతిహోత్రాస్త్రంబు ♦ విడువ సురథుఁ
డదిగాంచి వడి వారు♦ణాస్త్రంబుచే వహ్ని, శరమునఁ జల్లార్చి ♦ శరవితతులుఁ
గోటుల కొలదిగ♦గుప్ప సౌమిత్రియు, నిర్వైరపడి యోగి♦నీప్రదత్త

ఆ॥ మై సమస్తజనుల ♦ కతినిద్రఁ గలిగించు, మోహనాస్త్రమేయఁ♦బూనుటయును
గాంచి మానసమున ♦ ఖరదైత్య సంహారు, సంస్మరింపు చనిమె ♦ జనవిభుండు.

తే. అఖిల శస్త్రాస్త్రవేత్త వీ ♦ వగుదువైన, రామసంస్మరణమున ని♦రంతరంబు
మోహితునినన్ను నన్యంబు♦మోహితునిగఁ, జెలగిభయతాపవంతుని♦ జేయఁగలదె?

క॥ ఈరీతిఁ బల్కుచుండఁగ, ఘోరాస్త్రము రాగ దానిఁ♦గ్రూరశరమునన్
దారిన్ ఖండించిన రఘు, వీరుం డరుదందఁ జెడుచు ♦ విపుల న్బడియెన్. ౨౨౯

వ॥ శత్రుఘ్నుండు తన సమ్మోహనాస్త్రంబు విఫలం బగుటఁ గాంచి. ౨౩౦

మ॥ లవణాదిత్యవిరోధి నే శరము నే♦ల్గన్ గూల్చె మున్నేది దా
నవవిధ్వంసనకీర్తి నెల్లపుడు బూ♦న్గ జాలెఁ దేజంబుచేఁ
బవనాప్తున్ బురుడించు నేది బలిధూ♦పప్రక్రియ ల్గాంచు నె
ప్డు వసించున్ బొదిలోన నా శరము వే ♦ పూన్చెన్ శరాసంబునన్. ౨౩౧

వ॥ అది చూచి సురథుం డిట్లనియె. ౨౩౨

క॥ ఈ రోప మసత్పురుషులఁ, గారియఁ దాఁ బెట్టుఁగాని ♦ ఖరహరుభక్తున్
జేరి వెతల్ గలిగించునె, వీరవరా యైన శరము♦విడుమనుచుండన్. ౨౩౩

సీ॥ లవణారి వహ్నికీ♦లాతుల్యశరమును, విడువఁగ రిపు రొమ్ము ♦ బిట్టుగాడి
నందుచే దుఃఖార్తుఁ♦డై మహాబాధను, బొందుచు రథమందు ♦ మూర్ఛనొంది
పడి తత్క్షణమలేచి ♦ బాధ లెక్కింపక, యెదురేగి నృపునితో ♦ నిట్టులనియె
నెటకేగఁ గలవు నా♦యెదుటను బడి యిదె, యొకప్రహారంబు నీ♦వోర్చుకొనుము

తే॥ టంచుగాంగేయపుంఖస♦మన్వితంబు, హేతిమాలా పరీతమై ♦ యెసకమెసఁగు
బాణమిష్వధి సంధించి ♦ పరప మధ్యఁ, దునిమె నొకకోల సౌమిత్రి♦తున్కలుగను.

ఆ॥ అందుఁ జివరముల్కి ♦ యక్కునఁ గాడఁగ, రాఘవుండు గూలె♦రథమునందు
నఖిలసైన్యమప్డు ♦ హాహారవంబులఁ, జేయు చొక్కుమొగిని ♦ జెదరిపారె. ౨౩౪

క॥ దురమున రాముని భక్తుఁడు, సురథుఁడు జయమందె నతని ♦ సుతదశకముచే
నరితాపప్రముఖులు బడు, గురు యోధులు వాహనములఁ ♦ గూలిరి మూర్ఛన్.

—♦ సుగ్రీవుండు మూర్ఛనొందుట. ♦—

క॥ తన స్వామి మొదలుగాఁ గల, ఘనులందరు మూర్ఛవడుటఁ ♦ గటకము చెడుటన్
గని సుగ్రీవుఁడుఁ గ్రోధం, బున ననియెన్ సురథుఁజేరఁ ♦ బోయి మునీంద్రా. ౨౩౭

ఉ॥ రమ్ము నరేంద్ర యందఱి ని ♦ రంకుశవృత్తిని మూర్ఛఁబుచ్చియే
యిమ్ముల కేగఁగాఁ గల వ ♦ హీనపరాక్రమశాలివైన నా
కిమ్ము రణం బటంచును మ ♦ హీరుహ మొక్కటిఁదెచ్చి ప్రూన్కి బీ
రమ్ము తలిర్ప భూభుజు శి ♦ రమ్మునపయిన్ బడవైచెఁ గేరుచున్. ౨౩౮

చ॥ అతిబలశాలియైన వసు ♦ ధాధిపుఁ డట్ల మహీరుహప్రతా
డితుఁడయి లక్ష్యపెట్టక వ ♦ డిన్ విలునందునఁ దీక్ష్ణసాయక
ప్రతతులఁగూర్చి పెక్కుపరు ♦ వన్ గపినాథుఁడుఁ దప్ప దాటి ప
ర్వత నగదంతి వాజుల న ♦ పారముగాఁ బడఁగప్పె రాజుపై. ౨౩౯

తే॥ వీఁడు హనుమంతునకుఁదీసి ♦ పోఁడటంచు, రేఁడు రామాస్త్రమపుడుమం ♦ త్రించివిడువ
నందువునఁ గట్టఁబడిన మ ♦ హాగజంబు, మాడ్కిఁబడియుండె బద్ధుఁడై ♦ మర్కటుండు.

వ॥ ఇట్లు బద్ధుండై యితఁడు రామసేవకుం డని డెందంబునఁ దలంచి చేయునది లేక చేష్ట లుడిగియుండె నిట్లు సురథుండు జయలక్ష్మిం బరిగ్రహించి శత్రుఘ్నాది వీరుల నందఱిఁ దన రథంబుపై నుంచి పురంబుఁజేరి సభాస్థానంబున డించి బద్ధుం డగు హనుమంతుం గాంచి యిట్లనియె. ౨౪౧

తే॥ భక్తపరిపాలకుండుఁ గృ ♦ పాసముద్రుఁ, డైన రాముని స్మరియింపు ♦ మతఁడు వచ్చి
బంధములనూడ్చుఁ గాకున్నఁ ♦ బవనజ పది, వేల వత్సరముల కైన ♦ విడువ నిన్ను.

ఆ॥ ఇట్లు పల్కుచున్న ♦ నృపు పల్కు లాలించి, విభుశరాభిఘాత ♦ పీడితులయి
కదలకుండ నున్న ♦ కాకుత్థ్సులను గాంచి, భటులఁగాంచి ముక్తిఁ ♦ బడయ నెంచి.

శా॥ శ్రీరామున్ రఘువంశజాతు ననఘున్ ♦ సీతామనోనాయకున్
నీరేజాసన ముఖ్యదేవ వినుతున్ ♦ నీరేజపత్రేక్షణున్
స్ఫారానూనదయాసమేతుని ఘన ♦ శ్యాామున్ విభున్ సజ్జనా
ధారున్ బంధవిముక్తికై మనమునన్ ♦ ధ్యానించె మానీశ్వరా. ౨౪౪

శా॥ హా సీతాపతి హా కృపాజలనిధీ ♦ హా మర్త్యమర్త్యోత్తమా
హా సద్భక్తజనార్తిదాహక ఘన ♦ శ్యామా చలత్కుండలా

వాస ప్రోల్లసదాననాంబుజహారీ ♦ బద్ధుండనై భూమిరా
డ్వాసంబందునఁ జిక్కియుంటి నిపు డీ ♦ బంధంబులన్ బాపవే. ౨౪౫

ఆ॥ నీవు యాగకర్మ♦నిరతుండవై మహా, మునులవలన ధర్మ♦ములను నరయు
చుంటి వచట నిచట ♦ సుర్వీశపాశ వి,గాఢబంధములను ♦ గదలకుంటి. ౨౪౬

సీ॥ మకరంబుచే నల♦మట నొంది మొరవెట్టి, నట్టి గజేంద్రుని ♦ నరయలేదె
యపరాధ మొనరించి ♦ యతిభీతి శరణన్నఁ, గాకాసురుని మున్ను♦గావలేదె
యసురులచేత ము♦న్నలజడి వడినట్టి, మునిపుంగవుల దయఁ ♦ బ్రోవలేదె
యగచాట్లఁ బడునట్టి ♦ యంబరీషాదుల, నెందరినో పూర్వ♦మేలలేదె

తే॥ అట్టి నెనరుంచి యరుదెంచి ♦ యరయు మయ్య
నన్నుఁ గనకున్న లోకులు ♦ నవ్వరయ్య
లేచిరావయ్య దయ నీకు ♦ లేదటయ్య
యేలుకొనవయ్య యింక జా♦గేల నయ్య. ౨౪౭

క॥ రమ్మ రఘూద్వహ యాల, స్యమ్మిఁక వలదో నరామ♦రార్చితపాదా
రమ్మ భవత్సోదరసుతు, లుమ్మర మగు మూర్ఛ మునిఁగి ♦ యున్నారు సుమా.

క॥ ఈ రీతిని మొరవెట్టు స,మీరాత్మజుఁ బ్రోవనెంచి ♦ మిహిరకులభవుం
డా రామచంద్రుఁ డనుజులు, పారాశర్యాదులైన ♦ పరమర్షులతోఁ. ౨౪౯

వ॥ విమానారూఢుండై యాశుగతిం జనుదెంచినఁ దన స్వామి యగు రామచంద్రుం
జూచి కపీంద్రుండు నరేంద్రునితో నిట్లనియె. ౨౫౦

చ॥ వసుమతినాథ చూడు నను♦భక్తుని ముక్తునిఁ జేయ నెంచి తా
మసలక వచ్చినాఁ డడుగో ♦ మా రఘురాముఁడు దీక్షనుండియుం
బసఁ దగ మున్న నేకులను ♦ బంధవిముక్తులఁ జేసినాఁడు సూ
పస చెడియున్న నన్నుఁ బరి♦పాలన సేయఁగ రాక తక్కునే. ౨౫౧

క॥ అనుటయు సురథుఁడు శ్రీరా,ముని, గాంచి ప్రమోదవార్ధి♦మునిఁగి నమస్సుల్
వినయావనతతనుండై, యొనరింపుచు మేనఁ బుల్క♦లొదవఁగఁ నుండెన్. ౨౫౨

ఆ॥ బాహుయుగము సాచి ♦ వత్స యటంచును, దరికిఁ జేరఁదీసి ♦ దయ దలిర్పఁ
బరమపురుషుఁ డతని, ♦ బరిరంభణ మొనర్చె, మోదబాష్పసమితి ♦ ముంచె శిరము.

వ॥ మఱియు నిట్లనియె. ౨౫౪

క॥ ధన్యతనుండవు కపిమూ,ర్ధన్యుని హనుమంతు నమిత ♦ దర్పసమేతున్
జన్యమునఁ గట్టితివి సా,మాన్యుఁడవే చూడ నీవు ♦ మానవ నాథా. ౨౫౫

తే॥ అనుచు నినవంశపావనుం ♦ డాంజనేయు, బంధమోచితునిగఁజేసి ♦ భటులఁ జూపు
చేతనే జీవితులగను ♦ జేసె నంత, లేచి వారెల్లరును రాముఁ ♦ జూచిరపుడు.

వ॥ శత్రుఘ్న ప్రముఖు లందఱుఁ బరమాశ్చర్య మగ్నులై భరతలక్ష్మణసహి
తుండును గరుణా సముద్రుండును నగు రామభద్రునకు సాష్టాంగదండప్రణా
మంబు లాచరించి నిలుచుండ శ్రీరాముం డిట్లనియె. ౨౫౭

చ॥ పవనజ నీకు క్షేమమె ది♦వాకర పుత్రి శుభంబె పుష్కలా
నవసితి వెంతయో యిపు డ♦నామయమే కుశలంబె తమ్ముఁడా
యవనిపులార భావుకమె ♦ యందరకుం దగ నంచు జానకీ
ధవుఁ డన నీదయర్ గుశల♦తర్ గొనినా మని పల్కి రందఱున్. ౨౫౮

వ॥ అంత రామచంద్రుం గాంచి సురథుం డిట్లనియె. ౨౫౯

పంచచా॥ తురంగమంబుతో ధనంబు♦తో మదీయరాజ్య మా
దరంబుమీరఁ గొంచు నన్ను ♦ ధన్యుఁ జేయుమయ్య నా
శరీర మీ సుతాళి నీ వ♦శంబ నేను నీదు కిం
కరుండ నీదుసేవఁ జేయు ♦ కాంక్ష నింతఁ జేసితిన్. ౨౬౦

క॥ అపరాధ మొనర్చితి నన్, గృపఁ జూడుము రామచంద్ర ♦ కినియకు మొద నీ
నెపమున రప్పించితి నీ, లపనాబ్జముఁ గంటి నేఁ డి♦ల నగ్దడు మంటిన్. ౨౬౧

చ॥ అనుటయు రాఘవుం డనె ధ♦రాధిపుతోడ బలే నృపా హయం
బును గని పట్టినాఁడ వది ♦ పోలఁగ క్షత్రియ ధర్మమేకదా
విను తమ స్వామితో నయిన ♦ వీరులుఁ బోరుట వింతగాదు నీ
యనుపమ శూరకృత్యమున ♦ కందఱు మెచ్చిరి నేను మెచ్చితిన్. ౨౬౨

ఆ॥ ఇట్లు పలుకుచున్న ♦ యినవంశతిలకుని, సురథభూవిభుండు ♦ సుతులతోడ
బహువిధార్ఘ్యణములఁ ♦ బరమహర్షునిఁజేయ,రాముఁడుండె మూఁడు♦రాత్రులచట.

వ॥ ఇట్లు భక్తాగ్రేసరుం డగు సురథునిచే నర్చనల వడసి యాతని నామంత్రణంబుఁజేసి
కామగమనం బగు విమానంబున మునివరులతో నాసీనుండై సాకేతంబునకుం
జనియె నిక్కడ. ౨౬౪

సీ॥ అందఱు విస్మయం ♦ బందుచు రామచం, ద్రుని కథలను జెప్పు ♦ కొనుచునుండు
నంతట సురథక్ష్మా♦మాధీశుఁ డెద లవ ♦, ణారితో నేగెద♦నంచు నెంచి
చంపకుఁ బురమున ♦ స్థాపించి రథగజ, హయ పదాతులతోడ ♦ నతని జేర
శత్రుఘ్నుఁడును సంత♦సం బంది భేరీ నినాదముల్ శంఖని♦నాదములును

తే॥ మొరయుచుండఁగయజ్ఞీయ♦హరినివిడచె,నదియు దేశంబులన్నియు ♦ నధిగమించి
యేగుచుండెను గాని యెం ♦ దెవ్వఁడైనఁ బట్టువాఁ డిల లేడయ్యె ♦ బాడబవర.

క॥ తురగంబటకేగునో యా, తురగము వెనువెంటనంటి ♦ తూర్యరవంబుల్
మొరయఁగ సైన్యముతో దా,శరథియు నృపవర్యులోడఁ ♦ జనియె మునీంద్రా. ౨౬౮

వ॥ అనుటయు.

నిరోష్ఠ్యకందము॥ జలధర నీకాశగళా, ఖలరాత్రిచరాసుహరణ ♦ కారుణ్యనిధీ
సలలిత శుద్ధచరిత్రా, జలచరరాట్కేతు దహన ♦ జక్షేశసఖా.

అంబురుహము॥ రాజితశైల నివేశ మహేశ కు♦రంగ హస్త జటాధరా
రాజవిరాజిత జూటకపాలధ♦రా సురార్చిత పాదస
ద్రాజఘనాంబుజ కాశపటీర మ♦రాళ సన్నిభదేహ గో
రాజతురంగ రతీశవిభంగ ధ♦రాధరేంద్ర శరాసనా. ౨౬౯

మాలిని॥ శమన మదవిభంగా ♦ శర్వ గంగోత్తమాంగా
శమితవృజినజాలా ♦ శైలజాప్రాణలోలా
యమర రిపువిఫాలా ♦ యార్తసంత్రాణశీలా
కమలనయనమిత్రా ♦ కంజజస్తోత్రపాత్రా. ౨౭౦

గద్యము

ఇది శ్రీమద్గోర్త్యన్వయ పవిత్ర లక్ష్మీనారాయణార్యౌరసపుత్ర శ్రీ చింతలపాటి
వంశ క్షీరపారావారరాకాసుధాకరాయమాణ సూర్యనారాయణార్య దత్త
పుత్ర శ్రీరామచంద్ర కరుణాకటాక్ష వీక్షాసమాసాదితానవద్యోభయ
కవిత్వ విద్యావధాన రామమూర్తిశాస్త్రి కవ్యభిధానపరిణీతంబైన
రామాశ్వమేధంబునందు
షష్ఠాశ్వాసము.



శ్రీ

గణాధిపతయే నమః

శ్రీరామభద్రాయ కరుణాసముద్రాయ నమః

రామాశ్వమేధము

సప్తమాశ్వాసము



కరకరుణాకర ద
ర్వీకరకంకణ యరాతి భీషణ శివ నా
కాకరపూజితచరణా
పాకరిపుస్తుత్య నంది వాడపురీశా. ౧

వ॥ అవధరింపు మనంతరకథాశ్రవణాభిలాషి యగు వాత్స్యాయనతాపసాఖండ లుండు గుండలీంద్రుం గాంచి యిట్లనియె. ౨

— లవుండు హయంబును బంధించుట —

ఆ॥ ఇట్లు పోవుచుండ నిల నెవ్వఁడై నను, వాజిఁబట్టెనట్టి వాఁడు గలఁడె
యేమి జరిగెఁ బన్న గేశ్వర సర్వంబుఁ, దేటవడగ నాకుఁ దెల్పుమయ్య. 3

వ॥ అనిన శేషుం డిట్లనియె. ౪

ఉ॥ వీఁకఁ దురంగమంబు పృథివీతల మెల్లఁ జరించిపోయి మం
దాకినిఁ జేరి తత్సవిధ ధారుణిఁ గ్రుమ్మరుచుఁ యథేచ్ఛ వా
ల్మీకి తపోవనంబునకు లీలమెయిఁ జన మౌనిబాలకా
నీకము వద్దు వద్దనుచు నిల్పినఁ బట్టెద నంచు నుగ్రుఁడై. ౫

వ॥ ఇట్లు కుశేంధనాహరణార్థం బరుదెంచిన జానకీతనయుం డగు లవుండు కుంకుమాగరుకస్తూరిదివ్యగంధవాసితంబును, సువర్ణపత్రశోభితంబును నగు యజ్ఞాశ్వంబు దైవయోగంబున మన యాశ్రమంబునకుం జనుదెంచె రండు రండు భయంబు వీడి కనుం డనుచు స్కంధంబున ధనుర్బాణంబులు గ్రాల జయంతుండు వోలె దుర్జయుండై మునిబాలురతోఁ జని తన వామహస్తంబున మెడవట్టి ఫాలపట్టలిఖితవర్ణంబుల నిట్లు చదివె. ౬

సీ॥ ఒకఁడైన నన్యబాధకుఁ డన్యవిత్తలం, పటుఁడు లేఁడో యట్టి పావనంబు
భువనవిశ్రుతమునై పొల్పొందు రవివంశ, మునఁ బుట్టి తద్వంశమునకుఁ గేతు
వగుచు నమత్స కలామరాసుర శిరో,రత్న ప్రభా విస్ఫురత్పదుండు
ధన్వి బలిష్ఠుఁడౌ దశరథేశ్వరునకుఁ, దనయుండు రిపువీరదర్పహరుఁడు
తే॥ కోసలేశ్వర పుత్రికాకుక్షిరత్న, మఖిల వీరశిరోమణి యైన రాముఁ
డార్య శిక్షితుఁడై బ్రహ్మహత్య నడఁప, నశ్వమేధంబు సేయుచు నంపె హయము.
ఆ॥ వీని వెంటవచ్చు వీరుఁడు శత్రుఘ్నుఁ, డనెడివాఁడు నాకు ననుఁగుఁదమ్ముఁ
డతిబలుం డితండ మితబలు లవణుని, గాలుఁ జేర్చినట్టి కడిఁదిజోదు. ౮
ఉ॥ ఈతఁ డమేయసైనికమహీశపరీతుఁ డసాధ్యుఁ డేరికిన్
క్ష్మాతలమందు మేము బలమానయశః పరిపూర్ణ పౌరుషా
న్వీతులమంచుఁ జెప్పికొను వీరులు పట్టుఁడు రత్నమాలికో
పేతము గామగం బనిల వేగయుతంబగు వీని నుద్ధతిన్. ౯
ఆ॥ పట్టినట్టివారి బలువాడితూపుల, బవరమందుఁ జిక్కు వరపు నాదు
పిన్నతమ్ముఁ డపుడ విడిపించుకొను నవ, లీల జనులు భీతిఁ దూలుచుండ.
వ॥ మఱియును. ౧౦
క॥ క్షత్రియ కన్యకుఁ బుట్టిన, క్షత్రియు లకలంకవంశసంభవులే యీ
సత్రిహయంబును బట్టఁగఁ, బాత్రులు వసుధాధిపతులు పరికింపుఁ డెదరె. ౧౨
క॥ విపరీతదేహు లగు భూ, మిపు లెల్లరు రఘుకులాబ్ధిమృగలాంఛను స
త్కృపఁ గోరి రాజ్య మొసఁగుచు, లపనము లానఁగ నమస్కృతులను జేయుఁడొగిరే.
వ॥ ఇట్లు చదివి.
క॥ మిత్రకుల శ్రేష్ఠుండు న, మిత్రధనుర్ధరుఁడు లవుఁ డమేయక్రోధా
పాత్రుండై యనియె మునీ, ట్పుత్రులతో రుట్చలద్వచఃకలితుండై. ౧౩
సీ॥ వింటిరే క్షత్రియవృత్తంబు, వారల, ధృష్టత్వమును వ్రాతతీరు మీరు
తనప్రతాపము వ్రాసికొనెన ప్రముఖపత్ర,మందు రాముఁడనంగ నహహ యెవఁడు
శత్రుఘ్నుఁడన నెంత స్వల్పబలు ల్వీరిఁ,బురుగు లటంచు నా బుద్ధిఁ దలఁతు
నద్వంశమందున జన్మించినారంట, జన్మింపమో మేము సత్కులమున
తే॥ వీరి తల్లియ కాఁబోలు వీరమాత, అరణి వహ్నిఁ నిబోలెఁ గుశాఖ్యమణిని
గనిన సీతామహాదేవి కాదొ చూడ, నిపుడ నా క్షత్రియత్వంబు నెరుగఁజేతు.
క॥ లవణారి క్షత్రియాన్వయ, భవుఁడే కాఁగలఁడు నేను బంధించిన యీ
సవనార్హం బగు హయమును, బవరాన గ్రహించెనేని పల్కు లిఁకేలా. ౧౫

తే॥ పట్ట లేకున్న క్షత్రియత్వంబు విడచి, కుశపదార్చకుఁ డగుఁగాక క్రూర మచ్ఛ
రాహతుల నేఁడుఁగడు సుప్తుఁ డగునుగాక, అన్యజన ముర్వికి విభూషయగునుగాక.

క॥ ఈ రీతిగఁ బల్కుచు లవుఁ, డా రాజులఁ బరిగణింప కాగ్రహయుతుఁడై
ఘోరాస్త్రంబులఁ దాలిచి, ధీరుండై పట్టె హయము ధీరవరేణ్యా. ౧౯

వ॥ అప్పుడు లవుం జూచి మునిసుతు లిట్లనిరి. ౨౦

మ॥ మదిలో నెవ్వనిగాఁ దలంచితివొ రామక్ష్మాపతిన్ భూమిలో
నెదిరింపం గల మానవుండు గలఁడే యెంతైన బాహాబలా
స్పదుఁ డా వీరుని వీతిఁబట్టఁగను జంభద్వేషికిన్ శక్యమే
మదిలోఁ జేరిచి మా హితోక్తులను నీ మావున్ విసర్జింపుమా. ౨౧

వ॥ ఇట్లు పలుకు మునిబాలకుల పలుకులు పెడచెవి నిడి లవుం డిట్లనియె. ౨౨

ఉ॥ బాడబులార క్షత్రియుల బాహుబలం బెరుగంగ లేరు మా
రేఁడులు వీర్యశౌండులు ధరిత్రిని నెల్లెడఁ జూడ వింటిరే
పోడిగ బ్రాహ్మణోత్తములు భోజన శౌండులు గాన నందఱిన్
గూడుకపోయి తల్లు లొడఁగూర్చిన యన్నము మెక్కుచుండుఁడీ. ౨౩

క॥ అను లవు మాటలు విని యా, మునిపుత్రులు వేగ దూరమునకుం జని యా
తని బలవీర్యంబులు గ, న్గొనుచుండిరి యొక్కచోటఁ గూడి మునీంద్రా. ౨౪

వ॥ అంతట లవణాంతకుని కింకరు లరుదెంచి బద్ధం బగు హయంబుఁగాంచి లవునితో
నిట్లనిరి. ౨౫

తే॥ ఎవఁడు బంధించె మా హయ మెవ్వఁ డంత
కుని మహాగ్రహమునకుఁ దా గురియు నయ్యొ
శరవిపీడితతనుఁ డౌచు శ్రిమలఁ బడఁగఁ
దలఁచె నెవ్వఁడుఁ జెప్పుమా తడయ కిపుడు. ౨౬

వ॥ అనుటయు లవుం డిట్లనియె. ౨౭

ఉ॥ సైనికులార మీ సవనసప్తిని గట్టితి నే న్మదగ్రజుం
డైన కుశుండు వీతిని నహంకృతితోఁగొనఁ జూచు వానిఁ దా
మానఁడు శిక్షసేయ కను మానము లేదు కృతాంతుచేత నే
మాను కుశాంబువృష్టి కెద హర్షము నొందుచు మ్రొక్కిపోవఁడే. ౨౮

వ॥ ఇటులఁ బలుకుచున్న లవుని పలుకులు లెక్కసేయక.

క॥ బాలుం డీతం డీతని, యాలాపంబులఁ బనేమి యని తురగంబున్
హేలన్ గ్రహింపరాఁగా, వాలమ్మున లవుఁడు వారి బాహులఁ దునిమెన్.

క॥ అంతట నా సైనికు ల,త్యంతవ్యథ గుందు చెరిగి ♦ దశరథసుతుతో
నంతయుఁ జెప్పిరి యో లవ,ణాంతక లవుచేత నిట్టు ♦ లైతి మటంచున్. 30

—♦ సీత వనంబున నున్న మునికన్యకలఁ జూడఁ గోరుట ♦—

తే॥ కడు మనోహరమైన యీ ♦ కథను మాని, విని మనంబున సంశయా♦విష్టుఁడగుచు
దశశతాననుఁ డైన వృ♦దాకు నాథుఁ, బలికె జలముగ్గభీరసం♦భాషణముల. 32

చ॥ ఉరగకులేంద్ర! మున్ను రజ♦కోక్తుల రాఘవుఁ డొక్క సీతనే
కరుణ యొకింత లేక మదిఁ ♦ గాననభూమికిఁ బంపెఁ గాదె యా
ధరణిజ కెందుఁ గల్గెను సు♦తద్వయ మెట్టు ధనుర్ధరత్వవి
స్ఫురణ వహించె విద్య లెటుఁ ♦ బొందె నెవండు హరించె నీ హరిన్. 33

వ॥ ఇట్లు వచియించు వాత్స్యాయన మునివచనంబులుఁ గొనియాడి బుద్ధిమదగ్రి గణ్యుం డగు భుజంగనాయకుం డద్భుతం బగు రామచరిత్రం బిట్లని చెప్పం దొడంగె. 34

సీ॥ సానుజుం డయి యయో♦ధ్య వసించి రాముఁడు, సీతతో రాజ్యంబు♦ సేయుచుండెఁ
గొన్నిరోజుల కిన♦కులజుని వీర్యంబు, జనకజ తన గర్భ♦మున ధరించె
నెల లైదు సీతకు ♦ నిండె మహాపూరు, షుని ధరించిన శ్రీతి ♦ సొబగుఁ గాంచె
రాముఁడొకప్పుడు ♦ రామతోడ రహస్య,మునఁ గోర్కె నెరిగింపు ♦ మని వచించె

తే॥ సిగ్గుచేతను జానకి ♦ శిరము వంచి, హార్దమున విభుఁ డీటు వల్కె ♦ నని తలంచి
స్వాంతమునబొందితలయెత్తి♦స్వామిఁగాంచి,యిటులవాగమృతముఁబ్రవ♦హింపఁజేసె.

శా॥ స్వామీ నీదయచే భుజించితిని నే ♦ సర్వంబు నవ్వారిగా
క్షేమంబొప్ప భుజింపు చుంటి నిఁక నా ♦చి త్తంబునన్ గోరఁగాఁ
గామం బెద్దియు లేదు దేవనుతప♦త్కంజద్వయా! సద్గుణో
ద్దామా! నీ సతి నైన నాకిలఁ గోరం♦త ల్గలునే యెయ్యెడన్. 36

క॥ చేతోహర కృపచే నా, చేతస్థితదోహదంబుఁ ♦ జెప్పు మటంచున్
జేతఃకంజం బలరఁగ, నీ తీరునఁ బల్కితిరి వ♦చింతు నిజంబున్. 37

సీ॥ బహుకాలము గతించె ♦ వనిని లోపాముద్ర, మొదలైన స్త్రీజన♦ములను గాంచి
మఱల నింకొకసారి♦పరమ సాధ్వులఁ జూఁడఁ,జిత్త ముత్సుకతనుఁ♦జెందెఁబోయి
యఖిల సామ్రాజ్య సౌ♦ఖ్యంబుల మీతోడ, ననుభవింపఁగఁ గల్గినం♦దులకుఁ గృ
తఘ్నత కాకుండ ♦ ధనవస్త్ర మాల్య స,ద్రత్న భూషల సమ♦ర్పణముఁ జేసి

తే॥ వారి పదపద్మములకు స♦ద్భక్తి మ్రొక్కి, మనసు రంజింపఁజేసి దీ♦వెనలఁ బడసి
సెలవుఁ గొనివత్తు మీపద♦సేవఁ జేయ, నిదియ నా యీప్సితము సెల♦విమ్ము నాకు.

వ॥ ఇటుల నుడువు మనోహారిణి మనోహరవాక్యంబుల కలరి శ్రీరాముం డిట్లనియె.

తే॥ ప్రేయసీ ధన్యవైతివి♦ఋషిసతులను, బొద్దుపొడుపున జూడఁగాఁ♦బొమ్మ మేల్క-
డాని పుట్టంబులును బవ♦డాలు మణులు, నిమ్మ నాకడ కతివేగి♦రమ్ము రమ్మ.

క॥ అను రాముని వచనంబులు, విని సంతసమునను బొంగి ♦ పృథ్వీసుత ప్రొ
ద్దునఁబోయి మౌనిపత్నులఁ, గనెద ననుచు మదినిఁ గౌతు♦కంబున నుండెన్. ౪౧

క॥ అంతట నా నిశి సీతా, కాంతుని యనుమతిని భక్తిఁ ♦ గైకొని చారుల్
మంతనముల జనులను శ్రీ, కాంతుని యశము న్వినంగఁ♦గడునుత్సుకులై. ౪౨

తే॥ అరిగి యొక్క-ధనాఢ్యు గృ♦హంబుఁజేరి,
యొరులు గనకుండ నొకమూల ♦ నొదిగి యొదిగి
వెలుఁగుచుండెడి దీపాలఁ ♦ గలయఁజూచి
నుడులు వినఁ గోరుచుండిరి ♦ పుడమివేల్ప. ౪౩

వ॥ అందొక సాధ్వీలలామంబు పాలుఁ ద్రావు తన పసిబాలునిం దొడ నిడుకొని
యిట్లనియె. ౪౪

మ॥ తనయా యిప్పుడ త్రావుమా మధురమౌ ♦ స్తన్యంబులన్ స్వేచ్ఛగాఁ
జనుబాలీ్న వీక ద్రావ వెన్నిటికి వ♦త్సా నిక్క- మీ ప్రోలు శ్రీ
వనజాక్షుం డసితోత్పలాభతనువి♦భ్రాజుండు రాముండుఁ బా
లనముం జేయుచునుండె, లేదు జని ప్రో♦లన్ గల్గు మర్త్యాళికిన్. ౪౫

క॥ రాముని స్మరించువారలు, రాముకథల్ సెప్పువారు ♦ రాముని ధ్యానం
బేమరక చేయువారును, నీ మహి చనుఁబాలుఁ ద్రావ ♦ రెన్నటికి సుతా. ౪౬

తే॥ అనుచు వచియించు రామయ♦శోమృతంబుఁ,
జెవులతోఁద్రావి సంతోష♦చిత్తు లగుచుఁ
జెలఁగి రాముని సుగుణముల్ ♦ చెప్పికొనుచుఁ
జనిరి చారులు వేర్వేరు ♦ సౌధములకు. ౪౭

క॥ అందొక్కం డొక ధనికుని, సుందరగృహమునకుఁ బరులు ♦ చూడకయుండన్
బొందుగఁ జని యందు దశ,స్యందన సుతు కీర్తి వినుట♦కై కూర్చుండెన్.

వ॥ ఇట్లుండ నంత. ౪౮

మ॥ ప్రణయం బొప్ప హృదీశదత్త మగు క♦ప్రంపున్ విడెం బంది చ
ర్వణమున్ జేయుచు సంచలన్నయనయై ♦ పర్యంక మందుండు సా
రిణరాకే్క-తన సుందరాంగు విభున♦ప్రేమంబునన్ హస్తకం
కణముల్ మ్రోయఁగ మ్రొక్కి- నమ్ర ♦ యగుచున్ గంజాస్య తా నిట్లనెన్. ౪౯

సీ॥ అత్యంత సుందర ♦ మతిమృదువౌ నీదు, గాత్రము నీ నేత్ర♦కమలములును
నతివిస్తృతంబు మో♦హన మైన నీదువ, క్షంబును నాజాను♦లంబు లగుచు
నంగదంబులతోడ ♦ నలరారు నీ బాహు,వులఁగన, నానేత్ర♦ములకు నిష్ఠ
ప్రాణేశ నాపుణ్య♦వశమున సాక్షాత్క,రించిన రాఘవు ♦ రీతినుంటి
తే॥ వహహ ధన్యాత్మురాల నే♦నైతి ననుచుఁ,బలుకు కాంతామనోహర♦వచనములకు
నలరి మన్మథసుందరుఁ♦డైనప్రియుఁడు, వలికెన్నృత్యంబుఁగనుగొనల్ ♦సలుపుచుండ.

తే॥ తరుణి నీకిట్లు పలుకుట ♦ తగును సాధ్వి,వగుటచే సాధ్వులకుఁ దమ ♦ మగఁడ యెప్పుఁ
డైన శ్రీరామమూర్తిగాఁ ♦ గానిపించుఁ,గాని నేనేడ రామభూ♦కాంతుఁడేడ. ౫౨

సీ॥ మందభాగ్యుండేడ ♦ మహనీయుఁడును మహా,భాగ్యాన్వితుఁడు భగ♦వంతుఁ డేడ
కృమివిధంబున తుచ్ఛ♦తముఁడనౌ నేనేడ, యజముఖసురపూజ్యుఁ ♦ డతఁ డేడ
శలభప్రతీకాశ♦చపలుఁడ నేనేడ, ఖమణియౌ పద్మినీ♦రమణుఁ డేడఁ
శశమేడ గజకుంభ♦సంస్ఫోటనక్రియా, దక్షమైనట్టి హ♦ర్యక్షమేడ
తే॥ కలుషమైనట్టి రథ్యోద♦కం బదేడ, పావనంబైన గంగాస♦వంతి యేడ
అణువు గురిగింజ యేడ హే♦మాద్రియేడ, పడఁతి నే నేడ యా రామ♦భద్రుఁడేడ.

క॥ తన పదరజమున మున్నని, బెనురాతిని క్షణములోన ♦ విధికే మోహం
బును గల్గఁ జేయు సుందరి,గను జేసిన హరికి సాటి ♦ గలరే భువిలోన్. ౫౪

ఆ॥ భక్తినిటులఁబల్కు ♦ పతిఁగని నర్తిత, భ్రూయుగంబుతోడఁ ♦ బూవుఁబోఁడి
జాతకామ యగుచు ♦ సంతతప్రేమచేఁ, గౌఁగిలించుకొనియె ♦ గాఢముగను. ౫౫

వ॥ అంత. ౫౬

క॥ ఈ నుడుల న్విని చారుఁడు, మానసమునఁ బొంగి వేరు ♦ మాడువు నేఁగెన్
బూని యొక చరుఁడు సీతా,జాని యశము వినఁగ నొక్క ♦ సౌధముఁజేరెన్. ౫౭

ఉ॥ అం దొక సుందరాంగి కుసు♦మాంచిత శయ్యఁ బటీరయుక్తహా
చందన ముంచి యుంచఁదగు ♦ సర్వముఁ జేర్చుచు నాథుఁ గాంచి యా
నందముతోడఁ బల్కె విను ♦ నాయక పూవులపాన్పిదే యిదే
చందన మీ విడెంబు ఘన♦సారము నీ కయి నేకరించితిన్. ౫౮

క॥ ఇవి రామకృపాలబ్ధము, లివి యుష్మత్తుల్య జనుల♦కే యహరహంబుల్
భువి రామపరాఙ్ముఖులకు, నివి దొరకవు నాథ యనుభ♦వింపుము స్వేచ్ఛన్. ౫౯

ఆ॥ మత్సమాన యైన ♦ మత్తేభగామిని, చల్లనైన సర్చ ♦ చందనంబు
బుష్పరచితశయ్య♦భూషలన్నియు రఘూ,ద్వహుని సత్కృపాభ♦వములు సుమ్ము.

క॥ శ్రీరాముని భజియింపని, క్రూరులు కూటికిని గుడ్డ♦కుం గఱవగుచున్
బోరాపొట్టల నింపఁగ, లారా? వే పోయికొన♦లన్ దిరుగఁగనీ. ౬౧

ఆ॥ ఇంతి యిటులు పల్క ♦ నెంతయు ముదమంది, యాతఁడనియె నో ప్రి♦యా! త్వదుక్త
మంతయును నిజంబ♦ యఖిలసిరుల్ రఘూ,ద్వహుని సత్కృపాభ♦వములు నిజము.

వ॥ ఇట్లు పల్కుచుండు రామచంద్రియశఃప్రచారవచనంబులు విని చారుఁ డన్య
గృహంబునకుఁ జనియె నప్పుడ యింకొకఁ డన్యగృహద్వారంబున వేచియుండు
నంత. ౬౩

క॥ పతితో నొక బింబాధరి, కుతుకంబున శయ్యయందుఁ ♦ గూర్చొని సీతా
పతి చరితంబు విపంచీ, శ్రుతిచేఁ బాడుచు వచించె ♦ సొంపుగఁ బతితోన్. ౬౪

తే॥ ప్రాణనాయక వింటివే♦ ప్రజలఁ దనదు, ప్రాణములువోలెఁ బ్రేమఁగా♦ పాడుచున్న
వాఁడు రాఘవుఁ డాతని ♦ భవ్యదర్శ,నంబునను మనజనియు ధ♦న్యత్వమొందె. ౬౫

వ॥ మన యయోధ్యాధీశ్వరుండగు శ్రీరాముని చరిత్రంబుఁ గొంత చెప్పెద వినుము.

సీ॥ అన్యులకు నసాధ్య♦మైన సముద్రంబుఁ, గట్టినాడు స్వయంబు ♦ మెట్టినాఁడు
జంకక కపులతో ♦ లంకలోపలఁ గాలుఁ,బెట్టినాఁడసురులఁ ♦ గొట్టినాఁడు
కంటక రహిత లం♦కను విభీషణుని దాఁ,బెట్టినాఁ డవని జఁ♦బట్టినాఁడు
నిఖిల కష్టంబుల ♦ నెట్టినాఁ డభిషేక, పట్టంబు నుదుటను ♦ గట్టినాఁడు
తే॥ పాపములఁ ద్రుంపగాఁ జల♦పట్టినాఁడు, భక్తులను బ్రోవఁగా దీక్ష♦వట్టినాఁడు
దుష్టులవలనభయముఁబోఁ♦గొట్టినాఁడు,పురజనులపుణ్యమితఁడుగాఁ♦బుట్టినాఁడు.

క॥ ఈ రీతిగఁ బలికెడి తన, నారీ వాక్యముల కలరి♦ నాథుం డనియెన్
ఘోరాసురదమనుం డగు, శ్రీరాముని మనుజుఁడంచుఁ ♦ జింతించెదవే. ౬౮

తే॥ రావణాదులచేతను ♦ రాపుఁజెంది, వేవిధంబులఁ దను మొఱ♦వెట్టినట్టి
యాదితేయుల కష్టము ♦ లడఁప శార్ఙ్గ,పాణి వింటివె కోదండ♦పాణియయ్యె.

ఆ॥ జలధిబంధనంబుఁ ♦ గడు దుష్టరావణ, హరణ మనఁగ నెంత ♦ యతని చర్య
లమితములు నమాయి♦కము లచింత్యంబు ల,మానుషములు నమ్ము♦మచ్చెకంటి.

తే॥ సకల మృగఖగపశుపంచ♦జనులతోడఁ, దరులతాగుల్మతృణకుల♦గిరులతోడ
నొక్కఁడేయీప్రపంచంబు♦నొక్కత్రుటిని, ద్రుంపగాఁజాలుమఱలఁబు♦ట్టింపజాలు.

క॥ లీలామానుష విగ్రహుఁ, డీ లోకంబులను మూఁడు♦ నేలఁగలాడో
లోలాక్షి దుష్ట శిక్షణ, కై లీల జనించినట్టి ♦ హరిగఁ దెలియుమా. ౭౨

తే॥ ధాతృముఖ్యామరులకుదు♦ర్దర్శమైన,రామచంద్రునిముఖతామ♦రసముఁ గంటి
మతని చరితంబుఁ జెవుల కా♦నందముగను,వింటిమహాయిఁకధన్యతన్ ♦గంటిమబల.

క॥ అను వాక్యంబులు చారుఁడు, విని సంతసమంది యన్య♦ వేశ్మంబునకున్
జనియె మఱొక్కఁడు వేఱొక గృహ, మునకుంజని ద్వారభాగ♦మునఁగూర్చుండెన్.

క॥ అందున నొక మేచకకచ, క్రిందొనరింపంగ హ స్త♦కంకణములు నే
ర్పుందనమున జూదం బా,నందంబున నాడు చనియె♦నాథునితోడన్. ౭౫

శా॥ స్వామీ నేగెలుపొంది తంతయును నా ♦ స్వాధీనమే నీకు లే
దే మాత్రిం బిఁక నేమిచేసెదవు నీ ♦ హృద్వీథి యోచింపుమం
చా మీనాంబక కౌఁగిలించుకొనఁగా ♦ నాతండుఁ డెందంబునన్
రామున్ జేరిచి యాడువాఁడ గెలు పె ♦ ట్రాదో యటం చిట్లనెన్. ౭౬

ఆ॥ చారుగాత్రి నేను ♦ జయమొందితంచు నన్, బరిహాసింపుచుంటి♦వా రఘూద్వ
హుని స్మరింప మున్ను ♦ కనను పరాభవం,బిపుడుఁ దలఁచినన్ జ♦యింతుఁజుమ్మి.

తే॥ సవనభుక్కులు మును రాము ♦ సంస్మరించి, మించి యసురుల నెట్లు జ♦యించినారొ
యట్లనేఁజేసెదనటంచు♦నాడి మఱల, గెలుపుఁ దా బొంది ముదమునఁ♦బలికె నిట్లు.

క॥ పలికినదే నిజమాయెను, కలికీ నిను గెలిచినాఁడఁ ♦ గద చిత్తములో
పల రాముని స్మరియించినఁ, గలుగునె రిపువలనిభయము ♦ కలలోనైనన్. ౭౯

తే॥ ఎలమివారిర్వురును ప్రేమ♦నిట్లు చెప్పి, కొంచునుత్సాహమునఁగౌగి♦లించుకొనుచు
నుండుటల్ గని చరుఁడు వే♦రుదవసితముఁ,జేరె రాముని సుగుణముల్ ♦ చెప్పుకొనుచు.

వ॥ ఇట్లయిదుగురు చారులు పరస్పరంబు రామభద్రుని సుగుణంబులఁ బ్రశంసింపుచు
వారి స్వగృహంబులకుఁ జనుచుండి రాజవచారుండును. ౮౧

—♦ రజకుఁడు సీతను దురుక్తులు పలుకుట ♦—

క॥ చాకలి గృహములఁ గన్గొని, శ్రీకరుఁడగు రాము నెట్లు ♦ చెపుదురో యనుచున్
వేకువఁజని తా నందొక, చాకలివా నింటిగోడ ♦ చాటున నుండెన్. ౮౨

వ॥ అంత నా యింటి చాకి పరు నింట వసించి వచ్చిన భార్యం గని మహాక్రోధంబునఁ
గనులెఱ్ఱఁజేయుచు నిట్లనియె. ౮౩

ఉ॥ ఎక్కడ కేగినావె నిను ♦ నెవ్వఁడు రమ్మనె వాని యింటనే
టక్కుచు నుండ లేక కుల♦టా యిపు డిక్కడ కేల వచ్చితే
పక్కనఁ బొమ్మటంచు సిగఁ♦బట్టుక యీడ్చుచుఁ జెప్పఁగాలితో
మక్కెలు నూడఁ దన్నెఁ బలు♦మారు మొఱో యని యేడ్చుచుండగన్. ౮౪

వ॥ అంతట నిల్వక మోకాలునన్ బొడుచుచు వాకిటి కీడ్చుకొని వచ్చి యిట్లనియె.

క॥ ఎచ్చట నుంటివో యీదిన, మచ్చటికే నడువు మింత ♦ యాగడమటవే
వచ్చిన నీ యబ్బ యిసీ, రచ్చనిలుము గడపదాటి ♦ రానిచ్చెదనే. ౮౬

వ॥ ఇట్లు పలుకుచున్న కొడుకుం గాంచి తల్లి యిట్లనియె. ౮౭

ఆ॥ కొడుక దీనిమీఁద ♦ గోపమేలర యింత, పుట్టినింటి కేఁగ ♦ బోలు కూడె
కూడె కాపురంబుఁ ♦ గూలఁదోసుకొనాక, యెగిరిపడక దీని ♦ నేలుకొనుము.

వ॥ అంతఁ గొడుకిట్లనియె. ౯౦

క॥ తీరుపు దిద్దఁగ నిటకున్, జేరితివో ముండమోపి ♦ సీరాముఁడనే
కూరిరుని గృహమందుండిన, నారిని దగుసని నికేత♦నముఁ జేర్చుకొనన్. ౯౧

వ॥ అనినఁ దల్లి యిట్లనియె. ౯౨

ఆ॥ ముండకొడుక నోరు ♦ మూయుము నోటికి, వచ్చినటుల నిటుల ♦ వాగఁబోకు
మైనఁ గానికార్య ♦ మది యేమిచేసెరా, నిరపరాధఁ దగునె ♦ నిగ్రహింప. ౯౩

వ॥ అనుచుఁ బల్కు తల్లి నుడుల కత్యంత రుషావేశంబునఁ గొడుకిట్లనియె. ౯౪

ఉ॥ ఈ సరణి న్వచించితివ ♦ యింకను దౌడలు వాయఁగొట్టెదే
నోసి దశాననుండు చెఱ♦నుంచిన సీతను రాఘవుండుఁ దాఁ
దీసుక వచ్చి యేలె నని ♦ తీరుఁదొలంగుచు నిప్పు డే నటుల్
చేసెడివాఁడఁగాను మఱి♦చెప్పకుమా యిటువంటి మాటలన్. ౯౫

ఆ॥ ఇట్లు వల్కుచున్న ♦ హీను నుడుల్ విని, చారుఁ డాగ్రహమునఁ♦ జంపఁబోయి
మఱల రాము నాజ్ఞ♦ మదిలోఁ దలంచుచు, మఱలెఁ గ్రోధ ముడిగి♦మానివర్య.

వ॥ అప్పుడు ములుకులుం బోని చాకలి నుడుల కులికి క్రోధరోషంబులు మనంబునఁ బెనంగొన నిట్టూర్పులు వుచ్చుచుం జని తక్కిన చారులం గలసినంత వారు వినిన లోకపూజితం బగు రామచరితంబుఁ జెప్పఁ దానును రజకోక్తుల వినిపించె నంత వారార్గురు రేపటి యుదయంబున రామదర్శనంబునకుఁ బోయెదముగాని యీ దురుక్తుల మాత్రముఁ జెప్పవలదని నిశ్చయించుకొని వారి వారి గృహంబులకుం బోయి నిద్రించి రంత. ౯౬

చారుఁడు రామునితో రజకోక్తులఁ జెప్పుట.

క॥ రాముఁడు ప్రాతః కృత్యము, నేమమునను జేసి విధిగ ♦ నిగమవిధులు గో
త్రామరులకు ధేనువులును, హేమముల నొసంగి సభకు ♦ హితమతి నరిగెన్.

తే॥ ప్రజలఁ బుత్రులవలెఁ బరి♦పాలనంబు, సలుపు శ్రీరామునకు నమ♦స్కారములను
జేయు తలఁపున ఫలములఁ ♦ జేతఁ గొనుచు, సభకు వచ్చిరి భక్తిచే♦సకల జనులు.

సీ॥ ఒకవంక లక్ష్మణుం♦ డకలంక భక్తిచే, శ్వేతాతపత్రంబుఁ♦జేతఁ బట్టె
నొక చక్కి భరతుఁ డిం♦కొక చక్కి శత్రుఘ్నుఁడమలములౌ చామ♦రములవీవ
నొక వైపునను దాప♦సోత్తము లగు వశిష్టాది మును ల్గొని♦యాడుచుండ
నొక కేల్వ భూపాల♦నోద్యోగ సరణుల, సకల మంత్రులు చేరి♦సంప్రదింప

తే॥ నొక్కకడఁ గీర్తిమాగధు♦లొగినుతింపఁ,నొక్కయెడరాజులెడగని♦మ్రొక్కుచుండ
నిండు కొలువున్న జానకీ♦నేత కడకు, నరుగుదెంచి రలంకృతు♦లగుచుఁ జరులు.

క॥ వచ్చిన చారులఁ గన్గొని, చెచ్చెర నేకాంతగృహముఁ ♦ జేరి నృపతి మీ
రచ్చుగ నిశి వినినది పోర, పొచ్చెము లేకుండఁ దెలియఁ♦బుచ్చుడు నాతోన్. ౧౦౨

తే॥ నాదుభార్యను దమ్ముల ♦ నాదు మంత్రి, వర్గమును నన్నుఁజాటున ♦ బంధువులను
జనులు గృహముల నేమను♦కొనుచు నున్న, వారలో నిజమును జెప్ప♦వలయుఁజుండు.

వ॥ అనిన విని చారులు రామచంద్రుంగాంచి మేఘగంభీరవచనంబుల నిట్లనిరి. ౧౦౩

సుగంధి॥ దేవ నీ యశంబు నీ క్షి♦తిన్ జనావళిన్ గడుం
బావనంబు సేయుచుండెఁ ♦ బౌరు లింట నింట నిన్
భావమందుఁజేర్చి కీర్తిఁ ♦ బాడుచున్న వారు లో
కావనప్రవీణ వింటె ♦ మంతటన్ యశంబునే. ౧౦౪

మ॥ ఇనవంశంబు నలంకరించుటకు నై ♦ యీ భూమి జన్మించితో
మును రాజుల్నగరాదు లాత్తబలు లీ ♦ భూమి న్గలా రెందరో
ఘనవాహార్చిత వారు నీదు యశమున్ ♦ గాంచంగ లేరైరి యీ
జనలోకంబు కృతార్థత న్గనె నహో ♦ జ్మానేత నీ వాటచేన్. ౧౦౫

క॥ ఏనా డకాలమరణం, బే నా డామయభయంబు ♦ నెరుఁగక జను లే
భూనాయకు లేలిరి యిల, నీ నా డవి లేకయుండె ♦ నీ విశ్వమునన్. ౧౦౬

క॥ నారద పారద శారద, నీరద గంగాబ్జహార ♦ నీకాశయశం
బో రజనీ చరమద సం, హార ప్రకాశింపఁజేసె ♦ నవనీతలమున్. ౧౦౭

తే॥ స్వామి యంతట నీ కీర్తి ♦ సర్వజనులఁ, బావనులఁ జేయఁగాఁ గని ♦ పద్మభవుఁడు
సిగ్గుపడుచుండు మాకు నీ♦ శ్రీముఖంబు, నెంత ధన్యులమో చూడ♦ నెప్డుగలిగె.

వ॥ ఇట్లయిదుగురు చారుల నుడువుల విని విలక్షణముఖుం డగు నారవచరునిం గని
శ్రీరాముం డిట్లనియె. ౧౦౯

ఆ॥ నీచజనులవలన ♦ నీవు విన్నది నాకుఁ, జెప్పు మిపుడ నిజముఁ ♦ జెప్పవేని
దుష్కృతౌఘములను ♦ దొరితొరిఁ జేసిన, వాఁడ వగుదు విన్ని ♦ పల్కులేల.

వ॥ ఇట్లు పరిపరి విధంబులఁ బొరింబొరిఁ జెప్పుమనినఁ జారుం డా తుచ్ఛోక్తులఁ జెప్ప నొల్లక వెలవెలం బోవుచుండుటం గాంచి రాఘవుం డిట్లనియె, నో చారుండ మారు వల్కక నీ రీతి ఖిన్నుండవై యుంటి వేల సత్యంబుతోడు నిజంబుఁ దెల్పు మన నతం డిట్లనియె. ౧౧౦

ఆ॥ కారుజనులు వల్కు ♦ కారు కూతలు నీకుఁ, జెప్పదగనివైనఁ ♦ జెప్ప వలసి
వచ్చె రామచంద్ర ♦ పలికెద నే నంచు, చారుఁడనియె మది వి♦చార మొదవ.

క॥ రావణహననము మొదలగు, తావకయశ మన్యయాతు♦ధానాలయమే
తావలముగ నున్న నహో, నీ వనితా యశము వొగడ ♦ నేర్చునె యజుఁడున్.

తే॥ చాకి యొక్కఁడు వీఁటనా♦సాయ మన్య, గృహమునందుండివచ్చిన♦గృహిణిఁగాంచి
యేమనుచువచ్చినావెనా♦యింటికిపుడు, చెడుగఛీయంచుఁబడదన్నెఁ♦బుడమిఁబడఁగ.

ఉ॥ అంతట వాని తల్లిగని ♦ యాగడ మేలర యాడుదాని నీ
వెంతయుఁ గాలఁదన్ను చిటు ♦ లీడ్చెదవేల నదేమి చేసెరా
రంతుల పాలుఁగాక విన♦రా యిఁక నా నుడిఁ బాడెకట్ట నీ
యింతిని నేలుకొమ్మని య♦నేకవిధంబులఁ జెప్పెఁ జెప్పినన్. ౧౧౭

వ॥ రజకుం డిట్లనియె. ౧౧౮

తే॥ మండిపడి యోసి నీ వొక ♦ మానిసివలె, నీతిఁ జెప్పఁగ వచ్చితే♦ నిఖిల మెఱుఁగ
రావణుని యింటనుండిన♦రాణిఁదెచ్చి, ముడియుచుండుట కేను రా♦ముఁడను గాను.

తే॥ ఇంతకును రాజు తా నెంత♦లేసి కాని, పను లొనర్చిన నవి నీతి♦వంతములగు
నన్యులెంతటి పుణ్యకా♦ర్యములొనర్ప, ననయ మనయంబులై తోచు♦నవని నవియ.

క॥ ఈరీతిఁ దల్లితోఁ బలు, మా రాతఁడు వల్కె నే న♦మర్షంబున నా
కూరిరాత్మని తల నరుకం, బారియు నీ యాజ్ఞ నేను ♦ మానితి దేవా! ౧౧౯

తే॥ రాముఁడేడను నీచుఁ డీ ♦ రజకుఁడేడఁ, బరమసాధ్విని వీఁడిట్లు ♦ పలుకుటేడ
నోటి కబ్బిన యట్టుల ♦ నుడువు నుడులఁ, బాటిగాఁజేయ నెంతయుఁ ♦ బాడిగాద
టంచు యోచించి వచ్చితి ♦ నవనినాథ. ౧౨౦

వ॥ మీ రానతిచ్చిరేని యిప్పుడ వోయి వాని శిరంబు ఖండించి భూమికిం బలి
యిచ్చెద, నీ వార్త చెప్పందగనిదైన మీ యాగ్రహంబునకు వెఱచి చెప్పితి,
నిఁక మీరే ప్రమాణంబు, ముందుపని నాలోచింపుఁ డను నంత. ౧౨౧

క॥ కులిశ నిభాక్షరములు గల, పలుకులు విని రాఘవుండుఁ ♦ బలుమరు నిట్టూ
ర్పులఁ బుచ్చుచు వివశుండై, యిలఁబడెఁ బెనుమూర్ఛదన్ను♦నెలయ మునీంద్రా.

తే॥ మూర్ఛితుండయిపడియున్న♦భూమినాథు, గాంచిదుఃఖించిచరులువ♦స్త్రాంచలముల
వీచుచుండఁగఁ గను విప్పి♦చూచి కొంత, వడికిఁ దెలివొంది వచియించె ♦ వారితోడ.

చ॥ భరతుని తోడితెండిటకు ♦ వైళమ పొండని యాతుధాన సం
హరుఁ డన నేగి చారులు ద♦దాజ్ఞను మ్రొక్కుచు విన్నవింప నా
భరతుఁడు వేసభాస్థలికి ♦ వచ్చి రహస్యగృహంబునన్ ధరా
వరుఁడు వసించుటల్ దెలిసి ద్వారపుఁ ♦ గన్గొని భీతి నిట్లనెన్. ౧౨౪

తే॥ భ్రాతకారుణ్యనిధిరామ♦భద్రుఁడేచట, నున్నవాఁడనవాఁడాతఁ♦డున్నగృహముఁ
జూపనందునఖిన్నుఁడై ♦చొప్పుదప్పి,యున్నరాముని గని భీతి♦నొంది మదిని. ౧౨౫

సీ॥ మాయన్న కుపితుఁడై ♦ పాయనిచింతచే, నిట్లుండుటకుఁ గత ♦ మేమొ యనుచు
వెరగొంది పలుమరు ♦ వేడినిట్టూర్పులఁ, బుచ్చుచుండెడి రాముఁ ♦ బోలఁజూచి
సుఖసమారాధ్యమై ♦ సొంపొందు నీ నగు,మోము కన్నీటిచే ♦ మఱుఁగుపడక
దేవ రాహుగ్రస్త♦ దేహుఁడౌ యామినీ,పతి విధంబునఁ గను♦పట్టుచుండె

తే॥ నేమికారణమో నిజ♦మెరుగఁ జెప్పు,మయ్య నేఁజేయు కృత్య మే♦ మయ్య యింత
దుఃఖభాజనమఘమేమి♦దొరలెనయ్య,త్వరగఁజెపుమయ్యదుఃఖింపఁ♦దగునటయ్య.

వ॥ ఇట్లు నుడువుచున్న భరతుంగాంచి గద్గదస్వరంబున రాముం డిట్లనియె. ౧౨౮

ఉ॥ తమ్ముఁడ దుఃఖకారణముఁ ♦ దద్ద వచింతు నెరింగి దాని పైఁ
శమ్ముగఁ బాపుమా మనకు♦లంబునఁ బుట్టిన రాచవారిలో
నిమ్మహిఁ దుర్యశంబుగడి♦యించినవాఁ డొకఁడైన లేఁడు నే
నుమ్మరమైన దుర్యశము ♦ నొందితి నేటి కిఁకేమి చెప్పుదున్. ౧౨౯

తే॥ యమునతో గంగ కలసిన♦యట్ల నాదు, యశము మిక్కిలి యావిల♦మయ్యెఁగీర్తిఁ
బడయఁ గల్గినవారిదే ♦ బ్రదుకు దుర్య,శమున బ్రతుకుట కన్నను♦జావు మేలు.

చ॥ వసుధను సద్యశంబు కల♦వానికిఁ గల్గును బుణ్యలోకముల్
కసటస మన్ భుజంగమము ♦ గంటిడ వారికినౌ సధోగతుల్
పసదరిగెన్ దలంగఁబడు ♦ స్వర్ధునికిన్ వలెఁ గీర్తి కిప్డు సా
హసమున నిన్న రేయి రజ♦కాధముఁడాడిన మాట వింటివే. ౧౩౦

ఉ॥ ఈ నగరంబునన్ రజకుఁ ♦ డిప్పుడు తమ్ముఁడ బల్ దురుక్తులన్
జానకిఁ గూర్చి పల్కె నని ♦ చారులుఁ జెప్పి రిఁకేమి సేయుదున్
జానకినిన్ ద్యజించుటయొ ♦ చయ్యన దేహము నేఁ ద్యజించుటో
మానుగ రెంటిలోన నెది ♦ మంచిదియో వచియింపఁగాఁ దగున్. ౧౩౧

ఆ॥ ఇట్లు పలికి దుఃఖ♦మెంతయుఁ దనుముంపఁ, గన్నుఁగవల బాష్ప♦కణము లురులఁ
క్షుభిత గాత్రుఁడగుచు ♦ క్షోణిని బడె ధార్మి,కాగ్రగణ్యుఁడైన♦యవనివిభుడు.

క॥ ధరఁ బడిన యన్నఁగన్గొని, భరతుఁడు దుఃఖించి తనదు ♦ పరిచర్యల భూ
వరుఁదేర్చి దుఃఖ నాశం,కరమగు మధురోక్తిఁ బలికెఁ ♦ గడు నమ్రుండై. ౧౩౩

తే॥ ఎవఁడయా చాకివాఁడు నే♦డిటు లవాచ్య,మైన నుడి వల్కె నెట్లు నో♦రాడెనయ్య
పరమ సతి సీతనే యిట్లు♦పల్కెనాఁడె, కుమతి నాలుక నిప్పుడేఁ♦గోతుఁ జూడు. ౧౩౪

వ॥ అని మహారోషంబునం బల్కు భరతుఁగాంచి క్రోధం బుడిపి చారునిచే వినిన వృత్తంబంతయు వినిపింప విని భరతుం డిట్లనియె. ౧౩౫

తే॥ అన్న జానకి వహ్నిశు♦ద్ధాత్మగాదె, బ్రహ్మ పరిశుద్ధ యని మున్ను ♦ పల్కలేదె
చేరి దశరథుఁ డట్లనే ♦ చెప్పఁగాదె, యేల నీ చింత జనపూజ్య♦రాలుగాదె. ౧౩౬

క॥ అజముఖ సురవినుతంబగు, నిజవిమల యశంబు నేడు ♦ నీచతమంబౌ
రజకోక్తిఁ గలుష మెట్లగు, నిజముగ నది తెలుపుమయ్య ♦ నిఖిలం బెరుగన్. ౧౩౭

క॥ నీచుం డెవఁడో పల్కిన, నీచోక్తుల కవనిసుతను ♦ నీ వెరిఁగియు నో
వాచంయమినుత గుణ మది, యోచింపక సాధ్వి విడువ ♦ యోచించితివే? ౧౩౮

శా॥ అన్నా సీతగురించి సంశయము నా♦వంతం గొనంబోకుమా
యెన్నండైనఁ జెదల్ ప్రపంచమున వ♦హ్నిం బట్టునే చెప్పుమా
యెన్నన్ లోకులు గుర్విణీ మహిళతో ♦ నీ భూతలం బేలుమా
పున్నెంబు ల్సెడుఁ బాప మాత్మహననం♦బు ల్సేయఁగా నొఁ జుమా. ౧౩౯

తే॥ నీకు నీతులు జెప్పఁగా ♦ నేర నేను, నీవు లేకున్న భువిలోన ♦ నేను లేను
జానకియుఁ దక్షిణంబునఁ♦జావఁబూనుఁ, దక్కవార్తత్తు రిట్టి నీ♦తలఁపుమాను. ౧౪౦

వ॥ అనిన రాముం డిట్లనియె. ౧౪౧

ఉ॥ జానుగ నీవు చెప్పినది ♦ సర్వము ధర్మయుతంబ సుమ్ము నీ
కేను వచించినట్టి నుడు ♦ వేదియొ దాని మదాజ్ఞఁజేయుమా
జానకి వహ్నిశుద్ధ కడు ♦ సాధ్వి యటంచును నే నెరుంగుదున్
బూనితి లోకనిందకయి ♦ భూతనయన్ విడనాడఁగా మదిన్. ౧౪౨

తే॥ కాన యీ దారుణంబైన ♦ కత్తిచేత, నాదుశిరమును దరుగుము ♦ లేద సీతఁ
గానకై నను బంపుము ♦ కరుణమాని, చేయు మెద్దాని నైనను ♦ శీఘ్రముగను.

క॥ అను రాముని మాటలు విని, కనులను బాష్పములుఁ గారఁ ♦గంపయుతుండై
పెనుమూర్ఛగదుర భరతుఁడ,వనిఁ బడె సుడిగాలి నగము ♦ వడిన విధమునన్.

—♦ చిలుక సీతతో శ్రీరాముని చరిత్రంబు జెప్పుట. ♦—

వ॥ అనుటయు విని వాత్స్యాయన మునీంద్రుండు ఫణీంద్రుం గాంచి యిట్లనియె.

చ॥ భువనపవిత్రకీర్తియగు ♦ భూమిజ నెవ్వఁడో దుర్వచస్సులన్
దవిలి వచించినాఁడనుచుఁ ♦ దద్దయు నమ్మి బహిష్కరింప రా
ఘవుఁ డెటు లెంచెఁ దావకముఖ ♦ ప్రసరామృత మేను దావి దు
ర్భవభవభీతిఁ దోలి సుఖ♦భాజి నిఁ కౌదును దానిఁ జెప్పుమా. ౧౪౬

వ॥ అనిన శేషుం డిట్లనియె. ౧౪౭

సీ॥ జనకుఁడన్ భూపతి ♦ జనుల నందరి ధర్మ, పథమున నేలుచు ♦ మిథిలనుండి
యజ్ఞము సేయఁ దా♦నవని దున్నుచు నుండ, సీరాగ్రమునఁ దోచె♦ సీతయనెడు
కన్యక జనకుండుఁ ♦ గడు సంతసం బందె, నా సీత ప్రియ సఖు♦రాండ్రతోడ
నొకనాఁడు విహరింప ♦ నుద్యానవని కేగ, నందు మనఃకాంత ♦ మగుచు మిగుల

తే॥ కామలోలుపమై బహు♦ప్రేమ భరిత, వాక్కులఁ బరస్పరంబును ♦ బల్కు చాక
సమున కెగురుచుదిగుచు బల్ ♦ సంతసమున, నెగడుచుండెడి శుకశుకీ♦ యుగముఁ గాంచె.

వ॥ ఇట్లు పర్వత ప్రాంతంబున నుండు పక్షిద్వయంబుఁ గని సీత సంతసింపుచుండ నందు
శుకిం గాంచి శుకం బిట్లనియె. ౧౪౯

ఉ॥ భూమినిఁ బుట్టు రాముఁ డను ♦ భూమివిభుండు మనోహరుండు నా
రాముని కొప్పు సీత యను ♦ రామ మహోళికయై ధరిత్రి నా
భీమ బలుండుఁ బ్రోచుఁ బది♦వేలకుఁ బైనొక వేయి వత్సరాల్
భూమి మెలంగెదర్ నృపుల ♦ బొంక మడంచుచు నందుఁ గానుకల్. ౧౫౦

తే॥ ధన్యురాలా వసుంధరా♦ తనయ సీత, ధన్యుఁడా రామభద్రుఁడి♦ద్దఱును బ్రేమఁ
గలసి మెలసియు నుండఁగాఁ ♦గలరు వారి, దర్శనము సేయు వారలే♦ధన్యులవని.

క॥ ఈవిధ సంభాషణమును, గావించు శుకీ శుకంబు ♦ గని దేవతలే
కావచ్చుఁ గాక యుండిన, నీవిధ భాషణముఁ గలదె ♦ యెందైన మహిన్.

క॥ ఈకథఁ జూడఁగ నిక్కము, నా కథగాఁ దోచె నేర్పు♦నన్ సకియలచే
నాకఁ గొనఁ జేసి మఱలన్, వీకనడిగి తెలిసికొనెద ♦ విశదముఁ గాఁగన్. ౧౫౩

వ॥ ఇట్లు నిశ్చయించి చెలికత్తియలఁ గాంచి సీత యిట్లనియె. ౧౫౪

తే॥ మెల్లఁగాఁ బోయి యా పక్షి♦మిథునమిపుడ, పట్టికొనిరం డటంచును ♦ బలుక వార
లేగి యా చిల్కలను రెంటి ♦ నెగిచిపట్టి, తీసికొనివచ్చి యిడిరి వై♦దేహి ముందు.

వ॥ అంతఁ జిల్కలన్ గాంచి సీత యిట్లనియె. ౧౫౬

ఉ॥ ఎక్కడ మీ నివాస మిపు ♦ డెచ్చటనుండిటు వచ్చితీరు నే
నెక్కడఁ దేనెలొల్కు వచి♦యించు శుకంబుల నెప్పు డిట్టి బల్
చక్కదనాల కుప్పల ని♦జంబుగఁ జూచి యెరుంగ మీకు మే
ల్చక్కెరఁ బాలుఁ బప్పుల నొ♦సంగెద నా నుడి యాలకింపుడీ. ౧౫౭

ఆ॥ రాముఁ డనఁగ నెవఁడు ♦ రాముని తనుకాంతి, యే విధంబు సీత ♦ యెవరు వేగ
మీకుఁ దెలిసినంత ♦ మీ వచశ్చాతురి, తేటపడఁగ నాకుఁ ♦ దెల్పుడనిన. ౧౫౮

వ॥ శుకంబు లిట్లు చెప్పం దొడంగె నెట్లనిన. ౧౫౯

సీ॥ అఖిలైకధర్మవి♦దగ్రేసరుండైన, వాల్మీకి యనెడి త♦పస్వి యొకఁడు
గలఁ డెప్పుడును బుష్ప ♦ ఫలమనోహరమైన, తత్పావనాశ్రమ ♦ స్థలమునందు
నివసింపుచుండు మా ♦ నిఖిల భూతహితుండు, రామపదధ్యాన♦రతుఁడు మాని
ప్రత్యహంబును భావి♦ రామాయణముఁ దన, శిష్యవర్గమునకుఁ ♦ జెప్పుచుండు
తే॥ వినుచుఁ గొనకను బరిపాటి♦వింటి మెపుడు, రాముఁ డెవ్వరొ సీత య♦న్రామ యెవరొ
వార లిర్వురకైన సం♦బంధ మెట్లొ, విన్న విధమున నీకుఁ జె♦ప్పెదము వినుము. ౧౬౦

తే॥ ఋశ్యశృంగమునీంద్రి కృ♦తేష్టియందు, నాల్గువిధములుగాఁ బద్మ♦నాభుఁడొదము
నందురాముఁడు సానుజుం♦డగుచుఁ గుశిక, పుత్త్రికునితోడ మిథిలకుఁ♦బోగలండు.

క॥ దండిమగ లెత్త నేరని, దండధర మదాపహరుని ♦ ధను వవలీలన్
ఖండించి సీత యను వే,దండగమనఁ బెండ్లియాడు ♦ దనుమెచ్చ జనుల్. ౧౬౨

తే॥ సీతతోడను రాజ్యంబు♦సేయురాముఁ, డంచు నందుండియే వింటి ♦ మమ్మ విన్న
దానినెరిగించినాముక♦దమ్మ నీకుఁ, బోవవలెనమ్మ మాయమ్మ ♦ పుచ్చుమమ్మ.

వ॥ ఇట్లు పలుకు చిలుకల మధురంపుఁ బలుకుల కలికి పంటవెలందిపట్టి యిట్లనియె.

ఉ॥ ఎచ్చటనుండు రాముఁ డతఁ, ♦ డెవ్వని పుత్త్రుఁడు సీత నెట్లు తా
వచ్చి గ్రహించు రూప మెట్టు♦వంటిది శీల మదెట్టి దిప్డు నా
కచ్చుగఁ జెప్పుఁడావలఁ బ్రి♦హర్షము నొందఁగఁజేసి మిమ్ము వే
పుచ్చెద నించుకంత పొర♦పొచ్చెము లేక వచింపుచుంటి నేన్. ౧౬౫

వ॥ అనుటయుఁ గామపీడిత యగు సీతాహృదయంబెరింగి శుకియిట్లనియె. ౧౬౬

సీ॥ అమరులే బలశాలి ♦ నాశ్రియించి సమస్త, శాత్రవులజయింపఁ ♦ జాలినారొ
యట్టి ధీయుతుఁడు హ♦ర్యశ్వవంశధ్వజుఁ, డార్యుఁడు దశరథ♦జ్యావిభునకుఁ
గౌసల్యయు సుమిత్ర♦కైకయన్ భార్యలు, మువురాదు రింద్రి స♦మ్మోహకరులు
వారియందునరామ♦ భరతలక్ష్మణులన,శత్రుఘ్నుఁడన ♦ సుతుల్ జననమగుదు

తే॥ రందు రాముఁడు రఘునాథుఁ♦డనెడిఖ్యాతిఁ,గాంచునామము లమితము♦ల్గల వతనికి
పుండరీకనిభాక్షుఁడు♦ఫుల్లపంక,జాభలపనంబుగల్గు వాఁ♦డతఁడు మఱియు. ౧౬౭

క॥ పొడవై మనోహరాకృతి, వడసిన నాసికగలాఁడు ♦ వరశష్కులులన్
గడవెట్టు చెవులవాఁడు, న్వెడఁగగు కనుబొమలు గల్గి ♦ నెగడెడువాఁడున్. ౧౬౮

వ॥ మఱియు. ౧౬౯

అంబురుహము॥ జానువిలంబిత చారుకరుండును ♦ శంఖతుల్య గళుండు దీ
ర్ఘైన విశాలపు రొమ్ముగలాఁ డున్నను♦పైన సక్థులు గల్గువాఁ
డ్జానుగ మిక్కిలి నానికలై తగు ♦ జానువు ల్గలవాఁడు భూ
జానులు మ్రొక్కెడు పాదములుం గల ♦ జాణ యంచును వింటినేన్. ౧౭౦

క॥ ఈ రూపశాలి యగు నా,శ్రీరాముని వర్ణనంబు ♦ సేయంగలనే
నూరాననములు గల్గిన,వారే చాల రసి వింటి ♦ వనరుహనేత్రీ. ౧౭౧

ఉ॥ చక్కని వారిలోనఁ గడుఁ ♦ జక్కనిదే కద లక్ష్మి విష్ణు పే
రక్కున నుండె మోహమున ♦ నాతనిఁ దా విడువంగలేక నే
లెక్కఁ గొనంగనేలఁ బెర♦లేమల నాతఁడె రాముఁడంచుఁ బే
రెక్కినవాఁడు వేయి నుడు♦లేలఁ గనన్ దగువాఁడుఁ గన్నులన్. ౧౭౨

క॥ అతిబలుఁ డతివీర్యయుతుం, డతి మోహన రూపవంతుఁ♦డఖిలైశ్వర్యా
న్వితుఁ డతఁ డాతని మాదృశ, పతగు లహో చాలువారె ♦ వర్ణింపంగన్. ౧౮౩

ఆ॥ దయకుఁ బుట్టినిల్లు ♦ దాక్షిణ్యమున కిక్క, నయమునకును తావు♦న్యాయమునకు
నెలవు సత్యమునకు ♦ నిల్క డన్నిట వాని, కెన ధరిత్రి నెన్న ♦ నెందుసున్న.

తే॥ మోహనాకృతిఁ గైకొన్న ♦ భూమితనయ, ధన్యురా ల్పదివేలవ♦త్సరము లెలమిఁ
గలసి క్రీడింపఁ గలదు రా♦ఘవునితోడ, వారి దాంపత్యమును జూచి♦తీరవలయు.

క॥ అమ్మా యెవరవు? పేరే, మమ్మా వైదగ్ధ్యముగను ♦ నా రాము కథల్
మమ్ములఁ బలుమారులు విన, యమ్మన నడిగెదవు జాన♦కమ్మవె చెపుమా. ౧౮౬

వ॥ ఇట్లు పలుకు చిలుకల పలుకులు విని సీత మనోహరంబగు తన జన్మవృత్తంబిట్లు
సెప్పె. ౧౮౭

ఉ॥ జానకి యంచు మీరిపుడు ♦ జానుగఁ జెప్పుచు నున్నవార లా
జానకి నేనె రాఘవుఁడు ♦ చారుపవిత్ర చరిత్రుఁ డెప్డు నన్
గానఁగ వచ్చునో యప్పుడ ♦ గట్టిగ నే విడిపింతు మిమ్ములన్
మీనుడులన్ విన న్మదికి ♦ మెచ్చు జనించెను వీడ నిప్పుడే. ౧౮౮

క॥ లాలించెద స్నేహంబునఁ, బాలించెదఁ బంచదార ♦ బండు లొసఁగి నే
నాలించెద మీ పలుకులుఁ, దేలించెద మోదవార్ధిఁ ♦ దిరముగ మిమ్మున్. ౧౮౯

తే॥ అనెడు మాటల కధికభ♦యంబు నొంది, దుఃఖభారంబున నొకింతఁ♦దూలుచుండి
వడఁక మేనులుతహతహ♦పడుచుమదిని, జనకసుతఁగూర్చిపలికెనా♦శకునయుగము.

తే॥ అమ్మరో మేము పక్షుల ♦ మమ్మ మాకుఁ దర్వులే యాటపట్టులం♦తటనుదిరుగు
చుందుమే కాని యిండ్లలోనుండసౌఖ్య, మించుకంతయు లేదమ్మ♦యెరుఁగుమమ్మ.

క॥ ఈ నా సతి గర్భిణి స్వ, స్థానంబున కేగి యచటఁ ♦ దనయులఁగని నీ
వానందింపఁగ నాతో, నూనంబుగ వచు నాదు♦నుడ్పి నిజముసుమా. ౧౯౨

వ॥ ఇట్లు వేడికొనిననుం దమ్మ విడువకుండు సీతంగాంచి నిరుత్సాహంబున దీనవదన
యై శుకం బిట్లనియె; ౧౯౩

శా॥ ఈ లీలన్ వచియింపఁ బోకు మబలా♦యీ నా మనోహారిణిం
జూలాలిన్ భరియింప నీకు వశమా ♦ చూలున్ జెడున్ నిల్పఁగాఁ
గాలంబే యిది కాదు నీ వెరుఁగవో ♦ కాంతామణీ కానలన్
లీలన్ సంచరణంబు సేయుదుము హా♦ళిం బంపుమా యీ తరిన్. ౧౯౪

వ॥ అనిన సీత యిట్లనియె. ౧౯౫

క॥ శుకమా వినుమా యాలిం, పక విడుతునె దీని నుడులు ♦ మది ననుమానిం
పకుమా చనుమా యిఁక మే, ల్రికముల పండ్లిచ్చి దీని ♦ లాలింతుసుమా.

వ॥ ఇట్లు సీత పలుక దుఃఖితయై శుకం బిట్లనియె.

తే॥ తరుచుగామాటలాడుట♦తగదుతగద,టన్న యోగుల నుడి మిథ్య♦యగునెయెపుడు
మౌనమే మంచిదది మది♦మఱచెనేని, వాక్యదోషంబుచే వాఁడు ♦ బద్ధుఁడగును.

ఆ॥ ఏముచెట్టుమీఁద ♦ నేమియు నిప్పుడు, జల్కకున్నఁగలదె ♦ బంధనంబుఁ
గానమౌనముదగ్రి ♦ కడుమేలుమేలని, ధరణితనయతోడ ♦ మఱలననియె. ౧౮౯

క॥ అమ్మా వినుమా యో సీ,తమ్మా నా ప్రియను బాసి ♦ యరనిముషము నే
నిమ్మహి బ్రతుకను బ్రేయసి, నిమ్మా నా వంధనంబు♦లివియే కొమ్మా. ౧౯౦

వ॥ ఇట్లనేక విధంబుల బోధింప నందుఁ బురుషశుకంబు విడచె నదియుఁ దన పత్ని విడచి పోవంజాలక సమీపంబున ఖిన్నవదనయై యుండె నది చూచి తత్పత్నియగు శుకి కుపితయై యిట్లనియె.

క॥ నా పతితోడను నన్నిపు, డే పగిదిని జాలిలేక ♦ నెడవాపితివో
యా పగిదినె రామునితో, నేపరి యెడఁబాటు నొందు♦మీ గుర్విణివై. ౧౯౧

తే॥ ఇట్లు శపియించి పతిఁగూర్చి♦యేడ్చియేడ్చి, భూరి పరితాపవశమునఁ♦బొగిలిపొగిలి
రామరామాయటంచప్డె ♦ ప్రాణములను, బాసి పుష్పకమునఁజేరె ♦ స్వర్గపురము.

క॥ సతి మృతి నొందుట కా శుక, మతిదుఃఖిత యగుచుఁ గ్రోధ ♦ మాపఁగలేకన్
మతిచెడి గంగానదిలోఁ, గుతిలముతోఁ గూలు చిట్లు ♦ గుందుచుఁ బలికెన్. ౧౯౨

తే॥ రామచంద్రుని నయోధ్యాపు♦రంబునందుఁ, బుట్టి రామున కతిక్రుధ ♦ పుట్టునట్టు
కౌని దుర్వాక్యములఁ గొన్ని ♦ కడఁకఁ బలికి, సీత నాతనితోఁ బాయఁ ♦ జేతుఁగాక.

వ॥ ఇట్లు పలుకుచు మహావర్త భీకరం బగు గంగానదీ ప్రవాహంబునన్ బడి మరణంబు నొందె. ౧౯౩

ఆ॥ సంయమీంద్ర శుకము ♦ చచ్చునప్పుడు మహా, దుఃఖతామసములు♦దొరలుకతన
నవనితనయ కట్టె ♦ యవమానమును జేయు, కతన నీచభవముఁ♦గాంచెవింటె. ౧౯౪

తే॥ ఉగ్రకోపవశంబున ♦ నోడలెఱుఁగక, మంచివారలఁ దిట్టుచు ♦ మరణమొందు
జన్ని గట్టును నిజ మంత్య♦జత్వమొందు, ఖగము క్రోధను డగు చాకి♦యగుచుఁబుట్టె.

వ॥ అట్లు రజకునిచే నిందితయగు సీతను శ్రీరాముఁ డరణ్యంబున కంప నిశ్చయించెనని చెప్పి మునీంద్రా నీ వడిగిన ప్రశ్నంబునకు సమాధానంబుఁ జెప్పితిఁగాదె యిఁక నా వృత్తాంతంబుఁ జెప్పెద వినుమని శేషుం డిట్లనియె. ౧౯౫

—♦ లక్ష్మణ శత్రుఘ్నులు మూర్ఛ నొందుట ♦—

తే॥ మూర్ఛనొందిన భరతురా♦ముందుఁజూచి, వేగ శత్రుఘ్ను నీ వేగి ♦ పిలువుమనిన
యంతఁ బ్రతిహారుఁ డచ్చటి♦కరిగి రాము, నాజ్ఞ దెలుపఁగ శత్రుఘ్నుఁ డరుగుదెంచి.

క॥ పడియున్న భరతుఁ గన్గొని, కడుదుఃఖితుఁ డైన రాముఁ ♦ గని దుఃఖితుఁడై
పడి యాతని యడుగులపై, నడలుచు నీ దారుణం బ♦యా యే మనినన్. ౨౦౧

వ॥ అంత రాముఁ డధోముఖుండై మేనువడఁక గద్గదస్వరంబునఁ బదసేవకుండగు శత్రుఘ్నుని గాంచి యిట్లనియె. ౨౦౨

మ॥ అనుజా యిప్పుడు నాదు కీర్తి మలినం ♦ బందెన్ ధరాయాతస్వ
ర్ధునివోలెన్ బరిశుద్ధ మొందునటులన్ ♦ దూగింపుమా నేడు దు
ర్జనుఁడౌ చాకి యొకండు జానకి నవా♦చ్యంబుల్ వచించెన్ గటా
విను ప్రాణంబులనో విదేహసుతనో ♦ వీడంగ నూహించితిన్. ౨౦౩

క॥ అను రాముని వచనంబులు, విని శత్రుఘ్నుండు చాల ♦ వెతనొందుచు మూ
ర్ఛను బొంది తెలిసి యప్పుడ, తన యన్నం గాంచి యనియెఁ ♦ ద త్తఱపడుచున్.

శా॥ అన్నా సీతను దారుణంబుగను ని♦ట్లాడంగ ధర్మంబె దం
దన్న ల్దుష్టులు ధర్మబాహ్యు లొక కొం♦దర్ దూషణల్ చేసిరం
చెన్నండైన శ్రుతిన్ ద్విజోత్తములు గ♦ర్హింపంగ లో నెంతు రే
కన్నా మే చెడుగుల్ స్పృశించి రనుచున్ గంగ ♦ న్విసర్జించుటల్. ౨౦౫

తే॥ లోకబాంధవు తేజంబు ♦ లోకమునకుఁ దేజమును సంతసంబును ♦ నోజ సేయు
ఘూకముల కిష్టమది గాదు♦కువలయేశ, యధముఁడనునంతమన కేమి♦హాని చెపుమ.

ఆ॥ సీత శుద్ధ యనుచు ♦ వీతిహోత్రుఁ డెఱుంగు, ధాత యెఱుఁగు గుహుని ♦ తాత యెఱుగు
నీదు తాత యెఱుఁగు ♦ నీ వెఱుంగుదు వీఁక, వేయుమాటలేల ♦ విశ్వ మెఱుఁగు. ౨౦౭

తే॥ కారుకులజుండుఁ గూసిన♦ కారుకూత, నూతగను జేసి సీతను ♦ బూతచరిత
నీతరి వెడలఁబుచ్చుట ♦ నీతిగాదు, సంశయింపక నెసరుంచి♦సాకుమన్న. ౨౦౮

వ॥ ఇ ట్లనేకవిధంబులం జెప్పినను వినక నిర్దయుండై రాముండు భరతునకుఁ జెప్పిన చందంబునఁ బలుమారులుఁ జెప్ప శత్రుఘ్నుండు దుఃఖప్రవాహంబున మునింగి మూలంబు తెగిన నగంబు వడువున మూర్ఛనొంది పుడమిం బడియె నంత. ౨౦౯

క॥ తను వెఱుఁగని తమ్మునిఁ గని, మనుకులతిలకుండు దుఃఖ♦మగ్నుండై తా
ననెఁ బ్రతిహారునితో సర, గునఁ జని లక్ష్మణునిఁ దోడి♦కొనిరమ్మనుచున్. ౨౧౦

క॥ అంతట నాతం డాతని, యంతికమున కరిగి రాము♦నాజ్ఞఁ దెలుపఁగా
నింతటిలో నను రమ్మను, నంతటి పనులేమి కల్గె♦నని వ్యగ్రుండై. ౨౧౧

తే॥ వచ్చి సౌమిత్రి వగఁదల♦వాంచియున్న, యన్నఁ గనిమూర్ఛఁ బడియున్న♦యనుజులఁ గని
యధికదుఃఖంబుఁ దనుముంప♦నవయవములు, వడవడ వడంక నెరఘూ♦ద్వహునితోడ.

శా॥ అన్నా యీ విపరీత మే మిరువురున్ ♦ హా మూర్ఛయందున్న వా
రెన్నండైనను దుఃఖభారమున నీ♦ వీ రీతిగా నుంటివే

యన్నన్నా యిటులున్న నిన్నుఁ గనఁగా ♦ నాయెన్నటా యెవ్వరే
మన్నారో యఘమేమి దొల్లైనొక్కో నా ♦ కాద్యంతముం దెల్పుమా. ౨౧౩

వ॥ ఇట్లు వల్కుచున్న లక్ష్మణునిం గాంచి రాముండు రజకోక్తులు మొదలుగాఁగల వృత్తంబు సర్వంబునుం దెలుప సౌమిత్రి నిట్టూర్పులు పుచ్చుచు దుఃఖభారంబున నేమియుం జెప్పఁజాలక స్తబ్ధగాత్రుండై యుండెనప్పుడు రాముండు శోకార్దితుండై తనలో నిట్లని తలపోసె. ౨౧౪

సీ॥ ఏ నేమి సేయుదు ♦ నినవంశ నృపులలో, నపకీర్తి పాలైతి♦నక్కటకట
యూడిక నొందుచు ♦ నవని జీవింపఁగ, నేర దేహంబుతోఁ ♦ దీరువాఁడ
నెప్పుడు లక్ష్మణుం♦డేఁ జెప్పుమాటలు, వినుచుండు వాఁడిప్డు ♦ విధివశమునఁ
బ్రతికూల వచనముల్ ♦ పలుకుచున్నవాఁ, డెచట కేగుదు నాశ్రయింతు నెవని?

తే॥ వసుధ కుష్ఠుని గని రూప♦వంతులు వలె, నపయశోవంతుఁగని నృపు♦లపహసింతు
రనఘు లీ మనువంశజు♦లంద రిపుడు, పుడమి విపరీతమయ్యె నేఁ♦బుట్టుకతన. ౨౧౫

వ॥ ఇట్లు పల్కుచున్న రాముంగాంచి లక్ష్మణుం డశ్రులు గన్నుల నాపి వికలసర్వాంగుడై యిట్లనియె. ౨౧౬

క॥ స్వామీ దుఃఖింపకుమా, యేమాయెను నీదు బుద్ధి ♦ యీ సాధ్విని నీ
వా మాడ్కి ననెదె భువిలో, నే మానవుఁడైనఁగాని ♦ యిటులఁ బలుకునే. ౨౧౭

తే॥ చాకిఁ బిలిపించి యో యవి♦వేకి పరమ,సాధ్వి యన్నుల మిన్నయా♦జనకతనయ
నెందుకయినిందఁజేసెదో♦యెరుఁగఁజెప్పు,మనుచునుడివిన వాఁడేమి♦యనఁగలండొ?

ఆ॥ అల్పుఁడైన వాని ♦ నబలల బాధించు, నతఁడు నీదు దేశ ♦ మందు లేఁడు
గనుక వాని హృదయ♦మునఁ బ్రీతియు నెట్లొ,యట్ల సేయుమయ్య♦యవనినాథ.

తే॥ భీరువుఁ బతివ్రతయు నగు,ధారుణి సుత, నెందుకయి వీడఁబూనితో♦యెరుఁగ జనక
తనయ వాఙ్మనముల నన్యుఁ♦దలఁచునదియె, వీఁడెదను సీత ననుమాట♦వీఁడుమన్న.

—♦ రాముఁడు సీత నరణ్యంబున విడిచి రమ్మని సౌమిత్రితోఁ జెప్పుట. ♦—

క॥ నాపయిఁ గృపనించుక నిడి, నా పల్కులు వినుమటంచు ♦ నమ్రతఁబలుకన్
భూపతితమ్మునితోఁ బరి,తాపమునను బల్కె నిట్లు ♦ తాపసవర్యా. ౨౨౧

చ॥ కరమిటు వల్కనేల నన♦ఘా యఘదూరయటంచు సీత నే
నెరుగు దనిందితాత్మయని ♦ యెప్పుడెరుంగుదు నైన లోక దు
ర్భరతరదుర్వచస్సులను ♦ బాచఁగలేక మదీయ కీర్తియున్
దరుగు.నటంచు జానకిని ♦ దమ్ముఁడ వీడఁగఁ బూనితిం జుమా. ౨౨౨

ఆ॥ లోకవాదభీతి ♦ లోఁగుచు నిన్నైన, వీఁడు వాఁడ సిరుల వీఁడువాఁడ
వేయుమాటలేల ♦ వీఁడుదన్నిఁటి సీత, వీఁడుటనఁగ నెంత ♦ వింతనాకు. ౨౨౩

తే॥ భువనవిశ్రుతమైంగడుఁ ♦ బొల్చుయశము, కన్న నాకెక్కు వెవరును♦గారునిజము
కాలవశమున సర్వంబుఁ ♦ గల్గుచుండు, చాకలేల వివాదంబు♦సల్పుటేల. ౨౨౪
ఆ॥ చెడు చికిత్సనెంతఁ ♦ జేసిన నామామ,యంబు పోద కాల ♦ మగుటకతనఁ
గడపటదియచూడఁ ♦ గాల పరీపాక,మునను భేషజమునఁ ♦ బోవు సుమ్ము.
ఉ॥ కాలము చేత నన్నియును ♦ గాగల దెప్డు విలంబమేల నీ
శీలవతిన్ బతివ్రతను ♦ జేర్పు మరణ్యము నందు లేక యీ
వాలున నన్నుఁజంపు పెర♦పల్కులతోఁబని లేదటంచు నీ
లీల వచింప డెందము చ♦లింపగ లక్ష్మణుఁ డారటంబునన్. ౨౨౬
వ॥ మనంబున నిట్లు విచారించె. ౨౨౭
ఆ॥ తండ్రియాజ్ఞచేతఁ ♦ దల్లినే చంపెను, పరశురాముఁ డంత ♦ వాఁడుమున్న
గురువునాజ్ఞఁద్రోయుఁ ♦ గూడ దెన్నండైన, యుక్తమైన నది య♦యుక్తమైన.
వ॥ కావున రామాజ్ఞచే జానకి నరణ్యంబునకుఁగొనిపోయెదనని మనంబున నిశ్చయించి యన్ననుం గాంచి యిట్లనియె. ౨౨౯
తే॥ గురువునానతి లంఘింపఁ ♦ గూడదనుచుఁ, జేయఁగూడని పనియైనఁ♦జేయవలయుఁ
గావునను నీవు చెప్పిన ♦ కరణిఁజేతు, ననెడి సౌమిత్రిఁగని రాముఁ ♦ డనియె నిట్లు.
సీ॥ బాగు మేల్మేల్మహా♦ప్రాజ్ఞ నీచే నాడు, డెంద మత్యంత మా♦నంద మొందె
నీరాత్రియే తాప♦సీక్షణముం జేయఁ,గాఁగోరె జానకి ♦ గాన నట్టి
మిషచే శతాంగంబు ♦ మీద నెక్కించుక, విపినంబునకుఁబోయి ♦ విడువుమనిన
వెలవెలఁ బోవుచు ♦ భీతిచే సౌమిత్రి, కన్నీరుగార దుః♦ఖమునఁ గుంది
తే॥ సద్మమున కేగి తన యాజ్ఞ ♦ స్యందనంబుఁ, గూర్చిన సారథి తెచ్చినఁ♦గూరుచుండి
పోయె శోకవశంబునఁ ♦ బొగిలి లోనఁ, బల్లటిల్లుచు జానకీ♦భవనమునకు. ౨౩౧
వ॥ ఇట్లు లక్ష్మణుండు సీతాంతఃపురంబున కరిగి దుఃఖంబు పైకిఁ దోపనీయక నిట్టూర్పులు వుచ్చుచు సీతం గాంచి యిట్లనియె. ౨౩౨
క॥ తల్లీ వని జడదారుల ♦ యిల్లాండ్రంజూడ నిప్పు♦డేగుమటంచున్
దెల్లంబుగ ననె రాముం♦డుల్లంబున నుండుఁ గోర్కె♦లాడఁగూడె నిఁకన్. ౨౩౩
తే॥ రమ్ము వైశమ్ము యిదిగో సా♦రథి రథమ్ము, సజ్జముగఁ జేసి తెచ్చెను♦జాగిఁ కేల
నమ్మ యన సంతసంబున♦స్వాంతమందుఁ, బొంగుచనెలక్ష్మణునితోడ♦భూమితనయ.
ఆ॥ రామచంద్ర పాద ♦ రాజీవములను జింతనము సేయు నేను ♦ ధన్యురాల
నైతి మరదిఁ బ్రేమ♦నంపె నా దోహద, పూర్తికొరకు విభుఁడు ♦ పుణ్యమే మొ.
సీ॥ పతులు దేవతలుగ ♦ భావించుఁ దాపస, సతుల కిప్పుడు సతుల్ ♦ సల్పుదాన
నంబరంబుల మహా♦ర్ఘాభరణంబుల, నిచ్చి పాదముల భ♦జింపుదాన

మణులు చందనమును♦మౌక్తికంబులు మొదల్, పసమించువస్తువు♦లొసఁగు దాన
స్నేహంబు నెరపి నే ♦ సెలవును బొంది నా, పతిసేవకు బిఱాన ♦ వచ్చుదాన
తే॥ ననుచు దాసీకరంబుల ♦ నఖిల వస్తువులను, గ్రహియించి పతిపాద♦ములఁ దలంచి
వచ్చుచుండఁగ దేహళిఁ♦బదము తొట్రు,వడిన నది లెక్కఁగొనక దే♦వరునితోడ.

క॥ ఎక్కడ సారథి కలఁ డే, నెక్కెడి రథ మేది యనఁగ ♦ నెంతయు నెదలోఁ
బొక్కుచు జానకితో రథ,మెక్కెను సౌమిత్రియూర్పు♦లిచ్చుచుఁ గడకన్. ౨౩౭

వ॥ అంత లక్ష్మణుం డశ్రుపూర్ణముఖుండై సుమంత్రుంగాంచి తురంగంబుల నతి
త్వరితగతిన్ దోలుమనిన నాతండట్లసేయ నవిస్ఖలద్గమనంబులై నడవక పడుచుండ
సుమంత్రుండు సౌమిత్రింజూచి యిట్లనియె. ౨౩౮

క॥ వారువములెంతగొట్టినఁ, బారవు నే నేమిసేతుఁ ♦ బడుచున్న విలన్
గారణమేమియొ తెలియఁగ,నేరను వాహముల నడప♦నేరను గంటే. ౨౩౯

వ॥ అనిన లక్ష్మణుం డతనింగాంచి సుమంత్రా కశలన్ గొట్టుచుఁ బ్రియత్నంబునం
దోలుమనిన నతం డట్లసేయుచు బలాత్కారంబునఁ దోలుచుండె నంత. ౨౪౦

తే॥ అదరెఁ గడుదుఃఖసూచకం♦బగుచు భూమి,తనయ కుడికన్ను మదిలోనఁ♦దక్షణంబ
యొదవెశోకంబుశోకింపు♦చుండఁజావ, గరుడముఖఖగములుచుట్టుఁ♦దిరుగుచుండె.

క॥ ఆ విపరీతంబును గని, దేవరునింగాంచి యనె వి♦దేహాత్మజ భూ
దేవకులాంగనలన్ గన, నీ వెరవున నాకుఁగోర్కె ♦ లెందుకుఁ బుట్టెన్. ౨౪౧

తే॥ క్షేమమగుఁగాత నాపతి ♦ రామునకు శుభంబు గల్గునుగాత మా♦భరతునకును
మంగళంబగు నా పిన్న ♦ మరది కిపుడు, వారిసంతతి కగుఁగాత ♦ భావుకములు.

ఆ॥ ఎల్లజనులు నిప్పు ♦ డేవిపర్యయములు, లేక మెలఁగుచుందు ♦ గాకననుచుఁ
బొగులుచున్నసీతఁ ♦ బొడఁగాంచి సౌమిత్రి, పలుకకుండె దుఃఖ♦భారమునను.

వ॥ అంత సీత యిట్లనియె. ౨౪౫

మ॥ మరదీ నేఁ బిలువన్ బరాఙ్ముఖుఁడవై ♦ మాటాడవేమయ్య బల్
దిరుగన్ జొచ్చెను వామభాగమున నా♦ర్తిం గుంద నే నీ మెకా
ల్వారు పాదంబుల వీడినట్టి కుమతిన్ ♦ భావ్యంబ యి ట్లౌట నా
కరయన్ స్త్రీలకు ధర్మమౌ స్వపతిపా♦దాబ్జార్చనల్ సేయుటల్. ౨౪౬

క॥ ఈవిధమునఁ బల్కుచుఁ దన, భావమునను గుతిలపడుచుఁ ♦ బరిపరిగతులన్
బోవుచుఁ గాంచెను ముందటఁ, బావనమునిసేవ్యమాన ♦ భాగీరథినిన్. ౨౪౭

వ॥ అది దగ్ధనిభంబులగు జలకల్లోలంబులుఁ గలదియుఁ దదంభఃకణ స్పర్శంబుచేఁ దొలంగి
యుండి యెచ్చటన్ జోటుఁ గనకఁ దిరుగుడు వడు దురితౌఘంబులు గలదియు

స్వర్లోక సోపానంబులు వోలె నొప్పుచున్న తరంగ పరంపరలు గలదియునై కను
పట్టునట్టి గంగంజేరి లక్ష్మణుండు సీతంజూచి యిట్లనియె. ౨౮౮

క॥ అమ్మా రథమును దిగి రా, వమ్మా పోవలెను నేటి ♦ కావలి కని బా
ష్పమ్ములుఁ గార్చుచు నన సీ,తమ్మయు దిగి నిల్చెఁ బుడమి♦ తహతహ పడుచున్.

ఉ॥ అంతట లక్ష్మణుండు జన♦కాత్మజతో నదిదాఁటి కాననా
భ్యంతర సీమ కేగుతరిఁ ♦ బాదములందున రాలు ముళ్లు న
త్యంతము గాడఁ గుంది చడు ♦ గద్దుకుఁ దూలుచునుండు జానకిన్
జింతిలుచు న్మనంబునను ♦ జేకొని తా నడిపించె మెల్లఁగాన్. ౨౯౦

వ॥ ఇట్లు రాఘవాజ్ఞావిధాయకుం డగు లక్ష్మణుండుఁ జనిచని ఖర్జూర ఖదిర శ్లేష్మాతక చించడీకాశ్వత్థ వటకుటజాది భీకరానోకహాకరంబును దావానలభయంకరంబును సకలజన మనోవికల కరక్రూరోలూకాది విష్కిరవిసర పరివృతంబును తరుకోటరగతకుపితోరగఫూత్కారత్రస్తాఖిలలోకంబును సకలజంతు మనస్తాపకరణచణ మహోగ్రహవ్యగ్ర వ్యాఘ్రహర్యక్ష తరక్షువరాహ మహిషారావ రావితంబును నగు మహారణ్యంబుఁ జొచ్చునంత సీత భీత్యుపగతజ్వరయై లక్ష్మణునింగాంచి యిట్లనియె. ౨౯౧

సీ॥ సౌమిత్రి యిచట శుష్క♦నగంబులేకాని, జటిలాశ్రమంబు లె♦చ్చటను లేవు
లక్షింప దావాన♦లజ్వాలలేకాని, మునిహోమ వహ్ను లెం♦దునను లేవు
కానఁగ నెందున ♦ మానవాదులెకాని, పరమర్షి పత్ను లే♦వలను లేరు
కాకఘూకాదిభీ♦కర రావములెకాని, శ్రుతినినాదంబు లె♦చ్చోటలేవు

తే॥ అశ్రుపూర్ణాకులాక్షుండ♦ వగుచు లోనఁ, గుందెదవు చాల నింతకు♦ముందుఁజూడ
దుష్టశకునసహస్రంబుఁ♦దోచె నకట, యేమిపాపంబు దొరలెనో♦యెరుఁగఁజెప్పుము.

ఆ॥ పాపినైన నన్నుఁ ♦ బంపె నేమని రాముఁ, డనుచుఁ బల్కు సీతఁ ♦ గనుచు నాతఁ
డశ్రు రుద్ధ నేత్రుఁ♦డగుచు దుఃఖంబున, నొక్కమాటఁ జెప్ప♦కుండెనపుడు. ౨౯౩

క॥ పలువిధముల దుఃఖింపుచుఁ, బలుమారులుఁ జెప్పుమనుచుఁ ♦ బరిపరిగతులన్
బలికెడు సీతను గని యే, పలుకును దలవాంచి యతఁడుఁ ♦ బలుకకయుండెన్.

క॥ అప్పుడు జానకి మనమునఁ, దెప్పరముగ నలిగి కనులుఁ ♦ దెరచి మరంది
చెప్పవదేమయ నీవిఁకఁ జెప్పకతప్పదు నిజంబుఁ ♦ జెప్పుము నాతోన్. ౨౯౫

వ॥ అని నిర్బంధించిన సీతంగాంచి లక్ష్మణుం డిట్లనియె. ౨౯౬

క॥ అమ్మా యేమని చెప్పుట, కమ్మా నోరాడదమ్మ ♦ యధముని మాటల్
నమ్మి మదుక్తుల వినక వ, నమ్మునఁ బతి విడుమంచు ♦ నన్నంపె ననన్. ౨౯౭

తే॥ వజ్రపాత నిభంబగు ♦ వచనమునకు, మొదలు దెగిపడు లతవోలె ♦ భూమిఁబడిన
తనసుతను ధాత్రి గ్రహియింపఁ ♦ దలఁచదయ్యె, విడుచునె విగతకల్మష ♦ విభుఁడటంచు.

వ॥ ఇట్లు మూర్ఛిలి నేలంబడియున్న సీతంగాంచి దుఃఖించి లక్ష్మణుండు పల్లవాగ్రం
బులచే వీవఁ దెలివొంది యిట్లనియె. ౨౫౯

మ॥ పరిహాసంబొనరింపఁ బోకుమయ నా ♦ ప్రాణేశ్వరుం డిప్డు ని
ష్కారుణన్ నన్నపరాధహీన విడువం ♦ గా నెంచునే కాదు కా
దరయన్ నీ ముఖ మొప్పకున్నదియ దుః ♦ ఖార్తుండవై యుంటివో
మరదీ నిక్కమె యెంతఁ జేసితివి రా ♦ మా యంచుఁ గూలెన్ భువిన్. ౨౬౦

తే॥ ఒక ముహూర్తంబునను దెలి ♦ వొంది దుఃఖ, మగ్నయై విభుపాదతా ♦ మరసములను
స్మరణసేయుచు నను రఘు ♦ వరుఁడు బుద్ధి, శాలి విడుచునె దయవీడి ♦ స్వాంతమందు.

క॥ నా కొరకు సాగరంబును, వేఁకను బంధించెఁ బ్లవగ ♦ వీరులతోడన్
జాకలి మాటలకైన, న్నే కరణి నపాపిఁ జేయు ♦ నిలువెడలంగన్. ౨౬౧

క॥ దైవ ప్రతికూలముచే, నే విపరీతంబులైన ♦ నెడపక పుట్టున్
గావున నేమనఁ దగునని, భావముననుఁ బొగిలి మఱలఁ ♦ బడె మూర్ఛ భువిన్.

వ॥ ఇట్లు నేలంబడియున్న జానకింజూచి లక్ష్మణుండు వికృత స్వరంబున నేడ్చె నంత
కొంతవడికిఁ దేరి లక్ష్మణుం గని దుఃఖాతిశయంబున గద్గదస్వర యగుచు సీత
యిట్లనియె. ౨౬౪

తే॥ త్వరగఁ బొమ్ము యశోనిధి ♦ ధర్మమూర్తి, యైన రామునికడకు రా ♦ మానుజన్మ
దురితరహితయటంచు నీ ♦ వెరిగినన్ను, గానకంపితి విది యేమి ఘనత యనుము. ౨౬౫

తే॥ వంశమునకును దగినట్టి ♦ పనియ యిదియొ, యెల్ల శాస్త్రాలుఁ జదువుట ♦ కిదియ ఫలమొ
యెపుడు నీపదరక్తనై ♦ యెంగిలిఁదినుఁ, చన్నెరుఁగని నన్వని ♦ కంపినావు. ౨౬౬

క. అంతకు దైవము కారణ, మంతరమునఁ గుందనేమి ♦ యగు నా తను వు
న్నంతకు నీచరణంబులు, స్వాంతమున స్మరింపుచుందు ♦ నను మరందీ. ౨౬౭

ఆ. రఘుకులావతంస ♦ రాధ్యం బొనర్చుచు, నుండుమేనుఁగాన ♦ నుసురులుండు
వరకు నెప్డు నిన్ను ♦ మరవను ద్రికరణ, శుద్ధిననుచుఁ జెప్పు ♦ మిద్ధచరిత. ౨౬౮

సీ॥ ఈవయుత్తముఁడ వం ♦ చెంచుచు నన్యుల, నీచులుగా నెప్డు ♦ జూచితనుము
జన్మజన్మమునకు ♦ స్వాంతమందున నీవ, యుడుగక పతివంచు ♦ నుంటి నన్నుము
నిరఘ న నాథుఁడు ♦ బరచె నడవికంచు, ముగురత్తలకుఁ జెప్పి ♦ మ్రొక్కితనుము
వ్యాఘ్రాది మృగయుత ♦ వనమందునుండి యు, ష్మత్పాదములను నే ♦ మరువననుము

తే॥ గుర్విణిని ద్రోయ నీకేమి ♦ కొఱలెననుము, గర్భగతవీర్యమే నను ♦ గాచుననుము
మదినెవుంగుము నా మన ♦ స్సిదియె యనుము, చేసినా వన్నగార్పనిఁ ♦ జేరఁజనుము.

మ॥ పరతంత్రుండవు నిన్ను నే మనుటకున్ ◆ భావ్యంబుఁగా దెప్డు భూ
వరుపాదంబులఁగొల్చు నీకిది యొ◆నర్పన్ బాడియే రాఘవే
శ్వరుఁ జేరంజనుమయ్య మార్గమున సౌ◆భద్రంబు నామీఁద నీ
కరుణం బుంచి స్మరింపుచుండుము కడం◆కన్ నన్ను నప్డప్పుడున్. ౨౭౦

తే॥ రామనామముచే గిరి◆రాజపుత్రి, వీత దుష్కృతయయ్యె నా ◆ విధమున నిట
రామరామ యటంచు ని◆రంతరంబుఁ, బ్రాణమున్నంతవరకు నేఁ◆బల్కుచుందు.

వ॥ ఇట్లు పలుకుచు దుఃఖాతిశయంబున మూర్ఛనొందె నంత సౌమిత్రి చేలాంచ
లంబున వీచుచుండ నెట్టకేలకుఁ దెలివొందిన సీతంగాంచి నమస్కరించి మధురో
క్తుల నోదార్చుచు నిట్లనియె. ౨౭౧

సీ॥ అమ్మ రఘూద్వహు◆నంతికంబునకు నేఁ, బోయెదనీక సెల◆వీయవమ్మ
వల్మీకసంభవు ◆ పావనాశ్రమ మిట, కనతిదూరంబున ◆ నలరునమ్మ
రాముని యాజ్ఞ మీ◆ఱఁగలేక దల్లిని, నిట్లు చేసితి క్షమి◆యింపుమమ్మ
సకల వృత్తంబు నీ◆స్వామితోఁ జెప్పెద, నోయమ్మ యిదె మ్రొక్కు◆చుంటినమ్మ

తే॥ అనుచుఁ గన్నీరుఁగార్చుచు◆నవనిజాతఁ, దిరిగి చూచుచు దుఃఖంబు◆బెనఁగఁగాళ్లుఁ
దడబడుచునుండ రాముని ◆ కడకు నరిగె, నంతకంతకు సీతకు ◆ నడలుపెరిగె.

వ॥ అప్పుడు సీత తన మనంబున. ౨౭౪

ఉ॥ రాముఁ డపాప గర్భిణిని ◆ బ్రాణము కన్నను నెక్కుడైనన
న్నేమని కాన కంపు మనె ◆ నేలిక చెప్పినమాత్ర గానలో
నీ మతిశాలి నాదు మఱ ◆ దేమని డించెను దైవచిత్రమే
నేమని చెప్పవచ్చు నని ◆ నెంతయు విస్మయమొందె నప్పుడున్. ౨౭౫

వ॥ ఇట్లు విస్మయంబున ముక్కున వ్రేలిడి మాయురే యెంతపని జరిగిన దని తల
యూచుచు. ౨౭౬

క॥ అనిమేషయగుచు రాఘవు, ననుజన్ముని నయనములకు ◆ నగపడువఱకున్
గని జాహ్నవి దాటం గలఁ, డని భువిఁబడె గాఢమూర్ఛ◆నందిమునీంద్రా. ౨౭౭

సీ॥ కలహంస లప్పుడు ◆ జలములఁబైఁజల్లె, గంధవహుఁడుఁజల్ల◆గాలివీచెఁ
ధూళిధూసరమైన ◆ తోయజముఖిఁ గరుల్, బుష్కరోదకముల ◆ బోరుకాడె
మృగగణంబులుఁ దత్స◆మీప స్థలంబున, విస్మితేక్షణములై ◆ విడిసియుండెఁ
గుజములు లతలును ◆ గుసుమవంతంబులై, కన్పట్టె నప్పుడు ◆ కాలమైన

తే॥ అట్టి సమయంబు నను సంజ్ఞ◆ నంది సీత, మెలమెలగ లేచి దిక్కులఁ◆గలయఁజూచి
హారఘూత్తమ హా నాధ◆హా దయాబ్ధి, యనుచుఁ గన్నీరు కాల్వలై ◆జనఁగనేడ్చె.

ఆ॥ ఇట్లు ఘోరముగను ♦ నేడ్చి యేడ్చి హృదీశ, యేమి తప్పుజేసి ♦ తిట్లుసేయ
నను చు నుస్సురనుచు ♦ నటునిటుఁ దిరుగుచు, నుర్విఁ బడుచు లేచు♦చుండెనపుడు.

—♦ సీత వాల్మీక్యాశ్రమముంజేరి పుత్రులఁ గనుట ♦—

క॥ అంతేవాసులతో భగ,వంతుఁడు వాల్మీకిమౌని ♦ ఫలపత్రపవిత్ర
త్యంతంబులకై వచ్చి ని,రంతరమై పరగు రోద♦నారవము విన్నెన్. ౨౮౦

క॥ విని యనె శిష్యులతో మౌ,ర్చని భీకర కాననాంత♦రమున నెవరిదో
వినిపించుచుండె నార్త,ధ్వని దాని నెరింగి రండు ♦ త్వరలో ననినన్. ౨౮౧

ఆ॥ వార లేగి చూచి ♦ వచ్చి మునీశ్వర, యలత రామ రామ ♦ యనుచు మిగులఁ
బొగులుదాని బాష్ప♦పూరపరిప్లుత, కాంత నొక్కదానిఁ ♦ గంటి మనిన. ౨౮౨

వ॥ అంత వల్మీకభవుం డవ్వాక్యంబుల విని త్వరితగతిం జనియె నప్పుడు సీత మునిం
గాంచి లేచి యిట్లనియె. ౨౮౩

ఆ॥ మౌనివర్య యివె న♦మస్కారములు వేద,మూర్తి నీకుఁ గేలు♦మోడ్పు లివె మ
హావ్రతాంబునిధి జో♦హారు లివే యంచు, మ్రొక్కు సీతఁగాంచి♦మునివరుండు. ౨౮౪

క॥ వినుమా నుడి నీ పతితోఁ, గొనుమా దీర్ఘాయు వింక♦గొనముల గనుల్
దనయుల శుభగుల నిద్దఱఁ, గనుమా నా మాట కల్ల ♦ గాదది గనుమా. ౨౮౫

తే॥ అమ్మ యెవరమ్మ నీవు మా♦యమ్మ నీదు, నామధేయంబ దేది నీ♦నాథుఁడెవరు
ఘోరకాంతారమున కేలఁ♦జేరితమ్మ, శీఘ్రముగ శోకహేతువుఁ ♦ జెప్పుమమ్మ.

వ॥ అనిన జానకి నిట్టూర్పులఁ బుచ్చుచుఁ జెప్పఁబోయి కంపంబున నోరాడక నెట్టకేల
కెలుంగుఁ దెచ్చుకొని తపోధనుం గాంచి వినుమని యిట్లనియె.

చ॥ క్షితిపతి రామచంద్రునకు ♦ సేవకురాలను దప్పులేక నే
యతిభయదాటవిన్ విడువ ♦ నంపెను లక్ష్మణు నా విభుండు న
న్నతఁ డిట డించి పోయె నిసు♦మంతయు నక్కటికంబు లేక నో
వ్రతికులభూషణా తెలియ♦రాదు వచింపఁగ హేతు వేమియున్. ౨౮౮

తే॥ అశ్రుపూర్ణావిలముఖాబ్జ ♦ యగుచు నిట్లు, చెప్పు జానకి నోదార్చి ♦ సీత వినుము
నేను వాల్మీకి యనువాఁడ ♦ నీదు తండ్రి, గారికి గురుండ నమ్ము మో♦కమలనయన.

వ. అనుచు మఱల నిట్లనియె. ౨౯౦

ఆ॥ అమ్మ వగవకమ్మ ♦ యాశ్రమ మిదె సమీ,పమ్మునందుఁ గలదు ♦ పరమసాధ్వి
లెమ్ము రమ్ము నా గృ♦హమ్ము నీ తండ్రి గృ,హమ్ముగాగ నెంచు♦మమ్మమదిని.

క॥ ఈకరణి విభుఁడు విడుటకు, నా కతిరోషంబు వొడమె ♦ నవలామిన్నా
శోకింపకు మన జానకి, వ్యాకులత నడంచి కొంత ♦ స్వస్థతఁ గాంచెన్. ౨౯౨

వ॥ ఇట్లు నాకుభవుండు దుఃఖపూర్ణాకులేక్షణ యగు సీతను సాంత్వవచనంబుల నోదార్చి మునిబృందనిషేవితం బగు దన యాశ్రమంబుఁ జేర్చె నంత. ౨౯౩

సీ॥ వైదేహి తాపస ♦ వనితల కతిభక్తి, వందనంబులు చేసె ♦ వారు ప్రేమ
నవనిజఁ బరిరంభ ♦ ణాదుల సంతుష్టిఁ, బరపి గోష్ఠియుఁ గొంత ♦ జరిపి రంత
ఘనదారువులచేత ♦ మునివరు శిష్యులు, నిర్మించి రటఁ బర్ణ ♦ నిలయ మొకటి
యందు సీత తదాజ్ఞ ♦ నధివసించి మనంబు, నందు శ్రీరఘురాము ♦ ననుదినంబు

ఆ॥ స్మరణ సేయు చెపుడు ♦ సంయమీంద్రుని పాద, సరసిజార్చనంబు ♦ సలుపుచుండి
పండ్లు దుంప లెలమి ♦ భక్షణ సేయుచు, ఘస్రములను గొన్ని ♦ గడపె నంత. ౨౯౪

తోదకము॥ కాలమునందునఁ ♦ గాంచె సుజనులన్, మేలిగొనంబుల ♦ మీఱెడి ఘనులన్
వేలుపు వైద్యుల ♦ పేరిమి యడఁపన్, జాలిన నిర్వురఁ ♦ జక్కని సుతులన్. ౨౯౫

వ॥ అంత సీత శ్రీరామప్రతినిధు లగు పుత్రులఁ గాంచుట విని వామలూరుభవుండుఁ బ్రహృష్టాంతరంగుండై వచ్చి. ౨౯౬

తే॥ జాతకర్మాది పరమ సం ♦ స్కారములను, గుశలవమ్ములఁ దా సమ ♦ కూర్చి చేసె
నందుచేతను కుశలవు ♦ లనెడుఁ బేర, వారుఁ బ్రఖ్యాతిఁ గనిరి తా ♦ పసకులేంద్ర.

ఆ॥ అప్పుడు జనకతనయ ♦ యత్యంత హృష్టచి, త్తాబ్జ యగుచుఁ బొల్చె ♦ నా త్రియామ
లక్ష్మణానుజుండు ♦ లవణాసురుని జంపి, వచ్చె నటకు వీర ♦ వరులతోడ. ౨౯౭

తే॥ అంత ముని శత్రుమథనుని ♦ నర్హ్యవిధులఁ బూజలొనరించి మీ రామ ♦ మూర్తితోడ
సీత పుత్రులఁ గని యిటఁ ♦ జెలఁగుననుచుఁ, జెప్పఁబోకుము ముందునేఁ ♦ జెపుదునయ్య.

వ॥ అనుచు నుడివిన వల్లె యని శత్రుఘ్నుండు జనియె నంత. 300

క॥ వ్రతివర సీతాసుతు లతి, కుతుకత ఫలమూలము ♦ లను గొని తిని మునికిన్
నతిఁ జేయుచు సితపక్షు, ప్రతిపచ్ఛశి మాడ్కి వృద్ధి ♦ వడసిరి పేర్మిన్. 301

ఉ॥ వేదవిదుండు మౌని సర ♦ విన్ వడుగుల్ దరిఁ జేసి తాఁ జతు
ర్వేదము లంగముల్ గఱపి ♦ వీనరవోవక శ్రద్ధగా ధను
ర్వేదముఁ గావ్యరూపరఘువీ ♦ రుకథన్ జదివించి వైరిరా
డ్భేదచణంబులై తనరు ♦ విండ్లను రెంటి నొసంగి క్రమ్మరన్. 302

క॥ కరవాలంబుల రెంటిని, దరుగని సితమార్గణములఁ ♦ దనరారెడి మే
ల్పరధుల రెంటిని శరములఁ, జిరుగని కవచముల రెంటిఁ ♦ జిఱుతల కిచ్చెన్. 303

వ॥ అంత నా సైతేయులు ధనుర్ధరులు ధనుర్వేదపారగులై జంటఁబాయక దస్రుల వలెఁ దిరుగుచుండుట వీక్షించి విదేహరాజనందన పరమానందకందళిత హృదయారవింద యగుచు దుస్త్యజం బగు రామచంద్రవిరహంబు మఱచియుండె ననుటయు. ౩౦౪

శా॥ గాంగేయావనిభృచ్ఛరాసన నమద్గాంగేయగర్భాలన
ద్గాంగేయాచ్ఛధునీపవిత్రితకపర్దా శాక్వరేడ్వాహ సా
రంగాంచత్కర వారణామరరిపుప్రాణాపహారీ కృపా
పాంగా భక్తజనప్రియా గిరిసుతాస్వాంతాంబుజాహస్కరా! ౩౦౫

క॥ అమరార్చిత పదకమలా, కమలారి శిరోవిభూష కలుష సుశమనా
శమనప్రస్మయదమనా, దమునస్సోమార్కనేత్ర దానవహరణా. ౩౦౬

కుసుమవిచిత్రవృత్తము॥ కుసుమశరారీ కుజనవిదారీ,శశధరధారీ సనయవిహారీ
వ్యసనవినాశా హరిపదకేశా, భసితవిభూషా వరమునిపోషా. ౩౦౭

గద్యము

ఇది శ్రీమద్గౌర్త్యన్వయ పవిత్ర లక్ష్మీనారాయణార్యౌరసపుత్ర శ్రీ చింతలపాటి వంశ
క్షీరపారావారరాకాసుధాకరాయమాణ శ్రీ సూర్యనారాయణార్య దత్త
పుత్త్ర శ్రీరామచంద్ర కరుణాకటాక్ష వీక్షాసమాసాదితానవద్యోభయ
కవిత్వ విద్యావధాన రామమూర్తిశాస్త్రి కవ్యభిధానప్రణీతంబైన
రామాశ్వమేధంబునందు
సప్తమాశ్వాసము.



శ్రీ

గణాధిపతయే నమః

శ్రీరామభద్రాయ కరుణాసముద్రాయ నమః

రామాశ్వమేధము

అష్టమాశ్వాసము



కంఠ శివావల్లభ
వైకుంఠసఖా మహేశ ♦ భవభయనాశా
నాకాకరనుతపాద పి
నాకీ శ్రీ నందివాడ♦నగరేశ శివా. ౧

వ॥ అవధరింపు మనంతర కథాశ్రవణకుతూహలి యగు వాత్స్యాయనమునివరుం గాంచి వాతాశనవరుం డిట్లనియె. ౨

క॥ మునివర వింటివి కద యా, జనకతనయసుతులఁ గనిన ♦ చందం బిఁక వే
వినుమా వీరభుజనిక్రృం, తనచరితము నీవు సావ♦ధానుఁడ వగుచున్. ౩

—♦ సేనలతో శత్రుఘ్నుఁడు లవునితోఁ బోరఁ జనుట ♦—

ఆ॥ భటుల విరిసిపడిన ♦ బాహువులం గని, శత్రుహంత క్రోధ♦సహితుఁడగుచు
రోషదంశితాధ♦రుం డయి మిమ్మిట్లు, చేసినట్టి వీరుఁ ♦ జెప్పు డిపుడు. ౪

తే॥ చనుచు వాని కరంబులు ♦ దునుమువాఁడ, నమృతభుక్కులు నాతని ♦ కడ్డువడిన
వీఁడ రాముని బలమును♦ జూఁడనట్టి, వట్టి మూఢుఁ డతండు నా ♦ బలముఁ గనుఁడు. ౫

క॥ ఎక్కడఁ గలఁ డా వీరుం, డెక్కడ నున్నది తురంగ ♦ మెవ్వండైనన్
జిక్కఁగఁ బట్టునె నిద్రం, జొక్కెడు సర్పమును దాని ♦ చురుకు దెలిసినన్. ౬

వ॥ ఇట్లు నుడువు శత్రుఘ్నుని నుడులు విని మిక్కిలి దుఃఖితులైన వీరభటు లయ్యా రామప్రతినిధి యగు నొక బాలుండు మన హయంబుఁ గట్టి మమ్మిట్లు చేసె నని చెప్పిన నాతండుఁ గ్రోధతామ్రాక్షుం డగుచు సేనానిం గాంచి యిట్లనియె. ౭

తే॥ కడక సేనాని మన కిటఁ♦ గల్గుసైన్య, మంతయును బన్ను మొక్క వ్యూ♦హంబుఁగాఁగ
బాహుబలశాలి యాతండు ♦ బవరమునకు, జాగరూకతతో నిప్పు♦ డేగవలయు. ౮

తే॥ ఇట్టి గాంభీర్యధైర్యము ♦ లిట్టిశౌర్య, మెవ్వనికినైనఁ గలదె యీ ♦ యిలను గాన
నస్మదీయతురంగమ♦హరుఁడు హరుఁడు, బాలుఁడా లేక దనుజవి♦ఫాలుఁ డేమొ. ౯

క॥ కావునఁ గదనముఁగాఁదగు, వేవురతో నేగవలయు ♦ విను నిర్భయుఁడై
వావిరి నున్నాఁ డాతం, డే వెరవిడి నైన నీతి ♦ విడిపింపవలెన్. ౧౦

వ॥ అనుచు నాజ్ఞాపింపఁ గాలజిత్తుం డట్లసేసె, నంత శత్రుఘ్నుం డాతని ముందిడి
కొని చతురంగబలంబులతోఁ బుడమి గ్రక్కదల నడచుచుండె, నప్పుడు గాల
జిత్తు ముం దరిగి రామప్రతిబింబంబుచందంబునఁ బొల్చు లవుం గాంచి హితవచ
నంబుల నిట్లనియె. ౧౧

క॥ బాలక రాముం డతిబల,శాలి మహావీరుఁ డతని ♦ సవనహయంబున్
జేలవయి గట్టితివి జయ,శీలుఁడ సేనానిఁ గాల♦జిత్తను వాఁడన్. ౧౨

క॥ రామసమానుని నిన్ననఁ, బ్రేముడి జనియించె లోన ♦ బింకము విడి మా
రాముని తురగము విడు మీ, వామున విడకున్నఁ బ్రాణ♦హానియ వచ్చున్. ౧౩

వ॥ ఇట్లు పలుకుచున్న కాలజిత్తునివచనంబులు విని లవుండు నవ్వుచు నీషదమర్షం
బున నిట్లనియె. ౧౪

క॥ పోవోయి కాలజిత్తా, నీవా నా ప్రాణహాని♦నిం జేసెదవో
మీ వాజిఁ గట్టి తెంచును, వేవేగ నతనికిఁ జెపుము ♦ విడచితి నిన్నున్. ౧౫

తే॥ నీవు శూరుఁడ వగుదువు ♦ నీతివాక్య,ములను బల్కితి వైన నీ ♦ వలన నాకు
భయ మొకించుకలేదు నీ♦వంటివారు, లెక్కయే కోటులైనఁ జ♦లింపఁ గలన. ౧౬

ఆ॥ ఎట్టిశూరు లన్న♦దిషు సముద్భవ మరు,ద్వ్రాతములను దూది ♦ వడువు దోప
నెగిరిపోదు రెటకొ ♦ యింతకు వినుము మ,దంబకృపయ కార♦ణంబు సుమ్ము. ౧౭

ఉ॥ నిండుదయన్ ద్వదంబ యిడె ♦ నీ కభిధేయముఁ గాలజిత్త బల్
పండిన దొండపండునకుఁ ♦ బైపసయే కద లోన గట్టి యే
ముండును నట్టిదే యిదియు ♦ నోడక కాలుని నజ్జయించి నీ
కుండిన పేరు సార్థకము♦నొందఁగఁ జేయఁగఁ జూపు సారమున్. ౧౮

వ॥ అనిన; ౧౯

ఆ॥ వజ్రనిభములైన ♦ వాక్కుల కా కాల,జిత్తు ప్రబలరోష♦చిత్తుఁ డగుచు
చిరుత నీదు నామ♦మెరుఁగఁ గులంబును, శీలమును వయస్సుఁ ♦ జెప్పు మతియు. ౨౦

క॥ పదచర రథచరులకు నిటు, కదనము ధర్మంబె మెట్లు ♦ గడఁగుదు వనినన్
మది క్రోధముఁ బొదలగ లవుఁ, డెదురై సేనానితోడ ♦ నిట్లని పలికెన్. ౨౧

ఆ॥ ఏమి కులముతోడ ♦ నేమి శీలంబుతో, బాహుబలముఁ జూప♦వలయుఁగాని
చెప్పు నామ మనినఁ ♦ జెప్ప నేననుట మే,లా పరాళికంఠ♦లవుఁడ లవుఁడ. ౨౨

ఉ॥ జాగిఁక నేలఁ జేతుఁ బద♦చారిగ నిన్నని విల్లు నారితో
బాగుగఁగట్టి దానిఁ బరి♦పంథులచిత్తము భీతినొందఁగా
మ్రోగఁగఁజేసి నాకుభవు♦మ్రొక్కి యనంతర మంబకు న్మదిన్
జాగిలిఁజేసి ప్రాణహర♦శాతశరంబుల నేసె వానిపై. ౨౩

వ॥ అంతఁ గాలజిత్తు ప్రళయకాలకాలుండు వోలె దుర్నిరీక్ష్యుండై శరాసనంబు సజ్యంబుఁ గావించి నిశితశరంబుల లవుహృదయంబుఁ గాడఁ బఱపునంత నతండు.

సీ॥ తచ్ఛరంబుల శత♦ధాఖండములఁ జేసి, సేనాని నెన్మిది ♦ శితశరముల
విరథునిఁ జేయ నా ♦ వీరుఁడు మదగజ, మెక్కిరా నంతలో ♦ నిషుదశకముఁ
గూర్చి విల్లున నవ్వ♦గొనుచు గుఱిగనేయఁ, గూలి రనేకులు ♦ గుదులుగాగ
నప్పుడు గాలజి♦త్తాతనిఁ గని డెంద, మందున నతివిస్మ♦యంబు నొంది

తే॥ వీరభీతిదమై పది♦వేలపుట్ల, యినుముతోఁ జేసినట్టి గ♦ద నిరుకేలఁ
బట్టి త్రిప్పుచు వైవ నం♦బరమునంద, లవములుగఁ జేసె ములుకుల♦లవుఁడు దాని.

— ♦ లవునిచేఁ గాలజిత్తు మడియుట ♦ —

క॥ అది గని పరిఘముఁగొని లవు,నెద గురిగని విడువ దాని ♦ నిరుతునకలుగాఁ
జదిపి మహోగ్రుండై లవుఁ, డెదురై కనులెఱ్ఱజేసి ♦ యిట్లనియెఁ గ్రుధన్. ౨౬.

క॥ ఏనుగుపై నెక్కితి నని, యీగడమా యింత కొంచె ♦ మాగుము నీ యా
యేనుగు పీనుగ యనుచు బి,ఱానఁ గరఖరాసిఁ గరిక♦రంబును నరికెన్. ౨౭

తే॥ దంతపాదంబులను బట్టి ♦ దంతిమస్త,కమున కెగఁబ్రాకి సేనాని♦ కవచమకుట
ములను జీలిచి వేల్పేల ♦ ముక్కలుగను, జుట్టువట్టుక పడద్రొ♦బ్బె♦క్షోణియందు.

క॥ పతితుండై లేచి యతం, డతికుపితుం డగుచు ముష్టి ♦ నక్కునఁ బొడువన్
వెతనొందియుఁ జలియింపక, శితశరముల లవుఁడు బిట్టు♦జించె నురంబున్. ౨౯

తే॥ దూపటిల్లుచు సేనాని ♦ దుహృదభేద్య, దృఢతనుత్ర శిరస్త్రముల్ ♦ దివిరితాల్చి
కుండలీకృతధన్వుఁడై♦కోరలు లవునిఁ, జురచురంజూచి క్రుధఁబండ్లు♦గొరికికొనుచు.

క॥ కరవాలంబును గొని పై, కరుదేరగఁ జూచి లవుఁడు ♦ హస్తము నరుకన్,
గరవాలము హస్తముతో, విరిసిపడియె నతఁడు గోప♦వివశుండగుచున్. ౩౧

తే॥ వామహస్తంబునను గద ♦ వట్టి కొట్ట,వచ్చు సేనాని కేల్ శిత♦పత్రిదరములను
ఖండనము సేయ నంగద ♦ గదలతోడఁ, బడియె నంతటఁ గలగుండు♦వడియె సేన.

ఉ॥ అప్పటికిం గ్రోధంబు మది ♦ నాపక యా దళవాయి కాండ్లచేఁ
గుప్పని గూరఁదన్నఁ బలు♦గొమ్ము మెకంబును బూలదండతోఁ
గుప్పిన యట్ల నుండ నగి ♦ క్రూరశరంబుల రెంట రెండు గాం
డ్లొప్పరికింపకం దునిమె ♦ నుద్ధతుఁడై లవుఁ డప్పు డాతఁడుం. 33

క॥ తలచేతఁ గ్రిమ్మఁదొడఁగిన, బలె యేమనవచ్చు నితని ♦ పౌరుష మనుచుం
దలతల మని తరవారిం, దలఁదరిగె సమకుటముగను ♦ ధరఁబడె నదియుం. 34

క॥ దళవాయి పొలియ వారల, దళమున హాహారవంబుఁ ♦ దలకొనె వీరుల్
దలకడచి లవునితోడం, దలపడిరి మహోగ్రులగుచుఁ ♦ దరతరములుగాం. 35

వ॥ అంత లవుండు ప్రళయకాలంబున మహార్ణవంబును వరాహంబువోలె ఘూర్ణిల్లుచు సేనాపారావారంబు సొచ్చి యందరి కన్నిరూపులై శరపరంపరల శతాంగంబుల నురువుచు మాతంగంబుల నరుకుచు హయంబుల లయంబు నొందించుచుఁ గాల్బలంబుల మడియింపుచు ధ్వజంబుల గెడపుచుఁ బతాకంబులఁ బడనేయుచు ఛత్రంబులఁ బొడిసేయుచు స్వశరభిన్నమదకుంభికుంభపతన్మౌక్తికంబుల సర్వాంసహారమణికి నూతనాలంకారంబు గల్పించుచు నిట్లు చతురంగబలంబుల మట్టి మల్లార్చుచుండ నప్పుడుఁ బొడియగు నడిదంబులును నుసుమగు శరంబులును విదళితంబు లగు పదములును జెక్కలగు నక్కలును, ముక్కలగు చెక్కులును గోతవడిన చేతులును వమ్ములగు నెమ్ములును దుత్తుమురగు గత్తళంబులును దునుకలగు పునుకలును నీరికలగు నూరువులును గల్గి మస్తకోపలంబుల మేదఃపంకంబుల నస్థిచూర్ణసైకతంబుల శిరోజశైవాలంబుల హయశిరోగ్రాహంబులఁ గరికరకుంభీరంబుల రథాంగకమఠంబుల శంఖమీనంబుల భయంకరం బగు శోణితమహానది ప్రవహింపందొడంగె నందుఁ గూలు మణిచిత్రిత కల్యాణమయ పల్యాణరుచిరంబులగుఁ గంఖాణంబులును బృందారకులు మందాకినింబోలె రథంబులనుండి క్రిందికిఁబడు ధనుర్ధరు లగు రథికులును లవుని పరాక్రమంబు సహింపనోపక రోషావేశంబున నాడులు గరచుచు నొడలెరుంగక కయ్యంబునకు వెలువడి కుత్తుకబంటియైన నడాడక ప్రవాహవేగంబునఁ గొట్టికొనిపోవు కదనవిశారదు లగు కాలిబంటులును గల్గి కేశకీకస భూయిష్ఠంబై శ్మశానంబువోలె భయంబు గొల్పుచున్న రణరంగంబుఁగని యిందొక్కండైనఁ బ్రతికియున్న వాఁడుఁ గలండే యని పరిశీలించి కానక యత్యాశ్చర్యమగ్నులై తనుఁ గొనియాడు నిలింపుల ప్రశంసావాక్యంబులు వినుచు లవుం డన్యాగమన కుతూహలాయత్తచిత్తుండై యుండె నంత నదృష్టవశంబున నే మూలనో యొదిగియున్న యొకరిద్దరు భటులు శత్రుఘ్నుం జేరంబోయి యిట్లనిరి. 36

తే॥ అయ్య జోహారు విను మద్భుతాహవాత్తి, నిపుణుఁ డగు నొక్క శిశువుచే ♦ నీల్గెఁ గాల
జిత్తనంగను విని శత్రుజిత్తు క్రుధను, బండ్లుగొఱుకుచు వారితోఁ ♦ బలికె నిట్లు.

సీ॥ భటులార మీ కిది ♦ పరిహాసమా లేక, కపటమా వెఱ్ఱియా ♦ కనఁగ మదమ
కాలజిత్త న రిపు ♦ గణదారణుఁడు యుధి, శమనునకును దురా ♦ సదుఁ డతండు
బాలకుచేతను ♦ గూలునే యన నృపు, నాలాపములకు ని ♦ ట్లనిరి భటులు
మదమత్తతాదులు ♦ మా కేమియును లేవు, నిజమయ్య లవునిచే ♦ నీల్గు టతఁడు

తే॥ బాలుఁ డనరాదు మా పాలి ♦ కాలుఁడయ్య, సైనికుల నెల్ల క్షణములోఁ ♦ జంపెనయ్య
చేయఁదగు కార్య మేదియో ♦ చేయుమయ్య, బొట్టెయని సాహసముఁ జేయఁ ♦ బూనకయ్య.

క॥ అను మాటలు విని లక్ష్మణు, ననుజన్ముఁడు సుమతిఁ గాంచి ♦ యనె నో మంత్రీ
మన మిప్పుడు సేయందగు, పని యెదియో తెల్పు మతఁడు ♦ బాలుం డగునే. ౩౯

వ॥ అనుటయు మంత్రి యిట్లనియె. ౮౦

—♦ లవునిచేఁ బుష్కలుండు మూర్ఛనొందుట ♦—

మ॥ సుమతీ వీతి హరించినట్టి పృథుకుర్ ♦ శూరుం గనుంగొంటివే
సమరంబందు సముద్రతుల్య బలముర్ ♦ సర్వంబుఁ జక్కాడె నా
యమివర్యుం డగు నాకుజన్ముఁ డిదె ♦ యావాసమా క్షత్రియుల్
సమదారిందమ సంభవింపదు నివా ♦ సం బిందు నన్చేయఁగార్. ౮౧

తే॥ ఈతఁడు నగారి కావచ్చు ♦ నీర్ష్య దీని, నాహరింపఁగ నెవ్వాని ♦ కవసరంబు
లేక సవనారి కావచ్చుఁ ♦ గాకయున్న, నీ హయంబు హరింపఁగ ♦ నెవరితరము.

వ॥ అని చెప్పి సుమతి మఱియు నిట్లనియె. ౮౩

ఆ॥ వైరవారిలోక ♦ భయదుఁడౌ నీ మన, కాలజిత్తువంటి ♦ కడిఁదిజోదుఁ
జంపెనతనితోడ ♦ జగడంబునకు నేగఁ, గలఁడె పుష్కలుండు ♦ గాక యొరుఁడు. ౮౪

తే॥ వీరభటబృందములతోడ ♦ వివిధయుద్ధ, నిపుణులైనట్టి నృపులతో ♦ నీవుఁ బోయి
తెమ్ము త్రుంపక యతని బం ♦ ధించి రామ, మూర్తికిని జూపెద నుమది ♦ ముదముఁ బొదల.

వ॥ ఇట్లు వలుకుచున్న సుమంత్రుని వచనంబులు విని శత్రుఘ్నుండు సకల సైనికుల రావించి మీరు ముందరుగుఁ డేను మీ పిరుందన వచ్చుచున్న వాఁడ ననిన వారు ధనుష్టంకారములు సేయుచు సకలాయుధంబుల ధరించి లవునిఁ జేరం బోవునంత వీరభట పూరితం బగు నా సైన్యంబుం గని. ౮౬

చ॥ అతిబలశాలి యీతఁ డిసు ♦ మంతయు జంకక నా భటావళిన్
గొతుకక నడ్డు లేక్కపెను ♦ గుంపుగ నెంచి మదిన్ మొకాల రే

ద్వితమున నొక్కగంతుఁగొని ♦ విల్లొక్కరయింపుచు వాడిముల్కులన్
ప్రతిభ భటాళిపైఁ బరపె ♦ వందలు వే ల్పదివేలు లక్షలున్. ౪౮

క॥ ఆరోపగ్రథితులగుచు మ, హారోషమునన్ గలంగి ♦ యరె యితఁడు మహా
వీరుం డని మదినెంచుచు, వారందరుఁ బరవసమున ♦ వచ్చిరెదురుగాన్.

తే॥ చుట్టు భ్రమి లేదుగా వచ్చి ♦ చుట్టుకొనిన, వీరుల ననేకులను జూచి ♦ వేగవిల్లు
నందు నారిని బంధించి ♦ యంబకములఁ, బరపఁదొడఁగెను రోషదు ♦ ర్భరుఁడు లవుఁడు

వ॥ వాత్స్యాయన మునీంద్రా భ్రమముల విధంబు వివరించెద విను మొక వేయి యోధులు గలది మొదటి భ్రమియును బదివేల యోధులు గలది రెండవదియును నిఱువదివేల యోధులు గలది మూడవదియును నేఁబదివేలు గలది నాల్గవదియును లక్ష యోధులు గల దైదవదియును లక్షపైఁ బదివేలుగలది యారవదియు రెండులక్షల యోధులు గల దేడవదియునుగా నెరుంగుము.

తే॥ అట్టిభ్రమములేడుగ్రమమున ♦ జుట్టుఁదిరిగె, నడుమదావాగ్ని చందాన ♦ బుడుతఁడుఁదగె
ఖరశరార్చుల భ్రమములను ♦ గాల్పఁదొడఁగె, నప్డు వీరుల మదిని ధై ♦ ర్యంబు లుడిగె.

క॥ ఒక భ్రమి ఖడ్గంబులచే, నొక భ్రమి శరములను గదల ♦ నొక భ్రమణము వే
రొక భ్రమి ప్రాసంబుల, నిం,కొకటిని గుంతముల నిట్లు ♦ లోఁగిఁబొడిఁ జేసెన్. ౫౨

ఆ॥ ఏడు భ్రమములనిట్లు ♦ లేచిన శరత్తున, నభ్రపటల ముక్తుఁ ♦ డైన కుముద
బాంధవుండు వోలె ♦ వసుధాసుతాసూతి, మెరయుచుండె బాణ ♦ కిరణుఁడగుచు.

క॥ అరిమురిఁ గరవాలంబునఁ, గరికరములు నరుకుచు నడు ♦ గడుగులఁ బరు వే
దరుగుచు శరముల నురుముచు, నరుల భటుల శిరము లడఁచె ♦ నరదములగదన్.

ఆ॥ పేరువాడు చిట్లు ♦ గారింపఁ బీన్గుల, బారు క్రిందఁ బోయి ♦ దూఁగువారు
చేరువారు పడిన ♦ తేరులచాటుకుఁ, బారువార లైరి ♦ భటులు భీతి. ౫౫

వ॥ ఇట్లు లవశిలీముఖ నిపీడితులై పరచిన సైనికులంగని పుష్కలుండు రోష పూరిత లోచనుండై సుదృఢహయశోభితం బగు రథంబెక్కి రేరే డింభక నిలునిలు మని యదల్చుచు సమీపించి యిట్లనియె. ౫౬

తే॥ కాలి నడనున్న నీతోడఁ ♦ గదన మెట్లు, నేతు మద్దత్త జవహయా ♦ న్వితమౌ శ
తాంగమందునఁ గూర్చుండు ♦ మంత దురము, నేతు నీతోడ నన నవె ♦ సీతకొడుకు.

ఆ॥ పరగ నీ వొసంగు ♦ నరదము పైనుండి, దురమొనర్ప నాకు ♦ దురితమబ్బు
జయమునందియంబ ♦ యయిన మేమేదాన, ములఁగొనంగ బ్రాహ్మ ♦ ణులముగాము.

ఉ॥ ఎప్పుడు దానముల్ ద్విజుల ♦ కిచ్చెడి క్షత్రియజాతివార మే
మిప్పుడు నేతు ముక్కలుగ ♦ నీవు గనుంగొన నీ శతాంగ మీ

వప్పుడుఁ బాదచారి వగు ♦ దప్పుడ నేను దురం బొనర్చెదన్
దప్పదటన్నఁ బుష్కలుఁడుఁ ♦ దద్దయు విస్మితుఁడై మనంబునన్. ౫౯

క. ఈతని ధైర్య స్థైర్యము, లీతనిశౌర్యంబు బలము ♦ నెందునఁ గనసం
చాతఁడు ధనువెక్కిడి కడు, శాతశరము వింటఁ గూర్చెన్ ♦ సమయములోనన్.

ఉ॥ కోపసమేతుఁడై లవుఁడు ♦ కోయని యార్చిన్ కరస్థవిస్ఫుర
చ్చాపముద్రుంప నింకొకటి ♦ సజ్యము సేయుచు నుండు నంతలోఁ
దాపసవర్య పుష్కలు ర♦థం బెల నవ్వుచు నుగ్గునేసె నా
చాపరథంబు లిట్లు నిము♦సంబునఁ బోవఁగ విస్మితాత్ముఁడై. ౬౧

తే॥ ఈతఁ డతివీరుఁ డని మతి♦నెంచి తాఁబ, దాతి యగుచును భారతి♦ జాతరుట్స
మేతుఁడై కుశుతమ్మున ♦ కెదుటనిల్చెఁ, జూతమని సురతతి దివి ♦ సొరిదిఁబొల్చె.

క. ఇద్దరు బాణాసనధరు, లిద్దరు రక్తప్లపృష్టు ♦ లిద్దరు శస్త్రా
త్యుద్ధతు లన్యోన్యశరా,విద్ధతనులు దుల్యు లన్ని♦విధముల నిర్వుర్. ౬౩

తే॥ ఇరువు రన్యోన్య స్వస్వజ♦యైషిణులును, నిరువు రన్యోన్యహననస♦మీప్సితులయి
శరవణోద్భవపాకశా♦సనసుతు లన, నలరి రిరువురు మురభిత్పు♦రాగు లనగ. ౬౪

క॥ ఘోరరణాంగణమున నిటు, వారిద్దరు బోరి రందు ♦ భారతి యనె నో
శూరశిరోమణి నీ సమ, వీరుని నే నెందుఁగాన ♦ విశ్వములోనన్. ౬౫

క॥ శితశరముల నీ శిరమును, క్షితిఁ బడఁగాఁ జేతు నెచటి♦కిన్ బాఱక సం
యతుఁడ వయి ప్రాణవాయువు,లతులితగతిఁ గాచికొను మ♦హాయనశూరుల్! ౬౬

వ॥ ఇట్లు పలుకుచు ములుకులగములఁ బుడమి నాకసంబునుం గప్పి శరపంజరంబునఁ
జిక్కఁజేయ నాతండుఁ బుష్కలునితో నిట్లనియె. ౬౭

ఆ॥ తెప్పరముగ నాకు ♦ గొప్ప బాణంబుల, నొప్పి కలుగ నిట్లు ♦ గుప్పి తీవు
గొప్పతనముఁ జెప్పు♦కొనవచ్చులే యని, త్వరగ నా శరాళి ♦ నరకి యనియె. ౬౮

తే॥ భారతీ మత్కరాఘాత♦భయముచేత, శోణిత పరిప్లుతుండవై♦ క్షోణియందుఁ
గూలెదవు సుమ్ము నీదుప్రా♦ణాలఁ గాచి, కొమ్మన లవుండు, భారతి♦ కోపియగుచు.

సీ॥ బవరంబునను నతి♦బలుఁడు శూరుం డీ ల,వుండని మది నెంచు ♦ చుండునంత
నాతండు కుపితుఁడై ♦ యరివిదారణ మతి, నిశిత మాశీవిష♦నిభశరంబు
విల్లున సంధించి ♦ విడువఁగా జాజ్వల్య,మానమై యది చాల ♦ మండిపడుచుఁ
బోరఁ గాడఁగరాగఁ ♦ బుష్కలుం డద్దాని, ఖండించె మధ్యలో♦ ఖరశరమున

తే॥ నందు కతికోపుఁడై లవుఁ♦డతి నిశాత, బాణమొక్కండు విలుఁజేర్చి♦పట్టితిగిచి
బిట్టువిడువఁగ నదిరొమ్ముఁ♦బ్రిదులఁజేయ,మూర్ఛమునుఁగుచుఁబడె నేలఁ♦బుష్కలుండు.

—♦ హనుమంతుఁడు కపటమూర్ఛ నొందుట ♦—

క॥ పడినట్టి పుష్కలుం గని, వడముడికొమరుండు వడిగ ♦ వచ్చి భుజముపై
నిడికొని చని శత్రుఘ్నుని, కడ నుంచినఁ జూచి యతఁడు ♦ గడు దుఃఖితుఁడై. ౨౧

తే॥ అక్షరాక్షసహర నీ స♦మక్షమంద, యింతపని యేల జరిగె నీ♦వేగి వేగ
బాలకుని ద్రుంచి రమ్మన♦ వాయుసూనుఁ, డీతఁ డతిబలుఁ డని మది♦నెంచి మించి.

ఉ॥ బూరుగమ్రానుఁ దెచ్చి కడుఁ ♦ బూనికతో లవు మస్తకంబునన్
భోరునవైవ నాతఁ డొక ♦ భూరిశరంబున నుగ్గుసేయ నా
మారుతి క్రోధియై మఱల ♦ మ్రాఁకులు వేరులతోడఁ దెచ్చి ప
ల్మారు లురశ్శిరంబు లురు♦లన్ బడనేయుచు నుండెఁ బెక్కటిన్. ౨౩

క॥ ఏయే వృక్షంబుల నా, వాయుతనూజుండు మీఁద ♦ వైవఁ దొడఁగెనో
యాయావృక్షంబుల లవుఁ, డాయతగతి నుగ్గుగాఁగ ♦ నడఁచెఁ గ్రమమునన్. ౨౪

తే॥ అంత హనుమంతుఁ డాగ్రహ♦వ్యగ్రుఁ డగుచు, గండశైలాభశిలలను♦గడకఁ దెచ్చి
యొక్కమొగి నెత్తిమీఁదఁ బ♦ల్లూచివైవ, యంత్రికాభిన్నరజ మన♦ నంబకములఁ
చూర్ణముగఁ జేసె లవుఁడు దు♦త్తుమురుగాఁగ. ౨౫

వ॥ అంత, ౨౬

తోటకము॥ ఘనుపొప్పఁగ మారుతి ♦ పుచ్ఛమునన్
దనుఁ జుట్టుచు నుండగఁ ♦ దల్లిని లోఁ
గొనుబత్తిఁ దలంచుచు ♦ వీరునిఁ దో
కను ముష్టిఁ గడున్ నలి♦గాఁ బొడిచెన్. ౨౭

క॥ ఆ పోటుల బాధలచే, నా పావనిఁ బట్టలేక ♦ హనుమంతుఁడుఁ దా
నేపరి విడువగ నాతఁడుఁ, గోపంబున బాణవృష్టిఁ ♦ గురిపించెఁ బయిన్. ౨౮

సీ॥ పావని దుర్వార♦బాణఘాతంబునఁ, గడు నొచ్చి యిది వాన ♦ జడియ నిక్క
మీ రీతి శరముల ♦ నెవ్వఁడుఁ బరగించుఁ, గడు దెప్పరంబయ్యెఁ ♦ గలన నుండఁ
బారిపోదు నటన్నఁ ♦ బరిహసింతురు జనుల్, స్వామికి లజ్జయు ♦ సంభవించుఁ
బరమేష్ఠివరమున♦మరణంబులేదు మూ,ర్ఛయగాని యకట యీ♦ సమయమందుఁ

ఆ॥ జేయఁదగినదేది ♦ పాయని కష్టంబు, సంభవించె రిపుని ♦ శత్రుహంత
యే జయించునంత♦కే నా జయముఁగోరు,చుండి లేని మూర్ఛ ♦ నుండువాఁడ.

తే॥ ఇట్లు హృదయంబునను నిశ్చ♦యించి సకల,శూరు లద్భుతమందుచుఁ♦జూచుచుండఁ
బడియెఁ బెనుమూర్ఛ నొందిన♦వానిరీతి, నంతఁ జెలరేగి నృపతుల♦ నడఁచె లవుఁడు.

— ♦ లవ శత్రుఘ్నుల యుద్ధము ♦ —

మ॥ హనుమంతుండు రణోర్విఁ మూర్ఛిలుట తా♦నాలించి శత్రుఘ్నుఁ డీ
హనుమంతుం డిటులయ్యెఁ జేయఁదగు గా♦ర్యంబేది యా బాలుఁడో
ఘనబాహాబలశాలి నేన చతురం♦గవ్యూహముల్ గొల్వఁగాఁ
గనకస్యందన మెక్కి-పోయి లవునిన్ ♦ గారించెదన్ ముల్కులన్. ౮౧

వ॥ ఇట్లు నిశ్చయించి సకల వీరబృంద పరివృతుండై చని ముందుఁ బ్రతివీర నిరీక్షణైకతత్పరుండును, ధనుర్ధరుండును శ్రీరాముండు బాలుండై రణరంగంబున నిల్చెనో యనునట్లు మారులేని పరాక్రమంబున వెలుంగు లవుం గాంచి శత్రుఘ్నుండు దన మనంబున నిట్లు వితర్కించె. ౮౨

క॥ నీలోత్పల దళనిభతనుఁ, డాలోలసరోజనేత్రుఁ♦డై రామక్ష్మా
పాలాకారంబునఁ దగె, బాలుం డెవ్వండొ యితని ♦ బల మే మందున్. ౮౩

తే॥ ఇతఁడు సీతాసుతుండౌట♦యే నిజంబు,దురమునను బుష్కలాదియో♦ధుల జయించి
వెలుఁగుచున్నాఁడుసింహంబు♦విధముఁదోఁప,మఱియొకనికింతవీర్యంబు♦మహినిఁగలదె.

ఆ॥ శక్తిలేని మాకు ♦ సంశయంబు జయంబు, నాలమందు వీరు♦లనదలైరిఁ
కేమిసేయ నేర్తు♦మీ తరి ననుచును, బాలుతోడ నిట్లు♦పలికె నృపుఁడు. ౮౫

ఉ॥ భూమిఁ బడంగఁ జేసితి చ♦మూపతులన్ నృపులన్ క్షణంబులోఁ
దామస మేల నీదు తలి♦దండ్రుల పేరెది చెప్పు మెప్పు మా
రాముని సత్వ మాతని తె♦రంగు నెరుంగవు చేసెఁ బ్రేతరా
డ్ధామనివాసు రావణు సు♦తప్రకరంబులతోడ వింటివే. ౮౬

ఆ॥ బాలకా యదృష్ట♦వంతుఁడ వగుదువు, విజయ మొంది తేది ♦ పేరుఁ జెపుము
కత్తలాని నేలఁ ♦ గట్టితి విపుడైన, విడు క్షమించి తీవు ♦ పిన్నవగుట. ౮౭

క॥ రమ్మా రామునిఁ జూడఁగఁ, గొమ్మా సొమ్ములను ధనముఁ ♦ గొల్లలుకాగన్,
దెమ్మా వీతిని వైశమ; ముమ్మాటికిఁ బోరువలదు ♦ బుద్ధిని గనుమా. ౮౮

వ॥ అనిన లవుం డిట్లనియె. ౮౯

ఆ॥ పేరుతోడ నేమి ♦ పితరులతో నేమి, కులముతోడ నేమి ♦ కువలయేశ
వయసుతోడ నేమి ♦ బవరంబు సేయఁగ, సారముండెనేని ♦ సలుపుపోరు. ౯౦

క॥ లేదేని మత్సహోదరు, పాదాలకు మ్రొక్కి చనుము ♦ బలమే యున్నన్
గాదా యా రాఘవునకు, సోదరుఁడవు వీతిఁగొనఁగఁ♦జూడుము బలిమిన్. ౯౧

వ॥ ఇట్లు పల్కుచు లవుండు మహోగ్రుండై శరపరంపరలచే నురశ్శిరోభుజంబుల నాట నేసె నంత శత్రుఘ్నుండు కుపితుండై బాలుండు బెదరునట్లు మేఘగంభీరం

బుగ విల్లు మొరయించి మొక్కలంబుగ నొక్కమొగి లెక్కలేని ములుకులఁ బఱపం దొడంగె నంత లవుండు నా శరంబుల లవంబులుగ ఖండించుచుండె నప్పుడు.

తే॥ కుశునితమ్ముని ములుకులు♦కుతల మాక, సంబు నెఱిఁగప్పె నిసుమంత♦సందు లేక
నిల వ్యతీపాతకృతదాన♦ఫలములు వలె, నలరె బహువిధముల నక్ష♦యంబులగుచు.

తే॥ తాపసోత్తమ విను జగ♦త్త్రాణుఁడైన, వీక శరపంజరముఁజొర♦లేకపోయె
స్వల్పకాలము జీవించు ♦ పంచజనుల, చొప్పు లిప్పుడు వేరుగాఁ ♦ జెప్పనేల. ౯౪

సీ॥ తచ్ఛరవ్యాప్తికిఁ ♦ దనలోన లవణారి ♦ విస్మయంబును జెంది ♦ వేలకొలది
శరములఁ బఱపె నా ♦ శరముల ఖండించి, కుశుని తమ్ముఁడుఁ గోప♦వశత నతని
విల్లును ఖండింప ♦ వేరొక ధను వాతఁ,డంది సజ్యము సేయు ♦ నంతలోన
ధనువుతోఁగూడ ర♦థంబును జూర్ణంబుఁ ♦ జేసె క్షణంబున ♦ శితశరముల

తే॥ అది గనుంగొని లవుఁగొని♦యాడి రంద, రష్ట శతుఘ్నుఁడశరాసు♦డరథుఁ డతుర
గుం డసారథి యగుచు వే♦రొండు తేరు,నందుఁ గూర్చుండి యభిముఖు♦డయ్యె ననిక్షి.

వ॥ ఇట్లు శత్రుఘ్నుఁడు విజృంభించి క్రోధావేశంబున నోడ లెరుంగక చిత్తజల్లు మాడ్కి నిశితాశుగంబులఁ బఱపఁ దద్బాణవినిర్భిన్నశరీరుండై రక్తంబు గారుచుండఁ బూచిన మోదుగ వడువున రణమధ్యంబున వెలుంగుచు శరసంధానచాతురీధురీణుండగు లవుండు గుండలీకృతచాపుండై తీక్ష్ణనారాచంబులఁ గవచంబుఁ జించి మకుటంబు వికలం బొనర్చి స్రవద్రక్తపరిప్లుష్టగాత్రుం జేయ నంత శత్రుఘ్నుం డత్యంతామర్షంబున.

తే॥ ప్రాణములఁగొనఁగజాలిన ♦ పదిశితాగ్ర,సాయకంబులఁ బరప నా♦క్ష్మాసుతాసు
తుండు వానిని దిలలంతఁ ♦ దుమురు చేసి, యష్టబాణంబులను డెంద♦మగల నేసె.

క॥ ఆ శరపీడితుఁడై లవ,ణాశరహరుఁ డతని లో మ♦హాబలుని జయా
వేశుని శూరాగ్రగు జిత,కాశినిగా నెంచి ముంచె ♦ ఘనశరవృష్టిన్. ౯౭

తే॥ అప్పు డతికోపియై లవుం♦డర్ధచంద్ర, తుల్య శితశర మొక్కటి♦ దొడిగి వింట
బిట్టువిడువఁగఁ దచ్ఛర♦విద్ధహృదయుఁ,డగుచు శత్రుఘ్నుఁ డరదంబు♦నందుఁగూలె.

సీ॥ శత్రుఘ్నుఁడటులమూ♦ర్ఛనుబొందఁగాఁగాంచి,సురథుఁడు విమలుఁడు♦సుమదుఁడు రిపు
తాపుఁడౌ నా రిపు♦తాపుఁడు వీరర,త్నాది మహావీరు ♦ లతనిఁ జుట్టి
ముట్టడింపుచు నెందుఁ ♦ బోయెదవో బాల,కా నిలు నిలుమంచుఁ♦గడకఁ గొంద
రడిదంబులను గొంద♦రరులఁ గొందరు శిత,బాణాలఁ గొందరు ♦ పట్టెసములఁ

తే॥ గొంద రీటెలఁ గొందరు♦ కుంతములను, గొందరు క్షురప్రములఁ బెల్లు♦గుందఁజేయ
వీరధర్మప్రచారులు ♦ వీరధర్మ, మగునొకో యంచును మహాగ్ర♦హామున లవుఁడు.

తే॥ పదిపదేసి శరంబుల ♦ బడలువడఁగఁ,జేసి నృపతుల మఱల ని♦శితశరౌఘ
వృష్టిచే ముంప నెడలేక ♦ వివశు లగుచుఁ, బారువా ర్మూర్ఛఁబడినట్టి ♦ వారలైరి.

ఆ॥ అంతలోన శత్రు♦హంతయుఁ దెలివొంది, బలముతోడ మఱల♦బవరమునకు
నరుగుదెంచి యెదుట ♦ నరుదెంచు లవుఁగని, పలికె విస్మయ ప్ర♦భరితుఁడగుచు.

మ॥ లవుఁడా ధన్యుఁడ వైతి విప్పు డవలీ♦లన్ మూర్ఛ నొందించి మా
ణవకుం డంచుఁ దలంపరాదు నిను న ♦ న్గారింపఁగా వచ్చితే
దివిషన్మూర్తివొ కాక నెవ్వనికి నా♦ర్తిం గుందఁ జేయం దగున్
భువిలో నెవ్వనిచేతనైన మును నే ♦ మూర్ఛన్ బడంగంటినే. ౧౦౩

మత్తకోకిల॥ ఓరిబాలక నా పరాక్రమ ♦ మోర్చియిప్పుడు చూడుమా
పారిపోకుము భండనస్థలి♦బండునట్టుగఁ జేతు నిన్
గ్రూరబాణ మిదే కనుంగొను ♦ కూర్చు చుంటిని విల్లునన్
ధీర యీ శర మొక్కదాని ని♦దే సహింపుము వచ్చెదున్. ౧౦౪

తే॥ లవణుఁ డే బాణమునఁగూలె♦బవరమందు,
యముని వక్త్రింబుతో సమ♦మై మహోగ్ర
మగుచు వెలిగెడి యా శర♦మపుడు విడచె
నది గనుంగొని లవుఁడిట్లు ♦ మదినిఁ దలచె. ౧౦౫

ఆ॥ కీలివోలె ఘోర♦కీలల వీరస,హస్రముల దహించు ♦ నట్టి దిది స
మస్తదిశలు వెలుగ♦మండుచు నేతెంచె, దీని నే నడంపఁ ♦ దివురు టెట్లొ. ౧౦౬

క॥ ఈతరి బలవంతుఁడు నా, భ్రాత కుశుం డుండెనేని ♦ రజముగఁ జేయన్
బ్రాతియె యాతని కిది ని,ర్భీతుఁడనై యతనియండ ♦ రిపుని నడఁపనే. ౧౦౭

తే॥ ఇటులఁ దర్కించుచుండఁగ ♦ నెద లవుండు,ప్రళయకాలానలోపమ♦ప్రదర మేగు
దెంచి తన హృదయంబు భే♦దింప మూర్ఛ,నొంది వీరశిరోలస♦దుర్వి నొరిగె. ౧౦౮

—♦ లవుని మూర్ఛ విని సీత దుఃఖించుట ♦—

ఉ॥ వైరివిదారణున్ లవుని ♦ భండనమందున మూర్ఛఁబుచ్చి సు
స్ఫారబలుండు శత్రుకుల♦భంజనుఁ డొంది జయంబు మోహనా
కారు శిరస్త్రధారు లవుఁ ♦ గాంచన స్యందన మందుఁ జేర్చిపోఁ
గోరుచునుండె నంత లవుఁ ♦ గూడి చరించెడి విప్రబాలకుల్. ౧౦౯

తే. క్షిప్రగతి నంద రప్పుడు ♦ సీతఁజేరి, పల్కిరి ట్లమ్మ నీ చిన్న♦పట్టి లవుఁడు
మౌని బలవంతుఁడగు నొక ♦ మహీపు సవన,వీతి బంధించె నదురును ♦ బెదరులేక.

సీ॥ అంత సేనలకు నీ♦యాత్మసంభవునకు, నతిభయంకర కల♦హంబుదనరె
నా జన్యమునఁ గాల♦యముఁడో యనంగ నీ, పట్టి సైన్యంబంత ♦ బారిసమరెఁ
బిదప శత్రుఘ్ను మూ♦ర్ఛ దొరలఁగాఁ జేసి, గెలుపొంది యా రణ♦క్షితిని మీరెఁ
దేరిన సౌమిత్రి ♦ క్రూరబాణంబుల, మురిసెడి నీ పట్టి ♦ మూర్ఛఁగూరె
తే॥ మావుఁగట్టకు మన మున్న♦మమ్ముదూరె, బ్రాహ్మసురలు వీరనాకను ♦మాటమీరె
నతఁడు లవు రథమునఁజేర్చి♦యరుగఁగోరె,నపుడు కుశుఁడున్న నింతసే♦యంగలారె.

చ॥ అనుటయు సీత దుఃఖమున ♦ హా యని మూర్ఛను జెంది లేచి యో
తనయ కృపావిహీనత న♦ధర్మమునన్ బసికూనతోడ నే
మని కలహం బొనర్చి వసు♦ధాధిపుఁ డిప్డు వడంగఁ జేసెరా
మనమున జాలిలేని నృపు♦మావును గట్టితి వేమి వచ్చెరా. ౧౧౨

తే॥ వారు దుర్ధరు లఖిలాస్త్ర♦పటువు లాఢ్యు,లరదములయందు నున్న వా♦రరయనీవు
విరథుఁడవు బాలకుండవు ♦ వెరవెరఁగవు, జన్యమెట్లు సమంబుగా ♦ జరిగెఁ బుత్ర.

క॥ రామత్యాగాసుఖమును, నే మిమ్ములఁ గండ్లఁ గాంచి ♦ నెట్టఁగలిగి తిం
కేమని బ్రతుకుదుఁ గానన, సీమను దిక్కెవరు నాకుఁ ♦ జెప్పుము తండ్రీ. ౧౧౩

క॥ రమ్మా నా కడకుఁ దురం, గ మ్మా నరపతికి నిచ్చి ♦ కడువేగముగాఁ
బొమ్మా యనఁ బోవఁడె యతఁ,డిమ్మాడ్కిని దుఃఖ మొందు ♦ టెరుఁగవు నీకై.

తే॥ భీమ బలుఁడును వీర శి♦రోమణియగు, నన్న కుశుఁ డున్న రణమున ♦నా నృపాల
వశ్యు విడిపింపఁడే ని న్న♦వశ్యమునను, నతఁడు లేకుంట దురదృష్ట♦మయ్యె నేడు.

ఆ॥ ఏమి సేయుదాన ♦ నెల్లదుఃఖములకుఁ, గారణంబు విధియ ♦ కాదె యనుచుఁ
గాలి బొటనవ్రేల ♦ నేల రాయుచుఁ గంట, నీరుఁ గార్చ చేడ్చె ♦ నీరజాక్షి.

వ॥ ఇట్లు దుఃఖింపుచు ద్విజబాలురం గాంచి సీత యిట్లనియె. ౧౧౪

ఆ॥ బాలులార నాదు♦బాలునిఁ బృథివీశుఁ, డెట్లు వడఁగఁజేసె ♦ నెచటి కరుగ
నెంచెఁ జెప్పుమని వ♦చించెడి నంతలో, వచ్చె విమతవిపిన♦వసుఁడుఁ గుశుఁడు. ౧౧౫

—♦ లవుని మూర్ఛవిని కుశుఁడు యుద్ధమున కరుగుట ♦—

సీ॥ వచ్చి కన్నీరు కా♦ల్వలుఁగాఁగఁ గార్చుచు, వ్యాకులమై పెల్లు, ♦ వగచుఁ దల్లిఁ
గనుఁగొని పల్కె నో ♦ జనని నేనుండఁగ, నింత వందురుచుంటి ♦ వేల నమ్మ
యీ మహాశివరాత్రి ♦ శ్రీమహాకాళేశ్వ,రునిఁజూడఁగా నుజ్జ♦యినికిఁ బోయి
హరుని కర్చనముల ♦ నభిషేకము లొనర్చి, భూరివరంబులఁ ♦ బొందితమ్మ
తే॥ అందుచే నింత యాలస్య♦మైనదమ్మ,యనుచు నుడువుచు నుండ యు♦ద్ధాభిశంసి
యగుచుఁ దన బాహువదరఁగ♦స్వాంతమందు, సంగరంబబ్బునంచును♦ సంతసించి.

క॥ ఉమ్మరముఁగాఁగఁ గన్నీర్, గ్రమ్మఁగ దురపిల్లుఁదల్లిఁ ♦ గనుఁగొని యనెనో
యమ్మా యసువులతో నే, నిమ్మహి నుండంగఁబడుట♦యే బాష్పంబుల్. ౧౨౧

తే॥ వైరిమర్దనుఁడైన నా♦ భ్రాత లవుఁడు, వచ్చుచుండు నెదురుగ నే♦వచ్చుటెఱిఁగి
హర్షమునఁ బొంగుచును నిప్పు♦డాతఁడేడి, కానరాఁ డేట కేగెనో ♦ కదనమునకు.

ఆ॥ బాలుఁ డొట నొక్క ♦ బాలునితో నన్నుఁ, జూడఁగోరి పోయి♦నాఁడొ యిప్పు
డింత వంత నొంద♦నేలనే మాయమ్మ, యంతయును వచింపు♦మడలు టుడిగి. ౧౨౩

వ॥ అనినఁ గుశుంగాంచి సీత యిట్లనియె. ౧౨౪

సీ॥ యాగక్రియోచిత♦మగు తురంగము రాగ, బంధించె లవుఁ డంతఁ ♦ బాలక భటు
లమిత సంఖ్యలుగాగ ♦ నరుదేర వారల, నందరి నొకడ జ♦న్యమునఁ దుంచెఁ
బిదప నొక్కమహీశు♦నెదిరింప నాతఁడు,మూర్ఛఁబుచ్చి శతాంగ♦మునను జేర్చి
కొనిపోవఁ జూచుచుం♦డె నటంచు లవు సహ,చరులు తెల్పఁగ నల♦మరుగుచుంటి

తే॥ వత్స తత్క్షణ మా నృపు♦వలన లవుని,బలిమి విడిపింపు మను తల్లి ♦పలుకులు విని
క్రోధమునఁబండ్లుఁ బెదవిని♦గొరికికొనుచుఁ,బలికెఁ గుశుఁ డబ్దగంభీర♦భాషణముల.

శా॥అమ్మా తమ్ముని బంధముక్తుని నవ♦శ్యంబిప్పుడే సేతు ని
క్కమ్మా మానవనాథు సైన్యములతో ♦ ఖండించెద న్మల్కులన్
దెమ్మా నా కవచంబు దివ్యధనువుం ♦ దీక్ష్ణాసి నుష్ణీష మి
ప్డిమ్మా దుఃఖము నొందకమ్మ యశమే ♦ యిట్లాట శూరాళికిన్. ౧౨౬

చ॥ అలజడి నొందకమ్మ నరుఁ♦డైనను నిర్జరుఁడైన నాతఁడా
యళికతలాక్షుఁడైన రణ ♦ మందున నాతనిఁ బట్టికట్టెదన్
మెలపునఁ దెచ్చెదన్ లవుని ♦ మేలన వీరులు చూడు మట్లనే
సలుపనొ నీదు పాదవన♦జంబులఁ దప్పినవాఁడ నయ్యెదన్. ౧౨౭

వ॥ ఇట్లు పలుకు కుశుని మాటల కలరి సీత యాశీఃపూర్వకంబుగా సమస్తాయుధంబు
లొసంగి వత్సా సత్వరంబునఁ బొమ్ము లవుం దెమ్మని నతం డుప్పొంగుచు నమస్క
రించి తదాజ్ఞ వడసి కవచకుండల మకుటాదుల ధరించి ధనురాదిసకలాయుధో
పేతుండై పోయి ముందు. ౧౨౮

శా॥కాంచె న్వైరివిపాటనక్షము శతాం♦గస్థుం గుశుం డా లవుం
గాంచె న్వీరసమూహ మంతకనిభున్ ♦ ఖడ్గాదిహస్తుం గుశున్
గాంచె న్మూర్ఛఁ దొరంగి లేచి కదనో♦త్కంఠున్ లవుం డా కుశుం
గాంచె న్వీరల నిద్దఱం గని యసీ♦కం బప్పు డాశాంతమున్. ౧౨౯

—♦ లవునితోఁ గుశుడు రణంబున శత్రుఘ్ను మూర్ఛ నొందించుట ♦—

తే॥ బంధములఁ ద్రెంచుకొని బాహు♦బలుఁడు లవుఁడు
స్యందనమునుండి యురుకుచు ♦ నన్నఁ జేరి
యనిలసాహాయ్యమునఁ జేసి ♦ యనలుఁడు వలె
వెలిఁగె రణభూమి సైన్యంబు ♦ భీతిఁ గలఁగె. ౧౩౦

సీ॥ ప్రాగ్దిశినిఁ గుశుండుఁ♦ బ్రత్యగాశ లవుండు, నిలచి సేనలఁ బెల్లుఁ ♦గలచుచుండ
వీరిద్దరి నిశాత ♦ విశిఖంబులను వీర,వరు లెల్లరును సుడి♦వడుచు భీతి
నిటునటు వేఁ బరు♦గిడుచు నుండిరి కాని, యొకఁడైన రణభూమి♦నుండఁడయ్యె
నట్టియెడన్ శత్రు♦హంత మహోగ్రుఁడై, బవరంబునకు వచ్చి ♦ లవసమాను
తే॥ నసమబలశాలి రామని♦భాంగుఁ గుశునిఁ, గని సువర్ణరథస్థుఁడై ♦యనియె నిట్లు
లవుని కన్నవుఁగా నుంటి♦ వెవఁడవీవు, కనిన తలిదండ్రు లెవ్వరో♦వినెదఁ జెప్పుము.

క॥ వనముల నిట్టుల బ్రాహ్మణ, జనములతో నుండనేల ♦ సర్వముఁ దెలుపన్
ఘనబల నీతో నపుడే, ననిఁజేసెద ననిన నాతఁ ♦ డనె ధీరుండై. ౧౩౨

చ॥ వినుము నృపాల మమ్ములను ♦ వీరపతివ్రత సీత గాంచె నీ
వనమునఁ బావనంబు లగు ♦ వల్మికసంభవు సీద్యదివ్యప
ద్వనజములన్ భజింపుచు ని♦వాసముగా నిఁట నుంటిమయ్య మా
జననిని భక్తిఁ బూజలను ♦ సల్పుచుఁ దన్పుచు నో నృపాలకా. ౧౩౩

క॥ కుశలవు లను నామంబుల, యశముం గైకొన్నవార ♦ మయగారి కృపా
వశమున విద్యల నన్నిఁటి, వశములుఁగాఁ గొంటిమయ్య ♦ వసుధాధీశా. ౧౩౪

తే॥ వీరుఁడవు యుద్ధసంశ్లాఘి♦వే యగుదువు, గాని నీ వెవ్వఁడవు చెప్పు ♦ కత్తలాని
వీడుకోలేల యా వీతి ♦ వెంట బలము, తోడవచ్చితె? బలమున్నఁ♦దోడరు మనికి.

క॥ ఇప్పుడ యీ రణభూమిం, దప్పక పడఁజేతు నిన్నుఁ ♦ దడయక నరఁగా
నప్పలుకులు విని యాతం, డిప్పాపలు రామభూత♦లేశుని సుతులా? ౧౩౬

తే॥ అనుచు విస్మయంబు♦నందుచు మదిలోనఁ, బ్రతిఘ గదుర విల్లుఁ♦బట్టునంతఁ
గుశుఁడుఁజూచి తనదు ♦కోదండమును బూని, మొక్కలముగ నారి♦ మొరయఁజేసె.

క॥ అది గని సౌమిత్రి శిత, ప్రదరంబులుఁ గుశునిమీఁదఁ ♦ బరపెఁ గుశుండా
ప్రదరంబుల నన్నింటినిఁ, బదడుగ నొనరించె స్వీయ♦బాణాగ్నులచేన్. ౧౩౭

సీ॥ సైతేయశత్రుఘ్ను♦ సాయకంబులు లోక, మంతయుఁ గప్పఁగ ♦ వింతఁదోచె
నంతట నా కుశుఁ♦డాగ్నేయశరముచే, నెల్లమూకలను ద♦హింపుచుండె
నది గని శత్రుఘ్నుఁ♦డంబుదాస్త్రంబున, సొంపర దాని శ♦మింపఁజేసె
సైతేయుఁడతిక్రుధా♦సంరంభుఁడై దానిఁ, బవనాస్త్రమున దిశల్ ♦ బారఁజేసె

తే॥ శత్రుహంతయుఁ బర్వతా♦స్త్రంబుఁ బరపి,గాలి సొరకుండగను దానిఁ♦గడఁకనాపెఁ
గుశుఁడు వజ్రాస్త్రమున రాలు♦గూలనేసి, విడిచె నారాయణాస్త్రంబు♦విభునిమీఁద.

వ॥ అది మహాబలపరాక్రముఁడగు శత్రుఘ్నుం గలంపంజాలక వ్యర్థంబగుటకుఁ గుశుండు
మనంబున నత్యంత కుపితుండై యతనింగాంచి యిట్లనియె. ౧౪౦

ఆ॥ నరవరేణ్య నాదు ♦ నారాయణాస్త్రంబు, నిన్ను వెతలఁబెట్ట ♦ నేర దయ్యెఁ
గాన జన్యవిజయ♦కారివి వీరుఁడ, వీ వటంచు నిప్పు♦డెరిఁగినాఁడ. ౧౪౧

ఉ॥ ఇప్పుడ మూఁడు బాణముల ♦ నిప్పుడమిం బడఁ జేతు నిన్ను నేఁ
దప్పిన నా ప్రతిజ్ఞ విను ♦ తద్దయుఁ బుణ్యశతంబులన్ విధిన్
దప్పకచేసినన్ గడఁక ♦ దక్కఁ నఁ జాలని మేను నొంది నే
రొప్పఁగ నాదరింపని మ♦దోద్ధతుఁ డొందెడు పాప మొందెదన్. ౧౪౨

తే. సావధానంబునను నీవు ♦ సంగరమున, నుండుమా నీ కళేబరం ♦ బుర్వియందు
నిప్పుడే కూల్తు నే నిజ ♦ మిదియటంచు, ఘోరదహనాభశర మొండు ♦ నారిఁగూర్చి

సీ॥ విపులమై కఠినమై ♦ పెంపారు వక్షంబు, గురిఁజూచి కొట్టఁగాఁ ♦ గొరలు నంత
నదిచూచి శత్రుఘ్నుఁ ♦ డత్యాగ్రహంబున, శాతముల్ త్వగ్భేద♦చణములైన
శరములఁ బరప నా ♦ ధరణిజానందనుఁ, డవి లెక్క సేయక ♦ యా శరంబు
విడువఁగాఁ గ్రూరద♦ర్వీకరంబు విధాన, మొరయుచురా రామ♦మూర్తి మదినిఁ

తే॥ దలఁచి యొక క్రూరశితపృష♦త్కమున దాని
ఖండన మొనర్పగాఁ బెల్లుఁ ♦ గనలి కుశుఁడు
కాలవహ్ని సదృక్షమై ♦ కడువెలుంగు
వేరొక శరంబు లక్షించి ♦ బిట్టువిడిచె. ౧౪౪

ఆ॥ విడుచునంతలోన ♦ వేగ శత్రుఘ్నుఁడుఁ, దునిమె దాని మధ్యఁ ♦ దున్కలుగను
నటుల నగుటఁ జూచి ♦ యాగ్రహోదగ్రుఁడై,తల్లిపాదములను ♦ దలఁచి కుశుఁడు.

క॥ మూఁడవ శిలీముఖంబును, దోడుత బాణాసనమునఁ ♦ దొడిగి విడువ నా
రేడంబులుఁ గడుఁ బరపిన, గాడె నతని రొమ్ము వాని ♦ ఖండింపు చొగిన్ .౧౪౬

తే॥ గాడ సౌమిత్రి పెనుమూర్ఛ♦గదురనొరిగె,నొరుగహాహారవంబులు♦దఱచుపరగెఁ
బరగభటతతిరణభూమి♦వెరచితొలఁగెఁ,దొలఁగజయలక్ష్మిఁగుశుఁడొంది♦కలనఁజెలఁగె.

—♦ సురథాదులు కుశునితోఁ బోరి మూర్ఛనందుట ♦—

క॥ నరపాల ప్రవరుండగు, సురథుం డది చూచి రత్న♦జుష్టఘనలస
త్సురథారోహకుఁడై కుశుఁ, దఱియంజనెఁ గ్రోధపూరి♦తస్వాంతుండై. ౧౪౭

ఆ॥ భరతసుతుఁడు మూర్ఛఁ♦దొరఁగి లవుంజేర, నరిగె నపుడు సురథుఁ♦డతిఖరాంబు
వృష్టిఁ బరపి కుశునిఁ ♦ బీడితునిం జేయ, నతఁడు గనలి దశశి♦తాంబకముల.

క॥ సురథుని విరథునిఁగా దృఢ, తర గుణపూరితకరస్థ ధనువు విరుగఁగాఁ
బరువడిఁ జేయఁగ సురథుఁడు, గరుదంబకములను గుశునిఁ గప్పె మునీంద్రా!
వ॥ అంత. ౧౫౧
ఆ॥ కదన భూమిఁ గుశుఁడు గాల్సేతు లాడక,యంబుపంజరమున నడఁగియుండి,
కొంతవరకుఁ దెరపి గొని మహాగ్రహమున, మించి బాణవృష్టి ముంచె నతని.
వ॥ ఇట్లు సమంబుగ నిద్దరు నస్త్రప్రత్యస్త్రంబుల క్షేపణప్రతిక్షేపణంబుల వీర భయంకరంబుగఁ బోరుచుండి రందుఁ గుశుండు సురథుని బలంబునకు విస్మయంబు నొంది తన మనంబున నిట్లు వితర్కించె. ౧౫౩
చ॥ కడు బలశాలి యీ నృపుని గండడగించుట యెట్లు నాకు బల్
బెడగుగఁ దోఁచె నంచు రిపుభీకరమైన నిశాత బాణ మొ
క్కఁడు విలుఁ జేర్చి నారి కడుగట్టిగ లాగి హృదంతరాళ మే
ర్పడ గురిజూచి పో విడువ రాజది దుర్రింపఁగఁ జూచునంతలోన్. ౧౫౪
ఆ॥ పోయిఁ ఱొమ్ముగాడ మూర్ఛమునుంగుచు, రథముమీదఁగూలె రాజసింహుఁ
డంత యంత తేరు నాహవావనిఁ దప్పఁ, దోలుకొనుచుఁబోయె దూరమునకు.
క॥ తేరునఁబడిన నృపుం గని, వీరులఁ బోఁదోలు కుశుని వీక్షించి వెసన్
మారుతసూతి మహాగ్రహ, పూరితుఁడై యరుగుదెంచెఁ బుడమి వడంకన్.
వ॥ ఇట్లరుగుదెంచు ప్రబలుం డగు ప్రభంజనాత్మజుం జూచి కుశుండు దంతకాంతులు మెరయ నవ్వుచు నిట్లనియె. ౧౫౭
క॥ రమ్మా హనుమంతుఁడ నా, సమ్ముఖమున కీవు తీక్ష్ణశరశతములనే
నిమ్మహిఁ గూల్చుచు శమనపు,రమ్మునకుం బరపుదున్ బరాక్రమ మొప్పన్.
ఆ॥ ఇట్లు పలుక వినుచు నితఁడు మహాబల, శాలి రాఘవాత్మసంభవుం డ
టంచు నెరిఁగి యిప్పుడధిపుఁ గార్యముసేయఁ, దగునటంచు నాత్మఁదలచు చరిగి.
తే॥ శతసుశాఖలుఁ గల్గి విశాలమైన, సాలమొక్కటిఁదెచ్చి తా సరగునఁజని
వైవ గమకించు తరి మూఁడువాడితూపు,లేసి వక్షముఁ బగులఁగఁజేసెఁ గుశుఁడు.
చ॥ అటమటమొంది వాయుసుతుఁ డాగ్రహ మొప్పగఁ జూచి యా కుశున్
బటపట పండ్లుగీటుచును బాదప మక్కునవైవ బ్రిద్దలై
పొటపొట రక్తబిందువులు భోరునఁ గ్రమ్మఁగఁ బిచ్చలింపఁడ
క్కటకటయంచు విస్మయముఁ గాంచిరి వీరులు బాలుఁడోటచేన్. ౧౬౧
సీ॥ అంతట వృక్షప్రహారంబునకు నల్గి, పరమాస్త్రవిదుఁ డతిబలుడుఁ గుశుఁడు
హరియింతుఁ గపిని సంహారాస్త్రమున నంచు, ధనువునఁ గూర్చ నాతరుచరవరుఁ
డది దుర్జయంబని యంతరంగంబున, శ్రీరాముపదములఁ జేర్చి భక్తి
ధ్యానింపుచుండఁ దదస్త్రంబుఁ బావని, వక్షంబు గురిఁజూచి వదలెఁ గుశుఁడు

తే॥ పోయియదియెదగాడఁగఁ♦బొక్కుచతఁడు, మూర్ఛనొందుచువ్యధరణ♦భూమివడుట
గాంచిసైతేయుఁడతితీక్ష్ణ♦కాండములను, సైన్యమంతయుక్షణములో♦సమయఁజేసె.
ఆ॥ కుశశరాయుతములఁ ♦ గూలిన భటులను, బరచుచున్నసైన్య♦పతులఁ జూచి
యపుడు ప్లవగనాథుఁ, ♦ డైన సుగ్రీవుఁ డ,త్యధికరోషశోణి♦తాక్షుఁడగుచు.
మ॥ తరువుల్ పెక్కులుఁ దెచ్చి యా కుశుని మీఁ♦ద న్వైవ నాతండు లో
చిరునవ్వొప్పఁగ లీల నన్నిటిని వే ♦ ఛేదింపఁగాఁ జూచి వా
నరనాథుండు ననేక వృక్షములఁ ద ♦ న్గారింప నా భూజముల్
నురుమాడెన్ గిరివైవఁ దానిఁ బెలుచన్ ♦ నుగ్గై చనంజేసెఁ దాన్. ౧౬౪
తే॥ మఱలసుగ్రీవుఁడొకకొండఁ♦ బెరికి తెచ్చి,కుశునిమస్తంబుఁబగులఁగాఁ ♦ గోరివైవ
నతఁడు శరములఁ గాలరు♦దాగ్నిగయొగ్య,మగునటుల్ చేసెదానినో♦యమివరేణ్య.
క॥ తన గిరి భస్మంబగుటను, గని సుగ్రీవుండు విజయ♦కాంక్ష వదలి బా
లుని నోంప శక్యముం గా, దని రణభూతలమునందుఁ♦దలకుచు నుండెన్. ౧౬౬
క॥ సైతేయుం డంతట ఖ, ద్యోతాత్మజుఁ దోఁకఁదూట్లు♦తూట్లుగఁ గొట్టన్
భీతుండై యధికక్రుద్ధో, పేతుండై యతఁడుఁ గుశుని ♦ *బిందెదనంచున్. ౧౬౭
ఆ॥ పెద్దచెట్టుఁ దెచ్చి ♦ తద్దయు నీ తల, బ్రద్దలగు నటంచు ♦ వైవ దానిఁ
గృద్ధుఁడగుచుఁ గుశుఁడు ♦ గెడపుచు సుగ్రీవు, నుద్దవిడి శరాళి♦నొంచుటయును.
చ॥ మఱియొక మద్దిచెట్టుఁగొని ♦ మచ్చరమొప్పఁగ ♦ వచ్చువాని దు
ర్భర మగు వారుణాస్త్ర ఘన♦పాశములన్ గడుఁ గట్ట నా వనే
చరవరుఁ డపు మూర్ఛఁగొని ♦ చచ్చినయట్లు రణాంగణంబు నం
దొరుగఁగ వానిఁ జూచి వెర♦పొందుచుఁ బారిరి వీరులెల్లరున్. ౧౬౯

—♦ లవుఁడు బుష్కలాదుల జయించి కుశుం జేరుట ♦—

క॥ వీరశిరోమణియగు కుశ, వీరుఁడు జయమొంది జన్య ♦ పృథ్వి సుమహో
దారుండై యుండెను లవుఁ, డా రీతిని బుష్కలాదు ♦ లందరి తోడన్. ౧౭౦
సీ॥ పోరుచు వీరులఁ ♦ బోఁదోలి యంగదుఁ, డుగ్గఁగఁజేసి సుబాహు♦తుళ్లడంచి
వీరుఁ బ్రతాపాగ్ర్యు ♦ బీరం బడంచి యా, వీరమణినిఁ జాల♦వెతలఁబెట్టి
బలుని లక్ష్మీనిధి ♦ బడఁజేసి సుమదుని, నురుగఁజేసి భటాళి ♦ నుగ్గుఁజేసి
పుష్కలుని జయించి ♦ పోరున గెలుపొంది, చెలఁగుచుఁ దా నన్నఁ♦జేరి మ్రొక్క
ఆ॥ అంత నొక్కరొకరి ♦ నాలింగన మొనర్చి, కొనిరి జయముఁజెప్పు♦కొనిరి సంత
సంబుఁ గొనిరి మాన♦సంబున వారిలో, వారు మెచ్చికొని ర♦వారిగాగ. ౧౭౧
వ॥ అప్పుడు లవుండుఁ గుశుం గాంచి యిట్లనియె. ౧౭౨
తే॥ అన్న వినుమయ్య త్వదనుగ్ర♦హంబు వలనఁ, గదన వారిధి దాటఁగా♦గంటినిపుడు
జన్యతలమునఁ బడియున్న ♦ సకల వీర, వరులఁ జూడఁగ రమ్మనఁ ♦ దరలె నతఁడు.

* బిందెదను = చంపెదను.

వ॥ ఇట్లిద్దరు రణస్థలిం జేరి రందుఁ గుశుండు శతుఘ్నుని సువర్ణస్థాపితం బగు శిరో రత్నంబుఁ గైకొనె, నతనిమకుటంబును బుష్కలుని మకుటాంగదంబులను వీరుల శస్త్రాస్త్రంబులను లవుండు హరించె నిట్లిరువురు నక్కడక్కడఁ దిరిగి యయ్యై వస్తువుల సంగ్రహించి యొక్కచో మూర్ఛ లుడిగి పడియున్న హనుమత్సుగ్రీవులఁ బట్టి బంధించి రందు లవుండు హనుమంతుని తోఁకఁ బట్టుకొని యన్నం గాంచి యిట్లనియె. ౧౭౪

తే॥ అన్నయనయంబు మనయమ్మ♦హర్ష మొందఁ,గూడి మునిబాలులెల్లరు♦గ్రీడసలుప
నాకుఁ గౌతుకముగ వీని ♦ తోఁకఁబట్టి వేగఁగొని పోయెదను మన♦వేశ్మమునకు.

వ॥ అనుటయుఁ గుశుం డిట్లనియె. ౧౭౬

తే॥ బలియు ముదుసలియైన యీ♦పండుకోతి,నేనుఁగొని తెత్తు వే మన♦నిలయమున క
టంచుఁ బలుకుచుఁ బగ్గాల♦నంటఁగట్టి, వాలములఁ బట్టుకొని వేగ♦వచ్చునపుడు.

వ॥ సుగ్రీవాంజనేయులు దమ్ముఁ గొనిపోవు కుశలవులం గాంచి కంపితహృదయులై యొకరి మొగ మొకరు గాంచుచు నుండి రందు సుగ్రీవుం గాంచి హనుమంతుం డిట్లనియె. ౧౭౮

క. శ్రీరాముని తనయులు వీ, రీ రీతిని మనలఁగొంచు ♦ నేగి జననికిఁ
గారింపుచుఁ జెప్పెద రా, నారీమణిఁ గాంచి యెట్లు ♦ నతిసేయుదునో. ౧౭౯

ఉ॥ ఎట్టి మహోన్నతుండ నయి ♦ యేగితినో మును రావణాసురే
ట్పట్టణమందు నా పుడమి♦పట్టినిఁ జూడఁగ వానరేశ యి
ట్టెట్టి విహీనవృత్తిఁ గన ♦ నేగుచు నుంటినో చూచితే కటా
యిట్టి యవస్థ నున్న నను ♦ నెంతయుఁ గాంచి హసింపకుండునే. ౧౮౦

తే॥ అందుకై నాకుఁ జూడ సి♦గ్గగుచునుండె, నపుడు నేఁ జేయఁదగిన కృ♦త్యంబు మరణ
మంతకన్న మరొక్కటె ♦ యరయఁగలదె,యిట్టులైతిని ప్రభు వేమి♦ సేయఁగలఁడు.

వ. ఇట్లు దీనవదనుండై పలుకుచున్న హనుమంతుం జూచి సుగ్రీవుం డిట్లనియె. ౧౮౨

తే॥ అంజనీసుత వినుము నా♦కట్లయుండె, నిప్డు వీ ర్సీతకడకుఁ గొం♦చేగిరేని
యెట్లు తలనెత్తుకొందు నే♦నింక మృతినిఁ, బడయఁగలవాఁడ నంచును♦బలుకుచుండ.

వ॥ హనుమంతుం డిట్లనియె. ౧౮౪

ఆ॥ కాలగతినిఁ ద్రోయఁ♦గడగు వారెవ్వరు,కాఁగలట్టి వెల్లఁ ♦ గాక పోవ
టంచుఁ బల్కుచుండ ♦ నా యమళులుఁ బోయి, చేరి మ్రొక్కి సీత♦చేరఁదీసి.

తే॥ మోదమునఁజిక్కి వారల♦ముద్దుఁగొనుచుఁ,దడయ కరుదెంచినారె నా♦తండ్రులార
యనుచు నాలింగన మొనర్చు♦సంబఁగాంచి, యనిరి కుశలవు లప్పుడు♦హర్ష మొదవ.

క॥ ముదుసలి కోతుల రెంటిని, ముదమునఁ దెచ్చితిమి నీకు ♦ ముఱి కల్గుటకై
యిదివర కెన్నండైనను, మది రంజిలఁ గంటె యిట్టి ♦ మర్కటవరులఁ ? ౧౮౭

—♦ బద్ధులగు సుగ్రీవాంజనేయులను సీత విడిపించుట ♦—

వ॥ ఇట్లు నుడువుచున్న కుశలవుల వాక్యంబు లాలింపుచు గృహీతపుచ్ఛులై బంధంబులఁ గట్టువడి దీనవదనులై నేలఁ జూచుచున్న సుగ్రీవాంజనేయులఁ గని సీత యిట్లనియె. ౧౮౯

తే॥ బలవదగ్రేసరులు మీరు ♦ వసుధలోన, బాలకులచేత నెటు పట్టు♦బడితిరయ్య
యహహా యీ విపరీత మే♦మనఁగవచ్చు, బలిమి డేగలఁ బిచ్చుకల్♦బట్టుటాయె.

వ॥ అనుచుఁ బరితాపంబునఁ బుత్రులం గాంచి యిట్లనియె. ౧౯౦

ఉ॥ బాలకులార యీతఁడు బ్ర♦భంజన నందనుఁ డాంజనేయుఁ డా
భీలపరాక్రముండు మును ♦ వీరుఁడు రావణు లంకఁగాల్చెఁ జూ
వాలికి తమ్ముఁ డాతఁడుఁ బ్ల♦వంగకులేశ్వరుఁ డిట్టి మానులన్
జేలతనానఁ గట్టితిరి ♦ వీరులు చావగనుండి రక్కటా. ౧౯౧

ఉ॥ ఎచ్చటనుండ నీ బలుల ♦ నెందుకుఁ గట్టితి రయ్య హీనతన్
బుచ్ఛఁగ నేలఁ బట్టితిరి ♦ పుచ్ఛము లిట్టుల నింత వీరిపై
మచ్చర మేల విస్మయము ♦ మానసమందునఁ దోఁచె నిత్తరిన్
బుచ్ఛుఁడు గట్టు లూడ్చి దయఁ ♦ బోలునె మానుల నిట్లు సేయఁగన్. ౧౯౨

ఆ॥ అనిన పలుకు లిరువు ♦ రాలించి వారలఁ, గాంచి తల్లిముఖము ♦ గాంచి బలవ
దగ్రగణ్యులైన ♦ యా బాలకులు విన,యంబుఁ దోపఁబల్కి ♦ రంబతోడ. ౧౯౩

సీ॥ అమ్మ దశరథజుఁ♦డఁట మహావీర శి,రోమణియఁట పేరు ♦ రామచంద్రుఁ
డట తురంగమమేధ♦యజ్ఞంబు సేయుచు, వీతిని భటులతో ♦ విడచె దాని
నుదుట వ్రాసినవ్రాఁత, ♦ జదువుదు మిప్పుడు, వివరంబుగా దాని♦వినుము తల్లి
తనతల్లి వీరమాఁతయఁట నృపుల్ భువిఁ,గలరేని కట్టఁగా ♦ వలయునంట
తే॥ కట్టవలెనంట లేకున్న ♦ కప్పములను, వానియడుగుల పైఁబడ♦వలయునంట
వింటె క్షత్రియజాతుఁడు ♦ వీరుఁడైన, వాఁ డెవండైన నోర్వఁ♦గలాఁడె దీని. ౧౯౪

వ॥ లవుం డిట్లనియె. ౧౯౫

సుగంధివృత్తము॥ అమ్మ నీవు క్షత్రియాన్వ♦యంబునందుఁ బుట్టవే
మమ్ముఁగన్నతల్లి వీర♦మాత వీవుకాదె దా
ష్ట్యమ్ముఁ జూచి పట్టినాఁడ ♦ సప్తతంతుసప్తి నే
నిమ్మహిన్ బడంగఁ జేసె ♦ నెల్లసైన్య మన్నయే. ౧౯౬

క॥ జననీ మణిచిత్రితమై, దనరారు కిరీట మల్ల ♦ ధరణీశునిదాఁ
గనుఁగొంటివె యీ మకుటము, ఘనబలుఁడగు పుష్కలునిది♦గా నెరుఁగు మెదన్.

తే॥ కామగమనంబుచే నొప్పి ♦ కడు మనోహ,రాకృతినిఁ జెన్నుమీరు వా♦హంబు నెక్కి
యధికసంతోషమునను నా♦యన్న కుశుఁడు, హాయిగ వనవిహారంబు♦సేయుఁగాత.

క॥ మచ్చరమునఁ బోరిరి బల, మచ్చుపడన్ వీర లీ వ♦నాటుల బలులన్
మెచ్చుకొనంగను నీమదిఁ, దెచ్చితి నే నాడుకొనఁగ♦ దెక్కర మొప్పన్. ౧౯౯

వ॥ ఇట్లు బల్కుచున్న లవుని వాక్యంబులు విని సీత యిట్లనియె. ౨౦౦

ఉ॥ బాలకులార రాఘవుని ♦ వాహముఁ బట్టి యనీతికృత్యముం
దాలిమిలేకఁ జేసితిరి ♦ తద్దయు వీరులఁ గొట్టినారు స
చ్ఛీలురు వానరోత్తములు ♦ సిబ్బితి నొందఁగఁ బట్టి కట్టి నా
రాలము నింతఁజేసితిరి ♦ యా రఘురాముఁడు తండ్రియె సుడీ. ౨౦౧

తే॥ అశ్వమేధీయ మగునట్టి♦హయముఁబట్టి, తండ్రియజ్ఞంబు వృథ సేయఁ ♦ దలఁచినారు
మెచ్చరెవ్వరు పైపెచ్చు ♦ వచ్చుదూరు, వీతి నీ కీశవర్యుల ♦ విడువుఁడీరు. ౨౦౨

ఆ॥ చండకోపిమైన ♦ శత్రుఘ్నుమీ ర్క్షమియింపుఁ డఖిలలోక ♦ మెంచు మిమ్ముఁ
గాంచెదర్ యశంబుఁ ♦ గావున నే నిప్డు, చెప్పినట్లు మీరు ♦ సేయుఁ డనిన. ౨౦౩

వ॥ కుశలవు లిట్లనిరి. ౨౦౪

క॥ వినుమమ్మ క్షాత్రధర్మం,బునఁ బోరితి మేము వారిఁ ♦ బో విడచెద మే
మును దగ వాల్మీకి మహా,ముని మా కెఱిఁగించెఁ దెల్ల♦ముగ నొక వార్తన్.

సీ॥ మున్ను దుష్యంతుఁడన్♦భూనాయకుం డధ్వరంబొనర్చుచు దురఁగంబు విడువ
నది కణ్వమౌని మ♦హాశ్రమంబును జేరఁ,బట్టి తత్పుత్రుఁ డ♦వార్యబలుఁడు
భరతుఁడు దండ్రితో ♦ బవరం బొనర్చెను పాపమించుకయును♦ బడయఁ డాతఁ
డన్నతోఁ దమ్ముఁడు♦ననఘుఁడౌ గురువుతో, శిష్యుఁడు కదనంబు♦సేయఁదగును,

తే॥ గాక మా కేమి పాపంబు♦గల్గు చెప్పు, మమ్మ నీ యాజ్ఞ మే మిప్డు♦డాదరించి
వీతి నీ కపివర్యుల ♦ విడుతుమమ్మ, తల్లి నీమాట కడుగైన ♦ దాటమమ్మ. ౨౦౬

వ॥ ఇట్లు పలికి తల్లి యానతింగని కుశలవులు రణస్థలింజేరి హనుమత్సుగ్రీవుల బంధ విముక్తులన్ జేసి సవనయోగ్యం బగు వాహంబు విడిచిరంత సిత తన పుత్రులవలన సకల సైన్యంబుతో శత్రుఘ్నుండు పడుట విని కర్మసాక్షిం గాంచి యిట్లనియె.

తే॥ కడుమనఃకాయవాక్కర్మ ♦ కలన నెప్డు, డేమరక రామచంద్రు భ♦జింతునేని
యితరమును మానసంబున ♦ నెఱుఁగనేని, భటులతో వేగ సౌమిత్రి♦బ్రతుకుఁగాత.

వ॥ ఇట్లు మహాపతివ్రతయగు జానకి వలుకునంతఁ బుష్కలాది యోధులును శత్రుఘ్నుండును మూర్ఛ దొరంగి లేచిరి, యజ్ఞాశ్వంబును ముందరఁ గన్పట్టె నంత.

క॥ స్మృతిఁ దెలిసియున్న తనుఁగని, వెతలుడిగి సుఖాన నున్న ♦ వీరులఁగని య
ద్భుతపడుచుండెను మదిలో, నతఁ డెఱుఁగఁడు మకుటహరణ ♦ మరగడె వరకున్.

వ॥ అపుడు మూర్ఛారహితుం డగు మంత్రింగని శత్రుఘ్నుం డిట్లనియె. ౨౧౧

ఆ॥ వీరమణి నృపాల ♦ వీరులు లేచిరి, బాలుఁడెచటనున్న ♦ వాఁడొ యిప్డుడు
మత్కిరీట మెవఁడొ ♦ మాయురే హరియించి, వీతిఁ గరుణ నెదుటఁ ♦ బెట్టిపోయె.

—♦ శత్రుఘ్నుఁడు సవనహయంబుతో నయోధ్య కరుగుట. ♦—

క॥ ఇంతట సాకేతమున క,నంతం బగు సేనతోడ ♦ నరుగఁగవలె భూ
కాంతుఁడు సావనహరికై, స్వాంతంబున నెదురుఁజూచు ♦ ననుచు బిత్తానర్.

తే॥ స్యందనారూఢుఁడై తను♦నఖిల భటులుఁ, గొల్చుచుండఁగ వీతితోఁ♦గొంతదూర
మరుగువరకును దరపట♦హాదివాద్య, నినదములు లేకయుండఁగఁ♦జనియె నృపుఁడు.

క॥ స్యందనములు తంబేరమ, బృందములుఁ దురంగమములు ♦ వీరభటాళుల్
గ్రిందుగఁ జనుచుండఁగ నే, మందును నా తలలుఁ గ్రుంగె♦నపుడు మునీంద్రా.

వ॥ ఇట్లు శత్రుఘ్నుండు ధనుర్ధరుండై శిరంబున శ్వేతాతపత్రంబు గ్రాలఁ బుష్క లాదియోధులతో సురథాదిధరాధినాయకులు రా, ముం దధ్వరతురంగంబుఁ బోవుచుండ, మహావేగంబునఁ జని చని, తరంగమాలాశోభితంబగు గంగానది నుత్తరించి స్వజనశోభితం బగు స్వీయ విషయంబుఁ బ్రవేశించి ధనుర్ధరు లగు వీరులు సింహనాదంబులు సేయుచుండఁ గ్రమక్రమంబున ననేకపతాకాలం కృతంబై తరణివంశసంభవు లగు ధరణీశుల కాలవాలం బగు నయోధ్యం బ్రవే శించె నపుడు. ౨౧౮

క॥ తురగముతో శత్రుఘ్నుఁడు, భరతప్రియనందనుండు ♦ వచ్చిరటంచున్
బరిచరులుఁ జెప్ప రాముఁడుఁ, బరివారముతోఁ బ్రమోద♦భరితుం డయ్యెన్.

ఉ॥ తమ్ముఁడ లక్ష్మణా యిపుడు ♦ దమ్ముఁడు వచ్చె నృపాళితోడ నై
శమ్మునఁ బోయి వారి కుశ♦లమ్ముల నారసి తోడి తెమ్మనన్
సమ్మద మొంది లక్ష్మణుఁడు ♦ సైన్యముతోఁ జని సాయకక్షతాం
గమ్ములఁ బొల్చు సోదరునిఁ, ♦ గౌఁగిటఁ జేర్చి వచించె నిట్టులన్. ౨౧౯

తే॥ వత్స పుష్కల క్షేమాన ♦ వచ్చినావె, బావ లక్ష్మీనిధీ నీకు ♦ భావుకంబె
యోపత్రతాపాగ్ర్యరిపుతాప♦యోసుబాహు,సురథులారసుఖంబెయం♦దరికిననుచు.

ఆ॥ వీరమణి నృపాల ♦ వింటి నీ యశ మని, కౌఁగలించుకొనుచు ♦ గాఢముగను
రండు భూపులార ♦ రాముని గన నని, స్యందనంబు నందు ♦ నధివసించె. ౨౨౦

వ॥ ఇట్లు లక్ష్మణుండుఁ జతురంగబలంబులతోఁ జని సరయూనదీతీరంబున సుందరం బుగ రచించిన రత్నఖచిత మంటపంబుల నమ్మై రాజన్యుల నిలిపి తగు సపర్యలఁ జేయం దగు వారల నియమించి శ్రీరామ సమీపంబునకుఁ జనియె నప్పుడు. ౨౨౧

ఆ॥ వేదవేత్తలైన ♦ విప్రుల వేదని,నాదముల్ ధరాధి♦నాథలోక
జ్యానినాదములును ♦ శంఖభేరీపట,హధ్వనుల్ కకుప్పు ♦ లలముకొనియె. ౨౨౨

వ॥ సరయూనదీతీరంబున నుండు భోజనశాలలఁ గైరవంబుల మాదిరి స్వచ్ఛంబులై మిలమిలలాడుచున్న శాల్యన్నంబు భక్షింపుచు బ్రాహ్మణు లొకరొకరితో సంభాషింపఁ దొడంగి రెట్లనిన. ౨౨౩

—బ్రాహ్మణులు భక్ష్యాదులఁ బ్రశంసించుట—

సీ॥ శర్కరేలామధు♦సమ్మిశ్రమై పెల్లు,మించుఁ బాయసరుచి ♦ నెంచఁదగునె
యబ్జబింబచ్ఛవి ♦ నడఁచు నీ భక్ష్యాల, మాధుర్య మెప్పుడైన ♦ మఱవఁ గలమె
పనమీఱి గుమగుమ♦వాసించు నీ లడ్డుకముల నెన్నండైనఁ ♦ గాంచఁగలమె
ఘృతముద్గఘనసార♦యుత శర్కరోదన,మును ముందు నెప్పుడైనఁ ♦దినఁగలామె
తే॥ రంధ్రములునూరుఁగలవియు♦రంధ్ర మొకటి,కలవియునుజూడరంధ్ర మొ♦క్కండులేని
భక్ష్యములుఁ జక్కిలంబులు♦వటుకములును,ఫేనికలు నెందుఁగంటిమే ♦ విశ్వమందు.
వ॥ ఇట్లందరుఁ బలుకుచుండ నొక బ్రాహ్మణుం డిట్లనియె. ౨౨౬
ఆ॥ తరుచు చెప్పనేల ♦ దధ్యోదనపు రుచి,మఱిగినట్టివారు ♦ మరల నింటి
కరుగ రనిన నొక్కఁ♦డనెఁ బులిహోరతో,సాటిరాదటంచుఁ♦జాటుదనుచు.
తే॥ వంటవారిఁట కెందుండి♦వచ్చినారొ, యీపదార్థాల రుచి నెందు♦నెఱుఁగ మహహా
యొక్కటొకటినిమించుచు♦నొప్పుచుండె,నలుఁడువచ్చెనోయీమహా♦నసమునకును
వ॥ మఱియు నొక్కబాడబుండుఁ బాత్రస్థక్షీరాన్నంబుఁ గాంచి యిట్లనియె. ౨౨౮
ఉ॥ ఈ నునుపైన పాత్రల స♦వించెడుదాని గ్రహించినారె స్వ
ర్భానుభయంబుచే నమృత♦భానుఁడు గ్రిందఁబడంగ బ్రద్దలా
మేనున నుండి చిందెడు న♦మేయ సుధారస మాను దాని వినర్
గానరు మృత్యువె ప్డన నొ♦కండుఁ గ్రుధారుణితాక్షుఁడై యనెన్. ౨౨౯
తే॥ అమృత విప్లుత మైనట్టి ♦ యబ్జబింబ, మొక్కటియ కాదె కనఁగను♦లెక్కవెట్ట
నలవి కానట్టి ద్విజపాత్ర♦లందుఁ దత్సు,ధారసం బెట్లు పడునయ్య♦మీర చెపుఁడు.
తే॥ కైరవములైన మంచి క♦ర్పూరమైనఁ, గాఁగలదు చంద్రబింబంబు♦ కాదటంచుఁ
దెలియుఁడనఁగమఱొక్కఁడుఁ దేరిచూచి,యాగ్రహంబునఁదలయూచు♦చనియెనిట్లు.
తే॥ మీరు మూఢులు రుచెరుంగ ♦ లేరు నిజము, బల్మనోహర మా శత♦పత్రపుష్ప
జాలమును క్షౌద్రకందర♦సంబుచేతఁ, గాచినారు సుమా యిది ♦ కడకఁగనుఁడు.
వ॥ ఇట్లరణ్యంబునఁ గాయలు దుంపలు నమలుచు గ్రామ్యంబు లగు భక్ష్యాదులఁ దిను
వారుఁ గాకుండుటం జేసి పదార్థంబులను వాని రుచులను బరిపరివిధంబులఁ జెప్పు
కొనుచుండునంత నొక్క భూసురుం డిట్లనియె. ౨౩౩
సీ॥ ఇట్టి భక్ష్యాలతో ♦ నెపుడు శాల్యన్నంబు, భక్షించు నృపులదే ♦ భవము చూడ
నది పూర్వ కృత సుకృ♦తాతిశయంబున, నలవడు నన నొక్కఁ♦డనియె నిట్టు
లౌదార్య ఫల మిది ♦ యగ్రజన్మన కన్న, మిడువాఁడె గాంచు స♦మీప్సితంబు
భక్ష్య భోజ్యాదులఁ♦ బద్మాక్షు నర్చింప, నట్టి దుర్మతు లెల్ల ♦ నిట్టి భోజ్య
తే॥ వస్తువుల నెన్నఁడును గను♦వారుఁ గారు, వివిధ రసముల నెవ్వారు ♦ విపరీతతులఁ
దుష్టి నొందించిరో వారు ♦ దురిత మతుల, కందరాని పదార్థము♦లనుభవింత్రు

వ॥ ఇట్లు నుడువుచు రసపానీయాది సకల ద్రవపదార్థసహితం బగు భోజ్యంబుల భుజించుచుఁ, బూర్వ పక్ష సిద్ధాంతంబు లొనర్చుచు భోజనశాల మారుమ్రోయున ట్లొనర్చు చుండఁ గొందరానందంబున నృత్యంబులు సలుపు వారును గొందఱు బరిహాసింపు వారును గొందఱు రామనామ సంకీర్తనంబు సేయువారును మధ్య మధ్య గోవింద నామంబులు సేయువారును నైరట్టి మహోత్సవంబున కాటపట్టగు నచ్చటకు శత్రుఘ్నుం డరుదెంచె నప్పుడు. ౨౩౫

—♦ నమస్కరించిన శత్రుఘ్నాదుల శ్రీరాముఁ డూరడించుట ♦—

తే॥ భరతపుత్రునితో హస్త♦పంకజముల, మోడ్చుచును వచ్చు శత్రుఘ్నుఁ♦బోలఁజూచు
నప్పు డొదవెడు సంతోష♦మాపఁజాల, నందుచే రాముఁడది పొందె ♦నచటిజనుల.
క॥ తమ్ముని కెదురుగఁ బోవఁగ, నెమ్మనమునఁ దలఁచి లేవ ♦ నిగిడెడు నంతన్
సమ్మదమున రాముని పా,దమ్ములపై వ్రాలె శత్రు♦దమనుఁడు భక్తిన్. ౨౩౬
వ॥ అంత రామచంద్రుండు. ౨౩౭
క॥ క్షతసంశోభితతనుఁ బద, పతితుని మతిమంతు వినయ♦వంతుని భ్రాతన్
వెతలుడుగఁగఁ బరిరంభణ, మతిప్రేమ నొనర్చి సమ్మ♦దాంబుల ముంచెన్. ౨౩౮
సీ॥ ఆంజనేయార్కాత్మ♦జాంగద లక్ష్మని, ధి రిపుతాపాదులు ♦ ధరణిపతులు
సుమద సుబాహు వీ♦రమణి నీలమణి ప్ర,వీర సురథముఖ్య ♦ వీరనృపులు
మఱియు నన్యులు లోక♦మాన్యుఁడౌ రాముని,పదములఁ గ్రమమునఁ♦బడుచునుండ
బరిరంభణముల నం♦దరి మోదితులఁజేసి, యానందమున నుండు ♦ నంత సచివుఁ
డధికప్రేమ నప్పు ♦ డాలింగన మొనర్చి, సమ్ముఖంబునందు ♦ నెమ్మినుండఁ
జూచి హర్షమునను♦ జొక్కుచు వక్త్రయౌఁ, రామచంద్రుఁ డనియె ♦ రాగ మొప్పఁ.
చ॥ సచివవరా! ప్రపంచమున ♦ సర్వ మెఱింగినవాఁడ వీవు మే
ల్వచనములన్ నినున్ మిగులు ♦ వారును లేరిలఁ జెప్పవయ్య వీ
రెచట వసించు రాజవరు ♦ లెచ్చట నెచ్చటఁ గూడి రీ హయం
బెచటెచటన్ జరించె హరి♦యించిన వారు గలారె యెవ్వరేన్. ౨౪౧
ఆ॥ జక్కఁబట్టినట్టి ♦ శాత్రవుల జయించి, యెట్లు సోదరుఁడు గ్ర♦హింపఁజాలె
నంతయును వచింపు ♦ మన మంత్రివర్యుఁడుఁ, బలికె ఘనగభీర♦భాషణముల.

—♦ మంత్రి రాజుల చరిత్రము రామునితోఁ జెప్పుట. ♦—

సీ॥ సర్వజ్ఞుఁడవు నీదు ♦ సన్నిధి నేనెట్లు ♦ చెప్పనేర్చెద నైనఁ ♦ జెప్పుమనుచు
లోకమర్యాదచే ♦ లోకులు వినుటకై ♦ కోరుచుంటివి రఘు♦వీర వినుము
నీ యాజ్ఞ శిరమున ♦ నిడికొని వచియింతు, నీ యనుగ్రహమున ♦ నిటలపత్రి
సంశోభితం బగు ♦ సప్తి యీ సర్వంస,హాచక్రమునఁ దిరు♦గాడునంత

తే॥ రాజ్యము సిరులతోడ న♦ర్పణ మొనర్చి, మ్రొక్కి రేకాని భువిలోన♦నొక్కఁడైన
నశ్వమునుబట్టువాఁడులేఁడయ్యె రావ, ణాసువులఁ గొన్న నిను♦విని♦యడలుఁగనరె.
ఆ॥ మరణభీతి నుండు ♦ మనుజుల నట నుంచు, ముదిమి చావులేని ♦ త్రిదశవరులుఁ
బట్టగలరె నీదు ♦ భక్తు లే హేతువు, చేతనైన సాహ♦సింతు గాక. ౧౮౪
సీ॥ సవనవాహం బహి♦చ్ఛత్రిపురంబున ♦ కరుగఁ దత్పతి సుమ♦దాఖ్యనృపుఁడు
విని పుత్రసహితుఁడై ♦ వినిహతకంటక, మైన రాజ్యము సస్సై♦న్యముగ సర్ప
ణముఁజేసి యీ తురం♦గమువెంట నరుదెంచి, నాఁడు మున్నీతఁ డీ♦రేడులోక
ముల కంబయై యిష్ట♦ముల దయనిచ్చు కా,మాక్షి సేవించి యా♦యమ్మకృపను
తే॥ ఆయువు నిహతకంటక♦మగుచు నొప్ప,రాజ్యమునుగొన్నవాఁడు శ్రీ♦రామ నేఁడుఁ
జూఁడు నీపాదముల వ్రాలి♦నాఁడు చేరఁ, దీయు మీతని నీ కృపా♦దృష్టిఁ బరపి.
వ॥ తదనంతరంబ. ౧౮౬
తే॥ తురగముసుబాహుభూపాల♦పురముఁజేర,నతనిపుత్రుఁడుదమనకుం♦డమితబలుఁడు
గనుచుముందరబంధింపఁ♦గదన మపుడు, దమనపుష్కలులకుభయ♦దముగఁజరిగె.
క॥ అందునఁ బెనుమూర్ఛను నృప, నందనుఁ బొందంగఁజేసి ♦ నరవరసుతుఁడై
పొందెను విజయముఁ బుష్కలుఁ, డందులకు సుబాహు భూపుఁ♦డతికుపితుండై.
చ॥ అతిబలశాలి తావకప♦దాంబుజసేవకుఁ డైన యా మరు
త్సుతు నెదిరించి తత్పదహ♦తుం డయి తాపసశాపజాతమూ
ర్ఖతను దొరంగి జ్ఞానమును ♦ గాంచి సమర్పణ మొప్పఁజేసి మీ
కతులిత భక్తి సర్వము హ♦యానుచరుం డయి వచ్చెఁ జూచితే. ౧౮౭
వ॥ నమ్రవదనుండై మ్రొక్కుచున్న యీ సుబాహు నృపాలుని కరుణాదృష్టిం గను
మని మఱియు నిట్లనియె. ౧౯౦
క॥ అంతట ముక్తంబై రే,వాంతర్జల మందు మునుఁగ ♦ హయ మనుజుం డా
వంతయుఁ దలకక చని హను,మంతునితో మోహనాస్త్ర♦మంత్రముఁ గొనియెఁ.
వ॥ అటుపై వాసుకిభూషణున కావాసం బగు దేవపురంబుఁ జేరె నచ్చటికి నీ వరు
దెంచుటచేఁ దద్వృత్తంబంతయు నీకు విశదంబేకదా, తర్వాత వినుము. ౧౯౧
క॥ విద్యున్మాలియు మాయా,విద్య హరి హరించి భటుల♦వెతలఁ బరపఁగా
నుద్యద్గతి నీ తమ్ముఁడుఁ, బ్రద్యోతనసుతుని కడకుఁ ♦ బంపెన రేంద్రా. ౧౯౩
తే॥ సత్యవంతుండు వచ్చె నీ ♦సప్తితోడ, సురథభూనాయకునితోడ ♦ జరిగె బవర
మదిమెరుంగుదు వటనుండి♦యరిగెఁదురగ,మొక్కఁడైనను బట్టఁగా♦నోపఁడయ్యె.
ఆ॥ వామలూరుభవుని ♦ పావనాశ్రమమును, జేరె నందు జరిగె ♦ చిత్రమొకటి
దాని నీకుఁదెల్పె♦దను సావధానత, నాలకింపు మో నృ♦పాలతిలక. ౧౯౯
సీ॥ అచ్చటఁ బదియారు♦హాయనంబులవాఁడు, బాలుఁడొకండు నీ♦వంటివాఁడు
పత్రచిహ్నిత మగు ♦ వాహంబుఁగని దానిఁ, బట్టినా డ్వాలు కేలఁ♦బట్టినాఁడు

కత్తులానినిఁ గొన ♦ గమకించు వీరులఁ, గనినాఁడు బాహులఁ ♦ దునిమినాఁడు
కాలజిత్తది విని ♦ కదనంబునకుఁ బోవ, నతని గాలునిపురి ♦ కంపినాఁడు
తే॥ పుష్కలాదులఁ బెనుమూర్ఛఁ♦బుచ్చినాఁడు, భటుల నెందరినో బడ♦ల్వరపినాఁడు
తివిరి శత్రుఘ్ను మూర్ఛఁ బొం♦దించినాఁడు, తుదకు నాతనిచే మూర్ఛఁ♦దొరఁగినాఁడు.
ఆ॥ అంతలోన నొక్కఁ♦డాతనితోఁ దుల్యుఁ, డేగుదెంచి భటుల ♦ నెల్ల ద్రుంచి
నీదు పిన్నతమ్ము ♦ నెఱిమూర్ఛలో ముంచి, శత్రుమకుటములను ♦ సంగ్రహించె.
క॥ వినుమంతకు మును తెలివొం, దిన పిన్నాతఁడును దాను ♦ దినకరసుతునిన్
హనుమంతుని బంధింపుచుఁ, గొనిపోయిరి నిలయమునకుఁ ♦ గోదండధరా. ౨౫౮
ఆ॥ కల్లఁబోలు రామ ♦ కారుణ్య మెదలోన, నెపుడొ పీతిఁ దెచ్చి ♦ యెదుటఁ బెట్టి
పోయిరంత నిదురఁ ♦ బోయినవార్లేచి, నట్ల లేచిరయ్య ♦ యఖిలభటులు. ౨౫౯
క॥ అందర మొకతరిఁ బ్రాణము, లొందితి మని యద్భుతంబు ♦ నొందుచు వీరిన్
ముందరనిడికొని మనవా, రిందుల కరుదెంచినార ♦ లినకులతిలకా. ౨౬౦

—♦ రాముఁడు వాల్మీకిచేఁ గుశలవుల వృత్తాంతంబు వినుట ♦—

వ॥ ఇట్లు సుమంత్రుం డెరిగించిన బాలురు తన పుత్రులుగా నెరింగియు శ్రీరాముండు వల్మీకభవుం గాంచి యిట్లనియె. ౨౬౧
చ॥ మునివర మత్స్వరూపమును ♦ బొంది బలాధికులై ధనుఃకళా
ఘనులగు వార లెవ్వరొకొ ♦ కానల నుండుట కేమి హేతువో
వినవిన మంత్రిమాటలకు ♦ విస్మయ మయ్యె దినేంద్రపుత్రపా
వనిలవణారులే విశిఖ♦బాధల సృక్కి రటంచు వింటి నేన్. ౨౬౨
క॥ వినఁగోరిక పొదలెను మది, వినిపింపుము వారి తెరఁగు ♦ విశదముగా నో
మునినాథోత్తమ యన విని, యనియెన్ వల్మీకజన్ముఁ ♦ డా రామునితోన్. ౨౬౩
క॥ సకలాంతర్యామివి నీ, వకళంకుఁడ వెఱుక లేక ♦ నడిగితె యైనన్
సకలముఁ జెప్పెద విను కౌ, తుక మొదవఁగ ననుచు మౌని♦ధూర్జటి పలికెన్. ౨౬౪
సీ॥ విను రామ మును లక్ష్మ♦ణునితోడ సీతను, నడవిలో డించిర♦మ్మనఁగ లేదె
నీ యాజ్ఞఁదలనిడి ♦ నిర్దోషమైన సా, ధ్వినిఁ దమ్ముఁడడవిలో ♦ విడువ లేదె
యప్పుడు వైదేహి♦యైదు నెలల గర్భ, మొంది పెరింగి నీ♦వుండ లేదె
యొక్కతె యడవిలో ♦ దిక్కు లేకను భీతి, నెంతయు వెక్కెక్కి ♦ యేడ్వఁగాదె
తే॥ అప్పు డింధనములకు నే ♦ నరుగుదెంచి, యామె యార్తనినాదంబు ♦ లాలకించి
యరిగి యంతయు నారసి ♦ యనునయించి, సాకితిని గాదె నా పర్ణ♦శాల నుంచి.
వ॥ మునికన్యలచేఁ బరమోపచారంబులఁ జేయింపుచుండ సకాలంబున నొక దివ్య లగ్నమందు, ౨౬౬

క॥ భాసురతనులు దశాశా, భాసకు లగు సుతుల సీత ♦ పడసె నిరువురన్
జేసి తభిఖ్యాకరణము, వాసిగఁ గుశలవు లటంచు ♦ వసుధాధీశా. ౩౬౭

ఆ॥ శుక్లపక్షమందు ♦ శుభ్రాంశుడుంబోలె, వృద్ధినొందునట్టి ♦ పృథుకవరుల
కు క్తకాలమందు ♦ నుపనయనాదు లొ,నర్చినాఁడ విధిని ♦ నరవరేణ్యా. ౩౬.౮

సీ॥ ఆరంగములతోడ ♦ నామ్నాయములు నాల్గుఁ, జదివించితిని రహ♦స్యములతోడ
వివరంబుగా ధను♦ర్వేద మాయుర్వేద,మును దెల్పినాఁడ నే ♦ నను వు మీర
శస్త్రాస్త్రవిద్యల ♦ జాలంధరీ విద్యఁ, జెప్పి ప్రవీణులఁ ♦ జేసినాఁడ
సంగీత విద్య నీ♦జగముల వీరితో, సాటిలేనట్టుల ♦ సలిపినాఁడ

తే॥ జాహ్నవీతీరగతనికుం♦జములయందు, వనులయందున సైకతా♦వనులయందుఁ
బాడునట్టుగఁ జేసి తా♦పాటవలన,ప్రౌడులుఁ జిగిర్చఁ జూడ న♦ద్భుతముఁగాఁగ.

ఆ॥ పాదరసమువంటి ♦ వారి మనీషకు, స్వాంతమందుఁ బెల్లు ♦ సంతసించి
శిరమునందు నాదు♦చెయిఁ జేర్చి చెప్పితి, నస్త్రములను దద్ర♦హస్యములను.

తే॥ షడ్జమధ్యమ గాంధార♦సరణులెల్ల, నెరిఁగి పాడుచు నుండఁగ ♦ నెల్ల జనులు
విస్మయంబును బొందిరీ♦ విధముఁదెలిసి,మత్కృతంబయి పరగు రా♦మాయణంబు.

క॥ పాడించితి మఱికొందరుఁ, బాడించిరి వీరు గాన ♦ పండిత బృందం
బోడించిరి తమకీర్తుల, నాడించిరి లోకమందు ♦ నంతట రామా. ౩౭౧

తే॥ వీరి వీణామృదంగాది ♦ వివిధవాద్య,ములకు వనపక్షులకునైన ♦ మోహనంబుఁ
గల్గుచుండు మనోహర♦ గానములకు, నక్కజం బందు చప్పతి ♦ యొక్కరేయి.

ఆ॥ వీరిఁ బ్రేమఁదనదు♦ వీటికిఁ గొంపోయి, గానరసముఁ జెవుల ♦ నానజేయుఁ
డంచు వేఁడఁ బాడి♦రయ్య యే మందును, బాళి యపుడు మేనుఁ♦బాసియుండె.

వ॥ అప్పుడు వరుణుని బంధువులందరు బవిత్రింబును మధురంబును భవచ్చరిత్రా
కరంబగు గానరసాకూపారంబునన్ మునింగి దరిఁగానక యుండిరంత. ౩౭౪

క॥ సుధకన్న మధువుకన్నను, మధురంబై యున్న గాన♦మహితరసంబున్
వ్యథ లుడుగు నంచుఁ దావిరి, బుధవినుతా తోయనాధ♦పుత్రులుఁ బత్నుల్.

క॥ వరుణుఁడుఁ బలుమారులు గా,నరసంబును గ్రోలి తన మ♦నంబునఁ గించి
త్పరితృప్తిఁ గొనక వారల, నిరువుర నిల్పుకొనెఁ బంప ♦ నిష్టములేకన్. ౩౭౭

తే॥ భోగలోలుపు లగుచు నీ పుత్రు లంబ, పాదపద్మము లయగారి ♦ నాదుపాద
ములను దలఁపక నందుండఁ ♦ బోయినాఁడ, వరుణపురవరమునకు నృ♦పాలచంద్ర.

చ॥ వరుణుఁడు నాకు భక్తిని స♦పర్య లొనర్చి మునీంద్ర వీర లె
వ్వరితనయుల్ వచింపు మని ♦ పల్కఁగ వారి విధంబుఁ దెల్పఁగా
నరుసముఁజెంది భూమితన♦యాసుతు లంచు నెరింగి కాంచనాం
బరములు హారముల్ నగలు ♦ బాలుర కిచ్చె నమేయవస్తువుల్. ౩౭౯

తే॥ వానిని గ్రహింప శంకించు ♦ వారలఁగని, దేవదత్తంబు లగుటచే ♦ నేవియైనఁ
బుచ్చుకొనవచ్చునంటి నీ ♦ పుత్రులపుడు, బుచ్చికొనిరి మదుక్తుల ♦ బుద్ధినిల్పి.
సీ॥ అంతటఁ గృతియైన ♦ యప్పతి నా తోడ, సీత నుద్దేశించి ♦ సిలుగు వడుచు
వల్మీకభవ నాదు ♦ పల్కులుగా రాఘవునితోడఁ దెల్పుమా ♦యనుచుఁ బలికెఁ
వినిపింతునే నవి ♦ విను మవధానంబు, గను సీత పరమపా♦వన చరిత్రి
సాధ్వి రూపవయోభి♦జాత్యశీలోపేత, వీరపుత్రి గుణాఢ్య ♦ విమలపుణ్య
తే॥ కాన విడుచుట కర్హమె ♦ దాన నీకు, భానువంశావతంస బల్♦హానికాదె
పామరోక్తులు వినఁ బోర♦పాటు నీదె, ధూర్తుఁడ వటండ్రు జను లప♦కీర్తిగాదె.
క॥ అనపాయిని నీ కెప్పుడు, విను సిద్ధులలోన సిద్ధి♦విమలు లగుదు రా
జనకాత్మజను స్మరించెడి, జను లది సాక్ష్యంబుఁగాదె ♦ చర్చింపంగన్. ౨౮౨
తే॥ పరమనీచులు గారులు ♦ నరచినంత, లోకపావని కద నీకు ♦ లోపమేమి
జానకీపదచింతన ♦ సలుపుజనులుఁ, దక్షణమ పొందుదురు సిద్ధిఁ ♦ దలఁపవలదె.
సీ॥ ఎల్లలోకంబుల ♦ కేదేవి సంకల్పమున జనిస్థితిలయం♦బులుఁ దనర్చు
నీశ్వరులకు నెప్డుఁ ♦ డేదేవి కరుణచే ♦ నెల్లవ్యాపారంబు ♦ లెలమిఁగల్గు
నా దేవియే సీత ♦ యఖిలంబును దపింపఁ, జేయునదియును వ♦ర్షింపఁజేయు
నది మృత్యు వమృతంబు ♦ నస్మన్ముఖాశాధిపతుల నన్యుల భవ♦పద్మభవుల
ఆ॥ సృష్టిసేయునదియు ♦ సీతయ సుమ నీకు, దానయోగమోక్ష ♦ తపములెల్ల
జానకియ యటంచు ♦ స్వాంతంబు నందున, నెరుఁగవే వచింప ♦ నెంతవాఁడ.
చ॥ నరవర యీ సమస్త భువ♦నంబులకుం జనకుండ వౌదు వా
ధరణిజఁ దల్లి కావునను ♦ దథ్యము క్షేమకరంబుగా దనా
దరమున నీవు వేరొక వి♦ధంబునఁ జూచుట సీత శుద్ధయం
చెరుఁగవె సర్వముం దెలియు ♦ నేలిక నీవు జగత్త్రియంబునన్. ౨౮౩
క॥ ప్రాణప్రియ యగు సతి న, జ్ఞానులు దూషించి రనుచు ♦ సర్వమెఱిఁగియున్
గానల కంపుదురే యను, మాన ముడిగి యేలుకొనుట ♦ మర్యాదసుమా. ౨౮౪
వ॥ ఇట్లు వరుణుండుఁ దన పలుకులుగా వచింపు మనె, మఱియుఁ దక్కిన దిక్పతులు నట్ల నీతోఁ దెల్పుమని రింక వినుము. ౨౮౫
క॥ మును లమరులు గంధర్వులు, దనుజులు నెల్లరును నీడి♦తం బగు రామా
యణగానం బరుదుగ నీ, తనయులచే విని మహాము♦దముఁ గొనిరి హరీ. ౨౮౬
పంచచామరము॥ ప్రసన్నులై సురాసురుల్ ♦ భవత్తనూజులం గరం
బు సంస్తుతించి రీ త్రిలోక♦ముల్ వయస్సురూపగా
న సద్గుణంబులన్ బ్రమోహ♦నంబుఁ జెందె మే ల్వరా
లొసంగి రార్యు లిచ్చి రప్పు♦డోజ దిక్పతుల్ సిరుల్. ౨౮౭

తే॥ ఒక్క రాముఁడుఁగలదియే♦యుర్వి మున్ను, ముగురు రాములుఁగలదయ్యె♦బుడమి నేడు
గామమూర్తియు మున్నొండుఁ♦గానుపించెఁ, జూచినామిప్డు నాల్గు నీ♦సుతుల కతన.

ఉ॥ అంతట రామచంద్రభవ♦దాత్మజ శస్తయశః ప్రకాండమే
వింతగఁ బేర్కొనం బడుచు ♦ వెల్గుచునుండె విచారశీల నీ
యంతటి పండితుండు నన♦యస్థితి నిట్లు నెలంగ మేలె గో
రంతయు దుర్యశంబుఁ గన♦రాదిది యొక్కటి దప్ప నీయెడన్. ౨౯౧

తే॥ జననిరాకుండఁగులశీల♦సంపఁదలను, మించు నాత్మజు లిటకు రా♦ర్మేదినీశ
సీతతో వారిఁ బిలిపించి ♦ చెలఁగియేలు, మఖిలజగములు గార్హస్థ్య♦మనుసరించి.

క॥ మృతిఁజెందిన సైనికులను, బ్రతికించెను సీత మఱల ♦ పావని యనుచున్
మతిఁ దోచె నమ్మకము వసు,మతిఁగల జనులకు సమీక♦మహీపతితులకున్. ౨౯౩

క॥ మాకందరకును సురలకు, లోకంబుల కెల్లఁ దెలియు ♦ లోపల నా సీ
తాకాంత శుద్ధ యనుచును, మీకందరి కెరుక భటులు♦మృతినొందుటచేన్. ౨౯౪

వ॥ ఇట్లు పల్కనంత. ౨౯౫

—♦ రామాజ్ఞచే లక్ష్మణుఁడు సీత కడ కరుగుట ♦—

తే॥ ఎంత సర్వజ్ఞుఁడయ్యుఁ దా♦నినకులుండుఁ, బుట్టపుట్టువుచేతఁ బ్ర♦బోధితాత్ముఁ
డై నుతింపుచు మునికి జో♦హారుఁజేసి, పల్కె లక్ష్మణుఁగూర్చి తా♦పసవరేణ్య.

ఉ॥ తమ్ముఁడ వేగఁ గాంచనర♦థమ్మునుగొంచు సుమంత్రమంత్రియు
క్తమ్ముగ నేగి నా నుడులఁ ♦ దాపసవాక్యములన్ గరంబు చి
త్తమ్మలరంగ నేర్పునను ♦ దద్దయు రమ్మని బోధఁజేసి తో
డ్తెమ్మిటకుం దనూజుల వి♦దేహతనూభవ ధర్మచారిణిన్. ౨౯౭

వ॥ అనిన లక్ష్మణుం డిట్లనియె. ౨౯౮

సీ॥ అఖిల జగత్ప్రభు♦వగు నీదు సందేశ,మును శిరమున నిడి ♦ పోదు నిపుడ
పూర్వదోషంబుఁ దా♦బుద్ధిలో నిడుచు నా, యం దీర్ష్యనొందక ♦ హర్షమునను
దేవి తా వచ్చిన ♦ దేవ నా యీయాత్ర, సఫలంబు నొందును ♦ సంతసమగు
రాక తక్కిన నాదు♦రాక క్షమింపఁగ, వలె నంచు మ్రొక్కె త♦త్పాదములకు

తే॥ వెడలి మునిశిష్యుఁడును మంత్రి ♦ వెంటరాగ, నన్నయానతి మును చేసి♦నట్టిపాప
కృత్య మెదనుంచు వైదేహి♦నెట్లనుగ్ర,హంబుఁగల దానిఁగాఁజేయ♦నగునొయంచు.

క॥ మతిమంతుఁ డిటుల మది నా, యతగతిఁ దలపోసి హర్ష ♦మనుమానములో
జతఁగొన శ్రమనాశన మగు, క్షితిజాశ్రమపుణ్యభూమిఁ ♦ జేరి వినతుఁడై. 300

తే॥ రామరామా యటంచు ని♦రంతరంబు, భక్తిచే విసువుఁగొనక ♦ పలుకుచున్న
భూమిజాకంఠరవమును♦బోల వినుచు, దుఃఖమెదలోనఁ గొరింప ♦ దూరమందు.

ఆ॥ తేరునుంచి వడిగ ♦ దిగి బాష్పసంరుద్ధ, నేత్రయుగళుఁ డగుచు ♦ నిటలమందుఁ
గేలుదోయి భక్తిఁగీ♦లించి పడియెఁ ద, త్పాదయుగళి మేను ♦ వడఁకుచుండ. ౩౦౨

వ॥ అంత సీతయు. ౩౦౩

తే॥ ప్రేమవిహ్వల చిత్తయై ♦ వేగ లేవ, నెత్తి సౌమిత్రుఁడ యీ వని♦ కేల వచ్చి
నాఁడ వాకలములుఁ దిను♦నరులు మాను,లుందు రిందున మీ రక్షణ♦ముండఁదగునె.

సీ॥ కుశలియే నాపతి♦కోసలనందనా గర్భశుక్తికి మౌక్తి♦కం బతండు
ముఖ్యంబుగా యశ♦మును గోరుచుండుఁ గ,ల్యాణగుణాంబుధి♦యా రఘూత్త
ముఁడు నాయెడ రోష♦మును బూంచ కఖిలభు,వనములచే నుతి♦వడయునుగద
యపకీర్తి భీతి న♦న్నడవికంపుటచేత, నమలయశం బందె ♦ నవనిలోన

తే॥ జచ్చియునుఁ గీర్తి విభునకు సంఘటింపఁ, జేయు నాకును గీర్తి సు♦స్థిరము విభుని
సన్నిధానంబు శీఘ్రంబ ♦ సంభవించు, మరది నిజ మిది యింకొక♦మాట వినుము.

ఆ॥ విడచెఁగాని నన్ను♦విభుఁడు నేనించుక,యైన విడువనెప్పు ♦ డతని మదిని
ననఘ ఫలము సాధ♦నాయత్తమౌ ఫల,వశము హేతు వనుట ♦ వలనుపడదు.

తే॥ మూఁడులోకాలఁ బాలించు ♦ పుత్రు శుభగుఁ
గన్నదియు నన్నధిక ప్రేమ ♦ గాంచు నదియు
నైన మా యత్త కౌసల్య ♦ నడుగ నేల
శల్యమాత్రావశిష్టయై ♦ జడత నుండు. ౩౦౮

క॥ మనభరతాదులుఁ గుశలులె, తనపాలిమము కన్న నన్ను ♦ దయనెక్కువగాఁ
గను పిన్నత్త సుమిత్రియు, మనఁగల్గెనె సౌఖ్యమునను ♦ మరదీ చెపుమా. ౩౦౯

తే॥ అఖిల లోకంబులను గీర్తి ♦ నందఁ గోరి, వనికి నన్వాలెఁ బతి నిన్నుఁ♦బంపి నాఁడె
యొడయులకుదు స్త్యజంబైన♦దొకటికలదె,యాత్మయే వారలకొకప్పు♦డప్రియమగు.

వ॥ ఇట్లనేక విధంబులఁ బల్కుచున్న సీతంగాంచి లక్ష్మణుం డిట్లనియె. ౩౧౦

♦— లక్ష్మణుఁడు సీతకు రామాజ్ఞ నెఱిఁగించుట ♦—

క॥ తల్లీ క్షేమము సుమ నీ, వల్లభునకు మరదులకును ♦ భావుకమే మా
తల్లులకును గుశలము వా,రెల్లరు నాశీస్సు లిచ్చి ♦ రెంచుచు నెలమిన్. ౩౧౧

క॥ భరతుఁడు శత్రుఘ్నుండును, బరగించిరి నీకు భక్తి ♦ వందనశతముల్
గురువులు గురుపత్నులుఁ జే,సిరి యాశీఃపూర్వకముగ ♦ క్షేమప్రశ్నల్. ౩౧౨

క॥ అమ్మా నీ నాథుఁడు నిను,రమ్మని సెలవిచ్చెఁ గపట♦రహిత హృదయుఁడై
రమ్మా యెం దభిరతి లేదే,దమ్మా నీయందుఁ దప్ప ♦ నా రామునకున్. ౩౧౩

తే॥ ఆశ లతనికి శూన్యంబు♦లగుచుఁ దోచె, నాశ లతనికి శూన్యంబు♦లగుచుఁదోచె
నాశలనుగాంచి దుఃఖాన♦ నడలి మమ్ముఁ,గ్లేశ మొనరించు దుఃఖాబ్ధిఁ♦గెడపుచుండు.

మ॥ మును నీవెప్డు వసించినట్టి నిలయం♦బుం గాంచి లేకున్కి నీ
వనయం బాతఁడుఁ గుందుచుండుఁ గడు ధ♦న్యం బయ్యె వల్మీకజ
న్మని పుణ్యాశ్రమ మస్మదీయ కథలన్ ♦ మోదంబునం జెప్పికొం
చును గాలంబును నీతఁ బుచ్చుట నటం♦చున్ బల్కుచుం డెప్పుడున్. ౩౧౫

తే॥ అమ్మ నీ పతి మాతోడ ♦ నడలు చనిన, పల్కులను విను మందుచే♦స్వామిచిత్త
మందుఁగల భావమెట్టిదో♦యవనితనయ, సర్వమును నీక తెలియుని♦స్సంశయముగ.

సీ॥ సర్వలోకంబులు ♦ సర్వేశ్వరేశ్వరుఁ, గా నన్నుఁ జెప్పు నీ♦క్ష్మాతలమున
నే నదృష్టము హేతు ♦వెవ్వారల కటంచు, గట్టిగ వచియింపఁ♦గలను సుంతు
సర్వవిధంబుల ♦ సకలకార్యములం ద, దృష్ట మెప్పు డనుస♦రించి నడుచు
సుఖదుఃఖములయందుఁ ♦ జూడ నదృష్టంబు, ననుసరింపనివార ♦ లవని లేరు

ఆ॥ హరధనుర్విభంగ ♦ మందుఁ, గైకమనోభ్రమణమునందు, జనక♦మరణమందు,
గహనగమనతావ♦కహరణోదధిబంధ, నముల, రావణనిధ♦నమున మఱియు.

వ॥ వృక్షచరార్క్షరక్షస్సహాయంబు లందుననుఁ, దావకలాభంబునందు నను, బ్రతిజ్ఞా సత్యత్వమందును, బంధుసందర్శనంబునందును, రాజ్యప్రాప్తియందును, మఱలఁ బ్రియ వగు నీ వియోగమందునను, ననివారణం బగు కారణం బదృష్టంబ సుమ్మా, యదృష్టం బిప్పుడు మన సంయోగంబున కనుకూలం బగుచున్నయది యెద్దానిచే లోకోత్పత్తి లయంబులు, శ్రుతులు నన్యథా చేయఁబడినవో, యట్టి సమర్థం బగు నదృష్టంబువలన లోకంబుల ననుసరించి నే ప్రథమకారణ మైతి, సమ్యక్ప్రతిబోధకు లగు జను లదృష్టము ననుసరించి సుఖదుఃఖముల యెడ నిశ్చింత మెలంగుచుండు రనుభవించినఁగాని యదృష్టంబు హరింప దది నీచే నరణ్యంబున ననుభవింపంబడె. నీయెడ వృద్ధినొందుచున్న యకారణం బగు స్నేహంబు లోకాదృష్టంబులం ద్రోసి యాదరంబున నిన్నుఁ బిలిపింపుచున్నది. శంకితదోషుఁ డగుచు స్నేహనైర్మల్యంబు కొఱకు ప్రయత్నించిన వాఁడు శుద్ధుఁడై పండితులచే నెప్పు డాదరింపఁ బడుచుండు. మహనీయుల చరిత్రంబులఁ దెలియనేరక యీ లోకంబు సర్వావస్థలయందు శుద్ధి విషయమై మనల నిందించి నశింపఁగల దిప్పుడు మన కీర్తి యుజ్జ్వలం బగుచున్నది. యనురాగము ప్రకాశింపుచున్నది. మన వంశంబు లొప్పుచున్నవి. మన క్రియ లలరుచున్నవి. మనకీర్తిని గానము సేయువారు మాననీయు లగుచున్నవారు. మన యందు భయభక్తులు గలవారు భవాంబుధిని సంతరింపుచుందు రని జానకీ! నీ సద్గుణంబులచేఁ బ్రేమింపఁబడు శ్రీరామచంద్రుండు నిను గూర్చి పల్కిన పల్కులు వింటివా? జాగుసేయక మనోహరుని పదపద్మంబులఁ గనుటకుఁ ద్వరపడు మని మఱల నిట్లనియె. ౩౧౬

సీ॥ స్వర్ణాంబరంబులు ♦ స్వర్ణభూషణములుఁ, గడుమనోజ్ఞం బగు ♦గంధ మంగ
రాగము నీకయి ♦ రామచంద్రుఁడు సమ, కూర్చె నీ సంతుష్టి ♦ కొఱకు రథము

దాసీజనంబుతో ♦ దయ నంపె ఛత్రచామరములు గజములు ♦ హయములు నవియ
చూడుము ద్విజులచే ♦ సూతమాగధులచే, సంస్తూయమానవై ♦ సకలపౌర
తే॥ సుందరులు మ్రొక్కుచుండఁగ ♦ సురవధూటు, లుల్లమలరంగఁ బుష్పముల్ ♦ జల్లుచుండ
నెల్లయోధులు నిన్భజి ♦ యింపుచుండ, దగిన వైభవములతోడఁ ♦ దరలిరమ్మ. ౩౧౯

మ॥ ధన మిమ్మా తగినట్లు బ్రాహ్మణులకున్ ♦ స్తంబేరమారూఢులై
తనయుల్ ముందుఁ జనంగఁ జిత్తమున మో ♦ దం బందుచున్ వెన్కరాఁ
గను నే నేగు మయోధ్య వంద జనముల్ ♦ గైవారముల్ సేయ నీ
వనుమానింపకు నాథుఁ గూడికొని బల్ ♦ హర్షంబుతో నుంటివేన్. ౩౨౦

ఉ॥ వచ్చిన రాజపత్నులుఁ ద ♦ పస్వుల భార్యలు గౌసలాదులున్
మెచ్చుచు డెందమందున న ♦ మేయముదంబునఁ జొక్కి వాద్యముల్
హెచ్చుగ మ్రోయఁగాఁ జెవుల ♦ కింపుగఁ బాడుచు నుత్సవంబు మీ
కచ్చుపుఁ బచ్చకప్పురపు ♦ హారతు లిచ్చుచుఁ జేతు రందరున్. ౩౨౧

వ॥ ఇట్లు, ౩౨౨

తే॥ విభుని విజ్ఞప్తి నూర్మిళా ♦ విభునివలన, సీత విని యనె లక్ష్మణా! ♦ శ్రీరఘూద్వ
హునకు నపకీర్తిఁ జేయుదా ♦ నను యశంబుఁ, గలుగఁజేయ సమర్థను ♦ గాను నేను.

తే॥ స్వామి కెన్నఁడు ధర్మార్థ ♦ కామములకు, నుపకరింపని నాచేత ♦ నొక ప్రయోజ
నంబు లేదది యట్లుండ ♦ నా విభుండుఁ, గద నిరంకుశుఁ డెటు నమ్మఁ ♦ గలరు మీరు.

మ॥ అనఘా మత్పతి చిత్తదోషములు ప్ర ♦ త్యక్షాపరోక్షంబులై
నను గల్యాణకులప్రసూత నగు నే ♦ నాల్కన్ మరందీ! వచిం
ప నొకప్డైన వివాహకాలమున రూ ♦ పంబేది నా చిత్తజీ
వనజం బందున నిల్చి దానిఁ జలియిం ♦ పన్ జేయ నే నెప్పుడున్. ౩౨౩

సీ॥ మరది వీరలు నా కు ♦ మారులు రామ తే, జస్సంభవులు మహా ♦ సమరశూరు
లన్వయాంకురములు ♦ నస్త్రవిద్యావిశా, రదులు వీరల నను ♦ రాగ మొప్ప
జనకునియొద్దకుఁ ♦ గొనిపోయి లాలన, మునుఁ జేసి పాలింపుఁ ♦ డనువుమీర
నిచ్చటఁ దపము నే ♦ నెలమిఁ జేయుచు రాము, నోజ ధ్యానింపుచు ♦ నుండుదాన
తే॥ పూజ్యపాదంబులకు నేను ♦ మ్రొక్కితనుము, మనుచు నత్తలఁ బ్రేమ నే ♦ మరువననుము
తోడికోడండ్ర స్నేహంబుఁ ♦ దొరగననుము, చీరరానందులకు నుపే ♦ క్షించి చనుము.

వ॥ ఇట్లు భూపుత్రి సౌమిత్రిం గాంచి పలికి పుత్రులతో నిట్లనియె. ౩౨౪

క॥ జనకుని సమీపమునకును, జనుఁ డర్భకులార మీరు ♦ సద్భక్తి మెయిన్
జనకుని శుశ్రూషలచేఁ, దనియింపఁగఁ జేయు డెపుడు ♦ దయమిముఁ గాచున్. ౩౨౫

ఆ॥ అనుచుఁ బల్కునట్టి ♦ యంబపల్కుల కిను, మంతయిష్టపడని ♦ మాణవకులు
దాపసేంద్రునాజ్ఞ ♦ దాటలేక సుమిత్రి, పట్టితోడ నతని ♦ వజ్జఁ జనిరి. ౩౨౬

— ♦ లక్ష్మణుఁడు సీతమాటలు రామునితోఁ జెప్పుట ♦ —

వ॥ అంతట లక్ష్మణుం డీ మువ్వురతో నయోధ్యం బ్రవేశించి రామభద్రుఁడు సభ నలంకరించుట నెరింగి చని డెందంబున హర్షశోకంబులుఁ బొదలఁ దత్పదంబుల కెరగి సీతావచనంబుల నెరింగించుటయు. 330

ఉ॥ హా యని మూర్ఛ నొంది విభుఁ ♦ డంతటఁ దాఁ దెలివొంది సీత న
న్నాయని క్రోధ మూని యిటు ♦ వల్కెను రానని లక్ష్మణుండ యా
రా యని వెచ్చనూర్చుచు బి♦ట్టాన మఱిఁజని సీతఁగొంచు ర
మ్మా యని చెప్పుమాట విను♦మా యని తమ్మునితోడ నిట్లనెన్. 331

సీ॥ గహనంబునఁ దపస్సుఁ♦గడుఁ జేసినను వేరు,గతి నీకు లేదని ♦ కడఁకఁ జెపుము
సతులకుఁ బతికన్నఁ♦గ్రతుభుక్కులైనను, సాటిగా రని శ్రుతుల్ ♦ సాటు నను
నీకోర్కెఁ దీర్పఁగ ♦ నే మునిప్రియ మగు, నడవికి నిన్నంపు ♦ డంపితనుము
మునిపత్నులను గాంచి ♦ పూజించితివి కాన, నీదు కోరిక తీరెఁ♦గాదె యనుము
తే॥ నీవు కోరిన యట్టుల ♦ నెగడితనుము,దోషమును మోప నామీఁద♦దోష మనుము
సతికి జడుఁడైనను గతి♦పతియ యనుము,హితుఁడు పతియైన వేఱ్చెప్ప♦నేల యనుము

క॥ కులసుందరు లెపుడే వ్రత,ముల నే తపములను దాన♦ముల నే సురపూ
జలను మ తేవియుఁ జేసిన, నిల నవి పతి సమ్ముదమున♦కే కద యనుమా. 333

క॥ అతివా యాగతపోజప, వ్రతదానాదికము నేనుఁ ♦ బరితుష్టిఁగొనన్
సతతము ఫలించు నే దే,వతయైన మదీయతుష్టిఁ ♦ బరితుష్టిఁ గొనన్. 334

క॥ ఇది నిజ మని యనుమా మది, ముద మొందితి నీదు సుగుణ♦ములకే మున్నే
ముదితా యిప్పుడు వేరుగ, నిదమిత్థం బనుచుఁ జెప్ప♦నేలా యనుమా. 335

క॥ లేదా నాయెడ స్నేహము, కాదా యపకీర్తి యింత ♦ కఠినతఁ జూపన్
వాదా నాతోడను విన,లేదా సతి నడత లెప్డు ♦ లేమా యనుమా. 336

క॥ మేలా యిటువల్కుట న,న్నేలా ముందెరుఁగ వింత ♦ బేలతనము నీ
కేలా చాల్చాలిఁక ర,మ్మాలాపంబుల కిది సమ♦యంబే యనుమా. 337

వ॥ ఇట్లు పల్కు జగత్ప్రభు వగు రామచంద్రుని సందేశంబు శిరంబున నిడి నమ్రుఁ డగుచు సీతానయనమునుం గూర్చి ప్రసన్నుండై పలికిన వాక్యంబుల సవినయంబుగ దేవితో మనవిఁ జేసెద నని రాముని పదంబుల కెరగి రథారూఢుండై శీఘ్రగమనంబున సీతాశ్రమంబున కరిగె నిట వామలూరుభవుండు స్మితాననుండై కుశలవులం గాంచి యిట్లనియె. 338

క॥ మతిమంతులార వీణెను, శ్రుతి సేయుచు మధురగాన ♦ శోభితమై య
ద్భుతమైన రామ చరితము, శ్రుతులకు హితవుగను బాడి ♦ చూపుఁడు ప్రజ్ఞన్.

సీ॥ అనుటయు బాలకు ♦ లతిపవిత్రముఁ బుణ్య,దము మృదుపద చిత్రి♦తంబు నైన
రామాయణము బహు♦రాగయుక్తంబుగఁ, దాళమానంబులు ♦ దప్పకుండఁ

బాడి రందుకు ధర్మ♦పద్ధతులకు గురు, భక్తి భ్రాతృస్నేహ ♦ పతివ్రతాత్వఁ
ముల కిన భృత్య నీ♦తులకు రాఘవ కృతా, ధర్మపరివర్తక♦ధ్వంసములకుఁ
గీ॥ గుతలమందునఁ గడు మెచ్చు♦కొనని నరులు, నభ్రతలమునఁ దలయూచ♦నట్టిసురలు
పరవశత నొందనట్టి కి♦న్నరులు సాల, భంజికలవలె నుండని♦ వారు లేరు. ౩౮౦

ఉ॥ భూపతు లా కకుత్స్థకుల♦భూపతనూజుల గానపంచమా
లాపవిమోహితాత్ములు మి♦శత్పులకాంగులు హర్షబాష్ప ధా
రా పరిమోచకుల్ మునివ♦రా విను చిత్రితతుల్యులైరి యా
పాపల కిచ్చె రాముఁడు సు♦వర్ణము లొక్కొకలక్ష వేరుగాఁ. ౩౮౧

వ॥ అప్పుడు కుశలవులు వాల్మీకిం జూచి కించిత్కుటిలీకృతభ్రువులై నవ్వుచి ట్లనిరి.

తే॥ తాతగా రీ మహీపతి ♦ దాన మీయఁ, బూని యెంతటి యవినీతి♦ బుద్ధిఁ దలఁచి
నాఁడొ చూచితిరే యిట్టి♦నాణెములకు, మోదమగునని యెంచెఁ గా♦బోలు మదిని.

ఆ॥ దానమును గొనంగఁ ♦ దగు బ్రాహ్మణుల కది, తగదు నిశ్చయం బి♦తరుల కెపుడు
దానమును గ్రహించు ♦ ధారుణీశుఁడు నిర, యంబునందుఁ గూలు♦నందురు గాదె.

క॥ అంబాజ్ఞ మే మిడిన రా, జ్యం బీతం డనుభవించు ♦ చహహా యీనా
ణెంబుల్ మా కిచ్చెడి డెం, దం బందున నీతఁ డేమి ♦ తలఁచినవాఁడో. ౩౮౪

వ॥ ఇట్లు పలుకుచున్న రాజపుత్రులం గాంచి సదయుండై మౌనీంద్రుండు నయకోవిదులార యీతండు మీ తండ్రిగా నెరుంగుఁడన మాతృభక్తిచే వినిర్మలు లగు నా బాలురు సవినయంబునఁ దనపదంబులం బడిన వారి రాముండు దృఢంబుగఁ గౌఁగిలించుకొనియె, నా సభికులు మనోహరంబు లగు శ్రీరామపుత్రుల ముఖంబులం గాంచి జానకీపాతివ్రత్యంబు సాఫల్యంబునొందె నని సంతోషాంబునిధి నోలలాడుచుండి రనుటయు వాత్స్యాయన మునీంద్రుండు భుజంగవల్లభుం గాంచి సకలధర్మయుక్తంబగు శ్రీమద్రామాయణంబు విను తలంపున నిట్లనియె. ౩౮౬

క॥ ఫణికుల భూషణ రామా, యణ మే కాలమున నెందు ♦ కయి చెప్పఁబడెన్
బ్రణయంబునఁ జెపు మఘహర, చణమం దే వర్ణనంబు♦ సల్పఁగఁబడియెన్. ౩౮౭

వ॥ అని యడిగిన వాత్స్యాయన మునితల్లజునకు ఫణికులావతంసుం డిట్లనియె. ౩౮౮

—♦ శేషుండు వాత్స్యాయనునకు రామాయణమును సంగ్రహముగా నెరింగించుట. ♦—

సీ॥ వినుమయ్య మునివర్య ♦ వినిపింతు నీ కది, తాలతమాలాది♦తరుయుతంబు
కేతకచంపక ♦ కింశుకమల్లికా, వ్రతతీసుమరజస్సు♦వాసితంబు
శారికాభ్రమరమ♦యూరశుకౌఘప, రభృతసత్కలరావ♦రావితంబు
సర్వతోరమ్యంబు ♦ సకలమనోహ్లాద, కరవిహంగమజాల ♦ కలిత మగుచుఁ
తే॥ బరగు వనమున కొకనాఁడు ♦ వామలూరు, భవుఁడు సనుదెంచి మన్మథ♦బాణవశతఁ
జొక్కి యన్యోన్యమును బ్రేమ♦నుక్కుమిగిలి, కలసి క్రీడించుఁ గ్రౌంచయు♦గంబుఁ గనియె

ఆ॥ అంతనొక్క యెరుక ♦ యరుదెంచి యదయుఁడై, పలలభక్షణేచ్ఛ♦పక్షియుగము
నందుఁజూడ నందమైన పోతుపులుంగు, బాణమునను నేలఁ ♦ బడఁగ నేసె. ౩౫౦

ఉ॥ అప్పుడుఁ గ్రౌంచి వ్యాధహత♦మైన పతిం గని పెరెలుంగునన్
దెప్పరమైన దుఃఖమునఁ ♦ దేకువచే విలపింపుచుండ లో
నుప్పతిలంగఁ గ్రోధము మ♦హోగ్రత వల్మికసంభవుండు వే
యప్పుల నాచమించి మృగ♦హంతను గన్గొని తిట్టె నిట్టులన్. ౩౫౧

శ్లో॥ మా నిషాద ప్రతిష్ఠాం త్వ మగమ శ్శాశ్వతీ స్సమాః
యత్క్రౌంచ మిథునా దేక మవధీః కామమోహితం.

వ॥ ఇట్లు శపించుటయు, ౩౫౨

తే॥ ధాత్రి లపుడు మాని ♦ శాపాక్షరంబులు, శ్లోకరూప మగుటఁ ♦ జూచి మదిని
విస్మయంబు నొంది ♦ వేయివిధాల న,య్యారె యనుచుఁ బొగడి ♦ రంద రతని.

మత్తకోకిల॥ స్వామి నీదగు శాపవాక్యము ♦ వాణి శ్లోకముఁ జేసె హా
యేమి దీని పసందు వహ్వారె ♦ యెల్లవారికి మోహనం
బై ముదంబును గొల్పుచున్న ద♦టంచు శిష్యులుఁ బల్కఁగా
వామలూరుభవుండు సమ్ముద♦వార్ధి మున్గెఁ దపోధనా. ౩౫౪

తే॥ అట్టియెడ నాత్మజులతోడ♦నబ్జభవుఁడు, వచ్చి వాల్మీకిఁగని యిచ్చ♦మెచ్చియనియె
ధన్యుఁడవు నీవ జటిలమూ♦ర్ధన్య నుతుల, వెలఁది నీ నోట శ్లోకంబు♦వెడలఁ జేసె.

క॥ కావున రామాయణమును, నీ వతిమృదుమధుర వర్ణ♦నికరంబులకున్
దావలమై రమ్యం బగు, భావంబులుఁ గలుగునటుల ♦ వచియింపు మికన్. ౩౫౬

సీ॥ అందుచే నీ యశం♦బమలమై కల్పాంత, మలరు నా వాణి నీ ♦ యాననంబు
నందున రామనా♦మాన్వితమై కడు,ధన్యత్వమును బొందుఁ♦దథ్య మిదియ
కామసంబంధాన్య♦కథ మనుజుల కతి, పాతకహేతువై ♦ పరగుచుండు
నక్షరాక్షరమున ♦ సగుచుండు దేనిచే, దోషుల కెప్పుడు ♦ దోషహాని

తే॥ అట్టి రాముని చారిత్రి ♦ మఖిలలోక, విశ్రుతంబుగఁ జెప్పు మో ♦ విమలచరిత
యనుచు సకలామరులతోడ♦నబ్జభవుఁడు, జనియెఁబొగడుచుమునినిస్వ♦స్థానమునకు

వ॥ అంత వాల్మీకిమహామునియు. ౩౫౮

తే॥ అబ్జజుఁడు సెప్పినట్టి రా♦మాయణంబు, నెట్లు వచియింపనేర్తు ని♦ర్ధేమి సేతు
నంచుఁ జింతించి యాపగా♦ప్రాంతమందు, ధ్యానపరవశుఁ డై యుండు♦నవసరమున.

క॥ ఇందీవరదళ తనుఁ డర,విందాభాక్షుండు రామ♦విభుఁడు జటిల సం
క్రందను నిర్మలమానస, మందునఁ బొడసూపె లోన ♦ ననుకంపమెయిన్. ౩౬౦

వ॥ అప్పుడు. ౩౬౧

తే॥ భూతభవ్య భవత్కథ ♦ బుద్ధిఁదోఁచె, నధిక సంతోషభావంబు ♦ నధిగమించె
నతిమధురవృత్తపదముల♦నాశ్రయించె, యమికులాగ్రణి రామాయ♦ణమ్మురచించె.

వ॥ అది బాలారణ్య కిష్కింధా సుందర యుద్ధోత్తరంబు లను నారుకాండలచే నొప్పు నందలి కథాభాగంబు సంగ్రహంబుగ నెరిగింతు విను మని శేషుండు వాత్స్యాయనున కిట్లనియె. ౩౬౩

సీ॥ పుత్రేష్టి దశరథ♦భూనాథుఁ డొనరించి, పుత్రుల నలువురఁ ♦ బొందుటయును
గౌశికయాగంబుఁ ♦ గాచి రాముఁడు విల్లు, విఱచి వైదేహినిఁ ♦ బెండ్లియగుట
పట్టాభిషేకక♦ల్పనమంద కైకచే, జనకజా లక్ష్మణ ♦ సహితుఁ డగుచు
వనికి రాముఁడు బంపఁ ♦ బడుటయు దశరథ,క్షితినేత స్వర్గంబుఁ ♦ జేరుటయును

తే॥ నన్నఁ బ్రార్థించి విఫలేష్టుఁ♦డగుచు నంది,గ్రామమున భరతుఁ డెయుంట♦కల్గియొప్పు
చుండె శ్రావ్యంబుగా బాల♦కాండమనఘ, కడకవినుమయ్య యారణ్య♦కాండమింక.

వ॥ శ్రీరాముండు మున్యాశ్రమంబుల నివసింపుచుఁ గొంత కాలంబునకుఁ బంచవటినిఁ జేరుటయు నందు శూర్పణఖా నాసాకర్ణచ్ఛేదనంబు, ఖరదూషణ మథనంబును మారీచ నిధనంబును, రావణకృత సీతాపహరణంబును,సీతాన్వేషణంబును,గబంధ ప్రేక్షణంబును, బంపాగమనంబును, హనుమత్సంగమంబును గల్గి యరణ్యకాండ తనరెఁ - దర్వాత సప్తతాళ ప్రభేదనంబును, వాలిహరణంబును, సుగ్రీవ రాజ్య ప్రదానంబును, వానరకృత సీతాన్వేషణంబును, సంపాతి దర్శనంబును, హనుమత్కృతాంబుధి లంఘనంబును గల్గి కిష్కింధాకాండ చెన్నుమీఱె - సుందరకాండ సంగ్రహంబుగఁ జెప్పెద వినుము · పావనికృత ప్రతి గృహాన్వేషణంబును, సీతా దర్శన సంభాషణంబులును, వనభంగంబును మారుతి బంధనంబును, లంకా దహనంబును, వానర సంగతియు, రామాభిజ్ఞానదానంబును, సైన్య ప్రస్థానంబును, సముద్ర బంధనంబును, శుకసారణ సమాగమంబును, గల్గి సుందరంబై యుండు - యుద్ధకాండయందు సీతా సమాగమాదులు వర్ణితంబులు - నింక నుత్తరకాండంబున రామాగస్త్య సంవాదంబును,యజ్ఞ ప్రారంభంబును,సవనతురంగ పర్యటనంబును, బాపనాశన కరానేకరామ కథావర్ణనంబులుగల్గిచెన్నొందు నీషట్కాండ పరిమిత రామాయణంబు బ్రహ్మహత్యాదోషంబుల నడఁచు. దీని సంక్షేపంబుగ నీ కెరింగించితిఁ గాని యిదియిరువదినాల్గువేల శ్లోకంబులు గల్గి వినువారి మహాపాపంబుల నడఁపఁ జాలియుండు నని చెప్పుటయు వాత్స్యాయనుండు సంతుష్టాంతరంగుండై యావలివృత్తాంతంబు వచియింపు మన శేషుం డిట్లను. మునీంద్రా రాముండు బాలుర గానమాధుర్యంబునకు సంతసించి,సీతను స్మరింపుచు వారలఁ గౌఁగిలించుకొని యుత్సంగంబునఁ జేర్చి యానందంబునఁ జొక్కుచుండె వినుము. ౩౬౫

తే॥ అంత సౌమిత్రివచ్చి ధ♦రాత్మజాత, పాదములమీఁదఁ బడి రాఘ♦వప్రణోదితంబు సర్వంబుఁ బ్రేమగ♦ద్గదవచస్సు, లలర వినయాన్వితుండయి♦పలుకుటయును.

ఆ॥ సీత మరదివలన ♦ శ్రీరాము సందేశ, మంతయును నెరింగి ♦ యనియె నిట్లు
రాముఁ డడవినుంచె♦రాఁదగదే రాము,స్మరణసేయు చాశ్ర♦మమున నుందు. ౩౬౭

వ॥ ఇట్లు నుడువు సీతనుడులు విని లక్ష్మణుం డిట్లనియె. 3౬౮

శా॥ అమ్మా సీత పతివ్రతామణివి నీ ♦ వన్యాంగనల్పోలె హా
యిమ్మాడ్కిన్ వచియించెదే జగతిలో ♦ నెందైన సాధ్వుల్ పతుల్
త మ్మేమన్నను దప్పుగాఁ దలఁతురే ♦ తద్దుష్కృతం బెంతురే
రమ్మంచుం బలుమారు చెప్పె నిను వే ♦ రావమ్మ మా రాడకన్. 3౬౯

మ॥ ఇదిగో స్యందన మిందుఁగూర్చొనుము నీ ♦ వే సందియం బాత్మలోఁ
బొదలన్ జేయకు మంచుఁ బల్కఁ గ్రిధముం ♦ బోనాడి లోనం దయియా
విదులో మానులకున్ సతీమణులకున్ ♦ బ్రేమంబునన్ మ్రొక్కి పో
యెద నే వీటి కటంచుఁ దా మరదితో ♦ నేగెన్ రథారూఢయై. 3౭౦

తే॥ అర్వాజంబూనదాభర♦ణాంచిత యగు, సీత గ్రమముగ నిట్లు సా♦కేతపురముఁ
జేరి శ్రీరామపదసర♦సీరుహముల, వ్రాలె లజ్జయు దుఃఖంబుఁ ♦ గ్రాల మదిని.

ఆ॥ ప్రేమవిహ్వలాత్మఁ ♦ బ్రేయసిఁ గన్గొని, హర్షమునను రాముఁ♦డనియె నిట్లు
సాధ్వి వినుము యజ్ఞ♦సంపూర్తి నీతోడఁ, జేతు నిపుడుఁ గనక♦సీత విడచి. 3౭౧

క॥ అంతట వాల్మీకికి న,త్యంత ముదంబునను మ్రొక్కి ♦ యవనీసుత దా
నెంతయు భక్తిని మునులకుఁ, గాంతల కెల్లరకు నోలిఁ♦గావించె నతుల్. 3౭౨

సీ॥ అత్త కౌసల్యకు ♦ నభివందనముఁ జేసి, యామెచే నాశీస్సు ♦ లంది కైక
పాదంబులకు మ్రొక్కి ♦ భర్త్రాసహా సుచిరం, జీవ యటంచు నా♦శీస్సు వడసి
మ్రొక్కి సుమిత్రకుఁ ♦ బుత్రపౌత్రులతోడ, మను మని యామెదీ♦వెనలఁగాంచి
యత్తలకెల్లర ♦ కతిభక్తి మ్రొక్కి యా,శీర్వచనంబులఁ♦ జెంది మోద
తే॥ మలర రాముని సన్నిధి♦ నిలచియున్న, కుంభినీసుతఁ గని కుంభ♦సంభవుండు,
స్వర్ణమయసీత నెడఁద్రోసి♦జనకసుతను,బీఠమునఁజేర్చె నందఱుఁ♦బ్రియముఁజెంద.

క॥ అప్పుడు రఘుకుల తిలకుం,డొప్పె నతారాహిమాంశు, ♦ నోజ మునీంద్రుల్,
దప్పక సకాలమందునఁ, జొప్పడఁ గ్రతుకృత్యమునకుఁ ♦ జొచ్చిరి పెలుచన్.

తే॥ ధర్మచారిణి యగు భూమి♦తనయతోడ, యజ్ఞ మొనరించు శ్రీరాము ♦ నఖిలజనులు
గన్నులకుఁ బండు వగునట్లు ♦గాంచు చెలమి, మోదవారిధిలోపల♦ మునిఁగి రపుడు.

వ॥ అట్టియెడ రామచంద్రుండు వసిష్ఠుం గాంచి యిట్లనియె. 3౭౬

ఆ॥ మునికులావతంస ♦ ముందుఁ జేయం దగు, కృత్యమెదియొ దాని ♦ నెరుఁగఁజేయు
మయ్య యనినఁదాప♦సాగ్రగణ్యుండౌ వ,సిష్ఠుడనియె నృపవ♦రిష్ఠుఁడలర. 3౭౭

సీ॥ వినుమయ్య రాఘవ ♦ మును మరుత్తక్షితి, పాలుఁడు జన్నంబుఁ♦ బరగఁజేసి
విప్రుల కిచ్చిన ♦ విత్తంబు వారొమ్మయఁ, జాలక నీహార ♦ శైలసవిధ
భూమిరాసులు గాఁగఁ♦బోసి మోసినయంత, మూటలఁ గట్టక ♦ మురువుమీరఁ
బోయి రా తీరున ♦ భూదేవుల సపర్యఁ, దన్ని యనంత వి♦త్తములవారు

తే॥ సంతసము నొంద నిమ్ము ర♦సాతలేశ, నీవు శ్రీమంతుఁడవుకాన ♦ నిఖిలదాన
ములనొసంగు మటంచు నా♦మునివచింప,వినినృపాగ్రణి హర్షసం♦వీతుడగుచు.
మ॥ మునివర్యుండు వసిష్ఠుఁడే ప్రథమ సం♦పూజ్యుం డటం చా తపో
ధను రత్నంబుల స్వర్ణభారముల చే♦తన్ హర్షపాత్రంబులై
జనసంవీతములైన దేశములఁ ద♦జ్జాయా సమేతంబుగాఁ
దనియంజేసి యగస్త్యు నాతనిసతిన్ ♦ దన్వేన్ నృపుం డట్టులన్. ౩౮౦
కల్యాణి॥ వ్యాసుని సత్యవతీసుతు నట్ల స♦పర్యల సంతసమొందు నటుల్
చేసి సభార్యునిఁ జ్యవన మునీంద్రునిఁ ♦ జిత్తము రంజిల రత్నములన్
జేసి ముదాత్ముని బుత్విజుల న్గడు ♦ శిష్టుల మానుల స్వర్ణములన్
భాసుర రత్నము లర్పణఁజే♦యుచు, భక్తినిఁ జేసె నమస్కృతులన్. ౩౮౧
వ॥ మఱియును. ౩౮౨

—♦ సీతారాములు రాజ దంపతులతో సరయూనదికిఁ బోవుట ♦—

సీ॥ ఒక్కొక్క విప్రున ♦ కొక్కొకలక్ష చొ,ప్పున సువర్ణంబుల ♦ భూరిదక్షి
ణలొసంగి కృపణదీ♦నజన పంగ్వంధుల, కెల్లర కర్థంబుః ♦ గొల్లవెట్టి
పసమించు చేలంబు♦ లొసఁగి వారల నెల్ల, భోజనంబులఁ దృప్తి ♦ వొందఁజేసి
దానంబులెల్ల య♦థాశాస్త్రముగఁజేసి, పురజనములఁదుష్టి ♦ వొందఁ జేసి
తే॥ ఇట్లు సర్వస్వమును దాన♦మిచ్చురామ,భద్రుఁ బొడగాంచికుంభసం♦భవుఁడు సంత
సించి మధురోదకం బభి♦షేకమునకుఁ, దెండటంచును నృపులకుఁ♦దెల్పెనంత.
వ॥ అరుంధతీవిభుని యానతి శాతకుంభమయ కుంభంబులఁ గైకొని సీతతో రాముం
డును, నూర్మిళాయుతుండై లక్ష్మణుండును, మాండవీ సహితుండై భరతుండును,
శ్రుతకీర్తిసనాథుండై శత్రుఘ్నుండును,గోమలాయుక్తుండై లక్ష్మీనిధియు,సనంగసేన
తో రిపుతాపుండును, మహామూర్తితో విభీషణుండును, బ్రీతితోఁ బ్రతాపాగ్ర్యుం
డును,గామగమతో సుగ్రీవుండును, నధిరమ్యతో నీలరత్న నృపాలుండును,సుమ
నోహారిణితో సురథుండును, మోహనతోఁ గపియును నిట్లిరువది నల్గురు దంపతులు
సరయూనదికిం జని రప్పుడు వసిష్ఠుండు వేదమంత్రంబులచే జలం బభిమంత్రించి
యిట్లనియె. ౩౮౪
తే॥ అఖిలలోకైకరక్షకుఁ ♦ డైన రఘు వ,రాన్వయేశుని యజ్ఞార్థ ♦ మై తురంగ
రత్నముఁ బవిత్రముగను నీ♦రంబు సేయు,మా మనోహరమా సర్వ♦తోముఖమున.
క॥ ఈ విధమునఁ బల్కుచు నా, పావనజీవనముఁ గుంభ♦భవుఁడు స్పృశింపన్
భూవరులెల్లరుఁ బట్టప్పు, దేవులతో జలము వట్టి ♦ తెచ్చిరి వరుసన్. ౩౮౬
వ॥ అప్పుడు రామచంద్రుండును సీతాసమేతుండై సువర్ణకలశంబుతో నుదకంబు
గ్రహించి యజ్ఞశాల కేతెంచి యగస్త్యప్రేరితుండై హయంబును శయంబున
స్పృశింపుచు నిట్లనియె. ౩౮౭

తే॥ బ్రహ్మబృందాఢ్యమా నీ స♦వనమునందు, నో తురంగమ నన్నుఁబు♦నీతుఁగాఁగఁ
జేయుమా నీదు మేధంబు♦చే సమస్త, దేవతలు దృప్తి ముదము నొం♦దెదరుగాక.

వ॥ అని పల్కుచుండ.

ఉ॥ బాడబులెల్ల దాని విని ♦ బాపురె యద్భుత మిద్ది పాపముల్
బాడగు నే రఘూద్వహుని ♦ పావననామముఁ బల్కినంతలో
నే డిటుచూడు డిట్టి యవనీతన♦యాధవుఁ డెట్లు వల్కుచు
న్నాఁడని పల్కి రప్డు ముని♦నాథ పరస్పర మద్భుతాత్ములై. ३౯०

—♦ సవనహయ పూర్వజన్మ వృత్తాంతము. ♦—

వ॥ అప్పుడు.

సీ॥ వీతిని గూర్చి భూ♦నేత యీరీతినిఁ, బల్కుచుండఁగఁ గుంభ♦భవుఁడుఁ గత్తి
మంత్రించి యిచ్చిన♦ మనుకులోత్తముఁ డది,కరమున ధరియించి♦హరి స్పృశించె
నంతలోఁదురగంబు ♦ వింతగఁ దన పశు,త్వము వీడి దివ్యరూ♦పము వహించె
నప్పు డొక్క విమాన ♦ మఖిలమణిప్రభా, భాసురంబగుచు న♦భ్రమునఁ దోఁచె

తే॥ నంత నతఁ డా విమాన మం♦దధివసించెఁ, దనగళంబున వైజయం♦తిని ధరించె
నచ్చరలపిండు చామర ♦ లంది వీచె, నందరికి నది యద్భుతం ♦ బగుచుఁదోఁచె.

ఉ॥ అంతట దివ్యరూపధరుఁ ♦ డైన జను న్గని యా సభాసదుల్
స్వాంతమునందు విస్మయము ♦ నందుచు నుండ రఘూద్వహుండు వృ
త్తాంతముఁ దా నెఱింగియును ♦ దద్దయు నెల్ల ఱెఱుంగునట్టు లా
కంతునిఁబోలు సుందరుని ♦ గాంచి వచించె మృదూక్తు లిట్టులన్. ३౯౪

చ॥ ఎవఁడవు నీవు పూర్వమున ♦ నెట్టి యఘంబున వీతి రూపమా
భవమును గాంచి తీ విపుడు ♦ భవ్యశరీరముఁ బొందినా వహో
వివరముగాగ నీ విధము ♦ వే వచియింపు మటంచుఁ బల్క నా
దివిజుఁడు రామచంద్రనృప♦తిన్ గని పల్కె స్మితంబొనర్చుచున్. ३౯౭

క॥ వెలుపల లోపల నంతట, మెలఁగెడి పరమాత్మ వీవు♦మేదినిలోనన్
దెలియనిది కలదె యయినన్, దెలిపెదఁ దెలుపుమని కోరి♦తివి కావున నేన్. ३౯౬

సీ॥ జనవర వినుము నే♦ మునుపటిభవమునఁ, బరమధార్మికుఁడనౌ ♦ బ్రాహ్మణుండఁ
బ్రతికూలతను జరిం♦చితి శ్రుతులకు నొక,ప్పుడు సహకారాది ♦ భూరుహముల
చేత నొప్పుచు నున్న ♦ ధూతపాపానదీ, తీరంబుఁజేరి త♦త్తీర్థమందు
విధ్యుక్తముగ మున్గి ♦ పితృతర్పణములను, దానాల విప్రులఁ♦దనియఁజేసి

తే॥ వేదసమ్మతమైనట్టి ♦ నీదు ధ్యాన, మేనుజేయుచు నుంటి నో ♦ యినకులేశ
యప్పుడు గణింపఁగా రాని ♦ యఖిలజనులు, వచ్చిరెల్లర వంచింప ♦ నిచ్చ నెంచి.

మ॥ క్రతుసంభారము లెల్లఁ గూర్చితిని యం♦గంబందునన్ బూదిఁ బూ
సితి బొల్లెన్నియొ పెట్టితిన్ చషకముల్ ♦ చిత్రాంబరా లందు నుం
చితిఁ గృష్ణాజిన మందు నుండి యట శో♦చిష్కేశు స్థాపించి యో
క్షితిపా కృత్రిమ సోమయాజి నయితిన్ ♦ జిత్రాకృతిం దాల్చుచున్. ౩౯౮

వ॥ ఇట్లు దంభంబు మూర్తీభవించిన చందంబునఁ గన్నులు మూసి, యెదియో గొణిగి కొనుచు నుంటి నగ్నిహోత్రధూమం బాకసంబంతయుం గప్పుచుండె నప్పుడు.

క॥ ధరణీ తలమున స్వేచ్ఛగఁ, దిరుఁగుచు దూర్వాసుఁ డమిత♦తేజుఁడు నదిశన్
బర తెంచి డాంబికుని ముని, వరువిధమున నున్న నన్నుఁ ♦ బరికించి యనెన్. ౪౦౦

తే॥ అర్ఘ్య మీయక మదముచే♦స్వాగతం బ, నాకయుంటివి కనులఁగా♦నవుర మూఢ
యనుచుఁ బర్వాబ్ధి వడువున♦నాగ్రహంబు, గదుర యిట్లని శపియించెఁ♦గడక నన్ను.

ఉ॥ ఓరి దురాత్మ నీ విచట ♦ నోమిన దంతయు దంభమయ్యెనే
నోర్బరన చీ పశుత్వమును ♦ బొందు మటంచు శపించె నంతనే
నో రఘువర్య యారటము ♦ నొందుచు నే మునిఁ జేరి మ్రొక్కి నే
నేరక తప్పొనర్చితిని ♦ నేరము లెంచకు మంచు వేడితిన్. ౪౦౨

తే॥ అంత దూర్వాసుఁడాగ్రహం♦బడచి యిట్లు, పలికె నో ద్విజ శ్రీరామ♦భద్రసవన
మందుఁ దురగంబ వగుము త♦ద్ధస్తసంగ, మునను సురదుర్లభంబైన♦ముక్తిఁ గనుము.

వ॥ ఇట్లు వలికి దూర్వాసుండు యథేచ్ఛం జనియె. ౪౦౪

సీ॥ రామ నేటికి సుదు♦ర్లభమైన నీ కర, స్పర్శచేఁ దురగభ♦వంబు దొలఁగె
నినవంశపావన ♦ నినుఁ గనుంగొనుటచే, బహుభవార్జిత మగు♦పాప మడఁగె
నీ ప్రసాదంబున ♦ నిఖిల మోహనమైన, యీ దివ్యమౌ రూప♦మెలమిఁబరగెఁ
బుట్టువుఁ జావును ♦ ముదిమి వ్యాధులు లేని, శాశ్వత స్థానంబుఁ ♦ జనగఁగలిగె

తే॥ ననుచు వచియించి రాఘవు♦నాజ్ఞఁ గాంచి, మానులకు రాఘవునకు న♦మస్కరించి
యందరును జూడఁ బుష్పక♦మధివసించి, చనియెఁ బరమపదంబు తో♦షమున మించి.

క॥ మునులెల్లరుఁ దద్వాక్కుల, విని రఘుకులతిలకుఁ డాది♦విష్ణు వటంచున్,
మనమున నెరుఁగుచు హర్షం, బునఁ బొంగుచు విస్మయంబుఁ ♦ బొందిరి మదిలోన్.

క॥ ఓ వసుధానిర్జరవర, యే వడువున దంభమునను ♦ నెద దైత్యద్వి
ట్పావనరూపముఁ దలఁచినఁ, బావనుఁడై జనుఁడు ముక్తిఁ ♦ బడయును వింటే.

ఆ॥ దంభరహితభక్తి ♦ జంభఘ్ననుతు రాము, స్వాంతమునఁ దలంచు ♦ సజ్జనుండు,
మోక్షమొందు ననుచు ♦ మునివర్య వేరుగఁ, జెప్పనేల ముక్తి ♦ చేత నుండు. ౪౦౮

క॥ సురలకు మునులకు నేరికి, దొరకని కైవల్యపదము ♦ దొరికెను హరికిన్
ధరణీసుర యెట్లయినను బరమును, గోర్వాఁడు హరిని ♦ భజియింపవలెన్. ౪౦౯

వ॥ ఇట్లు శ్రీరామ కరస్పర్శంబున హయరూపుం డగు భూసురుం డమరావతిం జేరునంత రాముండు వేదవిద్వర్యుం డగు నరుంధతీవల్లభుం గాంచి యిట్లనియె. ౪౧౦

క॥ తాపసకుల భూషణ హరి, గోపురమును జేరెఁ గ్రతువు ♦ కొనసాగుట యె ట్లో పగిదిఁ దృప్తిఁ జేయఁగ నోపుదు దేవతల,హోమ ♦ మొనరించు టెటో. ౪౧౧

తే॥ విధియుతంబుగ నిది నెర♦వేరునట్లు, చేయుఁ డయలార యన సునా♦సీర ముఖ్య దేవహృదయ పరిజ్ఞాన ♦ కోవిదుం డ,రుంధతీనాథుఁ డనె భూవ♦రుండు వినఁగ.

ఆ॥ కప్పురంబు వేగఁ♦దెప్పింపు మనఘ సం,తృప్తిఁ గందు రఖిల ♦ దివిషదులు మ దాజ్ఞ దానిచేత ♦ ననిన రామాజ్ఞచేఁ, గప్పురంబు నిడిరి ♦ కుప్పగాఁగ. ౪౧౩

క॥ అంత వసిష్ఠ మునీంద్రుఁడు, స్వాంతంబునఁ బొంగి సురల ♦ నాహ్వానింపన్ సంతసమున వారందరు, బంతులుఁ దీరిచిరి వచ్చి♦పరివారముతోన్. ౪౧౪

సీ॥ పురుహూతుఁ డా రామ ♦ భూపతి విధిని నర్పించు కర్పూరహ♦విస్సుఁ బ్రేమ భుజియించి తృప్తిని♦బొందియు మఱలఁ గో,రుచునుండె బల్దాని♦రుచిని మఱిగి నారాయణుఁడు మహా♦నటుఁడు విరించియు,వైవస్వతాదిది♦క్పాలకులును స్నిగ్ధమై ముని పరి♦ష్కృతమైన హవిని ఋభు,ధార్తులు వోలెఁ దా♦మనుభవించి,

తే॥ తృప్తినొందుచు ముదమున ♦ దివురఁ జేసి, ఘటభవప్రేరకుండయి ♦ ఋత్విగధినేత చేయఁదగు కృత్యముల నెల్లఁ♦జేసి దాన,ముల హవిస్సుల ద్విజుల బు♦ధులను దన్పె.

ఆ॥ స్వీయభాగములను ♦ స్వీకరించి సుపర్వు, లలరి స్వాలయముల ♦ కరిగి రంత ఋత్విజులకు రాముఁ♦డిచ్చె రాజ్యము నలు,దిశల నిడిరి వారు ♦ దీవెనలను.

— ♦ శ్రీరాముఁ డవభృథ స్నానం బొనర్చుట ♦ —

మ॥ మునివర్యుం డగు నా వసిష్ఠుఁడు విధిన్ ♦ బూర్ణాహుతిన్ జేసి స్త్రీ జనమున్ జూచి వచించెఁ బూర్తిఁగనె నీ♦జన్నంబు మీ రిప్డు డీ యినవంశోత్తము మంగళాస్పదములౌ ♦ కృత్యంబులన్ వృద్ధిఁ గాం చునటుల్ సేయుఁ డటన్న శోభనమటం♦చు న్వారు స్మేరాస్యలై. ౪౧౬

క॥ శోభనము రామ విభునకు, శోభన మఖిలైక వినుత ♦ శుభచరితునకున్ శోభనము కలుష హరునకు, శోభనము విదేహరాజ♦సుత కజనుతకున్. ౪౧౭

వ॥ ఇట్లు పాడుచు కర్పూరహారతు లిచ్చి. ౪౧౮

క॥ సౌందర్యాతితిరస్కృత, కందర్పుని రామచంద్రుఁ ♦ గౌస్తుభ భూషున్ సుందరు లందరు లాజలు, *చందముగ శుభాక్షతలను ♦ జల్లిరి వరుసన్. ౪౨౦

సీ॥ అంత రాముఁడు వసి♦ష్ఠానుమతిన్ స్వీయ,జనములతోఁ బద♦చారులైన రాజకోటులు గొల్వ♦రాణితో నవభృథ,స్నానార్థమై పుణ్య♦సరయువునకుఁ జనుచుండ నక్షత్ర ♦ సహితుఁడైన తుషార,కిరణుఁడు వోలె బ♦ల్మెరయుచుండె నా యుత్సవ మెఱింగి ♦ యఖిలలోకులు సత్వ,రంబుగ వచ్చి భా♦ర్యాసమేతు

* చందముగ = ఒప్పుగ.

తే॥ రామచంద్రుని ముఖతామ♦రసముఁ గనుల, పండువుగఁ గాంచి జన్మ సా♦ఫల్యమయ్యె
నంచు మదినెంచి పులకించి♦యనుగమించి, మంచిసమయంబటంచుఁ ద♦లంచిరపుడు.

ఆ॥ అఖిలలోకవంద్యుఁ♦డైన శ్రీరాముని, స్వాంత మలర వేశ్య ♦ లభినయించు
చాడు చరిగి రప్స ♦ డఖిల గంధర్వులు, బాడుచరిగి రా స్రి♦వంతిఁ జేర. ౮౨౨

క॥ కొమ్మలు కొందరు వేడుకఁ, జిమ్మనగ్రోవులను నీరు ♦ సిందూరంబుల్
*బమ్ముచు శ్రీరామునిపైఁ, జిమ్మిరి యాననములందుఁ ♦ జిరునవ్వొలయన్.

క॥ కొందరు కుంకుమ పసుపు న, లందిరి దంపతుల మేను♦ల న్మెచ్చటగా
నందరుఁ బరస్పరము మేల్, చెందిరమును బూసికొనుచుఁ ♦ జెలఁగిరి పెలుచన్.

తే॥ కర్ణములఁ గుండలంబులు♦గదలుచుండ, సరులుఁ జన్నుల నాట్యంబు♦సలుపుచుండ
హాయిఁ బాడుచుఁ గప్రింపుటారతులను, రామలొసఁగిరి జానకీ♦రాఘవులకు.

క॥ నరనారులచే భూతల, మరుదుగ సంకీర్ణమగుచు ♦ నలరుచునుండెన్
సురనారులచే ఖతలం, బరుదుగ సంకీర్ణమగుచు ♦ నలరుచు నుండెన్. ౮౨౬

క॥ చరు లతి కఠినంబుగ భూ, చరులను నెడఁజేయుచుండ ♦ సంతోషమునన్
గురువరు నానతి రాముఁడు, బరమశుభోదకముఁ జేరె ♦ బరమర్షులతోన్. ౮౨౭

ఆ॥ రామవిభునితోడ ♦ రాజులందరు జనుల్ జానకీశపథర♦జః ప్రపూత
మై జనాభివినుత♦మగు సరయూనదీ, జలమునందు దిగిరి ♦ సతులతోడ. ౮౨౮

క॥ జలయంత్రంబులఁ గుంకుమ, గలపిన పన్నీరుఁ జేర్చి ♦ కౌతుకమున నా
రులుఁ బురుషులు వేర్వేరుగ, నలయింపుచుఁ జల్లులాడి ♦ రన్యోన్యంబున్. ౮౨౯

ఆ॥ భూమినాథుఁ డేటి ♦ పున్నెంపు తరఁగల, సీతతోడఁ దెప్పఁ♦జేరి క్రీడ
జేసి తరలెఁ దరికి ♦ జియ్యరు నాజ్ఞచే, నరుణనేత్రులైన ♦ నరులతోడ. ౮౩౦

సీ॥ కుండలమండిత ♦ గండతలుండు ర, త్నాంచిత వరకంక♦ణాన్వితుండు
కేయూర కనక కౌ♦శేయాంబరధరుండు, పంచేషుకోటిలా♦వణ్యమూర్తి
సకల రాజశ్రేష్ఠ♦సంస్తవనీయుఁడౌ, రామచంద్రుఁడు నదీ♦ప్రాంతమునను
కనకమయం బయి ♦ కాంతిచే మించు న, ధ్వరయూపమొక్కటి ♦ పరగ నుంచి

తే॥ భూపవరనిజబాహుదు♦రాపమైన యఖిలలోకాశ్రియశ్రీని♦నందె మఱియు
మిథిలసుతతోడ మూఁడశ్వ♦మేధములను, జేసి లోకాల వ్యాపింపఁ♦జేసె యశము.

వ॥ ఓ వాత్స్యాయన మునీంద్రా! నీ వడిగిన రామచంద్ర చరిత్రంబు సవిస్తరంబుగ
నెరింగించితి నింక నేది వినఁగోరి ప్రశ్నించెద వని యిట్లనియె. ౮౩౧

తే॥ భక్తిచే నెవ్వఁడీ రామ♦భద్రభద్ర, సచ్చరితామృతముఁ దన ♦ శ్రవణములను
ద్రావునోవాఁడు బ్రహ్మహ♦త్యలనడంచి, శాశ్వతబ్రహ్మపద మొందు♦క్షణములోన.

---

* బమ్ముచు = ఉంచుచు.

ఆ॥ నిర్ధనుండు పొందు ♦ నిఖిలసంపదల న,పుత్రికుండుఁ బడయుఁ ♦ బుత్రకులను,
రోగముక్తిఁజెందు ♦ రోగి,బద్ధుఁడు బంధ,ములను బాయు శ్రవణ♦మున మునీంద్ర.
తే॥ రామచంద్రుని సత్కథా♦శ్రవణమునను, శ్వపచుఁడైనను గాంచును♦బరమపదము,
భక్తిచే రాముని స్మరించు ♦ పరమపుణ్యు, క్షితిసురోత్తము నుడి వేర♦చెప్పనేల.
క॥ ఇనకులతిలకుని నామము, మనమున స్మరియించునట్టి ♦ మనుజులు ధన్యుల్,
జని మృతి నెరుగని హరిపద,మును బొందఁగలారు వింటె ♦ మునికులవర్యా.
క॥ నిక్కము చరిత్ర నొక్కొక, యక్కరమే బ్రహ్మహత్య ♦ నడఁగించును దా,
నొక్కపరి దీనిఁ బూర్తిగ, నెక్కువభక్తిని బఠింప ♦ నేగును దివికిన్. ౪౩౮
సీ॥ రాఘవుండు 'వనేచ♦రామా' 'నదీ స్తరా,మా' 'వసు చాహరా♦మా' యటంచు
మఱి 'నభయంస్మరా♦మ' యటంచు నడవి కి,రాతులు పల్కుమా♦త్రమున విస్మ
యముదోప రామశ♦బ్దానుషంగంబున, వారలు సాలోక్య ♦ పదవినొందఁ
జేసెను, భక్తిచేఁ ♦ జిత్తంబులోన నె,రింగి యెప్పుడును స్మ♦రించువారి
తే॥ కరయ సాయుజ్యమిచ్చుట♦కరుదె మనుజ,మాత్రుఁడందురుమూఢులా♦మనుజులతని
తత్త్వమినుమంతఁ దెలియరు♦ధరణిలోన, వినుమిఁకొక్కటిఁ దెలిపెద ♦ విబుధవర్య.
తే॥ రామ యను రెండువర్ణముల్ ♦ రాగమెసఁగ, నెవ్వస్మరియించు మానవు♦లెంతపాపు
లైన ముక్తినిఁజెందెద♦రంతకన్న, వేరు ధర్మంబులను జేయ ♦ లేరు భువిని.
సీ॥ ప్రాజ్ఞుని వలన నీ♦పరమ పావనమైన, జనకజాధవుకథ ♦ వినఁగవలయు
విని సభార్యుని వాచ♦కుని గంధ తాంబూల,ముల భక్తితోఁ బూజ♦సలుపవలయుఁ
బూజించి తగ పాడి♦మొదవుల రెంటిని, హేమాంబరములతో ♦ నీయవలయు
నిచ్చి గాంగేయమ♦యేద్యసీతారామ, ప్రతిమలఁ బూజఁదే♦ర్పంగవలయు
తే॥ తేర్చి యవి వారికే యిచ్చి ♦ తీరవలయు, నిచ్చి భోజనముల వెల♦యింపవలయు
నిట్లు వెలయించి పదముల♦కెఱఁగవలయు, నెఱిగి తదనుమతిన్ భుజి♦యింపవలయు.
క॥ ఈ విధముగ నొనరింపఁగ, దేవతలెల్లరును బితృ♦దేవతలంద
ర్మావరు వరలోకంబే, తావలముగ నుందు రెపుడు ♦ తాపసవర్యా. ౪౪౧
క॥ మును నీ వడిగిన దంతయు, వినిపించితిఁ గాదె నీకు ♦ వివరము గాఁగన్
వినఁదగిన దింక నేమై, నను గలదే తెల్పుమయ్య ♦ నాకు మునీంద్రా. ౪౪౨
ఉ॥ తాపస బ్రహ్మహత్య దురి♦తంబును రూపరఁజేయు నీకథన్
వాపిరి విన్న మానవులు ♦ స్వఃపురవాసులుఁ జెంద రాని యా
శ్రీపతి లోక మొందుట వి♦చిత్రమె గోఘ్నులు మద్యపు ల్మహా
పాపులు పుత్రహంతకులు ♦ పావనతన్ గని ముక్తిఁ బొందెదర్. ౪౪౩
వ॥ ఇట్లు శేషుండు వాత్స్యాయనమునీంద్రునకు రామాశ్వమేధ కథ సర్వంబు సవిస్త
రంబుగ నెఱిగించె. ౪౪౪

శా॥ కాండావిర్భవసంభవాదిసుమనః♦కాండార్చితా శాక్వరే
ట్కాండా కాండజనాథకాండ యమరా♦ట్కాండాపహా తారకా
కాండాధీశ్వరశేఖరా భవ మహా♦కాండేశకాండా దినే
ట్కాండహోద్భవ కాండయోనినయనా ♦ కాకోదరేడ్భూషణా. ౪౪౫

మానినీ వృత్తము

కైరవ బాంధవశేఖర శ్రీకర ♦ కాలమదాపహ కాలగళా
శారద నీరద పారద నారద ♦ సారసతుల్య శరీరధరా
వారణ దానవకృత్తి ధరా పరి♦పాలితభక్త జనౌఘభవా
భూరి కృపాకర వైరివిభీకర♦భోగి విభూషణ మారహరా. ౪౪౬

మంగళమహాశ్రీ వృత్తము

నీలఘన దేహనుత ♦ నిత్యశుభమంగళము ♦ నీరధినిషంగ సురవంద్యా
హాలహాలకాలగళ ♦ హారిశుభమంగళము ♦ హాటకధరాధరసుచాపా
బాలహరిణాంకధర ♦ భవ్యశుభమంగళము ♦ భద్రిజుహూరాణ భవభంగా
కాలహారదుష్టజన ♦ కాలశుభమంగళము ♦ గ్రావకులనాయక సుతేశా. ౪౪౭

గద్యము

ఇది శ్రీమద్గౌర్త్యాన్వయ పవిత్ర లక్ష్మీనారాయణార్యౌరసపుత్ర శ్రీ చింతలపాటి వంశ
క్షీరపారావారరాకాసుధాకరాయమాణ శ్రీ సూర్యనారాయణార్య దత్త
పుత్త్ర శ్రీరామచంద్ర కరుణాకటాక్ష వీక్షాసమాసాదితానవద్యోభయ
కవిత్వ విద్యావధాన రామమూర్తిశాస్త్రి కవ్యభిధానప్రణీతంబైన
రామాశ్వమేధంబునందు
సర్వ మష్టమాశ్వాసము.

